# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-05-2024 సంపుటి -2 బుద్ధ పూర్ణిమ (మే) సంచిక-3 రూ.25/-





ఎడిటర్
**శ్రీమతి ఎ. శ్రీవిద్య**






అసోసియేట్ ఎడిటర్
**శ్రీమతి కె. వీణ**

# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

## తెలుగు సాహితీ జగత్తులో
## అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు
## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్

## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.

ఇప్పుడు సుమతి పత్రికను ఆన్లైన్లో కూడా చదవ వచ్చు




https://sumathimasapathrika.com







# సుమతి

మాసపత్రిక

సంపుటి :2 సంచిక:3

మే 2024

## సంపాదకురాలు

అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు

కె .వీణ

## ముఖచిత్రం

సంక్రాంతి

## చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

## ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు


# సంపాదకీయం

దేశం మొత్తం ఇప్పుడు ఎప్పుడు లేనంత ఎండలతో భగ భగ మంటోంది. దానికి తోడు ఎన్నికల వేడి కుడా తోడై ఉక్కిరి బిక్కిరి చేస్తోంది . ఇంతటి ఎండలకు ఎవరు కారణం . మనిషి తన స్వార్థం తో ప్రకృతిని , పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తూ వచ్చిన పాప ఫలితమే ఇది . గుక్కెడు నీళ్ళ కోసం మైళ్ళ కు మైళ్ళు పరుగులు పెట్టాల్సిన అవస్థలు నేడు చూస్తున్నాం .డబ్బులున్నవాళ్ళు మకేమిటి లే ఏసి లో కూర్చుని మినరల్ వాటర్ బాటిళ్ళను కొనుక్కోగలం అనుకోవచ్చు,కానిఆ ఏసి లు పని చెయ్యాలన్న విద్యుత్తు కావాలి. విద్యుత్తు కావాలి అంటే నది ప్రవాహాల్లో నీళ్ళు కావాలి . ఆ నీళ్ళు మనకు ప్రసాదించేది ప్రకృతే .అందుకనే చెట్లు నాటండి ,పర్యావరణాన్ని కాపాడండి . చుక్క నీళ్ళు దొరకక పక్షులు విల విల లాడిపోతున్నాయి , కుదిరితే కాసిని నీళ్ళు మీ ఇంటి పిట్టగోడలపై ఉంచండి వాటి కోసం . చివరగా పర్యావరణం ఎంత ముఖ్యమో ,మనల్ని పాలించే ప్రభుత్వమూ అంతే ముఖ్యం . మీ అమూల్యమైన ఓటును మందుకో ,ముక్కకో, మనికో అమ్ముకోకుండా , మంచి వాళ్లకు ఓటు వెయ్యండి .

మీ

సుమతి

## సుమతి – సుభాషితాలు

మనిషి బతకడం చాల తేలిక,కాని ఎప్పుడైతే ఎదుటి వాడిలా బతకాలి అనుకుంటాడో అప్పుడే బతుకు కష్టంగా అనిపిస్తుంది



# ఈ నెల
# అక్షర కుసుమాలు...

## 33 ఫీచర్స్ అందరి కోసం


5 ముఖచిత్ర కథ
7 ఈ నెల కవిత
8 నడుస్తున్న చరిత్ర
13 అంతర్నేత్రం
15 ఈ శీర్షిక మీదే
74 జీవన చిత్రాలు
82 నాలుగో కోతి
87 సెటైర్
93 కార్టూన్స్ పేజి
94 యాత్ర
97 చూడాల్సిన ప్రదేశం
100 అంపశయ్య
123 నమ్మకాలూ –నిజాలు
127 కరెంట్ అఫైర్స్
130 ఫోటోగ్రఫి పాఠాలు
132 యువతా తెలుసుకో
135 భేతాళ భారతం
138 మన కథానాయకులు
140 టెక్నాలజీ
141 కార్టూన్స్ పేజి
142 వార్తల్లో వ్యక్తి
156 చూడాల్సిన సినిమా
159 క్రాస్ రోడ్స్ కబుర్లు
183 కార్టూన్స్ పేజి
189 మన పురాణాలు
193 సప్తపదులు
209 ధర్మసందేహాలు
210 పిల్లల బొమ్మలు
225 పిల్లలు పిడుగులు
212 రాశి ఫలాలు
214 వినాల్సిన పాట


## 9 సీరియల్స్


16 పంచవటి( కామెడి సీరియల్ )
41 మమతల తరంగాలు (ఫ్యామిలీ సీరియల్ )
48 నా మొగుడు నాకే సొంతం
57 రెప్పచాటు స్వప్నం (ఫ్యామిలీ సీరియల్ )
66 రాణ ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్ )
78 గర్భ శ్లోకం (క్రైం సీరియల్)
146 డెత్ మెసేజ్ (క్రైం సీరియల్ )
165 పరుగులు తీసే నీ వయసునకు (సీరియల్)
195 విధి విన్యాసం ( సీరియల్ )


## 10 కథలు


23 అమ్మాయి మనసు
29 డార్లింగ్ డాల్
34 త్వమేహం
103 అన్వేష్కి
110 బ భా కో
143 హడావిడి బ.డే పార్టీ
172 ప్రేమతత్వమే మానవత్వం
177 ఆవిరైన పంతం
186 అద్భుతం ఒక్కసారే
201 రెండో రకం మనుషులు


## 6 కవితలు


22 తక్షకుడు
73 మారాల్సిన అమ్మ
86 ఉపిరి నింపుకుందాం
99 వలస బాట
109 ట్యాపింగ్
176 తీరు మారిన ఉగాది


## ఇంకా


11 విజయానికి సోపానాలు
76 నవ్వుకి ఉంది ఓ రోజు



# బుద్ధ పూర్ణిమ

బౌద్ధ మత స్థాపకుడు గౌతమ బుద్ధుడు జన్మించిన రోజున బుద్ధ జయంతి జరుపుకుంటారు. ఈ పండుగను ముఖ్యంగా తూర్పాసియా, దక్షిణాసియా దేశాల్లో ఘనంగా జరుపుకుంటారు. ఈ ఏడాది బుద్ధుడి 2585వ జయంతిని జరుపుకుంటాము. బుద్ధ పూర్ణిమ, బుద్ధుని జ్ఞానోదయ దినంగా పరిగణించబడుతుంది. గౌతమ బుద్ధుడు ఇప్పటి నేపాల్ దేశంలోని లుంబినీ ప్రాంతంలో బుద్ధుడు జన్మించారని చెబుతారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని ఖుషీనగర్‌లో బుద్ధుడు 80 ఏళ్ల వయసులో మరణించినట్లు వారు చెబుతున్నారు.దృక్ పంచాంగం ప్రకారం ఉత్తర భారతదేశంలో బుద్ధుడిని శ్రీమహావిష్ణువు యొక్క 9వ అవతారంగా భావిస్తారు. అయితే దక్షిణ భారత విశ్వాసం ప్రకారం బుద్ధుడిని ఎప్పుడూ మహావిష్ణువు యొక్క అవతారంగా భావించలేదు. అంతేకాదు బౌద్ధులు కూడా ఎప్పుడూ శ్రీ మహా విష్ణువు యొక్క అవతారంగా బుద్ధుడిని చూడలేదు.

బుద్ధుని జీవితంలో వైశాఖ పూర్ణిమ మూడుసార్లు అత్యంత ప్రాముఖ్యతను వహించింది. కపిలవస్తు రాజు శుద్ధోధనుడు, మహామాయలకు ఓ వైశాఖ పౌర్ణమి నాడు సిద్ధార్థుడిగా జన్మించాడు. మరో వైశాఖ పూర్ణిమనాడు జ్ఞానోదయం పొంది సిద్ధార్థుడు బుద్ధుడిగా మారాడు. వేరొక వైశాఖ పూర్ణిమనాడు నిర్యాణం చెందాడు. దాదాపు ఎనిమిదేళ్ల శరీరాన్ని




నాశనం చేసే ప్రయత్నాల తరువాత, గౌముడు చాలా బలహీనంగా మారాడు. నాలుగేళ్ళుగా అతను సామ్నాగా ఉన్నాడు. సమనా యొక్క ప్రధాన సాధన ఏమిటంటే నడవడం మరియు ఎప్పుడూ ఆహారం కోరుకోక పోవడం – కేవలం నడక మరియు ఉపవాసం. ఇది అతని శరీరాన్ని దాదాపు మృత్యువు వరకు తీసుకువెళ్ళింది . ఈ సమయంలో, అతను నిరంజన నది వద్దకు వచ్చాడు, ఈ రోజు భారతదేశంలోని అనేక ఇతర నదులు ఎండిపోయి అదృశ్యమయ్యాయి. ఈ నది నిజానికి మోకాలి ఎత్తు నీరు వేగంగా ప్రవహించే పెద్ద ప్రవాహం. అతను నదిని దాటడానికి ప్రయత్నించాడు, కానీ సగం దాటి, అతని శరీరం శారీరకంగా బలహీనంగా ఉంది, అతను మరో అడుగు వేయలేకపోయాడు. కానీ అతను వదులుకునే వ్యక్తి కాదు కాబట్టి అతను అక్కడ ఉన్న ఒక ఎండిపోయిన కొమ్మను పట్టుకుని నిలబడ్డాడు.

గంటల తరబడి అలా నిలబడిపోయాడు. ఆ క్షణంలో, అతను వెతుకుతున్నది తనలోనే ఉందని గ్రహించాడు, కాబట్టి ఈ పోరాటం ఎందుకు? "కావలసిందల్లా సంపూర్ణ సంకల్పం. అది ఇక్కడే ఉంది. నేను ప్రపంచమంతా ఎందుకు వెతుకుతున్నాను?" అన్న విషయాన్ని గ్రహించినప్పుడు, ముందుకు అడుగు వేయడానికి, నది మీదుగా నడిచి, ఇప్పుడు ప్రసిద్ధి చెందిన బోధి వృక్షం క్రింద కూర్చోవడానికి అతనికి కొంచెం అదనపు శక్తి వెలికివచ్చింది . "నాకు పరమాత్ముడు కనపడితే తప్ప నేను కదలను. అప్పుడు జ్ఞానోదయంతో లేస్తాను లేదా ఈ





భంగిమలోనే చనిపోతాను" అని నిశ్చయించుకుని కూర్చున్నాడు.

పౌర్ణమి అప్పుడే ఉదయిస్తున్నందున అతను పూర్తిగా జ్ఞానోదయం పొందాడు. కొన్ని గంటలపాటు అక్కడే కూర్చొని లేచాడు. ఒక సమానునిగా అతని సాధన యొక్క తీవ్రతను చూసి, సంవత్సరాలుగా, అతని చుట్టూ ఐదుగురు సహ ప్రయాణీకులు గుమిగూడారు. లేవగానే బుద్ధుడు మొదట చెప్పిన మాట "భోజనం చేద్దాం" అని. ఈ ఐదుగురు అవాక్కయ్యారు. గౌతముడు "నువ్వు నాలో పౌర్ణమి ఉదయించింది. నన్ను చూడు. నాలో వచ్చిన మార్పును చూడు. ఇక్కడే ఉండు" అన్నాడు గౌతముడు. కానీ వారు వెళ్లిపోయారు. తన కరుణతో కొన్నాళ్ల తర్వాత ఈ అయిదుగురిని ఒక్కొక్కరిగా వెతుక్కుంటూ జ్ఞానమార్గంలో పయనించాడు

గౌతముని.. బుద్ధుడిగా చేసిన బోధి వృక్షానికి పూజచేసే ఆచారం ఆ మహనీయుని జీవిత కాలంలోనే ప్రారంభమైంది.



బేతవన విహారంలో బుద్ధుడు బసచేసి ఉన్న రోజులలో ఒకనాడు భక్తులు పూలు తీసుకురాగా.. ఆ సమయంలో గౌతముడు ఎక్కడికో వెళ్లారు. బుద్ధుని దర్శనం కోసం భక్తులు చాలా సేపు వేచి చూసి ఎంతటికీ రాకపోవడంతో నిరుత్సాహంతో పుష్పాలను అక్కడే వదలి వెళ్లిపోయారు. దీనిని గమనించి బేతవన విహారదాత అనంద పిండకుడు.. పూజకు వినియోగం కాకుండా పుష్పాలు నిరుపయోగం కావడం అతనికి నచ్చలేదు. అనంతరం బుద్ధుడు వచ్చిన వెంటనే అనంద పిండికుడు ఈ విషయం వివరించాడు. ఆయన లేనప్పుడు కూడా పూజ సాగడానికి అక్కడ ఏదైనా వస్తువును ఉంచి వెళ్లవలసిందని కోరాడు. శారీరక పారిభాగాది (అవయవాలు) పూజలకు అంగీకరించని బుద్ధుడు.. బోధివృక్షం పూజకు అనుమతించాడు. తన జీవితకాలంలోనూ, తదనంతరమూ ఈ ఒక్క విధమైన పూజ సాగడమే తనకు సమ్మతమైందని చెప్పాడు. అప్పటినుంచీ బేతవన విహారంలో ఒక బోధివృక్షాన్ని నాటి పెంచడానికి ఆనందుడు నిర్ణయించాడు. గయలోని బోధివృక్షం నుంచి విత్తనం తెప్పించి నాటారు. అప్పుడు ఒక గొప్ప ఉత్సవం సాగింది. కోసలదేశపు రాజు తన పరివారంతో వచ్చి ఈ ఉత్సవంలో పాల్గొన్నాడు. వేలాది బౌద్ధభిక్షకులు తరలివచ్చారు.



బుద్ధుడు మరణించిన ప్రదేశం ఖుషీనగర్ అని నమ్ముతారు, దీనిని పరినిర్వాణ అని కూడా పిలుస్తారు. జనన మరణ చక్రం నుండి అతని చివరి తప్పించుకోవడం అతని మరణంతో వచ్చినట్లు భావిస్తున్నారు.

★★★




ఈ మాసం కవిత

# అనంతకాల నిరీక్షణ



ఎన్. లహరి




కుదురుగా ఉండలేను

అలాగని కుమిలి కుమిలి ఏడ్వనూ లేను

తీక్షణంగా చూడు

నీ అరక్షణపు వీక్షణకై నా అనంతకాల

నిరీక్షణను...

నువ్వు నింగివై మెరుస్తున్నప్పుడు

విహంగినై నిన్ను అందుకునేందుకే నా తాపత్రయం

నువ్వు భువివై విస్తరించినప్పుడు

కారుతున్న వెన్నెల జలపాతమై" నీలో కలిసేందుకు నా ఆరాటం...

ఏమని చెప్పను

అందుకోవాలని కలలుగన్న రాత్రులెన్నో

అందుకోలేక కిందపడ్డ రోజులెన్నో

ఇక నువ్వే నా దరికి వస్తే నేనే నీలో ఏకమై పోనా...

నీకు తెలుసో, లేదో....

నిండు పున్నమి జాబిలినై వేచి చూస్తూ

నీ ఎడబాటు తాలూకు దిగులు నన్ను కరిగిస్తున్నా

నువ్వు కరుణిస్తావనే ఆశతోనే ఇంకా జీవిస్తున్నా...

నన్ను నీలో వెతుక్కోవడానికే నేనింకా మిగిలున్నా

వేల అమవాస్యలను చూసిన నాకు
ఏ మేఘమూ అడ్డుకోని పున్నమి జాబిలివై వెలుగు విరజిమ్ముతావని ఆశగా ఎదురు చూస్తూ....







# ప్రాజెక్ట్ 2 ఆఫ్రికా






ప్రాజెక్ట్ 2ఆఫ్రికా' ( ప్రాజెక్ట్ పేరు ) అనేది ఇప్పటి వరకు రూపొందించిన అతిపెద్ద సబ్‌సీ ఇంటర్నెట్ కేబుల్. దీన్ని తయారు చేయడాని నాలుగేళ్లు పట్టింది. కనీసం ఒక బిలియన్ డాలర్లు ( సుమారు రూ. 8300 కోట్లు ) ఖర్చు అయి ఉంటుంది. యూరప్, ఆసియా, ఆఫ్రికాలను ఈ కేబుల్ ప్రాజెక్టు కలుపుతుంది.

33 దేశాల్లో 46 ప్రాంతాలను కవర్ చేస్తూ, ఎలాంటి అవాంతరాలు లేని ఇంటర్నెట్ ట్రాఫిక్‌ను అందించేందుకు దీన్ని సిద్ధం చేశారు.






ఈ కేబుల్‌కు చెందిన కొన్ని సెక్షన్లు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. వచ్చే ఏడాదికి ఈ కేబుల్ సంబంధించిన పనులన్ని పూర్తవుతాయి.ప్రస్తుతం ఆఫ్రికాలో సేవలందిస్తున్న అన్ని సబ్‌సీ కేబుల్స్‌కు చెందిన మొత్తం ఇంటర్నెట్ సామర్థ్యానికి మించిన సేవలను హైటెక్ కేబుల్ అందించనుంది.వివిధ దేశాలకు చెందిన నిపుణులు, మెటా, చైనా మొబైల్, వొడాఫోన్ లాంటి దిగ్గజ ఇంటర్నెట్ సంస్థలు, పెట్టుబడులతో చేపట్టిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్నెట్

ప్రాజెక్ట్ ఇది.‘2ఆఫ్రికా’ లాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు 70 శాతం ప్రపంచ జనాభాను ఆన్‌లైన్‌లోకి తీసుకొచ్చేందుకు ఉపయోగపడుతున్నాయి. ఈమెయిల్స్ పంపడం నుంచి ఆన్‌లైన్‌లో వీడియోలు చూడటం వరకు ప్రతి పనికోసం మనం సబ్‌సీ కేబుల్స్‌పైనే ఆధారపడతాం. కొన్నిసార్లు దేశమంతా కూడా కొన్ని కేబుల్స్‌పైనే ఆధారపడుతుంది. అప్పుడప్పుడు అవి బ్రేక్ అవుతుండొచ్చు. ఇంటర్నెట్ సేవలలో అంతరాయం ఏర్పడవచ్చు.

చేపల దాడులు, భూకంపాలు, కొండ చరియలు విరిగిపడటం, కొన్నిసార్లు అనుకోని విధ్వంసక ఘటనలు ఇంటర్నెట్ కనెక్టివిటీకి ప్రమాదకరంగా మారుతున్నాయి. అయితే, అతిపెద్ద ప్రమాదం, ముప్పు మాత్రం వివిధ దేశాలలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల నుంచే వస్తుంది.Top10VPN.com అనే సంస్థలో కనెక్టివిటీ రీసెర్చర్లు సేకరించిన వార్షిక డేటాలో, బ్లాక్ అవుట్‌ల ట్రెండ్ పెరుగుతున్నట్లు కనిపిస్తుంది. అంటే ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతున్న ఘటనలు పెరుగుతున్నాయి.భారత్‌లోనైతే, పరీక్షలలో మోసాలను అరికట్టడం నుంచి అల్లర్లను నిరోధించడం వరకు...చాలాసార్లు బ్లాక్ అవుట్‌ల వ్యూహాన్ని ప్రభుత్వం అనుసరిస్తుంది. 2019 నుంచి 2023 వరకు గత ఐదేళ్లలో షట్‌డౌన్ల సంఖ్య పెరిగినాయి .

గత ఐదేళ్లలో షట్‌డౌన్లు పెరిగాయని, అత్యంత ఎక్కువగా 2023లోనే కనిపించాయని తాజా పరిశోధనలలో వెల్లడైంది. 2019.. 134 షట్‌డౌన్లు,2020.. 93 షట్‌డౌన్లు,2021.. 57 షట్‌డౌన్లు,2022.. 130 షట్‌డౌన్లు, 2023.. 225 షట్‌డౌన్లు ఇప్పటి వరకు మరే ఇతర దేశాలలో లేని విధంగా భారత్‌లో ఎక్కువ షట్‌డౌన్లు కనిపిస్తున్నాయి. ఇవి పెరుగుతున్నాయి కూడా. ఇంటర్నెట్ పౌరుల హక్కు కాదని, కేవలం పరిపాలనా సాధనం మాత్రమేనని నాయకులు భావిస్తున్నారు. పరిస్థితులు ప్రమాదకరంగా మారుతున్నాయి. ప్రజల హక్కుగా ఇంటర్నెట్‌కు యూనివర్సల్ యాక్సెస్ కల్పించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇది కేవలంపౌరుల సేవ  కాదు హక్కు ’’ అని ఐక్యరాజ్యసమితి చెప్పింది.

ఇది కేవలం బ్లాక్ అవుట్లకు సంబంధించినది కాదని తెలిపింది. వరుసగా 13 ఏళ్ల నుంచి ఇంటర్నెట్ ఫ్రీడమ్ తగ్గుతూ వస్తుందని పరిశోధకులు చెప్పారు. ఇరాన్, మియన్మార్‌లో ఇది ఎక్కువగా ఉంది. చైనాలో కూడా అత్యంత దారుణమైన ఆన్‌లైన్ వ్యవస్థ ఉంది.ఇదేదో నిరాశతో చెబుతున్న విషయం కాదు. మనకు తెలిసిన ఇంటర్నెట్ క్రమంగా చచ్చిపోతోంది.

ఇంటర్నెట్‌ను నియంత్రించే విధానాలు పుష్కలంగా ఉన్నా, వాటిని ఉపయోగించే విషయంలో ప్రభుత్వాలు ఇంకా పూర్తిస్థాయిలో ఆసక్తి చూపకపోవడం వల్ల ఈ ట్రెండ్ ఒక దిశలో మాత్రమే వెళుతోందని నిపుణులు చెబుతున్నారు.

“ఇంటర్నెట్ అనేది గ్లోబల్ స్పేస్‌గా ఉంటూ.. ప్రభుత్వ నియంత్రణలను మించి ప్రజలను చేరుకుంటుందని తొలినాళ్లలో భావించారు. ప్రతిచోటా ఇలానే ఉండాలనుకున్నారు. కానీ, ఇదొక భ్రమ.’’ అని నేషనల్ డిఫెన్స్ యూనివర్సిటీ సీనియర్ రీసెర్చ్ ఫెలో జాకీ కెర్ర్ అన్నారు. టెక్నాలజీ ఎలా పనిచేస్తుందో సరిగా అర్థం చేసుకోలేనప్పుడు మాత్రమే ఇలాంటి భ్రమలు పుడుతుంటాయని కెర్ర్ చెప్పారు.

ఇంటర్నెట్ నియంత్రణలో చైనాను ప్రముఖంగా చెప్పుకోవచ్చు.






అత్యంత ఖరీదైన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లతో గ్రేట్ ఫైర్‌వాల్‌ను నిర్మించడం ద్వారా చైనా దీన్ని సాధించింది.ఇంటర్నెట్ లైవ్‌ను సెన్సార్ చేసేందుకు ప్రజలు ఏం షేర్ చేస్తున్నారు, ఏం మాట్లాడుకుంటున్నారో తెలుసుకునేందుకు ఇంటర్నెట్ వాచర్ల సైన్యాన్ని ఇది ఏర్పాటు చేసింది. ఈ పరికరాలు చౌకగా, తేలికగా దొరుకుతుండటంతో ఇతర దేశాలు కూడా దీన్ని అనుసరించేందుకు ప్రయత్నిస్తున్నాయి.

ఇంటర్నెట్ ఫోన్‌బుక్‌గా అభివర్ణిస్తున్న డొమైన్ నేమ్ సిస్టమ్‌ను తక్కువ ఖర్చులో సొంతంగా అభివృద్ధి చేసుకోవాలని రష్యా ఎన్నో ఏళ్లుగా ప్రయత్నిస్తోంది. దీని ద్వారా ప్రధాన అంతర్జాతీయ ఇంటర్నెట్ నుంచి సంబంధాలు తెంచేసుకోవాలని చూస్తోంది. యుక్రెయిన్‌పై పూర్తి స్థాయిలో యుద్ధం ప్రారంభించిన తర్వాత, ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో రష్యా వాటా 2 పాయింట్లు తగ్గింది.‘‘డిజిటల్ నిరంకుశతత్వం కచ్చితంగా పెరుగుతుంది’’ అని ఇంటర్నెట్ రైట్స్ గ్రూప్ ‘యాక్సెస్ నౌ’ కు చెందిన మార్వా ఫటాఫ్టా తెలిపారు. ఉదాహరణకు 2ఆఫ్రికా లబ్ధిదారులలో ఒకటైన సౌదీ అరేబియాకు అసమ్మతి స్వరాలను నిరోధించే, శిక్షించే, నియంత్రించే దేశంగా పేరుంది. ఇప్పుడు ఆ దేశ రాజధాని రియాద్‌కు ఈ కంపెనీ చేరుకుందిస్థానికంగా విస్తరించాలనుకునే కంపెనీలు ముందుగా ప్రభుత్వంతో ఒప్పందానికి రావాలని ఆ దేశం ఓ చట్టాన్ని కూడా రూపొందించింది. భారత్, తుర్కియే, జర్మనీలలో కూడా ఇవే నిబంధనలు వర్తిస్తున్నాయి.

పూర్తిగా పశ్చిమ దేశాల ఇంటర్నెట్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని కొన్ని దేశాలు ప్రయత్నిస్తున్నాయి. వాటిలో చైనా ముందు వరసలో ఉంది. ఎన్నో ఏళ్లుగా రష్యా పశ్చిమ దేశాల సంస్థలకు పోటీగా వచ్చే యాప్‌లను ప్రోత్సహిస్తోంది. యాండెక్స్ కంపెనీ గూగుల్, ఉబర్‌లను సవాలు చేస్తుంది. వీకే యాప్‌కు ఆదరణ పెరుగుతుండగా, ఫేస్‌బుక్ కు తగ్గుతోంది. యూట్యూబ్‌కు రూబ్యూట్ సమాధానంగా నిలుస్తుంది.యుక్రెయిన్‌పై పూర్తి స్థాయి ఆక్రమణ ప్రారంభించిన తర్వాత, రష్యాకు వ్యతిరేకంగా పనిచేసే అమెరికా సంస్థలను బలవంతంగా బయటికి పంపేయడానికి క్రెమ్లిన్ గట్టిగా ప్రయత్నిస్తోంది.

భౌగోళిక రాజకీయ ఘర్షణలు పెరుగుతుండటంతో, భారత్ కూడా ఎన్నో చైనా యాప్‌లను తన యాప్ స్టోర్ల నుంచి నిషేధించింది కొన్ని పశ్చిమ దేశాలు కూడా స్వేచ్ఛాయుత ఇంటర్నెట్‌కు మీద ఆసక్తి చూపడం లేదు. తమ దేశంలో పుట్టిన సోషల్ నెట్‌వర్క్‌ల ఆధిపత్యాన్ని చైనాకు చెందిన పలు యాప్‌లు సవాలు చేస్తుండటంతో, సైబర్ సెక్యూరిటీ పేరుతో టిక్‌టాక్‌ను రద్దు చేయాలని అమెరికా ప్లాన్ చేస్తోంది.

ఇంజినీరింగ్‌లో జరుగుతున్న అద్భుతాలు మనల్ని మరింతగా అనుసంధానించేందుకు ప్రయత్నిస్తున్నా, ఇంటర్నెట్ మాత్రం గతం కన్నా మరింతగా విచ్ఛిన్నమవుతోంది.ప్రతి సాంకేతికతకు ,మంచి చెడు ఉంటాయి . దానిని ఎలా ఉపయోగించుకుంటాము అనే దాని మీద ఆధారపడి ఉంటుంది అభివృద్ధి .బస్సులు , కార్లలో ప్రయాణిస్తుంటే ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నిషేధించటం లేదు కదా . ఇంటర్నెట్ కూడా అంతే , దానిని విచ్ఛిన్నం చేస్తే దాని నుంచి వెలువడే మంచి ఫలితాలను మనం కోల్పోతాము .

★★★





# విజయానికి సోపానాలు నినాదాలు

రాజకీయ నాయకులు అన్న తరువాత విమర్శలు చెయ్యకుండా ,నినాదాలు ఇవ్వకుండా ఉండలేరు .సినిమాల్లో పంచ్ డైలాగులు ఎలాగో రాజకీయాల్లో నినానాదాలు కూడా అలాగే . పార్టీల గెలుపు లో నాయకుల నినాదాలు కుడా చాల ముఖ్య పాత్ర పోషిస్తాయి . మరో పక్క అదే నినాదం కొన్ని సార్లు ఓటమిని రుచి చూపిస్తాయి . భారత ఎన్నికల చరిత్ర తిరగేస్తే లాల్ బహదూర్ శాస్త్రి మొదలుకుని ఇందిరాగాంధీ, వాజ్పేయి, మోదీ, కేజ్రివాల్ దాకా ప్రతి ఒక్కరి జమానాలోనూ ఆయా పార్టీల విజయాలకు దన్నుగా నిలిచి, రాజకీయాలను మలుపు తిప్పిన నినాదాలెన్నో. వాటిలో కొన్ని ఇప్పటికి జనం గుండెల్లో నుంచి ఇంకా చెరిగి పోలేదు .వాటిలో కొన్ని మీకోసం

## జై జవాన్, జై కిసాన్




లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన ఈ నినాదం ఇప్పటికీ మార్మోగుతూనే ఉంది. 1964లో నెహ్రూ మరణంతో ప్రధాని పదవి చేపట్టిన శాస్త్రికి యుద్ధం స్వాగతం పలికింది. 1965 భారత్–పాక్ వార్లో పోరాడుతున్న సైనికుల్లో జోష్ నింపేందుకు, మరోపక్క దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశంలో తిండిగింజల ఉత్ప త్తిని పెంచేలా రైతుల్లో స్థైర్యాన్ని పెంచేందుకు ఆయన ఈ నినాదమిచ్చారు. హరిత విప్లవానికి కూడా ఇది దన్నుగా నిలిచింది. తాష్కెంట్లో శాస్త్రి మరణానంతరం 1967లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇందిర సారథ్యంలో కాంగ్రెస్కు మళ్లీ విజయం సాధించిపెట్టిందీ ఇదే నినాదం!

## గరీబీ హటావో

1971లో ప్రతిపక్షాలు, సొంత పార్టీ చీలిక వర్గం ఏకమై ఎన్నికల పోరుకు దిగినా కూడా ఒంటిచేత్తో కాంగ్రెస్(ఆర్) ను గెలిపించుకున్నారు ఇందిరా గాంధి . పేదరికాన్ని నిర్మూలిద్దామంటూ ఆ ఎన్నికల సందర్భంగా ఆమె ఇచ్చిన ఈ స్లోగన్ జనాల్లోకి బలంగా వెళ్లింది.



## జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్

1996 సార్వత్రిక ఎన్నికల్లో 'బారీ బారీ సబ్ కీ బారీ, అబ్ కీ బారీ అటల్ బిహారీ' (అందరి వంతూ అయింది, ఈసారి అటల్ బిహారీ వంతు) అంటూ బీజేపీ పిలుపునిచ్చింది. దీనికి మచ్చలేని వాజ్పేయి ఇమేజ్ తోడై బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమికి అధికారం దక్కింది. తొలిసారి 16 రోజుల్లో పడిపోయిన వాజ్పేయి ప్రభుత్వం రెండోసారి 13 నెలలకే పరిమితమైంది. దేశాన్ని వృద్ధి బాటన నడిపేందుకు వైజ్ఞానిక రంగంలో స్వయం ప్రతిపత్తి సాధించాలంటూ 1998లో పిలుపునిచ్చిన 'జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్' నినాదం 1999లో బీజేపీకి విజయాన్ని అందించింది. మూడోసారి ఎన్డీఏ సర్కారును విజయవంతంగా నడిపారు వాజ్ పేయి.






## 'ఇండియా షైనింగ్'

దేశంలో సెల్ ఫోన్లను ప్రవేశపెట్టడం నుంచి 'స్వర్ణ చతుర్భుజి' హైవేల ప్రాజెక్టు తదితరాలతో ప్రగతికి పెద్దపీట వేసిన వాజ్పేయి సర్కారు 2004 ఎన్నికల్లో అతి విశ్వాసంతో బొక్క బోర్లా పడింది. ధరాభారం తదితరాలతో తాము సతమతమవుతుంటే 'ఇండియా షైనింగ్ (భారత్ వెలిగిపోతోంది)' నినాదంతో ఊరూవాడా ఊదరగొట్టడం జనానికి అస్సలు నచ్చలేదు. దాంతో బీజేపీ కొంప మునిగింది. వాజ్పేయి సర్కారు ఇంటిబాట పట్టింది.

## అచ్ఛే బీతే 5 సాల్, లగే రహో కేజ్రివాల్



నయా రాజకీయ సంచలనంగా దూసుకొచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రివాల్ను 2020లో ఢిల్లీ పీఠంపై మరోసారి బంపర్ మెజారిటీతో కూర్చోబెట్టిన స్లోగన్. 'ఐదేళ్లు బాగా గడిచాయి. సాగిపో కేజ్రివాల్' అన్న ప్రచారం ఓటర్లను ఆకర్షించింది. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 70 సీట్లకు ఏకంగా 67 దక్కించుకున్న కేజీవాల్ 2020లోనూ 62 సీట్లతో ప్రత్యర్థులపై 'చీపురు' తిరగేశారు.

## అబ్ కీ బార్ మోదీ సర్కార్

పదేళ్లపాటు ప్రతిపక్షంలో కూర్చున్న కమలనాథులకు 2014లో మళ్లీ అధికారం కట్టబెట్టిన స్లోగన్. నరేంద్ర మోదీని ప్రధాని అభ్యరిథగా ప్రకటించి, 'ఈసారి మోదీ ప్రభుత్వం' నినాదంతో బీజేపీ ఎన్నికల బరిలోకి దిగింది. ఇది కార్యకర్తల్లో జోష్ నింపడమే గాక దేశవ్యాప్తంగా మార్మోగి బీజేపీని గెలిపించింది. తర్వాత అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ కూడా 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' నినాదంతో ఇండో-అమెరికన్ ఓటర్లను ఆకట్టుకున్నారు.అలాగే 'అచ్ఛే దిన్ ఆయేంగే (మంచి రోజులొస్తాయ్)', 'చాయ్ పే చర్చ', సబ్ కా సాత్ సబ్ కా వికాస్ వంటి నినాదాలూ ఆ ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ (మరోసారి మోదీ ప్రభుత్వం)', 'మోదీ హై తో ముమ్కిన్ హై (మోదీతో సాధ్యం)' నినాదాలు వైరలయ్యాయి. ఈసారి కమలనాథులు 'తీస్ బార్ మోదీ సర్కార్' (మూడోసారీ మోదీ సర్కారు), 'అబ్ కీ బార్ 400 పార్' (ఈసారి 400 పై చిలుకు)' నినాదంతో ఎన్నికల బరిలోకి దిగారు.

## బై బై బాబు , రావాలి జగన్ -కావలి జగన్, బాదుడే బాదుడు

2019 లో బై బై బాబు అనే నినాదం ఎంతగా జనానికి చేరిందో అంతగా , కావలి జగన్ -రావాలి జగన్ కుడా జనం గుండెల్లో చేరుకొని ,వైస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసాయి .2024 ఎన్నికల్లో బాదుడే-బాదుడు , గడప గడపకు , సిద్ధం ,జై శ్రీరాం వంటి నినాదాలతో రాజకీయ పార్టీలు ఎన్నికల కురుక్షేత్రం లో తలపడుతున్నాయి . చూడాలి ఎవరి నినాదం ఎంత వరకు అందలం ఎక్కిస్తిందో

కేవలం రాజకీయాల్లో నే కాదు , వ్యాపారాల్లో ను నినాదాలు అవసరమే. కొన్ని వ్యాపార నినాదాలు చాల విచిత్రంగా ఉంటాయి కాని లోతుగా ఆలోచిస్తే ఎంతో అర్థం అందులో దాగి ఉంటుంది .ఉదాహరణకు , ఐ మాక్స్ సంస్థ నినాదం ,"థింక్ బిగ్ " అంటే గొప్పగా ఆలోచించు అని .ఐ మాక్స్ సినిమాలలో పెద్ద వెండి తెర ఉంటుంది ,దానికి సంకేతంగా ఈ నినాదం . అదే విధంగా ప్రముఖ ఒ టి టి సంస్థ నెట్ ఫ్లిక్స్ నినాదం "వాట్ నెక్స్ట్ " ఇది కుడా బాగా ప్రాచుర్యం పొందింది . తరువాత ఏ సినిమా చూడాలి అని ప్రేరేపిస్తోంది ఈ నినాదం . అలాగే హావెల్ ఫ్యాన్ల కంపనీ నినాదం " గాలి మారుతోంది ", సర్ఫ్ నినాదం " మరక్ మంచిదే ", xxx సబ్బు నినాదం " సంస్కరవంతమయిన సబ్బు వంటివి కొన్ని విజయవంతమయిన నినాదాలు .





# అంతర్నేత్రం



## ఒకరితో పోల్చుకోకు

మన జీవితంలో ఎక్కువశాతం కష్టాలకు మూలకారణం ఒకరితో పోల్చుకోవడమే. ఒకరితో పోల్చుకోవడం వల్ల తమ చేతుల్లో వున్న ఆనందాన్ని వదిలి తమ పరిధిలో లేని వాటికి ఎగబాకి లేని కష్టాలు తెచ్చుకుంటున్నారు. పోలిక ఈర్ష్యకు దారి తీస్తుంది. ఈర్ష్య, అసూయలు అన్నిటికన్నా దుర్భరమైన లక్షణాలు. ఈర్ష్య మానవుడ్ని లోలోపల దహించి వేస్తుంది. ఒకరితో పోల్చుకోవటం వల్ల మనుషులు తమలోని శక్తిని గ్రహించలేరు. దానివల్ల తన పరిధిలో సాధించగలిగిన విజయాలు సాధించలేక, నిరాశ నిస్పృహతో జీవితాన్ని అంతం చేసుకుంటున్నారు. మనుషులు ఉన్న దానితో తృప్తిపడక తమకన్నా ఉన్నతిలో వున్నవారి పట్ల ఈర్ష్య చెందుతూ జీవితాన్ని దుఃఖమయం చేసుకుంటారు.



విచిత్రమేమంటే తమకంటే ఎక్కువ కష్టాలలో వున్నవారితోగాని, తమకంటే తక్కువ స్థాయిలో వున్న వారితోగాని పోల్చుకోరు. ఒక కష్టంవచ్చి బాధ పడుతున్నప్పుడు, జీవితంలో ఇంతకన్నా పెద్ద కష్టాలు అనుభవించానా లేదా అని ప్రశ్నించుకోవాలి.

మహాభారతంలో దుర్యోధనుడు, రాజసూయయాగ సమయంలో పాండవుల సంపదను చూసి ఈర్ష్య చెంది, అది నిలువెల్లా దహించి చివరకు కురువంశ నాశనానికి దారితీసింది. ముఖ్యంగా చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంకొకరి పిల్లలతో పోల్చుకుని, ఆ స్థాయికి రాలేకపోతున్నారని దిగులు చెందుతుంటారు. ఇంకొంత మంది తమ పిల్లలకు సకల సౌకర్యాలు కల్పించాలని అప్పులు చేసిమరీ వాటిని సమకూరుస్తుంటారు. చివరకు అప్పుల ఊబిలో కూరుకుపోయి జీవితాంతం కుమిలిపోతారు.

ప్రకృతిలో ఎవరికి తాహతుకు తగిన ప్రతిఫలం వారికి ఇవ్వబడుతుంది. అంతకుమించి ఆశించి, భంగపడి ఆనందమైన జీవితాన్ని పాడుచేసుకోవడం అవివేకుల లక్షణం. ఒకే చెట్టుకు పూచే ఏ రెండు గులాబీలూ ఒకే విధంగా ఉండవు. కంటికి మాత్రం రెండూ ఆనందంగానే కనిపిస్తాయి. ఈ జగత్తులో ప్రతి ఒక్కరికి భగవంతుడు ఆనందమయ జీవితాన్ని ప్రసాదించాడు. కాని దాన్ని అందుకోలేని కోర్కెలతో మనమే పాడుచేసుకుంటున్నాము.

ఒకే చెట్టుకు పూచే ఏ రెండు గులాబీలూ ఒకే విధంగా ఉండవు. కంటికి మాత్రం రెండూ ఆనందంగానే కనిపిస్తాయి. ఈ జగత్తులో ప్రతి ఒక్కరికి భగవంతుడు ఆనందమయ జీవితాన్ని ప్రసాదించాడు. కాని దాన్ని అందుకోలేని కోర్కెలతో మనమే పాడుచేసుకుంటున్నాము.

ఒకవేళ పోల్చుకోవలసిన పరిస్థితులే తలెత్తినపుడు సదాశయాలకు, సత్కార్యాలకు ఉన్నతులతో పోల్చుకోవలడం ఉత్తమం. దానివల్ల మనిషి అంతరంగంలో మార్పువచ్చి సమాజానికి ఆదర్శప్రాయుడౌతాడు. ఇక్కడ కూడా ఒక చిన్న సూచన ఆదిశంకరుడు, వివేకానందులు తదితర మహాపురుషులతో పోల్చుకుని వారంత ఎదగలేకపోయామని చింతించటం కంటే, వారి మార్గాన్ని అనుసరించటం మేలు. ఎవరిస్థాయిలో వారు ధర్మంగా, నీతి నిజాయితీలతో సహజంగా జీవిస్తే ఆ జీవితాన్ని మించిన ఆనందం మరొకటి లేదు. జీవితం భగవంతుడిచ్చిన తెల్ల కాగితాల పుస్తకం. మొదటి పేజి, చివరి పేజి జనన మరణాలు మధ్యలో మనమెంత అందంగా చిత్రీకరించు కోగలిగితే ఆ పుస్తకం అంత అందంగా ఉంటుంది, లేదా చిత్తుకాగితాల బొత్తి అవుతుంది. మనం చేసే ప్రతి తప్పు ఒక పేజి లాంటిది, అవసర మనుకుంటే ఆ తప్పు అనే పేజీని చించివేయండి. కాని ఆ ఒక్క పేజి కోసం మొత్తం పుస్తకాన్నే పోగొట్టుకోకండి.



ఎందుకంటే అనుబంధాల కలయికే ఆ పుస్తకం. అలాగని తప్పులు చేస్తూ ఒక్కో పేజీని చించేస్తే చివరకు అట్టలు మిగులుతాయి. జీవితం ఎంతో మధురమైనది . దాన్ని ఆస్వాదిస్తూ అందంగా మలుచుకోవటం మన చేతుల్లో ఉంది . మనం రాస్కుకున్న జీవన గ్రంధం మరోకరికి మార్గం చూపాలి .

జీవితమంటే ఏమిటని ఒక కొడుకు తండ్రిని అడుగుతాడు .తండ్రి ఒక కవరులో తన సమాధానాన్ని రాసి పెట్టి ,నేను చనిపోయిన తరువాత తెరిచి చూడు అంటాడు .అలాగే కొడుకు తండ్రి చని పయిన తరువాత ఆ కవరు తెరిచి చూస్తే అందులో తెల్ల కాగితం కనపడుతుంది .
అంటే జీవతం తెల్లకాగితంలా ఈ మచ్చా లేకుండా గడిపేయాలి అని అర్ధం.అంటే ఎవరితో ప[ఒలిక వద్దు అనీ .
ఆ అర్ధం తెలిసిన కోడుకు తన తండ్రి చుపిన మార్గంలో అడుగు పెడతాడు
.★★★




ఈ శీర్షిక మీదే

# కొంటె ప్రశ్న –చిలిపి జవాబు



కిందటి నెల ప్రశ్న
దరిద్రుడి పెళ్ళికి వడగళ్ళ వాన ..మరి అదృష్టవంతుడి పెళ్ళికి ...?
116/–రూ.బహుమతి పొందిన జవాబు:
ఆకశమే హరివిల్లుగా మారి పందిరి వేసే
ఈ .అలేఖ్య

సాధారణ ప్రచురణకు ఎన్నికైన జవాబులు

దరిద్రుడి పెళ్ళికి వడగళ్ళ వాన ..మరి అదృష్టవంతుడి పెళ్ళికి ...?
కరోన మాస్కులు ..లాక్ డౌన్లు
శింగిరాజు శ్రీనివాసరావు

దరిద్రుడి పెళ్ళికి వడగళ్ళ వాన ..మరి అదృష్టవంతుడి పెళ్ళికి ...?
కానుకల వరద
.కె .ఎన్ .వి ఆంజనేయులు

దరిద్రుడి పెళ్ళికి వడగళ్ళ వాన ..మరి అదృష్టవంతుడి పెళ్ళికి ...?
విరగబూసే వెన్నల
యు .శారద

దరిద్రుడి పెళ్ళికి వడగళ్ళ వాన ..మరి అదృష్టవంతుడి పెళ్ళికి ...?
వాన దేవత వధువై వచ్చేనంట
....కె .అమృత జ్యోత్న

దరిద్రుడి పెళ్ళికి వడగళ్ళ వాన ..మరి అదృష్టవంతుడి పెళ్ళికి ...?
వాన జల్లు అక్షంతలు గా మారే
లక్ష్మి ప్రసన్న

ఈ నెల ప్రశ్న
ఆరోగ్యమే మహాభాగ్యం ...మరి ఐశ్వర్యమే .. ..?
జవాబులు ఏప్రిల్ 25 లోపు పంపండి
sumathi.potilu@gmail.com

కామెడీ సీరియల్



# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి



అలేఖ్య

సిటిలో డ్రగ్స్ వ్యాపారం జోరుగా సాగుతోంది, అందులో మన వాళ్ళు కూడా చాలామంది ఇన్వాల్వ్ అయినట్టు నాదగ్గర సమాచారం వుంది. నేను వాళ్ళ మీద యాక్షన్ తీసుకోక ముందే వాళ్ళు మారాలి. లేకపోతే పరిణామాలు తీవ్రంగా వుంటాయి.
. " జిల్లా ఎస్.పి తీవ్రమయిన స్వరంతో అక్కడున్న పోలీసు అధికారులందర్నీ హెచ్చరించాడు.

"తమలోనే వున్న ఆ బ్లాక్షీప్ ఎవరై వుంటారు అన్నట్టు అక్కడున్న వాళందరూ గుస గుస లాడుకోసాగారు.



**జరిగిన కథ**

ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉంది ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టేర్ని కలవల్నుకుంటారు వర్లు గారు . మునిసిపల్ కమిషనర్ ణి కలిసిన ఫలితం ఉండదు .హెడ్ కానిస్టేబులు రంగనాథం శంకరం దగ్గరకు చిన్న చిన్న కేసులు తీసుకువస్తుంటాడు .

**ఇక చదవండి**

”సైలెన్స్ “మరోసారి తీవ్రమైన స్వరం తో అరిచాడు ఎస్ .పి .ఆ అరుపుకు అందరూ నోటికి కుట్లు వేసుకున్నారు .
‘డ్రగ్స్ వల్ల సిటి లోని యూత్ అంతా దారి తప్పు తున్నారు. నేరాల సంఖ్యకూడా రోజు రోజుకి పెరుగుతున్నాయి. ఇక నుంచి పబ్బులు , రెస్టారెంట్లు ,కాలేజీలు, మాల్స్ దగ్గర నిఘా పెంచండి. వితిన్ ఏ మంత్ ఐ వాంటూ పుట్ యాన్ ఎండ్ టు దిస్ ఈవిల్’ అందరూ మౌనంగా ఎస్ పి వంకె చుస్తు కుర్చున్నారు ఉత్సవ విగ్రహాల్లా

“ఫ్రమ్ టుడే అన్వార్డ్స్ ఆల్ అఫ్ యు మస్ట్ వర్క్ ఆన్ దిస్”.’

ఒకే సర్ అన్నారు అందరూ ముక్త కంటంతో

ఎస్ .పి అక్కడ నుంచి చకచకా అడుగు లేస్తూ లేచి తన ఛాంబర్



వైపు వెళ్ళాడు . ఎస్ పి వెనకాలే ఇద్దరు డి ఎస్ పి లు ఆయన్ని అనుసరిస్తూ వెళ్ళారు

ఉమ చిన్నగా తను కుర్చున్న చోటు నుండి లేచి, చిన్నగా తన స్టేషన్ సి.ఐ మూర్తి గారిణి అనుసరించింది

కాన్ఫరెన్స్ హాలు నుండి బయట పడగానే , డిఎస్ పి సుందర రావు సైగ చెయ్యడంతో అక్కడే ఆగి పోయారు మూర్తి గారు, ఉమ మరో ఇద్దరు ఎస్.ఐలు

“విన్నారుగా మూర్తి గారు, ఎస్ పిగారు చాలా కోపంగా వున్నారు. సిటీలో ఎక్కువ పబ్బులు మీ ఏరియాలోనే వున్నాయి, ఏం చేస్తారోఏమో మీరు, వాటి మీద కన్ను వేసి వుంచాలి”

“ఆయనకేం సర్ ఎన్నయినా చెబుతాడు . అంతకు ముందు రైడ్ లో రెడ్ హాండడ గా దొరికారు, ఏమయ్యింది ఒక్కళ్లన్నా అరెస్టు అయ్యారా ?అంటూ డి.ఎస్ .పి వంక చూసాడు
“ “అందులో సినీ ఫీల్డుకు చెందిన వాళ్ళు, రాజ నాయకుల పిల్లలు అందరూ వున్నారు ,అందుకని





# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి
# కడుపుబ్బా నవ్వించే
# కామెడి సీరియల్

“అంటూ గొణిగాడు  సుందరరావు

“అందుకని వ్యాళ్లని ఒదిలేసి, రోడ్డు మీద పాని పూరి అమ్మకునే అమాయకుల్ని లోపలేస్తారు అంతేగా ?ఈ  సారి మాత్రం అంతకన్నా ఏమి జరగదులేసార్” “

“మూర్తి గారు మన సిస్టమ్ గురించి పూర్తిగా తెలిసిన మీరే ఇలా మాట్లాడితే, ఇక జూనియర్స్ ఎలా మాట్లాడు తారు చెప్పండి “ అంటూ కాస్త కోపం అన్నాడు.

“సారీ ‘సర్, పదమ్మా” అంటూ ఉమవంక చుస్తూ వడి వడిగా అక్కడి నుంచి నిష్క్రమించాడు. ఉమ మౌనంగా మూర్తి గారిణి అనుసరించింది.

జీప్ ఎక్కిన తరువాత, “ ఎందుకు సార్ అంత సీరియస్ అయ్యరు “అంటూ అడిగింది ఉమ

“లేకపోతే ఏమిటమ్మా చచ్చి చెడి ప్రాణాలకు  తెగించి మనం నేరస్థుల్ని పట్టు కుంటే, వాళ దగ్గర లక్షలకు లక్షలు లంచాలు మేసి వదిలేస్తారు ఈ పెద్దలు.. “

“డి.ఎస్.పి గారా...?’

“ఆయనకాదమ్మ, ఇరగ  దీసుకుని అరుస్తూ మనకు  నీతులు చెప్పాడే ఎస్.పి పరాంకుశం, వాడు”

ఈ సమాధానం ఊహించలేదో ఏమో ఓ క్షణం మౌనంగా వుండి పోయింది  ఉమ

“ నువ్వు ఈ స్టేషనికి రాక ముందు  నీ పోస్టులో  ఉన్న ఎస్.ఐ సురేష్ ఎందుకు చనిపోయాడనుకున్నావు .ఆ.ఎస్.పి గాడి వల్లే. రైడింగ్ జరుగుతోందని డ్రగ్



మాఫియాకి ముందుగానే ఉప్పు అందించటం తో వాళ్ళు ఎలర్టు అయిపోయి ఎదురు దాడికి  దిగటంతో పాపం సురేష్ అక్కడికక్కడే చనిపోయాడు “ . మేమందరం  చిన్న చిన్న గాయాలతో బయట పడ్డాం అంటూ చెప్పు కొచ్చాడుము మర్తి గారు

సార్ సుందర్ రావు గారు ఎటు వంటి వాడు” అనుమానంగా అడిగింది.

“మంచి వాడే ఉపయోగం ఏముంది. ఇవాళ మంచితనం పనికి రాదమ్మ మరీ ముఖ్యంగా డ్రగ్స్ మాఫియా దగ్గర. వాళ్ళను మట్ట పెట్టగలిగితేనే మనం ఎదురేల్లాలి లేక పోతే వాళ్ళు  నెలనెలా పడేసే కుక్క బిస్కెట్లు తింటూ, తోకలు ఊపుకుంటూ తిరగటమే మేలు

అప్పటికె జీపు పోలీస్టేషన్ కి చేరు కోవటంతో, ఒక్కసారిగా జీపులో  నుంచి దూకినంత పనిచేసి గబగబ స్టేషన్లోకి నడుచుకుంటు వెళ్ళి పోయాడు సి.ఇ. మూర్తి

ఉమ చిన్నగా ఓపు దిగి , ఎందుకింతగా ముర్తీ గారు ఎమోషనల్ అయ్యారు’ అని తనలో తను అనుకుంటూ వుండగా

ఉమ మనసులో మాటలు విన్నాడో లేక ఆమె ఆలోచనలు పసిగట్టాడో కాని, “ఉన్న ఒక్క కొడుకు  కళ్ళ ఎదుటే చనిపోతే ఏ తండ్రి మాత్రం ఎమోషనల్ కాకుండా వుంటాడు మేడమ్’ అంటూ ఉమ వైపు మాశాడు డ్రైవర్ హనుమంతూ

ఆ  మాటలు చెవిన పడగానే, అడుగు ముందుకు వేయకుండా  అక్కడే ఆగిపోయి “ఏమిటి హనుమంతూ






నువ్వంటున్నది
’
“అవును మేడమ్, ఇప్పుడు మీరున్న పోస్టులో మూర్తి గారి కొడుకు పని చేసేవాడు.కుర్రాడు కదా ఆవేశం ఎక్కువ. ఒక రోజు డ్రగ్స్ పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయని తెలిసి రైడింగ్కి వెళ్ళి ప్రాణాలు పోగు ట్టుకున్నాడు’ అంటు చెప్పుకొచ్చాడు.

అది విన్న మరుక్షణం ఉమ గుండెలపైన ఎదో భరించలేని బరువు పడినట్టు ఆడుగులో అడుగు వేసుకుంటూ స్టేషన్ లోపలికి దారి తీసింది ఉమ

★★★

కాలింగ్ బెల్ మోగటం తో , ఎవరై వుంటారారా అని శంకరం తలుపులు తీశాడు
ఎదురుగా తాతా రావు ఒక్కగానొక్క కొడుకు పద్మనాభం. అతని భార్య నిలబడి వున్నారు. శంకరాన్ని చూడగానే. “ఏరా శంకర్ ఎలా వున్నారు’ అంటూ పలకరించాడు పద్మనాభం .

శంకరం, పద్మనాభం చిన్న నాటి నుండి స్నేహితులు. కలిసి తిరిగి, ఉడిపాడి ఒకరి సంతోషాలు మరోకరు పంచుకుంటూ, ఒకరి కష్టం లో ఇంకొకరు అండగా నిలబడతూ ఎదిగిన వాళ్ళు, పద్మనాభం పెళ్లైన తరువాత వేరు కాపురం పెట్టటం తో వాళ్ళ మధ్య కాస్త దూరం పెరిగింది..

‘పద్మనాభాన్ని చూసి సంతోషంతో. రా రా లోపలి రా , రామ్మా నువ్వు కూడా.. “ అంటూ వాళ్ళ ణి లోపలికి తీసుకెళ్లాడు.

హాల్లో కుర్చుని పుస్తకం చదువుకుతున్న వర్లు గారు పర్మనాభం దంపతుల్ని చూడగానే “ ఏరా ఎలా వున్నారు.* వెళ్లేటప్పుడు మాట మాత్రం చెప్పలేదు.. కనీసం”

ఆ మాటలకు పద్మనాభం కాస్త సిగ్గు పడుతూ “మీకు అన్నీ తలు సుగా పెదనాన్నా “అంటూ దగ్గరకు వచ్చి వర్లు గారికి వంగి కాళ్ళకు దండం పెట్టబోయాడు

“తెలుసులేరా, లేలేలే ఏమిటిది” అంటూ పద్మనాభం భుజాలు పట్టుకుని పైకి లేపి పక్కన కూర్చో పెట్టుకున్నారు వర్లు గారు పద్మనాభాన్ని

పద్మనాభం , శంకరం అన్నదమ్ముల్లా మెలిగే వాళ్ళు .వర్లుగారిని పద్మనాభం పేదనాన్న అని పిలిస్తే శంకరం తాతారావుని అంకుల్ అని పిలి చే వాడు

వాళ్ళ మాటలు విని ఎవరచ్చారు అనుకుంటూ వంటగదిలోనుండి పద్మావతమ్మ హాల్లోకి వచ్చింది పద్మావతమ్మని చూడగానే. “ ఏం పిన్ని బాగున్నావా” అంటూ పలకరిం చాడు పద్మనాభం

“అదేమిట్రా నాన్నే పెదనాన్న అంటు ముసలాడిని చేసావు . మరి ఆవిడనేమో పిన్ని అంటావు’ అంటూ ఉడుక్కున్నారు వర్లు గారు

“అంటే మీరు మా నాన్న గారిన్నా వయసులో పెద్ద, పిన్ని మా అమ్మ కన్నా వయసు లో చిన్న అందుకని “ అంటూ ఏదో చెప్పబోయాడు

” అదెలా సాధ్యం రా? అంటే మీఅమ్మ కన్నా, మీ నాన్న చిన్న వాడా?” అని శంకరం వేలాకోళం చేసాడు

ఉరుకోరా, మీనాన్న ఎదో అంటే, నువ్వు ఇంకో అడుగు ముందుకేసి మరీ ఏడిపిస్తు న్నావు” అంటూ కొడుకుని కసిరింది పద్మావతమ్మ

“అలా గట్టిగా పెట్టు పిన్ని, వీడి కోర్టు తెలివి తేటలన్నీ ఇంట్లో చూపిస్తున్నాడు’ అంటూ శంకరం వంక వెక్కిరిస్తూ చూసాడు

“అది సరే , మీలో మీరే మాట్లాడుకుంటున్నారు . పాపం కోడలిపిల్ల ని.ఎవరూ పలకరించరే” అన్నారు వర్లు గారు

“రా అమ్మ. రా లోపలే కెళదాం అంటూ పద్మ నాభం భార్య కమలని చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకెళ్ళింది పద్మావతమ్మ

“ఇప్పుడు చెప్పురా ఏమిటి విశేషం.. ఏమిటి ఇలా చెప్ప పెట్టకుండా వచ్చారు “అంటూ సంకరం కుడా ఎదురుగ ఉన్న సోఫాలో



కూర్చున్నాడు

" విశేషం ఏమి లేదురా,కొత్త ఇంట్లోకి వెళ్ళిన తరువాత మిమ్మల్ని ఎవర్ని పిలవలేదు, అందుకని రేపు ఆదివారం డిన్నరికి పిలుద్దామని " జవాబిచ్చాడు పద్మనాభం "

"మమ్మల్ని సరే ,ఇంతకి మీ అమ్మానాన్నని పిలిచావా ?"అడిగారు వర్లుగారు"

"వాడేందుకు పిలుస్తాడురా ,మమ్మల్ని వద్దనుకునేకదా వెళ్ళిపోయింది "ఎప్పుడు వచ్చాడో తాతారావు వర్లు గారి ఎదురుగ నిలబడి అన్నాడు

"అరె నువ్వెప్పుడు వచ్చావురా, చూడలేదు , కూర్చో ,పద్మా మీ అన్నయ్య వచ్చాడు ,కాస్త కాఫీ "

" నావంక ఎందుకు రా నీకు కావాలంటే చెప్పు. చెల్లమ్మ నకోద్దమ్మ మీ ఆయనకే కాఫీ "శంకరంపక్కన కూర్చుంటూ అన్నాడు "సరెలేరా ఎవరో ఒకళ్ళకి, కనీసం ఇంటికొచ్చిన వాలకు కాఫీ అన్న ఇవ్వాళ లేదా ,మీ చెల్లాయి కి చెప్పు "వర్లు గారు ఉడికిస్తూ అన్నారు

" ఆ మాత్రం మర్యాదాలు మాకు తెలుసు లెండి ,ఎప్పుడొచ్చారు అన్నయ్య గారు "అంటూ అందరికి కాఫీ కప్పులు అందించింది పద్మావతమ్మ

" ఇప్పుడే నమ్మ ,పిల్లలు వచ్చారని తెలిసి మనసు ఆపుకోలేక " అని అంటుండగా

"పిల్లలు వచ్చారని నీకెలా తెలుసురా ?"

" ఆ నీకు ఉన్నట్లే మాకు ఉన్నారు వేగులు "

" అంటే మాఇంటి మీద రెక్కి చేస్తున్నావా "

"లేదు నాన్న నేనే కాల్ చేసాను "సంకరం సర్ది చెప్పాడు "

" చూసావా నికే కాదు వాడు నాకు కొడుకే "

"చుదారా మీ నాన్న ,స్నేహితుడి కొడుకునే సొంత కొడుకులా భావిస్తుంటే , నిన్ను వదిలి వాడు ఉండ గలడా?"అంటూ పద్మనాభం వంక చూసారు వర్లు గారు

"పద్మనాభానికి ఏమి మాట్లాడాలో తెలియక మౌనంగా ఉండి పోయారు

" వాడి తప్పేమీ లేదురా మీ చెల్లయే ఎంత చెప్పిన వినకుండా కోడలు పిల్లని రాచి రంపాన పెడితే వాడు మాత్రం ఏమి చేస్తాడు ' అంటూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు తాతారావు

"ఉరుకొండి అన్నయ్య గారు ,ఈయనకి పని పాట ఉండదు ,ఎప్పుడ ఎదో ఒక గోల చేస్తుంటారు "

"సారి రా ."అంటూ తాతారావు చేతులు పట్టుకున్నారు వర్లు గారు

" ఛ, మనలో మనకి సారి ఏమిటిరా ? కాకపోతే ఎవరో ఒకళ్ళు సర్దుకు పోవాలి ,మీ ఇంట్లో లా ,లది మా ఇంట్లో జరగాలా " అంటూ బాధ పడ్డారు

" సరే , ఆ టోపీ వదిలేయ్ , ఇంతకి డిన్నరికి వస్తున్నావా లేదా" అంటూ మాట మార్చారు వర్లు గారు

" ఏది వాడు పిలవందే , నన్ను పిలవక పోయిన పరవాలేదు ,వాళ్ళ అమ్మను పిలవకపోతే , ఆవిడా రాదు కదా ?"

" పిలుస్తాడు లేరా. ఆయినా ఇల్లు చూసి పెట్టింది నువ్వే నటగా..మన కాలనిలోనే..ఎవరో అంటే విన్నాను "

" అవున్రా నీ దగ్గర దాచేదేముంది, నా కళ్ళ ముందే ఉంటారని "

" అవునా ? తాతారావు అంకుల్" అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేసాడు శంకరం

" వీడి గురించి మీకేం తెలుసురా, చదువుకునే రోజుల్లో వీడు.." వర్లుగారు అంటుండగా

"ఇప్పుడవన్నీ ఎందుకు గాని , ముందు ఓడినగారిని పిలిచివద్దం పదండి " అంది పద్మావతమ్మ



" అందుకే నువ్వు నాకు నచ్చుతావు పద్దు ..పదండి వెళ్దాం " అంటూ పైకి లేచారు వర్లు గారు

"వచ్చిన పని పూర్తయినందుకు పద్మనాభం హాయిగా ఉపిరి పీల్చుకున్నాడు .

(ఇంకా ఉంది )

# 12 కోట్లు పలికిన టైటానిక్ వాచ్

ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలో 1912లో మునిగిపోయిన టైటానిక్ నౌకకు సంబంధించిన కథలు ఇప్పటికీ ప్రజలను కట్టిపడేస్తున్నాయి. ఈ నౌకలో ప్రయాణించి, ప్రాణాలు కోల్పోయినవారి జ్ఞాపకాలు చెక్కు చెదరకుండా నిలిచి ఉన్నాయి. అప్పటి ప్రమాదంలో మరణించిన అత్యంత సంపన్న వ్యాపారవేత్త జాన్ జాకబ్ ఆస్టర్ (47)కు గల గోల్డ్ పాకెట్ వాచ్ తాజాగా సరికొత్త రికార్డు సృష్టించింది. అమెరికాలోని హెన్రీ ఆల్డ్రిడ్జ్ అండ్ సన్ వేలం సంస్థ శనివారం నిర్వహించిన వేలంలో ఈ వాచీని రూ.12.17 కోట్లకు ఓ వ్యక్తి సొంతం చేసుకున్నారు. ఈ నౌక మునిగిపోతున్నపుడు ఓ



ప్యాసింజర్ వాయించిన వయొలిన్‌ను ఇదే సంస్థ 2013లో వేలం వేసింది. అప్పట్లో దానికి పలికిన ధర (1.1 మిలియన్ పౌండ్లు) రికార్డు సృష్టించింది.



## కవిత



# తక్షకుడు

ఈదర శ్రీనివాస రెడ్డి

ద్వైతమో ,అద్వైతమో అర్ధం కాకుండా ఉంది జీవితం
మనసుకి మేనికి అన్యోన్యత కుదరని ఎదో అవస్థ
గుండె గొంతులు వేరు వేరు భాషలు మాట్లాడుతున్నాయి
మెదడు మొద్దుబారుతున్నా తనవు మాత్రం తుళ్ళి పడుతోంది

నన్ను నేనే అనుకుని పొంగి పోయాను  ఇన్నాళ్ళు
నాలో వేల మంది కిక్కిరిసి పోయి ఉన్నారని తెలిసి విస్తుపోయాను
నాలానే ఉంటారు కాని నేను వాళ్ళలో ఎక్కడా లేను
వేయి తలల తక్షకుడి లా  లక్ష మెదళ్ల రాక్షసుడినిప్పుడు

నిత్యం నాలో ఒకటే  అలజడి నేనెవరో తెలియని వ్యధ
నా తీరు నచ్చక నన్ను విడిచిపోతానంటోంది అంతరాత్మ
నిరంతరం నాలోపల  నేనే ఎడతెగని వెదుకులాట
నన్ను నేను కనుగొనటానికి అంతులేని అన్వేషణ

ఇంకొకరి ఆలోచనల చెరలో బందీని కాలేనంటోంది చిత్తం
మరొకరి అడుగుల సాలలో ఒదగలేనంటోంది పాదం
వేరొకరి రంగుల బురఖాలో దాగాలేనంతోంది దేహం
ప్రతి ఒక్కరికి అడుగులకు మడుగులొత్త లేనంటోంది అభిమతం

ఇకనైనా నా చుట్టూ కంచెలు బిగించి గట్టిగా కట్టుకోవాలి
నాలోపలివాడు నన్ను దాటి పోకుండా కాపలా కాయాలి
ఇంకెవరు నాలోకి పరకాయ ప్రవేశం చెయ్యకుండా చూసుకోవాలి
అప్పుడే నాలో నేనొక్కడినే మిగులుతాను  అదే అద్వైతం



సాహితి సామ్రాట్ కథలు



ఈ నెల కథ

మొదటి బహుమతి పొందిన కథ

# అమ్మాయి మనసు

ఎం .కృష్ణ కుమారి

"ఈ కొడుకుల తల్లులు అందరూ, 'ఎక్కడా ఆడపిల్లలు లేరు లేరు' అంటారు గానీ, మహా ఆడపిల్లలకి ఏం సులువుగా పెళ్ళి కుదిరిపోతున్నాదా? మాకు తెలుసు ఆ ఇబ్బందులు" గీతాలక్ష్మి అంటున్న మాటలు లోపల ఉన్న భావనకి వినిపిస్తున్నాయి.

ఎవరితోనో ఫోనులో మాటాడుతోంది కాబోలు. తల్లి ప్రయత్నాలు అన్నీ తెలుసు భావనకి. కూతురుని పెద్దజీతగాడయిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కే ఇచ్చి పెళ్ళి చేయాలని తల్లి గీతాలక్ష్మి ప్రయత్నం.

తెలిసినవాళ్ళ ద్వారా, మేరేజ్ బ్యూరోల ద్వారా చాలా సంబంధాలు ట్రై చేసింది.ఇన్ఫోసిస్, టిసిఎస్ లాటి పెద్దకంపెనీలు, ఇంకా పెద్దవాట్లో మంచి పేకేజ్ ఉన్న పెళ్ళికొడుకుల తల్లితండ్రులతో మంతనాలు చేసింది. ఎక్కువమంది తమ కొడుక్కి సాఫ్ట్ వేర్ ఇంజనీరే కావాలి అన్నారు. ఒకరిద్దరు జాతకాలు పడలేదని చెప్పేరు.






భావన ఎమ్ కామ్, ఫస్ట్ క్లాస్. టీచర్ ట్రైనింగ్ అయింది. కంప్యూటర్ కోర్సులు చేసింది. ప్రస్తుతానికి కాంట్రాక్ట్ టీచర్ గా చేస్తోంది. తల్లికి ఇలా చేయడం ఇష్టం లేదు. అయినా ఊరుకుంది.
తండ్రి ముకుందరావు ప్రభుత్వ ఆఫీసులో మొదట గుమస్తాగా చేరి, ప్రస్తుతం సెక్షన్ ఆఫీసర్ గా చేస్తున్నాడు. భావనకి పదేళ్ళ వయసున్నప్పుడు తమ్ముడు పుట్టేడు. హైస్కూల్లో ఉన్నాడు.

గీతాలక్ష్మి మొదట్లో చక్కటి అనుకూలవతి అయిన భార్యలాగానే ఉండేది. ఏనాడో, పెద్దలు కట్టించిన ఇల్లు ఉండేది. అత్తామామలూ, ఆమె భర్తా అందరూ ఆ ఇంట్లోనే ఉండేవారు. ఆ సందులు చాలా చిన్నవి. పక్కనించీ నాలుగయిదు మెట్లు ఎక్కి లోపలకి వస్తే, మొదటే కొళాయి, బట్టలుతికే గట్టూ ఉండేవి. గ్రిల్ వరండా. వరండా అన్న పేరేగానీ, చాలా పెద్దది. సోఫాలు వేసినా ఇంకా చాలా ఖాళీ ఉండేది. లోపలకి వెళితే, రెండు పెద్ద గదులూ, ఒక బెడ్ రూమ్, వంటిల్లూ. డాబామీద ఒకగది. ఆ గది పిల్లలు చదువుకుందికీ, చుట్టాలు వస్తే సామాన్లు పెట్టుకుందికీ, ఇలా ఎన్నో విధాల ఆదుకొనేది. ఇంకా స్టోర్ రూమూ, దేవుడి గదీ.ఏవీ ఒక్కసారి కట్టినవి కావు. ఒకసారి ఒక గది కట్టి, తాపీగా కొళాయి పెట్టించి ఇలా కట్టినవి. కాస్త అడ్డదిడ్డంగా అనిపించినా, గదులు పెద్దవి. చుట్టాలు వచ్చినా ఇంట్లో ఏ సందడి అయినా బాగా సరిపోయేది. డాబా మెట్లమీదా, డాబామీదా, పూలచెట్లు కుండీల్లో వేసేదు ముకుందరావు. చుట్టుపక్కల ఇళ్ళన్నీ లాటివే. గీతాలక్ష్మి స్నేహితురాలు ఒకసారి అన్నాది "మనం డీసెంట్ గా ఉన్న ఇళ్ళలో ఉండకపోతే, ఆడపిల్లలకి మంచి సంబంధాలు రాడం కష్టం". గీతాలక్ష్మి బుర్రలో బాగా నాటుకుంది ఈ మాట.

పాతిల్లు అమ్మేసి, మంచి ఎపార్టమెంట్ కొనుక్కుందాం అని భర్త దగ్గర గొడవ మొదలెట్టింది. తన తండ్రి పరంగా వచ్చిన ఆస్తి అమ్మడానికి ముకుందం అసలు ఒప్పుకోలేదు. ఆ ఇంట్లోనే ఉంటే, భావనకి మంచి సంబంధం రాదని గీతాలక్ష్మి పంతం పట్టడంతో గీతాలక్ష్మికి నచ్చిన ఎపార్టమెంట్ కి అద్దెకి మారిపోయేరు. సొంతిల్లు మేడమీద గది ఉంచుకొని మిగతాది అద్దెకి ఇచ్చేసేరు. ముకుందానికి తెలీకుండానే ఎప్పుడో,

ఇంట్లో పెత్తనం గీతాలక్ష్మి చేతిలోకి
చల్లగా, చాపకింద నీరులా వచ్చేసింది.కొడుకు శ్రీహరికి కొత్త ఇల్లు ఏమాత్రం నచ్చలేదు. పాతింట్లో మేడమీద గదిలో చదువుకున్నా, మెట్ల మీద కూచున్నా ప్రశాంతంగా ఉండేది. ముందు వసారాలో కాసేపు చదువుకున్నా బుర్రకి వంటపట్టినట్టు ఉండేది. ఇక్కడ రెండు బెడ్ రూములు ఉన్నా, తల్లితండ్రులది ఒకటి, ఇంకోటి భావనది. వాడికి ఇరుకు బాధ చాలా తెలుస్తోంది.

తల్లికి తండ్రే ఎదురుచెప్పలేక ఉన్నాడు. వాడి చిన్న బుర్రకి అలాటివి తట్టవుకూడా. వాడి పరిస్థితి బోధపరచుకున్నది భావన ఒక్కతే. తమ్ముడితో ఆప్యాయంగా "ఈగది నాకెందుకు హరీ.... నువ్వు తీసుకో" అంది. తల్లి ఒప్పుకోదని శ్రీహరికి తెలుసు. 'ఎందుకులే' అని ఊరుకున్నాడు.

కొత్త ఇంటికి వచ్చిన దగ్గరనించీ గీతాలక్ష్మి సంబంధాలు జోరుగా చూడ్డం మొదలెట్టింది. తరచూ కూతురిని తీసుకొని బ్యూటీ పేర్లర్ కి వెళ్ళి, తను పెడిక్యూర్ చేయించుకోడం, భావనకి బ్లీచింగ్, ఇంకా అక్కడ చెప్పినవన్నీ చేయడం మొదలెట్టింది. అయినా ఎక్కడా గీతాలక్ష్మి కోరుకుంటున్న స్థాయీ సంబంధాలు దొరకటం లేదు.

భావన తీవ్రంగా ఆలోచిస్తోంది. ఆరోజు స్కూల్ నించీ వస్తూ ఉంటే కృష్ణప్రసాద్ కనిపించేడు. అతను భావనా వాళ్ళ సొంతింటికి ఎదర వరసలో నాలుగో ఇంట్లో ఉండేవాళ్ళ అబ్బాయి. బిఎస్సి చదివి, కంప్యూటర్ కోర్సులు చేసేడు.ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. బేంక్ప రీక్షలు రాసేడు. అతనిలో ఆత్మవిశ్వాసం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. "ఏం





భావనా... ఇల్లు మారిపోయేరు. పాత స్నేహితులని కూడా మర్చిపోయేవా?" నవ్వుతూ పలకరించేడు.

"అవునా... ఇల్లు మారితే మనసులు కూడా మారతాయా? ఈ సంగతి ఇప్పుడే నాకు తెలిసిందిలే..." భావన రిటార్ట్ ఇచ్చింది. సరదా మాటలు, చిన్నతనాలు చాలా మాటాడుకున్నారు. మాటాడుతూ, మాటాడుతూ చటక్కున అన్నాడు ప్రసాద్. "భావనా, నీకు పెద్ద ఇంజనీరుతో, పెళ్ళి చేయాలని మీ అమ్మ ఆశగా ఉందని అందరూ అంటున్నారు. నేను మీ అమ్మ ఆశలకి ఎక్కడా అందను, అయినా నీ దగ్గర ప్రొపోజ్ చేయకుండా ఉండలేక పోతున్నాను"

భావన ఉలిక్కిపడింది.

"కృష్ణా మనం చిన్నపిల్లలం కాదు. ఆ

మాటకి వస్తే మీ ఇంట్లో మాత్రం ఎందుకు ఒప్పుకుంటారు?" అంది

"మా అమ్మకి నువ్వంటే చాలా ఇష్టం.

చెల్లి పెళ్ళి అయిపోయిన తరవాత, నా పెళ్ళి మాటలు ఎవరో ఒకరు తెస్తూనే ఉన్నారు. పక్కింటావిడ 'ఏం రుక్మాదినా, మీవాడికి భావనని చేసుకోవచ్చుగా, జోడీ చక్కగా బాగుంటుంది' అంది. 'అయ్యో, వదినా, గీత వదిన కోరికలకి మేం ఎక్కడ తూగుతాం... ఆశలకయినా అర్హత లేనివాళ్ళం మేం' అంటూ ఆవేదన చూపించింది" కృష్ణప్రసాద్ మిమిక్రీ చేస్తున్నట్లు చెప్తూ ఉంటే భావన కిలకిలా నవ్వింది.

"నవ్వు, నీకు నవ్వులాటగానే ఉందికదూ" ఉక్రోషంగా అంటున్న అతనిమాటలకి మళ్ళా నవ్వి "ఏది కృష్ణా, నువ్వు ఇప్పుడే కదా, నీ మనసు చెప్పేవు. నేను అమ్మా వాళ్ళతో కూడా మాటాడాలి. ఇంతకీ నువ్వు ఈమాటమీద ఉంటానంటేనే సుమా" భావన అంటే దిగ్గున భావన పక్క చూసి "భావనా.. అంటూ ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

ఆ స్పర్శ వెచ్చగా ఉంది. అతని ఆర్తి అంతా అతని వేళ్ళలోంచి కరెంట్ ప్రవహించినట్టు భావన గుండెల్లోకి సరాసరి వెళ్ళింది.కళ్ళు దించుకుని "కొంచెం గడువియ్యి కృష్ణా" అంటూ చెయ్యి విడిపించుకొని ముందుకి కదిలింది. వెనకనించీ కృష్ణప్రసాద్ తన పక్కే చూస్తున్నాడని కళ్ళులేని ఆమె వీపు గగుర్పాటుతో చెప్తోంది.

నెలరోజుల కిందట జరిగిన ఘట్టం తలపుకి వస్తోంది భావనకి. తల్లి ఒక మేరేజ్ బ్యూరో ద్వారా వచ్చిన సంబంధం వివరాలన్నీ రాబట్టింది.

అబ్బాయి ఐఐటి చేసి కేంపస్ లో మంచి కంపెనీకి సెలెక్ట్ అయి, ముంబైలో మంచి ఉద్యోగం చేస్తున్నాడు. ఫొటొలో చాలా స్మార్ట్ గా ఉన్నాడు. ఒక్కడే కొడుకుట. తల్లీ తండ్రులు కోనసీమలో చాలా ధనవంతులు. వాళ్ళు భావన ఫొటో చూసి నచ్చుకున్నట్టు కబురు తెలిసింది.

గీతాలక్ష్మి ఆహ్వానం చూసుకొని పెళ్ళి చూపులకి వస్తారు అని మధ్యవర్తి చెప్పేడు. గీతాలక్ష్మి ఆనందానికి హద్దు లేదు. పెళ్ళి కుదిరిపోయినట్టే మాటాడింది.

పెళ్ళి ఎంత గ్రాండ్ గా చేయాలో, ఎక్కడ చేయాలో ఆపకుండా చెప్తుంటే, ముకుందరావు అడ్డు తగిలి "మొదట అమ్మాయీ, అబ్బాయీ ఒకళ్ళనొకళ్ళు చూసుకొని తేల్చుకోనీ, అప్పుడు కదా తరవాత మాటలు" అన్నాడు. గీతాలక్ష్మి సర్రున లేచింది. "మీరేమన్న కన్నతండ్రి అండీ, కూతురుకి ఇంత మంచి సంబంధం కుదురుతున్నాది అన్న ఆనందం పిసరంతయినా లేదేమి? అన్నాది అసహనంగా.

భావన తండ్రి పక్క చూసింది. అతను మాటాడకుండా అక్కడనించీ వెళిపోయేడు. తరవాత పెళ్ళి చూపుల్లో తెలిసింది.అబ్బాయి డైవోర్సీ అని. అబ్బాయి తల్లి " అసలు పెళ్ళిఅయినట్టే కాదండీ, దొంగది మమ్మలని మోసం చేసింది. ఆరునెలలు ఉండి పారిపోయింది. అది అన్య మతస్తుడిని ప్రేమించింది. తల్లితండ్రుల బలవంతం మీద





ఈ పెళ్ళి చేసుకుందిట. తరవాత ఆ ప్రేమించినవాడితో పారిపోయింది " కసిగా అంది ఆవిడ మాట మాటలో తమ దురదృష్టం కొద్దీ ఇలాటి సంబంధానికి వచ్చేం కానీ, లేకపోతే ఎంతో గొప్ప సంబంధం చేసుకోవలసిన గొప్పవాళ్ళం అన్న ఉద్దేశం నిర్మొహమాటంగా ప్రకటిస్తూనే ఉంది.

గీతాలక్ష్మి "అబ్బాయీ, అమ్మాయీ మాటాడుకుంటారేమో" అనబోతుంటే "అబ్బే అంత మాటాడుకుందికి ఏం ఉంటుంది లెద్దురూ, నేను అన్నీ చెప్పేసేనుగా" అని మొహానికి ఒక వంకర నవ్వు పూనుకొని లేచింది.

గీతాలక్ష్మి మొహంలో కాస్త అనీజీ భావం కనిపించింది. రెండు రోజుల తరవాత ముకుందరావు

గీతాలక్ష్మితో గట్టిగా చెప్పేడు. 'ఈ అబ్బాయి, తల్లీ పెట్టిన హింసకి,మొదటి అమ్మాయి గృహహింస కేస్ పెడితే, ఎలాగో డబ్బు కుమ్మరించి కేసునించీ బయట పడ్డారని,అబ్బాయికి తాగుడు బాగా అలవాటని, ఇలాటి సంబంధం తన కూతురికి పనికిరాదని.'భర్తతో గీతాలక్ష్మి అబ్బాయి తరపువాళ్ళ పక్కనించే తెగ వాదించింది. "ఈ రోజుల్లో ఆపాటి తాగని మగపిల్లడు ఉండడు. ఆముందు పిల్ల కేరక్టర్ మంచిది కాదని చెప్పేరు కదా, మగపిల్లాడి తల్లి కాస్త బింకంగా ఉంటుంది లెద్దురూ... మనపిల్ల తరవాత గడుసుగా మొగుణ్ణి తనవేపు తిప్పుకుంటే చాలదా?" అంటూ చెలరేగింది.

ముకుందరావు ఒప్పుకోకపోడంతో పాటు, ఆమెకి కూడా వేరేవాళ్ళ ద్వారా ఇంకొన్ని భయపెట్టే వివరాలు తెలీడం తగ్గింది. అయినా ఎక్కడో గీతాలక్ష్మికి ఈ సంబంధం వదులుకోడం తప్పేనేమో అనిపిస్తూనే ఉంది. అలాటి భావం వచ్చేలా సణుగుతూనే ఉండేది.

అలాటప్పుడు తమ్ముడికి బాగులేదని తెలిసి చూసి వస్తానని వెళ్ళింది. తమ్ముడిని కంటికిరెప్పలా మరదలు చూసుకుంటోంది కానీ, అక్కడ విన్న సంగతులకి గీతాలక్ష్మి తారుకొట్టింది.

మరదలికి ఇరుగుపొరుగు అందరూ స్నేహితులే.. మధ్యాహ్నం అయేసరికి అందరూ మరదలి ఇంటి నడవాలో చేరతారు. కబుర్ల మధ్య రాని టాపిక్ఉండదు. "పెద్ద డాక్టర్ అని కట్నం, లాంఛనాలూఅన్నీ పెట్టి మా అక్క కూతురుకి పెళ్ళి చేస్తే, నెలతిరిగేసరికి వాడికి ముందే వేరేకులం అమ్మాయితో లివింగ్ లైఫ్ ట. అది ఉన్నాదిట. మా బావ అడగడానికి వెళితే అబ్బాయి తల్లీ, తండ్రీ 'మీ పిల్లకి కరుకూ చురుకూ లేదు' అని అవమానించేరట" ఒకావిడ చెప్పింది.

"ఏం పెళ్ళిళ్ళూ. ఈ నెట్ లే చూసి ముక్కూమొహం తెలీని వాళ్ళకి ఇచ్చిచేస్తే ఏమవుతుందో భయమే?" అంది ఇంకొకామె. వదినగారి ముఖం చూసి మరదలు కాస్త నవ్వుతూ "అబ్బే అందరూ ఒకలా ఎందుకుంటారు? మా మావ కూతురుకి నెట్ లో చూసే చేసేరు. ఎంత మంచివాళ్ళో.." అంది

"ఏదో ఒక్క చోట అలా అయిందేమోగానీ, 'ఈ రోజుల్లో అమ్మాయీ, అబ్బాయీ ఏకాభిప్రాయంకి వస్తేనే పెళ్ళి చేయాలి' అంటారు మావారు" మూతి తిప్పింది మొదట మాటాడినామె.

అప్పటినించీ కొత్త సంబంధాలు చూడాలంటే కాస్త మనసు పీకుతున్నాది గీతాలక్ష్మికి.

భావన ఆలోచనలు ముగించి తల్లి తండ్రులిద్దరినీ పిలిచి తన మనసులో కృష్ణప్రసాద్ ప్రొపోజల్ తనకి ఇష్టమే అని చెప్పింది.

"ఏవిటీ?" గీతాలక్ష్మి షాక్ తగిలినట్టే అరిచింది.

"వాడికి ఎంత ధైర్యమే? నీకు ఎంత గొప్ప సంబంధాలో చూస్తూ ఉంటే, నిన్ను మాయ చేద్దాం అని చూస్తున్నాడు" కసిగా అంది.

"ఎవరు గొప్ప అమ్మా? చదువూ ఉద్యోగం గొప్ప చూసుకొని ఆడవాళ్ళని నానా హింసా పెట్టడం, అమ్మాయి తల్లితండ్రులని ఈసడించి, అవమానించడం






ఇవన్నీ గొప్ప సంబంధం లక్షణాలా?" భావన

"ఎక్కడో ఒక్కడు అలా ఉంటే మంచి హోదా ఉన్నవాళ్ళందరినీ ఆ గాటిన కట్టేడం తెలివి కాదే?" గీతాలక్ష్మి అరిచింది.

"నేనే చెప్పేది అదేనమ్మా.. మనకి ఆనందం, భద్రతా,విలువా ఇచ్చే మనుషలతో కలిసిమెలిసి ఉండాలి.

జీవితం పంచుకోడం కూడా చిన్న విషయం కాదు"

"నీకు అనుభవం తక్కువ భావనా" ఈసారి ఆవేదనగా అన్నాది గీతాలక్ష్మి.

"అమ్మా, నువ్వు స్తిమితంగా ఆలోచించు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డాక్టర్లే మనుషులు అన్నట్టు మిగతా ఎవరూ మంచి పెళ్ళికొడుకులు కానట్టూ దేనికి ఆలోచిస్తావ్?" అడిగింది.

"నువ్వు సుఖపడాలని. ఇవాళసమాజంలో వృత్తి బట్టీ, వాళ్ళు నివసించే ఇల్లు పరిసరాల బట్టే విలువలు. 'డబ్బు లేనివాడు సుబ్బికి కొరగాడు' అన్న సామెత లేదా?" తల్లి.

"అమ్మా సుఖానికి నువ్వు ఈ నిర్వచనం ఇస్తున్నావు. నేను వేరే నిర్వచనం ఇస్తాను. నువ్వు కోరుకొనే వాళ్ళు వాళ్ళకన్నా పెద్ద చదువులు, ఉద్యోగాలు ఉన్న ఆడపిల్లల వెనక పడతారు. నాకు ఆ మోజులేదు. కృష్ణది స్వచ్ఛమైన మనసు. చాలా తెలివయినవాడు. సందులు ఇరుకయితే ఏమయింది?

మనసులు చాలా విశాలమయినవి. ఈవిశాలమయిన ఇళ్ళలో ఉన్న ఇరుకు మనసువాళ్ళు అతని గోటికి పోలరు" తనూ కచ్చితంగా అన్నాది భావన.

"అయినా ఏం వుందని పెళ్ళికి ఎగబడుతున్నావే? ఓ మంచి ఉద్యోగమా? హోదావా?" ఈసడించింది గీతాలక్ష్మి.

"మరి నాకేం ఉందని పెద్దపెద్ద హోదాలున్న వారి ఇళ్ళచుట్టూ తిరుగుతున్నావు?"

"నోరుముయ్యి.... నిన్ను కనిపెంచిన తల్లిని. నాకు తెలీదా?" కరకుగా అరిచింది గీతాలక్ష్మి. ఆమె మనసు లోపల్లోపల కూతురు తను గీసి ఉంచిన గీతలు దాటేసిందని తెలుస్తోంది.

కోపంగా ముకుందం పక్క చూస్తూ "ఏమండీ... మాటాడరేం? మీకూతురి మాటలు వినపడటం లేదూ?" భర్తవేపు తిరిగి అన్నాది.

ముకుందం ఇబ్బందిగా చూసేడు.

"గీతా... ఒక మాటకి జవాబు చెప్పు. మన పెళ్ళికి నేను గుమస్తాని. అమ్మా నాన్నా ఉన్న ఇల్లు తప్పితే మనకి ఏమీ లేదు. ఇవాళ ఈ స్థాయికి వచ్చేం. మనం ఏం తక్కువ కాదని నువ్వు నిజంగా అనుకుంటే, మన భావన అభిప్రాయాలకి విలువ ఇవ్వాలి కదా..." అన్నాడు.

భావన సంతోషంగా తండ్రిని చుట్టుకు పోయింది.

"ఆఖరికి ఇందుకా, నేను ఇన్ని ప్రయత్నాలు చేసింది... ఇందుకా ఈ
ఇరుగు పొరుగు సంబంధానికా ఇల్లు
మార్చి మరీ దేవుల్లాడింది?" ఈసారి
గీతాలక్ష్మి కంఠంలో జీర వచ్చింది.

భావన తల్లి భుజం మీద వాలింది. "అమ్మా... నువ్వు మనసు పెట్టి ఆలోచించు. నువ్వు ఎంచుకున్న పెళ్ళివారికి, నన్ను ఇచ్చి చేస్తే ఇరవై లక్షల పైమాటే ఖర్చు. 'ఈ కృష్ణప్రసాద్ వాళ్ళ అమ్మ మాత్రం ఊరుకుంటుందా' అని నీకు అనుమానం ఉందేమో? నేను మొదటే కృష్ణతో చెప్తాను. 'పెళ్ళి చాలా సింపిల్ గా జరగాలి. ఖర్చులు మనిద్దరి సంపాదనల మీదే పెట్టాలి' అని. అతను ఒప్పుకుంటాడని నాకు నమ్మకం ఉంది. మీకు ఇష్టం అయితే, మా ఫ్యూచర్ కి అవసరం అయినపుడు ఆ డబ్బు ఖర్చుపెట్టండి. లేకపోయినా నేను అడగను.

గీతాలక్ష్మి నిశ్శబ్దంగా వింటున్నాది."ఇంక మేం ఎలా బతుకుతాం అని ఏమీ






బెంగపెట్టుకోకు. ఇప్పుడున్నఉద్యోగాల మీద వచ్చేది చాలు. అయినా మేం ఇంతటితో ఆగం. బేంకు ఉద్యోగానికి తను ట్రై చేస్తున్నాడు. నేను ట్యూషన్ సెంటర్ పెట్టి, అలా స్కూల్ లా డెవలప్ చేస్తాను. మీరూ, అతని తల్లితండ్రులు నాకు మోరల్ సపోర్ట్ ఇస్తే చాలు" ఆపింది భావన.

చేష్టలు ఉడిగినట్టు చూస్తోంది గీతాలక్ష్మి. ఆమె బుద్ధి కూతురు చెప్పినది నిజమే అంటున్నాది.

భావన మళ్ళా అన్నాది "నా కళ్ళముందు, ఎవరికీ తీసిపోని బతుకు బతుకుతూ మేం ఇద్దరం కనిపిస్తున్నాం అమ్మా... ఇప్పుడు మీరు మాకు సాయం.... కొన్నేళ్ళుపోతే, మేఁవే మీకు సాయం. ఈ తియ్యటి జీవితం వదులుకొని ఎక్కడికో వెళ్ళాలని నాకు లేదమ్మా"

ఆ రోజుకి ముగ్గురూ అంతటితో ఆపేరు. తన పెళ్ళి టాపిక్ వచ్చినప్పుడల్లా భావన స్థిరంగా, బలంగా తన అభిప్రాయాలు చెప్తున్నాది.

ఏ రోజు అప్డేట్స్ఆ రోజు కృష్ణప్రసాద్ కి చెప్తూనే ఉన్నాది. అతను హుషారుగా "అన్నీ మంచి శకునములే" అన్నపాట ఈల వేసేడు.

ముకుందరావు కూతురుకి సపోర్ట్ చేస్తూ, గీతాలక్ష్మితో అన్నాడు. "తెల్లవారిలేస్తే విడాకులు, మోసాలూ, ఆడో, మగో ఎవరో ఒకరి అహంకారలతో పెళ్ళిళ్ళు ఫెయిల్ అవడమే వింటున్నాం గీతా, ఇలాటప్పుడు తెలీనివాళ్ళకి భావనని ఇచ్చి రిస్క్ తీసుకోడం కన్నా, పుట్టినప్పటినించీ తెలిసిన కృష్ణకి ఇచ్చి చేయడమే ఉత్తమం. నువ్వు మనసు పెట్టి ఆలోచించు" గీతాలక్ష్మి మాటాడలేదు.

"మరొక్కమాట గీతా, నీకు కృష్ణమీద చిన్నచూపు ఉండకూడదు. ఈ పెళ్ళి అయితే, మన హరి ఎంతో, కృష్ణా అంతే అవాలి మనిద్దరికీ... లేకపోతే చిన్నబోయేది మన కూతురే... గురుతుంచుకో"

గీతాలక్ష్మి తేరుకుంది. భర్త పక్క కాస్త నవ్వు మొహంతో చూసి "పదండి...మరి రుక్కొదినతో మాటాడాలి కదా"అంది. భావన సంతోషంతో తల్లిని కావలించుకుంది.

పిపీ పిప్పీపీ డుండుం డుం డుం అంటూ భావన కలలు నిజమయేలా సింపిల్ గా ఇంటిముందు పెళ్ళిపందిరి.

కోటికళలతో కృష్ణప్రసాద్ భావనల జంట

సమాప్తం .



## సాహితి సామ్రాట్ కథల పోటీ

ఈ నెల
కథ

# డార్లింగ్ డాల్ .

**మొదటి బహుమతి పొందిన కథ**

వేలూరి ప్రమీల

ఆగ్రాలో పేరున్న స్టార్ హోటల్ నిర్వాహకుడు, అథర్వ- - - సిటీలో కొత్తగా మరొక హోటల్ బ్రాంచ్ ను ఏర్పాటు చేయటానికి అనువైన స్థలంలో కట్టిస్తున్న బిల్డింగు పనులు చూసుకుని వెనుదిరుగుతున్నాడు. ముప్పె ఆరేళ్ళ ఏళ్ల వయసు, క్షణం తీరికలేని బిజినెస్ వ్యవహారాలతో పెళ్లి ప్రసక్తే లేకుండా ఇంతవరకూ జీవితం గడిచిపోయింది.  ఆంధ్రా నుంచి ఆగ్రాకు వలస వచ్చిన తాతలనాటి తరం మొదలుపెట్టిన హోటల్ బిజినెస్ ను, వారసత్వంగా పుణికి పుచ్చుకున్న అథర్వ, హోటల్ మేనేజ్మెంట్ కోర్స్ చేసి, ఈ రంగంలో నిలదొక్కుకోవడానికి అవసరమైన మెళకువలు అన్నీ క్షుణ్ణంగా నేర్చుకున్నాడు. తండ్రి మరణం తర్వాత, చిన్న వయసులోనే హోటల్ నిర్వాహకుడిగా మారిన అథర్వ, తన తెలివితేటలతో స్టార్ హోటల్ నిర్వహించే స్థాయికి ఎదిగి, హోటల్ నిర్వహణలో బాగా నైపుణ్యం సాధించాడు.



బాగా చీకటి పడిపోవడంతో పొగ మంచుతో రహదారులు స్పష్టంగా కనిపించడం లేదు. పైగా రాత్రి సమయం కావడం వల్ల డ్రైవింగ్ కొంచెం ఇబ్బందిగా ఉంది. అలసటతో ఉన్న అథర్వ... హిందుస్థానీ క్లాసికల్ మ్యూజిక్ వింటూ, కొత్తగా ప్రారంభించబోయే హోటల్ ఫర్నిచర్ గురించి బడ్జెట్ అంచనా వేస్తున్నాడు. అతని ఆలోచనలకు బ్రేక్ వేస్తున్నట్టుగా, సడన్ గా రోడ్డు మీద ఓ మహిళ తన కారుకి అడ్డంగా పరిగెత్తుకు రావడంతో, గట్టిగా బ్రేక్ మీద కాలు వేసి తొక్కాడు. పెద్ద జర్కుతో కారు ఒక్కసారిగా ఆగింది. బ్రేక్ వెయ్యడం ఒక్క క్షణం ఆలస్యం అయి ఉంటే, ఆమె కారు కింద పడి ఉండేదే.

"హేయ్! డిన్ట్ యు హావ్ సెన్స్?" కారు అద్దం కిందకి దించి, ఆ మహిళ వైపు చూసి కోపంగా అరవబోయినవాడల్లా ఆగిపోయాడు. ఆమె భయంతో వణికిపోతోంది. ఆమె పరిస్థితి చూస్తే ఏదో ఆపదలో ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది.

"సారీ! వాట్ హాప్పెండ్?" కారు దిగి, ఆమెకు దగ్గరగా వెళ్ళి అనునయంగా అడిగాడు.

ఆమె వయసు ముప్పైకి పైబడి ఉంటుంది. అయిదడుగుల... ఎనిమిది అంగుళాల ఎత్తుతో, కోమలమైన శరీరంతో ఆ చీకట్లో పాలరాతి బొమ్మలా మెరిసిపోతోంది. చందమామ లాంటి గుండ్రని ఆమె ముఖంలో, నక్షత్రాల్లా మెరుస్తున్న నీలి కళ్ళల్లో భయం స్పష్టంగా కనిపించింది. అప్పుడు చూశాడు అతను... ఆమె ఒంటిపై బట్టలు అక్కడక్కడా చిరిగి ఉన్నాయి. ఆ సమయంలో ఆమె ఉన్న పరిస్థితిని బట్టి, లైంగిక దాడి నుంచి తప్పించుకుందని అర్థం చేసుకున్నాడు. ఒక విదేశీ వనితకు మన దేశంలో జరిగిన అవమానానికి సిగ్గుతో తల పంకించాడు.

భయం లేదని, ధైర్యం చెబుతూ మెల్లగా కారు డోర్ తీసి లోపల కూర్చోబెట్టాడు. ఆమె ఎవరు? ఏమిటి? అనే వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినా, షాక్ లో ఉన్న ఆమె పెదవి విప్పి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. కారు సీట్లో వెనక్కి వాలి కళ్ళు మూసుకున్న ఆమెను చూస్తే, ఆగ్రాకి వచ్చిన విదేశీ టూరిస్టు అని అర్థమైందతనికి. నేరుగా తన హోటల్ ముందు కారు ఆపి, దిగమన్నట్టు చేత్తో సైగ చేశాడు.

చుట్టూ పరిసరాలను జాగ్రత్తగా గమనిస్తున్న ఆమెకు, అథర్వ తనను హోటల్ దగ్గరికి ఎందుకు తీసుకొచ్చాడో అర్థం కాలేదు. తన వైపు అపనమ్మకంగా చూస్తున్న ఆమెకు, తన కార్డు తీసి చూపించాడు ఆథర్వ. ఆ హోటల్ తనదేనని ఆమెకు అర్థమయ్యేలా చెప్పాడు. ఆథర్వ మాటలపై నమ్మకం కలగడంతో అతని వెంట నడిచింది ఆమె. బాయ్ ని పిలిచి ఆమె కోసం సింగిల్ రూమ్ కీస్ తీసుకురమ్మని చెప్పి, జాగ్రత్తగా ఆమెకు కావలసినవన్నీ ఏర్పాటు చెయ్యమని చెప్పి, తాను ఇంటికి బయలుదేరాడు.

మర్నాడు ఉదయం హోటల్ కు వచ్చిన అథర్వను చూసి, హోటల్ లాంజ్ లో సోఫాలో కూర్చున్న ఆమె నవ్వుతూ పలకరించింది. ఆమె చెప్పిన వివరాలను బట్టి, ఆమె ఒక స్వీడిష్ వనిత అని తెలుసుకున్నాడు. ఉత్తర భారత దేశంలోని చూడదగ్గ ప్రదేశాలను సందర్శించి, వాటిపై ఆర్టికల్స్ రాయడానికి అక్కడికి వచ్చిందని తెలుసుకున్నాడు.

హిందూ దేవాలయాలూ, మన సంస్కృతి గురించి తెలుసుకోవడానికి ఆమె ఆసక్తి కనబరచడం చూసి అథర్వ ఆశ్చర్యపోయాడు. చిన్నప్పటి నుంచీ ఇంగ్లీష్ మీడియం చదువులలో పడి, మైథాలజీపై పెద్దగా ఆసక్తి చూపని అథర్వకి, ఆమెను చూస్తే సిగ్గుగా అనిపించింది. పట్టుదలతో నేర్చుకున్న సంస్కృత శ్లోకాలను ఆమె స్పష్టంగా పలుకుతుంటే, నోరు తెరుచుకుని విన్నాడు. అంతేకాదు ఆన్ లైన్ శిక్షణలో కర్నాటక సంగీతం నేర్చుకుంటోందని తెలిసి, మరింత ఆశ్చర్యపోయాడు. మాటల మధ్యన ఆమె పేరు 'ఏంజలీనా డాల్ ' అని తెలిసింది. తన తల్లికి పరిచయం చేస్తాననీ, ఆమెను తనతో పాటే తన ఇంటికి రమ్మని ఆహ్వానించాడు. నవ్వుతూ అంగీకరించిన ఆమె, ఆరోజు సాయంత్రం అథర్వతో కలిసి వాళ్ళ ఇంటికి వెళ్లడానికి బయలుదేరింది.





★★

హాల్లో సోఫాలో కూర్చుని రామకోటి రాసుకుంటున్న అథర్వ తల్లి... గేటు చప్పుడవడంతో కొడుకుతోపాటు వచ్చింది ఎవరా అని గేటు వైపు చూసింది. అథర్వతో పాటు లోనికి వస్తున్న విదేశీ వనితను తేరిపార చూసింది భానుమతి. తన ఫీలింగ్స్ ను ఏమాత్రం బయటకు కనబడనివ్వకుండా, ఆమెను లోనికి రమ్మని ఆహ్వానించింది.

భానుమతిని చూడగానే 'జయ శ్రీరామ్!' అంటూ నమస్కరించిన ఏంజలినాను చూసి ఆశ్చర్యపోయాడు అథర్వ. 'ఎంత స్పష్టంగా మాట్లాడుతోంది...' అని మనసులోనే అనుకున్నాడు. ఏంజలీనా చెయ్యి పట్టుకుని ఆప్యాయంగా లోనికి తీసుకువచ్చి, కూర్చోమని చెప్పి, కాఫీ ఇవ్వడానికని వంట గదిలోకి వెళ్ళింది భానుమతి.

మాటల మధ్యలో తాను ఇండియాకి వచ్చి రెండు నెలలు పూర్తయిందని, ఇలా రావడం తనకిది నాలుగోసారి అని చెప్పింది ఏంజలీనా. గతంలో దక్షిణాదిలో కూడా కొంతకాలం గడిపానని, అప్పుడే తెలుగు మాట్లాడడం కొంచెం కొంచెంగా నేర్చుకున్నానని చెప్పింది. మహాబలిపురం, తంజావూరుల్లో అద్భుతమైన శిల్పకళా రీతులతో, జీవంలేని రాయికి ప్రాణం పోస్తున్న శిల్పులు ఎందరినో కలిశానంటూ ఫోటోలు చూపించింది. భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాల పట్ల ఆకర్షితురాలైన ఆమె... ఒకానొక దశలో వేదం నేర్చుకోవాలని ఎంతగానో అనుకున్నదట. ఏదో ఒక నాటికి వేదం తెలుసుకుంటానన్న ఆమె జిజ్ఞాస విని, ఇదంతా చెబుతుంటే... భానుమతి చాలా ఆసక్తిగా గమనిస్తూ మురిసిపోయింది. తన తల్లి ముఖంలోని సంతోషపు ఛాయలు గమనించిన అథర్వ పెదవులపై చిరునవ్వు మెరిసింది.

"మిస్ ఏంజలినా! మీకు అభ్యంతరం లేకపోతే, మీ టూర్ పూర్తయ్యే వరకు మీరు మా ఇంట్లో ఉండొచ్చు" అంటూ ఆమె అంగీకారం కోసం చూశాడు.

భానుమతి తనని ఆదరించిన తీరుని బట్టి, అక్కడే కొంతకాలం ఉండడానికి అంగీకరించింది ఏంజలీనా. పైన పెంట్ హౌస్ లో ఆమె కోసం అన్ని ఏర్పాట్లు చేశాడు అథర్వ. ఇద్దరి మధ్యా స్నేహం చిగురించింది. స్వచ్ఛంగా గలగలా నవ్వుతూ మాట్లాడే ఏంజలీనా పట్ల అథర్వకు ఆరాధనా భావం ఏర్పడింది. రోజులు గడిచేకొద్దీ అథర్వ మనసులో ఏంజలీనా పట్ల గౌరవం మరింత పెరిగింది. ఆమెను ముద్దుగా "డార్లింగ్ డాల్ " అని పిలవడం మొదలుపెట్టాడు.

"అథర్వా! టూరిస్ట్ వీసా పై వచ్చిన నేను ఇండియాలో ఇక మూడు నెలలు మాత్రమే ఉండడానికి అవకాశం ఉంది. ఇప్పటికే రెండు నెలలు దాటింది. మరో మూడు నెలల్లో నేను తిరిగి స్వీడన్ వెళ్ళిపోతాను" ఏంజలీనా ఈ మాటలు అన్నప్పుడు అథర్వ మనసు భారమయ్యింది..

"ఈ వీకెండ్ ఒక్కసారి నన్ను యమునా నది ఒడ్డుకి తీసుకెళ్లవూ" అన్న ఆమె రిక్వెస్ట్ ను కాదనలేకపోయాడు.

మాట్లాడే బొమ్మలా ఉన్న ఆమె నవ్వుతున్నప్పుడు, ముత్యాల్లాంటి అందమైన పలువరుసతోపాటు, కనిపించీ కనిపించనట్టున్న ఎర్రని చిగురుపై చిన్నగా సొట్ట ఉండడం గమనించాడు. ఆమె నవ్వుతుంటే వెన్నెల చినుకుల్లో తడిసిన అనుభూతిని పొందగలిగాడు అథర్వ. అందమైన ఆమె రూపాన్ని మనసులో భద్రంగా ముద్రించుకున్నాడు.

చల్లగా ప్రశాంతంగా ఉన్న ఆ సాయంకాలంవేళ, పరిచయం ప్రేమగా మారి, పెళ్ళికి దారితియ్యాలన్న ఆశతో, యమునా నది ఒడ్డున ఆమెకు ప్రపోజ్ చేయాలనుకున్నాడు. పిల్ల గాలి తెమ్మెరలు మనసుని హాయిగా తాకుతుంటే, ఇద్దరూ యమునా నది ఒడ్డున కూర్చున్నారు. కాస్సేపు ఇద్దరి మధ్యా నిశ్శబ్దం. అలసిన సూరీడు నిద్రకుపక్రమించడానికి అన్నట్టు నేల పైకి వాలుతున్నాడు. నారింజ రంగు కాంతి పల్చగా నలదిక్కులా పరుచుకుంటూ, మెల్లమెల్లగా ఆవరిస్తున్న చీకట్లను స్వాగతిస్తోంది. గూడు చేరాలనుకున్న పక్షులు, గుంపులు గుంపులుగా యమునా నదిపై లేత ఎరుపు రంగు ఆకాశంలో పయనిస్తుంటే మనసు ఆనందంతో పులకించిన అథర్వ, తన ప్రేమను తెలియజేస్తూ






ఏంజలీనాకు ప్రపోజ్ చేశాడు.

ఆమె నుంచి ఏ సమాధానం లేదు. గులాబీ రంగులో ఉన్న ఆమె చెంపలపై, తామరాకుపై నీటి బిందువులా మెరిసిన కన్నీటి చుక్కని చూసి కలవరపడ్డాడు అథర్వ. భారమైన ఆమె మనసును కప్పి ఉంచిన మేఘం, కరిగి వర్షించినట్టు ఆమె కళ్ళల్లో నీరు పెల్లుబికింది.

"ఏమైంది ఏంజలీనా! నావల్ల ఏదైనా పొరపాటు జరిగిందా?" గాభరాగా అడిగాడు అథర్వ. లేదన్నట్టు ఆమె అడ్డంగా తల ఊపడంతో ఊపిరి పీల్చుకున్నాడు. రెండు నిమిషాల నిశ్శబ్దం తర్వాత ఆమె చెప్పడం ప్రారంభించింది.

"ఐయామ్ ఏ విడో. పెళ్లయిన నాలుగేళ్లకే నా భర్త చనిపోయాడు. ఫుట్బాల్ ఆట అంటే ప్రాణం ఇచ్చే నా భర్త... చివరికి ఆ ఆట ఆడుతూనే ప్రాణాలు వదిలాడు. నువ్వు అనుకుంటున్నట్టు నేను అన్ మ్యారీడ్ కాదు" తలదించుకుని ఆమె చెప్తున్న ఒక్కో మాటను, చెవులు రిక్కించి వింటున్నాడు అథర్వ. అతని మనసులో ఏదో తెలియని ఉద్వేగం.

'ఇలా జరగకుండా ఉంటే బాగుండేది. ఇన్నాళ్లుగా పెళ్లి గురించి ఆలోచించని నేను, ఈమెని మాత్రమే అంగీకరించగలిగాను. ఈమె జీవితంలో ఇంత విషాదం ఉందా!?' అథర్వ మనసు బాధగా మూలిగింది. ఆ క్షణం ఇక ఏమీ మాట్లాడలేకపోయాడు.

గతం తాలూకు గాయాన్ని చేసిన జ్ఞాపకాలను ఆమె మర్చిపోవడం కోసం, టాపిక్ డైవర్ట్ చేస్తూ "ఆగ్రాలో ఇంకా నువ్వు ఏమేమి చూడాలనుకుంటున్నావో చెప్పు... తీసుకువెళ్తాను" అని అడిగాడు.

"ఆగ్రాలో కాదు... అయోధ్య రామ మందిరం సందర్శించాలనుంది. అద్భుతంగా నిర్మించబడిన అయోధ్య రామ మందిరాన్ని నా రెండు కళ్ళతోను చూడాలని ఉంది. బాల రాముని విగ్రహ ప్రతిష్ట అనంతరం, అయోధ్య రామ మందిరాన్ని దర్శించుకోవాలని ఎంతగానో అనుకున్నాను. కానీ ఎందుకో ఆ రాముని అనుమతి కలగలేదు" ఆ మాటలు అంటున్నప్పుడు ఏంజలినా కళ్ళల్లో ఓ రకమైన భక్తి భావాన్ని చూసాడు అథర్వ. రామాయణాన్ని అద్భుతమైన చిత్రాలతో తెలిపేలా ఆమె గీసిన తైలవర్ణ చిత్రాలతో కూడిన పోస్టింగ్ ను ఫేస్బుక్లో పొందుపరిచిన ఆమె వైపు నమ్మలేనట్టుగా చూశాడు.

"ఈ చిత్రాలు గీస్తున్నప్పుడు... నా భర్త నాకు దూరం అవ్వడం వల్ల కలిగిన బాధ నుంచి బయటపడగలిగాను. ఇప్పుడు నా మనసు నిండా ఆ అయోధ్య రాముడు అనుభవించిన కష్టాలూ... వాటిని ఎంతో ధైర్య సాహసాలతో ఎలా ఎదుర్కొన్నాడో, అన్నీ చిత్రాలుగా ముద్రించబడి ఉన్నాయి. కళ్లనిండా ఆ రాముడి రూపమే ఉన్నా, ఇంతవరకూ దర్శించుకునే అవకాశం పొందలేకపోయాను. ఈసారి దర్శించుకున్నాకే తిరిగి స్వీడన్ కు వెళతాను" అంటున్న ఆమె మాటల్లో ఆ శ్రీరాముడిపై ఆమెకున్న అచంచలమైన భక్తి కనబడింది. ఆమెపై, అతనికున్న గౌరవం మరింత పెరిగి, ఆరాధనగా మారింది.

ఇంటికి వెళ్ళాక తల్లితో జరిగినది అంతా చెప్పాడు అథర్వ. అంతా విన్న భానుమతి ఆలోచిస్తూ కాసేపు మాట్లాడకుండా ఉండిపోయింది.

★★

"ఏంజలీనా!! ఈరోజు చీర కట్టుకున్నావు? ఏదైనా స్పెషలా?" అన్న భానుమతితో... " ఈరోజు అథర్వ పుట్టినరోజు అన్నారు కదా! ఇంటికి వచ్చే గెస్ట్ లకి నన్ను పరిచయం చెయ్యరా? ఇక్కడ ఉన్నంతవరకూ నేనూ మీ ఇంట్లో దానినే కదా!" అంటున్న ఏంజలీనా మాటలకు భానుమతి మనసు ఆనందంతో ఉప్పొంగిపోయింది.

"నిన్ను చూస్తుంటే స్వీడన్ లో పుట్టి పెరిగిన దానిలా లేవు. భారతీయ సాంప్రదాయాలను పుణికి పుచ్చుకున్న బంగారు తల్లిలా ఉన్నావు. నువ్వేమీ అనుకోనంటే ఒక్క మాట అడగనా తల్లీ... ఇన్నాళ్ళూ బిజినెస్ వ్యవహారాల్లో పడి పెళ్లిమాట ఎత్తని నా కొడుకు... నీ పరిచయం తర్వాత చాలా సంతోషంగా ఉన్నాడు. నిన్ను పెళ్లి చేసుకుని, నీతో కొత్త జీవితం ప్రారంభించాలని ఆరాటపడుతున్నాడు. నీ గతాన్ని





మర్చిపోయి ముందుకి సాగడం చాలా అవసరం. పెద్ద దానిగా అడుగుతున్నాను... మా అబ్బాయిని పెళ్లి చేసుకుని, ఈ ఇంటి కోడలిగా ఇక్కడే ఉండగలవా?" తన మనసులోని మాట బయటపెట్టి, ఏంజెలినా సమాధానం కోసం ఆమె ముఖంలోకి చూసింది భానుమతి.

"మీ ఆలోచనలో తప్పులేదు ఆంటీ! అథర్వ అంటే నాకూ ఇష్టమే. అథర్వ పరిచయంతో, నా మనసులో గూడు కట్టుకున్న బాధంతా తొలగిపోయి సంతోషంగా ఉండగలుగుతున్నాను. పెద్ద మనసుతో నన్ను ఈ ఇంటి కోడలిగా అంగీకరించాలనుకుంటున్న మీకు ఎలా థాంక్స్ చెప్పాలో తెలియడం లేదు. మా కుటుంబ నిర్ణయాలన్నీ మా అన్నయ్య కార్లోస్ ఇష్ట ప్రకారమే జరుగుతాయి. అథర్వని ఒకసారి మా బ్రదర్ తో మాట్లాడమంటాను. ఇండియాలో ఉండడమంటే నాకూ చాలా ఇష్టం" పెళ్లి పట్ల ఏంజలీనా తన సుముఖతవ్యక్తం చేయడంతో ఊపిరి పీల్చుకుంది భానుమతి.

ఏంజలీనాకూ, తనుకూ ఉన్న స్నేహం గురించి... ఇద్దరికీ వివాహం పట్ల ఏర్పడిన ఆసక్తి గురించి కార్లోస్ తో అథర్వ వివరంగా మాట్లాడిన వారం రోజులకే కార్లోస్ ఆగ్రా వచ్చాడు. అథర్వ పూర్వీకుల గురించి వివరాలు అన్నీ అడిగి తెలుసుకుని, వారికున్న హోటల్ బిజినెస్ ల గురించీ తెలుసుకున్నాడు. ఆ ఇంటి వాతావరణం లో తన చెల్లెలు ఏంజలీనా సంతోషంగా ఉండగలదు అన్న నిర్ధారణకు వచ్చాక, వారి పెళ్లి తనకు అంగీకారమే అని చెప్పాడు. అంతేకాదు గోధుమలు ప్రధాన పంటగా వ్యవసాయం చేస్తున్న తాము, గోధుమ సాగు చేసుకోవడానికి ఆగ్రాలో తన చెల్లెలు ఏంజలీనా పేరున కొంత వ్యవసాయ భూమిని కూడా కొంటానని చెప్పాడు. హోటల్లో సప్లై చేసే ఆహారంలో వినియోగించే గోధుమలు స్వయంగా పండించుకునేలా, కొత్త హార్వెస్టింగ్ పద్ధతులతో గోధుమ పంట సాగు చెయ్యడానికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చాడు.

నెల తిరగకుండానే ఏంజలీనా కుటుంబ సభ్యులు... అథర్వ బంధువులందరి సమక్షంలో హిందూ సాంప్రదాయం ప్రకారం అథర్వ, ఏంజలీనాల వివాహం వైభవంగా జరిగింది.

పెళ్లయ్యాక ఏంజలీనాకు సర్ప్రైజింగ్ గా, అయోధ్య టూర్ ప్లాన్ చేసిన విషయాన్ని చెప్పాడు అథర్వ. అయోధ్య రామ మందిరాన్ని సందర్శించాలన్న తన కల, ఇన్నాళ్లకు నెరవేరబోతున్నందుకు ఏంజలీనా మనసు ఉత్సాహంతో ఉరకలేసింది. కొత్త దంపతులిద్దరూ అయోధ్యకు చేరి రామ మందిరంలో ఆ బాల రాముని దివ్య విగ్రహాన్ని సందర్శించుకున్నప్పుడు... ఏంజలీనా ఆలపించిన "చరణములే నమ్మితి... నీ దివ్య చరణములే నమ్మితి" కీర్తనకు, అక్కడున్న యాత్రికులందరి హర్షధ్వానాలతో రామ మందిరం మార్మోగిపోయింది. ఒక విదేశీ వనిత భక్తితన్మయత్వంతో పాడిన ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

అయోధ్య రామమందిరం సందర్శనం తర్వాత ఏంజలీనా చాలా ఉద్వేగానికి లోనయ్యింది. "జంటగా వస్తే కానీ ఆ రాముడు తన దర్శనానికి నన్ను అనుమతించలేదు" అంటూ ఆనందభాష్పాలతో ఆగ్రాకు వెనుదిరిగింది.

ఏంజలీనా చిత్రించిన రామాయణం చిత్రాలను అయోధ్యలో ప్రదర్శనకు ఉంచడానికి ప్రభుత్వ అనుమతికై దరఖాస్తు చెయ్యబోతున్నానని చెప్పాడు అథర్వ.

"థాంక్యూ అథర్వా! థాంక్యూ!!" అంటూ గట్టిగా వాటేసుకున్న తన 'డార్లింగ్ డాల్' వైపు గర్వంగా చూశాడు అథర్వ.

---సమాప్తం-----



సాహితీ సామ్రాట్ కథలు



ఈ నెల
కథ

# త్వమేహం

**రెండవ బహుమతి పొందిన కథ**

యు .మధుపాత్ర శైలజ

కోఠి మహిళా కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు మొదలైనాయి. స్వప్నహైందవి, సంతోషిలు తరగతిలో ముందువరసలో బెంచ్‌పై పక్కపక్కనే కూర్చున్నారు.
స్వప్నహైందవి తండ్రి LICలో ఆఫీసర్‌గా విజయవాడలో పనిచేస్తూ ట్రాన్స్‌ఫర్‌పై హైదరాబాద్‌కు వచ్చారు. 'ఎంసెట్' చదువులపై ఆసక్తి లేకపోవటంతో, 'MEC' గ్రూప్‌లో 'ఇంటర్' పూర్తిచేసిన స్వప్న, ఇక్కడ 'ఎకనామిక్స్' మెయిన్ సబ్జెక్ట్‌గా B.A.లో చేరింది. తనకు ఈ హైదరాబాద్ చాలా కొత్త కావటంతో భయం భయంగానే మొదటి రోజు కాలేజికి వచ్చింది.
తన పక్కనే కూర్చున్న సంతోషి, స్వప్నహైందవిని గమనించి "సిటీకి గొత్తనా? ఏవూరినుండొచ్చినావు?" అని అడిగింది.
"ఔను, మాది విజయవాడ" అంటూ సమాధానమిచ్చింది స్వప్నహైందవి.






"ఓ! నా చిన్నతనాన ఓపాలి అక్కడి కనకదుర్గమ్మతల్లి కొండకు పోయొచ్చినాం. ఈ సిటీలో నీలెక్కన మస్తుమంది సదువులకు, కొలువులకు అనిచెప్పి, మీ ఆంధ్రా నుండి ఇక్కడకు వస్తూంటారు. నీవేమి ఫికర్ పడకు. ఇయాల్టి నుండి మనం సోపతుగాళ్ళం. ఇయాల నేను తెచ్చిన బువ్వ తిని ఎట్లుందో చెప్పు? మరి మాయమ్మ నా కొరకు తయారుచేసినాది" అంటూ లంచ్ అవర్‌లో తాను తెచ్చిన పచ్చడి అన్నం తినిపించింది.

రొటీన్ రుచికి భిన్నంగా 'వెల్లుల్లికారం'తో చేసిన ఆ పచ్చడిలో 'కారం' కన్నా సంతోషి తన పట్ల చూపిస్తున్న 'మమకారానికి' స్వప్నహైందవి కన్నుల నిండిన నీటితో "చాలా బాగుంది పచ్చడి" అంది.

ఆరోజు మొదలు ఇద్దరి మధ్యన ఇరుప్రాంతాల అలవాట్లు, సంప్రదాయాలలో ఉన్న భిన్నత్వం, అబ్బో! చాలా ముచ్చట్లే నడిచాయి. కొద్ది కాలంలోనే స్వప్నహైందవికి సంతోషి అత్యంత సన్నిహితురాలైపోయింది. ఒకరి టిఫెన్‌బాక్స్‌లో ఉన్న దానిని మరొకరు తినటం, ఒకరింటికి ఒకరు తరచుగా వెళ్ళిరావటం దాకా వారి స్నేహధారలు పరుగులు తీసాయి.

ఇంతలో ఆషాఢమాసం వచ్చింది. ఆరోజు శనివారం. సంతోషిలో తెలియని ఆనందం, హడావిడి కనిపించాయి స్వప్నహైందవికి. "రేపటినుండి మన జంటనగరాలలోనేకాక తెలంగాణలోని ప్రతి గ్రామంలో 'బోనాలు' మొదలవుతాయి. అందుకే ఇంత సంతోషం" అంది సంతోషి.

"బోనాల గురించి టి.వి. వార్తలలో చూశాను, పేపర్లలో చదివాను. కానీ నాకు విషయం పూర్తిగా అర్థంకాలేదు. బోనాలంటే పండుగా? లేక జాతరా?" అని అడిగింది స్వప్నహైందవి.
"ఆషాఢ మాసంలో వచ్చే మహంకాళి అమ్మవారి జాతర ఇది. ఈ నెలలో వచ్చే నాలుగు ఆదివారాలలో అమ్మవారికి 'బోనాలు' సమర్పించి తమతమ సమస్యలను తీర్చమని తెలంగాణలోని ఇంటి ఆడబిడ్డలంతా ఆ అమ్మవారిని ప్రార్థిస్తారు".

సంతోషి మాటలకు అడ్డొస్తూ "ఇది ఈ జంటనగరాలలోనే మొదటిగా మొదలు పెట్టారా? లేక వేరే ప్రాంతం నుండి వచ్చిన ఆచారమా?" అని అడిగింది స్వప్నహైందవి.

"నీకు బోనాల గురించి ఏం తెల్వదని చెప్పావు కదా. నేను చెప్తాను ఇనుకో" అంటూ బోనాల గురించి చెప్పుకొచ్చింది సంతోషి.
"1813వ సంవత్సరం బ్రిటిష్ ప్రభుత్వం జమానాలో సికింద్రాబాద్ రెజిమెంట్‌లోని ఆర్మీ బెటాలియన్‌ని మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయని నగరానికి డెప్యుటేషన్‌పై పంపారు. అదే సమయంలో ఇక్కడ జంటనగరాలలో "ప్లేగువ్యాధి" ప్రబలి వేలాది మంది ప్రజలు చనిపోయారు. తన కుటుంబ సభ్యులంతా బంధువులతో కలసి ఇక్కడే ఉన్నారని బెటాలియన్‌లోని 'సూరిటి అప్పయ్య' అనే సైనికుడు చాలా భయపడి పోయాడు. ఉజ్జయినిలోని మహంకాళి అమ్మవారి దేవాలయానికి వెళ్ళి ఈ 'ప్లేగువ్యాధి'ని నిర్మూలించమని, ప్రజలను కాపాడమని ఆ దేవతను ప్రార్థించాడు.

వ్యాధి తగ్గితే తాను తిరిగి సికింద్రాబాద్ వెళ్ళాక నీ పేరుతోనే గుడి కట్టిస్తానని మొక్కుకున్నాడు. అతని ప్రార్థనకి అమ్మవారిలోని దయాగుణం పెల్లుబికిందో ఏమో జంటనగరాలలో 'ప్లేగువ్యాధి' పూర్తిగా తగ్గిపోయింది. బెటాలియన్ తిరిగి సికింద్రాబాద్‌కు చేరుకుంది. దేవతకు ఇచ్చిన మాట ప్రకారం 'అప్పయ్య' 1815వ సంవత్సరం జులై నెలలో ఆలయం నిర్మించి చెక్కతో తయారుచేసిన అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠ చేసాడు. కాలక్రమేణా గుడి ఆకారం మారుతూ వచ్చింది. అప్పటినుండి అమ్మవారికి ఆషాఢమాసంలో బియ్యం, పాలు, బెల్లంతో పొంగలిచేసి కొత్త కుండలో పెట్టి, దానిని తలకెత్తుకుని నైవేద్యం సమర్పించటం ఆచారంగా వచ్చింది. బోనాలు సమర్పించటం మొదలు పెట్టి రెండువందల ఏళ్ళు



గడిచిపోయినా ఆ ఆచారం ఇంకా కొనసాగుతూనే ఉంది.
ఈ జంటనగరాలు సాఫ్ట్‌వేర్, కార్పొరేట్ రంగాలలో ప్రపంచ ఖ్యాతి పొందినా బోనాల జాతర సంప్రదాయం ప్రజల నుండి దూరంకాలేదు. కాలక్రమేణా ఈ జాతర జంటనగరాలనుండి తెలంగాణలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించింది.

ఈ ఆషాఢమాసంలోని మొదటి ఆదివారం 'గోల్కొండ'లో వేంచేసిన 'జగదంబ' ఆలయంలోను, రెండవ ఆదివారం 'బల్కంపేట'లో కొలువైన 'రేణుక ఎల్లమ్మ' గుడిలోను, మూడవ ఆదివారం 'సికింద్రాబాద్'లోని 'ఉజ్జయిని మహంకాళి' దేవస్థానంలోను, నాల్గవ ఆదివారం 'లాల్‌దర్వాజా'లోని 'మాతేశ్వరి' అమ్మవారి కోవెలలోను ఈ జాతరను జరుపుతారు.

చివరి వారం బోనాల సమర్పణ తరువాత "ఘటోత్సవం", "రంగం భవిష్యవాణి" కార్యక్రమాలు తప్పక అందరూ చూడవలసినవి. ఘటోత్సవంలో పూజారిగారు ఒళ్ళంతా పసుపు పులుముకొని, రాగిచెంబులో అమ్మవారి ప్రతిరూపంగా పసుపుముద్దను పెట్టుకుని, ఏనుగుమీద వీధులలో ఊరేగింపుగా తిరుగుతూ, మూసీనదికి చేరుకుని అమ్మవారిని నీటిలో నిమజ్జనం చేస్తారు. అక్కడితో 'బోనాల' జాతర పూర్తవుతుంది" అని చెప్పటం ఆపింది సంతోషి.
"అబ్బా! బోనాల జాతరవెనకింత కథ ఉందా?. స్త్రీలు పట్టుచీరకట్టుకుని తలపై పెట్టుకున్న కుండతోనో, చిన్నబిందెతోనో నీళ్ళను తెచ్చి అమ్మవారికి సమర్పిస్తారు" అని నేను అనుకునే దానిని. మంచి విషయాలను చెప్పావు బోనాల గురించి. అయితే చివరి ఆదివారం 'రంగం భవిష్యవాణి' అంటూ ఏదో చెప్పావు కదా! దానిని ఇంకా వివరంగా చెప్పవా? అని అడిగింది స్వప్నహైందవి.

"నిన్ను ఆరోజు నాతో జాతరకు తోలుకుపోతాను. నీకన్నీ మంచిగా చూపిస్తాను. సరేనా! పదపద క్లాసుకు టైం అవుతోంది" అంటూ సంతోషి కంగారు పడుతూ లేచింది.
అనుకున్న ప్రకారం మూడు ఆదివారాలు స్నేహితురాళ్ళిద్దరు వర్షం పడుతున్నా లెక్కచేయకుండా క్యూలైన్లలో నుంచుని అమ్మవార్లకు బోనాలను సమర్పించారు.
చివరి వారం లాల్‌దర్వాజాలోని 'మాతేశ్వరీ' గుడికి బోనాలను తలమీద పెట్టుకుని వచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నివేదనలనందించారు.
మైక్‌లో "రావేరావే పెద్దమ్మా! నిను రాజులు మెచ్చిన జాజమ్మా..." అంటూ బోనాల పాటలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇంతలో వాతావరణం కోలాహలంగా మారింది. డప్పులు గట్టిగా మోగిస్తున్నారు. కొమ్ముబూరల నాదం ఆకాశానికంటుతోంది. ఎక్కడెక్కడి జనాలు చలిచీమల దండులా పోగయ్యారు.
రంగం సిద్ధం చేయబడింది. పచ్చికుండను భూమిలో పాతి, దాని చుట్టూ ముగ్గులువేసి, పసుపు కుంకుమలతో అలంకరించారు. మాతంగి 'స్వర్ణలత'కు కొత్త బట్టలను పెట్టి, ఒడి బియ్యం పోసి ఎదుర్కొని వచ్చారు. అమ్మ వారి మాటను భవిష్యవాణిగా వినిపించటానికి వచ్చిన మాతంగి స్వర్ణలత, పచ్చికుండపై నిలుచుంది. సూర్యకాంతితో పోటీగా నుదిటిపై ప్రజ్వరిల్లుతున్న ఎర్రని కుంకుమబొట్టు, ఆమె పెద్దపెద్ద నయనాలలో ప్రతిఫలిస్తూ ఎర్రజీరలు అలముకున్నాయి. చేతిలో వేపమండలను ఉంచుకుని, పసుపు పచ్చని మేనిఛాయలో ప్రకాశిస్తున్న ఆమె గుడిలోని అమ్మవారికి ప్రతిరూపంగా భాసిల్లుతోంది. రంగం సమయంలో పసుపు కుంకుమలతో అలంకరించుకుని నిండైన విగ్రహంలా కదలి వచ్చే మాతంగి స్వర్ణలత రూపం, మాటలు వైవిధ్యంగా ఉంటాయి. ఆమె సాధారణ జీవితానికి పూర్తి భిన్నంగా ఉంటాయి.

భక్తుల చెవులు మారుమ్రోగేలా 'మాతంగి మాతకు జై' అన్న నినాదాలు మిన్నంటుతున్నాయి. "తల్లీ! నీకు సక్కంగా పూజలు చేశాం. హారతులనిచ్చాం. మా శక్తికొద్ది బోనాలను సమర్పించాం. ఇక నువ్వు మమ్మల్ని, మా బిడ్డలను సల్లంగా చూడాలమ్మా" అంటూ





ఆమెకు విన్నవిస్తున్నారు. అప్పటిదాకా నిశ్శబ్దంగా ఉన్న మాతంగి 'స్వర్ణలత' కళ్ళను మరింతగా పెద్దచేసి "జాగ్రత్తగా ఆలకించండి. ఈతూరి వర్షాలు మంచిగా పడతాయి. గత ఏడాదికన్నా ఎక్కువగా కురుస్తాయి. కానీ అగ్ని ప్రమాదాలు జరగనున్నాయి. నాకిచ్చిన వాగ్దానాలలో కొన్నింటిని భక్తులు యాదిచేసుకోవటంలేదు. పేదప్రజలకు చేయాల్సిన పనులను చేయకుండా వదిలేశారు. దాని ఫలితమే ఈ అగ్నిప్రమాదాలు. ఆడబిడ్డల పట్ల రక్షణ లేకుండా పోయింది. అందుకే రాజకీయాలలో పెద్దలు గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నారు. మీ అమ్మకిచ్చిన మాటలను చేతలలో చూపండి. రాష్ట్రం, దేశం బాగుంటాయి. ఇక్కడ మీరే మరల కొలువు తీరతారు" అంటూ ఆమె మంచి చెడులను చెప్పి క్లుప్తంగా ముగించింది.

ఆ జనం మధ్యనే ఉన్న మంత్రులు, ప్రభుత్వ అధికారులు, పెద్దలు అందరూ ముక్తకంఠంతో గుడిలోని 'మాతేశ్వరి అమ్మవారి' సాక్షిగా "మీరుచెప్పినవన్నీ చేస్తాం" అంటూ వాగ్దానం చేసారు.

"విన్నావా స్వప్నా! అమ్మవారు భవిష్యవాణి ఎంత మంచిగా చెప్పిందో!" అంది సంతోషి. "దసరా నవరాత్రులలో మా విజయవాడలోని కనకదుర్గమ్మ గుళ్ళో కూడా కొంతమందికి అమ్మవారు పూని ఇట్లాగే మాట్లాడతారు. గుడిగురించి, పూజలగురించి చెప్తారే తప్ప ఇలా ప్రభుత్వ విషయాలుండవు వారి మాటలలో" అంటూ ఈ భవిష్యవాణి గురించి కాస్త తేలికగా మాట్లాడింది స్వప్నహైందవి. "నీవు నీ కళ్ళతో స్వయంగా ఇదంతా చూశాక అట్లా ఎట్లాగంటావు? ఈ జాతరలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ అధికారులు, పెద్దలు అందరూ 'ఆమెను ఓ దేవతగా భావిస్తూ', అమ్మ దగ్గర తలొంచుకుని వినయంగా ఆమె చెప్పిన తప్పొప్పులను శ్రద్ధగా వింటూ వాటిని ఆచరణలో పెట్టి మంచి ఫలితాలను సాధిస్తున్నారు. అమ్మవారి భవిష్యవాణిలో "పేదప్రజలందరికి గూడు కట్టించండి" అని చెపితేనే ప్రస్తుత ప్రభుత్వం వారి "డబుల్ బెడ్రూం పథకం" అమలులోకొచ్చి నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరబోతోంది తెలుసునా. అమ్మవారికి అంత శక్తి వుంది" అంది అమ్మ చెప్పే భవిష్యవాణి పట్ల అకుంఠిత విశ్వాసం ఉన్న సంతోషి. చిన్నతనం నుండి చూస్తున్న, చేస్తున్న సంప్రదాయం పట్లగల అపారమైన నమ్మకం ఆమెది. "ఔనవును! తిమ్మిని బొమ్మిని చేయగల ఈ మంత్రులు, ప్రభుత్వ అధికారులు, పెద్దలు "మాతంగి"ని "అమ్మవారి"గా మార్చే నేర్పుతో ఉంటారు. ఈ జాతరలకు ముందే లక్షలలక్షల ముడుపులు 'మాతంగి' ఇంటికి చేరవేసి, తమకనుకూలంగా చెప్పించుకుంటారు" ఆవేశంగా అంది స్వప్నహైందవి. నేటి రాజకీయాలలో జరిగే ఈ ముడుపుల బాగోతాలగురించి జీర్ణించుకోలేని ఆవేశమే ఆమెలో కనిపించింది. స్వప్నహైందవి మాటలకి మధ్యలోనే అడ్డొచ్చి, "ఆగాగు! నీకు అసలు నిజాలు తెలియాలి కదా! మాతేశ్వరి అమ్మ నిజంగానే 'మాతంగి'తో పలికిస్తుందన్న సత్యాన్ని నీకు తెలియజేస్తాను. వచ్చే నెలలో మనకు చాలా సెలవలొచ్చాయి కదా! మనం 'మాతంగి' అదే స్వర్ణలతగారింటికి వెళ్ళి, ఆ చుట్టుపక్కల వారినుండి ఆమె జీవితం, జీవన శైలి, వ్యవహార పద్ధతులను తెలుసుకుందాం" అంది సంతోషి.

"సరే! ఈవిషయంలో నాకు సంతృప్తికరమైన సమాధానం దొరికినప్పుడే, ప్రతి బోనాలకు నీతో కలిసి వచ్చి భవిష్యవాణిని విని, నమ్ముతాను" అంది స్వప్నహైందవి. ఇంతలో పోతురాజుల విన్యాసాలు, ఘటాల ఊరేగింపులతో హడావిడి పెరిగిపోయింది. "ఏడేడు దప్పుల్లా, ఎలకోటి మందిల్లా.." అంటూ బోనాలపాటలు వీధివీధంతా మారుమ్రోగుతున్నాయి. జనం అంతా ఆనందంతో నెమ్మదిగా ముందుకు కదులుతున్నారు. విభిన్న ఆలోచనలతో స్నేహితురాళ్ళిద్దరూ కూడా ఇంటిదారి పట్టారు. అలా ఒక సెలవరోజు స్వప్నహైందవి పట్టుబట్టటంతో 'స్వర్ణలత'గారి జీవన విధానాన్ని తెలుసుకోవాలనే కుతూహలంతో సంతోషి సేకరించిన చిరునామా తీసుకుని ఆటోలో





మాతంగి 'స్వర్ణలత'గారుంటున్న కాలనీకు వెళ్ళారు.
అది దిగువ మధ్యతరగతి ప్రజలుండే ప్రాంతం. దాదాపుగా అక్కడ ఉన్న ఇళ్ళన్నీ ప్రభుత పథకాలతో నిర్మించినవే. ఒక్కొక్క ఇంటికి వెళ్ళి తాము మాతంగి 'స్వర్ణలత'గారి గురించి పేపర్లో కథనం రాయటానికి అవసరమైన వివరాలను సేకరించటానికి వచ్చిన పత్రికలవాళ్ళమనిచెప్పి ఒక్కొక్కరినుండి విషయ సేకరణ మొదలుపెట్టారు. భుజానికి ఓ సంచి, చేతిలో ఉన్న నోట్ బుక్, పెన్నులతో వారి రూపం పత్రికా విలేఖరులను తలపిస్తోంది.

"అమ్మా చెప్పండి. మాతంగి 'స్వర్ణలత'గారు ఎప్పటినుండి మీ మధ్యన ఉంటున్నారు. ఆమెతో పాటు ఇంకెవరెవరు ఉంటారు?" అంటూ అడిగింది సంతోషి.

"తల్లీ! 'ఆమె' పేరుకు తగ్గట్టుగానే మేలిమి బంగారం. "ఏర్పుల" వంశంలో జన్మించిన ఆడబిడ్డలంతా అమ్మ వారి సేవకే అంకితమవుతారు. వాళ్ళ పూర్వీకులు దాదాపుగా వందల సంవత్సరాలపైబడి 'మాతంగి'గా అమ్మవారి సేవలో ఉంటున్నారు. ఆ ఆచారం ప్రకారమే 1997వ సంవత్సరంలో ఈ స్వర్ణలత 'మాతంగి'గా మారి రంగం భవిష్యవాణిలో ఎన్నో మంచి విషయాలను చెప్పి పెద్దలతో చేయిస్తున్నారు. అందుకే మా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది. మా స్వర్ణలతమ్మతల్లికి తల్లిదండ్రులులేరు. తమ్ముడు, మరదలితో కలసి నివసిస్తోంది. మేమందరం ఆ అమ్మను సక్కంగా సూసుకుంటాం. స్వర్ణలతమ్మ ఆషాఢం, శ్రావణమాసాలలోనూ, దసరా రోజులలోనూ అమ్మవారి గుళ్ళకుపోయి సేవ చేస్తుంది. మిగిలిన కాలంలో 'టైలరింగ్' పనులను చేస్తూ పొట్టపోసుకుంటుంది. ఆమె తమ్ముడు కూలిపనికి పోతాడు" అని చెప్పింది ఆమె.

ఇంతలో ఓ పెద్దాయన అటుగా వచ్చాడు. అమ్మ గురించి నేను కూడా నాలుగు మాటలు చెపుతానన్నాడు. "ఈ స్వర్ణలతమ్మ నా కళ్ళముందే ఈ బస్తీలో పుట్టి పెరిగింది. తాను కూడా తన అక్క మాదిరిగా 'మాతంగి'గా మారి గుడికిపోయి అమ్మవారికి సేవ చేసి తరించాలనే కోరిక బలంగా ఉండేది. ఆ 'మాతేశ్వరీ దేవి' చలవతో స్వర్ణలత కూడా 'మాతంగి'గా మారింది. అమ్మకు ఆనెలలో ప్రజలందరూ ఇచ్చే ఒడిబియ్యం, పళ్ళుఫలాలను ఈ బస్తీలో అందరికి పంచిపెడుతుంది. రేపన్న ఊసేలేక వచ్చిన ప్రతి కానుకను ఈ బస్తీ వాసులకు అమ్మ ప్రసాదమని పంచుతుంది. భక్తులు ఏదిచ్చినా అది ఆమె ఇంటికి చేరదు. అలా పంచితేనే 'నాకు తిన్నది వంట పడుతుంది' అని ఆనందంతో చెపుతుంది. ఆ మాతేశ్వరీ అమ్మ దయ నా మీద పడి నాతో నాలుగు మంచి మాటలను పలికించి, ప్రజలందరికి ఉపయోగపడే పనులను చేయించగలిగితే నా జన్మ సార్ధకమైనట్లేగా అంటుందా బంగారుతల్లి" గొంతులో సంతోషం నిండగా మాటలు పెగలక ఆపేశాడు ఆ పెద్ద మనిషి.

సంతోషి ఆనందంతో స్వప్నహైందవి వంక చూసింది. స్వప్నహైందవి ముఖంలో ఆశ్చర్యం తొణికిసలాడుతోంది. "తాను ఊహించిందేమిటి? ఈ వాస్తవాలేమిటి?" అన్న విస్మయం ఆమె కళ్ళలో తొంగి చూసింది. ఇంకో ఇంటిలోనున్న యువతిని స్వర్ణలత గురించి అడిగితే, ఆమె "రెండేళ్ళ క్రితం ఈ స్వర్ణలతమ్మ చెప్పిన భవిష్యవాణిని నేను రికార్డ్ చేసాను. మీరూ వినండి" అంటూ తన సెల్‌లోని మాతంగిగా స్వర్ణలత చెప్పిన మాటలను వినిపించింది. "మీకు పెద్దపెద్ద బిల్డింగులుంటే చాలా? నగరంలో చాలామంది పేదవాళ్ళు ఇంటి అద్దెలు భరించలేక మురికి కాలువల పక్కనే గుడిసెలనేసుకుని జీవిస్తున్నారు. పిల్లాజెల్లలతో వానాకాలం, ఎండాకాలం ఎంత ఇబ్బందులను పడుతున్నారో? నగరంలో చోటుదొరకక ఆఖరికి శ్మశానాల చుట్టూ కూడా నివాసాలను ఏర్పరచుకుంటున్నారు. వాళ్ళకోసం మీరు చాలా సోచాయించాలి. వచ్చే భవిష్యవాణి నాటికి మీరు






సాధ్యమైనంత మంది పేదలకు ఇళ్ళు కట్టి చూపించాలి” అంటూ గట్టిగా చెప్పింది స్వర్ణలతమ్మ మాతంగిగా.
ఈ రెండేళ్ళలో దాదాపుగా లక్ష ఇళ్ళను ప్రభుత్వం పూర్తిచేసింది. ఈ ఇళ్ళు కూడా ఆ తల్లి దయవల్లే మాకు దొరికినాయి. వేలకివేలు ఇంటి అద్దెలు కట్టలేని మాలాంటి వారి బాధలే అమ్మతో అలా పలికింపచేశాయి. ఇందులో స్వర్ణలతమ్మకు వచ్చేదేమీ లేదు. తుకారాంగేట్ పక్కనున్న ఇరుకుగల్లిలోని చిన్న ఇంటిలో స్వర్ణలతమ్మ నివాసముంటూ నిరంతరం బతుకు పోరాటం చేస్తోంది.

బోనాల జాతరలో మా పిల్లగాండ్లందరికి ఆయమ్మ బొట్టుపెట్టి దీవిస్తుంది. జబ్బులొస్తే వాళ్ళకోసం అమ్మను ప్రార్థిస్తుంది. మా పిల్లగాండ్లకు జొరాలొచ్చినా, వాంతులొచ్చినా, ఏ డాక్టర్ అవసరం లేకుండా అమ్మ ధైర్యం చెపుతుంది.

“అది సరే! సిటీలోని కొందరు పెద్దలు బోనాలకు ముందుగా ఈ స్వర్ణలతమ్మ దగ్గరకు వచ్చి లక్షలలో డబ్బులిచ్చి తమకి అనుకూలంగా భవిష్యవాణి చెప్పమంటూ ఒత్తిడి చేస్తారుట కదా” అంటున్న స్వప్నహైందవి మాటలు పూర్తికాముందే, “ఏ వెధవ ఆ కూతలు కూసింది” అంటూ ఒకతను వీరంగం ఆడాడు.
“తప్పమ్మా! మా తల్లి మీద అలాంటి నిందలు వేయకండి. పాపం సుట్టుకుంటుంది. ఆ ‘మాతేశ్వరి అమ్మ’ లాల్‌దర్వాజ ఆలయ దేవతైతే ఈ ‘మాతంగి స్వర్ణలతమ్మ’ ఆమె మరో రూపం. అందుకే ఇద్దరమ్మలూ ప్రజల మేలునే కోరుకుంటారు.
ఏ పార్టీ ప్రభుత్వాలు పదవిలో ఉన్నా ఈ స్వర్ణలతమ్మకు, ఆ మాతేశ్వరి అమ్మకు తేడా లేదు. కన్నతల్లికి పుట్టిన బిడ్డలందరూ సమానమైనట్లే, ఈ ఇద్దరమ్మలకు ప్రజలంతా సమానమే. బీదలంటే కాస్త ఎక్కువ ఇష్టం” అంటూ ఆవేశంగా ఆవేదనతో అన్నాడతను.
అలా అంతా చెప్పింది విని, రాసుకుని ‘మాతంగి స్వర్ణలతమ్మ’ ఇంటికి బయలుదేరారు మిత్రద్వయం.

స్వర్ణలతమ్మ ఇంటి తలుపులు తీసే ఉన్నాయి. అతి సామాన్యంగా ఉందా ఇల్లు. వీళ్ళను చూస్తూనే చేతిలోనున్న హుక్స్ కుడుతున్న జాకెట్‌ను పక్కన పడేసి నవ్వుతూ లోపలకు ఆహ్వానించింది స్వర్ణలతమ్మ.

తమనితాము పరిచయం చేసుకున్నాక, “నేను మీ గురించి వేరేవిధంగా ఊహిస్తూ బయలుదేరాను. కానీ మీ బస్తీలోని ప్రజల మాటలు విన్నాక నాకు కనువిప్పు కలిగింది. నిజంగానే ఆ గుడిలోని దేవత, ఈ ప్రజల గుండె గుడిలోని దేవతా ఒక్కరే అనిపించింది. ఇంకా నాకో సందేహం పట్టిపీడిస్తోంది.

అమ్మా! వేలమంది ప్రజలు ప్రత్యక్షంగాను, లక్షలమంది పరోక్షంగాను మీరు చెప్పే భవిష్యవాణి వింటూ మిమ్మల్నే ‘మాతేశ్వరి’ అమ్మవారిగా కొలుస్తారుకదా. మరి మీకెప్పుడు గర్వంలాంటిది కలగలేదామ్మ?
అంటూ సిగ్గుపడుతూ అడిగింది స్వప్నహైందవి.

“గర్వం దేనికమ్మా? ఆ గుడిలోని దేవత ఆదేశించిన దానినే అసంకల్పితంగా ఆ అమ్మ మాటగా నా నోట పలుకుతాను. ఆ సమయాన నేను మాట్లాడినది ఆ మరుసటి నిముషానికే నాకు గుర్తు ఉండదు. ఎదురుగా పెద్దలున్నారా? ప్రజలున్నారా? అన్న సంగతే పట్టదు. మాతేశ్వరి అమ్మ నాతో చెప్పిస్తున్నదనేది మాత్రం సత్యం.
నాకు బంధాలు, బంధనాలు ఉండనే ఉండవు. అమ్మగా, ఓ దేవతగా భావించి ప్రజలు నాకిచ్చిన బియ్యమైనా, బట్టలైనా, ఇంకే కానుకలైనా, అన్నింటిని ఆ తల్లి ప్రసాదంగా ప్రజలందరికి పంచేస్తానేగాని, ఒక్క నూకకూడా ఇల్లు చేరదు.

నా జీవిక సాగటానికి ఈ వృత్తి ఉంది. తినటానికి గుప్పెడు గింజలు సంపాదించుకోగలుగుతున్నాను. ఉండటానికీ గూడు ఉంది. ఇంకేమి కావాలి?
మాతంగిగా మాతేశ్వరి అమ్మ



సేవలో తరించిపోవాలన్న కోరిక
తీరుతోంది. అమ్మ నా ద్వారా
మాట్లాడి ప్రభుత్వాలతో చేయించే
మంచిపనులకు సాక్షీభూతంగా
ఉంటాను. ఆ తల్లి లోకంలోని
ప్రజలనందరిని కాపాడుతుంది.
నాకు చేతనైనంతలో నా బస్తీ
ప్రజలకు తోచిన సాయం
చేస్తున్నాను.
మా ఇద్దరి భావాలు ఒక్కటే.
అమ్మ గుడిలో ఉండి అందరిని
కాపాడుతుంది. నేను అమ్మ
భావాలను భవిష్యవాణిగా ప్రజలకు
వినిపిస్తాను. మా మధ్యన ఎలాంటి
తేడాలూ లేవన్నది నా విశ్వాసం"
అంది స్వర్ణలత.
ఆమె మాటలు ఎంతో
కరుణాపూరితంగా, నిజంగా ఆ
గుడిలోని అమ్మవారి మాటలను
వింటున్న అనుభూతినే
కలిగించాయి. అమ్మ దగ్గర శెలవు
తీసుకుని నమస్కరించి ఇంటికి
బయలుదేరారా స్నేహితురాళ్ళు.
త్రోవలో సంతోషీ! నాకో మాట
గుర్తుకొస్తోంది. నేను ఇంటర్‌లో
సంస్కృతం ఓ సబ్జెక్ట్‌గా చదివాను.
ఆ పాఠాలలో గురువుగారు చెప్పిన
ఓ శ్లోకం ఈ మాతంగి అమ్మ
మాటలకు సరిగా సరిపోతుంది.
"ఓ సారి భవభూతి, కాళిదాసులు
కాళికాదేవి ఆలయానికి వెళ్ళారుట.
తామిద్దరిలో ఎవరు గొప్పవారన్న
ప్రశ్న వారి మధ్యన తలెత్తిందట.
దానికి సమాధానం చెప్పమని
అమ్మవారినే అడిగారట వారు.
దానికి అమ్మవారు "కవిర్దండి,
భవభూతిస్తు పండితః" అని
చెప్పిందట. "దండి నిస్సందేహంగా
కవి, ఇక భవభూతేమో
పండితుడు" అని ఆగింది
అమ్మవారు. కాళిదాసు గురించి
ఏమీ చెప్పలేదు.
అప్పుడు కాళిదాసుకు కోపంవచ్చి
"కోహం..?" (నేనెవరు?) అని
అరిచాడట.
అప్పుడు కాళికామాత
"త్వమేవాహం న సంశయః"
అని చెప్పగా ఆయన
శాంతించాడట. సాక్షాత్తు
కాళికాదేవే తనకు, కాళిదాసుకు
తేడాలేదని స్పష్టంగా చెప్పింది.
నా కిప్పుడు ఆ మాట కాదు కాదు
ఆ గొప్ప మాట ఈ మాతంగి
స్వర్ణలతమ్మ విషయంలో
గుర్తుకొచ్చింది" అని చెప్పింది
స్వప్నహైందవి.
సంతోషి ఆ మాటలకు ఎంతో
ఆనందించింది. "అమ్మ
దగ్గరకు ఎంతో అనుమానంతో
బయలుదేరిన నీవు ఇప్పుడు
అమ్మపై మస్తు అభిమానంతో
ఇంటికి తిరిగొస్తున్నావు. మరి
ఇక ప్రతి బోనాలకు నాతో
వస్తావుకదా?" అని అడిగింది
స్నేహితురాలిని.
"జై మాతంగి మా!" అంటూ
సంతోషితో చేయికలిపి
ముందుకు నడిచింది
స్వప్నహైందవి.

సమాప్తం



ఫ్యామిలీ సీరియల్



సీరియల్

# మమతల తరంగాలు





పాంఁద్రంకి సుబ్రమణి

ప్రశాంతిని వాళ్ళ స్కూలుకి పంపే యేర్పాటు చేసిన తరవాత,యింటి వాతావరణానికి కాస్తంత అలవాటు పడ్డ పిదప–సాయంత్రపు పూట సాగే పురాణ పఠన ప్రక్రియలో పావని కొత్త పద్ధతిని ప్రవేశపెట్టింది.దీని ప్రకారం ముగ్గురమ్మాయిలూ రోజు వారీ రీతిన ఒకరు తరవాత ఒకరు గ్రంథ పఠనం సాగించాలి. ఒకసారి ఉచ్ఛరణలో తప్పులు సరిదిద్దిన తరవాత మళ్ళీ అవే తప్పుల్ని పునశ్చరణ చేయకుండా జాగ్రత్త పడాలి.అంతా వివరించిన పిదప"సరేనా!" అని అడిగింది పావని.ఆమె తండ్రి తెలుగు ఉపాధ్యాయుడు.భాషా ప్రియుడు.అంచేత ఆమెకు భాషాభిమానం ఆనువంశికంగా వచ్చినదే——ఈ నేపథ్యం వలన ఆమె తెలుగు పదంలోని అక్షర రమ్యతను మనసార ఆస్వాదిస్తుంది.అది అమ్మాయిలందరికీ అందేటట్లు చేస్తుంది.క్రమ పద్ధతిన అలవడేటట్లు చేస్తుంది.






**జరిగిన కథ**
శారద ,పూర్ణ చందర్ దంపతులు. శారదకు నాలుగు కాన్పుల్లో కుడా ఆడపిల్లలే పుట్టటం తో అత్త బద్రమ్మ సూటిపోటి మాటలతో ఇబ్బంది పెడుతూ ఉంటుంది . శారద తల్లి చంద్రావతి మనుమరాళ్ళను చూడటానికి వస్తే ఆమెను కూడా నానా రకాల మాటలతో ఇబ్బంది పెడుతుంది . శారద సహనం కలది కాబట్టి ఏ గొడవలు లేకుండా కాపురం నెట్టుకొస్తోంది .చాల రోజుల తరువాత శారద అన్నయ్య ఫోన్ చెయ్యటం తో శారద ఆనందానికి అవధులేకుండా పోతాయి .పూర్ణ చందర్ ఫాక్టరీలో స్ట్రైక్ చేయించాడని ఉద్యోగంలో నుండి తీసివేస్తారు .శారద అన్న వివేక్ ,శారద ఇద్దరు కూతుళ్ళను తన దగ్గర చదివించటానికి తీసుకువేళతాడు .వివేక్ స్నేహితుడు గణేష్ అతని భార్య చనిపోవటం తో అతని కూతురు ప్రశాంతిని ఇంటికి తీసుకువస్తాడు
**ఇక చదవండి**

అలా గ్రంథ పఠనం పై చర్చలు సాగిన తరవాత అందరూ లేచి కాఫీలు కలుపుకుని తీసుకుంటున్నప్పుడు సూర్యవివేక్ వచ్చి పావనిని పడక గదిలోకి రమ్మని పిలిచాడు. ఆమె లోపలకు ప్రవేశిస్తూ తలుపుకి గొండెం వేస్తూనే చిరాకుగా అంది– “అదేంవిటండీ వేళకాని వేళ పిల్లలూ అత్తయ్యా చూస్తుండ గానే పడకగదిలోకి పిలుస్తున్నారూ!అత్తయ్య చేత ముఖం వాచేలా చీవాట్లు తినిపించడానికా!ఇంతకూ మన కలయికలోని యెడబాటు యెన్నాళ్ళయిందని? ఐదు రోజులేగా!” భార్యమాటలకు అతడు నవ్వకుండా ఉండలేకపోయాడు“మల్లె పూల చెండు తురుముకుని షిఫాన్ చీర కట్టుకుని ఒత్తుగా యెత్తుగా కనిపించే ఉరోజాలతో భలే పసందుగా ఉన్నావోయ్!నిజం చెప్తున్నాను, నువ్విప్పుడు చెప్తేనే గుర్తుకి వచ్చింది సుమా––మనం పడక పంచుకుని ఐదురోజులకు పైగా దాటిపోయిందని. ఇక––ఈ సరదాలకు ముచ్చట్లకేమి గాని.నేనిప్పుడు యిక్కడకు పిలిచింది ఒక ముఖ్యమైన విషయం చెప్పడానికి.ఎట్టి పరిస్థితిలోనూ ఇది ప్రశాంతి చెవులకు చేరకూడదు. సరేనా?”ఆమె ఆశ్చర్యంగా చూస్తూ తలాడిస్తూ సూర్యవివేక్ ప్రక్కన కూర్చుంది.ఈ మధ్య ఆమెకు ఆశ్చర్యాలూ విస్మయాలూ తామర తుంపరగా తాకుతున్నాయి. ఎందుకో మరి,మనసున మనసుంచి చూస్తే రాబోయేవన్నీ గద్దురోజుల్లాగే తోస్తున్నాయి. అతడు కొనసాగించాడు– “వాళ్ళిద్దరిదీ సహజ మరణంలా తోచడంలేదు.” అది విని ఆమె ఒక్కక్షణం కూడా ఉగ్గబట్టలేకపోయింది– “సొత్తు గొడవల వల్లనో మరే కారణం వల్లనో ఎవరైనా బగబట్టి నిప్పంటించి హత్యచేసారంటారా!”అతడి చిరాకు చూపించాడు– “నేనలా అనడం లేదోయ్,ఇద్దరూ కలసి కట్టుగా బలవన్మరణానికి పాల్పడ్డారనుకుంటున్నాను”ఆ మాటకు పావని నిజంగానే జెర్కింగ్ కి లోనయింది.“ఏమిటండీ మీరనేది? ఇద్దరూ ఒక్కగా నొక్క కూతుర్ని అనాథను చేసి మ్యూచ్వల్ ఒప్పందం ప్రకారం స్వీసైడ్ చేసుకున్నారంటారా!ఊఁ హుఁ నేను నమ్మలేక పోతున్నాను.నాకు బుర్ర తిరుగుతున్నట్లుంది,కాస్తంత విపులీకరిస్తారా! ప్లీజ్!” అతడు తలూపుతూ చెప్పనారంభించాడు– “ఒక కుటుంబంలో యేది తక్కువైనా భర్తీ చేసుకోవచ్చు– నేడు కాకపోయినా రేపు భర్తీ చేసుకోవచ్చు.రేపు కాకపోతే యెల్లుండి చేసుకోవచ్చు.కాని భార్యాభర్తల మధ్య అవిశ్వాసం మాత్రం యెన్నటికీ అడ్డంకిగా మారకూడదు.గణేశ్ భాగ్యం మధ్య శిష భిషలు తరచూ చోటుచేసుకుంటున్నాయని నేను వినేవాణ్ణి.కాని పరిస్థితి యింతలా విషమిస్తుందని అనుకోలేదు. ఐతే——ఒక్కటి మాత్రం ఖాయంగా



తెలుసు.ఇద్దరిదీ హైపర్ యెమోషనల్ టైప్.తీవ్రమైన సెన్సిటివ్ టైప్.ఇక నాకు చిక్కిన ఆధారం గురించి చెప్తాను. దుర్ఘటన జరిగిన రోజు నేను శ్మశాన వాటిక నుండి తిన్నగా యింటికి రాలేదు.ప్రశాంతితో బాటు ఆఫీసుకి వెళ్ళి జరిగిన దు:ఖ భాజిత సంఘటనను మా ఆఫీసు చీఫ్ కి వివరించి అక్కణ్ణించి నా చేంబర్ కి వెళ్ళి అర్జంట్ ఉత్తరాలు గాని వచ్చాయేమోనని చెక్ చేసాను.వాటిలో గణేష్ వ్రాసిన ఉత్తరం కనిపించి ఖంగు తిన్నట్లయాను .ఏదైనా చెప్పాల్సి వస్తే ఆఫీసులో కలసుకుని చెప్ప వచ్చుగా--లేదా ఫోను చేసి చెప్పవచ్చుగా! అదేంవిటి మూడవ మనిషికి ఉద్దేశించినట్టు ఉత్తరాలు వ్రాసి రిజిష్టర్డ్ పోస్టు చేసి పంపించడం!" అనుకుంటూ తెరిచాను.అందులో చాలా గెనేష్ క్లుప్తంగా వ్రాసాడు–'నేను గాని భాగ్యం గాని లేకపోతే నువ్వు ప్రశాంతిని తీసుకువెళ్ళి పెంచి పెద్ద చేసి ప్రయోజకురాలిని చేయి' అని వ్రాసాడు"అతడు చెప్పడం ఆపి పావని చేతిని తన చేతిలోకి తీసుకుని గద్గదిగ కంఠంతో అన్నాడు–"చాలా మంచి స్నేహితుణ్ణి కోల్పోయాను పావనీ!" అంతలో గది తలుపు తట్టడం వినిపించి పావని లేచి తలుపు తీసింది. తలుపు వద్ద నిల్చున్న ప్రీతి ఆశ్చర్యంగా చూస్తూ అంది– "అదేంవిటి అత్తయ్యా!గదిలో కూర్చుని యేడుస్తున్నావా!"

అని సూర్యవివేక్ వేపు తిరిగి అదే గొంతు తో అంది– "మామయ్యా!నువ్వుకూడా దు:ఖిస్తున్నావా!"అంటూ యిద్దర్నీ చేయి పట్టుకుని బైటకు నడిపించింది."ఇంతకీ మమ్మల్ని యెక్క డికి తీసుకెళ్తున్నావే!" నడుస్తూనే అడిగింది పావని."వేళ దాటి పోతూంది అన్నాలు వడ్డించడానికి" అప్పుడు మాన్విత సర్రున వాళ్ళ మధ్యకు దూసుకు వచ్చింది"మేటర్ అది కాదత్తయ్యా!ఈ పూట కూరా పులుసూ అదే చేసింది. అది చెప్పడానికే మిమ్మల్నిద్దర్నీ లోపల్నించి లాక్కు వస్తూంది" అని గుట్టు రట్టు చేసింది. పావని విస్తుపోతూ అడిగింది– "ఏం కూర వండావూ!చేపల కూరేనా!" ప్రీతి తలూపింది" భలే దానివే!చేపలకూర అందరూ ఒడుపుగా వండలేరే!దానికి పదును కావాలి" అప్పుడు వివేక్ కలుగచేసుకున్నాడు– "వంట రుచి గురించి తరవాత తీర్మానిద్దాం. నువ్వెందుకమ్మా ఇవన్నీ చేస్తున్నావు?నీ హోమ్ స్టడీస్ యెవరు చూస్తారు?" అంటూ వాష్ బేసిన్ లో లోచేతులు కడుక్కుని వచ్చి డైనింగ్ టేబల్ ముందు కూర్చున్నాడు వివేక్. పావని నవ్వుతూ చేతులు కడుక్కుని అత్తయ్యను పిలుచుకు వచ్చింది. అందరూ కూర్చున్న తరవాత ప్రీతి అన్నం వడ్డించి తియ్య పప్పు నింపిన గిన్నెలు పెట్టి ఆ తరవాత చేపల కూర వడ్డించింది. జెల్ల చేపల కూర.

మూడు నిమిషాల తరవాత సూర్యవి వేక్ మనవరాలిని దగ్గరకు పిలిచాడు."ఏం కావాలి మామయ్యా!"అని అడుగుతూ దగ్గరకు వచ్చింది ప్రీతి."నాకేమీ వద్దుగాని, ముందిది చెప్పు– నిజంగా చేపల కూర నువ్వే వండావా!లేక మీఅమ్మమ్మ చేసి పెట్టిందా!" ప్రీతి కళ్ళు పెద్దవి చేసుకుని అంది– "లేదు మామయ్యా!నేనే చేసాను. మామ్మకు పంటి నొప్పి కదూ– మాత్రలు మింగిన మామ్మ యెలా వంటగదిలోకి రాగలదు?" అతడేమీ అనలేదు మనవరాలి కుడిచేతిని అందుకుని ముద్దుపెట్టుకుని అన్నాడు– "ఇప్పుడు నా చేతి వ్రేలినుండి ఉంగరం తీయి" ఎందుకు మామయ్యా అని అడుగుతూనే ఉంగరాన్ని గట్టి ప్రయత్నంతో తీసి అందించింది,వివేక్ దానిని అందుకుని ప్రీతి కుడిచేతికి తొడిగాడు."ఇది నీకు కొంచెం వదులుగా ఉంటుంది.మీ అత్తయ్య తరవాత బిగించి పెడ్తుందిలే. నువ్వు వండిన చేపల కూర చాలా బాగుందమ్మా!చేపల పులుసు చేయడం యెక్కడ నేర్చుకున్నావు?" "అమ్మకు సహాయం చేస్తుంటాను మామయ్యా!అలా నేర్చుకున్నాను. అమ్మ చెప్పింది మీకు చేపలు పులుసు యిష్టమటగా-- నిజంగా చేపల కూర బాగుందా మామయ్యా!"అంటూ మామయ్య యెడం చేతిని అందుకుని ఉంగరాన్ని అతడి చేతి వ్రేలికి తొడగబోయింది.అతడు చేతిని



వెనక్కి తీసుకున్నాడు."ఒకసారి యేదైనా మాటను గాని వస్తువుని యిస్తే మళ్ళీ వెనక్కి తీసు కునే ప్రసక్తి ఉండదమ్మా! ఇక యిది నీదే--" అంటూ చెంబునిండా పెట్టిన మజ్జిగ గడగడా తాగి లేచాడు.అప్పుడు పావని కళ్ళతో సైగ చేసింది. సైగలోని భావాన్ని అందుకున్న ప్రీతి వెంటనే"మామయ్యా!ఒక నిమిషం——"అంటూ దగ్గరకు వెళ్ళి రెండు కాళ్ళకూ నమస్కరించింది. "ఆయురారోగ్యాలతో చల్లగ జీవించమ్మా!"అంటూ దీవించి చేతులు కడుక్కుని ఆరుబైట కాసేపలా నడచి రావడానికి కదిలాడు.

----

చాముండీశ్వరీ దేవి జన్మనక్షత్రమని,దేవీ కృప బడయటానికి అదే తగు తరుణమని పావని వారం రోజుల పాటు వ్రత దీక్ష పూని,చివరి రోజున ఆలయ దర్శనం చేసి వచ్చి వ్రత దీక్ష నుండి విరమించి ప్రశాంతి చేసిచ్చిన పాయసం మాత్రం తీసుకుని అత్తగారికి ఓ మాటచెప్పి రోడ్డుపైకి వచ్చి అటు వెళ్తూన్న ఆటో రిక్షాయెక్కి సూర్యవివేక్ పని చేస్తూన్న కార్యాలయం చేరుకుంది.

భార్య తనకోసం వచ్చిందని రిసెప్షన్ కౌంటర్ నుండి మెసేజ్ అందుకుని సూర్యవివేక్ అబ్బురపడ్డాడు.అప్పటికప్పుడు తేల్చుకోవలసిన అత్యవసర విషయం యేముంటుందని మనసున తర్జన భర్జనకు లోనవుతూ క్రిందకు దిగి యెదురెళ్లాడు.

"పిల్లల ముందు మాట్లాడటం అంత మంచిది కాదని నేరుగా వచ్చానండి.అలా మీ ఆఫీసు తోట వరకూ వెళ్ళొద్దామా!" అతడు తలూపుతూ ముందుకి కదిలాడు.ఇద్దరూ కాసేపు నడచిన తరవాత పావని సంభాషణ ఉపక్రమించింది– "నేను చెప్పబోయేది యేమంత సీరియస్ విషయం కాదు. మనంటికి మూడో వీధిలో ఉంటూన్న రోహిణి స్కూలు వాళ్ళు నాకు జాబ్ ఆఫర్ చేసారు. ముఖ్యంగా మ్యాథ్స్ సబ్జక్టు తీసుకోమంటున్నారు.లెటర్ ఆఫ్ ఆఫర్ పంపిస్తున్నారు.వచ్చే సోమవారం చేరబోతున్నాను. అత్త య్యకు యింకా చెప్పలేదు. ఇంటికెళ్ళి చేప్తాను" అతడు వెంటనే స్పందించలేదు. నడుచుకుంటూ వెళ్ళి చెట్టు చుట్టూ ఉన్న చప్టాపైన కూర్చున్నాడు.పావని కూడా వచ్చి అతడి ప్రక్కన కూర్చుంది. సన్నగ నిట్టూరుస్తూ అన్నాడు– "నీకే ఉద్దేశ్యం ముందే ఉన్నదా లేక వాళ్ళ ఆఫర్ గురించి తెలుసుకున్న తరవాత జాబ్ చేయాలనిపిస్తుందా!" "నానోట చెప్పించడానికి పూనుకోకండి.నేనెందుకు జాబ్ చేయడానికి వెళ్ళబోతున్నానో మీకు తెలుసు." "నాకు తెలుసో తెలియదో అన్నది వేరే విషయం.నేను నిన్ను ఉద్యోగం చేయమని చెప్పలేదుగా!"ఆమాట విన్నంతనే ఆమె భర్త వేపు చురుగ్గా చూసింది–"ఇది బెట్టు చేయదగ్గ సమయం కాదండీ!ఇకపైన ఇంటి పరిస్థితిని చక్కబెట్టడం మీ వల్ల వీలుకాదు. నేనేగా యింటి వ్యవహారాలు నడిపిస్తున్నది——మీకు గెజిటెడ్ ప్రమోషన్ వచ్చిన మాటవాస్తవమే——కాదనను. కాని ఐదుగురి ఆలనాపాలనా చూడటం–వాళ్ళందర్నీ చదివించడమన్నది మాటలు కాదు. అబ్బాయిల చదువులు అమ్మాయిల చదువులు పదవ తరగతితోనో జూనియర్ కాలేజీతోనో ఆగిపోవు. నేనేమి చెప్తున్నానో——"

"తెలుసు——ప్రశాంతి గురించి నువ్వు ఆలోచిస్తున్నట్టున్నావు.కాని ఆ పిల్ల బరువు మన పైన ఉండక పోవచ్చు" ఎలా అన్నట్టు కళ్ళెత్తి చూసిందామె."కొన్ని ఫార్మాలటీస్ పూర్తి చేయాల్సి ఉంది.సమయం పడ్తుంది.ఆతరవాత ఆ పిల్లకు వివాహ దశ చేరేంత వరకూ ఫ్యామిలీ పెన్షన్ రావచ్చు.అంతే కాదు——రెవన్యూ అధికారుల నుండి కొన్ని అవసరమైన పత్రాలు చేరిన తరవాత గణేష్ తరపున గ్రాడ్యుటీ సొమ్ము లీవ్ యెన్ క్యాష్ మెంటు సొమ్ము కూడా ప్రశాంతికి అందవచ్చు"

"సారీ.!మాటకి మాట బదులిస్తున్నాననుకోకపోతే—— ఒకటి చెప్తాను.మబ్బుల్ని చూసి బిందెలోని నీళ్ళను ఒలకబోసుకున్న కథ గా మారుతుంది వ్యవహారం. ప్రశాంతికి రావలసిన క్యాష్ బెనిఫిట్స్ భోగట్టా తెలియకనే



గణేష్ బంధువులు మనింటి గుమ్మం యింకా తొక్కలేదు. భోగట్టా అందిన వెంటనే వాళ్ళు ఆదరాబాదరాగా వచ్చి ప్రశాంతిని వాళ్ళ ఊరికి తీసుకెళ్ళిపోవచ్చు"

"మంచి పాయింట్——కాని ఆ భోగట్టాను కొంతకాలం వాళ్ళకు చేరకుండా ఉండేటట్లు చూద్దాం.కష్టమే——ఎలాగో ఒకలా తంటాలు పడి భోగట్టా అందకుండా ఆపుదాం.ఆ లోపల పిల్లకు మెజారిటీ తీరవచ్చు. ఒక వేళ ఆ పిల్లకు మెజారిటీ తీరక ముందే సొమ్ము బట్వాడా మంజూరయితే అది వాళ్ళకు తెలిస్తే–––ప్రశాంతి వాళ్ళతో పంపే ప్రసక్తే రాదు.దీనికి రెండు దారులున్నాయి.గణేష్ నాకు ప్రాణమిత్రుడు.అతడి స్నేహానికీ అతడికీ నేను ఋణపడి ఉన్నాను.రెండవది——మొన్న నాకు వచ్చిన ప్రమోషన్ వల్ల జీత భత్యా లలో జంప్ వచ్చిన మాట వాస్తవమే!కాని ఈ విషయంలో మరొక శుభవార్త కూడా అందబోతూంది.పే–రివిజిన్ కమిటీ రిపోర్టు అందక ముందు ప్రమోషన్ సమయంలో నాకు ప్రాత ఫార్ములా ప్రకారం పే–ఫిక్సేషన్ చేసారు.ఇప్పుడు మరొకసారి రివైజ్డ్ పే–ఫిక్సేషన్ చేయబోతున్నారు.అంటే, నాకు మరొక బంపర్ జంప్ రాబోతుంది.ఇక——ఆఖరుది. నేను మా మేనగోడల్నిద్దర్నీ మనింటికి తీసుకురావడానికి అసలు కారణం——నాకు జీతభత్యాలు పెరగడం వల్లనే కాదు——నువ్వు యింట్లో ఉండి వాళ్లకు అబ్బాయిలతో బాటు మార్గదర్శనం చేస్తావని. నువ్వుగాని యిప్పుడు ఇంట్లో లేకపోతే యజ్ఞ ఫలం వృధాగా నీరుగారిపోతుంది. ఆ తరవాత నీ యిష్టం——" ఆ మాటను చివరి మాటగా అంటూ లేచి కదిలాడు సూర్య వివేక్,అప్పుడు పావని కూడా చటుక్కున లేచి అతణ్ణి అందుకుంది."అదేంవిటండీ! అలా విసురుగా సాగిపోతే యెలా!ఇప్పుడు మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చింది మీతో చర్చించడానికి,మాట పట్టింపులు పెంచుకోవడానికి కాదు.సరే—— దీనికి సమాధానం యివ్వండి.. నాకు యిరుగు పొరుగున తెలిసిన వారు కొందరు వాళ్ళ పిల్లలను నా వద్దకు ట్యూషన్ కి పంపిస్తామంటున్నారు. దీనికి ఔననేదా!"దానికతడు తల అడ్డంగా ఆడిస్తూ ముందుకు కదిలాడు.అప్పుడామె కూడా లేచింది."సరే––అలాగే!మీ కోసం ఇంత దూరం వచ్చాను కదా–– మరి నాకేమీ ఇప్పించకుండానే పంపించేస్తారా?కనీసం కాఫీ ఇప్పించరా!"అతడు నవ్వాడు."ఈరోజు నువ్వు కాఫీ పుచ్చుకుని వెళ్ళవు.నాతో బాటు ప్యాంట్రీలో భోంచేసి వెళతావు. సరేనా!" పావని నిండుగా నవ్వి అతడి జబ్బ చుట్టూ కుడి చేతిని పోనిచ్చింది.చూపులూ మనసులూ కలిసిన వేళ అమృత బిందువులేగా జల్లు జల్లున రాలుతాయి!మృదు మధురభావాలేగా అల్లనల్లన వెల్లివిరుస్తాయి!

భార్యాభర్తలిద్దరూ మధ్యాహ్నం భోజనాలు కానిచ్చిన తరవాత,పావని వివేక్ చేంబర్ లో కాసేపు కూర్చుని కప్పు టీ తాగి– "ఇక వేళ్తాను.రాత్రికి వంటకాలన్నీ చూసుకోవాలి"అంటూ లేచింది.సూర్య వివేక్ కూడా లేచి"పద,నేను కూడా వస్తాను రోడ్డు వరకూ——" ఆమె నవ్వుతూ అంది–"మీరెందుకండీ! ఆటో రిక్షా పట్టుకుని వెళ్ళిపోతాను" "కారణం ఉందిలేవోయ్!"అంటూ పావనిని రోడ్డుకవతలకు తీసుకువెళ్ళి పూలదుకాణం వద్ద ఆగి ఆమెకు మల్లెపూలూ కనకాంబ రాలూ కొనిచ్చి అటు వెళ్తూన్న ఆటోరిక్షాకు ఆగమని సైగ చేయబోయాడు.సరిగ్గా అదే సమయానికి వాళ్ళ ముందు ఫియట్ కారు సర్రున వచ్చి ఆగింది.ఇద్దరూ ఉలికిపాటు నుండి తేరుకునే లోపల పొడవుగా ట్రిమ్ముగా కనిపించే ఒక యువకుడు కారు లోనుంచి దిగి– "సారీ!నేను కావాలనే జెర్కింగుతో కారు ఆపాను మిమ్మల్ని చూసి. మీరు మిస్టర్ సూర్యవివేక్ కదూ!"వివేక్ తలూపాడు. "నేను మీ కోసం చాలా రోజులుగా వెతుకుతున్నాను సార్.అందుకే మిమ్మల్ని చూసీ చూడటంతోనే కారాపాను. సారీ! మిమ్మల్ని డిస్టర్బ్ చేసినందుకు. మీకు కూడా సారీ చెప్తున్నాను మేడమ్" అతడి గొంతులోని తత్తరపాటుకీ



నవ్వుకుంటూ వివేక్ అన్నాడు–"ఇటీజ్ ఓకే!ఇంతకీ విషయం యేమిటో,మీ పేరేమిటో చెప్పనేలేదు."

"చెప్తాను సార్!మనం అలా వెళ్ళి మాట్లాడుకుందామా–ఇఫ్ యు డాంట్ మైండ్!"

"ఓ యెస్!రండి మా ఆఫీసు రిసెప్షన్ హాలులో కూర్చుని మాట్లాడుకుందాం. ఇంతకీ మీరు మాట్లాడబోయేది అఫీషియల్ విషయమా లేక——"అని సగంలో ఆపి అవతల రోడ్డువేపు నడిచాడు వివేక్."కాదు.పర్సనల్ మేటరే!" దానితో వివేక్ పావని వేపు సాభిప్రాయంగా చూపు సారించి. తనతో రమ్మన్నట్టు సంజ్ఞ చేసాడు.

ముగ్గురూ అలా నిదానంగా నడచుకుంటూ వెళ్ళి ఆఫీసు రిసెప్షన్ హాలులో కూర్చున్నారు. కూర్చున్న వెంటనే యువకుడు చెప్పనారంభించాడు."నాపేరు కామేశ్.నేను మీ ఫ్రెండ్ కొడుకుని" ఆ అబ్బాయి గొంతుని బట్టి వివేక్ తెలుసుకు న్నాడు;అతను ఉద్వేగపూరితమైన మానసిక స్థితిలో ఉన్నాడని. "చూడబ్బాయ్!నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్సు నలుగురయిదు గురు ఉన్నారు.మీ తండ్రి పేరు చెపితే నేను గుర్తించి చెప్పగలను.ఎగ్సైట్ కాకుండా నిదానంగా చెప్పండి"

"అలాగే సార్!నేను భరద్వాజ్ గారి కొడుకుని——" అప్పుడు వివేక్ వెంటనే ఆపాడు."వెయిట్ వెయిట్!భరద్వాజ్ నా క్లోజ్ ఫ్రెండే, కాదనను.కాని అతడిప్పుడు ఇక్కడ లేడు.ఆస్ట్రేలియాలోనో సౌత్ ఆఫ్రికాలోనో ఉన్నట్టున్నాడు.. నాకు గుర్తుండి అతడికి కొడుకు లేడు.కూతురు మాత్రం ఉంది. దీనిని బట్టి చూస్తే మీకూ నాకూ మధ్య పొంతన కుదరటం లేదు.అసలు నేను భరద్వాజ్ మిత్రుడి నని మీకెలా తెలుసు?" కామేశ్ చిన్నగ నవ్వాడు– "నాకు గాని కొంచెం టైమిస్తే అంతా వివరిస్తాను.మా అమ్మపేరు పార్వతి. భరద్వాజ్ గారి మొదటి భార్య.అనుకోని విధంగా ఇద్దరూ ఒకరినుండి ఒకరు దూరమయారు. దాదాపు విడిపోయారనవచ్చు. మీరూ మా నాన్నా కలసి తీసుకున్న జాయింట్ ఫోటో నాకు దొరికింది.దాని వెనుక మీ పేరు ఉంది దానిని బట్టి మిమ్మల్ని వెతుకుతున్నాను. ఈరోజు ఇక్కడ అలా స్లోగా డ్రైవ్ చేస్తూ వెళ్తున్నప్పుడు మిమ్మల్నిఅనుకోకుండా గుర్తుపట్ట గలిగాను"
" అది సరే గాని,నువ్వు మీ నాన్నకోసం వెతుకుతున్నావన్నది మీ అమ్మగారికి తెలుసా!"
కామేశ్ తల అడ్డంగా ఆడిస్తూ బదులిచ్చాడు–"లేదు.తెలిస్తే యెమోషనల్ ఐపోయి కోప్పడుతుంది.నాన్న ఊసెత్తితేనే కంపరంతో ఊగిపోతుంది"
"అర్థమవుతూంది.ఇప్పుడు మీ తల్లిగారు యేం చేస్తున్నారు?"
"సౌజన్య ప్రైవేటు బ్యాంకు యెమ్డీ.బ్యాంకు హెడ్డాఫీసు ఇక్కడే ఉంది దానికి చైర్మన్ భావేశ్– మా మామయ్య"
"మీ నాన్న ఆస్ట్రేలియా యింటి విలాసం నా వద్ద ఉంది.కాని– సౌత్ ఆఫ్రికా విలాసం మాత్రం నా వద్ద లేదు.జస్ట్ ట్రై చేసి చూడండి. భరద్వాజ్ లైన్ లోకి వచ్చినా వస్తాడు. నన్నడిగితే ఇప్పుడతనిని కాంటాక్ట్ చేయడం మంచిది కాకపోవచ్చు. ఎందుకంటే——అక్కడ ఆయన రెండవ భార్యా కూతురూ ఉంటారు. రగల జరగవచ్చు.ఆదిలోనే హంసపాదులా మారవచ్చు. ఇప్పుడు చాలా పెద్దపాటి మైనింగ్ వ్యాపార పనులపై ఉన్నట్టున్నాడు భావేష్. కొన్నాళ్ళకు అతడు యిండియా వస్తాడు.అప్పుడు నువ్వు మీ నాన్నను కలుసుకుంటే బాగుంటుంది. మీ అమ్మగారు కాస్తంత కోపిష్టిలాగున్నారు. ఘర్షణాత్మక వాతావరణాన్ని యెంత తగ్గిస్తే అంత మంచిది.ఇదిగో నా విజిటింగ్ కార్డు. నీకెప్పుడు నన్ను చూడాలనిపిస్తే అప్పుడు రావచ్చు.ఐ వుడ్ బి విత్ యూ–"
ఆ మాటతో కామేశ్ వెంటనే పర్సునుండి తన విజిటింగ్ కార్డు తీసిచ్చి లేచి నిల్చుని భార్యాభర్తలిద్దరికీ చేతులు జోడించి నమస్కరించాడు;ఫోనులో తన తండ్రి గురించిన మిగతా వివరాలివ్వమని.

------

రాత్రి యెనిమిది కావస్తూంది. దూరం నుంచి మంత్రోచ్ఛరణల మధ్య మ్రోగే గుడి గంటలు లీలగా వినిపిస్తున్నాయి.మరి కొద్ది సేపట్లో గుడి ద్వారాలు మూసుకుపోవచ్చు.






మంత్రోఛ్ఛరణలు గాలి విసురుతో కలసిపోవచ్చు. అప్పుడు సూర్యవివేక్ తప్ప డైనింగ్ టేబుల్ ముందు అందరూ కూర్చున్నారు. అన్నాలు వడ్డించటానికి ప్రీతి ప్రశాంతి ఇద్దరూ పావనికి సహాయం చేస్తున్నారు,అప్పుడు బల్లముందు కూర్చోవటానికి కదలి వస్తూన్న వివేక్ చేతిలోని మొబైల్ రింగయింది,హాల్లో–అన్న వెంటనే అటు నుంచి"నేను మాట్లాడుతున్నానురా అన్నయ్యా! ఎలాగున్నావురా! " అని శారద పలకరించింది."బాగున్నాను.మీ వదిన అన్నాలు వడ్డిస్తూంది.అమ్మ రెండు రోజులు పంటినొప్పితో యిబ్బంది పడింది.ఇప్పుడిప్పుడే తేరుకుంటూంది. మీ వదినకు యిచ్చేదా? నా మేనగోడళ్ళిద్దరు కూడా ఇక్కడే ఉన్నారు "

"వద్దురా!నీతోనే మాట్లాడాలి"ఊఁ చెప్పు–అంటూ అతడు వాయిస్ స్పష్టత కోసం వరండా వేపు నడిచాడు "మరేం లేదురా!నేనొక టి సిల్లీగా అడగుబోతున్నాను. కోపగించుకోవు కదా––నలుగురు బిడ్డల తల్లినయినా నేను నీ ముందు చిన్నదానినేగా!"

"ఏకంగా ఉపోద్ఘాతమే ఇస్తున్నావు. మేటర్ సీరియస్సా!"

"అదేమీ లేదురా అన్నయ్యా!నేను ముందే చెప్పాగా సిల్లీగా ఒకటి అడగబోతున్నానని. అడిగేదా?"అలాగే అడుగన్నాడతను.

"నీ ఆఫీసు కొలీగ్ గణేష్ గారి కూతురు నీతోనేగా ఉంటుంది కదూ!"

"ఔను.మాతోనే ఉంటుంది.ఆ పిల్ల యే పరిస్థితిలో ఇక్కడకు వచ్చిందో మీ వదిన చెప్పి ఉంటుందే!"

"ఊఁ చెప్పింది.చాలా బాధేసింది అంత చిన్న వయసులో ఆడపిల్ల తల్లిదండ్రులిద్దర్నీ కోల్పోవడం–––" రవంత సేపు ఆగి అడిగాడ తను–"ఊఁ ఇప్పుడు నువ్వు విషయానికి వస్తావా!"

"చాలా రోజులుగా అడగాలనుకుంటూనే ఉండిపోయానురా!ఇప్పుడు చెప్పరా——ప్రశాంతి నిన్నెలా పిలుస్తుంది?"

"నాకేమీ బోధపడటం లేదు. అందరిలాగే పిలుస్తుంది"

"ఆడిపిల్లల తల్లిని.నా కంగారు నాకుంటుంది కదరా!వరస కట్టి నిన్నెలా పిలుస్తుందని?"చెల్లి వేసిన క్వరీ విని సూర్యవివేక్ కి దిగ్గనిపించింది.స్త్రీలు సున్నిత హృదయులని తనకు తెలుసు. కాని శారదకు ఇంతటి సున్నిత మనస్తత్వమా! "అదేంవిట్రా అలా ఉండిపోయావు!మా ల్యాండ్ లైను నుండి సౌండ్ రావటం లేదా!" శారద గొంతు హెచ్చించి అడిగింది,

"హాఁ!పాయింటుకి వస్తున్నాను.ఆ పిల్ల యిప్పుడని కాదు.మొదట్నించీ నన్ను మామయ్యనే పిలుస్తూంది. దీనికెందుకంతగా సీరియస్ గా ఫీలయిపోతున్నావు?అవన్నీ తను చూసుకుంటానని మీ వదిన నీకు ముందే మాటిచ్చిందిగా!ఈ విషయంలో వాళ్ళ ముగ్గురి మధ్యా యెటువంటి పోటీ ఉండదులే——ఐనా తెలియక అడుగుతానూ––నీ మేనళ్ళుల్లు అంతటి స్ఫురద్రూపులా వాళ్ళ వెనుక అందమైన అమ్మాయిలు వరసకట్టి వెంటబడటానికి––– సరేనా!"

శారద కాసేపాగి అలాగే అంటూ ఫోను పెట్టేసింది..చెల్లి పట్టింపులు గమనిస్తుంటే అతడికి అప్పటి బ్లాక్ అండ్ వైట్ తెలుగు సినిమాలు గుర్తుకి వచ్చాయి.ముక్కు పచ్చలారని అమ్మాయిలకూ అబ్బాయిలకూ వరసలు కలిపి పెళ్ళి ప్రమాణాలు చేసుకునే వారు.అవి అప్పటి రోజులు.ఇప్పటి కాల ప్రవాహంలో ముఖ్యంగా ఇప్పటి సంచలనాత్మక అంతర్జాల యుగంలో అటువంటివి సాధ్యమేనా!నిలుస్తాయా!చెల్లుబడి అవుతాయా! ఒక వేళ ఆడపిల్లల్ని కన్న తల్లులందరూ ఇలాగే తామరాకు మీది నీటి బొట్టులా ఆలోచిస్తుంటారేమో తలమునకలవుతూ—— అవిశ్రాంతమూ ఆపసోపాలు పడుతూ––

(ఇంకా ఉంది )




## ఫ్యామిలీ సీరియల్



### సీరియల్






బొందల నాగేశ్వర రావు

చక్రవర్తి ఢిల్లీ ఏయిర్ పోర్టులో దిగాడు. ఆఫీసు కారు వచ్చి ఆయన్ను తీసుకువెళ్ళి గస్టు హౌసులో దించింది.కావలసిన వసతులను ఏర్పాటు చేసి వెళ్ళిపోయాడు ఢిల్లీ ఆఫీసు మేనేజరు. ప్రయాణ బడలికతోవున్నచక్రవర్తి స్నానం చేసుకొని బట్టలు మార్చు కున్నాడు.అంతలో టిఫన్ను తెచ్చి టేబుల్ మీద వుంచాడు బోయ్.

చక్రవర్తి టిఫన్ ముగించుకొని రిషప్షన్ లోకి నడిచాడు.ఇంటికి ఫోన్ చేశాడు తను క్షేమంగా గస్టు హౌసుకు చేరినట్లు. కొడుకు తరణ్, నాన్న, మామయ్య,బుజ్జిబాబు గూర్చి అడిగి తెలుసుకొని వాళ్ళను జాగ్రత్తగా చూసుకోమని సంధ్యకు చెప్పి ఫోన్ పెట్టేశాడు. గదికెళ్ళిపోయి కాస్సేపు మేను వాల్చాడు.

ఒంటి గంటకు లేచాడు చక్రవర్తి.అంతలో బోయ్ భోజనం తెచ్చాడు. అయిదు నిముషాల్లో భోజనం అయ్యిందనిపించి లేచాడు.






**జరిగిన కథ**

చక్రవర్తి ,సంధ్య ప్రేమించి పెళ్లి చేసుకుంటారు .వాళ్ళ ఇద్దరకూ తరుణ్ చక్రవర్తి ఒక్కడే పిల్లాడు . పిల్లాడిని గారాబంగా పెంచు తూ ఉంటారు.చక్రవర్తికి భార్య సంధ్య అంటే వల్లమాలిన ప్రేమ .సంధ్యకు కుడా భర్త అంటే అంతే ప్రేమ .సంధ్య తల్లితండ్రులు చిన్నతనం లోనే మరణించటం వాళ్ళ బాబాయి దగ్గర పెరుగుతుంది .సంధ్య బాబాయి , తమ్ముడు బుజ్జి బాబు చూడటానికి సంధ్య ఇంటికి వస్తారు .చక్రవర్తి స్నేహితుడి భార్య చరితను ఇంటికి తీసుకువస్తాడు . సంధ్య అనుమనపడుతుంది .సంధ్య బాబాయి నెలరోకులుగా సంధ్య దగ్గరే ఉండటం వాళ్ళ ఇంట్లో గోదావడి వచ్చాడేమో అనుకుంటారు ఇద్దరు. చక్రవర్తి ఆఫీస్ పని మీద డిల్లి వెళతాడు .

**ఇక చదవండి**

అటు కిటికీలోనుంచి వీస్తున్న చల్లటి గాలిని,అహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తూ కాస్సేపు గడిపాడు. తరువాత టి.వి.ని పెట్టుకొని చూస్తూ చూస్తూ కళ్ళు మూసుకుపోతుండడంతో వచ్చి మంచం మీద పడుకొన్నాడు చక్రవర్తి.ఆ రోజు అలా గడిచి పోయింది.

ఉదయాన తొమ్మిది కల్లా రడీ అయి కూర్చొన్నాడు.ఆఫీసు కారొచ్చింది. కారులో ఆఫీసుకువెళ్ళిన చక్రవర్తి తనకంటూ ఏర్పాటు చేసి వుంచిన గదిలో కూర్చొన్నాడు. అక్కడున్న సంబంధిత ఆఫీసర్సును,స్టాఫును గదికి పిలిపించుకొని పరిచయం చేసుకొని తనకు అప్పగించిన పనిలో నిమగ్నమైయ్యాడు చక్రవర్తి. మాటల్లోనే నాలుగు నెలలు గడిచిపోయాయి.ఈ నాలుగు నెలల కాలంలోనే ఆఫీసులోని లొసుగులను గుర్తించి వాటిని జాగ్రత్తగా సరిచేసి ఆఫీసును గాడిలో పెట్టాడు చక్రవర్తి.అదే సమయంలో ప్రతి రోజూ ఇంటికి ఫోన్ చేసి భార్యతో,కొడుకుతో, తండ్రితో మాట్లాడేవాడు.ఆ మాటల్లో తనకు నిత్యం యెదురయ్యే సమస్యలను భార్యకు చెప్పుకునేవాడు.

చక్రవర్తి తన ఆఫీసు సంగతులను భార్య సంధ్యకు చెప్పినట్టే సంధ్య కూడా ఇంటి వద్ద జరుగుతున్న చిన్న విషయాన్ని సైతం భర్తకు విన్నవించకొంటూ వుండడం వల్ల అటు ఇల్లు,ఇటు ఆఫీసు చక్కగా నడుస్తుండడం చక్రవర్తికి సంతోషాన్నిచ్చింది. సంధ్య కూడా భర్త చక్రవర్తి తను గీసిన లక్ష్మణ రేఖను దాటకుండా ఢిల్లీలో అతి జాగ్రత్తగా వుండడం గుర్తించి ఆయనపై ఎలాంటి సందేహాలు తెచ్చుకోకుండా హాయిగా వుండిపోయింది.రోజులు దొర్లిపోతున్నాయి.

సంధ్య భర్త సన్నిధిన లేకుండా నాలుగు నెలలు గడిపింది. మరో రెండు నెల్లు ఇట్టే గడిచిపోతాయనుకొని వూహాజగత్తులో కలలుకంటూ సంసారాన్ని సాగిస్తోందామె!

©©©©

సంధ్య చక్రవర్తుల కొడుకు తరణ్ చక్రవర్తికి వొళ్ళు జబ్బు చేసింది. దసరా సెలవుల తరువాత స్కూలు కెళ్ళాల్సిన తరణ్ చక్రవర్తికి వాళ్ళ ఫ్యామిలీ డాక్టరు కొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని చెప్పటంతో ఇంటిలోనే వుండిపోయాడు. తరణ్ చక్రవర్తి వరుసగా పది రోజులు బడికి హాజరుకాని కారణంతో స్కూలు యాజ మాన్యం వాడి తల్లిదండ్రులకు వుత్తరాన్ని రాశారు. అందులో తరణ్ చక్రవర్తిని వెంటనే స్కూలుకు పంపాలని లేకుంటే హాజరు పట్టీనుంచి పిల్లాడి పేరు తీసివేయ బడుతుందని వుంది. పోస్టులో వచ్చిన ఆ వుత్తరాన్ని చేతికందుకున్న సంధ్య హాల్లో కూర్చొని చదివింది. బడికి వెళ్ళనందుకు ప్రిన్సిపల్ కు ఏదో సర్ది చెప్పుకొని పిల్లాడ్ని బడికి పంపాలను కొంటున్న సమయాన స్కూలు యాజమాన్యం పంపిన ఆ వుత్తరం సంధ్యను కాస్త కలవర పెట్టింది.గడ్డం క్రింద చేతులు ఆన్చుకొని దిగులుపడుతూ సోఫాలో కూర్చొందామె.

అంతలో పనిమీద బయటికి వెళ్ళిన దామోదరం ఇంట్లోకి వచ్చాడు. దిగాలుపడ్డ ముఖంతో సోఫాలో కూర్చుని వున్న కోడలిని చూశాడు. సంచిని టీపాయిమీద వుంచి జగ్గులో వున్న మంచి నీళ్ళు తీసుకొని తాగాడు. అంతలో






చిదంబరం, బుజ్జిబాబు ట్రిమ్ముగా తయారై వాళ్ళగదినుంచి హాల్లోకి వచ్చి సోఫాలో కూర్చున్నారు.
"ఏమిటమ్మా!ఏదో పోగొట్టుకున్నదానిలా కూర్చొన్నావు?"కోడలిని ప్రశ్నించాడు దామోదరం.
స్కూలు యాజమాన్యం పంపిన వుత్తరాన్ని ఆయన చేతికిచ్చింది సంధ్య. విప్పి చదివి మడిచి జేబులో పెట్టుకొని నవ్వాడు దామోదరం.మామగారి ముఖంలోకి చూసింది సంధ్య.
"ఏంటమ్మా!ఈ మాత్రానికే దిగులుపడి కూర్చొవాలా!రేపు పిల్లాడితో పాటు వెళ్ళి డాక్టరు వద్ద ఫిట్ సర్టిఫికేటు తీసుకొని అటునుంచి అటే బడికెళ్ళి ప్రిన్సిపల్ తో మాట్లాడి పిల్లాడ్ని క్లాసులో కూర్చొపెట్టి వస్తాను..చాలా!" అన్నాడు దామోదరం.
"అవునమ్మా!బావగారున్నారుగా.ఆ సంగతి ఆయనచూసుకుంటారులే"చిదంబరం వంత పలికాడు.
"అక్కాయ్! మన తరణ్ చదువుతున్న బడి మంచిది కాదక్కాయ్!బాగా డబ్బులు గుంజుకుంటారు.చదువేమో అంతంత మాత్రంగానే చెపుతారు. అడిగితే స్ట్రిక్టంటారు. బడికి వెళ్ళకుంటే లెటరు పంపుతారు.మనూళ్లో అయితే మా పంతులు బడికొస్తే చాలంటాడు. అంత మంచి బడి మాది. తెలుసా?"బుజ్జిబాబు అన్నాడు.
"ఓరి ప్రియమైన పిచ్చినాకొడుకా!మన ఊరిలో వున్న ఆ బడి ఓ చిన్న ప్రభుత్వపు పాఠశాల. మేము చదువుకునే రోజుల్లో దాన్నిచెట్టుక్రింద జరుపుకునే బడని కూడా అంటారు.ఎటూ ప్రభుత్వం వాళ్ళకు జీతాలిస్తుంది కనుక నువ్వు బడికెళ్ళినా వెళ్ళక పోయినా పట్టించుకోరు.కాస్సేపు కిమ్మనకుండా కూర్చో"తండ్రి చిదంబరం హెచ్చరించాడు.
"సరేనమ్మా!సమస్యకు పరిష్కార మార్గం చెప్పానుగా!రేపే వెళ్ళి పిల్లాడ్ని బడిలో చేర్పించి వస్తాను.నువ్వు నెమ్మదిగా వుండు" అన్నాడు దామోదరం.
అలాగేనన్నట్టు లేచి కిచ్చన్లోకి వెళ్ళిపోయింది సంధ్య.
బాబాయి చిదంబరం, తమ్ముడు బుజ్జిబాబు షికారంటూ బజారుకు వెళ్ళిపోయారు.
©©©©
మరుసటి రోజు తరణ్ చక్రవర్తిని స్కూలుకు పంపటానికి సంధ్య అన్ని ఏర్పాట్లు చేసింది. తొమ్మిది గంటలకల్లా పిల్లాడ్ని తయారు చేసి మామగారికి అప్పచెప్పింది.
దామోదరం టిఫన్ తిని వాళ్ళకు రెగులర్గా వచ్చేఆటో అబ్బాయిని రమ్మన్నాడు.
అయిదు నిముషాల్లో ఆటోవచ్చి ఇంటిముందాగింది.మనవడు తరణ్ చక్రవర్తిని, అతని పుస్తకాల సంచితో పాటు ఆటోలో కూర్చోపెట్టుకొన్నాడు దామోదరం. ఇప్పుడు తాతామనవడు తిన్నగా డాక్టరుగారి ఇంటికి వెళుతున్నారు.ఆటోలో కూర్చొన్నమనవడు తరణ్ చక్రవర్తి ఏదో పోగొట్టుకున్నట్టు పరధ్యానంగా వున్నాడు. అది గమనించాడు దామోదరం.
"ఏంటి నాన్నా!అదోలా వున్నావ్ "అడిగాడు తాతయ్య దామోదరం.
"ఏమిలేదు తాతయ్యా!మా క్లాసు మేమ్ నన్ను క్లాసులోకి చేర్చుకొంటారా?" సందేహంతో అడిగాడు తరణ్ చక్రవర్తి.
"ఎందుకు చేర్చుకోరు నాన్నా!మనం డాక్టరుగారిచ్చే ఫిట్ సర్టిఫికేట్ ప్రిన్సిపల్ కు సమర్పిస్తాం కదా!నువ్వు ధైర్యంగా వుండు"అని పిల్లాడికి చెపుతుండగా డాక్టరు గారి ఇల్లొచ్చింది.ఆటోని వైటింగులో పెట్టి లోనికెళ్ళారు తాతామనవడు.
"రండి దామోదరంగారూ కూర్చొండి.బాబూ తరణ్!ఇటురా... నువ్విలా ఈ స్టూలు మీద కూర్చో" అన్నాడు డాక్టరుగారు.దామోదరం డాక్టరుగారికి ముందున్న కుర్చీలో కూర్చొన్నాడు.మనవడు తరణ్ చక్రవర్తి స్టూలుమీద కూర్చున్నాడు. స్టెత్తో పిల్లాడ్ని బాగా పరిశీలించాడు డాక్టరు."పిల్లాడికి ఆరోగ్యం మెరుగుపడిందండీ దామోదరంగారూ!వాడిని స్కూలుకు పంపవచ్చు.పోతే బలానికి ఓ టానిక్కు రాస్తాను వాడండి"అంటూ ప్రిస్క్రిప్షన్ రాసి చేతికిచ్చాడు.
"నిన్న స్కూలునుంచి లేటరంపారండి.మీరు ఫిట్ సర్టిఫికేటు ఇస్తే ఇవాళే పిల్లాడ్ని బడికి తీసుకెళతాను.అందుకే పుస్తకాలబ్యాగు,మధ్యాహ్నపు భోజనపు టిఫన్ తో పంపించింది వాళ్ళమ్మ "అన్నాడు దామోదరం స్కూలు యాజమాన్యం పంపిన లెటరు డాక్టరుగారి చేతికిస్తూ.
"ఓకే !ఇప్పుడే ఇస్తాను"అని స్కూలు యాజమాన్యం పంపిన





లెటరు చదివి, ఫిట్ సర్టిఫికేటు రాసి దామోదరం చేతికి ఇచ్చాడు డాక్టరు.
"నమస్తే !బయలు దేరుతామండి డాక్టరుగారూ!"అంటూ తరణ్ చక్రవర్తిని తీసుకొని ఆటో వద్దకు నడిచాడు దామోదరం.
ఆటో దిగి పిల్లాడ్ని వెంట పెట్టుకొని ప్రిన్సిపల్ గదికి వెళ్ళాడు దామోదరం.పిల్లాడి ఫిట్ సర్టఫికేటు ప్రిన్సిపల్ చేతికిచ్చి విషయాన్ని వివరించాడు దామోదరం.
"ఓకే !అయినా పిల్లాడికి జబ్బు చేసి స్కూలుకు రాలేకపోయాడని మీరొచ్చి ఒక్క మాట చెప్పుంటే విషయం ఇందాక వచ్చేది కాదు కదండి దామోదరంగారూ!" అంటూ ప్యూన్ని కాల్ చేశాడు ప్రిన్సిపల్ .ప్యూను వచ్చాడు.
"ఇదిగో!ఈ పిల్లాడిని తీసుకెళ్ళి వాడి క్లాసు మేమ్ తో చెప్పిఆమెకు అప్పగించు. దామోదరంగారూ!పిల్లాడ్ని తీసుకొని అతనితో వెళ్ళండి అన్నాడు ప్రిన్సిపల్ .
దామోదరం మనవడు తరణ్ చక్రవర్తిని తీసుకొని ప్యూను వెంట వెళ్ళి వాడి క్లాసు మేమ్ తో మాట్లాడి క్లాసులో కూర్చోపెట్టి ఆటోలో వెనుదిరిగాడు.
ఆటో దిగి ఇంట్లోకి వస్తున్న మామగారిని చూస్తూనే సంధ్య కిచ్చన్లోనుంచి పరిగెత్తు కొంటూ మామగారి వద్దకు వచ్చింది.
"ప్రిన్సిపాల్ గారేమన్నారు మామయ్యగారూ!"మామగారి ముఖంలోకి చూస్తూ అడిగింది సంధ్య.

దామోదరం నీళ్ళుతాగి బాటిల్ టీపాయిమీదుంచి"మొదట కాస్త కోపంతోనే నిర్లక్ష్య భావంతో మా వంక చూశారమ్మా!డాక్టరుగారిచ్చిన సర్టిఫికేటు వారి చేతికిస్తూనే చదివి కాస్త కూలయి మామూలుగా మాట్లాడాడు మహానుభావుడు. ఏలాగో పిల్లాడ్ని క్లాసులో కూర్చోపెట్టి మరీ వచ్చాను"అన్నాడు దామోదరం.
"లేకపోతే పిల్లాడి పేరు హాజరు పట్టీలోంచి తీసేసేవారేమిటి?అదేంటి బావగారూ! తరణ్ కి విషజ్వరమొచ్చింది అబద్ధమా!డాక్టరుగారు వూరికే సర్టిఫికేటు ఇచ్చా రానా ఆయనగారి వుద్దేశ్యం!"అంతకుముందే బజారునుంచి తిరిగొచ్చిన చిదంబరం కోపంగా అన్నాడు.
అంతలో క్రింద బోర్లా పడుకొని బొమ్మలు చూసుకొంటున్నబుజ్జిబాబు టక్కున పైకి లేచి
"పొరపాటైపోయిందక్కాయ్!ఆ మాయదారి జ్వరమేదో ఆ ప్రిన్సిపాల్ గాడికొ చ్చుం టే బాగుండేది!"అని నవ్వాడు.
"పోనీలేరా తమ్ముడూ!ఎలాగో చేర్చుకున్నారుగా.అలా వాళ్ళు స్ట్రిక్టుగా వుండక పోతే పిల్లలు లేజీగా తయారై బడికి రారన్న వుద్దేశ్యమై వుండవచ్చు.అలా జరిగితే మనపిల్లాడి భవిష్యత్తు పాడై పోతుందన్నది వాళ్ళ భయం.అది మనకేగా నష్టం" అంది సంధ్య.
"స్ట్రిక్టా...నా పిండా కూడా...ఈ లోకానికి ఇదొక్కటే కార్పోరేటు

స్కూలన్నట్టు" చిదంబరం కోపాన్ని ప్రదర్శించాడు.
"సందెక్కాయ్ !మనూళ్ళో ఆ చెట్టుకింద బడుందే...ఆ బడి మాట్టారు ఎన్ని రోజులు ఎల్లక పోయినా ఏమి అనరు. ఎంత మంచోడో!"బుజ్జిబాబు వాళ్ళ మాస్టారును గొప్పగా చెప్పుకున్నాడు.
"ఆఁ ..అలా నిన్ను నోట్లో ఏలెట్టుకొని చీక్కొంటూ వుండమంటారు. ఒరే జిడ్డు వెధవా! మధ్యలో నువ్వేమిట్రా!నోరు మూసుకొని లోపలికి తగలడు." కోపంతో వాళ్ళుంటున్నగదిలోకి నెట్టుకు పోయాడు చిదంబరం.అప్పుడు సంధ్య,దామోదరం నవ్వుకున్నారు.

©©©© ©©©©

కొత్త సంవత్సరం దగ్గర పడుతోంది. ప్రతి రెండేళ్ళకు సంక్రాంతి పండగ లోపు ఇంటికి సున్నాలు వేయించటం దామోదరంకు పరిపాటి.ఈ సారికూడా ఇద్దరు పనిమను ష్యులతోఇంటికి సున్నాలు వేయిస్తున్నాడు.అందువల్ల ఇంట్లో హడావిడి నెలకొంది.
కొడుకు చక్రవర్తి ఇంటిలో లేనందున అన్ని పనులు తనే చూసుకోవలసి వుంది.
ఇక తప్పదన్నట్టు సంధ్య కూడా మామగారికి తోడుగా ప్రతి గదిలోని వస్తువులను, మంచం, టేబుల్ను సర్దుతూ సహాయపడుతూ వుంది.మొత్తంలో అన్ని పనులను హడావిడితో చేసుకొంటూ ఇంటిని చక్కదిద్దుకొంటూ వుంది సంధ్య. ఆ రోజు ఆదివారం.



సంధ్య చక్రవర్తులుంటున్న పడగ్గదికి సోమవారం నుంచి సున్నాలు వేయాలని గదిని సర్ది వుంచమని చెప్పివెళ్ళారు పని మనుషులు. అందువల్ల పడక గదిని సర్దుతోంది సంధ్య. బాబాయి చిదంబరం,తమ్ముడు బుజ్జిబాబు హాల్లో కూర్చొని టి.వి. ని చూస్తున్నారు.మామగారు దామోదరాన్ని కొత్తగా కొన్నఇంటి స్థలం కొలతలు,సర్వే నంబరు సంబంధంగా మాట్లాడడానికి ప్రభుత్వపు సర్వేయరు పిలిపిస్తే వెళ్ళాడు.పిల్లాడు తరణ్ చక్రవర్తి వాడి గదిలో కూర్చొని సెల్ ఫోన్లో కార్టున్ బొమ్మలను చూసుకొంటూ వున్నాడు. మొత్తంలో అందరూ వాళ్ళవాళ్ళ పనుల్లో బిజీగా వున్నారప్పుడు.

గంట పన్నెండు కావొస్తోంది. సర్వేయరు ఇంటికి వెళ్ళిన దామోదరం ఎండలో తిరిగి వచ్చాడు,మామగారిని చూసింది సంధ్య.గ్లాసుతో చల్లటి మజ్జిగను తీసుకువెళ్ళి ఇచ్చింది.

“మజ్జిగ తీసుకొండి మామయ్యగారూ!”చేతికందించింది. కుడిచేత్తో గ్లాసును పట్టుకొని ఏడమచేత్తో భుజానున్నకండువాతో ముఖం తుడుచుకున్నాడు దామోదరం. అలాగే సోఫాలో కూర్చొని మజ్జిగ తాగి ఖాళీ గ్లాసును సంధ్య చేతికిచ్చాడు.గ్లాసును తీసుకొని లోపలికి వెళ్ళిపోయింది సంధ్య.

పదినిముషాల వ్యవధి తరువాత దామోదరానికి ఏదో గుర్తుకొచ్చినట్టు “అమ్మా... సంధ్యా! ఆ సుబ్బారావు కాలనీలో ప్లాటు కొన్నామే...ఆ తాలూకు దస్తావేజులు బీరువాలో వున్నాయి పట్రామ్మా!అందులో స్థలం కొలతలు, సర్వే నంబరు తప్పు రాశారట. తీసుకెళ్ళి దిద్దుకు రావాలి”అన్నాడు కండువాతో ముఖం తుడుచు కొంటూ.

“అలాగే మామయ్యగారూ!”అంటూ లోనికెళ్ళి పోయి అల్మీరా మొత్తం పది నిముషాల పాటు వెతికింది. దస్తావేజులు కనబడలేదు.

“అల్మీరా మొత్తం వెతికాను మామయ్య గారూ!డాక్యుమెంటు కనబడలేదు” లోపలినుంచే దామోదరానికి వినబడేలా జవాబు చెప్పింది సంధ్య.

“బీరువాలోని అడుగు సొరుగులో వుంచానమ్మా!జాగ్రత్తగా చూడు అందులో వుంటుంది” అని గుర్తు చేశాడు దామోదరం.

దామోదరం చెప్పినట్టు బీరువాలోని అడుగు సొరుగు తెరచి చూసింది.అందులో వున్నకొన్ని దస్తావేజుల నడుమ వున్నఈ దస్తేవేజులను తీసి ఓ ప్లాస్టిక్ బ్యాగులో వుంచి మామగారి చేతికిచ్చింది.

వాటిని తీసుకొని దామోదరం సర్వేయరు వద్దకు వెళ్ళిపోయాడు. సంధ్య మళ్ళీ లోనికెళ్ళి గదిని సర్దుకొంటూ వుంది.అప్పుడు అటక మీదినుంచి పన్నెండేళ్ళనాటి పాతడైరీ ఒకటి టపీమని ఆమె తలపై పడింది.’అబ్బా’ అంటూ తలను ఎడమ చేత్తో రుద్దుకొని డైరీని చేతికి తీసుకొని చూసింది. డైరీలోని పేజీల నడుమ కొన్ని వుత్తరాలు కూడా పదిల పరచి వున్నె. అన్నీ భర్త చక్రవర్తి పేరా వచ్చినవే. మొదటిగా వుత్తరాలను అటుంచి డైరీని తీసుకొని అలా అలా పేజీలు తిప్పుతూ అక్కడో మాట ఇక్కడో మాటని అర్థగంటలో డైరీ మొత్తం చదివింది సంధ్య.డైరీని చదివిన ఆమెకు ముచ్చెమటలు పోసినై. గుండె దడ పుట్టుకొచ్చింది. ఇక వుత్తరాలు చదివే ఓపిక కూడా లేకపోయిందామెకు. పమిటతో ముఖం తుడుచుకొంది.డైరీలోని ప్రతి అక్షరం ఆమెకు ఇష్టం లేనివైనందున కోపం నసాళానికి అంటుకొంది. తదుపరి చదవలేక పోయింది. పూనకం వచ్చిన దానిలా వూగి పోయింది. డైరీని,వుత్తరాలను తీసుకొని హాల్లోకి పరిగెత్తినట్టు వచ్చింది.

“బాబాయ్ ... వీటిని చూడండి బాబాయ్ !నా కాపురానికి చిచ్చుపెట్టే రాతలు ఈ డైరీలో,వుత్తరాల్లో వున్నాయ్ !అవి మీ అల్లుడుగారి స్వదస్తూరితో రాసినవి.ఎవతో ప్రయస్వప్నట...ప్రియస్వప్న. మొత్తం ఆవిడ ప్రస్తావనే వీటిల్లో వుంది”బాబాయి చిదంబరం చేతికిచ్చి ఏడ్పులంకించుకొంది సంధ్య.బిత్తరపోయాడు చిదంబరం. అక్క అలా గోలపెడుతూ నాన్నతో మాట్లాడుతుంటే ఆ మాటలను వినలేక బుజ్జిబాబు టి.వి ని కట్టేసి వాళ్ళ గదికెళ్ళిపోయాడు.

చిదంబరం డైరీని త్రిప్పి చూశాడు. “అన్నట్టు ఎవరీ ప్రయస్వప్న!ఎవరీపిల్ల.దస్తూరీ మనల్లుడిదే! సందేహం లేదమ్మా.అల్లుడుగారు కొంప



ముంచేశాడమ్మా!అంటే.... నాకు అర్థమైందేమిటంటే అల్లుడుగారు గ్రంథ సాంగుడని,ఇక ఈ ప్రియస్వప్న ఆయనగారు కాలేజి చదువుతున్నరోజుల్లో క్లాసు మేటయ్యుంటుందనీనూ" దీర్ఘం తీస్తూ తేల్చేశాడు చిదంబరం.
"అవునా...అయితే అయిపోయింది.అంతా అయిపోయింది బాబాయ్ !నా చక్కటి సంసారంలో దావానలం పుట్టించిదది.ఇక నా బ్రతుకు అంధకారంలోకి వెళ్ళి పోయి నట్టే! మీ అల్లుడిగారి రాసక్రీడలు చదివారుగా బాబాయ్"ముక్కు చీదుకొంటూ అన్నది సంధ్య.
"ఆఁ...ఆఁ చూశా... కాదు... కాదు...చదివా!ఇందులో రాసిన ఆయనగారి కలాపాలన్నీ క్షుణంగా చదివానమ్మా"అన్నాడు చిదంబరం.
"దీన్ని బట్టి మీకేమర్థమైంది బాబాయ్ చెప్పండి?"నిలదీసింది.
"ఏముందమ్మా! ప్రతి పేజీకి పదే...పదే...'ప్రయస్వప్న... ప్రియస్వప్న'అని రాసుంది కనుక...ఆవిడతో మీ వారికి బాగా ముదిరిపోయిన ప్రేముందని అర్థమైంది.అవునమ్మా! ఈ వుత్తరాలూ, డైరీ చూశాక... ఆ రోజు...అంటే...మీ పెళ్ళిరోజు మీ వారి తీరును గుర్తుకు తెచ్చుకుంటుంటే అమాయకంగా కనబడే ఈ అల్లుడు ఎంతటి అసాధ్యుడోననిపిస్తోంది. అబ్బబ్బబ్బాబ్బా!ఆ నాటి అల్లుడిగారి చూపులు, నవ్వులు,ఆ హొయలు,స్టయిలూ...చూడూ! పదివేలమంది గోపికలతో రాసక్రీడలు సల్పిన ఆ గోపాల కృష్ణుడు సైతం మీ వారి ముందు దిగదుడుపే!" అగ్నిలో ఆజ్యం పోశాడు చిదంబరం.
"నిజమా బాబాయ్ !"గుండెల్లోదాగివున్న భయాన్ని బయటికి తెచ్చుకొని బాధతో అంది సంధ్య.
"అబద్ధం చెప్పాల్సిన ఖర్మ నాకేం పట్టిందమ్మా!ఈ ప్రియస్వప్న అల్లుడిగారి కాలేజి మేటని ఖచ్చితంగా బల్ల గుద్ది చెప్పగలను"అన్నాడు చిదంబరం తన మాటల్ని దృఢపరుస్తూ.
"కాలేజీ మేటయినంత మాత్రాన. ..."పూర్తికాలేదు సంధ్య మాటలు.
"ప్రేయసీ కాకూడదని ఏ చట్టంలోనూ లేదు కదమ్మా!ఇక ఆ కాలేజీ చదువుతు న్నప్పటి ప్రేమను కాస్త అలాగే గొలుసులా జీవితాంతం కొనసాగించకూడదన్న ధర్మం అంతకన్నాలేదు.తను నీతో పెళ్ళంటూ జరిపించుకొంది జస్టు ఓ ఫార్మాలి టీకేనే తల్లీ"చిదంబరం విషయాన్ని తేల్చేసినట్టు అన్నాడు. అయితే ఆయన నోట ఆ మాటలు బాధతోనే వచ్చాయి.
సంధ్యకు కోపం వచ్చింది."మరెందుకు బాబాయ్ ...దాంతోనే వూరేక్క నా గొంతుకు వురిత్రాడు బిగించి నా ప్రాణం తీస్తున్నారు.ఎంత మెత్తగా కట్టారో ఈ మెళ్ళో తాళిని. ఎంతటి తీయ్యటి కబుర్లతో లొంగదీసుకొన్నారనీ...!ఇంత నీచమైన మనిషికి సర్వం అర్పించేసుకొన్నానే భగవంతుడా"బాధపడుతూ సోఫాలో కూలబడింది.
"అంతేనా... అతగాడికో బిడ్డను కూడా కన్నావే పిచ్చితల్లీ!"అన్నాడు చిదంబరం.
"అవును బాబాయ్ !నన్ను మోసం చేసేందుకు ఎన్నో బాసలు చేశారు.మరెన్నో కబుర్లు చెప్పారు.బాబాయ్ !అందుకే నేనో నిర్ణయానికొచ్చేశాను. అవును. ఇంకో ఆడదానితో సంబంధమున్న వీరితో ఇక కాపురం చెయ్యకూడదని"దృఢంగా చెప్పింది సంధ్య.షాక్ తిన్నాడు చిదంబరం.
"ఆఁ.ఆఁ.నీ నిర్ణయం బాగుందమ్మా!అయినా అంతటి దారుణమైన నీ నిర్ణయం ఇప్పుడే తీసుకోకూడదమ్మా.కాస్త వేచి చూడాలి."ఆలోచిస్తూ అన్నాడు.
"నాకు ఓపిక లేదు బాబాయ్ ! మామగారికి ఈ వివరాలన్నీ చెప్పి మనింటికి వెళ్ళి పోదాం!ఇక నా బొందిలో ప్రాణముండగా ఈ ఛాయలక్కూడా రావొద్దు.ఈ గడపనీ తొక్కొద్దు "దృఢ నిశ్చయంతో అంది సంధ్య.
"అదేంటమ్మా!వున్నఫలంగా అలా వెళ్ళి పోవడానికి ఇదేమన్నా సాధారణ విషయమా!నీ ఎనిమిదేళ్ళ సంసార జీవితమే తల్లీ!దీనికి మన సభ్య సమాజం కూడా ఒప్పుకోదు సరికదా వెక్కి రిస్తుందమ్మా!మనల్ని చూసి హేళన చేస్తుంది. ఆఁ" సంధ్యను శాంత పరచే ప్రయత్నం చేశాడు చిదంబరం.
"మరి వీరు చేసిన ఈ నీచపు పనికి



మెచ్చుకొంటుందా ఈ సమాజం. చెప్పండి?"

"కాదనుకో!అయినా మనం వెళ్ళి పోవడానికి సరైన గట్టి కారణం కావాలి కదమ్మా"

సంధ్య ఆలోచిస్తూ హాల్లో అటూ ఇటూ తిరిగింది "కారణం దొరికింది బాబాయ్!ఇదిగో ఈడైరీ,వుత్తరాలు. వీటిని నువ్వంటున్న ఈ సమాజానికి చూపుతాను. కోర్టుకెక్కి కేసుపెట్టి ఈ నిదర్శనాలను ఆ కోర్టు వారికి దాఖలు చేసి విడాకులిప్పించుకొని విడిపోతాను.ఆఁ"సంధ్య ఆక్రోషంగా అంది ఆయాసంతో.

ఆ మాటలు విన్న చిదంబరానికి కళ్ళు గిర్రున తిరిగాయి.గుండె హాలో అయ్యింది. అమాయకంగా కనబడే కూతురు ఎవ్వరూవూహించని నిర్ణయం తీసుకున్నందుకు షాకైయ్యాడు.వెంటనే ఎలాగైనా కూతురు సంధ్యకు సర్ది చెప్పాలనుకున్నాడు. "విడాకులా... అలాగేలేమ్మా!అయితే కాస్త ఆవేశం తగ్గించుకొని కొంచం ఓపిక పట్టు. అతగాడ్ని రానీయ్!ఇంకో నెల్లో వస్తాడుగా! వచ్చాక...తాడో పేడో తేల్చుకొని మనింటికి వెళ్ళిపోదాం. నువ్వు ధైర్యంగా వుండమ్మా"అన్నాడు చిదంబరం.

"కుదరదు బాబాయ్! వారు ఇంతటి నీచానికి దిగజారారంటే నేను ఓర్చుకోలేను.ఆ జుగుప్సకరమైన విన్యాసాలను అస్సలు వూహించలేను"ఆవేశంతో అంది సంధ్య. "అయితే ఒక పని చేద్దాం. మనకు తెలిసిన లాయరొకరున్నారు. ఆయన్ని సంప్ర దించి విషయాన్ని వివరించి దీనికో పరిష్కార మార్గం చూసుకొందాం"మెల్లగా ఆమె మనసును తన వేపుకు తిప్పుకునేలా చెప్పాడు చిదంబరం.

"బాబాయ్ ! నువ్వేం చేస్తావో ఏమో ఈ సమస్యకోపరిష్కారం త్వరగా వచ్చేలా చూడు. అవును బాబాయ్ !ఈ స్థితిలో మీ అల్లుడిగారిని చూస్తే వారు ఆవిడతో ఆడుకున్నతప్పుడు ఆటలన్నీవూహాల్లో మెదిలి నా కళ్ళకు కట్టినట్టూ తిరుగు తాయి. అది నేనూ హించలేను. వూహిస్తే నాకు వళ్ళంతా తేళ్ళు జర్రులు పాకి నట్టుంటుంది" బాధ పడుతూ అంది సంధ్య.

"నువ్వేం ఆలోచించకమ్మా!నిశ్చింతగా వుండు.మనం రేపే వెళ్ళి ఆ లాయరుగారిని చూస్తున్నాం. పద లోనికి"కూతురు సంధ్యకు నచ్చజెప్పి మెల్లగా లోనికి తీసుకు వెళ్ళాడు చిదంబరం.

©©©©          ©©©©

సాయంత్రం నాలుగు గంటలకు స్కూలు వ్యానొచ్చింది. పిల్లాడు తరణ్ చక్రవర్తి వ్యాను దిగి వాకిట్లో షూ,సాక్సును విడిచిపెట్టి తిన్నగా తన గదికి వెళ్ళిపోయాడు .ప్రతి రోజూ 'మమ్మీ నేనొచ్చేశా"నంటూ కేరింతలుకొడుతూ వెళ్ళేవాడు ఈ రోజు మౌనంగా వుండడం గమనించిన తల్లి సంధ్య మెల్లగా తలుపు తీసి చూసింది. యూనిఫామ్ విప్పకుండా బెడ్ మీద బోర్లా పడుకొని వున్నాడు కొడుకు.

"ఏమైంది నాన్నా!నాతో మాట్లాడకుండా అలాగే వచ్చి పడుకున్నావ్.తలనొప్పా... జ్వరమేమైనా వచ్చిందా"అంటూ మంచం మీద కూర్చొని పిల్లాడ్ని తన వేపుకు త్రిప్పుకొని నొసటి మీద చెయ్యి పెట్టి చూస్తూ అడిగింది సంధ్య.

"ఏమీ లేదు మమ్మీ!వూరికే పడుకున్నాను.నువ్వెళ్ళు నేను హోమ్ వర్కు చేసుకోవాలి"అన్నాడు తరణ్ చక్రవర్తి.

"సరే!నీకు స్నాక్సు ,హార్లిక్సు తెస్తాను "అంటూ లేచింది సంధ్య.

"స్నాక్సు వద్దు మమ్మీ!హార్లిక్సు తీసుకురా చాలు"అన్నాడు యూనిఫాం విప్పుకొంటూ .

సంధ్య అయిదు నిముషాల్లో హార్లిక్సును కలిపి తెచ్చింది. తరణ్ చక్రవర్తి తాగి హోం వర్కు చేసుకొంటున్నాడు.సంధ్య కిచన్లోకి వెళ్ళిపోయింది.చిదంబరం నాటి పేపరు ను తిరగేస్తుండగా ఇంటిముందు ఓ కారొచ్చి ఆగింది. అందులోనుంచి భార్యభర్తల్లా వున్నారు వాళ్ళ పాపతో దిగి ముగ్గురూ లోనికొచ్చారు.

వాళ్ళను చూసిన చిదంబరం"ఎవరండీ మీరు?ఏంకావాలి"అని అడిగాడు.

"ఇది తరణ్ చక్రవర్తి వాళ్ళ ఇల్లేగా?"అడిగాడు పాప తండ్రి.

"అవును. లోపలికొచ్చి కూర్చోండి"అన్నాడు చిదంబరం.

ముగ్గురూ లోనికొచ్చి సోఫాలో కూర్చొన్నారు.సంధ్య మంచినీళ్లను ట్రేలో వుంచుకొని వచ్చి ముగ్గురికీ ఇచ్చి తనూ సోఫాలో కూర్చొంది.

"ఇంతకు మీరెవరూ... మీకేంకావాలండీ!" అడిగాడు






చిదంబరం.

"ఈపాప మాపాప. పేరుస్ఫూర్తి.మీ తరణ్ చక్రవర్తి క్లాసుమేటు"పరిచయం చేసుకున్నాడు పాప తండ్రి.

"సరే!ఇప్పుడెందుకు వచ్చినట్టు?"ప్రశ్నించాడు చిదంబరం.

పాప తల్లి సంచిలోనుంచి ఓ నోటు పుస్తకం తీసి చిదంబరం చేతికిచ్చి"చూడండి మీ మనవడి తీరును.బడికెళ్ళి చదువుకోరా బాబూ అని మీరు వాడ్నిపంపిస్తుంటే వాడేమో మా పాప నోటు పుస్తకంలో ఓ షిప్పు బొమ్మను గీసి, పిచ్చి రాతల్నురాసి ఇంటికెళ్ళి చూసుకో అని చెప్పాడట.దాన్ని మా పాప నా చేతికిచ్చి ఏడుస్తూ చూడ మంది. చూశాను.మూడవ తరగతిలోనే మీవాడిలావుంటే పెద్దాడైతే ఇంకెలా వుంటాడో మీరే వూహించండి" అంటూ నోటు పుస్తకాన్ని చిదంబరం చేతికిచ్చింది.

చిదంబరం పుస్తకం తెరచి చూశాడు. చిదంబరం చూసిన తరువాత స్ఫూర్తి తల్లి ఆ నోటు పుస్తకాన్ని లాక్కొని "చూశారుగా! 'స్ఫూర్తీ!మనం మమ్మీ డాడీ ఆటాడు కుందాం రా' అని ఎంచక్కా టైటానిక్ షిప్పు బొమ్మను గీసి దానిపై ఈ వాఖ్యాని రాశాడు వాడు. ఇది ఏమాత్రం సమర్థించలేని విషయం.నా కూతురు ఇంటికొచ్చి నోటు పుస్తకాన్ని చేతికిచ్చి ఏడుస్తుంటే వెంటనే దీనికో ఫుల్స్టాప్ పెట్టాలని బయలు దేరి వచ్చాం.పిలవండి వాడ్ని"స్ఫూర్తి తల్లి కోపంతో అంది.

"వద్దులేమ్మా.హోం వర్కు చేసుకొంటున్నాడు.మేము మందలిస్తాంగా!మీరెళ్ళిరండి" చిదంబరం నచ్చజెప్పి పంపించాలని ప్రయత్నించాడు.

"కుదరదు.వాడ్ని పిలిచి మా ముందే మందలించి వార్నింగ్ ఇవ్వాలి. లేకుంటే విషయం ప్రిన్సిపల్ వరకూ వెళ్ళాల్సి వుంటుంది"కోపంగా అన్నాడు స్ఫూర్తి తండ్రి.

ఇక తప్పదనుకొన్నసంధ్య"నాన్నాత రణ్!ఒక్కసారి ఇటొచ్చి వెళ్ళు"అని పిలిచింది.

తరణ్ తన గదిలోనుంచి వచ్చాడు. స్ఫూర్తిని,ఆమె తల్లిదండ్రులను చూసి షాకై య్యాడు.మెల్లగా సంధ్య దగ్గరికొచ్చి"ఏమిటి మమ్మీ"అని అడిగాడు ఏమీ ఎరగనట్టు.

సంధ్య నోటుపుస్తకాన్ని చూపుతూ "ఈ బొమ్మగీసి ఆ వార్డ్స రాసింది నువ్వేనా?" మందలింపు ధోరణితో అడిగింది సంధ్య.

"అవును మమ్మీ!స్ఫూర్తి నాఫ్రెండు. తన్నడిగే రాశాను.స్కూల్లోఅది చూసి ఎంతో సంతోషించి భలే రాశావని మెచ్చుకొంది.మరిప్పుడేమో..." అమాయకుడిలా అన్నాడు.

విషయం అర్థం చేసుకొంది సంధ్య."చూడు నాన్నా!ఎంత ఫ్రెండయినా ఆమె నోట్సులో అలాంటి బొమ్మలు,పదాలు రాయకూడదు.అది తప్పురా. ఇంకెప్పటికి అలాంటి పనులు చేయకు.స్ఫూర్తికి,వాళ్ళ అమ్మా నాన్నలకు 'సారీ'చెప్పు"గట్టిగానే మందలించింది సంధ్య.

స్ఫూర్తి ముఖంలోకి చూస్తూ "సారీ స్ఫూర్తీ!ఇంకెప్పుడూ నీ పుస్తకాలు తాకను. అలాంటి మాటలు రాయను.ఓకే!వస్తాను మమ్మీ"అంటూ తనగదికి వెళ్ళిపోయాడు తరణ్ చక్రవర్తి.

"సారీ అండి!ఇంకెప్పుడూ మావాడు అలాంటి పనులు చేయడు.దయచేసి బయలుదేరండి"అన్నాడు చిదంబరం.

సంధ్య కూడా సారీ చెప్పి షేకండ్ ఇచ్చి కారు వరకూ వెళ్ళి వాళ్ళను సాగనంపి లోనికొచ్చింది.

"ఏమ్మా సంధ్యా!వాళ్ళు మళ్ళీ ఏమైనా మాట్లాడారా?"అడిగాడు చిదంబరం.

"లేదు బాబాయ్ !కాని ఓ తల్లిగా వీడు చేసిన పనిని నేను సమర్థించలేక పోతున్నాను. ఎక్కడికి పోతాయ్ వాళ్ళ నాన్నబుద్ధులు.వారేమో కాలేజీ చదువు తున్నప్పుడు వెధవ వేశాలేశారు.వీడు ఆ వేశాలను ఇప్పుడే ప్రారంభించాడు. మొక్కలో వంగనిది మానై వంగుతుందాన్నట్టు వీడిని ఇప్పటి నుంచే జాగ్రత్తగా పెంచాలి. లేకపోతే వీడివల్ల మనకు ప్రమాదమే!"అంది సంధ్య.

"అలాగేనమ్మా!కొడుకుని,భర్తను జాగ్రత్తగా చూసుకునే బాధ్యత నీదేగా మరి" అన్నాడు చిదంబరం.

"సరేలే!వారొస్తూనే తెలుతుంది నేను జాగ్రత్తగా చూసుకోవటమో లేక మనింటికి





వెళ్ళిపోవటమో.బాబాయ్!రేపు
మనం లాయరుగారింటికి
వెళుతున్నాం "అంటూ ఆమె గదిలోకి
వెళ్ళిపోయింది సంధ్య.

©©©© ©©©©

మరుసటి రోజు వుదయన్నేదామోదరం
ఫ్యాన్సీ షాపుకు వెళ్ళిపోయాడు.
పిల్లాడ్ని స్కూలుకు పంపింది సంధ్య.
బాబాయికి,తమ్ముడికి టిఫన్ పెట్టి ఆమె
బాత్ రూం లోకి వెళ్ళిపోయింది.
అర్థగంటలో అన్నీ ముగించుకొని
చక్కగా తయారై బయటికి
వచ్చింది.ఈ లోపు టిఫన్
ముగించుకున్న బాబాయి, తమ్ముడు
సోఫాలో కూర్చొని టి.వి.పెట్టుకొని
చూస్తున్నారు.

సంధ్య హాట్ ప్యాక్ లో వున్న రెండు
ఇడ్లీలను ప్లేటులో పెట్టుకొని కొబ్బరి
చట్నీ వేసుకొని నిలబడే త్వరత్వరగా
తిన్నది.వాష్ బేషిన్లో చేయి కడుక్కొని
పమిటతో మూతి తుడుచుకొని
బ్యాగులో డైరీ,వుత్తరాలను వుంచుకొని
బాబాయి వద్దకు నడిచింది.అదంతా
గమనిస్తూ వున్నాడు బాబాయి
చిదంబరం.

"ఓకే !కదలండి బాబాయ్
వెళదాం"అంది సంధ్య.

"ఎక్కడికమ్మా?"ప్రశ్నించాడు
చిదంబరం.

"ఎక్కడికేమిటి...ఇవాళ లాయరుగారి
వద్దకు వెళదామని చెప్పారుగా!"

"అవునవును.చెప్పానుకదూ
!పదమ్మా"అంటూ కండువాను
భుజాన వేసుకొని లేచాడు చిదంబరం.
సంధ్య ముందే పిలుచుకున్న
ఆటో వచ్చి వాకిట్లో ఆగింది.
చిదంబరం,సంధ్య ఎక్కి కూర్చొన్నారు.
ఆటో కదిలి వెళుతోంది.

సంధ్య నిన్నటి సంఘటన
మరిచిపోయి మామూలు
మనిషిగా వుంటుందను
కున్నాడు చిదంబరం. కాని
ఆమె అలాగే భర్త చక్రవర్తి
మీద కోపంగానే వుంది.ఇక
తప్పదన్నట్టు లాయరుగారికి
తను కూతురుతో కలసి
ఆటోలో వస్తున్నట్టు ఫోన్ చేసి
చెప్పాడు చిదంబరం.అయితే
ఈ పరిస్థితులు ఎలాంటి
విపరీత పరిణామాలకు దారి
తీయకూడదు భగవంతుడా అని
మనసులోఅనుకొంటుండగా
లాయరుగారి ఇంటి
ముందాగాంది ఆటో.

ఆటో దిగి లాయరుగారి
ఆఫీసు గదిలోకి వెళ్ళారు తండ్రీ
కూతుళ్ళు.

"రండి...రండి
చిదంబరంగారూ!మీకోసమే
ఎదురు చూస్తున్నాను.
కూర్చొండి. ఈవిడేనా మీ
కూతురు?" సంశయిస్తు
అడిగాడు లాయరు లోకనాధం.

"ఫోన్లో చెప్పానుకదండీ!ఈవిడ
నా కుతురు సంధ్య.అమ్మా!
ఈయన లాయరు లోకనాధం.
విడాకులస్పెసలిస్టు.ఇంతవరకూ
వందల్లో జంటలను
విడదీశాడు!" అన్నాడు
చిదంబరం.

"మరీ మీరు నన్నుబాగా
పొగిడేస్తున్నారండి
చిదంబరంగారూ.నిజమే...ఈ
జిల్లోలోనే భార్యభర్తలను విడదీసి
విడాకులు ఇప్పించటంలో నేనే
టాప్!పోనీ మీ సంగతికొద్దాం.
మీరు నాతో విన్న వించుకున్న
ప్రకారం మీ కూతుర్ని అల్లుడ్ని
విడదీయాలి. ఇదేమాసం
...అక్టోబరు.ఇదిగో మార్చి చివరికల్లా
వీళ్ళు విడిపోయి నట్టే!ఇంతకు
వివరాలను తెచ్చారా?"అన్నాడు
సంధ్య ముఖంలోకి చూస్తూ.

సంధ్య ఆమె బ్యాగులో వున్న
డైరీ,వుత్తరాలను తీసి చేతికిచ్చింది.

"అవేనండి కేసుకు సంబంధించిన
వివరాలు, ఆనవాళ్ళు"అంది సంధ్య.

ఉత్తరాలను ఒక్కొక్కొటి అలా
అలా చూసి చదివాడు లాయరు.
డైరీ మొత్తం పది నిముషాల్లో త్రిప్పి
చూశాడు.

"ఏం పర్వాలేదు.ఈ ఆధారాలు
చాలు మీవారినుంచి మిమ్మల్ని
సపరేటు చేయటా నికి.పోతే
ముఖ్యమైన విషయం నాఫీజు
యాభైవేలు. పదివేలు అడ్వాన్సు
కొట్టండి. తరువాత నా పనితనాన్ని
చూడండి"అంటూ చేతిని
బల్లమీదుంచాడు లాయరు
లోకనాధం. సంధ్య బ్యాగులోనుంచి
పదివేలు తీసి బాబాయి చిదంబరం
చేతికిచ్చింది.చిదంబరం ఆ డబ్బును
లెక్కపెట్టాడు.

"ఇవిగో లాయరుగారూ పది
వేలు.మీరు కేసును త్వరగా
ముగించాలి"అన్నాడు చిదంబరం.

"అడ్వాన్సు కొట్టారుగా!
పనైపోయినట్టే .కేసు ప్రిపేర్ చేసి
పిలిపిస్తాను.వచ్చి సంతకాలు
చెయ్యండి సంధ్యగారు!ఇక
వెళ్ళి నిశ్చింతగా వుండండి.
నేను చెయ్యాల్సిన పని నేను
చేసుకొంటాను."అన్నాడు లాయరు
లోకనాధం.

చిదంబరం,సంధ్యలు ఆటో ఎక్కారు.

(ఇంకా ఉంది )



కొత్త సీరియల్



సీరియల్



# రెప్పచాటు స్వప్నం

నామాని సుజనాదేవి

తెల్లవారే శ్రీరామ కళ్యాణం కావడంతో ఆరోజు సాయంత్రం అందరూ కోవెలకు వెళ్ళారు.

గుడిలో ఆ సాయంత్రం రాముల వారి పెళ్లికి వేడుకలు చాలా అందంగా జరిగాయి అప్పటికే చలువ పందిళ్ళతో, మామిడాకులతో, పూలమాలలతో, గుడి నిండా పరిచిన ముగ్గులతో, రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించిన కోవెల వెలిగిపోతుంది.

"రారమ్మ జనులారా... రత్నాలు దంచ...
బాల మామిడి కింద బాసింగం కట్టి
పోతమామిడి కింద పోలైన పోసి
పూతమామిడి కింద పుస్తెలు కట్టి...
ముంత మామిడి కింద మూడు ముళ్ళేసి ..." అంటూ పాడుతున్న భజన బృందం దగ్గరకు ఉమ చేయి పట్టుకుని లాక్కెళ్ళి కూర్చోబెట్టి పదం కలిపింది వెన్నెల.





**జరిగిన కథ**
మహేశ్వరీ కాలేజి హాస్టల్ లో ఉంది చదువుకుంటూ ఉంటుంది .వెన్నల తన రూం మెట్ .శ్రీరామనవమికి మహేశ్వరీ వెన్నల వాళ్ళ ఉరు వెళుతుంది .అక్కడ వెన్నల అన్నయ్య మహేష్ పరిచయమౌతాడు .
**ఇక చదవండి**

"సువ్వి సువ్వి రామచంద్ర– సువ్వి సువ్వి కీర్తి సాంద్ర
సువ్వి సీతమ్మ – శుభములిమ్మా..."

"రామచరణం రామచరణం– రమ్యమైనది రామ చరణం" అంటూ 'రాముని అవతారం రఘుకుల సోముని అవతారం'
'జగదభి రామ... రఘుకుల సోమ... శరణము నీయవయ్యా రామా ... కరుణని చూపవయ్యా..'
చివరికి హారతి ఇచ్చేప్పుడు 'రామచంద్రాయ జనక రాజజా మనోహరాయ... మామకాభిష్ఠధాయ మహిత మంగళం అంటూ సీతారామ భజనలతో, వేద పండితుల మంత్రోచ్ఛరణలతో, గుళ్లో మంగళ హారతి తర్వాత అందరూ ప్రసాదం తీసుకునేటప్పుడు, పూజారులు ప్రసాదం పంచుతుంటే పాడే పాటలతో ఆ గుడి ప్రాంగణమంతా మార్మోగిపోయింది.

ఇంట్లో కూడా వారందరూ సరదాగా సంతోషంగా రకరకాల రాగాలతో పాడుతూ పనిచేయడము చూస్తే ముచ్చటేసింది ఉమకి. 'హరే రామ హరే రామ.. రామ రామ హరే హరే; హరే కృష్ణ హరే కృష్ణ...కృష్ణ కృష్ణ హరే హరే' ఈ ఒక్క వాక్యాన్ని కీర్తనలుగా ఒకసారి 'హరే రామ హారే రామ రామ రామ హారే హారే' అంటూ, 'హరే రామ హరే రామా..ఆ..ఆ... రామ రామ హరె హారే; హరే కృష్ణ హరే కృష్ణా ఆ.ఆ....కృష్ణ కృష్ణ హరే హారే' అంటూ రకరకాల సంగతులతో పాడుతుంటే చూడముచ్చటగా, వినసొంపుగా, అద్భుతంగా అనిపించింది.

ఆ రాత్రి ఇంటికి వచ్చాక వెన్నెల్లో ఆరుబయట అందరికీ మంచాలేసి పక్కలు పరిచింది జయమ్మ. స్నేహితురాలిద్దరూ ఒక మంచంలో పడుకుని ఉంటే, మరో మంచంలో జయమ్మ సీతారాం, ఇంకో మంచంలో మహేష్ పడుకున్నాడు. ఆ రాత్రి చిన్ననాటి జ్ఞాపకాలు ఆ గుడితో వాళ్ళ అనుబంధం అంతా వారు మాట్లాడుతూ ఉంటే వింటూ ఉండిపోయింది ఉమ. ఆకాశంలోని ఆ చుక్కలని, చంద్రుడిని చూస్తుంటే వెన్నెలకు పొడుపుకథలు గుర్తొస్తే ఉమకు జొన్నలవాడ రాఘవమ్మ గారి గేయం గుర్తొచ్చింది.
'ఆకసమ్మున అల్లిబిల్లిగ
అలికి చుక్కలు దిద్దిరెవ్వరు
అందమగు ఆ చందమామను
కందుకము వలె కదిపిరె వ్వరు?'
"ఈశ్వరీ! చిన్నప్పుడు ఇలా రాత్రి చుక్కలు చూస్తూ నాన్నమ్మ పక్కన పడుకుంటే, ఆ చందమామను చూస్తూ ఎన్ని కథలు చెప్పేదో, అలాగే ఆ చందమామ పై ఎన్ని పొడుపు కథలు అడిగేదో!"
" నిజమే! అంతులేని చెట్టుకు అరవై కొమ్మలు, కొమ్మ కొమ్మకు కోటి పువ్వులు. అన్ని పువ్వుల్లో రెండే కాయలు. అనికదా!"
" అంతులేని చెట్టు ఆకాశము,కొమ్మ కొమ్మకు కోటి పువ్వులు అంటే చుక్కలు, అన్ని పువ్వుల్లో రెండే కాయలు అంటే సూర్యుడు, చంద్రుడు అనికదా! ఇది మీకు అలా వేసేదా! మాకేమో, చంద్రుడు, చుక్కల గురించి ఇలా 'చెట్టు చూడు... చెట్టందం చూడు చిత్రమైన చిగురాకులు చూడు చిత్రంగా పూసిందంటే ఒకటే పువ్వు ... కాసిందంటే గంపెడు కాయలు ' అని
'పుట్టెడు శనగలలో ఒకటే రాయి ... నోటితో లెక్కపెట్టలేము... చేతితో





తాకలేము ‘ అని
‘రాజుగారి తోటలో రోజా పువ్వులు చూచేవారే గాని... లెక్క వేసేవారే లేరు’ అంటూ రకరకాలుగా చెప్పేది. ఎంతయినా ఆ రోజులు ఎంత మధురమైనవి కదా!” అలా మాట్లాడుకుంటూ, పొద్దుపోయాక ఎప్పుడో నిద్రపోయారు.

★★★★★

తెల్లవారి, ‘ సీతారాముల కళ్యాణం చూతము రారండి... శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి’ అంటూ అంగరంగ వైభవంగా జరిగిన కళ్యాణ మహోత్సవంలో తన రెండు కళ్ళను ఆల్చిప్పల్లాగా చేసుకుని ఆ కళ్యాణ మహోత్సవాన్ని తన కళ్ళల్లో బంధించేసుకుంది ఉమ.

ప్రతి ఘట్టం విడమరిచి చెప్తుతూ, అన్ని ఘట్టాలను వివరంగా వివరిస్తూ చెబుతున్నాడు పూజారి.
‘..... రఘు లావణ్య సీమా ... ధరాపుత్రి సుమగాత్రి నడయాడి రాగా... రామా! కలవేమిరా?”

అంటూ పాడుతుంటే ఎంతో అద్భుతమైన ఆ శ్రీరామచంద్రుని దివ్యమంగళ ఆరడుగుల ఆజానుబాహుని విగ్రహం కళ్ళ ముందు కదిలింది ఉమకు. కళ్ళు మూసుకుని భక్తిగా ప్రార్థించి కళ్ళు తెరిచేసరికి ఆ శ్రీరాముడే సాక్షాత్కరించాడా అన్నట్లు ఎదురుగా ప్రసాదం పంచే గిన్నెలు పట్టుకొని నిలబడ్డాడు మహేష్. అయోమయంగా చూస్తున్న ఆమెను చూస్తూ, ‘ఇటువైపు పంచండి’ అంటూ ఆమె చేతిలో కొన్ని తాటాకు ప్రసాదం గిన్నెలు పెట్టి వెనుతిరిగాడు.

గుడిలో మధ్యలో ఉన్న విశాలమైన మంటపం లో శ్రీరాముడు, సీత ఉత్సవ విగ్రహాలు పెద్దగా ఉన్న ఆ ప్రాంగణంలో మధ్యలో పెట్టగా, అటువైపు ఆడవారు ఇటువైపు మగవారు కూర్చుని ఉన్నారు. అతను మగవారి వైపు అందరికీప్రసాదం గిన్నెలు పంచి ఎదురుగా కూర్చున్నాడు. ఉమ కూడా వెనక లైన్లోని వారికి తన చేతిలో ఉన్న కొన్ని ఇచ్చేసి, మిగతావి తన లైన్లో ఉన్నవారికి పంచేసింది. మగవారంటేనే పడని ఆమె మనసును కూడా సుదంటూరాయిలా ఆకర్షిస్తున్నాడు మహేష్.

మొత్తానికి భక్తి పారవశ్యంలో మునిగి మదినిండా మరో ఏడాదికి సరిపడా ఆనందాన్ని నింపుకుని ఇంటికి చేరారంతా.

★★★★★

కుటుంబం అంటే ఇంత మంచిగా ఉంటుందా? అన్నట్లు వారి బంధాన్ని చూసి అనుకున్నది ఉమ. ఆమె ముభావాన్ని చూసిన మహేష్ కి కూడా ఆమె స్వభావం అసహజంగా అనిపించింది. ఆమెను చూడగానే ఎన్నెన్నో జన్మల అనుబంధం ఆమెతో ఉన్నట్లు, అతని మనసు మాట వినక ఊహల్లో తేలియాడుతోంది. కాని ఏ మూలో ఆమె కళ్ళ వెనక కల్లోల కడలి. ఆమె ముభావం వెనక అంతులేని అగాధపు ఆనవాళ్ళు.

ఆమెను చూసి, చెంగున ఎగిరే లేడి(జింక)పిల్లలా, గలగలపారే ఏరులా, చైతన్యానికి ప్రతీకలా ఉండాల్సిన, నిండా పాతిక లేని పదుచు ప్రాయంలో, శతాబ్దాల వేదనను మోస్తున్న ధరణిలా , అంతులేని ఆవేదన మూర్తీభవించిన ఆకృతిలా, మోడుబారిన చెట్టులా, జీవంలేని శిల్పంలా ఎందుకు ఉంటుందో అడగాలని, ఎలాంటి కష్టమైనా తీర్చడానికి నేనున్నాననే ధైర్యం ఇవ్వాలని, ఊరడించాలని మహేష్ మనసు తహతహలాడేది. కాని ఆమె ముభావం చూడగానే నోటికి తాళం పడి పెదాలుదాటి మాట బయటకు రాకపోయేది. మాట్లాడకుండానే అతన్ని, ఆమె మౌనం ఆమడదూరంలో నిలబెట్టేది.

మొత్తానికి పట్టణ కాలుష్యం నుండి వచ్చిన ఉమకు, ప్రశాంతమైన పల్లె వాతావరణం కన్నుల విందు చేయడమే కాకుండా, వారు పాడే పాటలు ఇంట్లో మాటల్లో కూడా పలికే రాగాలు వీనులవిందుగా కలత చెందిన ఆమె మనసును ఆహ్లాదంతో నింపేసింది.

చాలా కాలంగా ఎవ్వరితో ఎలాంటి అనుబంధం లేక ఒంటరిగా ఉన్న ఆమెకు, దమ్ము శ్రీనివాసబాబుగారు వ్రాసిన
‘ఒంటరిగా యీ దారిప్రక్కన–
ఒదిగి నిలిచినదానను
కంటకమ్ముల నడుమ పెరిగిన–
గడ్డిపూవును... దీనను
సతము సురభిళ సుమచయము–
ఈశ్వరుని పూజల తనియగా



బ్రతుకులో ఆ భాగ్యమబ్బని– గడ్డి పూవును దీనను ...
ఆ సుమపదముల వసింపగా–
ఎపుడు ఎదలో ఎంతును
ఆశతీరని నేనభాగ్యను– గడ్డి పూవును దీనను' భావ గీతం అంటే చాలా ఇష్టం. పూర్తిగా తన కోసమే వ్రాసారా అనుకుంటూ ఉండే ఆమెను, 'నువ్వు ఒంటరివి కావు, నీకు మేమంతా ఉన్నామని' ధైర్యమిస్తున్నట్లు తమ కుటుంబంలో ఒకరిగా ఆమెను కలిపేసుకుని, ఆప్యాయత పంచి, అతిథి మర్యాదలు చేసి, వద్దన్నా చీర పెట్టి, హాస్టల్ లో తినడానికి బుట్ట నిండా తినుబండారాలు ఇచ్చి సాగనంపుతుంటే, ఆత్మీయులను వదిలి పోతున్న బాధ మనసులో సుళ్ళు తిరుగుతుంటే, ఆమె కళ్ళల్లో నీళ్ళు వచ్చి వారంతా మసక మసకగా కనిపించారు. అప్పుడు ఆమెకు, శ్రీకృష్ణ దేవరాయల కాలంలో అతిథిసత్కారాలు ఎలా జరిపేవారో సూచించే, శ్రీకృష్ణదేవరాయలు రచించిన ఆముక్తమాల్యద లోని పద్యం గుర్తొచ్చింది.

'ఎదురేగి సాష్టాంగ మెఱగి పాద్యం బిచ్చి,
నారికేళకటాసనముల నునిచి,
నునుబోక పొత్తి గుట్టిన దొప్పగమితోడ
రంభావిశాలపర్ణములు పఱిచి,
శాల్యన్న సూ పాజ్యకుల్యా బహువ్యంజ
న క్షీరదధు లర్పణంబు జేసి
వార్చినపిదప సంవాహన మంఘ్రుల
కొనరిచి, తాంబూలమొసగి, కుశల
తే.గీ.
మడిగి, పోయెదమన్న దవ్వనిచి, సిరికి దగిన సత్కృతి చేసి ఖేదమున మగిడి,
యర్చ గావింతు రెపుడు నిట్లతిథులైన
భాగవతులకు నప్పురి భాగవతులు!
(భావం:
ఆ ఊళ్లోని ( శ్రీ విల్లిపుత్తూరు ) భగవద్భక్తులు (భాగవతులు, వైష్ణవభక్తులు ) సాటి శ్రీ వైష్ణవభక్తులు ఎవరైనా అతిథులుగా వచ్చినప్పుడు, ఎలా స్వాగతించి సత్కరించేవారో ఈ పద్యము చెబుతుంది. వారికి ఎదురేగి, సాష్టాంగ నమస్కారము ( కర, పాద, ఫాల, వక్షోభుజములనే ఎనిమిది అవయవాలను కూడినట్లు చేసే ప్రణామాన్ని సాష్టాంగ ప్రణామము ) చేసి, పాద ప్రక్షాళనము చేసి, కొబ్బరి ఆకులతో చేసిన చాపల మీద కూర్చుండ బెట్టి, మృదువైన పోకమట్ట చేత కుట్టిన దొన్నెల గుంపు తోడ, విశాలమైన అరటి ఆకులను పఱిచి, వరిఅన్నము,(శాల్యన్న) పప్పు(సూప), ఎక్కువగా నెయ్యి పోసి ( ఆజ్యకుల్యా అనగా నేతి కాల్వ పారేలాగ), విరివిగా ఇతర కూరలు, పచ్చళ్ళు వేసి, పాలు పెరుగులు వారికి సమర్పించి, పాద ప్రక్షాళన, ఆచమనం వంటివి చేసిన పిదప తాంబుల మిచ్చి, వారి పాదములను ఒత్తుతూ వారిని కుశల ప్రశ్నలడుగుతారు. పిదప, వారు వెడతామని అన్నప్పుడు, వారి వెంట వెళ్లి చాలా దూరమువరకు సాగనంపి, తమ తాహతుకు తగినట్లుగా సంభావన లిచ్చి, వారిని ఎడబాసిన దుఃఖము చేత వెనకకు మరలుతారు. ఈవిధంగా నిత్యము ఆపురం లోని భగవద్భక్తులు సాటి భాగవతులను అతిథి సత్కారాలతో అర్చిస్తూ ఉంటారు.ఇది శ్రీవిల్లిపుత్తూరు లోని భాగవతులు ఎలా ఉంటారు అని వివరించే పద్యము)'
అందరూ వెన్నెలను సాగనంపుతూ బాధగా ఏడుస్తుంటే అనుమానంగా అనిపించింది ఉమకు. మహేష్ కళ్ళల్లో, ఆత్మీయులను పంపుతున్న ఆవేదన, తనతో ఏదో చెప్పాలన్న తహతహ స్పష్టంగా కనిపించింది ఉమకు. ఆమెకు కూడా హృదయాంతరాలలో ఆత్మీయులను వదిలి వెళుతున్న భావన. అయితే వారి ఏడుపు నేపథ్యంలో మరేదో బలమైన కారణం ఉంటుందన్న అనుమానం ఆమెలో బలంగా కలిగింది.

ఈకాలంలో చిన్న పిల్లలనే దూరం పంపుతున్నారు. అలాంటిది ఆమెను అంతగా ఏడుస్తూ పంపాల్సిన అవసరం ఏమిటి? అయితే ఆమె 'నాకెందుకు' అని వదిలేయలేదు. ఎందుకంటే, ఒంటరిగా, డిప్రెషన్ లోకి వెళ్ళిన తన జీవితంలోకి సుడిగాలిలా అడుగుపెట్టి, సుమధుర సంగీతమై సేద దీరుస్తున్న స్నేహితురాలి బాధ తెలుసుకుని, తన వంతు సహాయం చేయడం తన కనీస కర్తవ్యం. ఏదేమైనా దీనిగురించి అన్వేషించి





వెన్నెల దగ్గర తెలుసుకోవాల్సిందే! అనుకుంది ఉమ. కానీ ఆమెది కూడా తన లాగా ఎవరూ తీర్చలేని సమస్య అని అప్పుడు ఆమెకు తెలియదు.

★★★★★

ఆ పల్లెటూరు నుండి హాస్టల్ కి వస్తుంటే దారి పొడుగునా, కళ్ళ కింపైన పచ్చని ప్రకృతి అందాలు ఆమెలోని బాధలన్నీ దూరం చేసి మైమరిచిపోయేలా చేసాయి. దూరంగా ఎవరో పేర్చినట్లు ఆకాశాన్నంటే గంభీరమైన కొండలు, వాటి చుట్టూ నెలకొన్న పచ్చని చెట్లు, లతలు, పూలు వాటి మధ్య నుండి తొంగిచూస్తూ దోబూచులాడే సే ఆ భానుని కిరణాలు, పసుపు పచ్చని పైట వేసుకుని, ఆకుపచ్చని చీర సింగారించుకున్న ప్రకృతి మాతను చూడగానే పరవశించిన ఆమెకు జొన్నవాడ రాఘవమ్మ గారు రచించిన భావగేయం గుర్తుకొచ్చింది.

'ఎవరు పెంచిన కల్పతరులివి
ఎవరు తీర్చిన సోయగములివి
ఎచట చూసినా ఊహకందని
అందమే కనువిందు చేసెను

సురభి చందన తరుల సందున
విరియబూసిన కలువ కొలనులు
సురల కిరవగు గిరులపై
ఆ మరకతమ్ముల మందిరమ్ములు'

హాస్టల్ కి చేరగానే దివి నుండి మళ్ళీ భువికి వచ్చినట్లు అనిపించింది ఇద్దరికీ. మళ్ళీ మామూలు రొటీన్ జీవితం మొదలయ్యింది. వచ్చిందే కానీ ఎందుకో ఉమకు మనసు ఇంకా అక్కడే ఉన్నట్లుగా అనిపించసాగింది. మనసు ఆమె మాట వినడానికి మొరాయించి పదే పదే మహేష్ తలపుల్లో మునగడానికి ఇష్టపడడం ఆమెకు తెలియకుండానే జరగడం మొదలయ్యింది. ఏ కాస్త అలికిడి అయినా, యూనివర్సిటీలో గాని బయట గాని ఎవరి గొంతు విన్నా అది మహేష్ లాగే అనిపించేది. వెనక నుండి చూసి అతనే వచ్చాడేమో అనుకుని ఆశపడి అక్కడి వరకు వెళ్ళి చూసి భంగ పడేది. పరధ్యానంగా ఉన్నప్పుడు తలుపు దగ్గర ఏ చిన్న అలికిడి అయినా అతనే అనిపించేది. దేవులపల్లి కృష్ణ శాస్త్రి గారి పాట,

'అలికిడైతే చాలు ఆశతో నా కనులు
వెదకేను నలుదిశల —అతడేమో
అనుకొని
కమ్మతావుల తోడ– నెమ్మదిగ నను
చేర
నీలిముంగురులలో– గాలి
ఊయలలూగ – వెదకేను

కనులు మూసి నేను– కలత
నిదురపోవ
జాజిపూవుల మాల– జాడ చెక్కిలి
కాడ – వెదకేను
రోజాలు కోయగా —తోటలోనికి
రాగ
కొంటె ముల్లోకటి నా — కొంగు
చివరను లాగ — వెదకేను '

గుర్తొచ్చి ఆ తలపుల్లో మునిగిపోయేది. అంతలోనే మళ్ళీ తనేంటి ఇలా అయిపోయింది. తన జీవితంలో ఇలాంటి వాటికి స్థానం లేదన్నది తెలిసీ ఇలా మనసు మాట వినక మారం చేస్తుందేమిటి? అనుకుంటూ బలవంతాన మనసు మరలించేది.

ఆ రోజు ఎప్పటిలాగే యోగా చేసి యూనివర్సిటీకి తయారవుతూ ఉన్న ఉమకు ఫోన్ రాగానే, అటువైపు మాటలు వింటూనే బిత్తరపోవడం, కంగారుగా, 'ఇప్పుడే... ఇప్పుడే వస్తున్నానంటూ ' పెట్టేయడం అక్కడే బట్టలు మడత పెడుతూ వింటున్న వెన్నెల చూసింది.

"ఏమయ్యింది ఈశ్వరీ! ఏమైనా సమస్యా?" అంటూ అడిగింది ఆమె జీవితంలోని మలుపుల గురించి తెలియని వెన్నెల.

"ఆ... అహహ... ఏం లేదు. అర్జంట్ పని పడింది. ఈ రోజు యూనివర్సిటీ కి రాను. నువ్వే సార్ కి చెప్పు" అంటూ హడావుడి గా బాగ్ తీసుకుని బయటకు నడిచింది.

అలా వెళ్ళిన ఆమె హడావుడిగా బస్టాండ్ కి వెళ్ళి ఎంక్వయిరీ లో ఆమె వెళ్ళాల్సిన బస్ గురించి అడిగి అక్కడే ఐదు నిమిషాల్లో వచ్చిన బస్ ఎక్కి కూర్చుంది. అయితే అక్కడ ఆమెను చూసిన రెండు కళ్ళు, ఆమెను విస్మయంగా చూసి, ఆమెకంట పడకుండా అదే బస్ ఎక్కి కూర్చున్న సంగతి ఆమెకు తెలియదు.

రెండు గంటల ప్రయాణం



తర్వాత ఆమె దిగిన చోటనే ఆ 'వెంటాడే కళ్ళ' మనిషి కూడా దిగి ఆమెకు తెలియకుండా ఆమెను అనుసరించాడు. అటు ఇటు చూసిన ఆమె తెలిసిన వాళ్ళు ఎవరూ లేరని నిర్ధారణ చేసుకుని పరుగులాంటి నడకతో అక్కడే ఉన్న ఆటో ఎక్కింది. ఆమెకు తెలియకుండా జాగ్రత్త పడిన ఆ వెంటాడే మనిషి కూడా మరో ఆటో ఎక్కి దానిని అనుసరించమన్నాడు. పావుగంట ప్రయాణం తర్వాత ఆమె దిగి వెళుతున్న వైపు చూసి విస్తుపోయాడు అతడు. ఆమె దిగిన స్టేజీ సెంట్రల్ జైలు. ఆమె వెళ్ళేది కూడా అటువైపే!

గేటు దగ్గరకు వెళ్ళిన ఆమె చేతిలోని పాస్ లాంటి దేదో చూపించి లోనికి నడవడం చూసి ఉస్సూరంటూ ఎదురుగా ఉన్న టీ బడ్డీ వైపు నడిచాడు. అలా వెళ్ళిన ఆమె దాదాపు గంట తర్వాత బయటకొచ్చింది.

'హమ్మయ్యా' అనుకుంటూ ఆమెకు తెలియకుండా జాగ్రత్త పడ్డాడు. ఆమె ఆ కొట్టు వైపే రావడం చూసి కంగారు పడుతూ జేబులో ఎప్పటికీ స్పేర్ గా పెట్టుకునే ఒక మాస్క్ తీసి పెట్టుకున్నాడు దూరంగా కూర్చుని పేపర్ అడ్డం పెట్టుకున్నాడు. ఆ కొట్టుకు వచ్చేవాళ్ళు ఎక్కువగా అక్కడ ఇలా కూర్చోవడానికి, లోనున్న వారికోసమో, వారి బంధువుల కోసమో ఎదురుచూడడం పరిపాటే కావడంతో అంతగా కొట్టు వారు పట్టించు కోరు.

అయితే ఆమె అక్కడకు వచ్చింది ఏ టీ నో తాగడానికో, స్నాక్స్ తినడానికో కాదు. మరెందుకంటే కొట్టు వాడికి డబ్బులు ఇవ్వడానికి. ఎవరూ గుర్తుపట్టరు అనుకుందేమో చుట్టూ అంతగా చూడకుండా కొట్టు అతనితో ఏదో మాట్లాడి అతనికి కొన్ని డబ్బులు ఇచ్చి వెనుదిరిగింది.

ఇదంతా పజిల్ లా అనిపించిన అతడు ఆమె డబ్బులు ఎందుకిచ్చిందో, ఆ జైలు లో ఎవరున్నారో తెలుసుకోవాలని ఆ కొట్టు అతని దగ్గరకు నడిచాడు. ఆ వెంటాడే అతను మరెవరో కాదు, ఉమ అనుమతి లేకుండా ఆమె మాట వినకుండా ఆమె మనసులో చేరి అలజడి రేపుతున్న అతను 'మహేష్'! వెన్నెల అన్నయ్య!

★★★★★

వెనక్కి తిరిగి బస్ స్టాప్ కి వెళ్ళడానికి ఉద్యుక్తురాలవుతూ, పొద్దటి నుండి ఏమీ తినలేదని గుర్తొచ్చి అక్కడే కూర్చుని అతనికి భోజనం ఆర్డర్ చేసింది. ఇంత దూరం వచ్చాక ఎవరూ తనను గమనించరని నమ్మకం తో ఉన్నందున చుట్టూ ఎవరినీ గమనించకుండా తన ఆలోచనలలో మునిగిపోయింది. భోజనం తెచ్చే లోపు బాగ్ తెరిచి అందులోనుండి ఫోన్ తీసి ఒకసారి ఏమైనా మెస్సేజ్ లు ఉన్నాయా అని చూసింది.

చిత్రంగా వెన్నెల నుండి, వార్డెన్ నుండి ఆ తరవాత తమ్ముడి నుండి మిస్స్డ్ కాల్స్ కనిపించాయి. ఆదుర్దా గా ఫోన్ చేయబోయింది. కానీ ఇంతలో ఫోన్ రింగ్ అయింది. తమ్ముడి దగ్గర నుండి. లిఫ్ట్ చేసింది. అప్పుడు సమయం మధ్యాన్నం అయ్యింది. విషయం విని తను వస్తున్నానంటూ ఇపుడు బయల్దేరినా సాయంత్రం అవుతుందని, అప్పటివరకు జాగ్రత్తగా చూసుకొమ్మని, వాళ్ళ అన్నయ్య కి కాల్ చేయమంటూ చెప్పింది. ఈ లోగా భోజనం రావడంతో తప్పనిసరై తినడం మొదలు పెట్టింది.

తర్వాత కౌండిన్యకు ఫోన్ వచ్చింది. విషయం తెలిసి వస్తున్నానంటూ పెట్టేసాడు. అతనూ అప్పటికే భోజనం ఆర్డర్ ఇవ్వడంతో తినేసి బయల్దేరాడు. ఆమె కంటపడకుండా జాగ్రత్త పడుతూ బస్టాండ్ చేరాడు.

★★★★★★★★★★★★

"హలో! మేడం నమస్తే! చెప్పండి" ఉమా వెళ్ళిన తర్వాత అనీజీగా అనిపించి టాబ్లెట్ వేసుకుంటుండగా మోగిన సెల్ ను తీసుకుని ఎవరని చూసింది వెన్నెల. హాస్టల్ వార్డెన్ నుండి. ఇప్పుడు ఎందుకు ఫోన్ చేస్తుంది. సాధారణంగా ఆమె నుండి ఫోన్ రాదు. ఎందుకంటే ఆ అవసరమే ఉండదు, కొంచెం ఆశ్చర్యంగా లిఫ్ట్ చేసి మాట్లాడింది వెన్నెల.

"వెన్నెల గారూ! ఉమా మహేశ్వరి మేడం ఉన్నారా?"

"లేరు మేడం! ఇంతకూ ముందు





ఏదో ఫోన్ రావడంతో బయటకు వెళ్ళారు"

"అవునా! ఎప్పుడు వస్తుందో చెప్పారా?"

"అబ్బే! లేదు. అయినా తనకి ఫోన్ చేస్తే చెబుతుంది కదా!"'
"నేను ఫోన్ చేస్తే 'అవుటాఫ్ కవరేజ్ ఏరియా" అని వస్తుంది.
"అవునా? అయినా ఇప్పుడు ఎందుకు?"
"ఎందుకంటే తన కోసం ఎవరో ఒకతను వచ్చాడు. అతన్ని ఇంతకు పూర్వం నేను చూడలేదు. మేడం ను కలుస్తానంటున్నాడు"

"అయ్యో! అవునా? సరిగ్గా లేనప్పుడే వచ్చారా? ఎవరో కనుక్కోండి"
ఫోన్ హోల్డ్ లో ఉంచి అటువైపు అతన్ని అడుగుతున్నది వినబడుతున్నది వెన్నెలకు.ఆమె, 'మీరు మేడం కి ఏం కావాలి? ప్రస్తుతం మేడం లేరంట.'

"అయ్యో అవునా? నేను ఆమెకు తమ్ముడిని. సరేలెండి వెయిట్ చేస్తాను."
అటువైపు నుండి స్పష్టంగా వినబడుతుంది వెన్నెలకు.

కాస్సేపు అయినా ఒంట్లో బాగుండకపోవడం తో ఆరోజు యూనివర్సిటీ కి వెళ్ళడం మానుకుంది.
ఆకలివల్లనేమో అనుకుని టిఫిన్ చేయడం కోసం రూమ్ నుండి కిందకు దిగింది. టిఫిన్ కి వెళ్ళాలంటే వార్డెన్ గది ముందు నుండే వెళ్ళాలి. ఆ పక్క రూమే విజిటర్స్ రూమ్. మహిళల హాస్టల్ కావడంతో ఎవరికీ సంబంధించిన వారు వచ్చినా అక్కడ కూర్చోబెట్టి పిలిస్తారు. దాని ముందు నుండి వెళుతుంటే గుర్తు వచ్చింది, ఉమా తమ్ముడు వచ్చాడనే విషయం. పాపం ఇంత పొద్దున్నే వచ్చాడంటే ఇప్పటివరకు ఏమీ తిని ఉండడు. ఆకలి అవుతుందేమో అనుకుని డైనింగ్ రూమ్ కి వెళ్ళి వారితో చెప్పి అతనికి కూడా ఒక ప్లేట్ టిఫిన్ తీసుకుని ఆ గదిలోకి వెళ్ళింది. కిటికీ నుండి బయటకు చూస్తూ ఉన్నాడు అతను.

"పద్యం:
సీ. అడవిపక్షుల కెవ్వ – డాహార మిచ్చెను
మృగజాతి కెవ్వడు – మేతబెట్టె
వనచరాదులకు భో – జన మెవ్వ డిప్పించె
చెట్ల కెవ్వడు నీళ్ళు – చేదిపోసె
స్త్రీలగర్భంబున – శిశువు నెవ్వడు పెంచె
ఫణుల కెవ్వడు పోసె – బరగ బాలు
మధుపాళి కెవ్వడు – మకరంద మొసరించె
బసుల మెవ్వ దొసంగె – బచ్చిపూరి
తే. జీవకోట్లను బోషింప – నీవెకాని
వేఱె యొక దాత లేడయ్య – వెదకిచూడ.
భూషణవికాస | శ్రీధర్మ – పురనివాస |
దుష్టసంహార | నరసింహ – దురితదూర!"

దూరంగా ఉన్న ప్రకృతి రమణీయతను చూస్తూ సన్నగా పాడుతున్నాడతను. ఆ గదిలో మరెవ్వరూ లేరని అతనికి తెలుసు కనుక అలా తన్మయత్వంతో పాడుతున్నాడు. పద్యాలు, పాటలు అంటే పడి చచ్చే తన అభిరుచే ఈశ్వరిది కూడా కావడం ఉమా, వెన్నెల బంధాన్ని మరింత దగ్గర చేసినా, మనసులోని భావాలు బయటకు తెలుపకుండా మౌనంగా ఆస్వాదించడానికి ఈశ్వరి ఎక్కువ ఇష్టపడుతుంది, అని ఆమెతో ఉన్న అనుబంధంతో తెలుసుకుంది వెన్నెల.

తన సహవాసంతో కొంచెం కొంచెం ఆమె లోని బిడియాన్ని పోగొట్టడంలో కూడా కృతకృత్యురాలు అవుతుంది. ఇతను నిజంగా ఆమె తమ్ముడే అన్నట్లు ఆ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ మై మరచి తనకిష్టమైన వరకవి సిద్దప్ప పద్యాన్ని పాడుతుంటే గదిలోకి అడుగు పెట్టకుండా ఆ పద్యం వింటూ ఉండిపోయింది సాహిత్యాభిమాని వెన్నెల. ఎవరో వస్తున్న అలికిడి కావడంతో గదిలోకి అడుగుపెట్టింది. ఆమె మృదుమధుర మంజీరనాదాల శబ్దానికి, దానితోపాటు నాసికలకు సోకిన ఉపాహార వాసనకు ఉలిక్కిపడి వెనుదిరిగిన అతనికి,
'ఆ రజనీకర్ మోహన బింబము నీ నగుమోమూ బోలునటే' అనే డా. దాశరథిగారి భావ గీతం గుర్తొచ్చింది. అలసటతో, ప్రయాణ బడలికతో, ఆకలి గొని ఉన్నవేళ అనుకోకుండా మనసు తెలుసుకుని






ప్రత్యక్షమైన దేవతలా అనిపించింది అతనికి.

అద్భుతశిల్పాన్ని చూసినపుడు మైమరిచిపోయే వివశత్వం, సౌందర్యోపాసకుని మోములో కనబడే తన్మయత్వం అతని కళ్ళల్లో కనబడింది ఆమెకు.

ఇప్పటివరకు 'కనులు మాటలాడునని... మనసు పాట పాడునని కవితలల్లితి ఇన్నాళ్ళూ అది కనుగొన్నాను ఈనాడు' పాట విన్నదే గానీ, అది అనుభవంలోకి రావడం మాత్రమ్ ఇదే ప్రథమం ఆమెకు. ఆ కళ్ళు విచిత్రంగా ఆమెను ఆకర్షించాయి. తనను తాను సంభాళించుకుంటూ , "మీరు... మీరు మా ఈశ్వరి తమ్ముడు కదూ!" అంది.

తలపంకిస్తూ, "హా! అయితే స్తబ్దుగా ఉండే మా అక్కలో చైతన్యం తెచ్చిన వెలుగురేఖ మీరే అన్న మాట" అన్నాడు. తన విషయాన్ని ఈశ్వరి అతనికి చెప్పింది అని ఆమెకు అర్థమైపోయింది.

"అంటే మీకు నేను ముందే తెలుసా? నా పేరు చెప్పుకోండి చూద్దాం !" అల్లరిగా అంది.
"కౌముది" "ఊహూ"
"చంద్ర జ్యోత్స్న " "ఊహూ"
"మాలతి" "ఊహూ"
"అమృత తరంగిణి" "ఊహూ"
"చంద్రకాంతి" "ఊహూ"
" చంద్ర తాపం" "ఊహూ"
"మరెంటబ్బా?" ఆలోచిస్తున్నట్లు ఫోజు పెట్టిన అతన్ని చూసింది. అతని కళ్ళు నవ్వుతున్నాయి. అప్పుడుకానీ తట్టలేదు ఆమెకు. అవన్నీ ఆమె పేరు 'వెన్నెల'కు ఉన్న పర్యాయపదాలని.

"మీకు తెలిసీ ఆటపట్టిస్తున్నారు!"
"మీకు తెలిసీ అడుగుతున్నారు"
ఇద్దరూ నవ్వేసారు. ఆ చిన్న సంభాషణ, ఆ కొద్ది సమయంలోనే ఇద్దరికీ ఎన్నో ఏళ్ల పరిచయం ఉన్నంత దగ్గరితనం ఏర్పడిపోయింది.

"ఇంతకీ మా అక్క ఎక్కడికి వెళ్ళింది?"
"ఏమో! ఏదో ఫోన్ వచ్చింది. వెంటనే, 'నేను బయటకు వెళుతున్నాను. యూనివర్సిటీ లో సార్ కి చెప్పు' అంటూ కంగారుగా బాగ్ తీసుకుని వెళ్ళిపోయింది"

"అవునా? ఫోన్ చేస్తే అవుటాఫ్ కవరేజ్ ఏరియా అని వస్తుంది " అన్నాడు.
"అవును. వార్డెన్ మీరిలా అన్నారని చెప్పాక నేనూ ప్రయత్నించాను. నాకూ అలాగే వచ్చింది. మీరు చాలా జర్నీ చేసి అలసిపోయి ఉంటారు. ముందీ టిఫిన్ తింటారా ?"

"అబ్బే! నేను బయటకు వెళ్ళి వస్తాను. మీ కెందుకండీ శ్రమ" మొహమాటంగా అన్నాడు.
"భలే ఉన్నారు. ఇది నేను శ్రమపడి వండింది కాదు. మీరు ధైర్యంగా తినవచ్చు. పైగా ఇక్కడికి వచ్చే అతిథులకు ఈ హాస్టల్ ఈ మాత్రం గౌరవం ఇస్తుంది. కాబట్టి మొహమాటం లేకుండా తినవచ్చు. తినేసి ఈ వాటర్ తాగండి. ఈ గదిని ఆనుకుని వాష్ రూమ్ ఉంది. మీరు కావాలంటే ఫ్రెషప్ కావచ్చు. ఈలోగా నేను తినేసి వస్తాను" అంటూ అక్కడ టిఫిన్ ప్లేట్ వాటర్ బాటిల్ పెట్టి బయటకు వచ్చింది వెన్నెల.

ఆమె ప్రవర్తన, ఇంటికి వచ్చిన అపరిచితులనైనా ఆదరించి ఆత్మీయులను చేసుకోగలిగే విధంగా ఉంది. అతనికి ఆమె గుణం బాగా నచ్చింది.
ఆమె రూమ్మేట్ కి సంబంధించిన వాడయినంత మాత్రాన, అయోమయంలో ఉన్న అతనితో ఆమె మాట్లాడాలని లేదు. అతనేవరైతే నాకేంటి అన్నట్లు ఉండవచ్చు. తనదారిన తాను వెళ్ళి పోవచ్చు. కాని ఆమె అలా చేయలేదు. పైగా పలకరించిన పదంలో, ఆదరించిన తీరులో కొత్త ప్రదేశానికి వచ్చిన అతని బెరుకు బిడియం పోగొట్టి, అవసరాన్ని కనుగొని ఆకలితీర్చి అన్నపూర్ణగా అవతరించింది.

చేతిలోని బాగ్ తో పక్కనున్న రూమ్ లో ఫ్రెషప్ అయి వచ్చి టిఫిన్ తిన్నాడు.
టిఫిన్ తిని వచ్చింది వెన్నెల. అప్పటికి అతడు టిఫిన్ తిని ఆ పేపర్ ప్లేట్ డస్ట్ బిన్ లో వేసి పేపర్ చదువుతూ కూర్చున్నాడు.
"సాధారణంగా తను ఎక్కడికీ వెళ్ళదు. ఎప్పుడు వస్తుంది చెప్పలేదు. మళ్ళీ ఫోన్ లో నైనా టచ్ అవుతుందేమో చెక్ చేస్తాను"





"నేను ఇప్పుడే చూసాను. ఇంకా అలాగే వస్తుంది"
"ఇప్పుడెం చేద్దామని? ఈశ్వరి వచ్చేవరకు ఎదురుచూస్తారా?"

"ఆ! అక్క ఎక్కడికీ వెళ్ళదు. ఒకవేళ ఎక్కడికి వెళ్ళినా తొందరగానే తిరిగివస్తుంది. అక్క బట్టలేమయినా తీసుకెళ్లిందా?"
"ఊహు... లేదు. అంటే రాత్రివరకైనా వస్తుందనే కదా! మీకు ఇక్కడే ఉండడం విసుగనిపిస్తే దగ్గరలో శివాలయం ఉంది. నేను వెళుతున్నాను. మీకిష్టమైతే రండి ?"
"వస్తాను. ఇది లేడీస్ హాస్టల్ కాబట్టి ఇక్కడ ఎక్కువసేపు ఉండడం ఇబ్బందిగా ఉంది. పైగా మంచిది కాదు."
"మీ బాగ్ నాకు ఇస్తే నేను రూమ్ లో పెట్టి వస్తాను. బయటకు వెళ్ళేప్పుడు ఆ బరువుకూడా ఎందుకు?"

"ఫర్వాలేదు బాక్ పాకే కదా! బరువుగా ఏమీ అనిపించదు. పదండి వెళదాం" అంటూ బయటకు నడిచాడు. అయితే అప్పుడు వారిద్దరికీ తెలియదు, అలా బాగ్ తీసుకుని వెళ్ళడం వారికి బాగా ఉపకరిస్తుందని.

" ఇంతకీ మీ పేరు చెప్పలేదు" ఇద్దరూ బయటకు వచ్చాక నడుస్తూ అడిగింది.
"కౌండిన్య"
"ఎక్కడి నుండి వచ్చారు? సారీ! యథాలాపంగా కాలక్షేపానికి అడుగుతున్నా. మీకు ఇష్టం ఉంటేనే చెప్పండి. చాలా దూరం నుండి వచ్చినట్లుగా అనిపిస్తేనూ..."

"అవును. దూరం నుండే వచ్చాను. ఒకరోజు ప్రయాణం. రైల్వే స్టేషన్ లో దిగగానే అక్కడే పెయిడ్ బాత్ రూమ్ లో స్నానం చేసి డైరెక్ట్ గా హాస్టల్ కి వచ్చాను. చాలా ఏళ్ళయ్యింది అక్కను చూసి. అక్క ఎక్కడికీ వెళ్ళదని తెలుసు. కాబట్టే చెప్పకుండా వచ్చి సర్ప్రైజ్ చేద్దామనుకున్నా! నాకే సర్ప్రయిజ్ ఎదురయ్యింది. అంతా విధి లిఖితం. నన్ను చదివించి, విద్యా బుద్ధులు చెప్పి ఇంత పెద్దవాణ్ణి చేసింది అక్కనే. ఇప్పుడు నావీ ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తున్నా అదంతా అక్క చలవే!"
"అవునా! తనని చూస్తే కలలను, కన్నీళ్ళను కాటుక కళ్ళ(కనురెప్పల) వెనక దాచేసిన ఇంతిలా, రాళ్ళని రత్నాలను దాచుకుని, అలుపెరగని అలలలో నిరంతర ప్రయాణం చేసే రత్నగర్భలా, కల్లోల సాగరంలా అనిపిస్తుంది. "
"నిజమే! అంతే కాదు. ఒక్కోసారి అనంతమైన ప్రేమను కురిపించే అమ్మలా, ఆకలితీర్చే అన్నపూర్ణలా, ఆవేశం వస్తే అపర కాళికలా కూడా అనిపిస్తుంది"

"ఎందుకో మనందరం ఒకే పడవలో ప్రయాణిస్తున్నాం అనిపిస్తుంది" గుడికి వెళ్ళేలోగా మాట్లాడిన అనేక విషయాలు వారిద్దరి మధ్య మంచి స్నేహాన్ని కుదిర్చి, కొత్తవారన్న బెరుకును పోగొట్టింది. ఇద్దరూ మంచి ఆత్మీయులైపోయారు.

మాటల్లోనే గుడికి వచ్చేసారు. లోనికి వెళితే పూజారి, పూజ చేయడానికి అక్కడ నిలుచున్న అందరి గోత్రనామాలు అడుగు తున్నాడు. దాదాపు అందరినీ అడగడం పూర్తి అయినట్లు ఆ వరుసలో చివరికి వచ్చేసాడు.
"సరిగ్గా సమయానికి వచ్చాం" అంటూ వెన్నెల గబగబా లోనికి వెళ్ళింది. పూజారి చెప్పమన్నట్లు ముఖం చూసేసరికి చెప్పి, అతనిది కూడా చెప్పించడానికి పక్కకు చూసింది. అతను లేడు. ఎవరూ లేరని పూజారి గర్భగుడి లోనికి వెళ్ళాడు. అష్టోత్తరం చదివి అందరికీ తీర్థం ఇచ్చి శటగోపం పెడుతుంటే వచ్చి తీసుకున్నాడు.
"పూజారి అడుగుతుంటే సమయానికి మాయమయ్యారు. ఎటు వెళ్ళారు?" అడిగింది.

"ఇక్కడ ఎందుకని వరస చివరి కెళ్ళాను."
"గోత్రనామాలు చెప్పి వెళ్ళవచ్చు కదా!"
"నాకిష్టం లేదు. దయచేసి వదిలేయండి" ఒకింత సీరియస్ గా అనడంతో మిన్నకుండి పోయింది. అప్పుడు ఆమెకు గుర్తు వచ్చింది. ఈశ్వరి కూడా తమ వూర్లో గుడికి తీసుకెళితే అందరిలా గోత్ర నామాలు చెప్పడానికి ఇష్టపడక దూరంగా వెళ్ళిపోవడం. మిస్టరీలా అనిపించింది

(ఇంకా ఉంది )



# రాణాప్రతాప్

సీరియల్





డా. పులిచెర్ల సాంబశివరావు

మహోదాత్త త్యాగమా! నీ పేరు చేతక్!

చేతక్ పూర్తిగా అలసిపోయింది. నోట్లోనుండి చొంగ ధారాపాతంగా వస్తోంది. డొక్కలు ఎగిరెగిరిపడుతున్నాయి. అయినా అది ఆగలేదు! దూరంనుండి లీలగా 'టక్ టక్' ధ్వని వినవస్తోంది. చేతక్ చెవులురిక్కించి శబ్దాన్ని విన్నది. దూరాన్ని సరిగా అంచనావేసుకున్నది. ఇక లాభంలేదు! తా నేమాత్రం అశ్రద్ధ చేసినా తన స్వామి దక్కడు! ఏమైనాసరే! స్వామిని రక్షించాలి!! ఒక్క నిముషం ఆగి అటూఇటూ చూచింది. తల ఊపింది. ప్రక్కనే వున్న గుట్టను ఎక్కింది. ప్రతాపుడు అశక్తుడై చేసేది ఏమిలేక, చేతక్ పాట్లు చూస్తూ ఉన్నాడు.
ఎదురుగా లోయ. లోయలో నుండి వాగు వేగంగా ప్రవహిస్తోంది. క్రిందికి దారిలేదు. ప్రతాప్ ఎదురుగా ఉన్న దృశ్యం చూచి విభ్రాంతుడయ్యాడు!





**జరిగిన కథ** అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్ను కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు! ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు.అక్కడ 'ఓం నమశ్శివాయ!' అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . 'ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .చిత్తోడ్ అక్బర్ వశంఅయ్యింది . అగ్ర కోటకి ఇరు వైపులా జయమల్, పత్తా విగ్రహాలను నిలిపాడు అక్బర్ .చిత్తోడ్ మొత్తం శ్మశానంలా మారిపోయింది.దానితో దిగులుతో మంచం ఎక్కాడు ఉదయ సింహుడు .చిన్నరాణి తనకొడుకు జగమ్మల్లుడికి పట్టాభిషేకం చెయ్యమంటుంది .మాట ఇచ్చి మరణిస్తాడు ఉదయ సింహుడు. కాని అక్కడి సర్దారులు అందుకు ఒప్పుకోరు . రాణాప్రతపుడికే పట్టం కడతారు .దానితో జగమల్లుడు పగ బడతాడు .రాజ మాన్సింగ్ షోలాపూర్ జయిస్తాడు .మాన్సింగ్ను రాణాప్రత్తాప్ అవమానిస్తాడు . తగిన గుణ పాఠం చెప్పాలని అక్బర్ అనుకుంటాడు .మాన్ సింగ్ ను సర్వ సైన్యా ధ్యక్షుడిగా నియమించి రణ ప్రతాప్ మీదకు యుద్దానికి పంపుతాడు అక్బర్ .రాజా రాం తన కొడుకు శాలివాహన్ తో యూద్దనికి వస్తాడు .రాజా జగన్నాధ్ వెన్నుపోటుతో దాందాస్ మరణిస్తాడు రాణాప్రతాప్ రామ్ప్రసాద్ అనే ఏనుగు ను మొఘలుల మీదకు పంపిస్తాడు. దాన్ని వాళ్ళు స్వాధీనం చేసుకుంటారు . ప్రతాప్ మాన్సిన్హ తో తల పడతాడు . మొఘలుల సైన్యం ఎక్కువగా ఉండటం వల్ల ప్రతాప్ కు గాయాలవుతాయి.ఝులా ప్రతాప్ సుర్యద్వాజం తీసుకుని పారిపోతాడు .ప్రతాప్ పరిపోతున్నాడని అతని వెంటపడి అతన్ని హతమారుస్తారు మొఘలులు.గాయపడ్డ ప్రతాప్ ణి అతన్ని గుర్రం చేతక్ దూరంగా రహస్య ప్రదేశానికి తీసుకు వెళుతుంది

ఇక చదవండి

"టక్ టక్ టక్" వెనుక నుండి శత్రువు! చేతక్ రెండు మూడు అడుగులు వెనుకకు వేసింది. పెద్దగా సకిలించింది. ఎగిరి ఒక్క దూకు దూకింది. ప్రతాప్ గట్టిగా చేతక్ మెడను కౌగిలించుకుని "హరహరమహదేవ్" అన్నాడు. ఒక్క ఉదుటున వెళ్ళి, వాగు అవతలి ఒడ్డున పడింది. పడటం పడటం కూలిపోయింది. ప్రతాప్ మాత్రం భద్రంగా ఉన్నాడు.

చేతక్ రక్తపుముద్ద అయింది. దాని ఎముకలన్నీ ఎక్కడివక్కడ పెళపెళ విరిగిపోయాయి.

ప్రతాప్ లేచి, చేతక్ పాటు చూచి, దాని ముఖం దగ్గర కూర్చుని మెడ నిమిరాడు. చేతక్ తన స్వామిని కన్నార ఒక్కసారి నిండుగా చూచింది. రెండు బాష్పబిందువులు విడిచి, మందముగా హేషాధ్వని చేసింది. తృప్తిగా నిశ్వాస వదిలింది. అంతే! మళ్ళీ ఉచ్ఛ్వాస లేదు! చేతక్ కన్నులు ప్రతాప్ని చూస్తున్నాయి.
"ప్రభూ! ఇంతే నేను చేయగలిగింది! భారతమాత పాదసేవలో ప్రాణాలు విడుస్తు న్నందుకు ఆనందంగా వుంది! ఇక నీ కర్తవ్యం మిగిలివుంది! ఎన్నటికీ శత్రువుకు తలవంచకు! ఏ ఆశకూ లొంగకు! పవిత్రాశయాలను వీడకు! స్వ సుఖాలను చూడకు! స్వాతంత్ర్యమే నీ నిశ్వాస! స్వాతంత్ర్యమే నీ ఉచ్ఛ్వాస! ఈ దీక్షను ఎన్నడూ వీడవనే నా ఆశ!" – అని దాని కన్నులు చెబుతున్నట్లున్నాయి.
గాజుబిళ్ళల విధాన తనవైపే చూస్తున్న ఆ అశ్వరాజం నేత్రాలు ఇచ్చే సందేశం ప్రతాప్ గుండెలలో సూటిగా నాటుకున్నది. ప్రతాప్ ధీరత్వం నీరుగారి పోయింది. ఎగదన్నుకొని వచ్చే దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు. గాంభీర్యాన్ని వీడి బావురుమని ఏడ్చాడు.
"ప్రాణమిత్రమా! చేతక్!



కష్టసుఖాల్లో నాకు తోడునీడగా వుండి, ఇన్నాళ్ళూ సేవచేసి ఇప్పుడు నన్ను ఏకాకిని చేసి నీవు వెళ్ళిపోతున్నావా? తుది క్షణాల్లో గూడా నా ప్రాణరక్షణే ధ్యేయంగా నీవు చేసిన అమోఘ త్యాగాన్ని నేను ఎలా మరువగలను? రక్తం పంచుకొని పుట్టిన సోదరులే నన్ను చంపాలని వెన్నంటి వుండగా, జంతువువైన నీవు నా ప్రాణానికి నీ ప్రాణాన్ని పణంగా పెట్టి పోతున్నావా? నేటికి నీకూ నాకూ ఋణానుబంధం పూర్తయ్యిందా? పన్నెండు సంవత్సరాలు నిన్ను కన్నకుమారుని కంటే ఎక్కువగా చూచుకున్నానే! శిరస్సుపై తురాయితో పెండ్లికొడుకులా నా ఎదుటకు వచ్చి కన్నులవిందు చేసే నీ రూపం ఇక కనబడదు గదా!



అయ్యో చేతకమా! మధురమైన నీ హేషను ఆలించే అవకాశమే నాకు ఇక రాదా! నువ్వే నాకు నిజమైన బంధువ్వీ, ఆప్తుడవీ! నీ త్యాగాన్ని ఎన్నటికీ మరువను! ఈ నీ త్యాగాన్ని రిత్తపోవ నీయను! ఇదిగో! నీ నెత్తురు నా నుదుట ధరించి ప్రతిన చేస్తున్నాను! నా బొందిలో ప్రాణమున్నంతదాక, నా మాతృదేశ స్వాతంత్ర్య పరిరక్షణే పరమావధిగా సమరం సాగిస్తాను!" అని రాణాప్రతాప్ చేతిలో ఈటెను దృఢంగా పట్టుకొని వెనుదిరిగి చూశాడు.

రక్తసంబంధం

శక్తిసింహుడు వాగు అవతల ఉన్న గుట్టపైనుండి ప్రతాప్ వైపే చూస్తున్నాడు! అక్కడనుండి కిందికి దిగడం ఎలానా అని అటూ ఇటూ చూచి, గుర్రం దిగి, కళ్ళెం చేత్తో పట్టుకొని చుట్టూ తిరిగి, వాగు దాటి, నడచి ప్రతాప్ వైపు వస్తున్నాడు.

"రానీ! ఇవాళతో ఈ దేశద్రోహిని అంతంచేసి భూభారం తగ్గిస్తాను!" అనుకుంటూ ప్రతాప్ తన చేతిలోని ఈటెను సూటిగా శక్తిసింహుని వైపు విసిరాడు. ప్రమాదాన్ని పసిగట్టిన శక్తి తృటిలో ప్రక్కకు తప్పుకుని ప్రాణాలు కాపాడుకున్నాడు. ఈటె బలంగా పోయి శక్తి ప్రక్కనే వున్న వృక్షాన నాటుకున్నది. తన దెబ్బను తమ్ముడు తప్పించుకోవడంతో మరింత క్రోధంతో ప్రతాప్ ఒరలో నుండి ఖడ్గాన్ని సర్రున లాగి "జై ఏకలింగేశ్వరా!" అంటూ ఒక్క ఉదుటున ముందుకు దూకబోయాడు.

శక్తిసింహుడు రెండుచేతులూ ముందుకుచాచి 'అన్నయ్యా' అంటూ వస్తున్నాడు. అతడి దగ్గర ఆయుధం లేదు. ప్రతాప్ ఆశ్చర్యంతో ఎత్తిన కాలు ఎత్తినట్లే ఉంచి శిలాప్రతిమలా నిలుచుండిపోయాడు "అన్నయ్యా! నన్ను మన్నించు!" అంటూ శక్తి సింహుడు ప్రతాపుని పాదాలపై వ్రాలాడు. ప్రతాప్ చేతిలోని కత్తి జారిపోయింది. ఈ హఠాత్ పరిణామానికి ప్రతాపుడు నిశ్చేష్టుడయ్యాడు. తమ్ముడి గొంతులో పలికే పశ్చాత్తాపం ప్రతాపుని అడుగు కదపనీయ లేదు. "శక్తీ!" అంటూ ప్రతాప్ తమ్ముణ్ణి రెండుచేతులతో పట్టుకొని పైకి యెత్తాడు.

"అన్నయ్యా! ఈ దేశద్రోహికి నిన్ను స్పృశించే అర్హత లేదని నాకు తెలుసు! ఈ మాతృదేశ రక్షణ కోసం సర్వస్వం సమర్పణ చేసిన మహోదాత్త వీరచరితుడవు నువ్వు! సొంత సోదరునిపై ఈర్ష్యవహించి తల్లినేలను వీడి దురాక్రమణదారుల దగ్గర చేరిన దేశద్రోహిని నేను!" అన్నిటికంటే రక్తసంబంధం గొప్పది. అదే పాత పగలను మరచిపోయి, బాంధవ్యానికి ప్రాధాన్యాన్నిచ్చి, తమ్ముడిని గుండెలకు హత్తుకునేలా చేసింది.





“నన్ను మన్నించావా అన్నయ్యా? అన్నం పెట్టిన చేతిని తెగనరక జూచిన ఈ కృతఘ్నుణ్ణి మనస్ఫూర్తిగా క్షమించావా అన్నయ్యా?”
“తమ్ముడూ! గతించింది పీడకలలా మరచిపో! ఇప్పటికైనా సరియైన మార్గానికి వచ్చావ్! దేశమాత ఋణం తీర్చుకుందాం! నా వెంట రా!”

“నేను వాడిపోయిన గుడ్డిపువ్వును! దేశమాత పాదపద్మాలను కళంకితం చేయలేను! నీ ప్రక్కన నిలబడి, నీ పవిత్రచరిత్రకు మచ్చ తేలేను! ఈ జీవితానికి ఇది చాలు! ఈదేశంలో నాలాంటి దౌర్భాగ్యులెందరో వున్నారు! వారి మూలానే నీవంటి మహత్తర దేశభక్తులు ఎందరో ఈ ధాత్రికి తమ ప్రాణాలను బలిపెట్టవలసివస్తోంది. నీతో ప్రారంభమైన ఈ స్వాతంత్ర్యసమరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేం! కానీ, అన్నయ్యా! ఒక్కటి మాత్రం నా జీవితానుభవంతో నీకు చెప్పగలను. దేశద్రోహులను ఎన్నటికీ క్షమించవద్దు. మాతృదేశ ద్రోహులకు మరణదండనే సరియైన శిక్ష! ఈ చేతక్ వంటి దేశభక్తులే నీకు కావలసినది! ఈ చేతక్ పాదధూళి సోకడానికి కూడా అనర్హుణ్ణి నేను!” అని శక్తి కుమిలికుమిలి ఏడవసాగాడు.
“తమ్ముడూ! అలా కుంగిపోతావెందుకు! పద ఇక్కడనుండి! శత్రువులు మన ఉనికిని పసిగట్టవచ్చు! ఇక్కడ వుండటం ప్రమాదకరం!”
“అన్నిటికీ సిద్ధపడే వచ్చాను! మిన్నువిరిగి మీదపడినా కించిత్తయినా చలించని నీవు చేతక్ మృతికి ఇంత విలపిస్తున్నావే! నిజంగా అది ఏ జన్మలోనో చేసిన పుణ్య ఫలంగా నిన్ను సేవించింది! నీకు చేతక్ లేని కొరతను నా ‘అంకార్’ తీరుస్తుంది. ఇదిగో నా అశ్వాన్ని నువ్వు అధిరోహించు. వీలైనంత త్వరగా ఈ ప్రాంతాన్ని విడిచి వెళ్ళిపో!”
“మరి నువ్వు”
“నేను ఇటు వెళ్ళి ఇంకెవరైనా నిన్ను వెన్నంటుతున్నారేమో వారి అంతు చూస్తాను! తరువాత ఈ యడవి దాటి, పవిత్రగంగాతీరాన ఉన్న పుణ్యక్షేత్రాలను దర్శించుకొని నా శేషజీవితాన్ని ఋషీకేశంలో గడుపుతాను!”
తమ్ముడి నిశ్చయాన్ని విని ప్రతాపుడు చలించిపోయాడు.
“శక్తీ! ఇదేనా నీ తుది నిర్ణయం!”
“అన్నయ్యా! మరుజన్మ అంటూ వుంటే మళ్ళా నీ తమ్ముడిగా పుట్టి ఈ జన్మలో నేను నీకు చేసిన ద్రోహానికి విరుగుడుగా, నీ సేవ చేసుకునే అదృష్టం కలిగేటట్లుగా ఆశీర్వదించు!”
“తమ్ముడూ! నీవు సేవ చేయవలసింది నాకు కాదు! మన అందరికీ తల్లి ఈ నేల! మన మేవాడు దేశమాతకు, మన పవిత్ర భరతమాతకు మనం సేవచేసి తరించాలి! జన్మజన్మలకూ ఈ తల్లి క్షీరధారలు గ్రోలే అదృష్టం కల్గించాలని ఆ ఏకలింగేశ్వరుణ్ణి ప్రార్థించుదాం!” అని కన్నీళ్ళతో తమ్ముడికి వీడ్కోలు ఇచ్చాడు.
రాణాప్రతాప్ చేతక్ భౌతికకాయాన్ని అక్కడే ఖననం గావించాడు.

---

“రాణాప్రతాప్ రణరంగంలో ఓడిపోయాడు! యుద్ధభూమిని విడిచి అడవులలోకి పారిపోయాడు! రాజామాన్ సింగ్ విజయం సాధించి గోగుండా స్వాధీనం చేసుకున్నాడు!” మహమూద్ ఖాన్ చక్రవర్తితో మనవిచేశాడు.
మహమూద్ ఖాన్ గోగుండాలో ఉండి సంగతులన్నీ తెలుసుకొని, ఫతేపూర్సక్రీకి తిరిగివచ్చి అక్బర్కి చెప్పాడు.
తాను పట్టుకువచ్చిన ప్రతాపుని గజరాజం ‘రాంప్రసాద’న్ను అక్బర్కి అప్పజెప్పాడు. అక్బర్ రాంప్రసాద్ను గూర్చి ఇంతకు ముందే వినివున్నాడు. అక్బర్ రాంప్రసాద్ పేరును పీరాప్రసాద్గా మార్చాడు. పాదుషా మహదానందంతో ఈ శుభవార్త తెచ్చిన మహమూద్ఖాన్ని బంగారు నాణెములతో సన్మానించాడు. బయటకు ఆనందాన్ని ప్రకటిస్తున్నా లోలోన షాహిన్షా అసంతృప్తిచెందాడు!
రాణా బ్రతికే ఉన్నాడు!!
ఇవాళ కాకపోతే రేపైనా అతనితో మరలా తనకు తలనొప్పి తప్పదు! అనేక యుద్ధాల్లో ఆరితేరిన మాన్సింగ్, అసఫ్ ఖాన్, ఘాజీఖాన్లు ఒక సామాన్య మేవాడు రాజును పట్టుకోలేకపోయారు!



"తప్పించుకుపోయిన ప్రతాపుడు తిరిగి తన కోటను స్వాధీనం చేసుకోకుండా ఊరకుండడుగదా" అని అక్బర్ మధనపడ్డాడు. అక్బర్ అనుమానం నిజం అయింది.

ప్రతాప్ కుంభల్ గడ్ చేరుకుని, సైన్యాన్ని సమకూర్చుకొని, వీలు చిక్కినప్పుడల్లా మాన్ సింగ్ పైనబడి గెరిల్లాయుద్ధం చేయసాగాడు. రాణా ధాటికి తట్టుకోలేక మాన్సింగ్ గోగుండా చుట్టూ ఎత్తయిన గోడ కట్టుకున్నాడు, కోట చుట్టూ లోతైన కందకం త్రవ్వించాడు. దీంతో అతనికి ప్రాణభయమైతే తీరిందిగాని సైన్యం తిండిలేక అల్లాడి పోయింది. గోగుండా చుట్టూ గ్రామాలన్నీ



నిర్జనాలయ్యాయి. ఉన్న ప్రజలంతా రాణాతో పాటు అడవులకు పోయి వున్నారు. పాడి లేదు; పంటల్లేవు! పోనీ ఇతర ప్రాంతాల నుండి తెప్పించుకుందామంటే దారుల్లేవు. సాహసించి ప్రతాప్ ఆజ్ఞను ధిక్కరించి మాన్సింగ్ సైన్యానికి వస్తువులను చేరవేసే దమ్ము ఎవరికీ లేదు. ఎవరైనా పొరపాటున ఆ పనిచేస్తే నిర్దాక్షిణ్యంగా వారిని హతమారుస్తాడు ప్రతాప్, సమీపారణ్యంలో మామిడికాయలు ఎక్కువగా లభిస్తాయి. మొఘల్ సైన్యం మామిడికాయలను అధికంగా తిని అతిసారవ్యాధికి లోనైంది. వేరే ఆహారం దొరకక జంతువులను వధించి తిని, అంతుబట్టని రోగాలతో చక్రవర్తి సైన్యం అల్లాడిపోయింది.

మాన్ సింగ్ ఈ బాధలు భరించలేకపోయాడు. మెరికల్లాంటి యోధులను సమావేశ పరిచాడు.

"మీరు రాణాప్రతాప్కు చెందిన ప్రాంతాలపై విరుచుకుపడండి! మెరుపుదాడి చేసి, ధాన్యాన్ని ఇతర ఆహారసామాగ్రినీ దోచుకుని రండి!" అని పంపాడు.

వాళ్ళు కొండల్లో అడుగుపెట్టగనే భిల్లులు వానరసైన్యంలాగ వారి మీదపడి ఊచకోత కోశారు! ఈ వార్త తెలిసి మాన్సింగ్ మరెన్నడూ అటువంటి ప్రయత్నం చేయలేదు. గూఢచారుల ద్వారా ఎప్పటి వార్తలు అప్పుడు అక్బర్ చక్రవర్తికి అందుతూనే వున్నాయి.! విజయ వార్త అక్బర్కి తెలిసింది. పేరుకు విజయం! నిజానికి ఏమిటి మాన్ సింగ్ సాధించింది? అనవసరంగా మహావీరులైన తన దళపతులెందరో ఆ హల్దీఘాటీకి బలి అయిపోయారు. చివరకు ప్రతాప్ తప్పించుకు పోనేపోయాడు! పనికిమాలిన గోగుండా తనకు దక్కింది! ఎన్నో యుద్ధాల్లో పాల్గొని, తనకు అద్భుతవిజయాలు సాధించి పెట్టిన మాన్సింగ్ అపార సైన్యాన్ని వెంటబెట్టుకు పోయి చివరకు తిండి దొరకక తిప్పలు పడుతున్నాడట! ఛీఛీ! సిగ్గుచేటు! మాన్ సింగ్ కి నిజంగా ప్రతాప్ని జయించాలని కోరిక ఉందా? లేక నాటకం ఆడుతున్నాడా? అక్బర్ వెంటనే మాన్ సింగ్ను గోగుండా నుండి తిరిగి రప్పించాడు.

వచ్చినప్పటి నుండి షాహిన్షా దర్శనంచేసుకొని తాను ఎందుకు ప్రతాప్ ను పట్టుకోలేకపోయాడో మనవి చేద్దామని మాన్సింగ్ ప్రయత్నిస్తూనే ఉన్నాడు. కానీ, అక్బర్ దర్శనభాగ్యం లభించలేదు!

అతణ్ణి అవమానించడానికే అక్బర్ నిశ్చయించుకున్నాడు. మాన్సింగ్ కంటే తక్కువ స్థాయి గల మిహితర ఖాన్, ఆలీమురాద్లకు సన్మానం గావించి, పదోన్నతి కల్పించాడు. గూఢచారుల్ని నియోగించి అక్బర్



ఎప్పటికప్పుడు ప్రతాప్ చర్యల్ని తెలుసు కుంటూనే వున్నాడు. ప్రతాప్ హల్దీఘాటీలో తన అపజయానికి ఏమాత్రం నిస్పృహచెందలేదు. పైగా ద్విగుణీకృతోత్సాహంతో తన ప్రయత్నాలు ముమ్మరంగావించాడు. దేశభక్తులైన తన అనుచరులకు తగిన బహుమతులనిచ్చి ప్రోత్సహించాడు. సర్దారులకు తామ్రపత్రాల ద్వారా కొన్ని ప్రాంతాలను దఖలుపరిచాడు. అక్బరు అనుచరగణంలో చేరిన నారాయణదాస్ను కలుసుకుని, అతనికి ధైర్యాన్ని నూరిపోసి అక్బర్కు వ్యతిరేకంగా పోరాడమని ప్రోత్సహించాడు. రాయుల్తాన్, తాజ్ ఖాన్లను ఒప్పించి దేశ స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను గావించాడు. ప్రతాపుని రాజనీతిచతురతకు అక్బర్ చకితుడయ్యాడు!

మాన్ సింగ్ గోగుండాను విడిచివెళ్ళిన కొద్దిరోజులకే ప్రతాప్ తన కొద్దిమంది సైన్యంతో అరణ్యాన్ని వదలి గోగుండాఖిల్లా మీదకు దండయాత్ర చేశాడు. ప్రతాపుని శౌర్యాగ్నిశిఖలు సోకినంతనే కోటలో వున్న మొఘల్ సైనికులకు తాపంపుట్టి, చల్లార్చు కోవడానికి ఢిల్లీ వైపు పరుగెత్తారు. దీంతో అక్బర్ ఆగ్రహించి స్వయంగా రంగంలోకి దూకాడు. ఈదర్, ఝూలార్, సిరోహి ప్రభువులను ప్రతాపుని నుండి విడదీయడానికి ముందుగా ప్రణాళిక సిద్ధం చేశాడు. తాజ్ఖాన్ని ఝూలర్రాజు పైకి, రామ్సింగ్ను రాయుల్తాన్ పైకి పంపాడు. అసఫ్ ఖాన్, కుతుబుద్దీన్, అలీనాకిబాఖాన్లను ఈదర్ పాలకుడైన నారాయణదాసు పైకి పంపాడు. అంతా అక్బర్ సైన్యాలకు తలవంచారు. అతడి పన్నాగం ఫలించి, ప్రతాప్ తిరిగి ఒంటరివాడయ్యాడు! ఇక ప్రతాప్ను పట్టుకోవడమే మిగిలింది! అది తానే చేయాలి!

రాణాను వెతకడానికి కుతుబుద్దీన మహమ్మదాఖాన్, ఖలీజ్ఖాన్, ఆసఫ్ ఖాన్లు బయలుదేరారు. వేట నెపంతో షాహినా తానూ బయలుదేరాడు! 11, అక్టోబర్ 1576. అక్బర్ చక్రవర్తి అజ్మీరు నుండి గోగుండాకు సైన్యసమేతుడై 'వేట'కు వెళుతున్నాడు. చుట్టుప్రక్కల ఉన్న సర్దారులంతా తమతమ సైన్యాలతో చక్రవర్తిని కలిశారు. అన్ని సైన్యాలూ కలిసేసరికి మహాసైన్యవాహిని ఏర్పడింది!

ఈ వేట విషయం వేగులు వేగంగా పోయి ప్రతాపుని చెవిని వేశారు! ఆ వేట తన కోసమే అని గ్రహించిన రాణా వెనువెంటనే గోగుండా విడచి అరణ్యాల్లోకి అదృశ్య మయ్యాడు. అక్బర్ సునాయాసంగా గోగుండాను స్వాధీనపరచుకుని, అక్కడే తిష్ఠ వేశాడు.

ప్రతాపుడు తప్పించుకుపోయిన అడవులు చిన్నవి. చుట్టూ అక్బరు తన సైన్యాలను మోహరింపజేశాడు. మోహీవద్ద మూడువేలమంది అశ్వికులతో ఘాజీఖాన్ బాదాక్షి, షరీఫ్ మహమ్మద్ ఖాన్, సుఖాన్ ఖులీలు ప్రతాప్ను వధించడానికి సిద్ధంగా ఉన్నారు. షాఫ్రుద్దీన్, జగన్నాథ్, భగవాన్దాదాస్ వంటి హేమాహేమీలంతా ఉదయపూర్ పరిసరాల్లో పొంచి వున్నారు. అక్బర్ దుంగర్పూర్ వైపు సైన్యంతో బయలుదేరాడు! ఇదే వేట విధానం! ఇక ప్రతాప్ చిక్కక తప్పదు! అక్బర్ వేట ఎన్నడూ విఫలం కాలేదు – ఇంతవరకు!

గిర్వాకొండల్లో ప్రతి చెట్టునూ, ప్రతి గుట్టనూ గాలించాడు అక్బర్. కానీ ఎక్కడా ప్రతాప్ ఉనికి కనిపెట్టలేక హతాశుడయ్యాడు. ఆరుమాసాలు గడిచాయి. అక్బర్ ఆశలు నిరాశలయ్యాయి. ప్రతాప్ ప్రక్కమార్గాన పోయి గుజరాత్ దారిలో ఉన్న అక్బర్ సైన్యాల మీద పడి వీరవిహారం గావించాడు. ఆ దారిని పోవాలంటేనే చక్రవర్తి సైన్యాలు వెనకాడే పరిస్థితి కల్పించాడు. గోగుండాపై హఠాత్తుగా దాడిగావించి, తిరిగి దానిని తన స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు. ఈ వార్త తెలిసిన అక్బర్ అవాక్కయ్యాడు. పరువు పూర్తిగా పోకముందే బయటపడటం మంచిదని భావించి, అక్బర్ ప్రతాప్ను పట్టుకొనే బాధ్యత షహబాజాఖాన్పై మోపి తాను రాజధానికి చేరుకున్నాడు.

ప్రతాప్ అభేద్యమైన కుంభల్గఢ్పుల్లాలో ఉన్నాడని వార్త షహబాజాఖాన్కి అందింది. ఎట్లాగైనా ప్రతాప న్ను పట్టుకొని బంధించి అక్బర్ మ్రోల నిలపాలి! హిందువులను నమ్మగూడదు! ఆ భగవాన్దాదాస్, మాన్సింగ్లు తమ వెంట వున్నట్లే వుంటారు కానీ, వారి



మనసంతా రాణాప్రతాపునిపైనే వుంటుంది! వాళ్ళు నమ్మకద్రోహులు! ముందుగా కబురుచేసి, రాణా అరణ్యాల్లోకి పారిపోవడానికి సహకరిస్తారు!
షహబాజ్ఖాన్ ఆ యిద్దర్నీ తిరిగి ఢిల్లీకి పంపేసి, తాను సర్వసైన్యాలను వెంట పెట్టుకొని కుంభల్ గఢ్ మీద పడ్డాడు.
రాజపుత్రులు తేలిగ్గా షహబాజ్ఖాన్ సైన్యాన్ని ఓడించారు.
ఖాన్ నిరాశచెందక ఇంకోసారి, ఆ తరువాత ముచ్చటగా మూడోసారి కూడా ప్రయత్నం చేసి విఫలుడయ్యాడు.
ఖిల్లాలో ఆహారం అయిపోయింది. బయటనుండి వచ్చే అవకాశం లేదు. కోట చుట్టూ మొఘల్ సైన్యాలు మోహరించి వున్నాయి. ప్రతాపుడు అర్ధరాత్రిపూట కటికచీకట్లో కుంభల్ గఢ్ కోటను వీడి రెండోకంటికి కనబడకుండా కొండల్లోకి చేరుకున్నాడు.
షహబాజాఖాన్ కోటచుట్టూ ఫిరంగులు పేర్చి వరుసగా పేల్పించాడు. గోడ కూలింది.
అక్షయరాజకుమారుడు 'ఖాన్' మొఘల్ సైన్యాన్ని ఎదిరించి వీరస్వర్గం పొందాడు!
3, ఏప్రిల్ 1578, శుక్రవారం.
షహబాజ్ఖాన్ కుంభల్గఢ్ కోటను వశపరచుకొని గూడా ఏడుపుముఖం వేసుకుని 'రాణా దొరకలేదు' అని అక్బరికి కబురుచేశాడు. ఖిల్లాను ఘాజీఖాన్ చేతుల్లో పెట్టి. గోగుండాపై దాడిచేసి స్వాధీనపరచుకున్నాడు.
ఇక మేవాడ్ ప్రాంతాన్ని సర్వనాశనంచేయ సమకట్టాడు.
మూడు నెలలపాటు షహబాజ్ఖాన్ అడుగుపెట్టిన చోటునల్లా దోచుకొని, తగలబెట్టటమే పనిగా గడిపాడు.

సశేషం





## సాహితి సామ్రాట్ కవితల పోటీ

# మారాల్సిన అమ్మ

మొదటి బహుమతి పొందిన కవిత

నామని సుజనా దేవి ,

వేగుచుక్కను, తొలికోడిని లేపి

బావిలో బొక్కెనేసి బతుకుబండిని కదిలిస్తుంది అమ్మ!

ఆకలితీర్చే అన్నపూర్ణయై

ఆదమరిచిన నిద్రోయే వేళ సుతిమెత్తనిపానుపై

అలకపాన్పు తీర్చే వేళ కామధేనువై

కన్నవాళ్ళ కలలను నెరవేర్చే కల్పతరువవుతుంది!

చందమామను చూపి చల్లని వెన్నెల్లో

వెండి గిన్నెలో వెన్నెల బువ్వ తినిపించి

తప్పటడుగుల వేళ పుడమి ముద్దుపెట్టుకోకుండా

అరచేతులనే ఆకుల తివాచీగా పరిచి

వయసొచ్చి తడబడే వేళ తప్పొప్పులు చెప్పి,

వధువై, పుట్టింటికి అతిథయ్యే వేళ అరమరికలు చెప్పి

అమ్మకు, అత్తకు ఆత్మీయురాలై,నాన్నకు అర్థభాగమై

బిడ్డలకు విడదీయరాని బంధమై

బరువు, బాధ్యతల బంధనాల నడుమ

అమ్మ, ఆలి, అక్కగానే ఉంటూ

పేరు మరిచి, ఊరు మరిచి, ఉనికి మరిచి



కన్నవాళ్ళను కడుపులో దాచుకుని

కట్టుకున్న వాడిని కళ్ళల్లో పెట్టుకుని

కన్నబిడ్డలకు కనురెప్పై కాపలా ఉండి

అనుక్షణం అందరిని తృప్తి పరచడానికి తపిస్తూ

ఆరోగ్యాన్ని అటకెక్కించి, అనారోగ్యానికి చేరువై

అనురాగమయి, త్యాగమయి అనే భావాలకు పడిపోయి

అందరాని లోకాలకు పయనమవకు ఓ అమ్మా!

ఆటలు, ఆరోగ్యం, వ్యాయామం

ఆయుశ్శుపెంచి, బిడ్డలకు అనురాగం

పదికాలాలు పచ్చగా పంచే సాధనాలని మరవకు ఓ పుత్తడిబొమ్మా!!



# కూలి పనికేళుతున్న పద్మశ్రీ



కొద్దిరోజులుగా ఓ జుట్టు నెరిసిన పెద్దాయన , పారతో సిమెంట్, ఇసుక కలుపుతూ, ఇటుకలు మొస్తూ కనిపిస్తున్న ఓ వీడియో వైరల్ అవుతోంది. ఇందులో వున్న ఆ వృద్ధుడిని జాగ్రత్తగా గమనిస్తే .. ఆయన ఎవరో కాదు మన పద్మశ్రీ కిన్నెర మొగిలయ్య. అదేంటి రెండు తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రెటీ, రాష్ట్రపతి, ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా సన్మానం, పద్మశ్రీ పురస్కారం అందుకున్న వ్యక్తి కూలి పనులు చేసుకోవడం ఏంటంటూ సోషల్ మీడియా మొతేక్కిపోతోంది.

భీమ్లా నాయక్ సినిమా ద్వారా ప్రజలకు సుపరిచితుడైన తెలంగాణ కిన్నెర విధ్వాన్సుడు మొగులయ్య పద్మశ్రీ అవార్డు గ్రహీత  రోజు కూలీగా మారారు. తుర్కయాంజల్‌లో ఓ ఇంటి వద్ద పని చేస్తున్న ఆయన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పొట్ట కూటి కోసం పాటలు పాడుకుంటూ ఊరూరా తిరిగినా.. అంతరించిపోతున్న కళకు ప్రాచుర్యం కల్పించి జీవం పోశారు కిన్నెర మొగిలయ్య. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ కారణంగా సినిమాటిక్‌గా రాత్రికి రాత్రే స్టార్ అయిపోయారు మొగిలయ్య.






ఆయన వాయిస్తున్న వాయిద్యం, కళ అత్యంత అరుదైంది కావడంతో మీడియా బాగా ఫోకస్ పెట్టింది. మెయిన్ స్ట్రీమ్ మీడియా నుంచి చిన్నా చితకా యూట్యూబ్ ఛానెళ్ల వరకు ఆయన ఇంటర్వ్యూ కోసం వెయిట్ చేశారు. దాంతో మొగిలయ్య ప్రతిభ, కిన్నెర వాయించే కళకు ఆయన చేసిన సేవ కేంద్రం దృష్టికి వెళ్లడంతో ఏకంగా దేశ అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అవార్డ్ వరించింది





గ తంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆయనకు ఆరు వందల గజాల ఇంటి స్థలంతో పాటు రూ. కోటి సాయం చేశారు. సీఎం కేసీఆర్ స్వయంగా రూ. కోటి చెక్కును అందించారు. అయితే అవి తన పిల్లల పెళ్లిళ్లతో పాటు స్థలం కొనుక్కోవడానికి సరిపోయాయనని .. డబ్బులు సరిపోకపోవడంతో కడుతున్న ఇంటిని కూడా మధ్యలో నిలిపివేశానని ఆయన చెప్పారు. తన కుమారులకు అనారోగ్యం ఉందని అలాగే తనకు కూడా అనారోగ్యం ఉందని.. నెలకు మెడిసిన్స్ ఖర్చు రూ. ఏడు వేలు అవుతోందన్నారు. ప్రభుత్వం ఆయనకు ఆర్థిక సాయం ప్రకటించిన సమయంలోనే నెలకు రూ. పదివేల ప్రత్యేక పెన్షన్ మంజూరు చేసింది. ఆ పెన్షన్ సరిగా అందడం లేదని ఆయన చెబుతున్నారు. గత రెండు, మూడు నెలల నుంచి పెన్షన్ రావడం లేదని చెప్పారు. దర్శనం మొగులయ్య పరిస్థితిపై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ప్రభుత్వం పెన్షన్ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నలు వచ్చాయి. మాజీ మంత్రి కేటీఆర్ కూడా స్పందించారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. తెలంగాణ ప్రభుత్వం కవులు, కళాకారులను ఎప్పుడూ గౌరవిస్తుంది. వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించి అత్యున్నతంగా గౌరవిస్తుందని ప్రకటించింది. గుస్సాడి కనకరాజు, దర్శన్ మొగిలయ్య తదితరులకు క్రమం తప్పకుండా పెన్షన్ చెల్లించిందని ఆధారాలను పోస్టు చేసింది. కొంత మంది గత ప్రభుత్వమే మొగులయ్యకు రూ.కోటి ఇస్తే ఇప్పుడు ఇలా కూలి పని చేస్తున్నట్లుగా మీడియాలో ప్రచారం చేయించుకుంటున్నారని.. రాజకీయ ఆయుధంగా మారుతున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు రోజుల కిందటే మొగులయ్య సీఎం రేవంత్ ను క్యాంప్ ఆఫీసులో కలిశారు. ఆ ఫోటోలను కూడా మీడియాకు విడుదల చేశారు. తెలంగాణకు ప్రసిద్ధమైన కిన్నెర కళాకారుడిగా మొగులయ్యకు ప్రత్యేక గుర్తింపు ఉంది. భీమ్లా నాయక్ సినిమాలో ఆయనతో పాట కూడా పాడించారు. ఆ సమయంలో పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా రూ. రెండు లక్షలు సాయం చేశారు. అలాగే పలువురు ఇతరులు కూడా ఆయనకు సాయం చేశారు.

ఏది ఏమైనా ఇటువంటి కళాకారులు ఎంతో మంది తమ కళకు ఆదరణ ఆకలితో అలమటిస్తున్నారు అన్న మాట నిజం .కేవలం పద్మ శ్రీ ఇచ్చినంత మాత్రాన ఏ ఉయోగం లేదు ,కేంద్ర ప్రభుత్వం ఇటువంటి వారికి పెన్షన్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది ..

★★★

## నవ్వుకి ఓ రోజుంది



# చిద్విలాసమే చిరాయువు



డా.బెల్లంకొండ నాగేశ్వరరావు

నవ్వడంభోగం నవ్వకపోవడంరోగం అన్నారు.సిరుల తల్లికి చిరునామా చిరునవ్వులుచిందించే యిల్లే. మనసుకు దేహానికి హాయిని, ఆరోగ్యాన్ని యిచ్చే శక్తి నవ్వుకు ఉంది. గమనించారా, మనకుఎవరైనా తెలిసినవారు కనిపిస్తే పలకరింపుకుముందు నవ్వు ముఖం పెడతాం.మానసికవత్తిడిని, ఆందోళన, చికాకు,రక్తపోటు వంటి వాటిని దూరంచేసే శక్తి నవ్వుకు మాత్రమే ఉంది.డిస్కవరీ హెల్తు రిపోర్టు ప్రకారం, రోగనిరోధక శక్తికి అవసరంఅయిన ప్రోటిన్ ,రోగాలతొపోరాడే "టిసెల్స్ " "బిస్ ల్స్ "అనేకణాలు నవ్వడంవలన మనశరీరంలో ఉత్పన్న మౌతాయి.  మనం నవ్వినపుడు ముఖం ఎర్రబడుతుంది, రక్తప్రసరణపెరగటమే దీనికి కారణం.నవ్వడంవలన "టియర్ గ్లాండ్స్ "ఒత్తిడికి లోనై ,కళ్ళుచెమ్మగిల్లతాయి, దీనివలన దృష్టి మెరుగుపడుతుంది."సైక్లింగ్ " "రోయింగ్ "మిషన్లపైన వ్యాయామం చేయడంవలన ఎన్ని క్యాలరీల శక్తి కర్చు చేస్తామో పెద్దగా నవ్వడంవలన దాదాపు అదేక్యాలరీలు కర్చు అవుతాయి.గుండె జబ్బు రాకుండా ఉండాలి అంటే మూడుసూత్రాలు పాటించాలి.1) రోజు తగినంత వ్యాయామం 2) చక్కటిభోజనం 3)హాయిగానవ్వుకోవడం.నేడు ప్రపంచమంతటా "లాఫింగ్ క్లబ్ "లువెలిసాయి.మనదేశంలో మొదటి నవ్వులదినోత్సవాన్ని 1998జనవరి 11 న ముంబయి లో నిర్వహించారు.భారతదేశం వెలుపల తొలిసారిగా "డెన్మార్క్ "లో పదివేలమంది పాల్గోన్న"నవ్వులదినోత్సవం" గిన్నిస్ బుక్" లో నమోదు చేయబడింది. అనంతరం మే రెండో తేదిన స్విట్జర్లాండ్ రాజధానిలో నవ్వులదినోత్సవంజరిగింది. లాఫ్టర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ "వారు ఏటా మే మాసం మొదటి ఆది వారం జరపాలని నిశ్చయించారు. విల్సన్ అనే అమెరికా మనస్తత్వ శాస్త్రవేత్త తనవృత్తిలో భాగంగా హాస్యానికి,మనిషి మానసిక ప్రవృత్తికి గల సంబంధాలను పరిశోధిస్తూ వర్క్ షాపులు నిర్వహిస్తూ,రోగుల మానసిక ఆరోగ్యం చేకూరడంలో నవ్వులకుగల ప్రాధాన్యతను గుర్తించాడు. 1997లో" ఇండాస్ పౌండేషన్ "అనే సంస్థవారు"హౌ టు క్రియేఏపాజిటివ్ వర్కింగ్ ఎన్విరాన్ మెంట్ " అనే అంశంపై ప్రసంగించడానికి విల్సన్ ను ఆహ్వానించింది. 1998లో విల్సన్ ఆటూరు నిర్వహించాడు. అప్పటినుండి నవ్వుల దినోత్సవానికి అంతర్జాతియంగా గుర్తింపు లభించింది.

లాఫ్టర్ యోగా అనేది యోగా యొక్క ప్రత్యేకమైన శైలి, ఇందులో స్వచ్ఛందంగా నవ్వడం ఉంటుంది.

1. రక్తపోటును తగ్గిస్తుంది

ఉల్లాసభరితమైన వ్యాయామం మరియు యోగ శ్వాస రక్తపోటును తగ్గిస్తుంది. ఇది మీ రక్తంలో ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ స్థాయిని కూడా తగ్గిస్తుంది.

3. ఇది ఆక్సిజన్ తీసుకోవడం పెంచుతుంది

నవ్వడం వల్ల ఎక్కువసేపు పీల్చడం మరియు వదులుతుంది. ఇది మీ శరీరానికి ప్రాణవాయువు అయిన ఆక్సిజన్‌తో మీ శరీరాన్ని నింపుతుంది.

4. ఇది మీ ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది



నవ్వుతూ మీరు పీల్చే ఆక్సిజన్‌తో మీ మెదడు మెరుగ్గా పని చేస్తుంది. మీ మెదడు మరింత దృష్టి మరియు చురుకుగా ఉంటుంది.

5. ఇది మీ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది

కడుపు నవ్వు కలిగి ఉండటం వల్ల శోషరస ద్రవం యొక్క ప్రవాహాన్ని పెంచుతుంది మరియు లింఫోసైట్‌ల సంఖ్య పెరుగుతుంది, ఇది ఇన్‌ఫెక్షన్‌తో పోరాడే మన శరీరంలోని కిల్లర్ కణాలు. కాబట్టి, లింఫోసైట్‌ల సంఖ్య పెరిగిన తర్వాత, మీ రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కాలిఫోర్నియాలోని నేషనల్ క్యాన్సర్ సెంటర్ మరియు ఇండియానా స్టేట్ యూనివర్శిటీలోని లిండా లోమా మెడికల్ సెంటర్ నిర్వహించిన పరిశోధన ప్రకారం, నవ్వుతో మీ రోగనిరోధక వ్యవస్థ 40% వరకు మెరుగుపడుతుంది.

హృదయపూర్వకంగా నవ్విన తర్వాత ఎవరు సుఖపడరు? లాఫ్టర్ యోగా స్వచ్ఛంద నవ్వుతో ప్రారంభమైనప్పటికీ, అది త్వరలోనే నిజమైనదిగా మారుతుంది. ఇది అటువంటి అంటువ్యాధి వ్యాయామ దినచర్య. నవ్వడం వల్ల హ్యాపీ హార్మోన్ అయిన ఎండార్ఫిన్ విడుదల అవుతుంది. ఇది నేచురల్ పెయిన్ కిల్లర్ కూడా. కాబట్టి మీరు మీ శరీరంలోని నొప్పిని వదిలించుకోవాలనుకుంటే మరింత నవ్వండి.

7. మీ శ్వాసకోశ వ్యవస్థను మెరుగుపరుస్తుంది

మీరు నవ్వుతున్నప్పుడు మీ ఊపిరితిత్తులలోకి ఎక్కువ ఆక్సిజన్ చేరడంతో మీ ఊపిరితిత్తులు పునరుజ్జీవింపబడతాయి. (

8. మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచండి

మీరు నవ్వినప్పుడు మీ హృదయం సంతోషిస్తుంది. మీరు నవ్వినప్పుడు మీ రక్తనాళాలు విస్తరిస్తాయి మరియు ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు హృదయాన్ని సంతోషపరుస్తుంది.

9. నొప్పి సహనాన్ని మెరుగుపరుస్తుంది

నొప్పిని తట్టుకునే స్థాయి మరియు అది నవ్వుతో ఎలా ముడిపడి ఉందో చూడడానికి నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం. నవ్వేవారిలో నొప్పి ఓర్చుకో గలిగే శక్తిఎక్కువగా ఉంటుందని రుజువైంది.

కిలకిలా,గలగలా,ముసిముసిగా, ఎలానవ్వినా అది యిద్దరిమధ్య స్నేహాన్ని పెంపొందిస్తుంది. చిన్నారుల బోసినవ్వుకు మురిసి నవ్వని వారు ఉంటారా!నవ్వులో సమ్మోహం, దైవత్వంఉన్నాయి. అందుకే దేవతా ధ్యానంలో "మందస్మితవదనారవింద" మొదలగు నామాలు దేవిస్తోత్రాలలో కోకొల్లలుగా ఉన్నాయి. సంస్కృతంలో" మూక కవి" అనే సిద్ధపురుషుడు జగదంబ చిరునవ్వును వర్ణస్తూ వంద శ్లోకాలు రచించాడు.తిక్కనమహాకవి ,మహాభారతంలో (32) రకాల నవ్వులగురించి ప్రస్తావించాడు. పిన్ననవ్వు–చిరునవ్వు–అల్లనవ్వు–అలతినవ్వు–మందస్మితం–అంతస్మితం–జనిత మందస్మితం–ఉద్గత మందస్మితం–సాదర దరహాసం–తిన్నని నవ్వు–లేత నవ్వు–కోండోకనవ్వు–పెలుచ నవ్వు–డబ్బు మిగిలిన నవ్వు–గేలిగోను నవ్వు–ఓత్తిలినవ్వు–అపహాసం–రోష కఠినహాసం–ఉద్భటహాసం–కలకల నవ్వు–ఎలనవ్వు–ప్రౌఢ స్మితం–బెట్టునవ్వు.కన్నులనవ్వు–కన్నుల నిప్పురాల్పునవ్వు–కినుకుమానిననవ్వు–కినుకుమానుంగు నవ్వు–కటిక నవ్వు–నవ్వుగాని నవ్వు–ఎర్రనవ్వు. నేటి మనయాంత్రిక జీవనంలో ఆరోగ్యంగాజీవించాలి అంటే నవ్వే శరణ్యం.అందుకే నవ్వుతూ నవ్విస్తూనిండు నూరేళ్ళు సంతోషంగా జీవిద్దాం!





సీరియల్



# గర్భ శ్లోకం

ఈదర శ్రీనివాస రెడ్డి

“ఊ  తరువాత ... “కొద్దిగా గడ్డిన్చినట్లు అడిగాడు వివేక్

“వివేక్ లెట్  హిమ్ స్పీక్ “ కొంత అసహనంతో అన్నాడు. డిసిపి

‘సుబ్బారావు ఓ నలుగురు అమ్మయిలను తీసుకొచ్చాడు సార్.

“వాళ్ళని  చూస్తే  గుర్తు పట్టగలవా..” మళ్ళీ వివేక్ ఉత్సుకత ఆపుకోలేక అడిగాడు

‘లేదు సార్, నేను అంతగా పట్టించుకోలేదు , సుబ్బారావు గుర్తు పడతాడు !”

“నువ్వు నలుగురంటున్నావు, అక్కడ ఐదుగుర్ని చూసాను నేను”మధ్యలో కల్పించుకున్నాడు మేనేజర్

“ఇదుగురా  “ఆశ్చర్యం వ్యక్తం చేసాడు వివేక్



# గర్భ శ్లోకం

**జరిగిన కథ**

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రీలో పెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందిరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాడని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క సాక్ష్యం కుడా సేకరించలేక పోవటంతో సుస్మిత నటించిన సినిమాల్లో పనిచేసిన వాళ్ళను ఇంటరాగేట్చెయ్యాలని నిర్ణయించుకుంటారు. తీరా వాహిని స్టూడియో కి వివేక్ వెళ్లేసరికి డైరెక్టర్ అనిల్ కుమార్ తన కారవాన్ లో చచ్చిపడి ఉంటాడు . డి.సి. పి తన బృందం తో అక్కడి కెళ్ళి దర్యాప్తు చేస్తే అనిల్ ని చంపింది కుడా ఒక ఆడదే అని తెలుస్తుంది.ఉష మీద అనుమానం తో ఆమె ఫోటో తో పోల్చి చూస్తాడు వివేక్ .సుస్మిత వేణు అవుట్ డోర్ షూటింగ్ కి వెళతారు .వాళ్ళతో పాటు రౌడి శంకర్ కుడా వాళ్ళను అనుసరిస్తాడు .సుస్మిత వేణు గుడిలో ఎవ్వరికి తెలియకుండ పెళ్లి చేసుకుంటారు . సరగోసి ద్వారా బిడ్డని కనాలని నిర్ణయించుకుంటారు. సుస్మిత వేణు దగ్గరవుతున్నాడని అతనికి వేరే పెళ్లి చెయ్యాలని ఆలోచిస్తాడు అనిల్ . **ఇక చదవండి**

"లేదు సార్. నలుగురే కావలంటే సుబ్బారావుని ఇక్కని పిలిపించి అడగండి గట్టిగా చెప్పాడు రూమ్ బాయ్

"వివేక్ కాల్ సుబ్బారావ్.. "ఆర్డర్స్ పాస్ చేసాడు డి .సి .పి

వెంటనే రూమ్ బాయ్ని వెంట పెట్టుకుని సుబ్బారావు కోసం వెళ్ళాడు వివేక్

"వాళ్ళు వచ్చే లోపు ఒక సారి ఈ హత్య జరిగిన రూం చూద్దామని 'మేనజర్ని ముందు నడవమన్నాడు డి.సి.పి

రూమ్ లో ఎక్కడి వస్తువులు అక్కడే వున్నాయి

శంకర్ శవం పడిన చోట ఫోరెన్సిక్ వాళ్ళు మార్కింగ్ చేస్తున్నారు

మంచానికి దగ్గరగా కొన్ని పగిలిన గాజులు కనపడ్డాయి, వాటి మీద రక్తం మరకలు కనపడుతు న్నాయి. హత్యకు ముందు బహుశా పెనుగులాట జరిగి వుండాలి. అయినా శంకర్ లాంటి భారీ శరీరం వున్న మనిషిని ఓ ఆడది చంపటం అంత తేలికకారు. అతను తెలియని మత్తులో ఉన్నప్పుడో లేక బాగా మత్తుగా తాగించి హత్య చేసి వుండాలి.శంకర్ లాంటి నేర్పస్తుడు ఎంత ఎక్కువగా తాగినా మత్తులోకి వెళ్ళాడు .అంటే ముందుగానే మందులో ఏదో మత్తు పదార్థం కలిపి ఉండాలి .

ఆ ఆలోచన రావటంతో, గదిలో మందు సీసాల కోసం చూసాడు .మంచం పక్కనే సగం తాగి పడేసిన మందు సీసాలు అక్కడ కనపడ్డాయి .



# గర్భ శ్లోకం

సీసాల్లో మందు ల్యాబ్ కి టెస్టింగ్ కి పంపమని ఆదే శాలిచ్చాడు.

డిసీపి ఆదేశాలు అమలు చేస్తున్న ఫోరెన్సిక్ నిపుణుల్లో ఒకరు

"సార్. ఈ గాజులు చూసారా అంటూ అక్కడ పగిలిన గాజులను ఓ పాలితిన్ కవరు లో తీసుకొచ్చి చూపించాడు

డి.పి పి వాటి వంక నిశితంగా పరిశీలించాడు. "నిజమే అవి మాములు గాజుల్లా లేవు. ప్రతేకంగా తయారు చేసినట్టున్నాయి. గాజుల పైన పదునైన చిన్న చిన్న గాజు ముక్కలు అతికించబడి ఉన్నాయి . ఆ గాజు పెట్టి గట్టిగా చీరితే, శరీరం చీరుకు పోతుంది. ఇన్నాళ్ళు ఏదో పదునైన ఆయుధంతో హత్యలు జరుగుతున్నాయి అనుకుని వాటి కోసం వెతుకుతున్నారు తప్ప, వీటిపై ఎవ్వరూ దృష్టి పెట్ట లేదు. తనకి కుడా అంత ఆలోచన రాలేదు!అని తనలోతనే అనుకుంటూ వుండగా వివేక్ సుబ్బారావుతో అక్కడి చేరుకున్నాడు.

"ఇతనే సార్ సుబ్బారావు, జూనియర్ ఆర్టిస్టు సప్లయర్ "

ఓ నిమిషం సుబ్బారావు వంక నిశితంగా పరిశీలించాడు. డి.సి .పి

సన్నగా, రివటలా లాల్చి పైజమా వేసుకుని బట్టతలతో ఇకిలిస్తూ నిలబడ్డాడు సుబ్బారావు

"నువ్వేనా జూనియర్ ఆర్టిస్టు సప్లయర్ వి"

"ఆయ్, నే నేనండి . యూనియన్ లో మెంబర్ ణి కుడా నండి "

సినీ ఫీల్డులో నటీనటులకు, డైరెక్టర్లకు, డాన్స్ ర్లకు చివరకు లైట్ బాయ్ లకు అందరికి యూనియన్లు వున్నాయి. యూనియన్ పేరు చెప్పుకుని దందాలు చేసేవాళ్ళే అక్కడ ఎక్కువ

ఎవరైనా కొత్తగా యూనియన్లో చేరాలంటే అంత తేలోక కాదు. మగాళ్లితే డబ్బులు పోగట్టు కోవాలి ,ఆడవాళ్ళైతే మానం పోగాట్టుకోవాలి.

"ఏ యూనియన్. బ్రోతల్ యూనియనా. '' గద్దించాడు డి .సి .పి

" లేదండి జూనియర్ ఆర్టిస్టు యూనియన్"

"మరి లాడ్జిలకు అమ్మయిలను ఎందుకు పంపుతున్నావు "

"నేనాండి.. అమ్మాయిలా ... లేదండి, ఎవరో మీకు నామీద లేనిపోనివి చెపుతున్నారు..!

"అలాగా, అయితే నీమీద కక్షగట్టి వీళ్ళందరూ లేని పోనివి చెపుతున్నారు. అంతేగా."

"ఆయ్, అంతేనండి "అంటూ కాస్త నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు సుబ్బారావు,

ఆ సమాధానానికి విపరీతమైన కోపం వచ్చిన వివేక్ , పక్కనే ఉన్న కానిస్టేబుల్ చేతిలోని లాఠ తీసుకుని నాలుగు దెబ్బలు వేశాడు

ఆ దెబ్బలు తట్టుకోలేక, పెద్దగా అరుస్తు ఓ మూలకు పరుగెత్తాడు

'చెప్తాను సార్, చెప్తాను నన్ను కొట్టకండి "

"మరి మర్యాదగా నిజం చెప్పు " నా అంత మంచి వాడు కాదు మా వివేక్ అన్నాడు డి.సి.పీ

"సార్ , రూమ్ బాయ్స్ వచ్చి నలుగురు అమాయిల్చి పంపించమంటే నేనే వచ్చి వాళ్ళని దిగబెట్టి వెళ్ళాను

"నలుగురు కాదు , ఇదుగురు' 'మళ్లీ మేనేజర్ అడ్డువచ్చాడు

'నేను తీసుకు వచ్చింది నలుగురే సార ఎవరో ఇంకో అమ్మాయి లాడ్జి బయట నిలబడి వుంది. మాతోపాటే లోపలికి వచ్చింది. నేను ఎవరో లాడ్జికి వచ్చిన కష్టమర్ అనుకున్నను "

"ఆవిడ్ని గుర్తుపట్టగలవా? " ఎలాగండి ఒక్క సారెగా చూసింది"

" గుర్తు తెచ్చుకో.." అంటూ



ఉరిమి చూసాడు వివేక్

“సన్నగా, ఓ’ మోస్తరు ఎత్తు సార్, మొఖానికి చున్ని చుట్టుకుని వుంది. “

ప్రతిసారి ఇలాగే జరుగుతంది.. ఛ..ఏ మాత్రం క్లూ దొరకటం లేదు “ అని మనసులో అనుకుంటు

“సిసి టివి కెమారాలు ఏమన్నా వున్నాయా?” అడిగాడు డి.సి.పి

“లేవు సార నేను ఇక్కడికి రాగానే వాటి గురించి వాకాబు చేసాను పాత లాడ్జి కదా పెద్దగా కస్టమర్లు కుడా లేరు . అందుకనే వీళ్ళు వాటిని పెట్టినట్లు లేరు”

“ఐ సి .. “అంటు బయటకు నడిచాడు డి. సి .పి

డి. సి .పి ణి అనుసరించాడు వివేక్

“వివేక్ మనకున్న ఆధారం ఆ గాజులే , ఆ గాజులు ఎక్కడ అమ్ముతరో కనుక్కో “

“ఒకే సర్ ..”అంటూ సెల్యూట్ చేసాడు

(సశేషం )

# వైరల్



## నిజమైన పుట్టిన రోజు

పుట్టాం అంటే పోయే రోజు కూడా ఒకటి ఉంటుంది. ఈ మధ్యలో మనం ఎంత మంచి చేశాం.. ఎంతమంది మనసులు గెలుచుకున్నాం అనేదే లెక్క. అలా అని రోజూ సేవా కార్యక్రమాలు చేయాలి.. మీ డబ్బులు అని వాటికే ఖర్చు పెట్టాలి అనడం లేదు. మీ పుట్టిన రోజు ఇలా చిన్న సాయం చేసి కూడా వేరే వాళ్ల ఆశీస్సులు పొందొచ్చు.. పిల్లలు పుట్టిన రోజు అంటే ఏం చేస్తారు..? ఉదయాన్నే లేచి తలస్నానం చేసి.. అమ్మనాన్నలు తెచ్చిన కొత్త దుస్తులు ధరిస్తారు. వారి ఆశీర్వాదం తీసుకుని.. కేట్ కట్ చేసి.. ఫ్రెండ్స్‌కి షేర్ చేస్తారు. లేదంటే.. చుట్టుపక్కల ఇళ్లవాళ్లకి, స్కూల్లోని ఫ్రెండ్స్, క్లాస్ మేట్స్‌కి చాక్లెట్లు, స్వీట్లు పంచుతారు. ఇది మిడిల్ క్లాస్ ఇళ్లల్లో ఉండే సంగతి. రిచ్ వాళ్ల ఇళ్లల్లో పార్టీలు, కాస్ట్లీ గిఫ్టులు గట్రా కథ వేరే ఉంటుంది. స్పెషల్ డేని అలా సెలబ్రేట్ చేసుకోవడంలో తప్పు లేదు. కానీ ఆ రోజు మరో మనిషికి సాయం చేసి.. వారి కళ్లల్లో కనిపించే ఆనందం చూస్తే ఆ ఫీల్ వేరే ఉంటుంది. ఇది కదరా లైఫ్ అనిపిస్తుంది. తాజాగా బర్త్ డేకి కొత్త అర్థం చెప్పే వీడియో నెట్టింట వైరల్ అవుతుంది



# డిజిటల్ మత్తులో నాలుగో కోతి



డా. మణికంఠ M.D



ఈ మధ్య నాకు తెలిసిన వాళ్ళబ్బాయికి ఎంసెట్లో మంచి ర్యాంకు రావటంతో, ఓ పేరున్న నక్షత్రాల హోటల్లో డిన్నర్ కి (రాత్రి భోజనం) నన్ను కూడా ఆహ్వానించారు. ఆ కుర్రవాడ్ని అభినందించినట్టు వుంటుంది కదా అని డిన్నర్కి వెళ్ళాను. తీరా హోటల్ రెస్టారెంటులో అడుగుపెట్టానో లేదో, భోజనాల బల్లల దగ్గర దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోవటం నా వంతైంది. కుర్రాడి తల్లిదండ్రుల దగ్గర్నుంచి, కుర్రాడి స్నేహితులు బంధువులు అంత తమ తమ స్మార్ట్ఫోన్లలో మెసేజులు పంపుకుంటూ, వాట్సప్, ఫేస్బుక్కుల్లోని సమాచారాన్ని చదువుకుంటూ, యూట్యూబ్స్ వీడియోలను చూస్తు ఎవరికి వారు ఎవ్వరికీ పట్టనట్లు ప్రవర్తిస్తున్నారు. నా రాకను కాని, నా ఉనికిని గాని గమనించే వాళ్ళు లేరు. ఒక అపరిచిత వ్యక్తిలా, అనామకుడిలా నేను కూడా ఒక టేబుల్ ముందు కూల బడ్డాడు, వడ్డించేవాడేదో వడ్డించుకుపోతున్నాడు. అసలు ప్లేటులో ఏముందో కూడా చూసుకోకుండా దృష్టంతా స్మార్ట్ఫోన్ తెరపైనే పెట్టి తినేవాళ్ళు తింటున్నారు.







ప్రతి నిమిషం దృష్టంతా స్మార్ట్ఫోన్ పైనే పెట్టటం వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం రెండూ దెబ్బతినే ప్రమాదముంది..

ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక చేపట్టిన సర్వే ప్రకారం ఉదయం నిద్రలేవగానే కనీసం పక్కదిగక ముందే తమకేమీ సందేశాలొచ్చాయా అని తమ ఫోన్లను తనిఖీ చేసుకునే వాళ్లు 53 శాతం మంది వుండగా, రాత్రికి నిద్రపోయే ముందు తమ ఫోన్లను తనిఖీ చేసేవారు 76 శాతం మంది వున్నారు. రోజుకు నాలుగు గంటలు పైగా తమ స్మార్ట్ ఫోన్లతో గడిపేవారు చాలా మంది వున్నారు. 13–18 సంవత్సరాల మధ్య ఉన్న యువత రోజుకు ఎనిమిది గంటలు వీటితో గడుపుతున్నారు. రోజుకు ఏడు గంటలు నిద్ర, ఏడు గంటలు ఉద్యోగం, ఓ రెండు మూడు గంటలు పైపనులకు పోగా, ఇక మిగిలిన ఖాళీ సమయం ఏడు గంటల్లో సగానికి సగం ఫోన్లతోనే గడిపేస్తున్నారు. నేటి యువత.

**'సాంకేతిక' రుగ్మతలు:**

సాంకేతిక రంగంలో వస్తున్న మార్పుల కనుగుణంగా సమాజంలో ఆందోళనలు, సమస్యలు ఉత్పన్నమవటం ఈ నాలుగే కాదు. డిటెక్టివ్ నవలలు వచ్చినప్పుడు రాత్రిళు ళ్ళే మేల్కొని మరీ చదవటం వల్ల నిద్రలేమితో బాధపడ్డ యువతను చూసాం. టీవీ, రేడియోలు వచ్చినప్పుడు వాటికతుక్కుపోయి ప్రపంచాన్నే మరిచిపోయిన యువతను చూసాం, వీడియో గేములు వచ్చినప్పుడు వాటికి బానిసై అటు డబ్బు, ఇటు ఆరోగ్యం పాడు చేసుకుంటున్న యువతను చూసాం. ఇప్పుడు స్మార్ట్ఫోన్లతోనే కాపురం పెడుతున్న కుటుంబాల దగ్గర నుండి, వాటితోనే జీవిస్తూ, వాటితోనే నడుస్తూ, వాటితోనే నిద్రించే యువతను చూస్తున్నాం. ఈ పరిణామాలకే సమాజంలో మానవత్వపు విలువలను హరించటానికే దోహద పడుతున్నాయి. ఈ దశాబ్దపు విధ్వంసపు ఆవిష్కరణ ఏదన్నా అంటే అది స్మార్ట్ఫోన్ మాత్రమే. సాంకేతిక సముద్రంలో ఓ రాక్షస తిమింగలంలా అవతరించి రేడియో, కెమెరా, గడియారం, అలారం, టేప్ రికార్డర్ వంటి అనేక చిన్న చిన్న చేపల్ని మింగేసింది. ఇప్పుడిది యువత భవిష్యత్తును కూడా మింగేయటానికి ఎదురు చూస్తోంది. స్మార్ట్ఫోన్లతో ఎక్కువ సమయం గడపటం వల్ల యువతలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మనో ఉల్లాసం వంటి విక్షిస్తూ కేవలం మరబొమ్మల్లా ప్రవర్తిస్తున్నారు. వీటిని ఎలా ఉపయోగించుకోవాలో తెలియక యువత ఇందులో లభ్యమౌతున్న ఫేస్బుక్, వాట్సప్, యూట్యూబ్లలో చూడకూడనివి చూస్తూ, నేర్వకూడనివి నేర్చుకొంటున్నారు

**స్మార్ట్ఫోన్లతో తయారవుతున్న పిరికివాళ్ళు:**

ఈ స్మార్ట్ఫోన్ల వల్ల మనిషి పిరికివాడిగా మారిపోతున్నారు. ఫోన్ చేతిలో లేకుండా ఒక్క గంట కూడా గడపలేకపోతున్నాడు. నిరంతరం ఫోన్లో తనకేమన్నా. కాల్స్ కాని సందేశాలోచ్చినాయోనని తనిఖీ చేసుకోవటమే సరిపోతుంది. ఒక్క క్షణం ఇవి ఆగి ప్రపంచంతో తనకు సంబంధాలు తెగిపోయి వంటరి వాడినైపోయానని ఆందోళన చెందుతున్నాడు. 'ఐడి సార్డర్' గ్రంథ రచయిత 'లార్ రోసన్' ఇటువంటి వారి గురించి చర్చిస్తూ వీరిని వ్యసనపరులనే కన్నా, పూర్తిగా ఈ స్మార్ట్ఫోన్లకు బానిసలుగా అవి వర్ణించవచ్చని






పేర్కొన్నాడు. ఇటువంటి బానిసలకు వేరే ఆలోచనలేమి వుండవు. 24 గంటలూ పరధ్యాన మనస్సుతో స్మార్ట్ఫోన్లలోనే గడుపుతుంటారు. ఇలా గడపటం వల్ల వీరిలో అడ్రినల్ గ్రంథులు, కార్టిసాల్ అనే రసాయనాన్ని అధికంగా శరీరంలో స్రవించటం వల్ల, అనుక్షణం తమ ఫోన్లను తనిఖీ చేస్తూ, తమకు ఎవరినించన్నా సందేశాలు, వ్యాఖ్యానాలు, ఇష్టాలు వంటివి వచ్చినప్పుడు ఎంతో ఉద్వేగానికి లోనౌతారు.

క్రమేణా ఈ ఉద్వేగాలకు అలవాటుపడి, అటువంటి ఉద్వేగాల కోసం మరింతగా ఫోన్లను ఆశ్రయిస్తారు. గుట్కా, సారా వంటి వ్యసనాలు కూడా ఇదే తరహా ఉద్వేగాన్ని, ఆనందానిస్తాయి. ఈ స్మార్ట్ ఫోన్ చేతిలోనే వుండటంతో ప్రతిక్షణం దానికి బానిసగా మిగిలిపోతున్నారు. ఇటీవల ఢిల్లీకి చెందిన పన్నెండో తరగతి విద్యార్థి రెండు రోజుల పాటు గదిలోనుండి బయటకు రాకుండా ఫోన్ తోనే గడపటంతో తల్లిదండ్రులు ఆందోళన చెంది తలుపులు పగలకొట్టాల్సివచ్చింది. కేవలం ఫోన్లను వాడే వారే కాదు ఫోన్ను సైలెంట్లో పెట్టి తమ దగ్గర పెట్టుకునే వారిలో ఈ ఆందోళన మరింత ఎక్కువగా వుంటోందని ఓ అధ్యయనంలో తేలింది. స్మార్ట్ఫోన్లు లేని వారు 'నో మోబోఫోబియా' అనే వ్యాధితో బాధపడుతూ చివరకు ఆత్మహత్యలకు కూడా పాల్పడటానికి వెనుకాడట్లేదు. ఇక సెల్ఫోన్ వున్న వారిలో హైబిపి, మానసిక ఆందోళనలు, తీవ్ర మానసిక కుంగుబాటు, వంటరితనాన్ని కోరుకోవటం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ప్రపంచంలోనే ఫేస్బుక్లు, వాట్సాఫ్, యూట్యూబ్లలో ఎక్కువ గడిపే వారు మన దేశపు యువతే. 70 శాతం స్మార్ట్ఫోన్ కలిగి వున్న భారతీయుల్లో రోజుకు 200 నిమిషాలు వీటితోనే గడుపుతున్నారు. అదే అమెరికాలో కేవలం 50 శాతం మందే వీటితో గడుపుతున్నారు. అయితే ఇక భారతీయ యువతకు అమెరికాలోని యువతకు ఒక స్పష్టమైన తేడా వుంది. మనదేశంలో స్మార్ట్ఫోన్లను వాడుతున్న యువతలో 30 శాతం మంది వినోదం కోసం, కాలక్షేపం కోసం వీటిని వినియోగిస్తూ తమ కాలాన్ని వృధా చేస్తున్నారు. కాని అమెరికాలో ఇటువంటి వారు కేవలం 18 శాతం మందే యూట్యూబ్ను వినియోగిస్తుంటే మన దేశంలో 47 శాతం మంది వినియోగిస్తున్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాలపై నియంత్రణ:

అంతేందుకు ఈ స్మార్ట్ఫోన్లు, వాట్సప్లు, ఫేస్బుక్లను అభివృద్ధి చేసి జనం నెత్తిన రుద్దుతున్న సాంకేతిక దిగ్గజాలు వీటికి చాలా దూరంగా వుంటారంటే ఆశ్చర్యం కలగక మానదు. బిల్ గేట్స్, మైక్రోసాఫ్ట్ అధినేత ఖాళీ సమయాల్లో పుస్తకాలు చదువుతూ గడుపుతారు తప్ప, స్మార్ట్ఫోన్ వంక కూడా చూడదు. బిల్ గేట్స్ పిల్లలకు ఇంట్లో సాధారణ కంప్యూటర్ సదుపాయం కల్పించారు కాని, స్మార్ట్ఫోన్లను మాత్రం కొనివ్వలేదు. ఫేస్బుక్ నిర్మాత జూకర్ బర్గ్ తన గారాల కూతుర్ని ఆరు బయట ఆటలకు తీసుకెళ్తాడు. కానీ మెసెంజర్ కిడ్స్ని మాత్రం ముట్టనివ్వడు. స్టీవ్ జాబ్స్ తన పిల్లల్ని ఇంటి దగ్గర ఎటువంటి సాంకేతిక పరికరాలు వినియోగించటానికి అవకాశం లేకుండా చేశాడు.

సాంకేతిక పరికరాల ద్వారా ధనవంతులవుదామని ఎవరైతే చూస్తారో, వారు వారి కుటుంబాలను అదే సాంకేతిక పరికరాల ద్వారా రక్షించుకోవాల్సిన అవసరం ఎక్కువగా వుంటుంది. ఇప్పటికే అమెరికాలోని చాలా పాఠశాలల్లో ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగాన్ని నిషేధించారు. కాని మనదేశంలో ఇటువంటి చర్యలు తీసుకున్న పాఠశాలలు





కానరావు.

ఇప్పుడిప్పుడే సాంకేతిక దిగ్గజాలు కూడా తాము కనుగొన్న ఆవిష్కరణల వల్ల సమాజం ఎంత నష్టపోతుందో అర్థం చేసుకుని దిద్దుబాటు చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఆపిల్ సంస్థ ఇప్పటికే తన కంపెనీ పరికరాల వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయే అధ్యయనం చేయటం మొదలెట్టింది. ఆండ్రాయిడ్ సంస్థ ఇప్పుడు కొత్తగా నిర్ణీత సమయానికి మించి ఏ యాప్ను వినియోగించినా దానంతటందే 'లాక్ అయ్యే విధానాన్ని రూపకల్పన చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లో ఎలా మసులుకోవాలో తెలియచేస్తే పాఠ్యాంశాలు చూడాలి. కనీసం 12వ తరగతి వరకు పాఠశాలల్లో, కళాశాలల్లో వీటి వినియోగాన్ని నిరోధిస్తూ ప్రభుత్వాలు చట్టాలు చేయ్యాలి. ఇటువంటి కఠిన చర్యలు చేపడ్తా తప్ప ఇప్పటికే స్మార్ట్‌ఫోన్ల వలలో పడి బానిసలుగా బతుకుతున్న వారిని మేల్కొల్పలేము.

★★★

# వైరల్



## గుర్తింపుకోసం తంటాలు

ప్రేమికులు బైకులపై విహరిస్తూ స్టంట్స్ చేస్తున్న దృశ్యాలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఢిల్లీ వీధుల్లో ఓ జంట స్పైడర్ మ్యాన్, స్పైడర్ ఉమెన్ డ్రెస్‌లు ధరించి బైక్ షికారుకు వెళ్లింది. నజాఫ్‌గడ్‌కు చెందిన ఆదిత్య వర్మతో పాటు ఓ యువతితో కలిసి స్పైడర్ మ్యాన్ నజాఫ్ గఢ్ పార్ట్-5 పేరుతో సోషల్ మీడియాలో పోస్ట్ చేసేందుకు బైక్ రైడింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. అలాగే, కొత్తగా ఉండాలని స్పైడర్ మ్యాన్, స్పైడర్ ఉమెన్‌లా డ్రెస్ వేసుకొని బైక్‌పై ఢిల్లీ వీధుల్లో షికారు కొట్టారు. సెల్ఫీలు, వీడియోలు తీస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి. ఈ వీడియోలు వాయువ్య ఢిల్లీలోని ద్వారాక ట్రాఫిక్ పోలీసుల దృష్టికి వచ్చాయి. జంటను అదుపులోకి తీసుకున్నారు.ఎంవీఐ యాక్ట్ కింద జరిమానా విధించి వదిలేశారు. నంబర్ ప్లేట్‌లేని బైక్ నడపడంతో పాటు హెల్మెట్ ధరించకపోవడంతో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి చలాన్లు జారీ చేశారు. అయితే, ఆదిత్య వర్మకు ఇలాంటివి కొత్తవేమీ కాదు. ఇండియన్ స్పైడీ పేరుతో వీడియోలు చేస్తూ వచ్చాడు. స్పైడీ బ్యాడ్మింటన్, ట్రాక్టర్ నడుపుతూ, ట్రెండింగ్ సాంగ్స్ డాన్స్ చేస్తూ వస్తున్నాడు. కాలేజీ వేడుకల్లో జరిగే స్పాట్ ప్రదర్శనలు సైతం ఇస్తూ వస్తుంటాడు.




## సాహితి సామ్రాట్ కవితల పోటీ



మొదటి బహుమతి పొందిన కవిత

# ఉపిరి నింపుదాం..

కొత్త ప్రియాంక (భానుప్రియ)

నీలి మేఘాలు నిశిధి వర్ణాన్ని నింపుకొని నిర్జీవమై నడయాడే..
స్వచ్ఛమైన పవనవీచికలు కాలుష్యపు కోరల్లో చిక్కి హాలాహలాన్ని పులుముకోనే...
అమృతజలపు ఉనికిని చిదిమేస్తూ కలుషితపు కౌగిలిలో విగతజీవులుగా విలపిస్తూ...
నిత్యం ధూమపానం చేసే ఊబిలో చిక్కుకొని ఛిద్రమౌతు...
తరువుల,చెరువుల జాడకు సమాది కడుతూ...
నకిలీలా మాయాజాలంలో పావులమౌతు గరలాన్ని ఉదరంలో నింపుకుంటూ...
మసకబరుతున్న ప్రకృతి తో మమేకమౌతు...
వాహనాల వాయు కాలుష్యము ఓజోన్ పొరకు చేసిన గాయం తెలిపే.
.. వాహనాల వాడకం అనివార్య పరిస్థితులలో తప్ప వాడకం తగ్గించమని...
ప్రతాప భానుడి ఉగ్రరూపం తెలిపే పచ్చదనపు వృక్షాల మనుగడకు ఊపిరి పొయ్యమని...
ముంచుకొస్తున్న ఉపద్రవాలను విచక్షణతో పసిగట్టి...
ఊపిరిని చిదిమేస్తున్న విషవలయం నుంచి రక్షణకై నాంది అవ్వాలి మన అడుగులు...
స్వచ్ఛమైన,అచ్చమైన,కల్తి లేని ప్రకృతికై భావితరాలకు వేద్దాం పునాదులు....



నెట్టింటి రామాయణం

# 'టీ'కా తాత్పర్యం

ఈ. సాయి అలేఖ్య





మంచినీటి తర్వాత... ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది తాగుతున్నది టీ నే. పేదవాడి దగ్గర నుండి పెద్దోడి దాక సాయంత్రం నాలుగు కాగానే గొంతులో నాలుగు టీ చుక్కలు పడక పోతే ప్రాణం విల విల లాడిపోతింది. నేడు ప్రతి ఒక్కరి జీవితంలో చాయ్ (టీ) ఓ భాగమైపోయింది. నిద్ర లేవగానే ఓ కప్పు చాయ్ కడుపులో పడితే గాని ఏ పని చేయలేం. కొందరికైతే సుప్రభాత వేళ మాత్రమే కాదు.. పవళింపు సేవకు ముందూ టీ సేవనం తప్పనిసరి. ఇంట్లో ఉన్నా, ఆఫీసుకు వెళ్లినా ఓ కప్పు చాయ్ కావాల్సిందే. దోస్తులు కలిసినా.. అతిథి వచ్చినా తేనీటి విందు తప్పనిసరి. రోడ్డు పక్కన ఉండే టీ కొట్టులు, టీ స్టాళ్లలో ఒక కప్పు టీ కోసం బారులు తీరుతుంటారు

మనిషి జీవితంతో ఇంతలా ముడిపడిన ఈ ఏకాక్షరికి మన పురాణాల్లో చోటు దక్కకపోవడం వాఙ్మయకారుల తప్పిదమే అంటారు చాయ్ ప్రియులు. ఆ పుణ్య పురుషులు ఈ ఉష్ణోదకం రుచి మరిగి ఉంటే క్షీరసాగర మథనం కాస్తా తేనీటి సాగర మథనమయ్యేదని వాళ్ల విశ్వాసం. అంతెందుకు ఆనాడు పూటకూళ్లమ్మో, మధురవాణో, బుచ్చమ్మొదినో.. ఇంత టీ పెట్టిస్తే, ద గ్రేట్ గిరీశం చుట్టపై పద్యం చుట్టేసి.. తేనీటిపై తేటగీతి శతకాన్ని ఆశువుగా వదిలేవాడు అనడంలో కించిత్ సందేహం లేదు. అదీ మరి టీ మహిమ భారత ప్రధాని మోదీ నిర్వహించే కార్యక్రమానికి 'చాయ్ పే చర్చ' అనే పేరు పెట్టారంటే టీ ఎంతలా మన సమాజంలో స్థానం సంపాదించిందో అర్థం చేసుకోవచ్చు. .

తేయాకు పుట్టుక వెనుక కూడా టీ పరిమళమంత గొప్ప కథలు పుట్టెడు ఉన్నాయి. బుద్ధుడి కనురెప్పల వెంట్రుకల నుంచి టీ మొక్క ఆవిర్భవించిందని కొందరి వాదన. వీటికి భిన్నంగా మరో కథ చైనా జానపదుల్లో వినిపిస్తుంది. 'దయ' దేవత కరుణతో తేయాకు మొక్కలు పుట్టాయని వాళ్లు బలంగా చెబుతారు. ఈ కథ చైనాలో బోధిసత్వుడి మూలాలను తెలియజేస్తుంది. ఈ గాథకు ఆయన్ను ప్రత్యక్షసాక్షిగా విశ్వసిస్తారు.. చైనాలో ఒకానొక ప్రాంతంలో బోధిసత్వుడి కంచు విగ్రహం ప్రతిష్ఠించి ఉన్న పురాతన ఆలయం ఉండేదట. ఓ నిరుపేద రైతు రోజూ వచ్చి ఆ గుడిని శుభ్రం చేస్తుండేవాడు. అయితే ఒకరోజు ఆకస్మికంగా బోధిసత్వుడి విగ్రహం





# నెట్టింటి రామాయణం




కదిలిందట. దాన్ని చూడగానే రైతు మోకరిల్లి కండ్లు మూసుకోగా.. దయా దేవి లోగొంతుకతో 'ఈ గుడి వెలుపల నీ భవిష్యత్తుకు తాళం చెవి ఉంది. దాన్ని జాగ్రత్తగా కాపాడుకో' అని చెప్పిందట. దిగ్భ్రాంతి నుంచి తేరుకున్న రైతు గుడి బయట వెతకగా ఓ ఎండిపోయిన పొద కనిపించిందట. దానికి పాదుతీసి, రోజూ నీళ్లు పోస్తూ జాగ్రత్తగా సంరక్షించాడు ఆ రైతు. కొన్నాళ్లకు ఆ పొద చివుళ్లు వేసింది. పచ్చగా కళకళలాడింది. ఆ ఆకులు సేకరించి పానీయంగా తాగితే ఎక్కడ లేని ఉత్సాహం వచ్చిందట. ఆ చెట్టు నుంచే చైనాలో తేయాకు మొక్కలు అంతటా విస్తరించాయని కొందరి నమ్మకం. అలా బోధిసత్వుడి ఆలయ ఆవరణలో తేయాకు ఉనికిలోకి వచ్చింది. ఆ దయ గల దేవత సెలవిచ్చినట్టు కొన్ని పరిస్థితుల్లో ఏమీ పాలుపోకుండా బుర్ర బద్దలవుతున్న వేళ.. చిక్కటి టీ తాగితే చాలు! తేనీటి తాళం చెవి ఆలోచనల గవాక్షం తెరిచి.. మస్తిష్కాన్ని తట్టిలేపుతుంది.

సరే ఈ కథను మీరు నమ్మినా నమ్మక పోయినా , టీని మొదటిసారిగా క్రీస్తుపూరం 2737లో చైనా చక్రవర్తి షెన్ నంగ్ కనిపెట్టారు. ఆయన తాగే వేడి నీటి గిన్నెలో ఓ తేయాకు అనుకోకుండా పడింది. దాని నుంచీ వచ్చిన టేస్ట్ ఆయనకు నచ్చడంతో... టీ పుట్టుకొచ్చింది.బౌద్ధ సన్యాసుల ద్వారా చైనా నుండి జపాన్ కి చేరి అక్కడ కుడా బాగా ప్రాచుర్యం పొందింది . శతాబ్దాలుగా టీని ఔషధంగా వాడేవారు. టీని రెగ్యులర్‌గా రోజువారీ తాగేందుకు 3వేల సంవత్సరాలు పట్టింది.అక్కడనుంచి బ్రిటన్ కు అక్కడినుంచి మనదేశానికి వలస వచ్చింది టీ . పరదేశీ పానీయంగా మన దేశానికి వచ్చిన తేనీరు.. స్వదేశంలో అతిథి మర్యాదలో అగ్రతాంబూలం అందుకుంది. ఏకంగా జాతీయ పానీయంగానూ స్థిరపడింది. జనంలో అత్యంత ఆదరణ ఉండడంతో టీని జాతీయ పానీయంగా గుర్తించారు.

మన దేశం లో పండించిన తేయాకు నాణ్యమైనది కావటం తో బ్రిటష్ వాళ్ళు ఇక్కడ పండిన తేయాకును విదేశాలకు ఎగుమతులు చేసేవాళ్ళు . 1900ల ప్రారంభంలో బ్రిటిష్ సామ్రాజ్యం, చాలా వరకు టీ వర్తకాన్ని నియంత్రించింది, ఐరోపాయేతరులను టీ వ్యాపారం చేయకుండా పరిమితం చేసింది ఇప్పుడు గంజాయిని స్మగ్లింగ్ చేసినట్లు అప్పట్లో తేయాకును స్మగ్లింగ్ చేసేవాళ్ళు . ఇరాన్ దౌత్యవేత్త కాషెఫ్ అల్ సల్తానేహ్ భారతదేశాన్ని సందర్శించినప్పుడు తేయాకును తనతో ఇరాన్ తీసుకు వెళ్లి అక్కడ పండించటం మొదలుపెతాడు. అక్కడ నుండి మళ్ళీ మనదేశాని ఇరాన్ చాయ్ రూపంలో అడుగు బెట్టింది .

తేనేటి లో బ్లాక్ టీ , గ్రీన్ టీ , వైట్ టీ , ఉలూంగ్ టీ ,..ఇలా చాలా రకాలు ఉన్నా .ఇక ప్రాంతాన్ని బట్టి రకరకాల టీలు కుడా అనేదుబాటులోకివచ్చాయి . మన తెలుగు రాష్ట్రాల్లో అల్లం టీ ,లెమన్ టీ,బెల్లం టీ,మసాలా టీ  వంటివి పెరుమొస్తే ,హైదరాబాద్ లో మాత్రం  ఇరాని



# నెట్టింటి రామాయణం

టీ రాజ్యం ఏలుతోంది. ఎన్నో వెరైటీల ఛాయ్‌లను మనం రుచి చుస్తుంటే లేటెస్ట్‌గా బిర్యానీ ఛాయ్ టీ ప్రియులను టెంప్ట్ చేస్తోంది. బిర్యానీ టేస్ట్ ఈ ఛాయ్‌లో లేకున్నా ఇందులో బిర్యానీలో ఉండే వివిధ పదార్థాలతో కూడిన లేయర్స్ ఇందులోనూ ఉండటంతో దీనికి బిర్యానీ ఛాయ్ అనే పేరు వచ్చింది. క్లాసిక్ మసాలా ఛాయ్‌లో ఉండే ఫ్లేవర్స్ బిర్యానీ ఛాయ్‌లో కూడా ఎక్స్పెక్ట్ చేయవచ్చు.

ఏ ఉద్యోగం దొరక్క పోతే , నగరంలో ఏదో ఒక మూలా టీ స్టాల్ తెరిస్తే జీవితం వెళ్ళమారి పోతుంది అనుకుంటోంది నేటి యువత. అల అనుకున్నాడో లేదో , బి .టెక్ చేసిన శరత్ హైదరాబాద్‌లో బీటెక్ చాయ్ వాలా పేరుతో సరికొత్త టీ స్టాల్‌ను ప్రారంభించాడు. బీహార్‌కు చెందిన ప్రియాంక గుప్తా గ్రాడ్యుయేషన్ తర్వాత ప్రభుత్వ ఉద్యోగం రాకపోవడంతో టీ వ్యాపారం ప్రారంభించింది. ప్రియాంక గుప్తా కేవలం 3 సంవత్సరాలలో 7 నుండి 8 టీ కౌంటర్లను ప్రారంభించింది. నేడు దాని ద్వారా లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు.

మధ్యప్రదేశ్లో బీకామ్ పూర్తి చేసిన ప్రఫుల్ బిల్లోర్' ఎంబీఏ చేయాలని ఎన్నో కలలు కన్నాడు. కానీ మంచి ర్యాంక్ రాకపోవడంతో ఉపాధికోసం అంట్లు తోమే పనిలో చేరాడు. సొంతంగా ఏదైనా వ్యాపారం చేయాలనే పట్టుదల అతణ్ణి నిద్ర పోనీయలేదు. అంతే... తాను ఎంబీఏ చేయాలనుకున్న క్యాంపస్ పక్కనే టీ స్టాల్ ప్రారంభించి





అంచలంచెలుగా ఎదుగుతూ కోట్ల బిజినెస్సు సాధించాడు. తనలాంటివారికి ఎంతోమంది స్ఫూర్తిగా నిలిచాడు. అలా చిన్న టీ స్టాల్ తో ప్రారంభమైన ప్రఫుల్ దేశవ్యాప్తంగా ఎంబీయే చాయ్ వాలా' పేరుతో పాపులర్ అయ్యాడు. ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఇప్పుడు కోట్లలో టర్నోవర్ సాధిస్తున్నాడు. అంతేకాదు ఎంబీఏ చాయ్వాలా అకాడమీని ప్రారంభించి ఆంట్రప్రెన్యూర్షిప్లో స్పెషల్ కోర్స్ అందిస్తూ.. పెద్ద పెద్ద కాలేజీల్లో స్టూడెంట్స్కి సైతం క్లాసులు కూడా చెబుతున్నాడు. ఎంబీఏ చాయ్‌వాలా ఫ్రాంచైజీని విక్రయించడం ద్వారా రూ.24 కోట్ల సంపదను ఆర్జించాడు. ఇటీవల బిల్ గేట్స్‌కి టీ అందించిన డాలీ అకా సునీల్ పాండే తన ప్రత్యేకమైన స్టైల్‌తో సోషల్ మీడియాలో ఎప్పుడూ వార్తల్లో ఉంటాడు. నేడు లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు.

ఇప్పటి వరకు మిలటరీ భోజన హోటల్ అనే పేరు మాత్రమే విన్నాం. కాని కొత్తగా కరీంనగర్





# నెట్టింటి రామాయణం

టౌన్‌లో ఆర్మీ చాయ్ అనే కొత్త టీ సెంటర్ అందర్ని ఆకర్షిస్తోంది. ఆర్మీ చాయ్ వాలాపేరుతో జిల్లాకు చెందిన గౌతమ్ రెడ్డి అనే ఓ ఆర్మీ ఉద్యోగి ఉద్యోగానికి లాంగ్ లీవ్ పెట్టి చాయ్ బార్ ఓపెన్ చేశాడు. వెరైటీ ఫ్లేవర్స్‌తో టీ, కాఫీలు ఇక్కడ అమ్ముతూ ఒకటికి రెండు షాపులు పెట్టాడు. అక్కడ దాక ఎందుకండీ , చక్కగా టీ పెట్టె చాయ్ మాస్టర్లకు ఎంత గిరాకీ ఉందొ తెలుసా ,నెలకు 20 వేల  నుండి 30 వేల వరకు జీతం ఇస్తామన్న దొరకట్లేదు , సాఫ్ట్వేర్ ఇంజనీరుకి వచ్చేది ఇంతకంటే తక్కువే కాదా?

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద టీ ఉత్పత్తి చేసే దేశం. అయితే, ఇతర దేశాలతో పోలిస్తే దాదాపు 70 శాతం టీని భారతదేశంలోనే వినియోగిస్తున్నారనేది వేరే విషయం. మన దేశం లో పండే టీ కేప్రపంచం లో ఎక్కువ గిరాకి ఉంది .అసోంలోని మనోహరి గోల్డ్ టీ అనే అరుదైన టీ కిలో రూ.లక్ష పలికి రికార్డు సృష్టించింది . మనోహరి గోల్డ్ చాలా ప్రత్యేకమైన టీ. 2020లో గౌహతి టీ వేలం కేంద్రంలో కిలో రూ. 75,000 చొప్పున పలికింది. ఇంతకు ముందు 2018లో, మనోహరి గోల్డ్ టీ చరిత్రలో మొదటిసారిగా కిలో రూ. 39,001 పలికింది. 2019 సంవత్సరంలో అన్ని రికార్డులను బద్దలు కొట్టి కిలోగ్రాము రూ.50,000 పలికింది.











మన దగ్గర ఖరీదైన టీ పొడే కాదు ,మన దగ్గర రూ.1000 టీ కూడా ఉంది. అది మన హైదరాబాద్ లోనే రూ.1000 లకు టీ అమ్ముతున్నారు. పట్నంలో రెండు చోట్ల మాత్రమే ఈ టీని అమ్ముతున్నారు. ఈ వెయ్యి రూపాయల చాయ్ కేఫ్ నిలోఫర్ బ్రాంచుల్లో లభిస్తోంది. ఈ టీ తాగాలనుకున్న వారు సిటీలోని బంజారాహిల్స్, హిమాయత్‌నగర్ లోని కేఫ్ నిలోఫర్ వెళ్లాల్సిందే. ఇంతా ఎక్కువ ధరలో టీ తాగుతారా అంటే.. తాగేవారు ఉన్నారు. విషయమేమిటంటే ఈ టీని పాలు పోయకుండా తయారు చేస్తారట. ఆ కప్పు చానికి అంత ధరకి కారణం.. ఆ టీ తయారీకి వాడే టీ పౌడర్ ధర కిలో రూ.75 వేలు ఉంది కాబట్టి. ఇందులో ప్రత్యేకతలు.. ఈ ఛాయ్ పాలు ఉండవు. దీన్ని తయారీ విధానం వేరుగా ఉంటుంది. ఈ చాయ్ మాలీ

వాసనతో అద్భుతంగా ఉంటుంది. ఈ టీ ని గోల్డెన్ టిప్స్ బ్లాక్ టీ అంటారు. మేము ఆ పొదరిని అస్సాంలోని మైజన్లో నిర్వహించిన వేలంలో కొనుగోలు చేస్తారు .కేవలం 1.5 కిలోలు మాత్రమే అందుబాటులో ఉంది. అయితే, క్లైఫ్ ఈ టీ రకాన్ని అందించడం ఇదే మొదటిసారి కాదు. గత రెండేళ్లుగా సేవలందిస్తోంది. అసోంలోని మైజున్ గోల్డెన్ టిప్స్, మాల్టీ వాసనకు ప్రసిద్ధి, దేశంలో అత్యంత ఖరీదైన టీ రకాల్లో ఇది ఒకటి. 2019 లో, ఇది గౌహతి టీ వేలం కేంద్రంలో కిలో రూ.70,000 కి విక్రయించి రికార్డు కూడా సృష్టించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో, కోల్కతాలో ఒక టీ విక్రత కూడా ఒక్కో కప్పుకు రూ. 1,000 చొప్పున టీ అమ్మడం ప్రారంభించాడు. ఈ రకం టీ దేశంలోనే అత్యంత ఖరీదైన ఛాయగా కూడా పిలుస్తారు. ప్రస్తుతం ఈ స్పెషల్ టీ మా బంజారాహిల్స్ అవుట్ లెట్లో మాత్రమే లభిస్తుందని ఆయన అన్నారు.

భారతదేశంలో టీ ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించిన చాయ్ వాలాలు కూడా ఉన్నారు. టీ వ్యాపారంలో లక్షలాది రూపాయలు సంపాదించిన కొంతమంది వ్యక్తుల గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోవాల్సిందే. అటువంటి వాళ్ళలో అములీక్ బిజ్రాల్, చాయ్ పాయింట్ వ్యవస్థాపకుడు, CEO. హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు. 2010లో ప్రారంభించిన చాయ్ పాయింట్ ఈరోజు 150కి పైగా అవుట్‌లెట్‌లను కలిగి ఉంది 150 కోట్లకు పైగా ఆదాయాన్ని ఆర్జించింది.





2017లో రాజమహేంద్రవరంలో హైటెక్ హంగులతో 'టీ టైమ్' పేరిట బడ్డీని ప్రారంభించిన తంగళ్ల ఉదయ్ శ్రీనివాస్ (బాలు) దానికి బ్రాండింగ్ చేశారు. అదే పేరుతో దేశవ్యాప్తంగా ఫ్రాంచైజీలు ఏర్పాటు చేస్తూ వచ్చాడు. తాజాగా వారణాసిలో ప్రారంభించిన ఫ్రాంచైజీతో దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో 1,500 'టీ టైమ్' ఔట్లెట్లను ఏర్పాటు చేశారు. వీటిద్వారా 25 వేల మందికి బాలు ఉపాధి చూపుతున్నాడు. మొదట్లో రూ.10 వేలతో ప్రారంభించిన 'టి టైమ్' బ్రాండ్ ఐదేళ్లలో రూ. 10 కోట్ల టర్నోవర్తో నడుస్తోంది. రాష్ట్రంలో ఇచ్ఛాపురం నుంచి తడ వరకు జాతీయ రహదారి వెంబడి పలుచోట టీ టమ్ అవుట్లెట్లో కనిపైసాయి. ఇప్పుడు ఎదే బాటలో చాలామంది టీ ఫ్రాన్చైజే వ్యాపారం మొదలుపెట్టారు ,టీ పాయింట్ , టీ హౌస్ వంటివి అక్కడక్కడ మనకి కనిపిస్తుంటాయి .

రాజకీయాల్లో కుడా టీ తన వంతు పాత్ర పోషిస్తుంది .మన ప్రధాని మోడీ తన ఎన్నికల ప్రచారంలో తనొక చాయ్ వాళ అని చెప్పుకుంటూ ఉంటారు నరేంద్ర మోదీ తన తండ్రి ఏర్పాటు టీ స్టాల్‌లో ఆయనకు సహాయపడుతూ.. ఆ తర్వాత సొంతంగా టీ స్టాల్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ వీరాభిమాని ఒకరు వినూత్నంగా ఆలోచించి వరంగల్‌లోని కాజీపేటలో రాహుల్ గాంధీ ఫ్యామిలీ టీ పాయింట్ ఏర్పాటు చేయగా సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ స్టాల్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దీనికి కారణం ఓ ఫ్లెక్సీ. సదరు ఫ్లెక్సీలో 'టీ తాగితే మైండ్ ఫ్రెష్ అవుతుంది.. రాహుల్



# నెట్టింటి రామాయణం



గాంధీ గెలిస్తే దేశం ఫ్రెష్ అవుతుంది' అని ట్యాగ్ లైన్ రాసి ఉంది.

రాజకీయాలే కాదండోయ్ టీ ద్వారా సమజా సవ్వ కూడా చేయొచ్చు అని నిరూపించాడు కటక్‌లో స్థిరపడిన దేవరపల్లి ప్రకాశ్ రావు ఎంపికయ్యారు. ఒడిశాలోని కటక్‌లో టీ స్టాల్ నడుపుతూ సాధారణ జీవనం సాగించే ఆయన.. సేవాగుణంలో మాత్రం ఆయనకు ఆయనే సాటిగా నిలిచారు. ప్రకాశం జిల్లా పర్చూరు మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన ప్రకాశ్ రావు పూర్వీకులు ఒడిశాలోని కటక్‌లోని బక్సీ బజార్ ప్రాంతంలో స్థిరపడ్డారు. ఈ క్రమంలో ప్రకాశరావు టీస్టాల్ నే జీవనాధారంగా చేసుకున్నారు. బక్సీ బజార్ లో ఉండేవాళ్లంతా పేదలే. అక్కడ పిల్లలు చదువకోవడానికి కనీసం స్కూల్ కూడా లేదు. దీంతో ప్రకాశరావు తన ఇంటినే స్కూల్‌గా మార్చేశారు. రోజూ టీ..రొట్టెలు అమ్మగా వచ్చిన చిన్నపాటి ఆదాయంలో సంగం ఆదాయంతోనే ప్రకాశరావు కుటుంబ జీవిస్తోంది. మిగతా సగాన్ని పేద పిల్లకు పుస్తకాల కొనటం..వారి భోజనానికే వినియోగిస్తున్నారు. ప్రభుత్వం నుంచి సాయం నిలిచిపోయినా.. తన కుటుంబ ఖర్చులను తగ్గించుకొని మరీ ప్రకాశ్ రావు పిల్లలను చదివిస్తున్నారు.

టీ పేరు చెప్పి మీ అందరికి తలనొప్పి తెప్పిస్తున్నానేమో కదా ? సరే నండి నాకు ఓ టీ తాగాలనిపిస్తోంది , మరి ఉంటా ,మీరు కుడా టీ తాగటం మర్చిపోకండి .కాని టీ తో పాటు నాలుగు మసాల బజ్జీలు కూడా ఉంటె బాగుంటుంది కదా .అయితే వచ్చే నెల దాక ఆగండి , బజ్జిల కథ కమామీషు గురించి తెలుసుకుందాం .

★★★★





## ఒకే కార్టూన్ 3 నవ్వులు

# నవ్వండి ప్లీజ్ !





















# మహానంది

మన పూర్వీకుల కాలంలో నిర్మించిన ఆలయాల్లో ఎన్నో అందాలు, అద్భుతాలు, రహస్యాలు దాగి ఉన్నాయి. వాటిలో మనం కొన్ని విషయాలను మాత్రమే తెలుసుకున్నాం. అయితే మనకు తెలియని మిస్టరీలు చాలానే ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రాలలో ఒకటైన అతి పురాతన దేవాలయం మహానంది పుణ్యక్షేత్రం. మహానంది భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా, నంద్యాల సమీపంలోని నల్లమల కొండలకు తూర్పున ఉన్న గ్రామం. దాని చుట్టూ అడవులు ఉన్నాయి. మహానందికి 15 కిలోమీటర్ల పరిధిలో నవ నందులుగా పిలువబడే తొమ్మిది నంది పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. నవ నందిలలో మహానంది ఒకటి. దాదాపుగా 1500 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ఆలయానికి చాణక్య మహారాజులు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఇక్కడి వాస్తు శిల్పాల ద్వారా స్థల పురాణం తెలుపుతుంది. సాక్షాత్తు ఆ పరమేశ్వరుడు నందిశ్వర రూపంలో ఇష్ట కామేశ్వరి సహిత నందీశ్వర స్వామిగా ఇక్కడ స్వామివారు భక్తులకు దర్శనమిస్తుంటారు.



కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారుగా కొలిచే ఈ ఆలయంలో ఎన్నో అంతు చిక్కని రహస్యాలు నేటికి అందరిని చ్చర్యపరుస్తుంటాయి.

అంతే కాదు ఈ క్షేత్రంలో సైన్స్ కి కూడా అంతు చిక్కని రహస్యం నేటికీ అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. అందులో ముఖ్యమైనది ఈ క్షేత్రంలో పారె రుద్రగుండం కోనేరు. సాధారణంగా మనం దేవలయాలకో, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్తే చాలా చిన్నపాటి చెరువులాగా ఉండే కోనేరు చూసి ఉంటాం.. అక్కడే స్నానాలు ఆచరించి తర్వాత స్వామివారి దర్శనానికి వెళ్తుంటాం. అలా చేయటం ద్వారా మన పాప పరిహారాలు పోతాయని నమ్మకం... అయితే ఆ నీరు ఎంత వరకు మంచిదో గమనించం... కానీ ఓ పుణ్యక్షేత్రంలో మాత్రం నిత్యం నీళ్లు ప్రవహిస్తుంటాయి. ఆ పుష్కరిణిలో తేటగా నీళ్లు ఉండటమే గాక.. చర్మరోగాలు పోతాయంటా.. అంతే కాదు.. ఏడాది పొడవునానీరు ఇంకిపోకుండా ఉంటాయి. కాలానుగుణంగా చలికాలంలో వెచ్చగాను.. వర్షకాలంలో మలినాలు లేకుండా.. ఎండాకాలంలో చల్లగా ఉంటాయని అక్కడి భక్తులు చెబుతున్నారు.

ఈ ప్రదేశంలోని ఆసక్తికరమైన అంశం ఆలయం లోపల ఉన్న కోనేరు (చెరువు). సాధారణంగా ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు జిల్లా కరువు పీడిత జిల్లా. ఇక్కడ నీటి కొరత సర్వసాధారణం.



కానీ ఏ సీజన్‌లో ఉన్నా, ఈ చెరువులో నీటి ప్రవాహం ఎప్పుడూ ఒకే ప్రవాహంతో ఉంటుంది మరియు చెరువు నీటి మట్టం ప్రతిరోజూ ఒకే విధంగా ఉంటుంది. ఆలయ ప్రాంగణం లోపల, అంతరగర్భాలయం (ప్రధాన ఆలయం) సమీపంలో ఒక ప్రధాన చెరువు (కోనేరు) మరియు ప్రధాన ఆలయం వెలుపల నిర్మించిన రెండు చెరువులు ఉన్నాయి.

ఆలయం లోపల ఉన్నటువంటి ఈ రుద్రగుండెం కోనేరు లోని నీళ్ల ఎక్కడి నుంచి వస్తాయో ఇప్పటికి ఎంతోమంది శాస్త్రవేత్తలకు కూడా అంతు చిక్కని రహస్యం గానే మిగిలింది. ఆలయం వెనుక భాగంలో ఉన్నటువంటి దట్టమైన నల్లమల్ల అడవిలో నుంచి నీరు ఆలయ గర్భగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కింద భాగం నుండి ఆలయంలోని గర్భలయం ఎదురుగ ఉన్న బ్రాహ్మగుండం కోనేరులోకి ప్రవహిస్తుంది.అక్కడి నుంచి ఆలయం ప్రాంగణంలోని చిన్న కోనేరులైన బ్రహ్మ, విష్ణు గుండం కోనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంట పొలాలకు ఈ నీరు ప్రవహించడం విశేషం. ప్రస్తుతం ఈ నీరు ఎక్కడి నుంచి ప్రవహిస్తుంది అనే అంశంపై అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రవేతలు పరిశోధనలు మొదలుపెట్టారు.ఈ కోనేరు నీళ్లకు ఉండే మరో ప్రత్యేకత ఏంటి అంటే కొన్ని వందల దశబ్దాల కాలం నుంచి ప్రవహిస్తున్న ఈ నీరు నేటికీ అంతే స్థాయిలో ప్రవహిస్తుంది. జిల్లాలో ఎలాంటి కరువు కబలించినప్పటికి ఈ కోనేరులోని నీటి ప్రవాహం మాత్రం ఎప్పటిలాగే ఒకే లెవల్లో ప్రవహిస్తూ ఉంటుంది.

అంతే కాదు కోనేరు నీళ్లు



ఎంతో స్వచ్ఛమైన కొబ్బరి నీళ్ళ తేటగా ఉండడం మరో విశేషం. ఈ నీటిధారలు ఎక్కడి నుంచి వస్తున్నాయో కూడా తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇప్పటికి ఎవరికి అంతు చిక్కని మిస్ట్రీయే. అందుకే ఈ కోనేరులో స్నానాలు చేసి స్వామిని దర్శించుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.

ప్రధాన చెరువులో నీరు ఎక్కడి నుంచి వస్తుందో ఎవరూ కనుగొనలేని లోతైన రహస్యం. ప్రధాన ఆలయం దిగువ నుంచి నీరు వస్తోందని, ఇంకా అందుకు ఆధారాలు లేవని చెప్పాలి. ప్రతిరోజూ ఎంత మంది భక్తులు స్నానాలు చేసినా నీరు ఎప్పుడూ స్పష్టంగా ఉంటుంది. నీరు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంటుంది. ఈ నీటిలో ఔషధ విలువలున్నాయని, ప్రజలు రోగాల నుంచి బయటపడేందుకు ఆ నీటిని తాగుతారన్నారు. ఈ ప్రధాన చెరువుకు నీటి ప్రవాహం మరియు నీటి ఉష్ణోగ్రత ప్రజలను ఎల్లప్పుడూ ఆశ్చర్యపరుస్తుంది. ఇప్పటికీ నిజం తేలలేదు, కానీ చెరువు యొక్క అందం వర్ణించలేనిది

ప్రారంభ నిర్మాణాన్ని 7వ శతాబ్దంలో బాదామి చాళుక్యులు నిర్మించగా, 10వ మరియు 15వ శతాబ్దాలలో అనేక చేర్పులు జరిగాయి. మధ్య గర్భగుడి మీద గోపురం బాదామి చాళుక్యుల నిర్మాణ శైలిలో నిర్మించబడింది మరియు ఆలయంలోని ఇతర నిర్మాణాలు విజయనగర శైలిలో ఉన్నాయి. పురాణాల ప్రకారం,



నందాస్ అని పిలువబడే స్థానిక రాజులు 10 వ శతాబ్దం CE లో ఇక్కడ పాలించారు మరియు అనేక దేవాలయాలను నిర్మించారు మరియు వారి పితృదేవత అయిన నందిని పూజించారు , అందుకే దీనికి మహానంది అని పేరు వచ్చింది.

నంద్యాల నుండి మహానంది సుమారు 21 కి.మీ. సమీప అంతర్జాతీయ విమానాశ్రయం హైదరాబాద్‌లో ఉంది , ఇది దాదాపు 215 కిలోమీటర్ల దూరంలో ఉంది మరియు సమీప రైల్వే స్టేషన్ నంద్యాలలో ఉంది. నంద్యాల పట్టణం నుండి మహానంది చేరుకోవడానికి 2 మార్గాలు ఉన్నాయి. తిమ్మాపురం మీదుగా ఒక మార్గం మరియు బస్టాండ్ నుండి 17 కి.మీ దూరంలో ఉన్న అతి చిన్న మార్గం. మరొక మార్గం, గిద్దలూరు రోడ్డు మీదుగా మీరు బోయలకుంట్ల క్రాస్ వద్ద ఎడమవైపు మళ్లించవలసి ఉంటుంది మరియు ఇది నంద్యాల నుండి 24 కి.మీ దూరంలో ఉంటుంది.

★★★





# అక్షరధాం

## స్వామి నారాయణ్ దేవాలయం

అక్షరధామ్ భారత  రాజధాని నగరమైన కొత్తఢిల్లీలో, దాదాపు వంద ఎకరాల సువిశాల భూభాగంలో నిర్మితమైన హిందూ దేవాలయాల సముదాయం అక్షరధామ్' అంటే భగవంతుని దివ్య నివాసం. ఇది భక్తి, స్వచ్ఛత మరియు శాంతి యొక్క శాశ్వతమైన ప్రదేశంగా ప్రశంసించబడింది. న్యూఢిల్లీలోని స్వామినారాయణ్ అక్షరధామ్ ఒక మందిరం – భగవంతుని నివాసం, హిందూ ప్రార్థనా మందిరం మరియు భక్తి, అభ్యాసం మరియు సామరస్యానికి అంకితమైన ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక నిలయం . కాలాతీతమైన హిందూ ఆధ్యాత్మిక సందేశాలు, శక్తివంతమైన భక్తి సంప్రదాయాలు మరియు పురాతన వాస్తుశిల్పం అన్నీ దాని కళ మరియు వాస్తుశిల్పాలలో ప్రతిధ్వనించాయి. ఈ మందిరం హిందూమతం యొక్క అవతారాలు, దేవతలు మరియు గొప్ప ఋషులు భగవాన్ స్వామినారాయణ్ (1781–1830)కి వినయపూర్వకమైన నివాళి. అక్షరధామ్ యొక్క ప్రతి అంశం ఆధ్యాత్మికతతో ప్రతిధ్వనిస్తుంది – మందిర్, ప్రదర్శనలు మరియు ఉద్యానవనాలు కూడా.



అక్షరధామ్ మందిర్‌లో రెండు వందలకు పైగా మూర్తులు ఉన్నాయి, అనేక సహస్రాబ్దాలుగా అనేకమంది ఆధ్యాత్మిక ప్రముఖులకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. అక్షరధామ్ యొక్క ఆధ్యాత్మిక ఆవరణ ఏమిటంటే ప్రతి ఆత్మ శక్తివంతంగా దైవికమైనది. మనం కుటుంబానికి, మన పొరుగు దేశానికి లేదా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని జీవులకు సేవ చేస్తున్నా, ప్రతి సేవ దైవత్వం వైపు వెళ్లడానికి సహాయపడుతుంది. ప్రతి ప్రార్థన తనను తాను మెరుగుపరచుకోవడానికి మరియు దేవునికి దగ్గరగా వెళ్లడానికి పిలుపు.

అక్షరధామ్ సందర్శన ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన అనుభవం. ప్రార్థన యొక్క శక్తిని గ్రహించడంలో, అహింస యొక్క బలాన్ని అనుభవించడంలో, హిందూ మతం యొక్క ప్రాచీన సూత్రాల సార్వత్రిక స్వభావం గురించి తెలుసుకోవడంలో లేదా భూమిపై భగవంతుని నివాస సౌందర్యాన్ని మెచ్చుకోవడంలో -- ప్రతి మూలకానికి ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది. రాజస్తాన్ లోని పింద్వారా, సికంద్రా పట్టణాల నుంచి సేకరించిబడిన వేలాది టన్నుల కెంపువన్నె ఇసుకరాళ్ళు, పాలరాళ్ళతో నిర్మించబడినటువంటి ఈ కట్టడంలో ఒక అంగుళం మేరకైనా ఉక్కు వాడకపోవడం పెద్ద విచిత్రం. మొదటిదైన అక్షరధామ్ గుజరాత్ కు చెందిన గాంధీనగర్‌లో వెలువగా, ఢిల్లీలోని ఈ అక్షరధామ్ రెండవది. బదరీనాథ్, కేదార్‌నాథ్, సోమనాథ్, కోణార్క్ ఆలయాల భవన నిర్మాణ కళాశైలి ఈ స్మారక భవన నిర్మాణానికి స్ఫూరి .



అక్షరధామ్ వంద ఎకరాల భూభాగం హృదయస్థానంలో భక్తిద్వార్, మయూర్ ద్వార్ అనే రెండు పెద్ద గేట్ల రక్షణతో బృహత్ సౌధంలా విరాజిల్లుతుంటుంది. అక్షరధామ్ స్మారక భవనం, పలు గుమ్మటాలతో, 141 అడుగుల ఎత్తు, 316 అడుగుల వెడల్పుతో, 370 అడుగుల నిడివితో చూపరులను దిగ్భ్రాంతికి లోనుచేస్తుంది.

ఎర్రటి ఇసుకరాళ్ళతో నిర్మించబడి, 1660 స్తంభాలతో అలరారే రెండస్తుల "పరిక్రమ" స్మారక భవనాన్ని కంఠాభరణంలా చుట్టివుంటుంది. దాని నిడివి దాదాపు రెండు కిలోమీటర్లు. 145 కిటికీలతో, 154 శిఖరాలతో అది అలరారుతుంటుంది. ఈ ఆలయం ప్రపంచంలోనే అతిపెద్ద హిందూదేవాలయంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకుంది.

141 అడుగుల ఎత్తుతో అలరారే అక్షర్ ధామ్ ఆలయం పురాతన నిర్మాణ శైలికి అద్దం పడుతుంది. ఆలయం గర్భగుడిలో 11 అడుగుల స్వామి నారాయణ్ మూర్తి. చెప్పుకోదగింది. ఆలయం మొత్తం రాజస్థానీ సంప్రదాయాలకు అనుగుణంగా నిర్మించబడింది. ఆలయంలో నర్తకీమణులు, సంగీత విద్వాంసులు, కవులు, శిల్పకారుల చిత్తరువులు చూపరుల్ని కట్టిపడేస్తాయి. ఈ స్వామి నారాయణ్ అక్షర్ ధామ్ ని ప్రముఖ్ మహరాజ్ నిర్మించారు. న్యూఢిల్లీలోని ఈ ఆలయాన్ని 2005 లో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం, ప్రధాని మన్మోహన్ సింగ్ జాతికి అంకితం చేశారు.

★★★



# సాహితి సామ్రాట్ కవితలు



## వలస బాట..!

రుతువులు గతులు తప్పాయి
మేఘాలు ముఖాలు చాటేశాయి
పైడి భూములు బీడులుగా మారాయి
ఏరువాక సెలయేరు దాటి పోయింది
నాగలి ఆకలి కేకలు వేసింది
అన్న దాతకు గుండె కోత
మిగిలింది...!
ఉన్న ఊరి లోన ఉపాధి కరువు
పొయ్యిలో కూడా బక్కపిల్లి లేవదు
ఆకలి మూటలను తలపై పెట్టుకుని
చంటి పిల్లలను చంక నెత్తుకొని
ఖాళీ కడుపులతో కూలీలు , రైతులు
వలస పోతున్నారు వలవల
విలపిస్తూ..!
దిక్కులు తెలియక దిక్కు లేని వారులా
బస్టాండులో పడి వున్నారు కూలీలు
ఆకలి కంబళులు పరుచు కొని..!?
ప్రజల వద్ద కే పరిపాలనంటూ...
గద్దె నెక్కిన వారు ముద్దు పలుకులు ..!
వలస పోతున్న కూలీలు వీరి ప్రజలు
కారా...?

జి.సూర్యనారాయణ

## ఇక చంద్రుడిపై టైం ఎంతైందో తెలుసుకోవచ్చు

ప్రపంచంలోని వివిధ దేశాల్లో సమయం ఎంతైందో తెలుసుకోగలగుతున్నాం. అయితే, భవిష్యత్తులో చంద్రుడిపై టైం ఎంతైందో కూడా తెలుసుకోగలం. చంద్రుడు, సౌర కుటుంబంలోని ఇతర గ్రహాలపై సమయం తెలుసుకునేలా ఓ ఏకీకృత ప్రామాణిక సమయాన్ని (యూఎస్‌టీ) నిర్ధారించాలని అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ భావిస్తోంది. ఇందుకోసం 2026 నాటికల్లా ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాను శ్వేతసౌధం ఆదేశించింది. ఈ సమయాన్ని 'కోఆర్డినేటెడ్ లూనార్ టైం' (సీఎల్‌టీ) అని పిలవనున్నారు. అంతరిక్షంలో ప్రయాణించే నౌకలు, ఉపగ్రహాలకు కీలకమైన సమయపాలన ప్రమాణాన్ని ఇది అందజేయనుంది. గురుత్వాకర్షణశక్తిలో వ్యత్యాసాల వల్ల సమయ నిర్ధారణలో చోటుచేసుకునే మార్పులను ఈ సందర్భంగా అంచనా వేయాల్సి ఉంటుంది. సాధారణంగా భూమిపై పనిచేసే గడియారం.. చంద్రుడిపైకి తక్కువ గురుత్వాకర్షణ వల్ల రోజుకు 58.7 మిల్లీ సెకన్లను కోల్పోతుందని వైట్‌హౌస్ సైన్స్-టెక్నాలజీ విధానం చీఫ్ ఆర్తి ప్రభాకర్ తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీ అధికారి రాయిటర్స్‌తో మాట్లాడుతూ. ఏకీకృత ప్రామాణిక సమయం వల్ల అంతరిక్ష నౌకల మధ్య డేటా బదిలీ సురక్షితంగా ఉందని, భూమి, చంద్రుడి ఉపగ్రహాలు, స్థావరాలు, వ్యోమగాముల మధ్య కమ్యూనికేషన్‌లు అనుసంధానమవుతాయని నిర్ధారించడం సవాలుగా ఉంటుంది అని పేర్కొన్నారు.





## "ఆఖరిఆలోచనలు"

చాలా ఉద్యోగాల్లోలాగా నేను చేసే ఉద్యోగం కేవలం సంపాదన కోసం మాత్రుమే కాదు, అవసాన దశలోో వున్న వారికి స్వాంతన కలిగించటం కుడా ముఖ్యం .ఎక్కువ మంది సంపాదనలో పడి తమ గురించి తమకుటుంబం గురించి ఆలోచించటం కూడా మర్చి పోతున్నారు. ప్రశాంతంగా భోజనం చెయ్యటం , నిద్ర పోవటం ఏనాడో మర్చిపోయారూ . జీవనమే యాంత్రికంగా తయారయితే, బంధాలన్ని కృత్రిమంగా కనిపిస్తాయి.అదృష్ట వశాత్తు నేను ఎంచుకున్న మార్గం మాత్రం ఇందుకు పూర్తి గా విరుద్ధం. నేను చేసే పనిలో ఎక్కవ కాలం నిశబ్దంలోనే గదచిపోతుంది .నాకు ఒక్కో సారి ఏదన్న గ్రంధాలయంలో ఉద్యోగం దొరికితే బాగుండును ఆనిపించేది. ఎందుకంటే గ్రంథాలయాల్లో అనంతమైన నిశ్శబ్దం ఆవరించి వుంటుంది.





వైపైపెచ్చు మనకు ఇష్టమైన పుస్తకాలు చదువుకుంటూ మన విజ్ఞాన్ని పెంపొందించుకోవచ్చు .
మృత్యువు తో పోరాడే వ్యక్తితో సావాసం చెయ్యటానికి చాలా మంది ఇష్టపడరు, కాని నాకు మాత్రం అదే ఇష్టం, ఎందుకంటే అక్కడ పూర్తిగా నిశబ్దం రాజ్యమేలుతూ వుంటుంది. ఒక వేళ అటువంటి ఇంట్లో ఎక్కువ మంది నివసిస్తున్న మృత్యువుతో పోరాడే వ్యక్తికి స్వాంతన కలిగించటానికి వాళ్ళు కుడా ప్రశాంతమైన వాతావరణం ఉండేటట్లు నడుచుకుంటారు. అటు వంటి ఇల్లే సీతమ్మగారు నివసించే ప్రశాంత మైన కుటీరం .అటువంటి ఇంట్లోకి ఇప్పుడు నేను అడుగు పెట్టాను .సీతమ్మగారు జబ్బు పడి మంచం పట్టారు. ఆవిడ మంచి చెడ్డలు చూసుకోవటానికి ఆవిడ భర్త రఘువయ్య గారి కోరిక మేరకు, ఆ కుటుంబం తో నాకు పరిచయం ఏర్పడింది.
నిన్నటి దాకా మన మధ్యే తిరిగిన మనిషి ఇవాళో, రేపో మనల్ని విడిచి పోతారని తెలిస్తే ఆ కుటుంబం పడే బాధ చెప్ప నలవి కాదు.అసలు ఆ ఆలోచన రావటానికి కూడా మనం ఇష్టపడం , అటువంటిది మన జీవిత భాగస్వామి మనల్ని వదిలి వెళుతుంది అంటే ఆ బాధ వర్నానాతీతం . ఇప్పుడు రాఘువయ్య గారి మానసిక పరిస్థితి అదే . సీతమ్మగారి కోసం ఇద్దరు ముగ్గురుం నౌకర్లను . ఓ నర్సును పెట్టారు. ప్రతిరోజు డాక్టరు గారు వచ్చి చూసి వెళుతుంటారు .అందారు కొత్త మనుషులే అదే కాస్త కష్టం . ముందుగా ఎవ్వరూ మనల్ని నమ్మరు. అను మానంతోనే చూస్తారు.మనం కనుక నిజాయాతిగా మన పని మనం చేసుకు పోతు ఉంటె ఎవరైనా తప్పక నమ్ముతారు అనేది నా విశ్వాసం.

నాకు ఉద్యోగానికి అవసరమయ్యే డిగ్రీలు, డిప్లొమాలు ఏమి లేవు, అనుభవం కుడా పెద్దగా లేవు . అందుకనే కొత్తగా ఎవరన్నానన్ను ఉద్యోగం లో నియమించేటప్పుడు, తప్పని తెలిసినా వాళ్ళకు గా అర్హతల గురించి, అనుభవం గురించి అబద్దాలే చెబుతాను . ఎందుకంటే నావృత్తి లో అర్హతలు అనుభవం కన్నా , నిజాయితీ, సహనం , ఓపిక, ఆత్మీయత అనేవే ముఖ్యం . ఒకసారి నేను ఉద్యోగంలో చేరిన తరువాత ఎవ్వరు నన్ను తప్పు పట్టారు ఎందుకంటే రోగి పట్ల నేను చూపించే ప్రేమ, అనురాగం అటువంటివి .
సీతమ్మ గారికి జుట్టు మాత్రం నెరిసింది కాని , మొఖంలో అందం మాత్రం ఏమాత్రం తగ్గలేదు . ఆవిడకు శుచి, శుభ్రుతలు అంటే ప్రాణం. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఆవిడ మంచం మీద దుప్పట్లు , దిళ్ళ గలీబులు మార్చాల్సిందే .వయసులో ఉన్నపుడు రోజుకో చీర మార్చిందో ఏమో కాని ఆవిడకు మ్యాచింగ్ అంటే తగని మోజు .ఆవిడ కట్టె చీరకు , మంచం మీది దుప్పట్లు ,దిండు గలీబులు అన్నిటికి మ్యాచింగ్ వుండాల్సిందే .



రాఘవయ్య గారు, సీతమ్మగారు వయసులో ఉన్నప్పుడు తను కొనే చీరలు, నగలు, ఇంటి సామాన్లు ,చివరకు కిటికీ కర్టెన్లు అన్నీకుడా మాచింగ్ ఉండేలా చూడటానికి ఆయన నానా తిప్పలు పడేవాడు . ఆయన అవస్థ తలుచుతుని నవ్వ కుండా వుండలేక పోయాను .

సీతమ్మ గారికి ఇష్టమైనట్లే నడుచుకోవాలని. నేను నిర్ణయించుకున్నాను. నేను ఇంట్లో అడుగు పెట్టి నప్పుడు సీతమ్మ గారు నన్ను అడిగిన మొట్ట మొదటి ప్రశ్న నీకు దేవుడంటే నమ్మకం వుందా అని

'అవునని' సమాధానం ఇచ్చాను

ధ్యానం చేస్తావా? అని మళ్ళీ అడిగారు

ధ్యానం ఏమో కాని రోజూ యోగా చేస్తాను" అన్నాను

మొఖంలో వెలుగు నిండటం చూసాను

ఇంత కాలం నీలాంటి వ్యక్తి కోసమె చూసాను , ఇంకా నేను నిస్చంతగా చనిపోవచ్చు అన్నారు .తరువాత రాఘవయ్య గారి ద్వారా తెలిసింది ,రోజు సీతమ్మగారు క్రమం తప్పకుండా యోగా చేసేవాళ్లని, కొన్నాళ్ళ పాటు పిల్లలకు యోగా క్లాసులు కుడా చెప్పారని .యోగ ద్వారా వాళ్ళ లక్ష్యాలను ఎలా చేరుకోవాలో నేర్పించే వారట.

వాళ్ళ ఇంట్లో ఓ పెద్ద లైబ్రరీని ఏర్పాటు చేసుకున్నారు . అందులో సాహిత్యం, ఆద్యాత్మికం ,తత్వశాస్త్రం కు చెందిన పుస్తకాలే ఎక్కు వగా ఉన్నాయి . నాకు నిజంగా చాలా అనందం వేసింది.అక్కడున్న పుస్తకాలన్నీ చదవటం మొదలు పెట్టాను. నేను చదువుతున్న పుస్తకం గురించి అడిగేవాళ్ళు . బహుసా పుస్తకాలన్నీ చదివేసినట్లు న్నారు ., పేజి నంబర్లు టో సాహ చెప్పే వాళ్ళు ఏదన్న సందేహం వచ్చి అడిగినప్పుడు.

సీతమ్మ గారితో నాకు పరిచయం తరువాత ,ఆవిడ అపరిమితమైన జ్ఞానానికి , ధ్యానానికి ,యోగ పట్ల ఆమెకు ఉన్న అభిమానానికి నాకు ఆవిడ మీద మరింత గౌరవం కలిగింది కాని ఆవిడ మంచం మీద పడే అవస్థలు చూస్తే మాత్రం తెగ బాధ వేసిది. భగవంతుడు ఎందుకు తినని తోందరగా తీసును వెళ్ళటం లేదని ఆవిడ నాతో వెప్పుకుని బాధ పాడేది

"బహుశా భగవంతుడు నీదగ్గర నుండి ఏదో నేర్చు కోమని, నన్ను ఇంకా బతికిస్తున్నాడు " అనేది .

నేను ఆవిడ మంచం పక్కన కుర్చుని కబుర్లు చెపుతుంటే ఉత్సాహంగా వినేది .

రోజులు గడుస్తున్న కొద్ది సీతమ్మ గారు తన మరణాన్ని తన దరి చేర నివ్వకుండా చేస్తున్న మానసిక యుద్ధం ముగింపుకు రాసాగింది. అప్పటి దాకా మృత్యువుకు తలవంచని సీతమ్మ గారు, మృతువు ముందు తలవంచటానికి సిద్ధమవుతోంది. అప్పటి దాకా మృత్యువును తలవంచని సీతమ్మ గారు, మృతువు ముందు తలవంచటానికి సిద్ధమవుతోంది. మనిషి ఉద్భవించటానికి తొమ్మిది నెలలు పడుతుంది. బహశా మనిషి మృతువు ఒడీ లోకి జారి పోవటానికి ఇంకా ఎక్కవ కాలమే పడుతుందేమో.(ఇంకా ఉంది )



కథ

# అన్వేషి

రెండవ బహుమతి

పొందిన కథ

కె .రాధా హిమబిందు

నేను ఇప్పుడు ఒక అన్వేషిని..నిజం.. నేను నిజంగా అన్వేషినే.. దేనికోసం అన్వేషించడం? అని ఎవరైనా అడిగితే నేను.చెప్పే విషయాలు చాలా వున్నాయి. ఇప్పటివరకు అనుభవించిన జీవితాన్ని మీ ముందు ఆవిష్కరిస్తాను. మాది మధ్య తరగతి కుటుంబం. అమ్మా నాన్నకు మేము ఐదుగురం సంతానం.. నేను మధ్యవాడిని..నా సంఖ్య మూడు. నాకు మొదటినుండి డబ్బు ఆస్తులు ఉన్న వాళ్లంటే చాలా ఇష్టం. మా నాన్నగారి కష్టార్జితం మీద అందరి జీవనాలు వెళ్లాలి. నాన్నగారు ప్రైవేట్ కంపెనీలో పనిచేసే ఇంత మందిని బ్రతికించాలి. భవిష్యత్తు కల్పించాలి. మాకు ఉన్న రెండు ఎకరాల పొలం.. సొంత ఇల్లు అమ్మా నాన్నగారి మంచితనంతో ఇద్దరక్కయ్యల పెళ్లిళ్లు జరిగిపోయాయి. తమ్ముళ్లు చదువుకోవాలి కాబట్టి చదువుకున్నారు.





నేను మొదటినుండి చదువుపట్ల శ్రద్ధ వహించాను.. నా అదృష్టం గొప్ప ఉద్యోగంలో స్థిరపడిపోయాను. బాగా ఆస్తిపరులైన ఉన్న ఇంటి అమ్మాయితో నా వివాహం జరిగింది. ఒక్కతే కూతురు కావడంతో ప్రతీ రూపాయి నాకే దక్కింది. అత్తగారు మామగారు యాక్సిడెంటులోచనిపోవడం నాకున్న ఆలోచనలని రెట్టింపు చేసి నన్ను ప్రభావితం చేశాయి. చాలా కొద్ది కాలంలోనే చిన్నప్పటి నా ఊహల స్థాయికి నేను ఎదిగాను. అక్కయ్యల కుటుంబాలు తమ్ముడు కుటుంబాలు దిగువ మధ్యతరగతి స్థాయినుండి మధ్యతరగతి స్థాయివరకు వచ్చి ఆగిపోయాయి. నేను ఎవరితో ఏ సంబంధాలు పెట్టుకోలేదు. నాకు ఇష్టంలేదు అంతే. బిజీ అనే ఆయుధాన్ని ఉపయోగించి అందర్నీ దూరం పెట్టాను. ఉద్యోగంలో సంపాదించింది భారీగానే వుంది. ఉద్యోగపరంగా ఎవరికీ ఏ చిన్న సహాయం కూడా మానవత్వంతో ఫ్రీగా చేయలేదు. ఏ పని చేసినా డబ్బు చేతులోపడితేనే చేశాను. అలా సంపాదన నేను ఊహించని స్థాయిలో చేరింది. నాకు ఉన్న పొలాలు తోటలు ధరలు బాగా పెరగటంతో నేను హైరేంజ్ లో కనిపించాను. కొన్ని కోట్లకు అధికారిని అయ్యాను. నా ఇద్దరు కూతుళ్ళు అల్లుళ్ళు చెరి ఒక సంతానంతో సరిపెట్టుకుని అమెరికాలో స్థిరపడ్డారు. వాళ్లు రావటం మేము వెళ్లటం తరచుగా జరిగే విషయమే. నేను రిటైర్ అయ్యాను. నా భార్య అంబిక మొదటి నుండి నాకు చేదోడువాదోడుగా ఉంటూ ఇప్పటికీ అలాగే ఉంది. ఇకనుండి తర్వాత ఏమిటి? అన్నదే ఇప్పుడు నాకు అర్థం కాని ప్రశ్న?

★★★★★

"ఏంటి.. అంత తీవ్రంగా ఆలోచిస్తున్నారు?" బాల్కనీలో గ్రిల్ చువ్వలు పట్టుకుని నిలబడి దూరంగా చూస్తూ ఆలోచిస్తున్న నేను ఉలిక్కిపడ్డాను. కాఫీ కప్పు అందిస్తూ మళ్లీ అదే ప్రశ్న చిరునవ్వుతో వేసింది అంబిక. "చాలాసార్లు పిలిచావా? కూర్చోమన్నట్లు కుర్చీ చూపించి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాను నేను

"మీ మనసు మీ కంట్రోల్లో లేదు. ఏంటి విషయం?" "నువ్వు నన్ను ఎంతగా వెన్నంటి వుంటావు అంబిక" అంబిక చేతిని నా చేతిలోకి ప్రేమగా తీసుకున్నాను

"ఏమైంది? చెప్పండి?" లాలనగా అంది అంబిక

"ఏదో చెప్పాలని వుంది..కానీ ఏం చెప్పాలో అర్థంకావటం లేదు" అంటూ కాఫీ సిప్ చేసి కప్పు పక్కన పెట్టాను "మీరు అలా తప్పించుకోకండి..మీరు ఏది చెప్పినా నేను అర్థం చేసుకోగలను. మీతో చర్చించగలను" నవ్వింది

"నేను నీ దగ్గర ఏదీ దాయలేను అంబిక.. రిటైరయిన ఈ ఐదునెలలనుండి రోజులు గడుస్తున్న కొద్ది నాలో బాధ పెరిగిపోతుంది. ఏదో తప్పు చేసినట్లు పశ్చాత్తాపం కలుగుతుంది. రాత్రివేళల్లో బాగా నిద్ర పట్టడంలేదు"

"మీరు ఏదో కోరుకుంటున్నారు.. అది నెరవేరే అవకాశం లేదు అందుకే ఇలాంటి





పరిస్థితి మీకు కలుగుతుంది"

"నువ్వు మాట్లాడింది అర్థం కావటంలేదు" అంబిక చేతిలో కప్పు తీసుకొని నేను తాగిన కప్పు పక్కన పెట్టాను.

"ఇందులో అర్థం కావటానికి ఏమీలేదు. మీరు మీ ఇప్పటి జీవితం గురించి ఆలోచిస్తున్నారు. కప్పుల నిండా కాఫీ ఉన్నప్పుడు తాగాలనే తపన..ఆరాటం.. చూడటానికి అందంగా కూడా ఉన్నాయి. ఇప్పుడు అవి ఎలా వున్నాయో చూడండి. మన జీవితాల్లా లేవూ? మీరు ఆలోచించేది కొంతలో కొంత నాకు అర్థమవుతుంది"

"నాకు చాలా రోజులుగా మా అమ్మానాన్న అక్కయ్యలు తమ్ముళ్లు నా కళ్ళముందు కనిపిస్తున్నారు"

"వాళ్లను మీరు చాలా ఆలస్యంగా గుర్తుతెచ్చుకున్నారు"

"ఏంచేయను అంబిక? నా మనసు పడుతున్న బాధను నేను ఎలా అతిక్రమించగలను? ప్లీజ్ చెప్పు?"

"మీరు నాకు ఎలా చెప్పాలనుకుంటున్నారో.. నేను కూడా మీకు అలాగే చెప్పాలి"

"నువ్వు నాతో బాధగా గడిపావా?" నమ్మలేనట్లు అంబికను చూశాను నేను

"ఇన్ని సంవత్సరాలు మానసికంగా బాధగానే గడిపాను. అబద్ధం ఏమీలేదు. మీకు తోడుగా ఉన్నాను అంతే"

"ఇలా మాట్లాడుతున్నావేంటి అంబిక?"

అయోమయంగా అడిగాను

"అన్యోన్యత అంటే ఏంటి? మంచి ఉద్యోగం.. సంపాదన.. ఆస్తులు పెంచుకోవడం.. కార్లు.. పిల్లలు పుట్టడం ఇవి మాత్రమే కాదు మన పుట్టుకకు కారణమైన తల్లిదండ్రులు.. మన రక్తసంబంధీకులు.. మన బంధువర్గం..మన స్నేహితులు ఇలా చాలా చాలా ఉంటాయి. వాటిలో కూడా మనం ఖచ్చితంగా ఉండాలి... అన్ని బాధ్యతల్ని తప్పించుకొని నా కుటుంబాన్ని నేను గొప్ప స్థాయిలో నిలబెట్టుకున్నాను అని గొంతెత్తి అరిచి చెబితే ఎవరు వింటారు? పిచ్చివాడు అన్నట్లు చూస్తారు. వెనుకటికి ఎవరో అన్నారట.. కరువు కాలంలో కూడా నా భార్యను నేనే సాదుకున్నాను అని.. అలాగే ఉంటుంది. అదే ఇంకో తీరుగా వుంటే కుటుంబం నావల్ల తీర్చిదిద్దబడింది అని చెప్పుకోవాల్సిన అవసరం లేదు.. చూసేవాళ్ళ కళ్ళకు కనపడుతుంది. ప్రేమగా అభినందిస్తారు కూడా.. ఇవన్నీ జీవిత సత్యాలు. నేను మీ జీవితంలోకి వచ్చినప్పుడు మీ మనస్తత్వం నాకు అస్సలు నచ్చలేదు మిమ్మల్ని మార్చుకోవాలనుకున్న నా ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. మీరేంటో అర్థమయ్యారు. మీతో గొడవపడటం కరెక్ట్ కాదు. మీరు కోరుకున్నట్లుగా మీతో నేను లేకుంటే మీరు ఒంటరివారు అవుతారు. మీ ఆలోచనలు ఇంకోలా ఉండొచ్చు అప్పుడు కుటుంబం అభివృద్ధి చతికిలబడుతుంది. నాది చాలా నెమ్మది మనస్తత్వం. మీరు మారరని తెలుసు కాబట్టి మిమ్మల్ని ఏనాడు నేను నిలదీయలేదు. నాకు నచ్చకున్నా మీకు అన్ని విషయాల్లో అనుకూలంగా






ఉన్నాను. మీ అర్ధాంగిగా మీకు సహకరించాలనే అనుకున్నాను. మీలో ఇన్ని సంవత్సరాలకు అంతర్మధనం మొదలైంది.. ఇది మంచి పరిణామం.. మీలో మార్పు వస్తే బాగు అని కలగన్నా.. అది నిజమైంది"

"నాకు తెలియని నిన్ను ఈరోజు చూస్తున్నాను.. మరింత బాధగా ఉంది అం బిక " "బాధపడే పరిస్థితులను తెచ్చుకుని బాధగా ఉంది అని అనుకోవటం అవివేకం.. మీరు ఎక్కడ కూడా మంచితనం నిలుపుకోలేదు.. ప్రేమగా మాట్లాడితే మనవాళ్ళు అవుతారు.. కఠినంగా మాట్లాడితే అయిన వాళ్లంతా దూరం అవుతారు నాకు అన్నీ తెలుసు అనే అహంభావం చాలా అసహ్యంగా ఉంటుంది. అదే మీకు శత్రువు అయింది. గురువు కూడా ఒకప్పుడు విద్యార్థిగానే ఉన్నాడు. మనసు ఎప్పుడు నిరంతర విద్యార్థిగానే ఉండాలి. నేను అలాగే ఉంటాను. అందుకే ఈరోజు మీకు చెప్పగలుగుతున్నాను. మీరు మీ జీవితాన్ని ఆశతో అభివృద్ధి చేసుకోకుండా అత్యాశతో విర్రవీగారు.. దానం చేయని డబ్బు.. సంస్కారం లేని చదువు ఈ రెండూ వ్యర్థమే. కుటుంబం అంటే మనవరకే అని గిరిగీసుకున్నారు..అలా చాలా తప్పు. మీరు మొదటినుండి మీ కుటుంబ సభ్యుల పట్ల సమాజం పట్ల బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే ఈరోజు ఇలా ఇంతగా దిగులుపడేవారు కాదు. ఎన్ని అనుకున్నా గతించిన కాలం మరోసారి మన ముందుకు రాదు కదా"

అంబిక మాటలు శులాల్లా నా గుండెకు గుచ్చుకుంటుంటే అశక్తుడనై దిక్కుతోచనట్లు తలదించుకున్నాను నేను.

★★★★★

ట్రైన్ లో నా ప్రయాణం మొదలైంది. ఎప్పుడూ ఎక్కడికైనా ఫ్లైట్స్ లోనే ప్రయాణించే నేను చాలా సంవత్సరాల తర్వాత ట్రైన్ లో ప్రయాణిస్తున్నాను.

"ఎక్కడిదాకా సర్ మీ ప్రయాణం?" బెర్త్ మీద ఉన్న వ్యక్తి అడిగాడు. "మా సొంత ఊరికి వెళుతున్నాను" చిరునవ్వుతో సమాధానం చెప్పాను నేను

. "గ్రేట్ సార్.. సొంత ఊరికి వెళ్లడం నాకు కూడా చాలా ఇష్టం. నేను తరచుగా వెళుతుంటాను కూడా" అతను ఆగకుండా మాట్లాడుతుంటే నాకు ఎంతగానో వినాలనిపించింది. మధ్యలో స్టేషన్ వచ్చినప్పుడు కిందికి దిగి ఇద్దరం టీ తాగాం. అతను వద్దంటున్నా డబ్బులు నేనే ఇచ్చాను. ట్రైన్ స్టార్ట్ అవుతుంటే లోపలికి వచ్చాం.

"మీకు డబ్బు మీద కాంక్ష పెరగలేదా సార్?"

"అస్సలు పెంచుకోలేదు.. అదో మాయదారి జబ్బు సార్.. ఏ డాక్టర్ కూడా నయం చేయలేని అంటువ్యాధి. నాకో సెంటిమెంట్ ఉంది. అమ్మ నాన్నని రక్తసంబంధీకులని ఎవరైతే ప్రేమగా ఆత్మీయంగా చూసుకుంటారో.. వాళ్లకు దేవుడు ముందుండి మార్గం చూపిస్తుంటాడు అని.





నిజానికి మావన్నీ మధ్యతరగతి కుటుంబాలే. కానీ అంతా ఒక్కటే అన్నట్లుగా ఉంటాం. మా ఇంటికి దగ్గరలో మా అక్కయ్య ఉంటుంది. నేను ఆఫీసుకు వెళ్తూ రోజు అక్కని బావాగారిని చూసి కాసేపు మాట్లాడి వెళుతుండేవాడిని. ఇప్పుడు రిటైర్ అయ్యాను.. ఎంతో ఖాళీ సమయం.. మా కుటుంబ సభ్యులలో సంతోషం ఎక్కువగా ఉంటుంది. అసలు అంతకంటే కావలసింది ఇంకేముంటుంది? మా అమ్మా నాన్నగారు పేదగానే గడిపారు. వాళ్లు మమ్మల్ని అభివృద్ధి చేశారు.. అదే బాటలో మేము మా పిల్లల్ని అభివృద్ధి చేసుకున్నాం. నిజానికి మా కంటే గొప్పగా వాళ్ళ జీవనాలు ఉన్నాయి. ఇక్కడ ఒక్క విషయం.. చదువుతోపాటుగా ప్రేమ విలువలు సంస్కారం వాళ్ళకు చాలా బాగా వంటబట్టాయి. డబ్బుపట్ల ఎవరం వ్యామోహం పెంచుకోలేదు. ఎంత సంపాదించినా ఏ వ్యక్తి అయినా అనారోగ్యాలు రాకుండా జాగ్రత్తపడి రెండు పూటలా తినగలిగితే చాలు. ఇవన్నీ మా ఇళ్ళలో ముందుంటాయి" అతని స్టేషన్ వచ్చేసింది. ఎందుకో తెలియదు కానీ అతన్ని నేను ఆప్యాయంగా కౌగిలించుకున్నాను. అంతకుముందే ఒకరి ఫోన్ నెంబర్ ఒకరం తీసుకున్నాం "సార్.. నా గుర్తుగా ఈ వాచ్ ఉంచండి" అంటూ నా చేతి వాచ్ తీసి అతని చేతికి పెట్టాను. అతను విస్తుపోతూ మరోసారి నన్ను కౌగిలించుకుని బ్యాగ్ తీసుకొని ట్రైన్ దిగి చేయి వూపి వెళ్ళిపోయాడు.

★★★★★

మా ఊరిలో నా గురించి చెప్పుకున్నా నన్ను ఎవరూ గుర్తుపట్టలేదు. మా అక్కయ్యలని తమ్ముళ్లను వాళ్లు గుర్తుచేశారు. అమ్మ నాన్నగారిని మరీ మరీ తలుచుకున్నారు. నేను ఆ ఊరి పెద్దలతో మాట్లాడి ఊరి కోసం ఏదైనా చేయాలని ఉంది అని చెప్పి నా ఫోన్ నెంబర్ వాళ్లకు ఇచ్చాను. అక్కడనుండి బస్సు ఎక్కి పెద్దక్కయ్య ఇంటికి వచ్చాను. అక్కయ్య నన్ను కౌగిలించుకొని వెక్కి వెక్కి ఏడ్చింది. నాకు తెలియకుండా నా కళ్ళ నిండా కన్నీళ్లు నిలిచాయి. బావగారు నన్ను ఆప్యాయంగా దగ్గరికి తీసుకున్నారు. ఇద్దరూ చెప్పలేనంత ప్రేమగా మాట్లాడారు. అక్కయ్య కాలు భూమి మీద నిలవనట్లుగా ఆరాటంగా అటు ఇటు తిరగసాగింది. నాకు ఇష్టమైన వంటకాలాన్ని చేసింది. చిన్నప్పటి విషయాలు ఎన్నో గుర్తుచేసింది. అంబికతో మాట్లాడించాను. ఎంతగానో సంతోషపడింది. చిన్నక్కయ్యతో బావగారితో తమ్ముళ్లతో మరదళ్లతో అక్కయ్య ఫోన్లో మాట్లాడిపించింది. ఎంత వద్దనుకుంటున్నా నాలో గిల్టీనేస్ తగ్గకుండా అయింది. అక్కయ్య అది గమనించి నన్ను దగ్గరికి తీసుకుంది. "బంధాలు చిన్నప్పుడు నువ్వు వ్రాసిన హోం వర్క్ నోట్ బుక్ లాంటిది. నువ్వు తప్పుగా వ్రాసినప్పుడు నేను రబ్బరుతో తుడిపించి మళ్లీ వ్రాయించాను. పేజీ చిరిగినప్పుడు ఆ ఒక్క పేజీ తీసేసాం. అంతేగాని పుస్తకాన్ని విసిరి పడేయలేదు. పొరపాటు జరిగితే సవరించుకోవాలి. వివేకం ఉంటే ఏదైనా ముందే



తెలుసుకోగలుగుతాం. అర్థం చేసుకుంటాం. జ్ఞానాన్ని అనుభవించటం ప్రారంభిస్తే ఆ విలువ అనుభవంలోకి వస్తుంది”

అక్కయ్య అలా ఎన్నో ఎన్నో చెబుతుంటే నేను చిన్నప్పటి అక్కయ్య తమ్ముడిని అయ్యాను. నా హోదా నా సంపాదన నాకు గుర్తుకు రాలేదు. అక్కయ్య బావగారితో కలిసి చిన్నక్కయ్య ఊరికి తమ్ముళ్ల ఊళ్ళకి వెళ్లొచ్చాను. అంబికతో ప్రతివిషయం పంచుకున్నాను. పదిరోజుల నా ప్రయాణం ముగించుకొని ఆరోజు తిరుగు ప్రయాణం అయ్యాను.

నేను ఇంటికి వచ్చేసరికి అంబిక నాకోసం ఎదురు చూస్తూ కనిపించింది. నేను ఫ్రెష్ అయిరాగానే రెండు కాఫీ కప్పులతో సిద్ధంగా ఉంది. నవ్వుతూ రెండు కాఫీ కప్పులను పక్కపక్కన పెట్టి అంబిక భూజాలచుట్టూ చేయి వేసి దగ్గరకు తీసుకున్నాను.

“ఇప్పుడు ఈ కాఫీ కప్పుల్లా వున్నాం మనం” అంటూ ప్రేమగా ఒక కప్పు అంబికకు ఇచ్చి ఒక కప్పు నేను తీసుకున్నాను. ఇద్దరం ఎంతో ఇష్టంగా కాఫీ తాగాం. అంబిక రెండు కప్పులను నాకు కనిపించకుండా తీసుకెళ్లి లోపల పెట్టి వచ్చింది. అంబికను సోఫాలో కూర్చోబెట్టి పక్కన నేను కూర్చున్నాను.

“నాకు ఎంతో తృప్తిగా ఉంది అంబిక.. ఇదంతా నీ వల్లనే జరిగింది నేను ఎంత బ్రతిమాలినా నువ్వు నాతో రానన్నావు. గిల్టీతో మొదలైన నా ప్రయాణం సంతోషంగా ముగిసింది. పెద్ద అక్కయ్య వాళ్లకు కొన్ని అప్పులు ఉన్నాయి. వాటిని తీర్చేసాను. అలాగే మిగతా వాళ్లకు ఎవరికి ఏ సహాయం అవసరమో తెలుసుకొని అవి కూడా నెరవేర్చాను. ముందు ముందు కూడా మీకు అండగా ఉంటానని చెప్పాను. నిజంగా వాళ్ళు ఎంత ఆనందపడ్డారో మాటల్లో చెప్పలేను. మా చిన్నక్కయ్యది ఎంత పెద్ద మనసో.. నన్ను నిలదీయకుండా పొగిడింది. నువ్వు అలా దూరంగా ఉండబట్టే కదా ఈరోజు ఇంత గొప్ప స్థాయిలో ఉన్నావు. ఇలా మాకు సహాయపడుతున్నావు అంటూ నా తప్పును ఒప్పుగా మార్చింది.. వాళ్లకు చేయి చాచలేని ఆత్మాభిమానం.. తలవంచని ఆత్మగౌరవం ఉన్నాయి. వాళ్లందరి ముందు నా వ్యక్తిత్వం చాలా చిన్నగా కనిపించింది. నా అన్వేషణ ఫలించింది.. అప్పటి కొంతమంది స్నేహితులు నాకు దగ్గరయ్యారు. సమాజం కోసం నేను ఇంకా చాలా చేస్తాను అంబిక.. నిన్ను తీసుకుని రాలేదని నన్ను ఎంతగానో నిలదీశారు. అందుకే అందర్నీ మన ఇంటికి ఆహ్వానించాను. నా చిన్నప్పుడు అమ్మానాన్నగారు ఉన్నప్పటి ఇల్లులా అందరి రాకతో మన ఇల్లు అప్పటిలా ఉంటుంది” నా సంతోషాన్ని చూస్తున్న అంబిక కళ్ళు చమర్చుతూ వెలుగులు చిమ్మాయి.

“నాకు కూడా చాలా సంతోషంగా ఉంది. డబ్బు ఒక్కటే అల్టిమేటం కాదు. దానితో సమానంగా బంధాలు ఉండాలి. మీరు ప్రయాణం పెట్టుకోకముందు ‘ఛి ఏం బ్రతుకు? ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తుంది’

# సాహితి సామ్రాట్ కవితలు



అంటూ వేదనపడ్డారు. మీరు భేషజాన్ని వదిలేసి చాలా మామూలు వ్యక్తిగా భావించుకొని అందర్నీ కలిసి రమ్మని చెప్పింది అందుకే. ఎవరి జీవితం అయినా వాళ్ల ఆధీనంలోనే ఉంటుంది. దాన్ని తీర్చిదిద్దుకోవాల్సింది మనమే. ఇప్పుడు మీరు అందరి మనిషి అయ్యారు. ప్రతి మనిషి తమని తాము నిలదీసుకుంటూ ఆలోచిస్తే ఎంతగానో మార్పు వస్తుంది. అదేమంత కష్టం కాదు. దానిపై ఇష్టాన్ని పెంచుకోవాలి..అంతే”

అలా మళ్ళీ ఎన్నెన్నో మంచి మాటలు చెప్పింది అంబిక. ఇప్పుడు నేను అన్వేషిని కాదు.

★★★★★

## ట్యాపింగ్

గనిలో పేలవలసిన బాంబులు
గుండె గదులలో పేలుతున్నాయి
బిగించిన గుప్పిటిలోని వేళ్ళ సందుల నుంచి
మర్మాలన్నీ కరిగి జారిపోతున్నాయి
ఇరువురి మధ్య సాగిన గుసగుసలు
వివిధభారతి వార్తల్లా పాకి పోతున్నాయి
మనుషుల మధ్య సాగిన రహస్య సమాలోచనలను
ఫోను ట్యాపింగు దొంగలు పబ్లిక్ చేస్తున్నారు
గుట్టు చప్పుడు కాకుండా సాగిన రాయబారాలను దోచి
ప్రతిపక్షాల సంతలో బేరానికి పెడుతున్నారు
ఎవరి కంపు వారికి ఇంపు అన్న ధోరణి పోయి
పక్కవాడి కంపు కోసం పరుగెడుతున్నారు మనుషులు
“కాదేది మాఫియాకు అనర్హం” అన్న చందాన
సరికొత్త “మాటల మాఫియా” పురుడు పోసుకున్నదిపుడు
ఓటు హక్కు విపణిలో వేలానికి పెట్టబడింది
వ్యక్తిగత సమాచారం ఆధార్ లో పడి దండోర వేసుకుంది
గుప్తమనుకున్న చరవాణి రహస్య మంతనాలు
నడివీధిలో అమ్ముకుంటున్న పాప్ కార్న్ పొట్లాలిప్పుడు
పక్కవాడి ఇల్లు తగలబడుతున్నదని సంతోషించకు
వాలు గాలి కొడితే నీ కొంపకూడ తగలబడి పోతుంది
విజ్ఞానాన్ని పెంచుకుని విచక్షణను చంపుకోకు
బాధ నాదికాదని బాధ్యతలను తప్పించుకోకు
ప్రజాస్వామ్యాన్ని అపహసించే ట్యాపింగు జాడ్యాన్ని ఎండగట్టు
గోప్యతను దోచేవాడిని నిలదీసి ప్రాథమిక హక్కులను నిలబెట్టు..

శింగరాజు శ్రీనివాసరావు



కథ

# బ భా కో

**బహుమతి పొందిన కథ**

అంగర వెంకట శివ ప్రసాద రావు

'వరం అమాకే భూక్ లాగ్చే. కిచు ఖేతే దావ్' (బెంగాలీ) 'వరం .. ఆకలి దంచేస్తోందే .. అన్నం పెట్టవే .' ( తెలుగు) అరిచేడు సురేంద్ర టీవి ముందు కూర్చునే.

'వరం' అన్న పిలుపు మాత్రమే వినిపించింది వరలక్ష్మికి.. ఆ తరవాత ఆమె భర్త ఏం మాట్లాడాడో అర్థం కాలేదు. అయినా తనని అతను పిలిచేడని గమనించింది. ఎందుకు పిలిచేడో తెలీలేదు.

'ఆఁ వస్తున్నా' అంటూ వంటింట్లోంచి హాల్లోకి పరిగెత్తుకొచ్చింది వరం.

'భుకో లఘుచి . భత్తో దియో ..' (ఒరియా) 'ఆకలి దంచేస్తోందే .. అన్నం పెట్టవే( తెలుగు) అరిచేడు సురేంద్ర.

'ఆఁ .. ఏమిటంటున్నారు? నాకేం అర్థం కావట్లేదు' అంది వరలక్ష్మి మళ్లీ.

'హసీవూ .' (కన్నడ) 'ఆకలే ..' (తెలుగు) ఈమారు అన్నాడు నెత్తి కొట్టుకుంటూ ..

'మీరేం మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదు .. అవతల పోపు మాడిపోతోంది .. మళ్లీ కొంత సేపటికే ఆకలని గోల పెడతారు' అంటూ వంటింట్లోకి పరిగెత్తింది వరలక్ష్మి. ఏడుపు మొహం పెట్టాడు సురేంద్ర.

'భుకో' (బెంగాలీ) 'ఆకలే ..'( తెలుగు) అన్నాడు నుదురు మీద కొట్టుకుంటూ.

'తలనొప్పా?' హాల్లోకి వస్తూ అడిగింది వరలక్ష్మి. సురేంద్రేం మాట్లాడకుండా మళ్లీ నుదురుమీద కొట్టుకున్నాడు.

'అమృతాంజనం తీసుకొస్తానుండండి' అంటూ లోన కెళ్లి తీసుకొచ్చి యిచ్చింది వరలక్ష్మి.

'తలవేదనయా అల్లా .. విషక్కున్ను భక్షణం తా' ( మళయాళం) 'తలనొప్పి కాదే .. ఆకలేస్తోంది. అన్నం పెట్టవే(తెలుగు) అన్నాడు కడుపుమీద కొట్టుకుంటూ.

'తలనొప్పి కాదా ? కడుపునొప్పా



..?' అంటూ లోనకెళ్లి ఏదో సిరప్ తీసుకొచ్చి యిచ్చింది.
అది అందుకుని , విసిరికొట్టాడు .
'కీ భాబే . తుమాకే బోల్ బో . కొత్తో బార్ బోల్ బో '(బెంగాలీ) 'నీకెలా చెప్పాలే .. ఎన్నిసార్లు చెప్పాలి' (తెలుగు) అన్నాడు సురేంద్ర.
'మీరేదో భాషలో మాట్లాడుతున్నారండీ .. తెలుగులో మాట్లాడండీ .. నాకు ఒక్క ముక్క కూడ అర్థం కావట్లేదు' అంటూ వరలక్ష్మి శోకాలు మొదలుపెట్టింది. సురేంద్ర అయోమయంగా ఆమె ఏంటంటోందో అర్థం కాక బిక్క మొహం వేసుకు చూస్తున్నాడు.
'ఉండండి .. మీకు ఆకలేస్తోందేమో .. అన్నం తీసుకొస్తాను.' అతనెప్పటికీ సమాధానం చెప్పక పోవడంతో లోన కెళ్లి కంచంలో పప్పు, అన్నం కలిపి తీసుకొచ్చి అతని ముందు పెట్టింది వరలక్ష్మి.
కంచంలో అన్నం చూడగానే వరలక్ష్మి చేతుల్లోంచి కంచం లాక్కుని, 'ఇదిర్ గోస్కరానే నానూ అవాగిందా హేళుతిద్దే ..' (కన్నడ) 'దీనికోసమేనే నేనిందాకట్నించి గోల పెడుతోంది' ( తెలుగు ) అన్నాడు సురేంద్ర. ఆ తరవాత ఆవురావురమని తినడం మొదలుపెట్టాడు.
'అదేదో ముందే .. తెలుగులో ఏడవచ్చుగా .. ఏదో దిక్కుమాలిన భాషలో అడిగితే నాకెలా తెలుస్తుంది. అయినా ఈ మధ్య మీరు బొత్తిగా తెలుగు మట్లాడ్డమే మానేసారు. మీరేమో నాకు అర్థం కాని భాషలోమాట్లాడుతుంటే నాకు భయమేస్తోందండీ' అంటూ ఏడుస్తోంది వరలక్ష్మి. సురేంద్ర కంచం ఖాళీ చేసేసి మరికొంచెం కావాలంటూ సౌంజ్ఞ చేసాడు.
'ఇంకో అన్నం కావాలా?' అడిగింది వరలక్ష్మి. అతడికేం అర్థం అయిందో తెలీదు కానీ .. తల మాత్రం వూపాడు. ఆమె వెళ్లి, మరికొంచెం అన్నం లో కూర కలిపి తీసుకొచ్చింది.
ఈమారు కూడ ఆబగా ఆ కంచం లాక్కుని ఆవురావురని తిన్నాడు. అతనికి పొల బారింది. నెత్తిమీద కొట్టుకున్నాడు. వరలక్ష్మి వెళ్లి మంచి నీళ్లు తీసుకొచ్చియిచ్చింది. అతగాడు ఆతృతగా ఆనీళ్లు తాగి మిగిలిన అన్నం తినేసి త్రేవుమని త్రేన్చాడు. అతని ఆకలెరిగి సమయానికి వుదయం కాఫీ, టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి ఏదో టిఫిన్ చేసిపెడుతోంది. వాళ్ల మధ్య ఆ రోజునుండి మాటల్లేవ్. మాటలున్నా అతని మాటలు ఆమెకి, ఆమె మాటలు అతనికి అర్థమై చావట్లేదు. ఇలా ఎన్నాళ్లని సాగుతుంది. ఆమె కి విసుగొచ్చేసింది. ఒక రోజు పక్కింటి పిన్నిగారిని, బాబాయిగారిని పిల్చుకొచ్చింది. తీసుకొచ్చేముందు వాళ్లింట్లోనే చిన్న వుపన్యాసం వాళ్ల మధ్య లేని మాటల గొడవ విపులంగా చెప్పింది.
'అంటే మీరిద్దరూ మాట్లాడుకోవడం లేదా!!!?' అడిగింది పక్కింటి పిన్నిగారు.
'ఉన్నాయి పిన్నిగారూ .. కానైతే నేను చెప్పేది తెలుగులోనే .. కానైతే అతనేదో భాషలో మాట్లాడుతారు. అది నాకు అర్థమై చావట్లేదు. మీరిద్దరూ ఒక సారి మాయింటికొచ్చి ఆ చిక్కుముడి విడదీసి పుణ్యం కట్టుకోండి.' అంది వరలక్ష్మి. ఈ చోద్యమేదో చూడాలని



వచ్చేసారు వాళ్లిద్దరూ.
'తమే కేమా మేలావ్యా?' ( గుజరాతీ) 'వాళ్ల నెందుకు పిలుచుకొచ్చేవు?' ( తెలుగు) అడిగేడు.
'చూసారా ..ఇదీ వరస .. ఆయనేం అడిగేరో మీకేమైనా అర్ధమైందా?' అంది వరలక్ష్మి.
'బాబూ సురేంద్రా .. నువ్వే భాషలో మాట్లాడుతున్నావు?' అడిగేరు పక్కింటి పిన్నిగారి మొగుడు.
'తుముకు అమో ఘోరే కీ కమో (ఒరియా) 'మీకు మాయింట్లో ఏం పని?'(తెలుగు) అడిగేడు సురేంద్ర.
'అదుగో చూసేరా .. మరేదో భాషలో మాట్లాడుతున్నారు.' అంది కళ్లనీళ్లు తుడుచుకుంటూ వరలక్ష్మి. 'మాకైతే ఏం అర్ధమై చావట్లేదు. అతనికి మనం తెలుగులో మాట్లాడింది బోధపడటం లేదు. అతనే భాషలో మాట్లాడుతున్నాడో మనకు తెలియట్లేదు. ఎవరేనా మంచి డాక్టరుకి చూపించమ్మా' అంది పక్కింటి పిన్నిగారు.
'చచ్చే చావొచ్చి పడింది పిన్నిగారూ .. మామధ్య ఈ మూగ భాష ఎన్నాళ్లో ..' అంది వరలక్ష్మి.
'చెప్పేంకదమ్మా .. బెంగ పెట్టుకోకు . ఏదేనా డాక్టరు కి చూపించమ్మా' అంటూ ధైర్యం చెప్పి వెళిపోయారు.
వెళ్లడమే కాదు ఆ చుట్టు పక్కల ఫ్లాట్ల వాళ్లందరికీ వూదేసారా విషయం.
'వరలక్ష్మి మొగుడు తెలుగు మర్చిపోయాడు. అర్ధం కాని భాషేదో మాట్లాడుతున్నాడట.' వాడ వాడంతా యిదే కబురు. తీర్ధ ప్రజలా వచ్చి ఆ వింతేదో చూడాలని తెగ వుబలాట పడుతున్నారా తెలుగు జనం. కానైతే వాళ్లెవరికీ అంతు బట్టలేదు. వాళ్ల ధాటికి తట్టుకోలేక తలుపేసేసింది వరలక్ష్మి. ఆ మర్నాడు ఓ మంచి డాక్టరు దగ్గరకి తీసుకెళ్లింది సురేంద్రని వరలక్ష్మి.
'మనం డాక్టరు దగ్గరికి వెళుతున్నాం.' అంది వరలక్ష్మి. అతనికి ఆవిడ చెప్పిన విషయం అర్ధమై చావలేదు. "డాక్టరన్న" ముక్క మాత్రం అర్ధమైంది అతనికి.
'షా మాటే డాక్టరా పాసే జావో ?' ( గుజరాతీ) 'డాక్టరు దగ్గర కెందుకు?'( తెలుగు) అడిగేడు.
'ఇందుకే ..' నెత్తికొట్టుకుంటూ అంది వరలక్ష్మి.
'అరే తే ?' (మరాఠీ ) 'ఓ అదా..?'( తెలుగు) అన్నాడు పెద్ద తెలిసినట్లు. టిప్పుటాపుగా తయారయ్యాడు.
డాక్టరు గదిలోకి వెళుతూ వరలక్ష్మి సురేంద్రని బైట కూర్చోమని సౌంజ్ఞ చేసింది. బుద్ధిమంతుళ్లా అక్కడ కూర్చున్నాడు. తను ఆమెకి సాయం వచ్చేననుకున్నాడు. అతనే పేషంటని తనకి తెలీదు.
'చెప్పమ్మా ఏవిటి నీ ప్రాబ్లం?' అడిగేడు డాక్టరు వరలక్ష్మిని.
'ప్రాబ్లం నాక్కాదు డాక్టర్ .. మాఆయనకి.' అంది వరలక్ష్మి.
'ఏమైంది ఆయనకి?' అడిగేడు డాక్టరు.
'మా ఆయన తెలుగు మర్చిపోయారు డాక్టర్' అంది వస్తున్న ఏడుపు దిగమింగుకుంటూ వరలక్ష్మి.
'ఏవిటీ !!! మీ ఆయన తెలుగు మర్చిపోయాడా? మీరు తెలుగు





వాళ్లేనా?' అడిగేడు డాక్టరు.
'నూటికి నూరు పాళ్లు తెలుగు వాళ్లమే డాక్టర్.' అంది వరలక్ష్మి.
'మరైతే మీరు తెలుగు దేశంలోనే కదా వుండేది? ఇంట్లో మీరు తెలుగే కదామాట్లాడు కుంటారు?' అడిగేడాయన.
'మొన్న మొన్నటి వరకూ మేమిద్దరం మాట్లాడుకోవడమే కాదు, పోట్లాట కూడ తెలుగులోనే..' అంది వరలక్ష్మి.
'ఎన్నాళ్లనుంచీ మీ ఆయన తెలుగు మర్చిపోయాడు?' అడిగేడు డాక్టరు.
'ఈ మధ్యే డాక్టరు.. సుమారు ఓ నెల నుంచి . ' అంది వరలక్ష్మి.
'మరి మీ మధ్య పోట్లాట .. ఐమీన్ మాటలెలా సాగుతున్నాయి?' అడిగేడు డాక్టర్.
'ఆయనేదో భాషలో మాట్లాడతారు. నాకా భాషలేం రావు. నాకొచ్చింది తెలుగు మాత్రమే.' అందామె.
'పోనీ ఆయన హిందీ, ఇంగ్లీషు మాట్లాడతారా?' అడిగేడు డాక్టరు.
'లేదు డాక్టర్ . అవికూడ మర్చిపోయారు. దాని వల్ల నాకేం ప్రాబ్లం లేదు. ఆయన తెలుగు మాట్లాడితే చాలు.' అంది వరలక్ష్మి.
'మీ ఆయన దినచర్య ఏంటీ? ఆయన ఎప్పుడు రిటైర్ అయ్యారు?' అడిగాడు డాక్టర్.
'మూడు నెలలైంది డాక్టర్ ఆయన రిటైర్ అయి. ఆయన వుదయాన్నే లేస్తారు. నేను కాఫీ కలిపి యిస్తాను. ఆతరవాత టీవీలో తెలుగు వార్తలు వింటారు.' ఆగింది వరలక్ష్మి.
'అంటే మీ ఆయనకి తెలుగు అర్ధమవుతుందన్న మాట.' అన్నాడు డాక్టర్.
' అది ఆ మధ్య వరకే డాక్టర్ .. ఈ మధ్య అసలు తెలుగే అర్ధమై చావట్లేదు.' అంది బెంగగా.
'మీ ఆయన్నో సారి లోనకి తీసుకు రండి.' అన్నాడు డాక్టర్.
వరలక్ష్మి సురేంద్రని లోనకి తీసుకొచ్చింది.
'మీ పేరు?' అడిగాడు డాక్టర్ సురేంద్రని తెలుగులో. సురేంద్ర ఎగాదిగా చూసాడాయన్ని.
'మీ పేరేంటి?' అడిగాడు డాక్టర్ ఇంగ్లీషులో , హిందీలో కూడ. వాటికీ సమాధానం చెప్పలేదు సురేంద్ర.
'అసలు మీ ఆయన కి మాటలు వచ్చా?' అడిగాడు డాక్టర్ అనుమానంగా.
'అదేంటి డాక్టర్ .. మొన్న మొన్నటివరకూ వటవట వాగేవారు. ఇప్పుడు కూడ వేరే ఏవో భాషల్లో మాట్లాడుతున్నారు. అవేం నాకు అర్ధం కావు. మీరేదైనా భాషలో అడగండి.' అంది వరలక్ష్మి.
'నాకు మరేం భాషలు రావు .. ఒక్క నిముషం ఆగండి .. మా నర్సుకి మళయాళం వచ్చు. తనని పిలుస్తాను.' అన్నాడు డాక్టర్. ఆ మళయాళం నర్సుని పిలిచాడు డాక్టరు.
'ఏంటి డాక్టర్?' అంటూ వచ్చింది ఆ మళయాళీ నర్సు. .
'మీ భాషలో ఇతనితో మాట్లాడు.' అన్నాడు డాక్టరు. 'అతనికి మా భాష వచ్చా?' అడిగింది ఆ నర్సు.
'ఏమో .. వచ్చేమో చూద్దాం.' అన్నాడు డాక్టర్.
'ఏమని అడగాలి?' అడిగింది ఆ నర్సు. నీ పేరేంటీ? అని అడుగు.' అన్నాడు డాక్టరు.
'నింగళదు పేర్ ఎందాణ?'



(మళయాళం) 'మీ పేరేంటి?' (తెలుగు) అడిగింది ఆ నర్సు సురేంద్రని.

'నాంగళదు పేర్ సురేంద్ర' (మళయాళం)'నాపేరు సురేంద్ర' (తెలుగు)) సమాధానం చెప్పాడు (మరికొద్ది సేపు వాళ్లిద్దరూ మళయాళంలో మాట్లాడుకున్నారు.)

'నిన్నక్కు ఎంగనే మళయాళం అరియాం?' ( మళయాళం) 'న్యాన్ సినెమా కాణాన్ పడిచ్చు' ( మళయాళం) ' సత్యం ఆణో?' ( మళయాళం) 'అదే .' ( మళయాళం)

'మీ ఆయనకి ఇంతకు ముందు మళయాళం వచ్చా?' అడిగాడు వరలక్ష్మిని డాక్టరు.

'మాఆయనకి ఒక్క తెలుగే వచ్చు. ఇంగ్లీషు అంతంత మాత్రంగా వచ్చు. హిందీ పెద్దగా రాదు. కానీ ఆయన మళయాళం అంత అనర్గళంగా ఎలా మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదు. ఇలాగే మరి కొన్ని భాషలు కూడ మాట్లాడుతున్నారు. నాకవేం అర్థం కావట్లేదు.' ఆశ్చర్యంగా అంది వరలక్ష్మి.

'ఉండండి. మా పక్క డాక్టరు తమిళుడు .. అతన్ని పిలుస్తాను.' అని డాక్టర్ అతనికి కబురు పెట్టాడు. అతనొచ్చి సురేంద్రతో తమిళంలో మాట్లాడాడు. ' ఒంగళకు ఎప్పడీ ఇరిక్?' తమిళ డాక్ట రు

'నల్లా ఇరికేన్' సురేంద్ర . 'ఉనక్కు ఎతావతు వళి యిరికా?' తమిళ డాక్ట రు.

' వళి యిలై ' సురేంద్ర.

వరలక్ష్మి, డాక్టరు మరో సారి ఆశ్చర్యపోయారు.

'మీ ఆయన రిటైర్ అయ్యాక బైట తిరుగుతారా?' అడిగాడు డాక్టరు.

'నా మొహం .. ఆ తరవాత గుమ్మం దాటితే ఒట్టు. పాలు, కూరలు యింటికే వస్తాయి. ఇక పోతే సరుకుల దుకాణం మా యింటి వెనకే వుంది. సరుకులేం కావలన్నా గోడ మీంచే తీసుకుంటాం.' అంది వరలక్ష్మి.

'మరైతే మీ ఆయనకి అన్ని భాషలెలా వచ్చాయి. దాంతో పాటు తెలుగు పూర్తిగా మర్చిపోవడం మిస్టరీనే ..' మరో సారి ఆశ్చర్యపోయాడు డాక్టరు.

'అదే కదా అర్థం కాక మీదగ్గరకి తీసుకొచ్చాను.' దిగులుగా అంది వరలక్ష్మి.

'అసలు మీ ఆయన దినచర్య పూర్తిగా చెప్పండి.' అడిగాడు డాక్టరు.

'నాబొంద.. ఆయన దినచర్యేంవుంది. ముప్పొద్దులా తినడం .. ఆ టీవీ ముందు కూర్చోవడంతోటే సరిపోతోంది.' అంది నిష్టూరంగా వరలక్ష్మి.

'మీ టీవీలో అన్ని భాషలొస్తాయా?' అడిగాడు డాక్టరు.

'ఈ మధ్య మా కోడలు ఏదో ఫైర్ స్టిక్ అట... అది పంపింది. అది మా టీవీకి తగిలించేసి , మొదట పాత తెలుగు సినిమాల దగ్గర్నించి .. అదేనండీ చిత్తూరు నాగయ్య గారి గృహలక్ష్మి, వందేమాతరం, సుమంగళి , ఆ తరవాత వచ్చిన మాల పల్లి, జైపాతాళ భైరవి దగ్గర్నించి .. నిన్న మొన్న వచ్చిన రంగస్థలం, బలగం దాకా చూసేసారు.. ఆ తరవాత హిందీ సినిమాల మీద పద్దారు .. రాజ్



కపూర్ నాన్నగారైన పృధ్వీరాజ్
కపూర్ సినిమాల దగ్గర్నించి నిన్న
మొన్నటి హిందీ సినిమాల వరకూ
అర్ధం కాక పోయినా చూసేసారు..
ఆతరవాత ఇంగ్లీషు సినిమాలు ..
అవన్నీ అయిపోగానే అర్ధం కాక
పోయినా భాషా బేధం లేకుండా
.. కన్నడ, మళయాళం, బెంగాలీ,
ఒరియా, తుళు .. ఒకటేమిటీ అన్ని
భాషల సినిమాలు అర్ధం కాకపోయినా
చూసేసారు .. అదుగో అప్పట్నించి
తెలుగు పూర్తిగా మర్చిపోయి
.. ఈ భాషలన్నీ అనర్ఘళంగా
మాట్లాడేస్తున్నారనుకుంటాను.
అదండీ సంగతి డాక్టరుగారు ..'
ఊపిరి తీసుకోకుండా చెప్పేసింది
వరలక్ష్మి.
'అదీ సంగతి.. మీ ఆయన బహు భాషా
కోవిదుడెందు కయ్యాడో (బభాకో)
యిప్పుడు అర్ధమై పోయింది' వూపిరి
తీసుకున్నాడు డాక్టరు.
'దీనికి మందేం లేదా డాక్టరుగారూ
..?' అడిగింది వరలక్ష్మి.
'ఎందుకు లేదమ్మా .. ముందు
ఆ ఫైర్ స్టిక్ పీకిపారేయండి. ఆ
తరవాత "మీనాన్నమ్మ పెళ్లి",
"ముందు గొయ్యి–వెనక అత్తగారు",
"పిచ్చికుదిరింది–పెళ్లి
చేసెయ్యండి" లాంటి సీరియల్స్
వస్తున్న ఏటీవీ, కేటీవీలో
తెలుగు సీరియల్స్ మాత్రమే
సెట్ చేసేసి , మీ ఆయన్ని
కుర్చీకి తాడేసి కట్టేసి, టీవీ
ముందు కూర్చోబెట్టేసి, అన్నం
కూడ అక్కడికే తీసుకొచ్చి
తినిపించండి. అలా వారం
రోజులు చేసేరంటే .. మీఆయన
చచ్చినట్టు వద్దన్నా మిగిలిన
భాషలు మర్చిపోయి ,
తెలుగులోనే మాట్లాడతాడు.'
అన్నాడు డాక్టరు.

★★★సమాప్తం ★★★



కథ

# అద్భుతం ఒక్కసారే!

పి. వి. ఆర్. శివకుమార్

. వేపుడుపాలెం పెళ్ళికి వెళ్ళటానికి భర్త ఒప్పుకొనేసరికి అమ్ములుకి సంతోషంతో మాట రాలేదు.

పెళ్ళిళ్ళన్నా, ప్రయాణాలన్నా చినబాబుకి చుక్కెదురు. 'శలవు లేదు' అన్న ఒక్క మాటతో ఆ ప్రపోజల్ని కొట్టిపడేస్తాడు. ఫ్యాక్టరీలో పని వత్తిడి ఉండేమాట నిజమే గానీ, 'అలాగని ఫ్యాక్టరీ ఉద్యోగులు ఎవ్వరూ పెళ్ళిళ్ళకీ, పేరంటాలకీ వెళ్ళకుండా ఉంటున్నారా?' అంటూ సాధిస్తుంది అమ్ములు. ఉపయోగం లేని, జవాబు రాని సాధింపు.

ఈసారి మాత్రం తాను వేసిన పాచిక పారినందుకు ఆమె సంతోషించింది.

"నిజంగానే ఒప్పుకుంటున్నారా?" అంత సంతోషంలోనూ, అనుమానంగా అడిగింది.

"వెళ్దువు గానివిలే." అన్నాడు చినబాబు బింకంగా.





"మరి మీరు?" అడిగింది.
"పెళ్ళినాటికి వస్తాను."
"పెళ్ళినాటికి వచ్చినా ఫరవాలేదు, ఆ తరవాత మాత్రం రెండు రోజులైనా ఉంటేనే..."
సాగదీస్తూ, అతడి మొహంలోకి కవ్వింపుగా చూస్తూ అంది అమ్ములు. ఆ కవ్వింపు చూపుకి చినబాబు మనసు జిల్లుమంది.
"అసలు నువ్వు ముందుగా ఎందుకు వెళ్ళాలి? అదీ పది రోజులు ముందుగా నన్నొదిలి పెట్టి? ఇద్దరం కలిసే
వెళ్దాం గా." ఆమెకు దగ్గరగా జరిగే ప్రయత్నం చేశాడు.
"మీరేం తక్కువ వారా? పది రోజుల బాకీ ఒక్క రోజులో తీర్చేసుకుంటారుగా! ఇప్పటికి ఆగండి."
"బాకీ వసూలు! అక్కడ... ఆ నిప్పుల కొలిమిలో... ఆ పెళ్ళింట.. నిండు జనం మధ్య..."
"బాక్యాతురాణాం న వేడీ... జనభయం అన్నారుట."
కొంటెగా నవ్వి, అతడికి దూరంగా జరుగుతూ తుర్రుమంది అమ్ములు.
'ఆ ఊరు... ఆ తోట... ఆకుపచ్చని బయలు... ఆ చేను... ఆ మంచె... అన్నీ ఉంటాయిలే...'
ఆమె తీస్తున్న కూనిరాగం చెవిన పడుతుంటే, మత్తెక్కిన ఆలోచనలతో కలల తీరానికి నడిచాడు చినబాబు.
'ఎందుకంత కలవరించటం? ఇప్పుడు మాత్రం, ఇక్కడ మాత్రం ఇద్దరేగా ఉన్నది? ఏ రాత్రి నీ రాత్రి కాదు? ఏ పూట షడ్రుచులు వార్చటం లేదు, పడకింట నీ నెచ్చెలి?'
ఆత్మ విస్తు పోతూ చిరాకుపడింది.
'ఏం మాట్లాడుతున్నావ్? వంటరి సంసారాల్లో ప్రతి రాత్రి మన్మథ పోరాటాలు చేసుకునే వాళ్ళు కూడా విహారాల పేరుతో విలాస ప్రదేశాలకు ఎందుకు వెళతారు? అనుభవం అదే – కానీ అనుభూతిలో తేడా లేదా? ఆ ఊరి స్టార్ హోటల్ గది అయినా, ఈ ఇంటి పడకిల్లు అయినా ఒకటే అనుకుంటే, అలా ఎందుకు వెళ్తున్నారు? ఈ చిన్న విషయం నీకు అర్థం కాదా?"
తానూ ఆత్మ మీద చిరాకు పడ్డాడు చినబాబు. చిన్నబుచ్చుకుని మిన్నకుండి పోయింది అంతరాత్మ.
అక్కడినుంచీ మొదలయింది అమ్ములు హడావిడి. పెళ్లి ఆమె పెద్దమ్మ చిన్నకూతురిది. తల్లి

## పాఠకులకు విజ్ఞప్తి

సుమతి సకుటుంబ వార పత్రికకు పాఠకులే మూల స్థంభాలు . మీరిచ్చే ప్రోత్సాహమే సుమతికి ఆయువు . మీరు కట్టే చందాలే సుమతికి ఆధరవు. అందుకనే పాఠకుల అభిప్రాయాలకు సుమతి ఎప్పుడు అత్యంత విలువనిస్తుంది. కావున సుమతి పాఠకులు తమ తమ అభిప్రాయాలను ఈ కింది మెయిల్ కు పంపండి . పాఠకుల కోసం ఇకనుండి ఒక పేజిని కేటాయించటం జరుగుతుంది. పాఠకుల అభిప్రాయాలతో పాటుగాpho-to కుడా ప్రచురించ బడును.

ఉత్తమ అభిప్రాయానికి రు 116 /– బహుమతిగా ఇవ్వ బడును . sumathi.salahaalu@gmail.com





తరపు కుటుంబాల్లో అదే ఆఖరి పెళ్లి కావటాన, ఆమె తరపు బంధుమిత్రులందరూ వస్తారు. అన్నేళ్ల తరవాత కజిన్స్ అందరినీ ఒకేసారి కలిసే అవకాశం వస్తుంది' అన్న ఆశ ఆమెది.

పిడుగురాళ్ళకి పాతిక కిలోమీటర్ల దూరంలో ఉన్న వేపుడుపాలెం అమ్ములు పుట్టిల్లు.

'మండే వేసవి ఎండల్లో వేపుడుపాలెం వెళ్ళటం అంటే, చెప్పుల్లేని కాళ్లతో నిప్పులమీద నడవటమే' అన్నది చినబాబు నిశ్చితాభిప్రాయం.

ఎండలకి భయపడే, చినబాబు అత్తరింటికి వెళ్లడమనే మాటే తలపెట్టడు. పెళ్ళయిన తరవాత ఈ మూడేళ్ళలోనూ కేవలం రెండుసార్లే వెళ్ళాడు– అదీ ఒక సంక్రాంతికీ, ఒక దసరాకీ... శీతాకాలం చూసుకుని మరీ వెళ్ళాడు.

ఇప్పుడీ కజిన్ మరదలి పెళ్లి! వాళ్ళూ చినబాబుని స్వంత అల్లుడిని పిలిచినట్టే పిలిచారు. అప్పటికీ అతడు మెత్తబడలేదు.

"మీరు రాకపోయినా, నాకు తప్పదు. పెద్దమ్మకు నేనంటే ప్రాణం. పెద్దమ్మ కూతురు నాకు ప్రాణం. పదిరోజుల ముందన్నా బయల్దేరి వెళ్ళక తప్పదు నాకు. అన్నాళ్ళూ పస్తులు ఉండక తప్పదు మీకు..." సాగదీస్తూ అంది అమ్ములు.

"నాకెందుకు పస్తులు, సుబ్బయ్య హోటలు ఉందిగా." బింకంగా అనేశాడు చినబాబు .

అమ్ములు అంతటితో ఆగలేదు.

"ఆ సుబ్బయ్య హోటలు అన్ని ఆకళ్ళూ తీరుస్తుందా? మరే రకం పస్తులూ ఉండవా? పోనివ్వండి, ఏమిటో, మూడేళ్ళ తరవాత మళ్ళీ మన పొలంలో, మంచె మీద... చల్లని పండు వెన్నెల్లో...ఏవేవో ఊహించుకున్నాను. ప్రాప్తం ఉండాలికదా !"

మొగుడికేసి, ఓరగా చూస్తూ, తన 'అమ్ములు' పొది లోంచి, వాడని ఓ వాడి బాణాన్ని తీసి, సూటిగా విసిరింది.

అతడి బలమైన బలహీనత మీద తగిలిన ఆ దెబ్బతో, ఉలిక్కిపడ్డాడు చినబాబు.

"ఏమిటంటున్నావ్? అదెలా సాధ్యం?"

దారిలోకి వస్తున్న మొగుణ్ణి చూసి, దారి కాచిన వేటగాడిలా ఒడుపుగా వల విసిరింది అమ్ములు.

"ఇప్పుడు మనం వెళ్ళేది వేసవి కాలంలో. మిగతాదంతా నేను చూసుకుందామనుకున్నాను. అయినా,

నా మొహం, మీరు అంటూ వస్తే కదా! మీకు ఎప్పటిలాగే సెలవుల ప్రాబ్లమూ..." బెట్టు చూపుతూ అంది.

"ఉఁ. సరే, అలాగే కానీయ్." అన్నాడు వలలో చిక్కిన చినబాబు, వేపుడుపాలెం ప్రయాణానికి పచ్చ జండా చూపిస్తూ.

ఇంతకీ చినబాబు బలహీనత ఏమిటంటే, అత్తారింట్లో(?) జరిగిన 'మొదటి రాత్రి' కార్యక్రమం!

చినబాబు పుట్టింది, పెరిగిందీ, ఉద్యోగం చేస్తున్నదీ కూడా మహా నగరాలలోనే కావటం వల్ల చిన్నప్పటి నుంచీ అతడికి పల్లెటూళ్ళంటే మోజు. సినిమాల్లో చూసి, కథల్లో చదివి, 'పల్లెటూళ్ళలో ప్రకృతి ఒళ్ళు విరుచుకుంటున్న



కన్నెపిల్లలా మత్తు గొలుపుతూ ఆకర్షిస్తుంది' అన్న అభిప్రాయం అతడిలో పాతుకుపోయింది. చెట్లూ, చెమలూ, గట్లూ, పుట్టలంటే గ్లామర్ ఏర్పడిపోయింది. అవన్నీ ఏనాడూ అతడు చూసింది లేదు గనుక, పల్లెటూరి సంబంధం అనగానే ఎగిరి గంతేశాడు.

వేపుడుపాలెం పక్కా పల్లెటూరు. చినబాబు మామగారిది పెద్ద భూస్వాముల కుటుంబం. 'పెళ్లి పల్లెటూళ్ళో చేసున్నారు' అనగానే, ఉత్సాహంగా తరలి వెళ్ళిన చినబాబు ఒక్క రోజుకే పిచ్చెత్తిపోయాడు. కారణం ఆ నిండు వేసవి వాతావరణంలో ఇగిరిపోయిన పల్లెటూరి అందాలు ఆవిరైపోయి దర్శనమిచ్చాయి. ముంత మామిళ్ళూ, తాటి ముంజలూ, కొబ్బరి బొండాలూ ఎంత నచ్చినా, రాళ్ళని పగలదీసే ఎండలు అతడి కలల్ని ఎండేసి, ఒళ్ళంతా పేల్చేశాయి. రెండు రోజుల్లో ఒళ్ళంతా ఎర్రబడి అట్టు తేలింది. ఆడ పెళ్లి వారు సాన మీద అరగదీసిన మంచి గంధం వెండి గిన్నె నిండా పంపారు. ఆ గంధం ఒంటినిండా పట్టించి, రోజంతా ఏసీ రూము లోనే కూర్చున్నా, జిడ్డెక్కిపోతున్న ఒళ్ళు పిచ్చెక్కిపోయేలా చేసింది.

'ఎప్పుడు పెళ్లి తంతు ముగుస్తుందా, ఎప్పుడు పెళ్ళికూతుర్ని తీసుకుని ఆ ఎండల్లోంచి బయటపడదామా' అని రోజులు లెక్కబెట్టుకున్న చినబాబు, ఏమాత్రం ఊహించని విధంగా జరిగిన 'అసలు రాత్రి' ఏర్పాట్లకి అదిరిపోయాడు. రసికుడైన అతడి మామగారు ఆ రాత్రి ఇంటిలో అమ్మలక్కల మధ్య తంతు పూర్తికాగానే, కొత్త జంటని అసలు కార్యక్రమం కోసం తన పొలంలోకి పంపే ఏర్పాటు చేశాడు. పొరబాటున గూడా అటువైపుకి ఎవ్వరూ రాకుండా పొలం నాలుగు వైపులా, పాలేర్లతో కట్టుదిట్టమైన కాపలాకూడా పెట్టాడు.

ఉక్కిపోతున్న ఇంటి వాతావరణానికి, కృత్రిమ వాతావరణం ఇస్తున్న ఏసీ గదికీ దూరంగా, దూరంగా ఉన్న పంట కాలవ మీది నుంచి వస్తున్న గాలుల చల్లదనంలో, దూరంగా ఆకాశంలో ఉన్నా, తమమీద కురిపిస్తున్న చలువలతో దగ్గరితనాన్ని అందిస్తున్న చందమామ సమక్షంలో, ఎకరాల విశాలమైన చేనుకి నడిమధ్య ఉన్న మంచె మీద, ఆహ్లాదకరమైన వాతావరణంలో, సంపూర్ణ ఏకాంతంలో కొత్తగా తనదైన కాంత పరిష్వంగంలో అద్భుతమైన మొదటి అనుభవం అందుకున్నాడు చినబాబు.

చినబాబుకి ఎక్కువ సెలవులు లేని కారణాన, ముందే అనుకున్న ప్రకారం మూడు రాత్రుల ముచ్చట ఒక్క రాత్రి తోనే ముగించుకుని, తిరుగు ప్రయాణం కావలసి వచ్చింది. అటువంటి వాతావరణం మూడు రోజులపాటు అనుభవించలేకపోయినందుకు అతడు చాలా ఆశాభంగం చెందాడు. ఆ ఒక్క రాత్రి అద్భుతమైన అనుభవం అతడి మనసులో ముద్రించుకు పోయింది. ఆ తరవాత రెండు



సార్లు అత్తవారింటికి వెళ్ళినా, మళ్ళీ అలాంటి ఏర్పాటు జరగలేదు. అతడి మామగారికి మళ్ళీ అటువంటి ఐడియా వచ్చేదేమోగానీ, దసరాల్లో వానలు, సంక్రాంతికి చలి, పొగ మంచు మూలంగా వాతావరణమూ అనుకూలించలేదు. చినబాబు కోరిక కలల్లోనే ఉండిపోయింది.

అమ్ములు బయల్దేరి వెళ్ళి వారం రోజులైంది. చినబాబు రోజులు లెక్క పెట్టుకుంటూ గడిపేశాడు. వెళ్ళేముందు అమ్ములు చూపిన ఆశకి, చినబాబు ఆశలకి రెక్కలొచ్చాయి. మళ్ళీ శోభనం జరుగుతుందన్నంత ఉత్సాహంగా ఉన్నాడు. అందుకు వారం రోజుల విరహం తోడైంది. పెళ్ళికి ముందు రోజే వేపుడుపాలెం చేరుకున్నాడు. అల్లుడి మర్యాదలు బాగా జరిగాయి, ఇటు అత్తవారినుంచీ, అటు పెద్దత్తవారి నుంచీ.

పెళ్లి పందిట్లో, అమ్ములు పెళ్ళికూతురికన్న మెరిసిపోతూ తిరుగుతూ, విరహంతో వేగుతున్న చినబాబుని ఊరించి చంపింది. దొరికీ దొరక్కుండా తిరుగుతున్న అమ్ములిని, స్టోర్ రూమ్ లో కాపు వేసి బంధించాడు చివరికి.

"వదలండి. పట్టుచీరె నలిగిపోతుంది." పట్టు విడిపించుకోకుండానే ముద్దుగా గునిసింది అమ్ములు.

" పట్టు కాదు విడిపించుకోవలసింది – పట్టుచీరెనే! ఏం ఫరవాలేదు. పెళ్ళింట పట్టు చీరెలకి కొదవా? బయటపడే ముందు మరో చీరె నేనే కడతాను."

"ఆలస్యమైతే, నేను బయటపడేలోగా విషయమే బయటపడుతుంది. ఇది బట్టల గది కాదు, బెల్లం బుట్టల గది. బుట్ట తీసుకోవటానికి పావుగంట పట్టిందని చెప్పుకోనా?" దబా 'యింపుగా' అడిగింది.

"బుట్ట తీసుకోవటానికి కాదు, బెట్టు తీసుకోవటానికి సమయం పట్టిందని చెప్పు. 'బెల్లం కోసం వెళితే, చెరుకు గడ దొరికింది. గానుగ ఆడించి, బెల్లం కాగటానికి కాచుకున్నాను. అందుకే ఆలస్య మైంద'ని చెప్పు."

"మాటలకేం కొదవ లేదు..." సాగదీసింది అమ్ములు.

"అయ్యో, అదా నీ బాధ. సరే, చేతలకీ కొదవలేకుండా చూపనా?" తన కరాలతో కనికరం లేకుండా ఆమె బుగ్గలని ఒత్తేస్తూ, ఆమె ముఖ కమలం పైకి భ్రమరమై వాలిపోయాడు చినబాబు.

తేనెటీగలా కసుక్కున అతడి చెవి తమ్మి కొరికి, తప్పిన పట్టుకి దూరం జరిగి, కిలకిలా నవ్వింది అమ్ములు. 'రాక్షసీ' అంటూ చిన్నగా అరిచి, అడిగాడు, "ఇంతకీ మన మంచె సంగతి చూస్తున్నావా?"

"భలే వారే! మంచె దొరకటానికి ఇప్పుడు జరుగుతున్నదేమన్నా మన పెళ్ళా?" కవ్వింపుగా నవ్వింది అమ్ములు.

"అదేం మాట? నువ్వు ఆ మాట ఇచ్చావనే కదా నేను వచ్చింది?" ప్రణయ కోపం తన్నుకు రాగా, అన్నాడు చినబాబు.

"మాట మూట గట్టి, మామిడి చెట్టుమీద పెట్టేసాను." అల్లరిగా అంది.



"ఛప్... నా ఉత్సాహం మీద నీళ్లు చల్లేస్తున్నావ్." ఉక్రోషంగా అరిచాడు.
"గొంతు తగ్గించండి మహానుభావా, ఇది పెళ్లి వారి స్టోర్ రూమ్. మన బెడ్ రూమ్ కాదు. ఎవరైనా వినగలరు." తమ్మె కొరికిన చెవిలోనే నెమ్మదిగా ఊదింది, " రేపు ఉదయం పెళ్లి కదా. రేపు రాత్రికే వాళ్ళకి శోభనం. వెన్యూ అదే. నేనే సజెస్ట్ చేసాను... అలా కొట్టేటట్టు చూడకండి – అందులోనే మన స్వార్ధం ఉంది. ఎల్లుండి మధ్యాహ్నానికల్లా వాళ్ళు వెళ్లిపోతారు. వాళ్ళు అలా వెళ్ళగానే, ఎల్లుండి రాత్రి అక్కడే మన సెట్టింగ్ అని అమ్మతో చెప్పే బాధ్యత నాదీ. కాదనే ప్రసక్తే లేదు – ఎలాగూ ఇక్కడ ఇంకెవ్వరూ మిగలరుగనుక."
సంతోషంగా ఆమెని కౌగలించేసుకున్నాడు చినబాబు. అతడి బుగ్గ కొరికి పారిపోయింది అమ్ములు.
అయితే, అనుకున్నది అనుకున్నట్టుగా జరగలేదు. కొత్త జంట బయలుదేరుతుండగా, 'అక్క నాతో రావాలి' అని గట్టిగా పట్టుబట్టింది పెళ్ళికూతురు.
'చచ్చాను.' అనుకుంది అమ్ములు.
"నేను రాలేను. ఆయన ఎల్లుండి బయలుదేరాలంటున్నారు." అంది.
"అల్లుడికి మేం సర్ది చెబుతాం లేమ్మా. చెల్లి అంతగా అడుగుతోంది కదా, వెళ్ళిరా. ఆ కొత్త ప్రదేశంలో, తోడుగా నువ్వుంటే ఆమెకి ధైర్యంగా ఉంటుంది. రేపొక్కరోజు, అంతే. ఎల్లుండి ఉదయానికి వచ్చేయవచ్చు."
అని బలవంత పెట్టింది ఆమె పెద్దమ్మ.
నిరాశగా చూస్తున్న భర్త చూపులు తట్టుకోలేకపోయింది అమ్ములు. ఆమె కళ్ళలోనూ నీళ్లు తిరిగాయి. ఎవరూ చూడకుండా తుడుచుకుంది.
అమ్ములు వెళ్లిన రాత్రి, "నాకు ఇంట్లో ఉక్కగా ఉంది. నే పోయి పొలంలో మంచె మీద పడుకుంటాను."
కచ్చగా అన్నాడు చినబాబు.
"వంటరిగా అంతదూరం ఎందుకు అల్లుడూ, చల్లగాలి కావాలంటే, నీ మంచం ఆరుబయట, వేప చెట్ల కింద వేయిస్తాను." అన్నాడు మామగారు. 'వంటరిగా' అన్న ఆయన మాటల్లో శ్లేష అర్థమై, మరేమీ అనలేక, మాట్లాడకుండా అక్కడే పడుకున్నాడు. నిస్పృహ మీద నిద్ర అదే పట్టేసింది.
మూడోనాడు భోజనాల వేళకి వచ్చేశారు పెళ్లికొడుకు ఇంటికి వెళ్లిన బృందం.
"ఇవాళ ఇక మనదే రాజ్యం, కదూ." అన్నాడు నెమ్మదిగా, అమ్ములుతో చినబాబు. ఆమె బొటనవేలు పైకెత్తి చూపింది.
అయితే, చందమామ బొటనవేలు కిందికి చూపాడు. సాయంత్రం అవుతుండగానే మదపుటేనుగుల్లా ఆకాశం నిండా పరుచుకుపోయాయి కరిమబ్బులు. చూస్తుండగానే, అవి తొండాలతో నీళ్ళ ధారలు చిమ్ముతున్నట్టుగా కుంభ వృష్టి మొదలైంది. అకాల వర్షానికి అంతా విస్తుపోయారు.
"పోనీలే, పెళ్లి సంబరం అంతా ముగిశాక వచ్చింది" అని ఊపిరిపీల్చుకున్నారు.
ఊపిరి ఆగిపోయిందల్లా



చినబాబుకే! అతడితోపాటు
అమ్ములుకే!
ఆ రాత్రి గదిలోకి వచ్చిన అమ్ములు
మొహం నిండా నీలినీడలు, కళ్ళనిండా
నీళ్లు!
"పొరబాటు చేసాను. నేను మొన్న
వాళ్ళతో వెళ్ళకుండా ఉండవలసింది."
డగ్గుత్తికతో అంది.
చినబాబుదీ అదే పరిస్థితి. అయితే,
అతడే ముందుగా తేరుకున్నాడు.
భార్యని ప్రేమగా దగ్గరకు
తీసుకున్నాడు,
"పోనీయ్ అమ్మూ, డోంట్ వర్రీ.
అద్భుతాలు అస్తమానం జరగవ్.
ఒక్కటంటే ఒక్కసారే జరిగినప్పుడే
అది అద్భుతం అవుతుంది.
అస్తమానం జరిగితే, వాటిని అసలు
అద్భుతాలే అనం. మరోసారి
జరిగితే, బహుశః మొదటి అనుభవం
తాలూకు అనుభూతి విలువ కూడా
తగ్గిపోతుందేమో! వానకి చల్లబడ్డ
వాతావరణంలో ఈ గది కూడా
మనకి స్వర్గమే. సర్దుకుపోదాం."
అనునయించాడు భార్యని. అతడి
ఒడిలో ఒదిగిపోయింది అమ్ములు.

★★★★★★★

# గాడిద పాలకు యమ డిమాండ్

గాడిద రవాణా సాధనంగా పూర్వకాలం నుంచి ఉపయోగిస్తున్నారు. అలాంటి గాడిదతో అత్యంత లాభసాటి బిజి నెస్ కూడా చేయవచ్చని ఓ యువకుడు నిరూపించాడు. గాడిద పాలు సరికొత్త వైట్ గోల్డ్ మారిపోయింది. గుజరాత్కు చెందిన ధీరేన్ సోలంకి గాడిద పాల విప్లవానికి నాందిపలికారు. సాధారణ గేద పాల కంటే 70 రేట్లు ఎక్కవ ధరకు వీటిని విక్ర యిస్తున్నాడు. ధీరేన్ సోలంకికి పట్నా జిల్లాలో 42 గాడిదలతో ఫామ్ ఉంది. వీటి పాల ను ఆయన విక్రయించడం ద్వారా నెలకు 2-3 లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. సోలంకి 8 నెలల క్రితం 22 లక్షలతో 20 గాడిదలను కొనుగోలు చేశారు. గుజరాత్లో ఈ పాలకు అంతగా మార్కెట్ లేకపోవడంతో ఈ బిజినెసన్ను లాభసాటిగా మార్చేందు కు ఆయన బాగా శ్రమించాల్సివచ్చింది. సౌత్ ఇండియాలో గాడిద పాలకు డిమాండ్ చాలా ఎక్కువగా ఉందని తెలుసుకున్న సోలంకి ఈ దిశగా ప్రయత్నాలు చేసి విజయం సాధించారు. ఈ పాలకు ఉన్న డిమాండ్ మూలంగా లీటర్ పాలను ఆయన 5000 నుంచి 7000 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం సోలంకి కర్నాటక, కేరళలోని తన క్లయింట్స్కు వీటిని విక్రయిస్తున్నారు. ఈ పాలను కాస్మోటిక్స్ తయారీలో ఉపయోగిస్తున్నారు. చాలా చోట్ల గాడిద ఫామ్స్ ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున పాలను ఉత్పత్తి చేయడంలేదు. సాధారణంగా ఒక్కో గాడిద రోజుకు లీటర్ వరకు పాలు ఇస్తుంది. ఇలా తీసిన పాలు పాడవకుండా ఉండేందుకు ఫ్రీజ్లో నిల్వచేసి విక్రయిస్తున్నారు. సోలంకి ఫామ్ నుంచి ఈ పాలు ఇలా ఫ్రీజర్ స్థితిలోనే కర్నాటక, కేరళలోని వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. గాడిద పాలలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడికావడం తో వీటికి డిమాండ్ బాగా పెరిగింది. దీనికితోడు వీటిని ఇటీవల కాలంలో కాస్మో టిక్స్లోనూ ఉపయోగిస్తున్నారు. గాడిద పాలు చర్మ సౌందర్యాన్ని పెంచుతాయని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ (ఎన్ఎల్ఎం) తెలిపింది.



## నమ్మకాలు- నిజాలు

# పంచాంగ శ్రవణాల్లో నిజమెంత

మీరెప్పుడైనా ఏదైనా పంచాంగాన్ని తిరగేశారా? దానిలో తిథులు, మాసాలు, గ్రహణాలు, సూర్యోదయం, సూర్యాస్తమయం, సమయాలతో పాటు ఇంకా మన జీవితాల్ని శాసిస్తాయని చెప్పబడే అనేక విషయాలు ఉంటాయి. ఆ సంవత్సరానికి నాయకులైన గ్రహాలు, దానివల్ల ఫలితాలు, సరుకుల ధరలు, వాతావరణం, శిశుజననానికి మంచి సమయం, గ్రుహ సంబంధమైన వస్తువుల వినియోగానికి శుభ ముహూర్తాలూ, బాలికల రజస్వల ఫలితాలు, బల్లిపాటు ఫలితాలు .... ఒకటేమిటి – అన్నీ పంచాంగంలో ఉంటాయి. వాస్తవానికి ఇవన్నీ సామాన్యుల జీవితాలను తమ గుప్పెట్లో పెట్టుకోవాలనుకునే కొందరు స్వార్థపరుల కల్పనలు. ఖగోళ శాస్త్ర ప్రగతి గురించి, దానిలోకి స్వార్థపరుల కల్పనలు ఎప్పుడు ప్రవేశించాయి, వాటి విష ఫలితాలేమిటి? వంటి సంగతులు తెలుసుకుందాం.

భారతీయుల ఆది గ్రంథమైన రుగ్వేదంలో గ్రహాలు, నక్షత్రాలు, సూర్యచంద్రులు, వాటి గమనాల గురించి పేర్కొన్నారు. యజుర్వేద కాలం నాటికి నెలలు, నెలల పేర్లు చెప్పబడ్డాయి. రుతువుల వివరణ కూడా అందులో ఉంది. సామవేదంలో ఉత్తరాయణం, దక్షిణాయణం, వాటి ప్రాధాన్యం, మహావ్రత కర్మల ఆచరణ వివరించారు. అధర్వణ వేదంలో రాహువు ద్వారా సూర్య గ్రహణం వస్తుందని ఉంది. యజుర్వేదంలో సంవత్సరానికి 12 నెలలని చెప్పారు. అప్పుడప్పుడూ 13వ నెలను అధికమాసంగా చేర్చాలని అధర్వణ వేదంలో పేర్కొన్నారు. అభిజిత్ మొదలైన నక్షత్రాల పట్టిక దానిలో ఉంది.

తర్వాత కాలంలో లగధుడు అనే ఖగోళ శాస్త్ర పండితుడు ప్రాచీన గ్రంథాల్లోని విషయాలను పరిష్కరించి, క్రోడీకరించి వేదాంగ జ్యోతిషం అనే గ్రంథాన్ని రచించాడు. ఇది క్రీ.పూ. రెండు లేదా ఒకటో శతాబ్దంలో జరిగింది. ఈ గ్రంథంలో సూర్యచంద్రుల గమనాలకు సంబంధించిన సూత్రాలు వివరించారు. 'ఖగోళ శాస్త్రం వైదిక అనుబంధ పాఠాల్లో కిరీటం వంటిది' అని లగధుడు పేర్కొన్నాడు. ఖగోళశాస్త్రం కాలం గురించి తెలుసుకునేదని వేదాంగ జ్యోతిషంలో పేర్కొన్నారు. వేదాలు బలుల గురించిన విషయాలను వివరిస్తాయని కాబట్టి, కాలక్రమేణా నిర్దేశించబడిన ఈ



బలుల గురించి తెలుసుకోవాలంటే ఖగోళ శాస్త్రంలో నిష్ణాతుడు కావాలనీ పేర్కొనబడింది.

వైదిక రుషులు పూర్ణ చంద్రబింబం ఏ నక్షత్రంలో ఉండగా వస్తుందో ఆ నెలకు ఆ నక్షత్రం పేరు పెట్టారు. పౌర్ణమి రోజున చంద్రుడు చిత్త నక్షత్రంలో ఉంటే – ఆ మాసాన్ని చైత్రమనీ, విశాఖ నక్షత్రంలో ఉంటే వైశాఖమనీ, జ్యేష్ట నక్షత్రంలో ఉంటే జ్యేష్ఠ మాసమని, ఫల్గుణీ నక్షత్రంలో ఉంటే ఫాల్గుణ మాసమనీ పేర్లు పెట్టారు. పన్నెండు చంద్ర మాసాలను రెండు నెలలకొకటి చొప్పున విభజించి, వాటిని ఆరు రుతువులుగా నిర్ణయించారు. వైదిక సాహిత్యంలో చంద్రుడికి స్వయం ప్రకాశం లేదని సూర్యకాంతిని గ్రహిస్తుందని పేర్కొనబడింది. బృహస్పతి వంటి గ్రహాల ప్రస్తావన కూడా ఉంది.

తరువాత కాలాన్ని మరింత కచ్చితమైన చిన్న చిన్న భాగాలుగా విభజించారు. శతపథ బ్రాహ్మణంలో ఒక రోజును 30 ముహూర్తాలుగా విభజించారు. ఒక ముహూర్తాన్ని 15 కిస్ప్రా లు గానూ, ఒక కిస్ప్రా ను 15 ఇడానీలు గానూ, ఒక ఇడానీ అంటే 15 ఉచ్ఛ్వాస నిశ్వాసాలుగానూ విభజించారు. అంటే సంవత్సరాన్ని 10,800 ముహూర్తాలు లేక 3 కోట్ల 64 లక్షల 50 వేల ఉచ్ఛ్వాస నిశ్వాసాలుగా విభజించారు.

వైదిక రుషులు ఒక మాసాన్ని రెండు స్వాభావికమైన భాగాలు లేక పక్షాలుగా విభజించారు. అమావాస్య నుంచి పౌర్ణమి వరకూ ఉండే వెలుతురు భాగం శుక్ల పక్షంగానూ, పౌర్ణమి నుంచి అమావాస్య వరకూ ఉండే చీకటిభాగం కృష్ణ పక్షంగానూ విభజించారు. ఈ రెండు పక్షాలూ కలిపితే ఒక చంద్రమాసం అయింది. ఒక పక్షాన్ని 15 తిథులుగా విభజించారు. ఈ తిథుల విభజన తొలిసారిగా ప్రపంచంలో భారతీయులే చేశారు. అవి పాడ్యమి, విదియ, తదియ మొదలైనవి. తిథుల పేర్లకూ, సంస్కృత సంఖ్యలకూ సంబంధం. ఉంది. సంస్కృత సంఖ్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ, పంచమ – ఇలా ఉంటాయి. తిథులు కూడా వాటి లాగానే పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి – అని పిలిచారు. తిథుల విభజన తర్వాత 12 చంద్ర మాసాలకు సంవత్సరానికి 12 రోజులు కలిపి అంటే రెండున్న రేళ్లకోసారి 30 రోజులు అధికమాసాన్ని కలిపి 366 రోజులతో కూడిన చంద్రమాసాన్ని తయారు చేశారు.

మొట్టమొదటి పంచాంగంలో అంటే– కొన్ని వందల సంవత్సరాల వరకూ కాల గణన, గ్రహణాల వివరాలు మాత్రమే ఉండేవి. క్రీ. పూ. 230 తరువాత, అంటే భారతదేశంపై అలెగ్జాండర్ దండయాత్ర తరువాత, భారత, గ్రీకు సంస్కృతుల సమ్మేళనం ప్రారంభమైంది. దాని ప్రభావం ఖగోళ శాస్త్రం పైనా పడింది. అప్పటివరకూ ఉన్న నక్షత్ర పద్ధతి, బాబిలోనియన్ల గ్రీకుల 12 రాశుల రాశి చక్రంగా మార్పు చేశారు. అవి మేషం, వృషభం, మిథునం, కర్కాటకం మొదలైనవి. ఈ కాలంలోనూ పంచాంగాలు కాలగణనకే ఉపయోగపడ్డాయి. క్రీ.పూ.4వ శతాబ్ది నుంచి మనుస్మృతికి భారతదేశంలోని





ఎక్కువ రాజ్యాల్లో గౌరవం లభించింది. స్పష్టంగా చెప్పాలంటే బ్రాహ్మణులకు మాత్రమే విజ్ఞాన శాస్త్రాల అధ్యయనం, బోధన పరిమితమైన తరువాత పంచాంగాల్లో వికృత ధోరణులు పొడచూపాయి. ఖగోళశాస్త్రంలో పండితులైన వారు తిథుల్లో కొన్ని మంచివి, కొన్ని చెడ్డవి అన్నారు. భూమి లాగానే రాళ్లు, రప్పలూ వంటి పదార్థాలతో నిండిన గ్రహాలనూ, సూర్య నక్షత్రాన్నీ, 27 నక్షత్రాలనూ, చంద్రుడనే ఉప గ్రహాన్నీ దేవతలుగా మార్చారు. వాటి ప్రభావం మానవుల మీద అపారంగా ఉంటుందని అన్నారు. ఖగోళశాస్త్ర విజ్ఞానంతో మానవుల జీవితాలకు సంబంధించిన ఫలితాలంటూ ఏవేవో చెప్పసాగారు. మానవుల జీవితాల్లో జయాపజయాలకు, కష్ట సుఖాలకూ, వారి మనస్తత్వాలకూ – వారు జన్మించిన తేదీని బట్టిగానీ, చంద్ర సంవత్సర వివరాలను బట్టి గానీ, స్త్రీలకు రజస్వలా కాలాన్ని బట్టి గానీ సంబంధం ఉంటుందని అన్నారు. బల్లి పాటుకూ, పిల్లి ఎదురు కావడానికీ, తుమ్ముకూ భవిష్యత్తుతో సంబంధం ఉంటుందని చెప్తుకొచ్చారు. ప్రతి కీడుకూ శాంతి అవసరమన్నారు. అవన్నీ తమకు తెలుసునన్నారు. శాంతి చేయించినందుకు దక్షిణగా కొంత తమకు ముట్ట జెప్పాలన్నారు. ప్రచార యంత్రాంగాన్ని తమ చేతుల్లో ఉంచుకుని, ఇటువంటి అశాస్త్రీయ భావజాలానికి విస్తృత ప్రచారం కల్పించారు. ఈ అంశాలపై శాస్త్రీయ పరిశోధన చేస్తే వారి జోస్యాలకు అబద్ధాలని తేలాయి. తేలుతున్నాయి.

400 ఏళ్లనాడే వేమన పెళ్లి ముహూర్తాలను గురించి తన పరిశోధనా సారాంశాన్ని అత్యంత శక్తివంతంగా ఇలా తెలిపాడు :

'విప్రులెల్లజేరి వెఱ్ఱి కూతలు కూసి
సతిపతులను గూర్చి సంబరమున
మును ముహూర్తముంచ ముండెట్లు మోసెరా విశ్వదాభిరామ వినుర వేమ'

నాటి నుంచి నేటివరకూ ఈ పంచాంగ కర్తలు, జ్యోతిష్కులు– అంతా తమకే తెలుసని, ప్రజల జీవితాలపై తామే అధినాథులమని విర్ర వీగుతున్నారు. ఒకప్పుడు వ్యవసాయానికి, కాలగణనకు ఉపయోగపడిన పంచాంగం... సైన్సు ఇంతగా అభివఅద్ధి చెందిన కాలంలో – కాలం చెల్లిన తతంగమే అవుతుంది. ఖగోళ విజ్ఞానం దాన్లో లేదని కాదు. అయితే, చాలా పరిమితమైనది. కొంతమంది స్వార్థపరుల, మూఢమతుల ప్రమేయంతో అదిప్పుడు ప్రగతికి ఆటంకంగా తయారైంది. కాబట్టి ఈ అశాస్త్రీయ భావజాలం ఇకపై సాగదని విద్యావంతులు, మహిళలు ఉవ్వెత్తున ఉద్యమం తేవాలి. ఓ ఉగాది రోజు మూడు,నాలుగు పంచాంగ శ్రవణాలు జరిగుతుంటాయి ప్రభుత్వం, ప్రతిపక్షం, తార పార్టీలు ఎవరికి వారు పంచాంగ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా చెప్పిన వాటిల్లో వాస్తవికత ఎంత? అన్నది ప్రశ్న. దీనికి సమాధానం గత "పంచాంగ శ్రవణంలోని"






విశేషాలను సమీక్షిస్తే తెలిసిపోతుంది. ఇది కూడా ఒక మంచి సంప్రదాయమే అవుతుంది.

ముందుగా ఓసిద్ధాంతి గతేడాది చెప్పిన పంచాంగాన్ని పరిశీలిద్దాం.... "ధరలు అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి" అని అన్నారు. ఆ ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించాయో అందరికీ తెలుసు. చుక్కలనంటుతున్న పప్పులు, వంటనూనెలు, బియ్యం, గోధుమ, చెక్కెర వంటి నిత్యావసర సరుకుల ధరలకు వ్యతిరేకంగా ప్రతిపక్షపార్టీల ఆందోళన చూస్తూనేవున్నాయి .

ఇక 'మరొకాయన పంచాంగ పఠనాన్ని పరిశీలిద్దాం... "ప్రభుత్వాల్లో అప్పటివరకు ఉన్నవారు ప్రభుత్వాలను కొత్త వ్యక్తి చేతుల్లో పెట్టి పాలకులు వెళ్లిపోవడం జరుగుతుంది. కేంద్రంలో ఈ ఏడాది మధ్యంతరం రాబోతోంది" అని రాశారు. అవేమీ జరగలేదు. విచిత్రమేమిటంటే అంతకుముందు సంవత్సరం పంచాంగ పఠనంలో కూడా వీరు కేంద్రంలో మధ్యంతరం తథ్యమన్నారు. కాని పరిపాలనలో అలాటి ఛాయలేవి కనిపించలేదని రాజకీయవేత్తల విశ్లేషణ. పైగా తీవ్రవాద చర్యలు పెరుతాయన్నారు. వారు చెప్పినంత భీతావహ పరిస్థితి ఏమీ లేదు. పైగా తీవ్రవాదులకే చాలా ఎదురుదెబ్బలు తగిలాయి. దేశ సినీరంగంలో ఉన్నత శిఖరాలలో ఉన్న ఒక వ్యక్తికి విషాదం ఎదురవుతుందనీ వీరు చెప్పారు. కానీ ఇవేవీ జరగలేదు. దేశ సినీ రంగంలో ఉన్నత శిఖరాలలో ఉన్న అమితాబ్బచ్చన్ ఇంట్లో పెళ్లి బాజాలు మోగి కొత్త కోడలు ఇంట్లో అడుగు పెట్టింది.

ఇంకొకరు ... "పాడిపంటలు సమృద్ధిగా ఉండును". పంటలు సామాన్యంగా ఉండును, పశువఅద్ది తక్కువగా ఉండును" అనీ సెలవిచ్చారు. పాడిపంటలు పెరిగినా, తగ్గినా పంచాంగం మాత్రం సరైందే. అతి సామాన్య వాతావరణ పరిస్థితులైన "ఎండలెక్కువ, సెప్టెంబర్లో అధిక వర్షాలు కురియును" అనీ తెలిసిన సంవత్సరాంతం లో ప్రకృతి సంబంధమైన ప్రమాదాలు, భూ, జల, వాయు, అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని రాశారు. కాని అలాంటి వైపరీత్యాలేవీ సంభవించలేదు.

ఇక శ్రీశైల దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి ఒకరు పంచాంగంలో.. "మంత్రి వర్గంలో విభేదాలు" అని రాశారు. ఏ విభేదాలనూ పత్రికలు పేర్కొనలేదు. అలాగే "ప్రకృతి వైపరీత్యాలు అధికంగా ఉంటాయి" అని రాశారు. ప్రకృతి వైపరీత్యాలేవీ సంభవించలేదు. .

పై విషయాలన్నీ రాసింది పంచాంగ కర్తలను కించపరచడానికి కాదు. జ్యోతిష్యం అశాస్త్రీయమైనదని తెలియజేయడానికి మాత్రమే. ఏదిఏమైనా, పంచాంగం పూర్వకాలం నుంచి ఆచారంగా కొనసాగుతున్న శ్రవణి. కానీ దీనిద్వారా అందే జోస్యం మీద అంతగా ఆధారపడకూడదని" పై వివరణలు తెలియజేస్తున్నాయి. అప్పుడప్పుడూ జోస్యం నిజమైతే అది యాధృచ్ఛికమే అనుకోవాలి.

★★★★



# "ఈజ్ ఆఫ్ డూయింగ్ సైన్సు" లో మనం ఎక్కడ ?



కొండేటి వీణ

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందాలని మన దేశం సుస్థిరాభి వృద్ధి లక్ష్యాల దిశగా వడి వడిగా అడుగులేస్తోంది. ఈ పయనం మరింత వేగం పుంజుకోవాలంటే కేవలం శాస్త్ర, సాంకేతిక రంగాల వల్లే సాధ్యమౌతుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనం పశ్చిమ దేశాలతో పోలిస్తే వెనకబడే ఉన్నాము . దీనికి ప్రత్యక్ష ఉదాహరణే మన దేశాన్ని వరించిన నోబుల్ బహుమతులు . దురదృష్టవశాత్తు మనదేశంలో స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి కూడా శాస్త్ర సాంకేతిక రంగాలను ప్రభుత్వాలు చిన్న చూపు  చూస్తూనే వస్తున్నాయి. మన దేశంలో జ్ఞానానికి విజ్ఞానానికి ఎటువంటి విలువ ఉండదు అనటానికి ఉదాహరణ వాటి పై మన ప్రభుత్వాలు పెడుతున్న ఖర్చే .ప్రపంచంలోనే, శాస్త్ర సాంకేతిక రంగాలపై తక్కువ ఖర్చుపెడుతున్న దేశాలలో మన దేశం మొదటి స్థానంలో నిలుస్తుంది.



ఆధ్యాత్మికవేత్తల్ని, శాస్త్రవేత్తల్ని ,విద్యావేత్తలను వైద్య నిపుణులను పరిసర ప్రేమికులను ఖగోళ శాస్త్రజ్ఞులను భుజానమోయాలి, ఎందుకంటే వీరివల్ల మానవాళికి ఎనలేని సేవలు ఒనగూరుతున్నాయి . ఇటువంటి వారికి దేశంలో సరైన ఆదరణ లేక ఇతర దేశాలకు వలస వెళ్లవలసి వస్తుంది.

ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న అనేక పరిశోధనాభివృద్ధి సంస్థలు తమకు కటాయించే నిధులను రెండింతలు చెయ్యాలని కోరుతున్నా , వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి . 2005-2009 లో మనదేశ జి.డి. పి లో 0.8% నిధులు కేటాయించగా, అవి కాస్త 2017-2019 లో 0.7%, 2021- 2022 లో 0.64% కి పడిపోయాయి . 2013 లో తీసుకున్న శాస్త్ర, సాంకేతిక, ఆవిష్కరణల విధానం ప్రకారం ఈరంగంపై స్థూల వ్యయం 2%పెంచాలని నిర్ణయించారు .కాని దురదృష్టవసాత్తు అది కాగితాలకే పరిమీత మయ్యింది . పరిశోధనా సంస్థల మధ్య సయోధ్య లేకపోవటం ఒక కారణం అయితే , ప్రభుత్వంలోని పెద్దలకు ఈ రంగం పట్ల అవగాహన లేక పోవటం మరో కారణం . అభివృద్ధి చెందిన దేశాలు ఈ రంగంపై 2% నుండి 4% వరకు నిధులు కేటాయిస్తున్నాయి . అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధి మండలిలోని సభ్యదేశాలు సగటున 2.7% నిధులు ఖర్చు పెడుతున్నాయి. అమెరికా చైనా, యుకె వంటి దేశాలు 2% కన్నా ఎక్కువ నిధులు ఖర్చు పెడుతున్నాయి. కాని మన దేశం 1% విధులు కూడా ఈ రంగానికి కేటాయించడంలేదు .



2047కి అభివృద్ది చెందిన దేశంగా ఆవతరించాలంటే ఈ నిధులు కనీసం 3%వుండాలి. ఇప్పటి నుండే 3%నిధులు కేతా కేటాయిస్తూ పోతే కాని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేము .దురదృష్టం ఏమిటంటే,ఉన్నత విద్య శాస్త్ర సాంకేతిక రంగాలు వంటి వాటిపై ఖర్చు పెడుతున్న నిధులు . సామాన్యలు కొనే పెట్రోలు, డీజిల్ వంటి వాటిపై విధించే సెస్సు నుండి వస్తున్నాయి . 2020-2021 లో ఈ రంగానికి కేటాయించిన నిధులలో 43% మాత్రమే కేంద్ర ప్రభుత్వ వాటా, 30% పప్రైవేటు రంగం నుండి ,7% రాష్ట్ర ప్రభుత్వాల నుండి, 9% ఉన్నత విద్యా సంస్థల నుండి సేకరించటం జరిగింది. అభివృద్ధి చెందిన దేశాలలో నిధులు ప్రైవేటు రంగం నుండే వస్తున్నాయి . కాని మనదేశంలో నాణ్యమైన పరిశోధనలు జరగక పోవటం , మేధోహక్కుల ఉల్లంఘన. పరిశోధనా ఫలితాల చోరి వంటి వాటి వల్ల ఈ రంగంపై పెట్టుబడులు పెట్టటానికి ప్రైవేటు పరిశ్రమలు ముందుకు రావటంలేదు.

2023లో కొత్త పరిశోధనా నిధుల కేటాయింపు సంస్థను పార్లమెంటు ఆమోదించింది. అనుసంధాన్ జాతీయ పరిశోధనా నిధుల సంస్థగా పిలవబడే ఈ సంస్థ ద్యార రానున్న 5 ఏళ్ల కాలంలో 6 బిలియన్ డాలర్ల ను పరిశోధనల పై ఖర్చు పెట్టెనున్నారు. జాతీయ విద్యా విధానం20 20 ప్రతిపాదనల్లో భాగంగా 2023 -2025 మద్య కాలం లో పరిశోధనలకు 50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేయుసున్నారు. వీటిలో 11%నిధులు టైర్ 2,టైర్ -3 పరిశోధనా సంస్థలను బలోపేతం చెయ్యటానికి వినియోగించ నున్నారు .ఈ 50,000 కొట్లలో 36,000 కోట్లు ప్రైవేటు రంగం నుంచి సేకరిం చాలని లక్ష్యం గా పెట్టుకుంది. మరి ఎంత వరకు ఈ లక్ష్యం నేరవేరుతుందో చూడాలి.







2024–25 కూగా 2000కోట్ల రూపాయలు బడ్జెట్ లో కేటాయించగా మిగిలిన 8000 కోట్లు ప్రైవేటు రంగం నుండి సేకరించనున్నారు. అంటే 5 ఏళ్ళ కాలానికి ప్రభుత్వం 10,000 కోట్లు ఈ రంగానికి కేటాయిస్తే, మిగిలిన వాటి కోసం ప్రైవేట రంగం, దాతలు, ఇతర మార్గాల ద్వారా పొందాలని యోచిస్తుంది ప్రభుత్వం

ప్రతి ఏడాది నిధులు పెంచమని పరిశోధనా సంస్థలు ఒక పక్క కోరుతుంటే, మరో పక్క కేయించిన నిధులే ఖర్చు కావట్లేదని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. 2022–2025 లో బయోటెక్నాలజీ విభాగం 72% శాతం నిధులు ఖర్చు చేయగా, శాస్త్ర సాంకేతిక విభాగం 61% నిధులు ఖర్చు చేయగా, అతి తక్కువగా నిధులు పొందుతున్న పరిశ్రమల పరిశోధనా సంస్థ 67% మాత్రమే ఖర్చు పెట్టింది. ఇలా గత కొన్ని సంవత్సరాలుగా కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవటంతో ప్రభుత్వం నిధులు పెంచటం మానుకుంది.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో పెట్టుబడి పెట్టే ప్రైవేటు పరిశ్రములకు అనేక రాయితీలు కేంద్రప్రభుత్వ బడ్జెట్లో ప్రకటించింది. నిబంధనల సడలింపు, పన్ను రాయతీలు,విదేశి పెట్టు బడులపై ఆంక్షలు వంటి వాటిని సులభ తరం చేసింది.ఏది ఏమైనా కేటాయించిన నిధులు కుడా ఖర్చు పెట్టక పోవటానికి కారణం అధికారులే . ముందుగా ఈ రంగంలో సక్రమంగా నిధుల కేటాయింపులు ,శాస్త్రవేత్తలకు అందాల్సిన వేతనాలు వంటివి ఏ ఆటంకం లేకుండా జరిగేటట్లు చూస్తేనే కొంత వరకైనా ఈ రంగం ముందడుగు వేస్తుంది .

**శాస్త్ర వేత్తలు ఏమి కోరుకుంటున్నారు?**

1. శాస్త్ర సాంకేతిక రంగాలపై వెచ్చిస్తున్న నిధులను కనీసం రానున్న 5 ఏళ్ళ కాలంలో 50% పెంచాలి, అంటే జి డి పి లో 4% నిధులు ఈ రంగానికి కేటాయించాలి.

2. ప్రభుత్వ సంస్థలైన విశ్వ విద్యాలయాలు, పరిశోధన సంస్థల్లో భౌతిక, అభిజ్ఞాన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. విశ్వ విద్యా లయాలు, కళాశాలాలు పాఠశాలల్లో అధునాతన సైన్సు లేబోరేటరీలను స్థాపించాలి.

3. రానున్న 5 ఏళ్ళ కాలంలో విశ్వవిద్యాలయాలలో పరిశోధకుల సంఖ్యను రెండింతలు పెంచడమే కాక వారికి అన్ని సదుపాయాలు సమకూర్చాలి.

4. పరిశోధకుల, అధ్యాపకుల నియామకాల్లో పూర్తి గా ప్రతిభకే పట్టం కట్టాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నియామకాలు జరపాలి.

5. శాస్త్ర, సాంకేతిక రంగానికి చెందిన వివిధ సంసలకు కేటాయించిన నిధులను స్వేచ్ఛగా ఖర్చు చేసే వెసులు బాటు ఇవ్వాలి. శాస్త్ర వేత్తలు తమ పరిశోధనా ఫలితాలను సేచ్ఛగా ప్రపంచానికి తెలియ చెప్పే అవకాశం ఇవ్వాలి.

7. "ఈజ్ ఆఫ్ డూయింగ్ సైన్స్ "అనే నినాదం తో రానున్న 5 ఏళ్ళ కాలంలో శాస్త్ర వేత్తలకుపూర్తి స్వేచ్ఛనిచ్చి ప్రోత్సహిస్తే సమాజ సంపద పెరగటమే కాక, విజ్ఞాన సమాజం అవతరించి, సరికొత్త ఆవిష్కరణలు సాకారమౌతాయి

★★★



మూడో కన్ను

# ఛాయా చిత్ర రూపాల్లో భావేశాన్ని బంధించటం ఎలా ?



**తమ్మ శ్రీనివాస రెడ్డి**

భావావేశం లేక మూడ్ (Mood) అంటే ఏమిటి? తద్ధర్మార్థక వెలుగు ప్రసరణల సంబంధించిన చిత్రీకరణ సారాంశాన్నే మూడ్ (Mood) అని నిర్వహించవచ్చు. సాధారణంగా చిత్రానికి సంబంధించిన భావావేశాన్ని లేదా మూడ్ను కల్పించవలసినపుడు, ఆ చిత్రం కొంత చీకటి లేదా నీడను కల్పించి ఆ ముసుగులో దాన్ని భావానుసారంగా (Mood) మారుస్తాము. కాని. ఏ వెలుగుల పరిస్థితుల్లోనైనా అందుకు సంబంధించిన వెలుగు రూపంతో, ఆ చిత్రానికవసరమైన భావానుభూతినివ్వటం చేయవచ్చు.

క్షేత్రస్థాయి చిత్రీకరణలో ఈ భావానుభూతి వాతావరణ పరిస్థితులకు సంబంధించి వుంటుంది. మబ్బులు కమ్మిన పగటి వేళలు మనకొక చీకటి వాతావరణాన్ని సృష్టించి ఒకానొక భావానుభూతిని కల్పిస్తుంది. ఇది మనందరమెరిగిన భావమే. అలాగే, దీనికి వ్యతిరేకంగా, మరో సన్నివేశంలో, హరితక్షేత్రంలో మబ్బుల మధ్యనుండి వెలవడి జాలువారే సన్నని సూర్యకిరణాల వెలుగులు ప్రకృతిభాగాలను సమంగా ప్రభావితంజేస్తూ, వాతావరణం వెలుగులతో విభిన్నమైన భావానుభూతిని ప్రేరేపిస్తుంది.

వేగపరికరం (Gear) : ప్రకృతిదృశ్యాల భావానుభూతి చిత్రీకరణకొరకు, మీ చీకటిరోజుల్లో ఒక ముక్కాలిపీట (Tripod) అవసరం ఎంతైనా వుంటుంది. ఎంతో హృద్యంగా వున్న దృశ్యాన్ని చిత్రీకరించే సమయంలో చీకట్లు ముసురుకున్నట్లయితే, తత్ఫలితంగా షట్టర్ వేగాన్ని తగ్గించి, నియంత్రించవలసి వస్తుంది. ఈ కృషిలో ముక్కాలిపీట లేనట్టయితే, కెమేరా కదలిక సంభవించి చెడిపోతుంది. ఈ కదలిక నివారణకోసం ముక్కాలిపీటకు కెమేరాను బంధించాలి.

సహనమేవ జయతే (Be Patient) : ఈ రకమైన ఛాయాచిత్రీకరణకు సహనం చాలా అవసరం. నీవు కోరుకునే మంచి దృశ్య చిత్రీకరణకోసం, వాతావరణం సానుకూలమయేవరకు వేచి వుండాలి. ఆ క్షణంలోకసం నిరీక్షిస్తూ, పరిసరాలు, ఆకాశం ఒక్కసారిగా మబ్బులువీడి, ప్రకాశమానంగా వెలుగులు నిండేవరకూ వేచి వున్నట్లయితే, ఆసక్తికరమైన నీ ఛాయాచిత్రం మంచి ఫలితాన్నిస్తుంది. భావానుభూతి కేవలం ప్రకృతిలో మబ్బులతోనేగాక, క్షేత్రదృశ్య చిత్రీకరణలో, వెలుగునిండిన, మేఘచ్ఛాయల్లేని పగటివేళల్లో





గూడా భావానుభూతిని కలుగజేయడం ఒక సవాల్ వంటిది.

సరైన వెలుగులు ప్రకాశమానమైనపుడు, త్వరగా నీ కార్యక్రమం పూర్తిజేసుకోవాలి – ఎందుకంటే మరలా ఆ విషయం నీవు గమనించే సమయానికి వాతావరణం మారిపోవచ్చు. ఇందుకు తరుణోపాయంగా, సర్వదాసన్నద్ధంగా వుండి, నీ మనసులోని భావదృశ్యాలను చిత్రీకరణతో వెలుగు రహదారి కనుగొనాలి.

సన్నద్ధంగా వుండండి (Be Prepared) : ఛాయాచిత్రీకరణకు బయలుదేరేముందు రాత్రి వాతావరణపరిస్థితులను గ్రహించి, వెళ్ళబోయే ప్రదేశంలో వాతావరణం అనుకూలంగా లేనట్లయితే ఆగిపోవటం మంచిది. అలాగే ప్రయాణానికి సరైన ప్రదేశాన్ని నిర్దేశించుకోవటం అవసరం. నీకవసరమైన భావదృశ్య చిత్రీకరణకనుగుణమైన ప్రదేశంలో మిగతాప్రదేశాలకంటే మబ్బులు కమ్మి ముసురుగా వుండి, భావానుభూతిని చిత్రాలలో ప్రతిబింబించే స్థలాలను మాత్రమే ఎంచుకుని సన్నద్ధంగా వుండాలి.

చిత్ర వర్ణాలను మార్చుకోండి : ఛాయాచిత్రాల్లో భావానుభూతి సృజించటానికనువైనవి నలుపు, తెలుపు చిత్రాలు సరైనవి. ఉదాహరణకు, మోడువారిన వృక్షాన్ని చిత్రీకరించేందుకు, వర్ణచిత్రం కంటే, నలుపు, తెలుపుల చిత్రం ఎంతో భావస్ఫోర్తి వుంటుంది. కెమేరాలో చిత్రీకరించింది వర్ణచిత్రమైనా, అలాంటి చిత్రాలను సాఫ్ట్వేర్ మదింపుతో నలుపు, తెలుపు చిత్రాల్లోక మార్పుజేస్తూ, వాటిలోని స్థితిగతుల్ని, వెలుగునీడల్ని, చిత్రీకరణలోని స్పష్టతను ప్రధానాంశాలుగా



నియంత్రించుకోవాలి.

★★★



# యువత తెలుసుకో నిన్ను నువ్వు మలుచుకో



## సృజనాత్మకంగా ఆలోచించు

సృజనాత్మకంగా ఆలోచించాలంటే ముందు మీకోసం తగినంత సమయం కేటాయించుకోండి. ఏకాంతంగా ఎక్కువసేపు గడుపుతూ ఉన్నతంగా ఆలోచించటం మొదలుపెట్టండి. చాలామంది తమలోని సృజనాత్మక శక్తిని ఉపయోగించలేకపోవటానికి కారణం, తమలోతాము చర్చించకుండా, ఇతరులతో చర్చించటం వాదులాడుకోవటం చెయ్యటం, లేదా ఏ టీవీనో, పత్రికలనో, ఇంటర్నెట్తోనో గడుపుతారు. ఒంటరిగా ఉండలేని వ్యక్తి స్వతంత్రంగా ఆలోచించ లేరు, అటువంటి వారు నాయకులు కాలేరు.

మీరు ఒంటరిగా కూర్చుని ఆలోచిస్తుంటే సమస్యలకు మూలాలు తెలుస్తాయి. మీ మనసుని తనకిష్టమైన వాటి గురించి ఆలోచించనివ్వండి. మీ మనసు దేనినైతే ఇష్టపడుతుందో దాని గురించే ఆలోచించు.



నీ ఆలోచనలు నీ మెదడులో శాశ్వత ముద్రలు వేయాలి. నిరంతరం అవి నిన్ను మేల్కొలుపుతుండాలి. సృజనాత్మకంగా ఆలోచించడం అంటే మనం చేసే ప్రతి పనిలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడం ఎలా అని. మీరు ఏపనినైనా ఎంచు కోండి, కాని దాన్ని ప్రగతి శీలంగా ఎలా చెయ్యాలా అని ఆలోచించండి. మీరు తప్ప ఆ పనిని ఇంకెవ్వరు చెయ్యలేరనే విధంగా చెయ్యండి.

ఒక పనిని మూడు రకాలుగా నిర్వర్తించవచ్చు.

మొదటిది : కర్తవ్యం ఒక కూలివాడు చేసే పనిని కర్తవ్యంగా –

భావించవచ్చు. బానిసలు చేసే పనిని కర్తవ్యం అనొచ్చు. అది అహంకార మిళితం, ఒత్తిడికి గురౌతూ, ఎప్పుడూ ఇంకొకరిని నిందిస్తూ, గొణుక్కుంటూ చేసేది. చాలామంది విద్యార్థులు కూడా బానిసల్లాగా నాలుగు మార్కులు సంపాదించటానికి మాత్రమే చదువుతున్నారు తప్ప నిజమైన జ్ఞాన సంపదకోసం ప్రయత్నించుటలేదు.

రెండవది : బాధ్యత – పనిమీద మమకారం పెరిగి దాని విలువ

తెలిసినప్పుడు కర్తవ్యం బాధ్యత అవుతుంది. తల్లిదండ్రులది బాధ్యత. మమకారం ప్రతి ఫలాన్ని ఆశిస్తుంది. ఓటమిని భరించలేదు. నిరంతరం ఒత్తిడి, స్పర్ధ, సంఘర్షణలతో ముడిపడివుంటుంది.

మూడవది : ధర్మం మనం చేసే పనిలో ధర్మాన్ని పాటించటం

– వల్ల ఆ పనిలో స్వేచ్ఛనిస్తుంది. అప్పుడు యజమానిలా పనిచేయగలుగుతాం. నాయకుడు ధర్మాన్ని పాటిస్తాడు. తద్వారా స్వేచ్ఛననుభవిస్తాడు. స్వేచ్ఛ సృజనాత్మతకి మూలం. స్వేచ్ఛతోవున్న మనసే సృజనాత్మంగా ఆలోచించకలదు.

మీకు ఇటుకలు చేసే ముగ్గురు స్నేహితుల గురించి ఇక్కడ చెప్పాలి. ఒకరోజు ఇటుకలబట్టి దగ్గర ముగ్గురు స్నేహితులని కలవటం జరిగింది. వారితో విడివిడిగా మాట్లాడినప్పుడు – మొదటి వాడు ఏమి చేస్తున్నారంటే? కనపడట్లేదా గుడ్డివాడివా, ఇటుకలు చేస్తున్నాం అని విసురుగా సమాధానం ఇచ్చాడు. రెండవవాడు ఏముందండి రోజుకి ఒక వంద సంపాదిస్తాం అన్నాడు. ఇక మూడవవాడు. గుడికట్టడానికి ఇటుకలు చేస్తున్నాం. అందుకునే ఇటుకలను జాగ్రత్తగా ఎటువంటి పగుళ్ళు లేకుండా చేస్తున్నాం అని వివరంగా బదులిచ్చాడు.

మొదటి ఇద్దరు వారు చేసే పనిమీద శ్రద్ధ లేదు. బానిసల్లా పనిచేస్తున్నారు. మూడవవాడు తనుచేసే చిన్న పనిలో కూడా అత్యున్నత ప్రమాణాలు నెలకొలపాలని ప్రయత్నిస్తున్నాడు.

"మన ఆలోచనే మనం" అంటుంది తావోయిజం. ఎప్పుడూ ఇంకొకరి ఆలోచనల ప్రకారం నడుస్తుంటే మనకు బదులుగా వారు మిగిలిపోతారు. మనలోకి మనం చూసుకోవలసింది చాలాఉంది. అనుకరణలు నిన్ను మింగేయవచ్చు. అప్పుడు మళ్ళీ నువ్వు కొత్తగా నీ తలను తవ్వి నీ తలకే ఎత్తుకోవాలి. నిన్ను నీవు కోల్పోతున్నప్పుడు నిన్ను నువ్వు తిరిగి కనుక్కునే ప్రయత్నం చేస్తుండాలి.

తెలిసినదారిలో నడుస్తూ వుంటే కొత్త ఆలోచనలు రావు. జీవితంలో మునుపెన్నడు చూడనిదానిని చూడాలంటే, సృజన అవసరం. ఒకదారి మూసుకుపోతే దానిదగ్గరే నిలబడితే, తెరుచుకుని ఉన్న దారిని చూసేలోపే అదీ మూసుకుపోవచ్చు. ఒక ఆలోచన నిలబడితే తెరుచుకున్న ఆలోచనలతో ప్రయాణం చెయ్యండి. మన ఆలోచనలే మన జీవితం.

చిన్న పిల్లలలో సృజనాత్మకత ఎక్కువగా వుంటుంది. వయసు పెరిగేకొద్ది, ఈ సమాజంలోని ఈర్ష్యాద్వేషాలు, కలుషిత ఆలోచనలు,

అవసరాలు, వ్యాపార, రాజకీయ ధోరణులు మనిషిని రాజీపడమని చెపుతాయి. రాజీపడే జీవితాలలో సృజనాత్మకతకు తావులేదు. ఎక్కువమంది తల్లిదండ్రులు తమ పిల్లలలో వున్న సృజనాత్మక ఆలోచనలకు విలువ ఇవ్వకుండా, వ్యాపార ధోరణిలో



ఆలోచించటం వల్ల, వారి మనసులు గాయపడుతున్నాయి.

కొంతమంది తాము సాధించలేని కోరికలు తమ పిల్లలద్వారా సాధించు కోవటానికి, వారి పిల్లలను ఆయుధాలుగా వాడుకుంటున్నారు కాని వారి కోరికలకు, ఆలోచనలకు ఏమాత్రం పరిగణలోకి తీసుకోరు. ఇటువంటి వాతావరణంలో పెరిగిన పిల్లల్లో సృజనాత్మకతకంటే వ్యాపారధోరణే ఎక్కువగా వుంటుంది. తల్లిదండ్రుల చివరి వీరుకూడా వారి తల్లిదండ్రుల్లా ఆలోచించి, వారిని అనాధాశ్రమాల్లో విడుస్తారు.

ఈనాటి విద్యావ్యవస్థకూడా, పిల్లలలోని సృజనాత్మకత ఆలోచనలు చంపటానికి దోహదపడుతుంటే తప్ప, ఎటువంటి ఉపయోగంలేదు. ఎనిమిదవ తరగతిలోనే ఇంటర్ సిలబస్ చెప్పటం వల్ల విద్యార్థి మేథస్సు రజస్వల కూడా కాని ఆడపిల్లకు అత్యాచారం చేయటం ఎంత నేరమో, ఇదికూడా అంతే నేరం. అది శారీరక అత్యాచారం అయితే ఇది మానసిక అత్యాచారం. ఎంతోమంది తమ ఆలోచనలు, భావాలకు ఈ సమాజంలో విలువలేదని తెలిసి ఆత్మహత్యలో లేక తీవ్రవాదులుగా మారుతున్నారు.

అదే విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలకు మనం గౌరవం ఇచ్చిననాడు, గొప్ప కళాకారులకు, శాస్త్రవేత్తలకు ఈ సమాజంలో నూతన ఆవిష్కరణలు చెయ్యటానికి అవకాశం ఇచ్చిన వారమౌతాము..★★★




# వయసులో చిన్న సమాజ సేవలో పెద్ద

కొందరు పిల్లలు అంతే.. అవకాశాలు వుంటాయి. వాటిని అంది పుచ్చుకోవడమూ వుంటుంది. కలశ నాయుడు అనే చిన్నారి ఇలాగే తన తల్లి తండ్రులు అందించిన తోడ్పాటుతో కలశ ఫౌండేషన్ అనే సంస్థను ప్రారంభించి, పలువురికి సాయపడుతూ ముందుకు సాగడమే కాకుండా, ఇప్పుడు యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ పీస్ కౌన్సిల్ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకుంది. 2013లో పుట్టిన కలశనాయుడు కు చిన్నప్పటి నుంచి తన వస్తువులు ఎవరైనా అడిగితే ఇచ్చేయడం అన్నది అలవాటుగా వుండేది. నిజానికి పేరెంట్స్ ఇలాంటి అలవాటును కట్టడి చేస్తారు. కానీ కలశ తల్లితండ్రులు ఆమె అభిరుచి గమనించి, సమాజసేవ దిశగా నడిపించారు.

ఆమె కోసమే కలశ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసారు. అక్షర కలశం అనే కార్యక్రమం పేరుతో ఎంతో మంది చదువుకు ఆమె ద్వారా సాయం అందించారు. అలాగే విభిన్న రంగాల్లోని ప్రతిభ కలిగిన మహిళలను గుర్తించి మార్వెలెస్ ఉమెన్ అనే పేరుతో సన్మానించారు. గ్రీన్ రన్ పేరుతో పర్యావరణం మీద అవగాహన కార్యక్రమాలు ఇదే ఫౌండేషన్ నిర్వహించింది. ఈ క్రమంలో ఎన్నో దేశాల నుంచి అవార్డులు, రివార్డులు కలశ నాయుడును వరించాయి.



# ఊడలమర్రి

# ఉపన్యాసాలు



విక్రమర్కుడు మర్రి చెట్టు దగ్గరకు
చేరుకునే సరికి భేతాళుడు ఏవో పుస్తకాలు ముందు వేసుకుని వాటిలో తన తలతో పాట చేతులు. కళ్ళు అన్ని దూర్చి దీర్ఘంగ ఆలోచిస్తూ కనపడ్డాడు

'భేతాళ ... ' అంటూ పిలిచాడు విక్రమార్కుడు ..

అటు నుంచి ఏమాత్రం ఉలుకు పలుకు లేదు.

మరోసారి గట్టిగా 'భేతాళా "అంటు అరిచాడు

"అయినా ఏమాత్రం ప్రతిస్పందన కనిపించక పోవటంతో , కాస్త చిరాగ్గా భేతాళుడి వీపు మీద ఒక్క చరుపు చరిచాడు

ఆ దెబ్బకు " చచ్చాన్రా , 'అంటూ పుస్తకాల గుట్ట నుండి బయటు కొచ్చాడు



'ఏమిటి విక్రమార్క అంత దెబ్బ వేసావు అన్నాడు.

లేక  పోతే ఎన్ని సార్లు పిలవాలి, అసలు ఉన్నావా పోయావా అని అనుమానమొచ్చి చరిచాను "

"ఆల్రెడీ పోయేవున్నాను , ఇంకెక్కడికి పోతాను . ఇంతకి విషయం ఏమిటి ' వీపు రుద్దుకుంటూ అడిగాడు

"అది చెప్పాల్సింది నువ్వే.అసలీ పుస్తకాలేమిటి, ఈ పరధ్యాన మేమిటి.. 'ప్రశ్నించాడు  విక్ర మార్కుడు"

"పరధ్యానం  కాదు పాడు కాదు తీవ్రమా చదువుతూ వాళ్ళు మరచిపోయా "

"అంతగా వాళ్ళు మరచి చద్దవాల్సిన చదవాల్సిన పుస్తకాలేమిటి నాకు తెలియక "

'మానిఫెస్టోలు '

" మనిఫెస్టోనా"

"అవును, మనిఫెస్టోలు, చదువుతున్నా .మీ రాజకీయ పార్టీల మనిఫెస్టోలు చదువుతుంటే వళ్ళు పులకరించి పోతోంది . ఎక్కడికో ఎగిరిపోతునట్టు వుంది. చదువుతుంటే ఎంత తీయ్యగా వుందో తెలుశా అంటూ నాలుక చప్పరించ సాగాడు

"ఎందుకు తియ్యగా  వుండదు. అన్ని అబద్ధ లే గా , అబద్ధాలేప్పుడు తియ్యగానే వుంటాయి. నిజాలే చేదుగా .వుంటాయి ఇంతకీ ఎవరిది ఆ మేనిఫేస్టో '

ఒకళ్ళ నేమిటి అందరివి చదువుతున్న

అందుకే వాళ్ళంతా పులకరించి పులిసి పోయింది

అసలింతకి ఎందుకు చదువుతున్నావు "అనుమానంగా అడిగాడు

'ఎందుకే మిటి, ఎన్నికలు దగ్గరపడుతున్నాయి, మనం కుడా మన పార్టీ మానిఫెస్టో ప్రకటించాలి కదా ?



"అందుకని "

"అన్ని పార్టీల మానిఫెస్టోల్లో వళ్ళు పులకించే పథకాలన్ని  పోగేసి మానిఫెస్టో తయారు చేస్తున్నా'

అంటే  కాపీ కొడుతున్నవన్నమాట , ఇంత రాజకీయం అనుభవం వున్న నీకు , ఒకరి పథకాలు కాపి కాట్ట టానికి సిగ్గుగా  లేదు' కాస్త కోపంతో అన్నాడు . విక్రుమార్కుడు .

అలా కోపగించుకోకు విక్రమార్క

వయస్సు అయిపోతోంది కదా ఆలోచనలు రావటం లేదు.

'నీకసలు మంచి ఆలోచనలు ఎప్పుడొచ్చాయి కాబట్టి, ఎప్పుడన్నా జనం గుర్తు పెట్టుకునే పథకం ప్రకటించావా

"అందుకనే ఈ మేనిఫెస్టో లన్ని చదువుతున్నా "

" మరి వాటిలో ఇవన్న నచ్చాయా ?"

"నచ్చకే , బోలెడు అన్ని నచ్చాయి "

" ఏది మచ్చుకు ఒకటి చెప్పు "

"ఆడ వారందరికి ఉచిత ఆటో ప్రయాణ o"

'అటో  ప్రయాణమా? ఎవరో ఉచిత బస్సు  ప్రయాణం ప్రకటించి. ఇప్పుడు నెత్తి  నోరు బాడుకుంటున్నారే ఎందుకు ప్రకటించామా అని

"అందుకే అటో ప్రయాణం  బస్సు ఫ్రీ  ఉంటే ఆటో  వాళ్ళు గొడవ చేస్తున్నారు.పైపెచ్చు  బస్సులు బస్టాండ్ వరకే వెళతాయి . అదే ఆటో అయితే హాయిగా సినిమాలకు ,షికార్లకు వెళ్ళవచ్చు

అంటే మగాళ్ళ జేబులు గుల్ల చెయ్యబోతున్నవన్న మాట

అలా ఎందుకు చెస్తాము, ప్రతి మహిళకు చేతి ఖర్చు కింద పెల్లుకు రెండు వేలు ఇస్తున్నా



"ఇది మరీ బాగుంది, తిరగటానికి అటో  ఇస్తున్నావు. ఖర్చు పెట్టు కోటా నికి పైసలిస్తున్నావు, ఇంకా ఆడోళ్ళు ఎవ్వరూ ఇంటి పట్టునుండరు. మగాళ్లు పస్తులుండాల్సిందే "

"అంతదాకా రానిస్తానా, వాళ్ళకు పెద్దరాక్షసి చిన్నమ్మ ద్వారా ఉచిత భోజనం సందిస్తాము.

మీరు పెద్ద రాక్షసి చిన్నమ్మా , ఆవిడెవరు "

అదే మీకు పేదరాశి పెద్దమ్మ ఉన్నట్టు మాకు పూటకుళ్ళు వండి వడ్డించటానికి పెద్దరాక్షసి చిన్నమ్మ ఉంది . అవిడి చేత ఉచింగా  రెండు పూటలా భోజనం ఏర్పాటు చేస్తాం"

'టిఫి నీలు, కఫీలు కూడా ఏర్పాటు చెయ్యక పోయావా ' విక్రమార్కుడు కోపం ఆపుకోలేక అన్నాడు

, నాకా ఆలోచన రాలేదు. మంచి సలహా ఇచ్చావు "

"ఛ. ఉర్కొ  ఇవా పథకాలు, ఇవన్నీ ఇస్తే ఎవరన్న పనిచేస్తార "

"అదే కదా అందరికీ కావలిసింది. ఎవ్వరూ  ఏపని చెయ్యకుండా, అన్ని ఉచింగా రావాలి, అందుకనేఇంటికో ఉద్యోగం, ఇల్లాలికో మంగళ సూత్రం , మగాడికో మందు బాటిల్ ఇవ్వబోతున్నాము "

. 'ముందు ముందు సమాజం ఏమవుతుందో తెలుసా

'ఏమైతే నావెందుకు. నాకు నాలుగు ఓట్లు పడితే చాలు

వీటన్నిటిని అమలు చెయ్యటానికి డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయి . అసలే మీ దెయ్యాల రాజ్యం అప్పుల్లో ఉంది కదా ?ఈ పదకాలన్ని అమలు చెయ్యటం సాధ్యమేనా  ?"

"ఇన్ని ఆలోచించిన వాడిని , అది ఆలోచించ కుండా ఉంటానా విక్రమార్కా "

" ఏమిటో ఆ గొప్ప ఆలోచన "

" నువేప్పుదన్న దసరాకి . దీపావళికి టి వి లు , ఫ్రిజ్జు లు అమ్మే వాళ్ళ ప్రకటనలు చూసావా ?

" చూసాను అయితే "

" వాటిలో పండగ బంపర్ ఆఫర్ అన్ని ఉచితం అని రాస్తారు చదివావా "

చదివాలే అవన్నీ మోసాలే పెద్ద అక్షరాలతో ఉచితం అని రాసి, చిన్న అక్షరాలతో కనపడి కనపడనట్లు కండిషన్లు అప్లై అంటారు ఎవ్వరికి తెలియదు "

" మనము అంతే మన పధాకాలకింద కండిషన్స్ అప్లై అని రాసం చూడలేదా ?

ఏపథకానికైనా కండేషన్ల ఉండటం  సహజమే అందులో వింత  ఏముంది? ఆశ్చర్యం వ్యక్తం చేసాడు విక్రమార్కుడు

"నువ్వు పూర్తిగా కండిషన్లు చదివితే అర్ధమౌతాయి

" ఏమిటా అర్ధం కాని కండిషన్లు అంటూ మేనిఫెస్టో చేతిలోకి తీసుకుని చదవ సాగాడు

అడుగున చిన్న చిన్న అక్షరాలతో ఉన్న కండిషన్లు చదివి మూర్చ వచ్చినంత పని అయ్యింది విక్రమార్కుడికి "

అసలు  ఈ కండిషన్లతో ఎవ్వరికన్నా వర్తిస్తాయ ? నాకు  తెలిసినంత వరకు ఎవ్వరికి వర్తించవు

"అదే కదా మనకు కావాల్సింది

"అంటే  మోసం చేస్తున్నావు అంతేనా " "

"ఇప్పుదు మోసం చెయ్యట మేమిటి, ప్రతి ఎన్నికల్లో మోసం చేస్తూనే వున్నా . పిచ్చి జనాలు ఒట్టి గోర్రెలు. అసలు ఇవన్ని ఎలా సాధ్యం అని ఎవడన్న ప్రస్నిస్తున్నాడా ?ఎంతకాడికి ఫ్రీగా ఎమోస్తుందా అని ఆలోచించటం తప్ప "

నిజమే తప్పు మీది కాదు, వాళ్ళదే ఏం చేస్తాం. వాళ్ళ అజ్ఞానం అసమర్థత, అత్యాశలే మీకు అవకాశాలు కల్పిస్తు న్నాయి'

విక్ర మార్కు డి మాటలకు పెద్దగా నవ్వుతు చే ట్టు మీదకు ఎగిరిపోయాడుభేతాళుడు

★★★



# మన కథానాయకులు

## మహా కవుల మానస పుత్రులు

## అల్పజీవి




అల్పజీవి రాచకొండ విశ్వనాథ శాస్త్రి గారి రచన. దీని తొలి ముద్రణ: 1955 లో జరిగింది. రావిశాస్త్రికి విశేషమైన పేరు తెచ్చిన ఆయన తొలి నవల. జేమ్స్ జాయిస్, శ్రీశ్రీ 'కోనేటి రావు' పాత్రల ప్రభావంతో తాను ఈ నవల రాశానని రావిశాస్త్రి చెప్పుకున్నాడు. రచనలో విశేషమైన వేగం ఆ రోజుల్లో కొత్త కావడం వల్ల కూడా దీనికి ఆదరణ లభించింది. కథ కంటే కథనమే ముఖ్యం.

ఈ నవలలో ప్రధాన కథానాయకుడు సుబ్బయ్య భయస్థుడు, పిరికివాడు. తన జీవితంలో ఎదురయ్యే అనేక ఒడిదుడూకులను తన వ్యక్తిత్వమే కారణమని తెల్సుకొని తన వ్యక్తిత్వాన్ని పెంపుదించుకుంటు ఎలా వెళ్ళాతాడో రావిశాస్త్రి చిత్రీకరించాడు

ఇది ఒక "అల్పజీవి" అయిన "సుబ్బయ్య" కథ సుబ్బయ్య కొంచెం పిరికివాడు. గుమస్తా కావడం వల్ల పిరికివాడయ్యాడా పిరికివాడు కావడం వల్లే గుమస్తా అయ్యాడా చెప్పలేం కాని మొత్తం మీద పిరికివాడు. భయపడతాడు. . బొత్తిగా ధైర్యం లేని మనిషి. ఏది ఎప్పుడు ఎలా చేసినా అది పిరికి చర్యలానే అనిపిస్తుంది. రోజూ అరుగు మీద కూర్చుని బానే పరికిస్తాడు చుట్టూ ఉన్న మనుషులని, దారెమ్మెట పోయే వాళ్ళని. తన భార్యని ఎవడో వచ్చి పిల్లల్ని ఎట్లా చూసుకోవాలో చెప్తూ ఉంటే కోపానికి బదులు హాశ్చర్యపోయే అల్పజీవి. భార్యతో మాట్లాడాలన్నా పిరికితనం. చుట్టూ ఉన్న మనుషుల్లో ఏదో ఒక్క గొప్పతనం ఆపాదించేసి తనని తాను "అల్పుడి"గా భావించేసుకుంటాడు. అతగాడి జీవితంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసకున్నాయి, అతని పిరికితనం అతణ్ణి ఎందాకా నష్టపెట్టింది, అతను దాన్నుండి బయటపడ్డాడా? లేక ఇంకా కూరకుపోయాడా? ఇన్ని ఘటనలు అతనిలో అంతర్మధానానికి పురికొల్పాయా అనేది నవల . పెళ్లాన్ని అసేయ్ ఒసేయ్ అనడానికి భయపడతాడు. ఆఫీసులో తనని ఏడిపించిన హెడ్ క్లర్క్ని – ఏరా ఒళ్లు కొవ్వెక్కిందా అని ఎదిరించడానికి భయపడతాడు. కుదర్దు... ఇంతే ఇస్తా అని కూరగాయలవాడితో దెబ్బలాడ్డానికి భయపడతాడు. పిల్లల మీద చేయెత్తడానికి భయపడతాడు. లోకం మీద నోరెత్తడానికీ భయపడతాడు. అధికారం అంటే భయం. పోలీసులంటే భయం. కోర్టులంటే భయం. హాస్పిటల్స్ అన్నా భయమే. చక్కగా ఒక గుల్ల కావాలి సుబ్బయ్యకి. పొద్దున తొమ్మిదింటికి ఆఫీసుకు వెళ్లడం.

గొడ్డులా చాకిరీ చేయడం. సాయంత్రం ఇంటికి తిరిగి రావడం. నిద్ర పోవడం. మళ్ళీ తిరిగి ఆఫీసుకు వెళ్లడం. నెల తిరిగే సరికల్లా వచ్చిన నాలుగు డబ్బుల్తో వెచ్చాలు తెచ్చుకోవడం. గుట్టుగా సంసారం నెట్టుకురావడం. చిన్న చిన్న అవస్థలు వస్తే ఇబ్బంది పడటం. పెద్ద పెద్ద అవస్థలే దాపురిస్తే గుటుక్కుమనడం. ఒక సేఫ్ రొటీన్ జీవితం. ఇది కావాలి సుబ్బయ్యకి. దీనికి భిన్నంగా ఏది జరిగినా భయపడతాడు. హడలెత్తి పోతాడు. ఆఫీసులో బిల్స్ క్లియర్ చేసే పని అతనిది.

బావమరిది ఇది గమనించాడు. ఎవరి బిల్సు క్లియర్ చేయాలో వాడి దగ్గర ఐదు వందలు అడిగి తనకు ఇమ్మన్నాడు. ఇలా చేయొచ్చా?



కూడదు. కాని సుబ్బయ్యకు వేరే దారి లేదు. అడుగుతున్నది బావమరిది. అడగమన్నది కట్టుకున్న భార్య. చెప్పిన పని చేయకపోతే చేతగాని వాడంటారు. సుబ్బయ్య ఐదువందలు కాంట్రాక్టర్‌ని అడిగేశాడు. చేబదులు అన్నట్టుగా అడిగాడు. కాని అది లంచం. అతడు చేబదులే అన్నట్టుగా ఇచ్చాడు. కాని అది దక్షిణ. ఇచ్చిన ఐదు వందలు బావమరిదికి అందింది. కాని, ఆ వెంటనే సెక్షన్ కూడా మారిపోయింది. మరి? తను కాకుండా వేరెవరైనా తింటుంటే హెడ్ క్లర్క్ ఊరుకుంటాడా? మార్చాడు. దక్షిణ అని ముట్టజెప్పినవాడు ఇప్పుడు కాబూలీవాలా అయ్యాడు. తన బిల్స్ క్లియర్ చేయకుండా అప్పనంగా ఐదు వందలు తీసుకుంటే ఎవరు ఊరుకుంటారు? కాని ఐదు వందలు! జీతం వందో నూటేభయ్యో ఉన్నప్పుడు ఇంటి అద్దె ఐదూ పదీ రూపాయలు ఉన్నప్పుడు పావలాకి బేడకి కావలసిన వస్తువులు దొరుకుతున్నప్పుడు ఐదువందలంటే ఎంత పెద్ద మొత్తం. ఇప్పుడు ఏం చేయాలి? సుబ్బయ్య భయపడిపోయాడు. ఇచ్చిన కాంట్రాక్టర్ దుర్మార్గుడు. పుచ్చుకున్న బావమరిది అవకాశవాది. తానేమో పిరికివాడు. ఎలా... ఎలా... ఎలా. సుబ్బయ్య వెర్రెత్తిపోయాడు. పారిపోవడానికి ప్రయత్నించాడు. కాని ఎక్కడికని పారిపోగలడు?

ఒక ఐదు వందల మొత్తం! అతడి జీవితంలోని ప్రశాంతతను అంతా సర్వనాశనం చేసేసింది. కాదు... అతడిలోని పిరికితనమే అతణ్ణి సర్వనాశనం చేసేసింది. ధైర్యంగా ఎప్పుడైనా ఉన్నాడా తను. ధైర్యంగా దేన్నయినా ఎదిరించాడా తను. ధైర్యంగా ఇది తప్పు అని వాదించాడా తను. ధైర్యం చేసి దీనిని సరి చేయాలి అని రంగంలో దిగాడా తను? లేదే. ఫలానా డిగ్రీ చదువు అన్నారు. చదివాడు. ఫలానా గుమస్తా ఉద్యోగం చెయ్ అన్నారు. చేస్తున్నాడు. ఉద్యోగం కోసం చదువు. చదివేదంతా ఉద్యోగం కోసమే. కాళ్లు తీసేసి కుర్చీలో కూచోబెట్టడం ఇది. జీవితాంతం పరాన్నభుక్కును చేసేయడం. ఉద్యోగం పోతే ఇంతే సంగతులు. గుమస్తా కాకపోతే ఇంతే సంగతులు. ఈ భయం.... భయం... భయం... నరాల్లోకి ఎక్కడిదాకా పాకిందంటే ఆఖరుకు నచ్చిన ఆడది పిలిస్తే భయపడ్తూ భయపడ్తూ వెళ్లి ఎవరైనా చూస్తారేమోనని భీతిల్లి తీరా ఆమె చేరువ అయితే బిక్కముఖం వేసి నీరుగారిపోయి....

సుబ్బయ్య కూడా అలాంటి గుమాస్తానే. ఒరే కాంట్రాక్టర్ వెధవా... నీ డబ్బు నీకు తిరిగి ఇవ్వనురా అని చెప్పడం చేతగాని గుమాస్తా. చచ్చు మనిషి. చచ్చిన మనిషి. అయితే అప్పుడప్పుడు కొంత వెలుతురు వస్తుంది. కొంత మార్చ ప్రయత్నిస్తుంది. సుబ్బయ్య జీవితంలో కూడా అలాంటి వెలుతురు వచ్చింది. ఒక స్నేహితురాలు పరిచయమైంది. ఆమె అతణ్ణి ఆదరించింది. ఊరడించింది. పవిటతో నుదుటి చెమట తుడిచి కొంచెం ధైర్యంగా ఉండమని ధైర్యం చెప్పింది. కాని ధైర్యంగా ఉండటానికి సుబ్బయ్యకు ధైర్యం కావాల్సి వచ్చింది. అతడు ఆలోచిస్తూ ఉన్నాడు. అతడే కాదు దేశంలోని గుమస్తాలందరూ ఆ ధైర్యాన్ని ఇంకా అందుకోవలసి ఉంది.

★★★





# ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉద్యోగాలు పోతాయా?

పి. దేవకాంత్

భవిష్యత్తులో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనేక మంది ఉద్యోగాలను భర్తీ చేస్తుందని ఇప్పటికే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే మరో నివేదిక ఈ విషయాన్ని ధ్రువీకరించింది. రానున్న రోజుల్లో కృత్రిమ మేధ ఏయే రంగాల్లో ఎంత మంది ఉద్యోగాలకు ఎసరు పెడుతుందో తెలిపింది. ఏఐ వల్ల ఏ కేటగిరీ ఉద్యోగులు తీవ్రంగా ప్రభావితం అవుతారో చెప్పింది.

మెకెన్సీ గ్లోబల్ ఇనిస్టిట్యూట్ 'జనరేటివ్ ఏఐ అండ్ ఫ్యూచర్ వర్క్ ఇన్ అమెరికా' పేరుతో ఈ నివేదికను రూపొందించింది. ఎకానమిక్ ఆటోమేషన్ ను అత్యంత వేగవంతం చేసే సామర్థ్యం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఉందని నివేదిక పేర్కొంది. 2030 నాటికి అమెరికా ఆర్థిక వ్యవస్థలో 30 శాతం మంది ఉద్యోగులను ఏఐ భర్తీ చేయబోతుందని తెలిపింది.

అయితే ఏఐ వల్ల తక్షణమే భారీ సంఖ్యలో ఉద్యోగాలు పోయే ముప్పు లేదని నివేదిక పేర్కొంది. అంతేకాకుండా సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్ అండ్ మేథమేటిక్స్ (STEM) ఉద్యోగాలను ఏఐ ఇంకా మెరుగుపరుస్తుందని చెప్పింది. ఈ విభాగాల్లో పని చేసే ఉద్యోగులకు ఇప్పట్లో ఏఐ వల్ల ఎలాంటి ముప్పులేదని అంచనా వేసింది.

★ ఏఐ ఆటోమేషన్ వల్ల ముఖ్యంగా ఆఫీస్ సపోర్ట్, కస్టమర్ సర్వీస్, ఫుడ్ సర్వీసెస్ ఉద్యోగులపై తీవ్ర ప్రభావం పడుతుందని సర్వే చెప్పిది. 10 ఏళ్ల తర్వాత వీరికి ఉద్యోగావకాశాలు ఉండవని పేర్కొంది. అందుకే వీరు రానున్న రోజుల్లో వేరే రంగాల్లో స్థిరపడాల్సి వస్తుందని వివరించింది.

★ ఒక్క అమెరికాలోనే 2030 నాటికి అదనంగా 1.2 కోట్ల వృత్తిపరమైన మార్పులు అవసరమని మెకిన్సే నివేదిక తెలిపింది.

★ అయితే భవిష్యత్తులో ఆరోగ్య రంగంలో భారీగా ఉద్యోగావకాశాలు ఉంటాయని నివేదిక పేర్కొంది. సహాయకులుగా, హెల్త్ టెక్నీషియన్లుగా, వెల్ నెస్ వర్కర్స్ గా మరో 35 లక్షల మంది సిబ్బంది అవసరం ఉంటుందని నివేదిక చెప్పింది.

★ అలాగే సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్ అండ్ మేథమేటిక్స్ (STEM)ఉద్యోగాలకు డిమాండ్ 23 శాతం పెరుగుతుందని నివేదిక పేర్కొంది.

★ బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫార్మాస్యూటికల్స్, హెల్త్‌కేర్ రంగాలలో కంపెనీలు భారీ స్థాయిలో డిజిటల్ ట్రాన్స్ ఫార్మేషన్స్ చేపడుతున్నారని, అధునాతన నైపుణ్యాలు కలిగిన టెక్ వర్కర్స్ అవసరమని మెకిన్సే నివేదిక పేర్కొంది. 2030 నాటికి రవాణా సేవల విభాగంలో ఉద్యోగ వృద్ధి 9 శాతం వరకు ఉంటుందని నివేదిక అంచనా వేసింది.

★ మరోవైపు, ఆఫీస్ సపోర్ట్, కస్టమర్ సర్వీస్, ఫుడ్ సర్వీసెస్‌లో భవిష్యత్తులో అతి పెద్ద సంఖ్యలో ఉద్యోగ నష్టాలు సంభవించే అవకాశం ఉంది.

★★★



# నవ్వండి ప్లీజ్





## నవ్వటం ఒక యోగం ,

నవ్వలేక పోవటం ఒక రోగం , తరువాత మీ ఇష్టం



శ్రీనివాస్ కార్టూన్లు














# వార్తల్లో వ్యక్తి



## వార్తల్లో వ్యక్తి
## సునీత విలియమ్స్



సునీతా విలియమ్స్.. పరిచయం అక్కర్లేని పేరు. మనం చిన్నప్పటి నుంచి అంతరిక్షం, వ్యోమగాముల గురించి చెప్పుకున్నప్పుడు సునీతా విలియమ్స్ పేరు చెప్పుకుంటూనే ఉంటాం. ఇప్పటివరకు రెండు సార్లు నింగిలోకి వెళ్లి వచ్చిన భారత సంతతికి చెందిన అమెరికా వ్యోమగామి సునితా విలియమ్స్.. ముచ్చటగా మూడోసారి అంతరిక్షంలోకి వెళ్లేందుకు రంగం సిద్ధమైంది.

భారత సంతతికి చెందిన అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్(58) ముచ్చటగా మూడోసారి అంతరిక్ష యాత్రకు సిద్ధమయ్యారు. మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌తో కలిసి బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఆమె రోదసీలోకి వెళ్లనున్నారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం (మే 7) ఉదయం 8.04 గంటలకు ఫ్లోరిడాలోని కేప్ కెనవెరాల్ నుంచి బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ వ్యోమనౌక అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్) కు బయల్దేరనుంది. సునీత విలియమ్స్ ఇప్పటికే రెండుసార్లు అంతరిక్షంలోకి వెళ్లొచ్చారు. తాజా యాత్రలో ఆమె మిషన్ పైలట్‌గా వ్యవహరించనున్నారు. తానొక ఆధ్యాత్మిక వాదినని, తనకు వినాయకుడు అంటే ఇష్టమని.. అందుకే ఈ సారికూడా తాను అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు తనతోపాటు వినాయకుడి విగ్రహాన్ని తీసుకెళ్తున్నానని సునీతా విలియమ్స్ చెప్పారు. కాగా, బోయింగ్ కంపెనీ ఇప్పటి వరకూ మానవ రహిత అంతరిక్ష యాత్రలు చేపట్టగా.. తొలిసారి మానవ సహిత యాత్రకు సిద్ధమైంది.

ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ.. వినాయకుని ప్రతిమను తనతోపాటు తీసుకు వెళుతున్నట్టు తెలిపారు. వినాయకుని ప్రతిమ తనతో ఉంటే అదృష్టం కలిసివస్తుందని తాను నమ్ముతున్నట్టు తెలిపారు. అలానే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి(ISS) వెళ్తున్నప్పుడు తనకు తిరిగి ఇంటికి వెళ్తున్నట్టుగా ఉంటుందని తెలిపారు.

ఇక అమెరికా అంతరిక్ష సంస్థ నాసా వాణిజ్య కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్టారైనర్కు ఇది మొదటి మానవసహిత యాత్ర అని, దీనితో కొంత భయాందోళనకు గురవుతున్నానని, అయితే కొత్త అంతరిక్ష నౌకలో ప్రయాణించే విషయంలో ఎలాంటి గందరగోళం లేదని చెప్పుకొచ్చారు. అలానే తనకు అంతరిక్షంలో సమోసా తినడం ఇష్టం అని తెలిపారు.

కాగా గతంలోనూ సునీతా విలియమ్స్ అంతరిక్షంలోకి తనతోపాటు భగవద్గీత తీసుకెళ్లారు. ఇక సునీతా విలియమ్స్ గుజరాత్కు చెందిన డాక్టర్ దీపక్ పాండ్యా మరియు బోనీ పాండ్యాదంపతులకు జన్మించారు. అంతరిక్షంలో సునీతా విలియమ్స్ ఎన్నో విజయాలు నమోదు చేశారు. అంతేకాకుండా అంతరిక్షంలో ఎక్కువ సమయంపాటు గడిపిన మహిళా వ్యోమగామిగా రికార్డు సృష్టించారు. గతంలో 2006, 2012లో సునీతా విలియమ్స్ అంతరిక్షంలోకి వెళ్లివచ్చారు. ఈ రెండు మిషన్లలో భాగంగా ఆమె 322 రోజులపాటు అంతరిక్షంలో గడిపి రికార్డు సృష్టించారు. 2012 జూలై 14 వ తేదీన రెండోసారి అంతరిక్షయానం చేసిన సునీతా విలియమ్స్.. 4 నెలలపాటు అంతరిక్షంలోనే గడిపారు. 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్ వాక్ చేసి మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. రెండోసారి వెళ్లినపుడు గణేశుడి విగ్రహం, ఉపనిషత్తులతో పాటు సమోసాలను కూడా సునీతా విలియమ్స్ అంతరిక్షంలోకి తీసుకువెళ్లారు



కథ

# హడావిడి బ .డే పార్టీ

కట్ట రాంబాబు

"నాకీ పట్టుచీర, నగలు బాగుంటాయా" అడిగింది భాగ్యవతి తన పెద్ద కోడలు అపర్ణను. ఆమె తన రూములో తయారవుతుంది. అపర్ణతో పాటు రెండోకోడలు సంధ్య కూడా తయారవుతుంది. "మీరేం చీర కట్టుకున్నా, ఏం వేసుకున్నా బాగుంటారత్తయ్యా" అంది నవ్వుతూ అపర్ణ.ముసిముసిగా నవ్వుకుంటూ "నువ్వు చెప్పవే సంధ్యా బాగుంటాయంటావా" అని రెండో కోడలినడిగింది భాగ్యవతి. "అయ్యో అత్తయ్యా! అక్క చెప్పింది నూటికి నూరుపాళ్ళు కరక్టే. మీరు ఫేషియల్ చేయించుకున్నారుకదా ఎలాంటి పట్టుచీర కట్టుకున్నా మీ వయస్ససలు కన్పించదు" పళ్ళ బిగువున నవ్వు ఆపుకుంటూ అంది సంధ్య. "ఏంటో మీ అభిమానం" అంటూ నవ్వుకుంటూ వెళ్ళిపోయింది భాగ్యవతి

"ఏంటక్కా ఈవిడ! ఈవయసులో అంత అతిగా అలంకరించు కోవడం అవసరమంటావా. ఆ ఫేషియలేంటి చెప్పు? డ్రామా ఏక్టర్లా ఓవర్ మేకప్ చేయించుకుంది. అరవై ఏళ్ళుదాటాయికదా ముగ్గు బుట్టలా తయారయిన ఆ తలకి డై ఒకటి. ఆ చీర చూడు ఆవిడ కలరుకు ఆ చీర సూటవుతుందంటావా! షైనింగ్ పోయిన పూర్వకాలపు నగలు కనీసం మెరుగన్నా పెట్టించుకోలేదు" అంది సంధ్య.



"నీకెందుకే ఆవిడ మేకప్ సంగతి. ఆవిడ ఆ చీర కట్టుకోవాలని, ఆనగలే వేసుకోవాలని ముందే డిసైడయ్యి వచ్చిందన్న సంగతి మనకి తెలుసు కదా. అదేదో మనం చెపితేనే కట్టుకున్నట్టు బిల్డప్ ఇవ్వడానికి వచ్చింది. సరే ఆగొడవంతా ఎందుకుగానీ నువ్వు త్వరగా తయారవ్వు ఇప్పటికే చాలా టైమయ్యింది" అంటూ తొందర పెట్టింది అపర్ణ. ఇద్దరూ తయారయ్యి గది బయటకొచ్చారు.

ఉదయం బ్యూటీ పార్లర్నుంచొచ్చిన బ్యూటీషియన్ గంట క్రితమే వెళ్ళింది. ఆ ముగ్గురికి ఫేషియల్, ఐబ్రోస్, తలకి డ్రై, పెడిక్యూర్ లాంటివన్నీ చేసి భారీమొత్తంలో డబ్బులు పట్టుకు పోయింది. అపర్ణ గంధం రంగు పట్టుచీర, సంధ్య గ్రేకలర్ పట్టు చీర లైట్ కలర్స్వి కట్టుకున్నారు. ఇద్దరూ వారం క్రితమే చెరో నలభైవేలూ పెట్టి కంచి సారీహౌస్లో ఆ చీరలు కొనుక్కున్నారు. బంగారం రంగు శరీర ఛాయతో ఇద్దరూ అందంలో ఒకర్నిమించి కంచి సారీహౌస్లో ఆ చీరలు కొనుక్కున్నారు. బంగారం రంగు శరీర ఛాయతో ఇద్దరూ అందంలో ఒకర్నిమించి మరొకరు పోటీ పడుతున్నారు. ఆ సాయంత్రం వాళ్ళింట్లో జరగబోతున్న పుట్టిన రోజు పండుగ సందర్భంగా ఆ హడావిడంతా. వాళ్ళిద్దరి భర్తలు కూడా తయారయ్యి వాళ్ళున్న హాల్లో కొచ్చారు.

బేండు మేళంలో వాయించే వాళ్ళందరూ రంగురంగుల యూనిఫామ్స్ వేసుకుంటే అందులో క్లేరినెట్ వాయించే ఇద్దరు మాత్రం వైట్ డ్రస్ వేసుకుంటారు. వాళ్ళిద్దరూ ఆ ట్రూపు మేనేజర్లయి వుంటారు. అలాంటి వైట్ డ్రస్లో వచ్చారు అన్నదమ్ములిద్దరూ. వాళ్ళూ సెలూన్ కెళ్ళి మేకప్ అయ్యి వచ్చారు. "అయ్యిందా మీ సింగారం గెస్టు వచ్చే సమయమయ్యింది." అన్నాడు అపర్ణ భర్త శ్రీధర్.

"మీ సింగారాలకు టైము పట్టనట్టు. ఇప్పుడేగా మీరొచ్చింది" అంది సంధ్య. ఆమాటలకు నవ్వాడు ఆమె భర్త శ్రీకర్.

"సర్లెండి, ఇంతకీ మీ అమ్మగారు, నాన్నగారు కింద కొచ్చారా." "ఇంకాలేదు, వస్తారు టైమవుతుందిగా" అన్నాడు శ్రీధర్.

ఇంటిముందు కాంపౌండులో బర్త్డే ఫంక్షన్ ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. అప్పుడే మేడమీద నుంచి దిగుతూ వచ్చారు కాంతారావుగారు, ఆయన భార్య భాగ్యవతి. ఆయనది భారీ శరీరం. ఆరడుగుల పొడవు దానికి తగ్గ లావుతో వుంటారు. నెరసిన జుట్టు, పెద్ద పెద్ద మీసాలతో గంభీరంగా వుంటారు. ఆయన పట్టుపంచె కట్టుకుని, పట్టులాల్చీ వేసుకుని హుందాగా వున్నారు. భాగ్యవతి గారు ముదురు ఎరుపు రంగుకు ముదురు నీలం రంగు బోర్డరున్న పట్టు చీర కట్టుకున్నారు. ఆవిడదీ భారీ శరీరమే అయితే అయిదడుగులు మాత్రమే వుంటారు. దాంతో ఆవిడ డ్రస్సింగ్ కొంచెం ఎబ్బెట్టుగా వుంటుంది. అయినా ఆవిడ అదేమీ పట్టించుకోదు. జుట్టుముడి వేసుకుని దానినిండాపూలు పెట్టుకుంది. ఆవిడ మెడ నగలతో నిండిపోయింది.

"రండి.... రండి.... మీ కోసమే చూస్తున్నాం" అన్నారంతా ముక్త కంఠంతో.

"మేమొచ్చి చేసేదేముందిరా హడివిడి చేయవలసింది మీరే కదా" అంటూ నవ్వారు కాంతారావుగారు. "డాడీ అచ్చంగా మీరు ఎస్వీరంగారావు గారిలా వున్నారు. మీరు సినిమాల్లో చేరివుంటే యిప్పుడే ఆయన లేనిలోటు తీర్చేవారు" అన్నాడు శ్రీధర్ నవ్వుతూ.

"చేరేవాణ్ణిరా అలా చేస్తాననే మానాన్న నాకు మేనత్త కూతురైన మీ అమ్మతో కట్టేసారు. ఆవిడ్ని కట్టుకున్నాక నన్నావిడ తన కొంగుకి కట్టేసుకుంది. ఇన్ని కట్టడాలతో నేను బిజినెస్ కి కట్టుబడి పోవలసివచ్చింది" అన్నారాయన నవ్వుతూ.

"చాల్లెండి సంబడం! పదండి!! ఇక్కడ కబుర్లు చెప్పుకుంటూ కూర్చుంటే ఎలా? గెస్ట్లొచ్చే





టైమయ్యింది" అంటూ ముందుకు నడిచింది భాగ్యవతి. ఆవిడ వెనుకాల అంతా నడిచారు.

కాంతారావు గారు ఆసిటీలో పెద్ద బిజినెస్ మాగ్నెట్. కొడుకులిద్దరూ ఎమ్బీయేలు చేసి ఆయనకు చేదోడు వాదోడుగా వుంటారు. పెద్ద బంగళా విశాలమైన కాంపౌండు ఆ కాంపౌండులో ఓ పక్కన వాచ్మాన్కి ఓ ఇల్లుకూడా వుంది. నాలుగు కార్లు, మూడు టూవీలర్స్, నౌకర్లు, చాకర్లతో ఎప్పుడూ ఇల్లు కళకళలాడుతూ వుంటుంది. బాగా సంపాదించారు కూడా.

ఆ సాయంత్రం జరిగే బర్త్ ఫంక్షన్కి రెండొందల మంది వరకు గెస్ట్లను పిలిచారు అందరికీ డిన్నర్ ఏర్పాటు చేసారు. ఆ జిల్లామంత్రిని, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, డియస్పీ మొదలైన వాళ్ళంతా వస్తున్నారు. కాంపౌండంతా విద్యుత్ కాంతులతో ధగధగా మెరిసి పోతుంది. అక్కడ ఓపక్కన స్టేజ్ అరేంజ్ చేసారు. ముఖ్యఅతిధుల సమక్షంలో దాని మీద కేక్ కటింగ్ జరుగుతుంది. మరోపక్క అతిధుల భోజనాలకు ప్రత్యేకంగా డైనింగు హాలు ఏర్పాటు చేసారు.

సమయం అయిదున్నరయింది. మినిష్టరుగారు సరిగ్గా ఆరుగంటల కొచ్చి పావుగంట వుండి వెళ్ళిపోతారట. ఆ సమయంలోనే కేక్ కటింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఏర్పాట్లన్నీ చకచకా జరిగిపోతున్నాయి. గెస్ట్లంతా ఒక్కొక్కరుగా వస్తున్నారు. ఎవరికి తెలిసిన వాళ్ళు వచ్చిన వాళ్ళని రిసీవ్ చేసుకుంటున్నారు.

భాగ్యవతి గారు మాత్రం బొంగరంలా ఆ ప్రాంగణమంతా తిరుగుతూ అందర్నీ పలకరిస్తున్నారు. అంతలో ఎమ్మెల్యేగారి మనిషొచ్చి "సార్ వస్తున్నారు" అని కాంతారావుగారితో చెప్పాడు. కాంతారావుగారు ఆయన్ని ఆప్యాయంగా ఆహ్వానించి లోపలికి తీసుకొచ్చి కూర్చోబెట్టారు.

"ఏడీ మీ బర్త్ డే హీరో ముందుగానే విషెస్ చెప్పేస్తాను అంతా వస్తే హడావిడిగా వుంటుంది కదా"అన్నారాయన. "ఉండండి పిలిపిస్తాను" అంటూ ఆయన భార్యను పిలిచి "వాణ్ణి తీసుకురా" అని చెప్పారు.

అలాగే అంటూ ఆవిడ లోపలికెళ్ళారు. ఆవిడ పెద్దకొడుకు శ్రీధర్ కనపడితే అతనికి చెప్పింది వాళ్ళనాన్న చెప్పిన

సంగతి. శ్రీధర్ అలాగే అని చెప్పి భార్య దగ్గరకెళ్ళి చెప్పాడు. అపర్ణ తన ఫ్రండ్స్ను రిసీవ్ చేసుకుంటూ ఎంజాయ్

చేస్తుంది.

"వెళ్ళి సంధ్యనడగండి" అంది విసుగ్గా, డిస్టర్బ్ చేసినందుకు. శ్రీధర్ వెళ్ళి సంధ్యనడిగాడు. ఆమే అదే పనిలో వుంది.

"వెంకటలక్ష్మీ నడగకపోయారా" అంది. శ్రీధర్ కి కోపం వచ్చింది గానీ అణచుకుంటూ వెంకటలక్ష్మిని వెతుక్కుంటూ వెళ్ళాడు. ఆమె ఆ ఇంటి పనిమనిషి. డైనింగ్ హాల్లో ప్లేట్లుతుడుస్తూ కన్పించింది. ఆమెనడిగాడు తానొచ్చిన సంగతి. "నాకు తెలీదు సారూ నేనుసూళ్ళేదు" అంటూ శ్రీధర్ కూడా అక్కడ నుంచి కదిలింది. అపర్ణ దగ్గరకొచ్చి ఆవిషయం చెప్పాడు శ్రీధర్. వెంకటలక్ష్మిని చూసిన వెంటనే

"ఏమే పొద్దుట్నించీ నువ్వెక్కడికెళ్ళావు" అడిగింది కోపంగా.

"మీరంతా బూటీ పార్లలావిడ దగ్గర కూర్చున్నప్పుడు నేనింటికి పోయానమ్మా. తలకి కాస్త నల్లరంగు పూసుకుని అది ఆరాక తలకి స్నానం చేసి కొత్త చీర కట్టుకుని గంట క్రితమే వచ్చానమ్మా. మనింట్లో ఫంక్షనుంది కదా రోజూలా వుంటే బాగుండదు కదా" అంది వెంకటలక్ష్మి నవ్వుతూ. "అయితే అప్పట్నించీ నువ్వు చూళ్ళేదన్నమాట" అడిగింది సంధ్యా.

"లేదమ్మా" చెప్పింది వెంకటలక్ష్మి.

అంతే వాళ్ళలో కంగారు మొదలైంది. శ్రీకర్ వెళ్ళి భాగ్యవతికి చెప్పాడు ఆవిడ వెళ్ళి కాంతారావు గారికి చెప్పింది. అంతా హాల్లోకి చేరారు. అందరిలోను ఒకటే టెన్షన్. వాళ్ళ టెన్షనంతా కాంతారావు,



భాగ్యవతి గార్ల గారాలమనవడు, శ్రీధర్ – అపర్ణల ఏకైక పుత్రుడు అయిన వంశీ గురించి. శ్రీకర్–సంధ్యల కింకా పిల్లలు లేరు.

వంశీకి మూడేళ్ళునిండాయి ఈ రోజు వాడి పుట్టిన రోజు. ప్రతీ సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా చాలా గ్రాండ్ చేస్తున్నారు. అయితే ఈసారి మరింత గ్రాండ్గా సెలబ్రేట్ చేస్తున్నారు. ఎందుకంటే ఈ సంవత్సరం మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి. కాంతారావుగారు మున్సిపల్ చైర్మన్గా పోటీ చేయాలనుకుంటున్నారు. అందుచేత ఆవూళ్ళోవున్న రాజకీయ ప్రముఖులను, అధికారులు, అనధికారులను కూడా పిలిచారు. అందరూ ఈ హడావిడిలో వున్నప్పుడు వంశీ కనపడకుండా పోయాడు.

“వాళ్లెప్పుడు చూసావే” అనడిగింది అపర్ణ, వెంకటలక్ష్మిని. ఆమెకప్పుడే ఏడుపు ముంచుకొస్తుంది. అంత దఃఖంలోను ఆమె కన్నీళ్ళురాకుండా కర్చీఫుతో కళ్ళమీద వత్తుకుంటుంది. మేకప్ చెరిగిపోతుందనే భయమేమో. “బాబుకి పన్నెండు గంటలకు అన్నం పెట్టానమ్మా, తిన్నాక నేను ఇంటికి వెళ్ళిపోయానమ్మా, వచ్చాక నాకు కనపడలేదు. మీదగ్గరున్నాడనుకున్నానమ్మా” అంది వెంకట లక్ష్మి.

“అన్ని గదులు చూసిరా ఏ గదిలోనైనా నిద్రపోతున్నాడేమో” చెప్పింది భాగ్యవతి. అన్నీ చూసివచ్చింది వెంకటలక్ష్మి. “ఏ గదిలోను లేడమ్మా, స్టోర్రూము, బాతురూముల్లో కూడా చూసాను” అందామె. అందరికీ గుండెల్లో రాయి పడింది. కంగారు స్పీడందుకుంది. ‘ఏమయిపోయాడు’ అందరికీ భయం పట్టుకుంది. తెలిసిన వాళ్ళందరికీ ఫోన్లు చేసారు. రాలేదన్నారంతా. ఈ సంగతి ఇంకా బయట ఎవరికీ తెలీదు. తెలిసుంటే గోలగోలగా వుండేదక్కడ. ఎవరైనా కిడ్నాప్ చేసుంటారా? ఆ ఊహే భరించలేకపోయారు. పోలీసు రిపోర్టిద్దామనుకున్నారు గానీ అది మరింత గందరగోళానికి దారితీస్తుందని వూరుకున్నారు. ఇంతలో కాంతారావుగారి గుమసావచ్చి “అయిదు నిముషలో మినిష్టరు గారొస్తున్నారని వాళ్ళ పి.ఎ. ఫోన్ చేసాడు సార్” అని చెప్పాడు.

ఇప్పుడేం చేయాలి? పిచ్చెక్కిపోతుందందరికీ ఈ విషయం కొద్దికొద్దిగా లీకవ్వడంతో ఒక్కొక్కరు లోపలి కొస్తున్నారు. కొంతమంది ‘అయ్యో’ అంటే మరికొంతమంది ‘అయ్యయ్యో’ అంటున్నారు. కొన్నిక్షణాల తర్వాత దూరంగా వంశీ చేయి పట్టుకుని నడిపించుకుంటూ వస్తున్నాడు ఆ ఇంటి వాచ్మేన్ అప్పారావు. అంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

వంశీ బట్టలన్నీ మట్టిమట్టికొట్టుకుపోయాయి. ఒళ్ళంతా చమట పట్టేసింది. ఆ చమటకి జుట్టంతా తడిసిపోయి చిందర వందరగా వుంది. ఒక్క ఉదుటను అపర్ణ వాడి దగ్గరకు పరుగెత్తింది అందరి ముఖాల్లో ఆనందం. “వీడెక్కడ కన్పించాడురా” అడిగారు కాంతారావుగారు.

“మా ఇంట్లో వున్నాడయ్యా. బాబు, మాపాప ఆడుకుంటూ ఇల్లంతా పరుగులు పెడుతున్నారు. నేనూ మా ఆవిడా మద్యాహ్నం అన్నంతినొచ్చి ఇక్కడే పనుల్లోవుండిపోయాం. నేను బాత్రూముకని ఇంటికెళితే అక్కడ కనిపించాడయ్యా. వెంటనే తీసుకొచ్చేసాను” చెప్పాడు అప్పారావు.

భాగ్యవతి గారు వెంకటలక్ష్మిని పిలిచి వంశీకి తలస్నానం చేయించి కొత్త బట్టలు వేసి తీసుకురమ్మాన్నారు. అప్పుడే కాంపౌండులో కలకలం మొదలైంది. మినిష్టరు గారు వచ్చినట్లున్నారు ఆయనకు జేజేలు పలుకుతున్నారు ఆ పార్టీవాళ్ళు. ఆయన పీ.ఏ వచ్చి “సార్ బాబుని తీసుకురండి. మినిష్టరుగారు వెంటనే వెళ్ళిపోవాలి సీ.యం గారతో వీడియో కాన్ఫరెన్స్ వుంది” అంటూ కంగారు పెట్టాడు.

అప్పుడు కాంతారావు గారు “ఇప్పుడు వాడికి స్నానం, బట్టలు అంటే టైములేదు. ఆయన వెళ్ళిపోతారు. పదండి వీణ్ణిలాగేవుంచి కేక్ కట్ చేయిద్దాం. తర్వాత వాణ్ణి తీరిగ్గా తయారు చేయిద్దురుగాని” అంటూ వాణ్ణి






తీసుకెళ్ళి మంత్రిగారి సమక్షంలో కేక్ కట్ చేయించారు.

వచ్చిన అతిధులంతా ఒకటే నవ్వు. వీళ్ళ షోకుల్లో పడి పిల్లాడ్జి పట్టించుకోలేదు పాపం వాడు ఆ మురికి బట్టల్లోనే కేక్ కట్ చేయవలసి వచ్చిందని కామెంట్ చేసుకున్నారు. ఆ తర్వాత వంశీకి తలస్నానం చేయించి కొత్త బట్టలేసి తీసుకొచ్చారు.

అలా హడావిడిగా కేక్ కటింగ్ అయ్యాక అంతా కడుపునిండా తిని, తెచ్చిన గిఫ్ట్ లిచ్చి వాళ్ళచ్చిన రిటర్న్ గిఫ్ట్లు తీసుకెళ్ళారని వేరే చెప్పక్కర్లేదనుకుంటాను.

సమాప్తం

# రీల్స్ మోజులో పడి .....

రీల్స్... సోషల్ మీడియాలో ఇప్పుడు ఇదే ట్రెండ్. ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సోషల్ మీడియా అకౌంట్ తప్పనిసరిగా ఉంటుంది. అందులో పెట్టే వీడియోలు, రీల్స్ చేసేవాళ్లు ఎంత మందో. నచ్చితే లైకులు కూడా ఇస్తూ ఉంటారు. ఇలా వచ్చే... లైక్స్, వ్యూస్ కోసం రీల్స్ చేసే వాళ్లు చాలా మంది. చేతిలో ఫోన్ ఉంటే చాలు... ఒక వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తారు. అంతేకాదు... లైక్స్, వ్యూస్ కోసం సహసాలు కూడా చేస్తుంటారు కొంతమంది.వెరైటీ కంటెట్ కోసం పిచ్చి వేషాలు వేస్తుంటారు. ఇంకొంత మంది... పిచ్చిపిచ్చి ఐడియాలతో వీడియోలు తీసి పోస్ట్ చేస్తుంటారు. ఇటీవల కాలంలో... రోడ్లు, మెట్రో స్టేషన్లు, పార్కులు, షాపింగ్ మాల్స్ వంటి ప్రాంతాలను కూడా వదలడంలేదు... రీల్స్ పిచ్చోళ్లు. బహిరంగ ప్రదేశాల్లో రీల్స్ చేస్తూ సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో మెట్రో ట్రైన్లో అందరి ముందు డ్యాన్స్ చేస్తూ వీడియోలు కూడా తీసుకున్నారు. తోటి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతున్న వారి తీరు వివాదాస్పదమవుతోంది. రీల్స్ కోసం ఇలా పిచ్చిపిచ్చి పనులు చేయొద్దని వారికి సూచిస్తున్నారు మెట్రో అధికారులు. ఉత్తరప్రదేశ్ లో విచిత్ర సంఘటన జరిగింది. వెరైటీగా రీల్స్ చేద్దామనుకున్న ఓ మహిళ... రోడ్డుపై వీడియో తీసుకుంటుండగా... బైక్పై వచ్చిన వ్యక్తి ఆమె మెడలోని చైన్ లాక్కెళ్లారు. ఆమెకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చాడు. యూపీలోని ఘజియాబాద్లో ఈ సంఘటన జరిగింది. ఇంద్రాపుర్ ప్రాంతానికి చెందిన సుష్మా అనే మహిళ రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఉంటుంది. ఉదయం రహదారి పక్కనే ఉన్న సర్వీస్ రోడ్డులో రీల్స్ చేసేందుకు ప్రయత్నించింది. కొంచెం దూరంలో కెమెరా పెట్టుకుంది. కెమెరా వైపు నడుచుకుంటూ వెళ్తోంది. అదే సమయంలో బైక్పై వచ్చిన వ్యక్తి... ఆమె మెడలోని బంగారపు గొలుసు లాక్కెళ్లిపోయాడు. రీల్స్ చేస్తున్న సుష్మా... తేరుకునేలోపే... అతను దారిదాపుల్లో లేకుండా వెళ్లిపోయాడు. ఈ సంఘటనతో ఆమె షాక్కు గురైంది. రీల్స్ మోజులో పడి విలువైన వస్తువు పోగొట్టుకుందామె



క్రైం సీరియల్

# డెత్ మెసేజ్





కొండగుంట వెంకటేష్.

వెంటనే భైరవలంక చేరుకున్నాడు. సుయోధనరావు ఇంటి అడ్రస్సు తెలుసుకున్నాడు. ఆయన దినచర్యను రోజు గమనించాడు. ప్రతిరోజు ఉదయం ఆయన జాగింగ్ కు వెళ్తాడని తెలుసుకున్నాడు. తనుకూడా ఆయనతో జాగ్ చేశాడు. కాని పలకరించలేదు. గమనించాడు అంతే.

కొన్నిరోజులు రావును ఫాలో అయ్యాడు. కరెక్ట్ లోకేషన్ చూసుకున్నాడు. తరువాత ఆవకాశం కోసం కాచుకున్నాడు. ఆది రాగానే తన పని పూర్తిచేశాడు.

ఈ బొమ్మలు పేపర్ లో వేస్తే హంతకుడి ఆచూకి తెలుసుకునే అవకాశం ఉంది. కాని దాని వల్ల ఇంకో నష్టం కూడా ఉంది. హంతకుడు వెంటనే అండర్ గ్రౌండ్ లోకి వెళ్ళిపోతాడు. తరువాత అతన్ని వెతికిపట్టుకోవటం చాల కష్టమవుతుంది.



# డెత్ మెసేజ్

## జరిగిన కథ

పోలీసు డిపార్ట్మెంటు లో పనిచేసిన  సుయోధనరావు ను ఎవరో అనుసరిస్తూ ఉంటారు .అవినాష్, కుసమలు ఒకరిని ఒకరు ఇష్టపడతారు. సుయోధనరావును వెంటాడుతున్న వ్యక్తే అవినాష్ ని కుడా అనుసరిస్తూ ఉంటాడు. సుయోధన రావ్, ఒక కుటుంబాని అన్యాయం చెయ్యటంతో అ కుటుంబం లోని వాళ్లు ఆత్మహత్య చేసుకుంటారు . అ కుటుంబం లోని వారసుడు అతని మీద పగబడతాడు. కుసుమకు అతడు ఫోన్ చేసి బెదిరిస్తుంటాడు.సాగర్ భార్య ప్రమీల ఫోన్ చేస్తే సుయోధన రావు అక్కడికి వెళతాడు. అక్కడ సాగర్ చచ్చిపడి ఉంటాడు .ఫ్యామిలీ డాక్టర్ ప్రకాష్ కి ప్రమీలకి సంబంధం ఉండనే అనుమానం తో ప్రకాష్ తో గొడవ పడతాడు సాగర్. కోపం లో ప్రకాష్ సాగర్ని చంపేస్తాడు . ప్రకాష్ కోసం సుయోధన రావు వెళితే అతను కనిపించుడు. చివరకు అతను చచ్చి శవమై తేలతాడు .కాని చనిపోయింది  ప్రకాష్ కాదు సాగర్ అని తెలుసుకుంటాడు సుయోధన రావు .సుయోధన రావుకు బెదిరింపు లేఖ వస్తుంది.రవితన తండ్రిని చంపినా సుయోధన రావును చంపాలని నిర్ణయించుకుంటాడు .సుయోధనరావు జాగింగ్ చేసే టప్పుడు రవి అతన్ని కాల్చి చంపుతాడు. పోలీసులు దర్యాప్తు మొదలు పెడతారు.హంతకుడు అవినాష్ తల్లిని కుడా చంపుతానని మెసేజ్ పంపుతాడు .లీన రవిని బెదిరిస్తుంది .హంతకుడి బొమ్మలు గీయిస్తాడు ప్రతాప్ .

ఇక  చదవండి

అందుకే ఏం చెయ్యాలో సతమతమవుతున్నాడు ప్రతాప్.

అతని కెరీర్ లోఇది చాల చాలెంజింగ్ కేసు. తప్పకుండ హంతకుడిని పట్టుకోవాలి. అది తొందరగా. లేకపోతే విపరీతమైన వత్తిడి ఎదురుకోవలసివస్తుంది. ఒక వైపు మీడియా నుంచి ఇంకో వైపు అధికారులనుంచి.

అప్పుడే అతని సెల్ ఫోన్ మోగింది. ఆలోచనలకు బ్రేక్ వేసి సెల్ఆన్ చేశాడు.

"నేనే నండి. ఇంటికి ఎప్పుడు వస్తారు?అడిగింది అతని భార్య.

"కొంచం ఆలస్యం అవుతుంది. నువ్వు భోజనం చేసి పడుకో. నా కోసం కాచుకోకు"అన్నాడు.

"ఎప్పుడు వస్తారు.?

"చెప్పలేను. తొందరగానే వస్తానులే".

"రాత్రి పగలు విశ్రాంతిలేకుండ పనిచేస్తున్నారు. ఆరోగ్యం జాగ్రర్త"అంది బేలాగా.

"భయపడకు. ఈ శ్రమ ఇంకా కొన్నిరోజులు మాత్రమే. ఈ లోగా హంతకుడు దొరుకుతాడు. తరువాత మాములుగా టైంకు ఇంటికి వస్తాను"అన్నాడు.

"సరే ఉంటాను"అని లైన్ కట్ చేసింది ఆమె.

భారంగా వెనక్కి వాలాడు ప్రతాప్. పులిమీద పుట్రలా రాకా కేసు ఒకటి. ముందు ఆ కిడ్నాపర్ ను పట్టుకోమని అధికారులు అతన్ని ఆదేశించారు. ఆ ప్రయత్నంలోనే ఉన్నాడు అతను. సిగరెట్ తాగుతూ బయటకు వచ్చాడు. స్టేషన్ లో సిబ్బంది పెద్దగా లేరు. ఒక కానిస్టేబుల్ మాత్రం ఉన్నాడు. గేటు దగ్గర తుపాకి పట్టుకుని నిలబడిఉన్నాడు. మిగతవాళ్ళు అంతా యం.యల్ ఏ మీటింగ్ కు వెళ్ళారు. బందోబస్తు





చెయ్యటానికి వెళ్ళారు.

అప్పుడే వాతావరణంలో మార్పు వచ్చింది. ఉన్నట్టుండి వర్షం మొదలైంది. కానిస్టేబుల్ హడావిడిగా లోపలికి వచ్చాడు. ప్రతాప్ ను చూసి ఇబ్బందిగా నవ్వాడు. ప్రతాప్ పట్టించుకోలేదు. తన ఆలోచనలో తాను ఉన్నాడు.

ఇంతలో ప్రతాప్ బుర్రలో ఫ్లాష్ వెలిగింది.

సుయోధనరావు మెడికల్ రిపోర్ట్ గుర్తుకువచ్చింది. అందులో మెడికల్ ఆఫీసర్ ఒక వాక్యం రాశాడు.

అది తుపాకి గురించి.

హంతకుడు నాటు తుపాకిని ఉపయోగించాడని ఆ రిపోర్ట్ సారాంశం.

ఈ విషయం గుర్తుకురాగానే అలర్ట్ అయ్యాడు ప్రతాప్. సిగరెట్ అవతలపడేసి టేబుల్ ముందు కూర్చున్నాడు. అలమరాలోంచి ఒక ఫైలు తీశాడు. అది నాటుతుపాకులు అమ్ముతున్న క్రిమినల్ ఫైల్స్.

★★★

కిటికి తలుపులు దబదబమంటు కొట్టుకున్నాయి. ప్రభ వెళ్ళి తలుపులు మూసింది. గడియకూడా పెట్టింది. బయట విపరీతంగా వర్షం కురుస్తోంది. వర్షం అంటే చాల ఇష్టం ప్రభ. ఏకదాటిగా పడుతున్న నీళ్ళను చూడటం ఇంకా ఇష్టం. ఆ దృశ్యం చూస్తూ ఎంతసేపయిన గడపగలదు. అందుకే వర్షం వస్తుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది ఆమెకు. కాని ఈ రోజు అలాంటి ఫీలింగ్ కలగటం లేదు. భయం వేస్తోంది. అది రవిని తలుచుకుంటే.

కట్టుకథ చెప్పి చూసింది. అతను కొంచం కూడా భయపడలేదు. చాల మాములుగా ప్రవర్తించాడు. ఎవరు అతను ఒక హత్యచేశాడని అనుకోరు. అంత సహజంగా ఉన్నాడు. ఒక వేళ తను పొరపాటు పడుతుందా. అతను హత్యచెయ్యలేదమో. అతనికి సుయోధనరావుకు సంబంధం లేదేమో. తను పొరపాటుపడిందేమో.

అదే నిజమైతే ఎంత బాగుంటుంది. రవి మాట్లాడితే ఆ విషయం బయటపడుతుంది. కాని రవి మాట్లాడడు. అదే వచ్చిన సమస్య.

ఆలోచించి ఆలోచించి విసుగొచ్చింది ప్రభ. వెళ్ళి టీవి ఆన్ చేసింది. అప్పుడే మళ్ళి రాకా గురించి ప్రకటన వస్తుంది.

“ఒంటరిగా ఉన్న ఆడవాళ్ళు జాగ్రర్తగాఉండండి. రాకా ఇంకా సిటిలోనే ఉన్నాడు. అతన్ని పట్టుకోవటానికి పోలీస్ సిబ్బంది తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అపరిచితులను లోపలికి రానివ్వకండి.అనుమానం వస్తే ఈ కింది నెంబర్ కు కాల్ చెయ్యండి. ప్రకటన సమాప్తం.”

ప్రకటన తరువాత కింద ఫోన్ నెంబర్ కనిపించింది. దాన్ని పుస్తకంలో నోట్ చేసుకుంది ప్రభ. బయట వర్షం పెద్దయింది. అప్పడప్పుడు పిడుగులు పడుతున్న చప్పుడు వినిపిస్తోంది. లోపలికి వెళ్ళి అన్ని చెక్ చేసింది. తలుపులన్ని గడియవేసి ఉన్నాయి. హమ్మయ్య అనుకుని సోఫాలో కూర్చుంది. అప్పుడే తలుపుమీద చప్పుడు వినిపించింది.

కర్రాయిలా బిగుసుకుపోయింది ప్రభ. ఈ టైంలో ఎవరు వచ్చారా అనుకుని భయపడింది.

మళ్ళి తలుపుమీద చప్పుడు వినిపించింది. ఈ సారి కొంచం గట్టిగా వినిపించింది.

“ఎవరు? అంది ధైర్యంగా.

అటువైపు నుంచి జవాబు రాలేదు. కాని తలుపుల మీద మాత్రం చప్పుడయింది.

“ఎవరు? అంది ఆ సారి గట్టిగా.

“ప్రభగారు నేను. రవిని”బయటనుంచి రవి గొంతు వినిపించింది.

హమ్మయ్య అనుకుని తలుపులు తీసింది.

★★★

జైలర్ గదిలో కూర్చుని ఉన్నాడు ప్రతాప్. యాదవ్ కోసం కాచుకుని ఉన్నాడు అతను. ఈ రోజు అతను విడుదలఅవుతున్నాడు. జైలులోనే





ఇంటారగేషన్ చెయ్యాలని వచ్చాడు ప్రతాప్.

పది నిమిషాల తరువాత వచ్చాడు యాదవ్. ప్రతాప్ ను చూసి నవ్వాడు.

"ఏమిటి సార్. ఇక్కడికి వచ్చారు. మీరు కూడా ఏదైన నేరం చేశారా? అడిగాడు యాదవ్.

"నీతో మాట్లాడాలి. అయిదునిమిషాలు ఉండగలవా"అడిగాడు ప్రతాప్.

యాదవ్ మాట్లాడకుండ కూర్చున్నాడు.

"ఒక హత్యకేసు పరిశోధిస్తున్నాను. హంతకుడు నాటుతుపాకితో ఒక మాజీపోలీస్ ఆఫీసర్ ను కాల్చి చంపాడు."

"దానికి నాకు ఏమిటి సంబంధం సార్?

"నీది నాటు తుపాకులు అమ్మే వ్యాపారం కదా. ఎవరికి ఎప్పుడు ఎన్ని తుపాకులు అమ్మావో లిస్ట్ ఉంటుంది కదా."

"ఈ హత్య జరిగి ఎన్ని రోజులైంది"అడిగాడు యాదవ్.

"దాదాపు నెలపైనే అవుతుంది. ఎందుకు అడుగుతున్నావు"అడిగాడు ప్రతాప్.

"నేను ఆరునెలలనుంచి జైలులో ఉంటున్నాను. నేను తుపాకీ ఎలా అమ్మగలను."

"నువ్వు జైలులో ఉండవచ్చు. కాని నీ అనుచరులు బయట ఉన్నారు కదా. వాళ్ళు అమ్మవచ్చుకదా."

"లేదు సార్. నా అనుచరులు ఈ వ్యాపారం మనేశారు. నేను కూడా వద్దని చెప్పాను."

"అబద్ధం చెప్పకు యాదవ్"అన్నాడు ప్రతాప్. నీ గురించి నాకు బాగా తెలుసు. నువ్వు ఎక్కడ ఉన్నా నీ వ్యాపారం మాత్రం ఆగదు. అది మాములుగా కొనసాగుతోంది. నీ అనుచరులు రహస్యంగా ఈ వ్యాపారం చేస్తున్నారు. జైలునుంచి వాళ్ళకు సలహాలు ఇస్తున్నావు. ఈ సంగతి పరిశోధించి తెలుసుకున్నాను. అందుకే నాతో అబద్ధం చెప్పకు. నిజం చెప్పు. ఈ మధ్య కాలంలో ఎవరికైన తుపాకి అమ్మావా"అన్నాడు తీక్షణంగా ప్రతాప్.

"నిజం చెప్తున్నాను సార్. నాకేం తెలియదు"అన్నాడు యాదవ్. నేను జైలులో ఉన్న విషయం మీకు తెలుసు. నా అనుచరుల గురించి నాకు తెలియదు. వాళ్ళు ఏం చేస్తున్నారో కూడా తెలియదు. ఒక వేళ నిజంగా వాళ్ళు ఈ వ్యాపారం చేస్తే ఆ విషయం నాకు తెలియదు. కావాలంటే నా అనుచరులను పట్టుకుని అడగండి. అప్పుడు నిజం తెలుస్తుంది"అన్నాడు యాదవ్.

ప్రతాప్ తీక్షణంగా చూశాడు. యాదవ్ బెదరలేదు. కంగారుపడలేదు. మాములుగా నిమ్మళంగా ఉన్నాడు.

"సరే వెళ్ళు"అని లేచాడు ప్రతాప్.

★★★

వణుకుతున్న చేతులతో తలుపు తీసింది ప్రభ.

బయట రవి కనిపించాడు. రెయిన్ కోటు వేసుకున్నాడు. తలమాత్రం బాగా తడిసిపోయింది. జుట్టులోంచి సన్నగా నీళ్ళు కారుతున్నాయి.

"మీరా అంది.

"సారీ ఇబ్బంది పెట్టలేదు కదా"అన్నాడు.

"ఫర్వాలేదు. లోపలికి రండి"అని పక్కకు తప్పుకుంది.

రవి లోపలికి రాగానే తలుపులు గడియవేసింది ప్రభ.

"ఏమిటి ఇలా తడిసిపోయారు."

"ఇక్కడే మా ఫ్రెండ్ ఉంటున్నాడు. ఈ రోజు అతని పుట్టినరోజు. చిన్న ఫంక్షన్ ఏర్పాటుచేశాడు. అది పూర్తి అయ్యేసరికి కొంచం ఆలస్యం అయింది. ఈ లోగా వర్షం పట్టుకుంది. తడవకతప్పలేదు"అన్నాడు.

"రెయిన్ కోటు హాంగర్ కు తగిలించి కూర్చోండి. కాఫీ తీసుకువస్తాను"అని లోపలికి



వెళ్ళింది.

రవి కూర్చున్నాడు. అతని చేతులు ఫ్యాంటు జేబులో ఉన్నాయి. మనస్సు మాత్రం ఏదో ఆలోచిస్తోంది.

కాఫీ తీసుకుని వచ్చింది ప్రభ.

మెల్లగా కాఫీ రుచి చూశాడు రవి.

"దయచేసి కొంచం పంచదార తీసుకురండి. నాకు సరిపోలేదు"అన్నాడు నవ్వుతూ.

"సారీ ఇప్పుడు తెస్తాను"అని లోపలికి వెళ్ళింది.

రవి చేతులు మెరుపులా పనిచేశాయి. జేబులోంచి ఒక మాత్ర తీసి ఆమె కాఫీ కప్పులో వేశాడు. తరువాత ఏం తెలియనట్టు కూర్చున్నాడు.

ప్రభ వచ్చి అతని కప్పులో పంచదార వేసింది. తరువాత స్పూన్ తో కలిపింది.

ఇద్దరు కాఫీ తాగారు. కాఫీ పూర్తిచెయ్యటానికి ముందే మాత్ర తన ప్రభావం చూపించింది. కళ్ళు మత్తుగా మూతలు పడ్డాయి. శరీరం సన్నగా వణికింది. తనకు ఏమైందో ప్రభకు అర్థంకాలేదు. కళ్ళు నులుపుకుంది. అయిన మత్తుపోలేదు. రెండు నిమిషాల తరువాత ఆమె మత్తుగా పక్కకు ఒరిగిపోయింది. చేతిలో ఉన్న కప్పు కిందపడింది.

క్షణం సేపు ఆమె వైపు చూశాడు రవి. లోపల అతనికి బాధగానే ఉంది. కాని తప్పదు. అతని రహస్యం ఆమెకు తెలిసిపోయింది. ఖచ్చితంగా పోలీసులకు చెప్తుతుంది. లేకపోతే కుసుమకు చెప్తుతుంది. ఎవరికి చెప్పిన రవికే ప్రమాధం. కిటికి దగ్గరకు వెళ్ళి చూశాడు. వర్షం దాదాపు వెలిసింది. సన్నగా తుంపరులు మాత్రం పడుతున్నాయి. మెల్లగా ప్రభను భుజం మీద వేసుకున్నాడు. ఇంటికి తాళం వేసి కారు దగ్గరకు నడిచాడు. ఆమెను జాగ్రర్తగా వెనుక సీటులో పడుకోపెట్టాడు. కారుస్టార్ట్ చేసి ముందుకు పోనిచ్చాడు. రోడ్డు అంతా చిత్తడిచిత్తడిగా ఉంది. కొన్నిచోట్ల నీళ్ళు నిలిచిపోయాయి. అందుకే జాగ్రర్తగా డ్రైవ్ చేస్తున్నాడు రవి.

ప్రస్తుతం అతని ఫారమ్ హౌజ్ కు వెళుతున్నాడు. ఇప్పుడు అందులో ఎవరు లేరు. దాని యజమాని మురళి లండన్ వెళ్ళాడు. తిరిగి రావటానికి పదిరోజులు పడుతుంది. అంతవరకు దాన్ని ఉపయోగించుకోవచ్చు. ఎవరు అడగరు. ప్రభను అక్కడ పెట్టాలని ఎప్పుడో నిర్ణయించుకున్నాడు. ఆ నిర్ణయాన్ని ఇప్పుడు అమలుచేస్తున్నాడు.

ఆతని ఆలోచనలకు బ్రేక్ పడింది. సర్కిల్ దగ్గర కొంచం ట్రాఫిక్ జామ్ అయింది. మద్యలో బారక్స్ వేశారు. రెండు పోలీస్ జీపులు పేవ్ మెంట్ మీద పార్క్ చేసి ఉన్నాయి. సిబ్బంది ప్రతి వాహనాన్ని పరిశీలిస్తున్నారు. కారణం ఏమిటో రవికి బోధపడలేదు. కట్రాయిలా బిగుసుకుపోయాడు.

ప్రభ ఖచ్చితంగా పోలీసులకు కనిపించి తీరుతుంది. ఆమె గురించి అడుగుతారు. ఎందుకు అలా ఉందో కారణం అడుగుతారు. ఏదో చెప్పితప్పించుకోవటానికి వీలుకాదు. వాళ్ళకు నమ్మకం కలిగేలా ఏదో చెప్పాలి. ఏం చెప్పాలి. ఆలోచిస్తూ కారుకు బ్రేకులు వేశాడు.

అతని ముందు పదిహేను కార్లు ఉన్నాయి. అవన్ని చెక్ చెయ్యటానికి ఎంతలేదనుకున్నా పదిహేను నిమిషాలు పడుతుంది. అంతవరకు కాచుకుని ఉండాలి. పోని పక్కనుంచి వెళ్ళటానికి అవకాశం ఉందా. తలతిప్పి చూశాడు రవి. అన్ని వైపుల రకరకాల వాహనాలు ఉన్నాయి. వెనక్కి కాని ముందుకు కాని కదలటానికి అవకాశం లేదు. రుమాలు తీసి మొహం తుడుచుకున్నాడు. వెనుక ప్రభ నిశ్చలంగా ఉంది. ఆమెలో కొంచం కూడా కదలిక లేదు. ఇంకో మూడు గంటలవరకు ఆమెకు సృహరాదు. అంతవరకు ఫర్వాలేదు. ఈ లోగా అతను ఫారమ్ హౌజ్ చేరుకోవాలి.

★★★

సిటిలో పదవమైలురాయి కి ఎడంపక్కన ఒక సన్నని దారి ఉంది. అది అడవి ప్రాంతానికి దారితీస్తుంది.. అక్కడ జనసంచారం ఏం లేదు. చుట్టు చెట్లతో పొదలతో



ఉంటుంది. ఆ వైపు ఎవరు సాధారణంగా వెళ్ళరు. అలాంటిది ప్రతాప్ తన బైక్ ను అటుకేసి తిప్పాడు. ఇంకా కొంచం దూరం ప్రయాణం చెయ్యాలి అతను. అప్పుడే యాదవ్ అడ్డా చేరుకోగలడు.

సమయం సాయంత్రం కావస్తోంది. మెల్లగా అప్పుడే చీకటిపడుతోంది. అడ్డాలో ఖచ్చితంగా యాదవ్ అనుచరులు దొరుకుతారు. ఆ నమ్మకం ప్రతాప్ కు ఉంది. అది నిజమైతే ఫర్వాలేదు. కాకపోతే మళ్ళి కేసు మొదటికి వస్తుంది. ఇప్పటివరకు ఆరుగురిని ఇంటారగేట్ చేశాడు ప్రతాప్. వాళ్ళంతా దొంగతుపాకులు అమ్మే గ్యాంగ్. స్కెచ్ ఫోటోలను వాళ్ళకు చూపించాడు. అతని గురించి వివరాలు అడిగాడు.

ఎవరికి ఆ స్కెచ్ చిత్రంలో ఉన్న మనిషి తెలియదు. అలాంటి మనిషి తమ దగ్గరకు రాలేదని వాళ్ళు చెప్పారు. ఒక గంటకాదు. దాదాపు ఎనిమిది గంటలు వాళ్ళను ఇంటరాగేట్ చేశాడు. ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశాడు. కాని హంతకుడి గురించి చిన్న సమాచారం కూడా రాలేదు. వాళ్ళ అడ్డాలను రెయిడ్ చేశాడు. కాగితాలను తిరగేశాడు. కొన్ని ఫోటోలు వివరాలు దొరికాయి. కాని వాటిలో హంతకుడి ఫోటో లేదు. అతని వివరాలు లేవు. ఇక మిగిలింది యాదవ్. జైలులో అతన్ని అడిగాడు. తనకేం తెలియదని చెప్పాడు. అది అబద్ధమో నిజమో తెలియదు.

అందుకే ఈ సాహసం చేస్తున్నాడు.

ప్రాణాలకు తెగించి క్రిమినల్స్ అడ్డాకు వెళుతున్నాడు. అన్ని అనుకున్నట్టుగా జరిగితే ఫర్వాలేదు. లేకపోతే ప్రాణాలమీదకు వస్తుంది. నాటుతుపాకులు చేసేవాళ్ళు చాల కిరాతకులు. ప్రాణాలు తేలికగా తీస్తారు. దయాదాక్షిణ్యాలు ఏ మాత్రం ఉండవు.

అతని దగ్గర ఒక సర్వీస్ తుపాకి మాత్రం ఉంది. అందులో ఆరుగుళ్ళు మాత్రం ఉన్నాయి. వాటితో అతను పనిపూర్తిచేయ్యాలి.

దాదాపు పదిహేను నిమిషాలు లోపలికి ప్రయాణం చేశాడు. తరువాత ఒకచోట బైక్ ఆపాడు. దిగి ముందుకు చూశాడు. దూరంగా ఒక ఇల్లు కనిపించింది. ఆ ఇంటిముందు కొన్ని బైక్స్ పార్క్ చేసి ఉన్నాయి. తలుపు దగ్గర ఇద్దరు వ్యక్తులు నిల్చుని ఉన్నారు. వాళ్ళ దగ్గర పెద్ద పెద్ద తుపాకులు ఉన్నాయి.

వాళ్ళతో ముఖాముఖి ఎదురుకోవటం కష్టం. ఇది సినిమా కాదు. నిజజీవితం. అందుకే ప్రాక్టికల్ గా ఆలోచించాడు. అతని పక్కన ఒక పెద్ద చెట్టు కనిపించింది. ఆ చెట్టు వెనక్కి వెళ్ళాడు. తుపాకి పైకి లేపి గాలిలో కి పేల్చాడు. తుపాకి చప్పుడు లోపలికి వినిపిస్తుందో లేదో తెలియదు. కాని కాపలా ఉన్నవాళ్ళకు తప్పకుండ వినిపించి తీరుతుంది. అతని ఊహ నిజమైంది. తలుపు దగ్గర ఉన్న కాపలా వ్యక్తులు ఆ చప్పుడు విన్నారు.

ఇద్దరు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తుపాకులు సరిచేసుకుని వేగంగా బైక్ వైపు వచ్చారు. వాళ్ళు బైక్ దగ్గరకు వచ్చేవరకు కాచుకున్నాడు ప్రతాప్. తరువాత తుపాకితో వాళ్ళకు ఎదురుపడ్డాడు. తలుచుకుంటే వాళ్ళను అక్కడికి అక్కడే చంపవచ్చు. కాని అది అవసరం లేదు. అతను అడ్డా మీద రెయిట్ చెయ్యటానికి రాలేదు. క్లూకోసం వచ్చాడు. అందుకే శాంతగా వెళ్ళాలని అనుకుంటున్నాడు.

“ఇద్దరు తుపాకులు కిందపడేసి చేతులు ఎత్తండి. లేకపోతే కాల్చటానికి వెనుకాడను”అన్నాడు ప్రతాప్.

అతని గొంతు కరుకుగా పలికింది. పైగా ప్రతాప్ పూర్తిగా యూనిఫారమ్ లో ఉన్నాడు. దాంతో ఇద్దరు భయపడ్డారు. అతను అన్నంతపని చేస్తాడని భయం వేసింది. తుపాకులు కింద పడేసి చేతులు పైకి ఎత్తారు.

బైక్ లోంచి తాడు తీశాడు ప్రతాప్. ఇద్దరి కాళ్ళు చేతులు కట్టి చెట్టు వెనుక పడుకోబెట్టాడు.

తరువాత తుపాకితో ఇంటికేసి వెళ్ళాడు.






చుట్టు పక్కల ఎవరు కనిపించలేదు. ఏమైనట్టు. బయట చాల బైకులు ఉన్నాయి. తలుపు దగ్గరకు వెళ్ళి చెవులు రిక్కించాడు. లోపల నుంచి చిన్న చప్పుడు కూడా రాలేదు. నిశబ్దంగా నిస్తేజంగా ఉంది. తలుపులు తోసి తుపాకి గురిపెట్టాడు. అది ఒక మోస్తరు గది. అంత చిన్నది కాదు. పెద్దది కాదు. గదంతా చిందరవందరగా ఉంది. వస్తువులన్ని నేలమీద పడున్నాయి. మూలగా రెండు చెక్కబీరువాలు ఉన్నాయి. వాటి తలుపులు బార్లా తెరిచిఉన్నాయి. లోపల వస్తువులు చిందరవందరగా ఉన్నాయి. ఎవరో గదంతా వెతికినట్టు కనిపిస్తోంది. దేనికోసం వెతికారో తెలియదు.

ఒక చెక్కబీరువా దగ్గర ఒక వ్యక్తి పడున్నాడు. అతని గుండెల్లో రక్తం కనిపించింది. కాని బాగా ఎండిపోయిఉంది. అంటే ఆ మనిషి చంపబడి చాల సేపు అయిఉండాలి. ఒక చోట ఏదో కాల్చినట్టు నల్లని బూడిద కనిపించింది. అక్కడ అక్కడ చిన్న కాగితం ముక్కలు కనిపించాయి. బహుశా ఏవో కాగితాలను కాల్చి ఉండాలి. ఏమై ఉంటుంది.

అప్రయత్నంగా ప్రతాప్ మెదుడులో ఫ్లాష్ వెలిగింది.

ఇది ఖచ్చితంగా హంతకుడి పనే. అందులో సందేహం లేదు.

అతనే హత్యచేసి కాగితాలను కాల్చాడు. తన గురించి తెలియకుండ జాగ్రర్తపడ్డాడు. తను ఇక్కడికి వస్తున్న విషయం ఎవరికి తెలియదు. ఎవరికి చెప్పలేదు కూడా. అయిన హంతకుడికి తెలిసిపోయింది. తనకు సంబందించిన ఆదారాలను సాక్ష్యాలను నాశనం చేశాడు.

హంతకుడు చాల తెలివైనవాడు. తన ప్రతి అడుగును గమనిస్తున్నాడు. తన కంటే పది అడుగులు ముందు ఉంటున్నాడు. ఒక్కసారిగా ప్రతాప్ లో నీరసం ఆవహించింది. అక్కడే ఉన్న పాతకుర్చిలో కూర్చున్నాడు. కోపం ఉక్రోషం కలిసి కట్టుగా అతన్ని కుదిపేశాయి.

రవి కారుదిగి బయట నిలబడ్డాడు. చెకింగ్ చాల మెల్లగా జరుగుతోంది. దేనికి జరుగుతుందో అర్ధంకాలేదు. పక్కన ఒక యువకుడు బైక్ మీద కనిపించాడు.

“దేనికి ఈ చెకింగ్. మీకు ఏమైన తెలుసా”అని అడిగాడు రవి.

“రాకా అనే నేరస్థుడి కోసం చూస్తున్నారు”అన్నాడు ఆ యువకుడు.

“అతను ఏం నేరం చేశాడు.”?

“పెళ్ళి కాని అమ్మాయిలను కిడ్నాప్ చేస్తాడు. తరువాత వాళ్ళను రేప్ చేసి విడిచిపెడ్తాడు. ఇప్పటివరకు నలుగురు అమ్మాయిలను కిడ్నాప్ చేశాడు. మీరు రోజు టీవి చూడటం లేదా”అడిగాడు ఆ యువకుడు.

“లేదు. టీవి చూసే అలవాటు లేదు”అని తిరిగి కారులో కూర్చున్నాడు రవి.

ఒక్కోక్కోకారు మెల్లగా ముందుకు కదులుతున్నాయి. పావుగంట తరువాత రవి వంతువచ్చింది.

ముందు అతని ఐడింటి చెక్ చేశారు. తరువాత డ్రైవింగ్ లైసెన్స్ చూశారు. చివరగా కారు డిక్కి తెరిచిచూశారు. వెనుక సీటులో సృహ తప్పి ఉన్న ప్రభను కూడా చూశారు.

“ఎవరు ఆమె. ఆమెకు ఏమైంది”అడిగాడు పోలీస్ ఆఫీసర్.

“ఒంట్లో బాగాలేదు. హాస్పటల్ కు తీసుకువెళుతున్నాను. ఆమె నా భార్య”అన్నాడు.

“సరే వెళ్ళండి”అని సిగ్నల్ ఇచ్చాడు. బ్రతుకుజీవుడా అనుకుంటు కారు స్టార్ట్ చేశాడు రవి.కారు ఫారమ్ హౌజ్ ముందు ఆగింది. కేర్ టేకర్ గేటు తెరిచాడు. కారు తిన్నగా లోపలికి వెళ్ళింది. కారిడార్ లో ఆగింది. రవి కారుదిగి వెనుక తలుపులు తెరిచాడు. ప్రభను భుజం మీద ఎత్తుకుని లోపలికి వెళ్ళాడు. ఆమెను జాగ్రర్తగా బెడ్ రూంలో మంచం మీద పడుకోపెట్టాడు. ఇంకా ఆమెకు సృహరాలేదు.

కేర్ టేకర్ ను పిలిచి ఏదో చెప్పాడు. వాడు అలాగే అని తలూపాడు. తరువాత రవి బయటకు వచ్చాడు.

(సశేషం )





# అంతరిక్షంలోకి వెళ్లనున్న తొలి తెలుగు వ్యక్తి.



తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంతోమంది వ్యక్తులు ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్నవారు ఉన్నారు. మన దేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో కూడా ఫేమస్ అయివారు ఉన్నారు. అయితే ఇప్పుడు మన తెలుగు వ్యక్తి.. అంతరిక్షంలోకి వెళ్లి మరో చరిత్ర లిఖించనున్నారు. ఇప్పటివరకు తెలుగువారు ఎవరూ స్పేస్‌లో అడుగుపెట్టకపోగా.. తొలిసారి గోపిచంద్ తోటకూర వెళ్లి రికార్డు సృష్టించనున్నారు. ఈ విషయాన్ని బ్లూ ఆరిజిన్ అనే అంతరిక్ష సంస్థ వెల్లడించింది. బ్లూ ఆరిజిన్ సంస్థ చేపట్టిన న్యూ షెపర్డ్ ప్రాజెక్టులో భాగంగా గోపిచంద్ తోటకూర టూరిస్ట్‌గా వెళ్లనున్నారు. అయితే అమెరికాలో ఉంటున్న గోపిచంద్‌కు.. భారత పాస్‌పోర్టు ఉండటం గమనార్హం.

అమెజాన్ ఫౌండర్, బిలియనీర్ జెఫ్ బెజోస్‌కు చెందిన బ్లూ ఆరిజిన్ అనే స్పేస్ కంపెనీ.. ఇప్పటికే న్యూ షెపర్డ్ మిషన్ పేరిట స్పేస్ యాత్రలకు శ్రీకారం చుట్టింది. 2021లో జెఫ్ బెజోస్ సహా ముగ్గురు పర్యాటకులు అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు. ఇక తర్వాత బ్లూ ఆరిజిన్ చేపట్టనున్న ఎన్ఎస్-25 మిషన్‌కు గోపీచంద్ తోటకూర సహా మొత్తం ఆరుగురు వ్యక్తులను సెలెక్ట్ చేశారు. వెంచర్ క్యాపిలిస్ట్ మాసన్ ఏంజెల్, ఫ్రాన్స్ బిజినెస్‌మెన్ సిల్వైన్ చిరోన్, అమెరికా టెక్ బిజినెస్‌మెన్ కెన్నెత్ ఎల్ హెస్, సాహసయాత్రికుడు కరోల్ షాలర్, అమెరికా వైమానికదళ మాజీ కెప్టెన్ ఎడ్ డ్వైట్.. ఈ స్పేస్ యాత్రకు వెళ్లనున్నారు. 1961లో అంతరిక్షయానానికి ఎంపికైన తొలి నల్లజాతి వ్యోమగామిగా ఎడ్ డ్వైట్ చరిత్రలో నిలిచారు. అయితే పలు కారణాల వల్ల ఆయన రోదసీలోకి వెళ్లే అవకాశం మాత్రం రాలేదు.

## చూడాల్సిన సినిమా



## ఆణిముత్యాలు

# " ఆడు జీవితం "






ఈదర శ్రీవిద్య

పృథ్వీరాజ్ సుకుమారన్ హీరోగా నటించిన సినిమా 'ది గోట్ లైఫ్ – ఆడు జీవితం'. బతుకు దెరువు కోసం సౌదీ వెళ్లిన మలయాళీ నజీబ్ ఎన్ని కష్టాలు పడ్డాడు? అక్కడి నుంచి ఇండియాకు మళ్లీ ఎలా వచ్చాడు? అనేది సినిమా. వాస్తవంగా జరిగిన కథ ఇది. బెన్యామిన్ రాసిన 'ఆడు జీవితం' (గోట్ డేస్) నవల ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదలైంది. మూడు గంటల నిడివి కలిగిన ఈ చిత్రం 'హృదయాలను ద్రవింపజేసే బతుకు పోరాటం', 'వలస కార్మికుల జీవన్మరణ పోరాటాన్ని చూపించిన సినీ దృశ్యరూపం'. ఆడుజీవితం సినిమాలో, నజీబ్‌ను అతని యజమాని ఎడారిలో

వదిలేస్తాడు. ఒంటరిగా, ప్రపంచానికి దూరంగా, నడి ఎడారిలో జంతువులతో కలిసి జీవితం గడుపుతాడు.

సమీపంలో ఎక్కడా రోడ్డు కూడా కనిపించదు, ఫోన్ ఉండదు. ఎవరికైనా లెటర్ రాయడానికి పేపర్, పెన్ను కూడా ఉండవు. స్నేహితులు లేరు. జంతువుల కోసం ఏర్పాటు చేసిన తొట్టిలోని నీటినే తాగుతాడు.2008లో రికార్డు స్థాయిలో అమ్ముడుపోయిన ఆడుజీవితం (గొర్రె జీవితం) అనే మలయాళ పుస్తకం ఆధారంగా ఈ సినిమా తీశారు. ఇందులో సౌదీ అరేబియాలో కిడ్నాప్‌కి గురై, బానిసలా ఎడారిలో గొర్రెల కాపరిగా పనిచేసిన భారత వలస కార్మికుడు నజీబ్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించారు.



1990లలో కిడ్నాప్‌కి గురై, రెండేళ్ల దుర్భర జీవితం తర్వాత ఎలాగో తప్పించుకుని బయటపడిన వలస కార్మికుడు నజీబ్ నిజజీవితం ఆధారంగా ఈ కథ రూపొందింది. ఈ పుస్తకం 250వ ఎడిషన్ ఈ ఏడాది విడుదలైంది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతూ పాఠకులను కట్టిపడేసే ఈ పుస్తకం కేరళ సాంస్కృతిక జీవనానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది గల్ఫ్ దేశాల్లో వలస బతుకుల కఠిన వాస్తవాలపై చర్చను రాజేసింది. ఈ సినిమాలో నజీబ్ క్రమంగా మలయాళంలో మాట్లాడడం మర్చిపోతాడు. జంతువుల తరహాలో శబ్దాలు మాత్రమే చేస్తాడు. అప్పుడప్పుడు ఇంటి దగ్గరి నుంచి తెచ్చుకున్న మామిడికాయ పచ్చడి రుచిచూస్తుంటాడు

విదేశాలకు వలస వెళ్లిన 21 లక్షల మంది కేరళ వాసుల్లో, దాదాపు 90 శాతం మంది గల్ఫ్ దేశాల్లోనే ఉంటున్నారు. గత ఐదు దశాబ్దాలుగా కేరళ నుంచి అరేబియా ద్వీపకల్పంలోని బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలకు ఈ వలసలు కొనసాగుతున్నాయి. పేదకుటుంబాలకు చెందిన చాలా మంది కార్మికులు ఆయా దేశాల్లో కఫాలా వ్యవస్థ(గల్ఫ్ దేశాల్లో కాంట్రాక్ట్ లేబర్ వ్యవస్థ)లో ఎన్నోకష్టాలు పడ్డారు. వారు ఎక్కడ ఉండాలి, ఎక్కడికి వెళ్లాలనేవి



కూడా యజమాని కనుసన్నల్లోనే జరుగుతాయి. ఇందులో వారు దుర్వినియోగానికి(ఒక పని అనిచెప్పి మరో పనికి వాడుకోవడం), దోపిడీకి గురయ్యే అవకాశం ఉంది. అక్కడ కష్టపడి సంపాదించిన డబ్బును కార్మికులు తమ స్వస్థలాలకు పంపడం ద్వారా కేరళ ఆర్థిక వ్యవస్థ బలపడింది. భారత్‌లో అత్యంత తక్కువ పేదరికం ఉన్న రాష్ట్రం కేరళగా ప్రభుత్వ గణాంకాలు సూచిస్తున్నాయి.గల్ఫ్ దేశాల్లో అణచివేత, శ్రమ దోపిడీ గురించి ఈ పుస్తకంలో వివరంగా రాశారు. ఈ కథలో ప్రత్యేకత ఏంటంటే, జంతువుల మధ్య ఉండడం వల్ల నెమ్మదిగా తాను మనిషిననే విషయం మర్చిపోయి, జంతువుల్లో ఒకడిగా మారడం.

నజీబ్ (పృథ్వీరాజ్ సుకుమారన్) ఐదో తరగతి వరకు చదువుకున్నాడు. నదిలో నీళ్లలో మునిగి ఇసుక తీయడం అతని పని. భార్య సైను (అమలా పాల్) గర్భవతి. పుట్టబోయే బిడ్డకు మంచి భవిష్యత్, సొంత ఇల్లు, మెరుగైన జీవితం కోసం ఉన్న ఇంటిని తాకట్టు పెట్టి... 30 వేలు ఖర్చు చేసి సౌదీ వెళతాడు. నజీబ్, అతనితో పాటు వచ్చిన హకీమ్ (కెఆర్ గోకుల్)ను తీసుకువెళ్లిన కఫీల్ (తాలిబ్) గొర్రెలు, మేకలు, ఒంటెలు కాసే పని దగ్గర పెడతాడు. అక్కడ నజీబ్ ఎన్ని కష్టాలు పడ్డాడు? తప్పించుకోవడానికి ప్రయత్నిస్తే కఫీల్ ఏం చేశాడు? ఆఫ్రికన్ ఇబ్రహం ఖాదిరి (జిమ్మీ జీన్ లూయిస్) సహాయంతో నజీబ్, హకీమ్ పని వదిలేసి వచ్చిన తర్వాత ఎడారిలో ఏం జరిగింది? ఇసుక తుఫాను, ఎడారి సర్పాలు, ఆకలి బాధలు తట్టుకుని ప్రాణాలతో ముగ్గురూ బయట పడ్డారా? లేదా? అనేది సినిమాలో చూడాలి. వాస్తవిక పరిస్థితులను వెండితెరపై ఆవిష్కరించడంలో మలయాళ చిత్రసీమది ప్రత్యేక శైలి. నిదానంగా సాగినా ప్రతిదీ డిటెయిల్డ్‌గా చెబుతారు. 'ఆడు జీవితం' ఆ జాబితాలో చిత్రమే. నజీబ్ ఎదుర్కొన్న పరిస్థితుల్ని కళ్లకు కట్టినట్టు చూపించారు దర్శకుడు బ్లెస్సీ. దాంతో కథనం మరీ నెమ్మదించింది. ఒక దశలో ఆ కష్టాలకు ఫుల్ స్టాప్ ఎప్పుడు పడుతుంది? త్వరగా ముగిస్తే బావుంటుంది? అని ప్రేక్షకులు ఎదురు చూసేలా ఉంటుంది.

జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక జీవన శైలికి అలవాటు పడతారు. అటువంటి లైఫ్ స్టైల్ ఒక్కసారిగా దూరమై, పూర్తిగా భిన్నమైన పరిస్థితుల్లో జీవించాల్సి వస్తే... ఆ వ్యక్తి పరిస్థితి ఎలా ఉంటుందనేది బ్లెస్సీ చూపించిన తీరు బావుంది. నీళ్లలో పని చేసి వెళ్లిన వ్యక్తికి ఒక్కసారిగా నీరు దూరమైన తరుణంలో, కనీస అవసరాలు తీర్చుకోవడానికి నీరు దొరకని పరిస్థితుల్లో అతని మానసిక స్థితిని చక్కగా చూపించారు. బ్లెస్సీ దర్శకత్వంలో మెరుపులు ఉన్నాయి. సినిమాలో కంటతడి పెట్టించే దృశ్యాలు ఉన్నాయి. అయితే... ముందుగా చెప్పినట్టు ఎంత సేపటికీ కథ ముందుకు కదలని ఫీలింగ్ ప్రేక్షకుడిలో కలుగుతుంది.

ఎడారి జీవితం, కేరళలో జీవితం... రెండిటినీ కంపేర్ చేస్తూ ఫస్టాఫ్ బాగా సాగింది. సెకండాఫ్ విషయానికి వచ్చేసరికి... ఎడారి నుంచి నజీబ్, ఖాదిరి, హకీమ్ బయట పడతారా? లేదా? అనే పాయింట్ చుట్టూ తిరిగింది. దాంతో లెంగ్త్ ఎక్కువైన ఫీల్ వస్తుంది. అయితే... పృథ్వీరాజ్ సుకుమారన్ నటన చాలా వరకు సినిమాను నిలబెట్టింది. ప్రేక్షకుల్ని కట్టి పడేస్తుంది. మధ్యలో ఇసుక తుఫాను, ఎడారిలో సర్పాలు వచ్చే సన్నివేశాలు షాక్ ఇస్తాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం, సునీల్ కెఎస్ ఛాయాగ్రహణం సినిమాకు మేజర్ ప్లస్ పాయింట్స్! పాటల కంటే నేపథ్య సంగీతంలో రెహమాన్ మార్క్ ఎక్కువ కనిపిస్తుంది.

★★★



# వీధి నాటకాలు

## క్రాస్ రోడ్ కబుర్లు

**జి .అనుదీప్**

పట్టణాల కన్నా , పల్లెటూళ్ళలో నాటకాలకు బాగా గిరాకి ఉండేది ఆరోజుల్లో .ఇప్పటికి అక్కడక్క అడపా దడపా పల్లెటూళ్ళలో నాటకాలు ఆడుతూనే ఉన్నాయి .కొంతమంది నటులు, కవులు, తమ పిల్లల , తండ్రుల జ్ఞాపకార్థం నాటక పరిషత్తులను నడుపుతూ వీటికి ప్రాణం పోస్తున్నారు
కొంతమంది పల్లెతురౌఇ యువకులు ఒక అడుగు ముందుకేసి తామే పాత్రధారులుగా విధుల్లో నాటకాలు ఆడటం మొదలు పెట్టారు .అల పుట్టిందే వీధి నాటకం పల్లెల్లోని కొంత మంది ఔత్సాహికులు కలిసి ఒక గురువును తీసుకొని వచ్చి అతని ద్వారా నాటకాన్ని నేర్చుకునేవారు. సుమారు ఒక నెల పాటు నేర్చుకునే వారు. దీన్ని ఒద్దిక (రెహార్సల్) అనేవారు. ముఖానికి రంగులు లేకుండా, వేషం కట్టకుండా పాటలను, పద్యాలను బట్టీ పట్టేవారు. ఇది సాధారణంగా ఆవూరి గుడిలోనో, భజన మందిరంలోనో జరిగేది.






దానిని చూడడానికి కూడా ఆవూరి ప్రజలు వచ్చేవారు. పూర్తిగా నేర్చుకున్న తర్వాత అసలు నాటకాన్ని మొఖానికి రంగులు వేసుకొని, వేషాలు కట్టి ఒక వేదికమీద ఆడేవారు. దాన్ని చూడడానికి చుట్టు ప్రక్కల పల్లెల నుండి ఎక్కువగా జనం వచ్చేవారు. వారి వేషధారణకు కావలసిన ఆభరణాలు, ఆయుధాలు, బట్టలు, తెరలు వంటి వస్తువులను అద్దెకిచ్చే కొన్ని అంగళ్ళు చిన్న పట్టణాలలో ఉండేవి.రాను రాను పల్లెవాసులు ముఖాలకు రంగులేసుకునే కాలం పోయింది. ఆ నాటకాలలో పద్యాలు పాడడానికే ఎక్కువ ప్రాముక్యత వుండేది. ఒక పద్యానికి సుమారు పది నిముషాలు సమయం రాగం తీసేవారు. దాన్ని ప్రజలు కూడా మెచ్చుకునేవారు. ఇలాంటి నాటకాలు రాత్రులలో సుమారు పది గంటలకు మొదలై తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో ముగిసేయి. అంత సేపూ ప్రజలు ఓపిగ్గా కూర్చుని చూసేవారు.వీధి నాటకం అనునది బహిరంగ ప్రదేశాలలో ప్రేక్షకుల నుండి ప్రత్యేక చెల్లింపు లేకుండా కళాకారులు చేసే రంగస్థల ప్రదర్శన. ఈ ప్రదర్శనా ప్రాంతాలు షాపింగ్ కేంద్రాలు, కారుపార్కులు, వినోద కేంద్రాలు, కళాశాల లేదా విశ్వవిద్యాలయ క్యాంపస్ లు, వీధిలో బహిరంగ ప్రదేశాలు ఏవైనా కావచ్చు. ఈ ప్రదర్శనకారులు ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో ముఖ్యంగా పెద్ద సంఖ్యలో ఉన్న జనసమూహం గల ప్రాంతాలలో ప్రదర్శనలిస్తుంటారు. వారి సంభాషణ చాల మొరటుగాను, అపహాస్యంగాను, వ్యక్తిగత నిందారోపణలు చేసుకున్నట్లు వుంటుంది. భాష కూడ అదే తీరులో వుంటుండి. పల్లెల్లో నిజంగా ఏదైన కొట్లాట జరిగితే ఆసందర్భంలో జరిగే మాటల లాంటివె... ఆ భాషనే సమయా సందర్భంగా వాడుతారు. సందర్భాను సారంగా మధ్య మధ్యలో ఒక మోస్తరు భూతు మాటలు కూడ పేలేవి. దానికి ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో ఈలలతో స్వాగతించేవారు. యుద్ధ సమయంలో ఎవరు ఎక్కువగా గంతులేస్తే వారు అంత బాగా నటించినట్లు లెక్క. ఆలా ఆవేశంతో రాత్రంతా గంతులేసి వళ్ళు హూనం చేసుకునేవారు నటులు. ఆవిధంగా ఆనాటి వీధి నాటకాలు సాగేవి...... పల్లెవాసులు కూడ బాగా ఆదరించేవారు.

పల్లె ప్రజలే నాటకాలను నేర్చి ఆడే కాలం పోయి..... వృత్తి రీత్యా నాటకాలాడే వారిని పిలిపించి పల్లెల్లో నాటకాలాడించే కాలం వచ్చింది. వారిని పిలిపించి నాటకాలాడించే వారు. వారి వద్ద వేష వస్త్రాలు, ఆయుదాలు, ఆభరణాలు, తెరలు, కిరీటాలు వంటివే కాక హార్మోనియం, తబలా వంటి వాయిద్య పరికరాలు కూడ వుండేవి. వీరు వృత్తి రీత్యా నాటకాలాడే వారు కనుక పాత్రకు తగిన దేహదారుడ్యం, హావ బావాలు బాగా వుండేవి. పైగా పద్యాలు, పాటలు రాగయుక్తంగా పాడేవారు. వేష ధారణ కూడ చాల బాగా వుండేది. వారు వృత్తిరీత్యా నాటకాలు వేసే వారు గనుక ప్రజలు మెచ్చక పోతే.... వారిని మరెవరు పిలువరు. కనుక జాగ్రత్తగా నటించేవారు. అలా మంచి పేరున్న బృందాలకు ఒక పల్లెలో నాటకం పూర్తవగానే మరొక పల్లె వారు తమ పల్లెలోకూడ నాటకం ఆడమని ఒప్పందం కుదుర్చు కునేవారు. కానీ వీరు కూడ సందర్భాను సారంగా పిచ్చి గంతు లేయడం, బూతుమాటలు విసరడం, వ్యంగ్య సంభాషణ వంటివి పూర్తిగా పోలేదు. పాత వాసనలు అలా ఇంకా కొనసాగేవి. ప్రేక్షకులు వాటిని స్వాగస్తున్నారు.

19వ శతాబ్దపు చివరిలో మరియు 20వ శతాబ్దపు ప్రారంభంలో బ్రిటీష్ వలసరాజ్యాల కాలంలో భారతదేశంలో సామాజిక మరియు రాజకీయ నిరసనకు వీధి నాటకాలే ప్రధాన సాధనం, జాతీయవాద ఉద్యమం యొక్క ఆవిర్భావం కారణంగా. ఉదారవాద ఆలోచనలను వ్యాప్తి చేయడానికి మరియు సామ్రాజ్యవాదం యొక్క ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు తెలియజేయడానికి, ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ 1943లో భారతదేశంలో మొట్టమొదటి వీధి ఎనాటకాన్ని నిర్వహించింది.

భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా, బెంగాల్ కరువు అటువంటి నాటకీయ చర్యకు



దారితీసింది. ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) వ్యవస్థాపకులలో ఒకరైన బిజోన్ భట్టాచార్య రాజకీయ సందేశంతో మొదటి వీధి నాటకాన్ని రచించారు. బెంగాలీ రైతుల దయనీయ స్థితిని వర్ణించే "నబన్న" నాటకం 1944లో ప్రదర్శించబడింది. బెంగాలీ భూస్వాములు తమ లొంగదీసుకున్న రైతులను ఉల్లంఘిస్తున్నారనే ఖచ్చితమైన చిత్రాన్ని ఇది ప్రదర్శిస్తుంది.

వర్గ, కుల, మతాల వారీగా తీవ్రంగా విభజించబడిన సమాజం తిండి, కరువు, కవిత్వం, మత హింస మరియు భూస్వామ్య మరియు వలస దోపిడీ వంటి ప్రజలకు నేరుగా సంబంధించిన అంశాలను కథలు మరియు ప్రసంగాలు చేసే వీధి నాటకాల వల్ల ప్రభావితమైంది.



1970వ దశకంలో వీధి నాటకం పునరుజ్జీవం పొందింది, ఇది త్వరగా దేశమంతటా విస్తరించింది. 1973లో, సఫ్దర్ హష్మీ జనం అని కూడా పిలువబడే జన నాట్య మంచ్‌ను స్థాపించారు, ఇది భారతీయ వీధి నాటక ఉద్యమానికి నాయకత్వం వహించింది. అతను ఈ కళ ద్వారా సమాజంలో ఉన్న సమస్యలను చురుకుగా విమర్శించాడు. ఈ నాటకాలలో మొదటిది, మెషిన్ (1978), ఒక క్లాసిక్; ఔరత్ (1979) మరియు హల్లాబోల్ (1988) కళాత్మకత మరియు ఘర్షణలను మిళితం చేసే ప్రముఖ రాజకీయ రంగస్థలానికి ఇతర ఉదాహరణలు. 1989లో ఒక ప్రదర్శనలో హష్మీ హత్యకు గురైనప్పుడు, వీధి థియేటర్‌లో అపారమైన మార్పు వచ్చింది. భారతదేశంలో, వీధి థియేటర్ యొక్క ప్రారంభ రోజులలో అతను చేసిన సేవలను గౌరవించటానికి మరియు అతనికి నివాళులర్పించడానికి అతని పుట్టినరోజు ఏప్రిల్ 12, ప్రస్తుతం నేషనల్ స్ట్రీట్ థియేటర్ డేగా జరుపుకుంటారు.

కూచిపూడి భాగవతుల వీధి నాటక ప్రదర్శనలతో ఆంధ్ర దేశం అంతటా విజయ యాత్ర సాగిస్తున్న రోజుల్లో అంత వుత్తమం గానూ నాటకాలు ప్రదర్శించి సెహబాష్ అనిపించు కున్న వ్యక్తి తమ్మారపు వెంకటస్వామి స్వగ్రామం ఒంగోలు తాలూకాలోని తమ్మవరం.అతను దేవదాసి కులానికి చెందిన వ్యక్తి. బాల్యంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన వెంటనే, ఆగ్రామం లోని కుందుర్తి వారి వద్ద సంస్కృతం నేర్చుకుని తరువాత పగటి వేషాలను అద్భుతంగా ప్రదర్శించి ఆ తరువాత కట్టు దిట్టమైన వీధి నాటక సమాజాన్ని నడిపిన దిట్ట.

వెంకటస్వామి జట్టులో చేరిన వారందరూ కళావంతుల కులానికి చెందిన వ్యక్తులే. ఆయన జట్టులో పురుషులు పురుష పాత్రలు, స్త్రీ పాత్రలు స్త్రీలు ధరిస్తూ వుండేవారు. అందరదీ అమ్మనబ్రోలు గ్రామమే. అందులో పెద్ద హనుమయ్య నాయిక పాత్రలను చెల్లయ్య, చిన్న హనుమయ్య, మాణిక్యం ఇతర పాఅత్రలు ధరించేవారు. అలివేలమ్మ నాయిక పాత్రలు నిర్వహిస్తూ వుండేది. మంగ తాయమ్మ మాత్రం పురుష పాత్రలు ధరించేది. ఈ జట్టు ధేనువుకొండ



వెంకయ్య రచించిన ఉత్తర గోగ్రహణ నాటకాన్ని అమ్మనబ్రోలు వాస్తవ్యులు నాగినేని వెంకటప్పయ్య వ్రాసిన హరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శిస్తూ వుండేది. అవిగాక శశిరేఖా పరిణయం, ఉషాపరిణయం, నలచరిత్ర, భామా కలాపం, గొల్ల కలాపం మొదలైన ప్రదర్శనాలను కూడ కొనసాగిస్తూ వుండే వారు. జట్టు జట్టంతకూ చక్కని విందు. వెంకటస్వామి జట్టు ఒక వూరిలో ప్రదర్శనాలు ప్రారంభిస్తే ఇక రోజుల తరబడి ఆ గ్రామంలోనే వివిధ నాటకాలు ప్రదర్శిస్తూ వుండేవారు. ప్రతి ప్రదర్శనానికి నాలుగు రూపాయలు ఇచ్చేటట్లూ ఇంటికి ఒకరు చొప్పున జట్టులోని వాళ్ళకు భోజనాలు పెట్టేటట్లు ఏర్పాటు జరగగానే ప్రదర్శనం జరుగుతూ వుండేది.ఆ జట్టులో సత్యభామ పాత్రధారిణి అలివేలు చాల అందకత్తె కావటం వల్ల ప్రతివాళ్ళు ఆమెనే భోజనానికి ఆహ్వానిస్తూ వుండేవాళ్ళట. ఆమె అందుకు అంగీకరిస్తే విందు షడ్రసోపేతంగా జరిగేదట. ఈ సంగతి గ్రహించిన వెంకటస్వామి ప్రతి ఇంటివారికీ, సత్యభామే భోజనానికి వస్తుందని చెప్పి వచ్చేవాడట. ఆ విధంగా ఆ జట్టులోని వాళ్ళందరికీ చక్కని విందు అందేదట.



ప్రదర్శనం ప్రారంభం. నాటక ప్రదర్శనం నాడు రంగస్థలానికి ముందు వరుసలో కరణం, మునసబు ఆదిగా అన్ని వర్గాల వారూ కూర్చునేవారట. సాధారణంగా ఈ జట్టు ప్రదర్శనలు భాగవతంతో ఆరంభమయ్యేవి, అందులో ముఖ్య పాత్రలు శ్రీ కృష్ణుడు, సత్యభామ, గొల్లభామ, సుంకరి కొండడు. ఈ పాత్రలు తెర వెడలే ముందు రంగ స్థలానికి రెండు ప్రక్కలా వెండి దివిటీల్ని పాత్రధారుల ముఖాలకు దగ్గరగా వుంచి వాటిపై గుప్పెడు గుగ్గిలం చల్లేవారు. ఆ వెలుగులో ఠీవిగా విఘ్నవీగుతూ పాత్రలు రంగ స్థలంలో ప్రవేశించేవి. ఆనాటి రంగస్థలానికి యవనిక, అడ్డంగా పట్టే వెడల్పయిన గుడ్డ మాత్రమే వేషధారణలో ఉపయోగించే ఆభరణాలన్నీ తేలిక కొయ్యతో కాకి బంగారం అంటింపులతో తయారయ్యేవి. పండితులకు పాత్రధారుల సవాలు.

ఆ కాలంలో వీధి నాటకాల్లో సత్యభామ తన జడను తెర వెలుపల వేయడం, సభలో కూర్చున్న పండితులు భాగవతం విషయమై ప్రశ్నిస్తే జవాబు చెప్పగలనని సత్య భామ పాత్రధారిణి సూచించటం ఒక సంప్రదాయంగా వుండేది. ఈ సూచనకు పండితులు ఆగ్రహించి భాగవతం పద్యాలకూ కృష్ణ కర్ణామృతంలోని శ్లోకాలకూ భావార్థాలు చెప్పమని అడిగేవారు. అలివేలమ్మ వాటిని క్షుణ్ణంగా వల్లించేది. పండితులు అంతటితో తృప్తి చెందక ఆమెకు భరత శాస్త్రం, అలంకార శాస్త్రం గురించి ప్రశ్నలు అందించేవారు. వాటికి ఆమె తృప్తిగా జవాబు చెప్పగానె కొందరు పండితులు ఆమెను ప్రశంచించే వారు. మరి కొంతమంది తృప్తి పడకుండా ఆమెపై మంత్ర తంత్రాలు ప్రయోగించేవారు. అందు చేత ప్రతి నాటకం జట్టులోను ఒక మంత్ర శాస్త్ర వేత్త వుండి ఇటువంటి మంత్ర ప్రయోగాల్ని విఫలీకృతం చేసేవారు. నాటక ప్రదర్శనానంతరం అందరూ ఆ వేషాలతోనే గ్రామం లోని ప్రతి గడపకూ వెళ్ళి చీరలూ, ధోవతులు దండుకునేవారు. ప్రదర్శనం చూసి ముగ్ధులైన గ్రామస్థులు ఎంతో ఆదరంతో వాళ్ళకు బహుమతులు ఇచ్చేవారు. ఈ విధంగా వెంకటస్వామి వీధి నాటకాల ప్రదర్శనలతో అరవై సంవత్సరాలు కళాసేవ చేసి ఎనభైవ ఏట తమ్మవరంలో మరణించాడు.



కూచిపూడి భాగవతులు వీథి నాటకాలను ఉధృతంగా ప్రదర్శిస్తున్న రోజులలో ఆయా కులాల వారు కూడా వీథి నాటకాలను ప్రదర్శిస్తూ వుండేవారు. అలా యానాదులు, గొల్లలు, చెంచులు నాటకాలను ప్రదర్శిస్తూ వుండేవారు. అలాగే మాలవారు కూడ వీథి నాటకాలను ప్రదర్శించేవారు. బయట వూరి నుండి వచ్చి, ఊరి వెలుపల పందిరి వేసి నాటకాలను ప్రృదర్శించేవారు. అగ్రజాతులు తప్ప ఇతర కులాల వారందరూ ఆ నాటకాలను తిలకించేవారు. ముఖ్యంగా వారు రామాయణానికి సంబంధించిన నాటకాలను ఆడేవారు. రాముడు, సీత లక్ష్మణుడు, హనుమంతుడు, మొదలైన పాత్రలు ధరించి నాటకాలాడేవారు. ఆయా పాత్రలు ధరించే పాత్రలు మాత్రం అంత అందంగా వుండేవి కావు. మాసి పోయిన దుస్తులతో లక్క చేసిన రంగుల ఆభరణాలను ధరించే వారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకుని కీర్తనలు పాడుతూ పాటకు తగిన విధంగ నృత్యం చేస్తూ రంగస్థలం కలియ తిరిగే వారు. వారి నృత్యానికి అనుగుణంగా తప్పెట్లు తాళాలతో హంగు చేసేవారు. హార్మోనియం హంగుగా వుండేది. వారు పాడే పాటకు తలా తోక వుండేది కాదు. రామాయణ కథను కీర్తనలుగా పద్యాలుగా వారి వారి ఇష్ట ప్రకారం చేసి పాడేవారు. అయా ఘట్టాలలో కేకలు వేసి ప్రేక్షకులను ఉత్తేజ పర్చేవారు. ఈ నాటకాలను ప్రదర్శించే మాల వారు బ్రాహ్మణులను ఆశ్రయించే వారు కారు. పాత్రలన్నిటినీ పురుషులే ధరించేవారు. సీతారామ లక్ష్మణుల అరణ్యవాసము, లక్ష్మణ మూర్ఛ, సీతమ్మ శోకము ప్రదర్శించేవారు. సీతమ్మ శోకం ప్రదర్శించేటప్పుడు ప్రేక్షకుల కళ్ళ వెంట నీరు పెట్టుకునేవారు. ఒకనాటి ప్రదర్శనానికి ప్రదర్శకులందరికీ ఇంటికొకరి చొప్పున భోజనం పెట్టి వడ్లు, దుస్తుల్ని ఇచ్చేవారు. ఆ రోజుల్లో వారు గ్యాసు లైట్ల భరించలేక, ఆముదపు దివిటీల వెలుగుతురులో ఈ నాటకాలను ఆడేవారు. దివిటీలకు గాను ఆముదాన్ని నాటకాన్ని ఆడించే వారే ఇచ్చేవారు. ఆ రోజుల్లో పేదవారికి ఈ ప్రదర్శనాలు కన్నుల పండువుగా వుండేవి. తెల్ల వారేవరకూ ప్రదర్శించి తెల్లవారి ఇళ్ళకు వెళ్ళి వ్యాచించేవారు.

యానాదుల భాగవతాలు.

ఆంధ్ర దేశంలో కూచిపూడి వీథి భాగవతాలు రాష్ట్ర వ్యాప్తకంగా ప్రచారం పొందాయి. అయితే ఆయా ప్రాంతాలలో తూర్పు భాగవతమనీ, చిందు భాగవతమనీ, గొల్ల భాగవతమనీ, మాల భాగవతమనీ, ఇలా ప్రాంతీయంగా ప్రాచుర్యం పొందిన కళా రూపమే యానాదుల భాగవతం. కేవలం యానాదులు భాగవత్గాలకే పరిమితం కాక వివిధ కళారూపాలను కూడ ప్రదర్శిస్తారు. ఈతరం వారికి తెలియక పోవచ్చును గానీ, నా చిన్నతనంలో, ఏవిటిరా ఆ యానాది కళలూ, యానాది గందులూ, యానాది చిందులూ, అనే మాటలు వింటూ వుండే వాడిని. అని అంటారు తెలుగు వారి జానపద కళారూపాలు గ్రంథ రచయిత శ్రీ మిక్కిలి నేని రాధా కృష్ణ మూర్తి. దీనిని బట్టి యానాదుల కళలు కొన్ని వున్నాయనీ, మనం అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ యానాదులు ఆంధ్ర దేశ మంతటా వున్నారని మనం చెప్పలేము. యానాదులు ఎక్కువగా, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో ఎక్కువగా వున్నారు. వీరి అసలు వృత్తి ఒకప్పుడు బందిపోటు దొంగల బారినుండి గ్రామాలను కాపాడే కాపలాకాయడం. రాత్రిళ్ళు ఊరంతా వీథుల్లో తిరగటం పొలాల వద్ద పంటలను కాపాడటం. ఒకనాడు కూచిపూడి భాగవతుల ప్రభావం, అనేక జాతులమీదా, కూలాల మీదా పడినట్లే ఒక నాటక సమాజాన్ని చూసి, అనేక సమాజాలు ఉద్భవించినట్లే యానాదుల మీద కూడా ఆ ప్రభావం పడింది.

యానాది భాగవతులు.

యానాదుల్లో ఉత్సాహవంతులైన యువకులు ఒక ప్రక్క వూరి కాపలా చూసు కుంటూ భాగవతాలు నేర్చుకుని, జట్టులు జట్టులుగా, ఏభై సంవత్సరాల క్రితం సర్కారు జిల్లాలలో ప్రదర్శనాలు ఇస్తూ వుండేవారు. యానాది భాగవతుల్లో కుటుంబమంతా భాగవతాల్లో పాత్రలు ధరించేవారు. ఆనాడు ముఖ్యంగా కూచి పూడి భాగవతుల్లో పురుషులే స్త్రీ పాత్రలు ధరించేవారు. యానాది భాగవతాల్లో ముఖ్యంగా స్త్రీ పాత్రలను స్త్రీలే ధరించడం వల్ల ప్రేక్షకుల్ని అధికంగా ఆకర్షించేవారు.



దాదాపు జట్టులోని వారందరూ పాత్రలు ధరించినా, ఏదో ఒక వాయిద్యాన్ని కూడా వాయించ గలిగేవారు. ముఖ్యంగా వీరి నాటకాల్లో ప్రతి పాటకూ నృత్యం చేసేవారు. ఆ నృత్యం సున్నితంగా కాక కొంచెం మొరటుగా వుండేది. చిందులు మాత్రం ఉద్ధృతంగా త్రొక్కేవారు. అందుకే యానాది చిందులనే పేరు వచ్చిందేమో. పూట భోజనం, పది రూపాయలు. ఒక రాత్రి ప్రదర్శనానికి, రాత్రి పూట అందరికీ భోజనాలు పెట్టి పది రూపాయలిస్తే చాలు. ప్రదర్శనం తెల్లవార్లూ జరిగిపోతుంది. వీరి ప్రదర్శనాలు అంత శాస్త్రయుక్తంగా లేక పోయినా ముఖ్యంగా యవ్వనంలో వున్న స్త్రీ పాత్రల అభినయమూ, సంగీతమూ ప్రేక్షకుల్ని మాత్రం అమితంగా ఆకర్షించాయి. వీరు ప్రదర్శించే భాగవతాలు, ఉషాపరిణయం, కృష్ణలీలలు, సావిత్రి, శశిరేఖా పరిణయం మొదలైనవి ప్రచారం పొందాయి. వీరి వాయిద్యాలు – మద్దెల – తాళాలు ... శ్రుతి పక్కమైన హార్మోనియం, వీర్ని ముఖానికి రంగులు, అర్ధళం, గంగ సింధూరం, కాటుక, దుస్తులు, పూసల కోట్లు మొదలైనవి. ప్రదర్శన కాలం, ప్రారంభించింది మొదలు తెల్లవార్లూ ప్రదర్శించేవారు. ఈ మధ్య వీరి భాగవత ప్రదర్శనాల ప్రభావం చాల తగ్గి పోయింది.

యానాదుల వేషాలు.

* ముఖ్యంగా ఈ నాటికి కూడ ఆంధ్ర దేశంలో పట్టణాలలోనూ, పల్లెలలోనూ దశరా పండుగ దినాలలోనూ, చిత్ర విచిత్రమైన వేషాలను చూస్తూనే వున్నాం.



* అలాగే ల్యానాదులు కూడ పండుగకు చిత్ర విచిత్రమైన వేషాలు ధరించి చిందులు వేస్తూ వుంటారు. ఇది ఒక ప్రదర్శనంగా వుండదు. ఇంటింటికి తిరుగుతూ వ్యాచిస్తూ వుంటారు.

* ముఖానికి రంగులు పూసుకుని రాగాలను తీస్తూ, చిందులు తొక్కుతారు. కొంత మంది గుర్రపు తలను ధరించిన డమ్మీ గుఱ్ఱాలలో దూరి వెనక్కూ ముందుకూ,తాళం ప్రకారం గుఱ్ఱపు నృత్యం చేస్తారు.

* ముఖ్యంగా యానాది వేషాలలో చెంచులక్ష్మి, నారసింహుల పాత్రలూ, శ్రీకృష్ణుడూ, దుర్యోధనుడూ, భీముడూ, శివుడూ, రాముడూ మొదలైన పాత్రలు ధరిస్తారు.

* వీరి పాత్రలకు కిరీటాలుగా అట్ట కిరీటాలను, కాగితపు పిండితో తయారు చేసిన గదల్నీ ధర్పించి, ఆ యా పాత్రల ప్రగల్భాలతో ఒక పాత్ర మీదకు మరొక పాత్రధారి లంఘిస్తూ వుండేవారు. వారు ధరించే దుస్తులు పాత్రకు ఔచిత్యం ఏమీ వుండదు. ముఖం చూస్తే కృష్ణుడైనా ప్యాంట్లు తొడిగి బూట్లు వేసే కృష్ణుణ్ణి యానాది వేషాల్లోనే చూడలుగుతాము. రాముడు పాత్ర ధారి కోటు తొడుగుతాడు. ఇలాంటి అస్తవ్యస్త వేషధారణతో హాస్యాన్ని గుప్పించి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించేవారు. అందువల్లే యానాది వేషాలు వేయకు. యానాది చిందులు తొక్కకు అనే మాటలు పుట్టాయేమో తెలియదు. కాలం మారిన కొద్దీ ఆయా జాతుల కులాలకు సంబంధించిన సాంప్రదాయ కళా రూపాలన్నీ క్రమేపీ నశించి పోతున్నాయి. అయితే ఆ నశించి పోయే కళారూపం యొక్క వేషభాషల్నీ సంగీత నృత్యభాణీలనూ, వైనాలనూ రక్షించటం ఎంతైనా అవసరం.



# పరుగులు తీసే నీ వయసునకు ..!



యలమర్తి అనూరాధ

"అమ్మా! ఏం చేస్తున్నావ్ ?" ధృతి ప్రశ్నకు
"ఏంటో చెప్పు?" అంది మధురిమ.
" సి.ఆర్ వాళ్ళ పెళ్లిలో దిగిన ఫోటోలు చూపించనా?"
"రా !చూద్దాం !"అంది ఆసక్తిగా.
రకరకాల ఫోజుల్లో భలే దిగారు స్నేహితులందరూ.

అక్కడ పెళ్ళిలో తామెంత గొడవ చేసామో ఆ ఫోటోలు చూపిస్తూ వివరంగా చెబుతోంది ధృతి.

అంతా విన్న మధురిమ చివరగా "మీరంతా బాగానే ఉన్నారు. కానీ ఫోటోల్లో బాంధవ్ ముఖంలో ఆనందమే కనిపించడం లేదు. ఎందుకు?" అని అడగటంతో ఆలోచనలో పడింది ధృతి.

నిజమే తామ పెళ్లి హడావుడిలో పడి అసలు గమనించనే లేదు.
"అవునమ్మా! ఎందుకు అలా ఉన్నాడు?"





## జరిగిన కథ

ధృతి ఇంజనీరింగ్ కాలేజిలో చేరుతుంది.కాలేజిలో తన మొదటి రోజు అనుభవాలాను తన తల్లి, అన్నలతో పంచుకుంటుంది ధృతి. కాలేజిలో ధృతి కి ప్రవాహ పరిచయం అవుతుంది.పక్కింటి ప్రభాకర్ కూతురు సరసు కనిపించకుండా పోతుంది. సరసు ఒక ఆటో డ్రైవర్ తొ వెళ్లిందని తెలిసి ప్రభాకర్ దంపతులు బాధపడతారు . తిరిగి వచ్చిన సరసును ఆమె బావ బర్గవ్ కిచ్చి పెల్లిచేస్తారు . ధృతి కి సామ్రాట్ , కృపాల్ , బాంధవ్ స్నేహితులవుతారు . వారి ఆరుగురి స్నేహం మరింత బలపడుతుంది . పని మనిషి గంగ లంకేబిందలు కోసం ఒ స్వామిజిని ఆశ్రయిస్తుంది . ప్రవాహ , అనన్య పబ్బుకు వెళతారు . ఆ అలవాటు మనుకోమని సలహా ఇస్తుంది ధృతి.ధృతి చిన్నాన్న కూతురు హర్షిత ప్రేమ వివాహం చేసుకుంటుంది .కాని కట్నంకోసం వేధించటం తో ఇంటికి తిరిగి వచ్చేస్తుంది . ధృతి కృపాల్ కి మరింత దగ్గరవుతుంది .కాలేజిలో అందరు కలసి బొంబాయి టూర్ కి వెళ్లి వస్తారు . ధృతికి సంబంధాలు చూడటం ప్రారంభించారు ధర్మతేజ. **ఇక చదవండి**

"ఒకసారి ఫోన్ చేసి కనుక్కో. అతని కళ్ళలో నాకు అంతులేని బాధ కనిపిస్తోంది"

"సరేనమ్మా! ఇప్పుడే చేసి కనుక్కుంటాను "అని వెంటనే బాంధవ్ కి ఫోన్ చేసింది.

"హలో!" అన్నాడు.

ఆ మాటలో ఎంతో దిగులు కనిపిస్తోంది.

"బాంధవ్! ఎలాగున్నావ్?"

"బాగానే ఉన్నాను"

"అవునా?అనన్య సంగతులు ఏమిటి? మొన్న పెళ్లిలో మనకు ఆ విషయాలు మాట్లాడుకునే అవకాశం రాలేదు"

"ఇప్పుడు తనకు నేను అక్కర్లేదు ధృతీ"

"అదేంటి?"

" నా స్నేహితుడు అజీజ్ తో ప్రేమలో పడిందట"

"అందుకేనా ఆ మధ్య సరిగ్గా మాట్లాడటం లేదన్నావ్?"

"వాడంత నమ్మకద్రోహం చేస్తాడని అసలు నేను ఊహించలేదు.మన వాళ్లు అంటే కూడా నేను ఒప్పుకోలేదు. అదే నిజమైంది. అయినా మన బంగారం మంచిదైతేగా అవతలి వాళ్ళని ఆడిపోసుకోవటానికి. చిన్నప్పటినుంచి ప్రాణంగా మెసిలిన వాళ్ళం. జీవితాంతం ఒకరినొకరుగా బతుకుదాం అనుకున్న వాళ్ళం. అలాంటిది నేను కొన్నాళ్లు దూరం అవ్వగానే అలా వాడితో ప్రేమ వ్యవహారం నడిపేస్తుందా? వాడికైనా బుద్ధి ఉండాలిగా. అరే స్నేహితుడు ప్రేమించిన పిల్ల. తనకు చెల్లి లాంటిది అనుకోవద్దా.. ఏమిటో దేవుడు నా తలరాతను ఇలా మార్చేసాడు.నా ప్రేమ అంతా వ్యర్థమైపోయింది "అతని గొంతు గాద్గతం అయిపోయింది. జీర స్పష్టంగా వినిపిస్తోంది.

పెద్ద పెద్ద మాటలు అన్నీ అతని నోట్లోంచి వస్తుంటే ధృతి నిశ్చేష్టురాలయింది.

అనూహ్య ఇలా చేస్తుందని తనసలు అనుకోలేదు. ఏమని బాంధవ్ ని ఓదార్చగలదు?అజీజ్ వాళ్ల మతం వేరు. వీళ్ళ మతం వేరు.అయినా ఇన్నాళ్ళూ ప్రేమించిన బాంధవ్ నే వదిలేసిన అనన్య అతనితో మాత్రం ఉంటుందా అన్న సందేహం వచ్చింది. అసలు అతను పెళ్లి దాకా నిలబడతాడా అని కూడా అనిపించింది.

"బాంధవ్! తన బుద్ధి పెళ్ళికి ముందే తెలియడం మంచిదయింది. పెద్ద ఊబిలోంచి






బయటపడ్డావు. అదే పెళ్లయ్యాక ఇలాగ చేస్తే అప్పుడు నీ జీవితమే నాశనం అయిపోయేది"
"తనని నేను నిస్వార్థంగా స్వచ్ఛంగా ప్రేమించాను. తనని మర్చిపోవాలనే ఊహే నేను భరించలేకపోతున్నాను తెలుసా?" అన్నాడు.
"కాలమే నిన్ను మారుస్తుంది. ముందు అనన్య గురించి ఆలోచించటం మానేసెయ్"
"అది నా వల్ల కాదు"
"చేసుకోవాలి బాంధవ్. పోనీ తను ఇప్పుడు అతన్ని వదిలేసి నీ దగ్గరికి వస్తే నువ్వు ఇదివరకులా తనను ప్రేమించగలవా చెప్పు?"
కాసేపు మౌనం తర్వాత ఏమో అన్నాడు.
"ఏమో ఏమిటి పిచ్చోడిలా"
రెట్టించింది ధృతి.
"తన జీవితం అన్యాయమైనా నేను భరించలేను"
పిచ్చి ప్రేమికుడు అనుకుంది మనసులో ధృతి.
"అంత దూరం ఆలోచించకు బాంధవ్. నీ మనసును సంభాళించుకో. కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలి. పిచ్చిపిచ్చి ఆలోచనలు ఏమీ చేయనని నాకు మాట ఇవ్వు"
" పిరికివాడిని.అంత ధైర్యం నాకెక్కడిది? లేకపోతే ఎప్పుడో ఆ పని చేసే వాడిని "
"ప్రాణాలు అన్నీ నీ మీదే పెట్టుకుని బ్రతుకుతున్న అమ్మానాన్న గురించి ఆలోచించవా?"
" ఏమో! నాకు ఎవరూ లేరు. నేను ఒంటరి వాడిని అనిపిస్తుంది. నేను ఎవ్వరికీ అక్కర్లేని వాడిని కూడా .ఈ జీవితం ఎందుకు? చదవాలని కూడా అనిపించడం లేదు"
" అనన్య ప్రేమలో నిజాయితీ లేదు . అలాంటి ప్రేమ దూరమైనందుకు సంతోషించాలి బాంధవ్"
"ఏదో చిన్నతనంతో వాడి వైపు ఆకర్షితురాలై ఉంటుంది"
అంటున్న బాంధవ్ ని తలుచుకుంటుంటే ధృతీ హృదయం ద్రవించిపోయింది. ఎంత అమాయకుడు అనుకుంది మనసులో.
నమ్మిన వాళ్లనేగా మోసం చేసేది అని నానమ్మ ఎప్పుడూ చెప్పే మాటలు గుర్తు వచ్చి విరక్తిగా నవ్వుకుంది.
"బాంధవ్! చదువు మీద దృష్టి పెట్టు. అనన్య ఆలోచనలకు కాస్త దూరమయ్యే మార్గం అదే"
"పుస్తకం తెరిస్తే చాలు వాళ్ళిద్దరే కనిపించి నాకు పిచ్చి ఎక్కించేస్తున్నారు"

అతన్ని ఎలా ఓదార్చాలో అర్థం కావడం లేదు ధృతికి.
"ఎంతసేపు మాట్లాడుకున్నా ఏం లాభం? అనన్య నాకు మళ్ళీ దక్కే అవకాశం లేదుగా"

అతని మాటల్లో ఎంతో నిర్లిప్తత.
"సరే! ఉంటా" అనే ఫోన్ పెట్టేశాడు.

అతని దుఃఖం తనకు తెలిసిపోతుందని అలా చేశాడని అర్థమైంది ధృతికి. మనసంతా భారంగా తయారైంది.

ఆలస్యం చేయకుండా స్నేహ బృందం అందరికీ ఈ విషయాన్ని చేరవేసింది ధృతి అప్పటికప్పుడే.

అక్కడి నుంచి బాంధవ్ ప్రేమ విషయంలో తెప్పరిల్లేదాకా అండగా నిలబడాలని అంతా కలిసి అనుకున్నారు. ఒక్కొక్కరూ ఒక్కో వారం తీసుకున్నారు. అలా రోజుకొకరు ఏదో సమయంలో అతనితో మాట్లాడి బాంధవ్ ని మళ్ళీ మామూలు వ్యక్తిగా మార్చటానికి తమ వంతు ప్రయత్నం ప్రారంభించారు.బాధలో ఉన్నప్పుడే కదా ఆదుకోవాలి.తమ స్నేహితుడికి అనుకోని కష్టం వచ్చింది. ఆ కష్టం కూడా తను ప్రాణంలా ప్రేమించే ప్రాణ స్నేహితురాలు నుంచీ. మానవ మాత్రుడు సహించటం అంటే మాటలు కాదు. ఎదుటివారిని చంపేయాలన్నంత కోపం వస్తుంది. కానీ ఏమీ చేయలేదు.అవతలివారు ద్రోహం చేసినా తను ప్రేమించాడుగా. ఆ అమ్మాయిని కూడా తను ప్రాణం కన్నా మిన్నగా చూసుకున్నాడు.

అసలు ఇలా.. ఎలా? అన్న ప్రశ్న బాంధవ్ ని ఎన్నాళ్ళు వేధిస్తుందో అనే బెంగ బాంధవ్ కంటే ధృతికి ఎక్కువైపోయింది.అంతే. తనకు తెలిసిన వాళ్లకు ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా విలవిల్లాడిపోయే మనస్తత్వం ధృతీది. వాళ్ళు అందులోంచి బయటికి వచ్చేదాకా ఊరుకోదు. చుట్టుపక్కల వారిని ఊరికే ఉండనివ్వదు. మాటసాయమో, చేయగలిగినంత ధనసాయమో చేసి తీరాల్సిందే.

ఇలాంటి పరిస్థితుల్లో ధృతి ఉంటే ముందు తెలిసేది మధురిమకే. కాబట్టి ధృతి ఎక్కడ కష్టపడుతుందో అని అన్ని విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ధృతిని చూసుకోవటమే పనిగా పెట్టుకుంటుంది. ఇది



దైనందిన కార్యక్రమం అంటే నవ్వుకోవాల్సిన పనిలేదు. మరి ధృతి తత్వమే అంత. అందరూ నా వాళ్ళే అనుకునే మనస్తత్వం .అలా అనుకున్నప్పుడు ఆనందమూ చుట్టుముడుతుంది. బాధ అల్లుకోక తప్పదు.

రెండింటిని ఆస్వాదించటంలోనే సంతోషాన్ని వెతుక్కుంటుంది ధృతి.

★ ★ ★

ఆరోజు ధృతి బ్లైండ్ పీపుల్ ఉన్న సంస్థకి వెళ్లాలనుకుంది.ముందే అక్కడ ఎంతమంది ఉంటారు ఏమిటి అన్నీ కనుక్కొని తనకు వచ్చిన జీతంలో ఓ రెండు వేల రూపాయల్లో ఏదో ఒకటి కొనుక్కొని పట్టుకెళ్ళి వారితో ఓ రెండు గంటలు గడిపి వస్తుంది.

వాళ్లు పేరుకే కళ్ళు లేని వారు.కానీ బ్రెయిలీ లిపిలో చక్కగా చదువుకుంటున్నారు.పనులు చేసుకుంటున్నారు. సంపాదిస్తున్నారు కూడా. కాకపోతే అనాధలుగా ఉన్నవారు ఎక్కువగా అక్కడ చేరుతారు. కాబట్టి వాళ్ళకి బంధాలు అనుబంధాలు మీద ఆరాటం ఎక్కువగా ఉంటుంది.ఆ ప్రేమను అందించే వాళ్లను వాళ్ళు ఎక్కువగా ఇష్టపడతారు.

ధృతిని అయితే కొందరు అక్కలా మరికొందరు చెల్లిలా ఇంకొంతమంది కూతుర్లా పిలుచుకుంటూ తను పంచే ప్రేమను ఎంతో సంతోషంగా అందుకుంటున్నారు. వాళ్లతో పాటు ఆ ఆనందాన్ని తాను పొందగలుగుతున్నాననే ఆత్మసంతృప్తి ధృతికి ఎక్కువగా ఉంటుంది. వాళ్ళకి ఆ ప్రేమ పంచుతుంటే వాళ్ళు చూపించే ఆదరణ, ప్రేమ ,మాటలు వెలకట్టలేనివి అనిపిస్తుంది. మన రోజువారి యాంత్రిక జీవనంలో కాస్తంత సమయం వాళ్ళకి ఖర్చు చేయాలని ముందే అనుకుంది.ఉద్యోగంలో చేరిన దగ్గర్నుంచి ప్రతినెలా ఎక్కడికో ఒకచోటకు వెళుతుంది. వృద్ధాశ్రమాలు,మానసిక వికలాంగుల ఉన్న దగ్గరకు.. ఇలా చాలా చాలా ఉంటాయి. వాటి సంగతులన్నీ ముందే తెలుసుకుంటుంది. వారితో సాన్నిహిత్యాన్ని పెంచుకుంటుంది .అప్పుడప్పుడు ఫోన్ చేసి వాళ్లతో మాట్లాడుతుంది.ఓపిగ్గా వాళ్ళు చెప్పే విషయాలన్నీ విని సమాధానాలు చెప్తుంది.వాళ్లతో ఆడుతుంది. పాడుతుంది.

తన స్నేహితుల్లో ఎవరికైనా కుదిరితే నలుగురూ కలిసి వెళ్తారు.లేదంటే తను ఒక్కటే వెళ్ళిపోతుంది. ఇదంతా అమ్మ మధురిమ దగ్గర నుంచే నేర్చుకున్నదని అందరికీ తెలుసు. ఆ విషయంలో ధృతి ఏం చేసినా ఆ గౌరవం వాళ్ల అమ్మకు కూడా దక్కుతుంది. అది తనకు ఎంతో సంతోషం ఇస్తుందని ధృతి ధ్రువీకరణ మరింత పసందుగా ఉంటుంది.

★ ★ ★

ధృవ పని చేసే కంపెనీకి ఓ అరవై ఏళ్ల వృద్ధుడు తనని కలవాలని రావడంతో చేస్తున్న పనిని ఆపి బయటకు వచ్చాడు. అతన్ని చూస్తుంటే ఇదివరకు పరిచయం ఉన్న వ్యక్తిలా అనిపించడం లేదు.

మీరు.. అన్నాడు అతనికి నమస్కరిస్తూ.

“మా మేనల్లుడు ఇక్కడ పని చేస్తున్నానని చెప్పాడు బాబు. తీరా వస్తే అతను వాళ్ళ ఊరు వెళ్ళాడట. రేపు నాకు ఈ ఊళ్లో పని ఉంది .ఇక్కడ చూస్తే నాకు ఎవరూ తెలిసినవారు లేరు. వాడు మాటల్లో ఎక్కువగా మీ పేరు విని ఉండటంతో ఇక మిమ్మల్ని కలవాలని చెప్పాను”

“అవునా.. అయ్యో! అలా జరిగిందా? ఇంతకీ మీ మేనల్లుడు పేరు..”

“ కృష్ణ”

“ అరే ఇక్కడ చాలామంది కృష్ణలు ఉంటారు. ఇంటిపేరు చెప్పండి”

“ వరుసకు మేనల్లుడు అండీ. దూరం సంబంధం .బాగా మాట్లాడుకుంటాం .కృష్ణా! కృష్ణా! అంటాం. ఇంటి పేరు గురించి ఎప్పుడూ కనుక్కోలేదు .మాకు బంధం కన్నా మా మధ్య అనుబంధమే ఎక్కువ”

“పోనీ ఫోన్ నెంబరు”

“ అదీ లేదు బాబు. నాకు సెల్ లేదు. పక్కనున్న పల్లెటూరు నుంచి వచ్చాను. ఏం చేయాలో తోచనట్లుగా దిగులుగా ఉంది ఆయనకు”

“ సరే !పోనీలెండి. మా ఇంటికి వద్దురు గానీ .మీ పని అయ్యాకే






వెళ్లండి"
" మరి మీ ఇంట్లో వాళ్ళు ఏమంటారో?"
" పర్వాలేదండి. అమ్మా నాన్న కూడా మిమ్మల్ని బాగా చూసుకుంటారు"
" తెలియని వాడిని తీసుకువెళ్తే ఏమీ అనరా బాబు"
"మీరు పెద్దవారు. మీ వాలకం చూస్తుంటేనే తెలుస్తోంది ఏ హోటల్ లోనో ఉండలేరని. ఓ అరగంట ఇక్కడే కూర్చోండి .నేను వచ్చి మా ఇంటికి తీసుకువెళ్తాను" అని చెప్పి లోపలికి వెళ్ళాడు.

చేతిలో ఉన్న గుడ్డ సంచిని భద్రంగా వళ్లో పెట్టుకుంటున్న ఆయన్ని లోపలికి వెళ్తూ గమనించాడు ధ్రువ. అప్పుడే అతన్ని ఇంటికి తీసుకెళ్లాలని నిశ్చయించుకున్నాడు.

అమ్మా,నాన్న తోటి వారికి సహాయం చేయటంలో ముందుంటారు. అదే ధీమాతో ఇంటికి తీసుకువెళ్తానని భరోసా ఇచ్చాడు.
"పదండి" అని తన కారులో ఇంటికి తీసుకెళ్లాడు. ఇంట్లో మూడో బెడ్ రూమ్ ని అతిధికి ఇచ్చే గదిని ఆయనకి ఇచ్చారు.
"మొహమాట పడకండి మీ ఇంట్లో ఉన్నట్లే ఉండండి. మీ వాళ్ళింట్లో ఉన్నట్టే ఉండండి .రేపు మీరు వెళ్లాల్సిన చోటికి మా అబ్బాయి తీసుకువెళ్తాడు. మీ మేనల్లుడే ఉంటే ఇలా మా ఇంటికి వచ్చేవారు కాదుగా" అంది దేవకి ఆప్యాయంగా.
"చెప్పాను కదండీ.మా అమ్మ ఇలా అని అన్నాడు" ధ్రువ.
బయటినుంచి అప్పుడే వచ్చిన తండ్రి రవితేజ కి కూడా విషయం చెప్పాడు.
"మీ అబ్బాయి ఇంట్లో ఉన్నాను అనుకోండి.మా అబ్బా యే మీ మేనల్లుడు అనుకుంటే మీకు సమస్య ఉండదు" అనటంతో ఆ పెద్దాయన కాస్త ఊపిరి పీల్చుకున్నాడు.

ఈ అబ్బాయి బాగానే ఉన్నాడు. వాళ్ళ ఇంట్లో వాళ్ళు ఎలా ఉంటారు అన్న సమస్య వాళ్ళిద్దర్నీ చూడగానే,వాళ్ళిద్దరి మాటలు వినగానే తీరిపోయింది.

ఆ రాత్రి వాళ్ళంతా కలిసే భోజనం చేశారు. కబుర్లు చెప్పుకున్నారు.ఆ కబుర్ల లో అబ్బాయికి పెళ్లి అవ్వలేదా అని అడిగారు ఆయన.
"సంబంధం చూశామండి. అమ్మాయి పేరు ధృతి.ఆమే మా కోడలు.అవతలి వాళ్ళు ఒప్పుకునేదాకా మేము చెప్పుకోలేము కదా. అందుకే వాళ్ళ అంగీకారం కోసం ఎదురు చూస్తున్నాం. మాకంటే మా అబ్బాయి ఎదురు చూపు ఎక్కువగా ఉంది" అంది నవ్వుతూ దేవకి.
"అవునా! ఒప్పుకుంటారు లేండి. మీరూ మంచి వాళ్ళలాగే ఉన్నారు.ఈ కాలంలో ఎవరిని నమ్మలేము కదండీ.అందరూ నటించే వాళ్లే.అందుకే కొన్నాళ్ళు సమయం అడిగారు"అన్నాడు రవితేజ.

" ఓహో!తెలివైన వారే అన్నీ తెలుసుకున్నాకే సంబంధం చేసుకుంటారన్నమాట. ఆడపిల్లవాళ్ళకి ఆ మాత్రం జాగ్రత్త ఉండాలి లేండి. ఏదో సంబంధం కుదిర్చేసాం. అత్తగారింటికి పంపేశాం అనే రోజులు పోయాయి"
"అవునండీ.పాతికేండ్లు అపురూపంగా పెంచిన అమ్మాయిని అవతలి వాళ్ళు ఎటువంటి వారో తెలుసుకోకుండా ఇచ్చేస్తే ఎన్ని ఇబ్బందులో" అన్నాడు ధ్రువ.

కాసేపటి తర్వాత నిద్ర వస్తోంది అని ఆయన వెళ్ళటానికి లేచాడు.
"రేపు మీరు ఎక్కడికి వెళ్లాలన్నారు?"
"ప్రగతి నగర్"
"సరే!నేను తీసుకువెళ్తాలేండి. అన్నట్లు ఎన్ని గంటలకు?"
"తొమ్మిది గంటలకు"

ఇంతలో దేవకి ఒక జగ్గు నిండా మంచినీళ్ళు,గ్లాసు తెచ్చి ఇచ్చింది ధ్రువకి ఆయన ఉన్న గదిలో పెట్టమని.
"అలాగే" అని పెట్టి వచ్చాడు ధ్రువ.

ఆయన గదిలోకి వెళ్ళాక కూడా చాలా సేపు నిద్రపోలేదు.

వాళ్ళ ముగ్గురి కబుర్లు వినిపిస్తుంటే చక్కగా వినసాగాడు. అవి చక్కటి జోలపాటలా ఉండటంతో తనకు తెలియకుండానే నిద్రలోకి జారుకున్నాడు.

★ ★ ★

మర్నాడు టిఫిన్ చేసాక బయలుదేరారు ధ్రువ, ఆయన.

సంచి తీసుకొని రావటం చూసి "పని అయ్యాక వచ్చి భోజనం చేసి సాయంత్రంగా మీ ఊరు వెళుదురు గాని"అన్నాడు ధ్రువ.
"లేదు బాబూ. అటు నుంచీ అటు వెళ్లిపోతాను.ఇప్పటికే మిమ్మల్ని చాలా ఇబ్బంది పెట్టాను. మీరంతా



మీ బంధువుల్లా చూసుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. మీ రుణం ఎలా తీర్చుకోవాలో?"
"భలేవారే. ఒక పూట ఆశ్రయమిచ్చి భోజనం పెడితే రుణపడిపోతారా ఏమిటి బాబాయ్ గారూ. మీ అమ్మాయి ఇంట్లో ఉన్నామనుకోండి" అని వీడ్కోలు ఇచ్చింది దేవకి.
వాళ్ళిద్దరూ వెళ్లిపోయారు.

ఆయన చెప్పిన కంపెనీ ముందు దింపేసి జాగ్రత్తండీ ,ఏమైనా అవసరమైతే ఎవరితోనన్నా ఫోను చేయించండి అని తన విజిటింగ్ కార్డు ఇచ్చాడు.
"పర్లేదు బాబు "
"వద్దు ఉంచుకోండి ,పని అవ్వకపోతే మళ్ళీ మీరు నా దగ్గరకి రావటానికి ముఖమాట పడతారు.అందుకే ఇస్తున్నాను. మీరు వచ్చినపుడే అతను ఊరుకి వెళ్ళటం.ఆ గార్డుకే మీరు తెలియటం ,మీరు మా ఇంటికి రావటం,ఆ భగవంతుడు ఎవరిని ఎలా కలుపుతాడో ఆయనకే తెలియాలి.మిమ్మల్ని చూస్తుంటే మా ఇంట్లో మనిషిగానే అనిపించారు. అందుకే చెబుతున్నా పని అవ్వకపోతే తప్పక ఫోను చెయ్యండి. నేను వచ్చి తీసుకువెళతాను".
"సంతోషం బాబు మీకు శ్రమ ఇచ్చాను "
"లేదు మీరలా అనుకోకండి,అదే మీ మేనల్లుడే ఉంటే నేను పిలిచినా నా దగ్గరకి రారుగా.మీరు నా పేరు గుర్తు పెట్టుకోవటం ఏమిటో అంతా వింతగానే ఉంది ఇప్పటికీ..సరే ఉంటానండీ".
"అలాగే బాబు !"అని ఆయన లోపలికి వెళ్ళిపోయారు.
ఆ తరువాత ఆ విషయం అప్పుడప్పుడు తలుచుకునేవారు . ఆ కృష్ణ అన్న అతను ఊరినుంచి వచ్చాక కలుస్తాడేమోనని ,అలాంటిదేమి జరగలేదు. ఆఫీసులో చాలామంది కృష్ణలు ఉన్నారు.ఉద్యోగులు ఎక్కువమందే ఉంటారు,అందులో ఈ కృష్ణ ఎవరో?
తనకు తెలిసిన వాడయితే తనకూ తెలిసి ఉండలిగా.
ఏమిటో ఈ గందరగోళం,ఏమీ అర్థం కావటంలేదు.పోనీలే,ఒక నిరాశ్రయుడికి ఒకరోజు ఆశ్రయం ఇచ్చాం,అది చాలు అనుకున్నారు ఆ కుటుంబం.
ఆ తర్వాత అతను గుర్తువస్తే ఆ రోజు ఆయన పని అయ్యిందో లేదో "చెప్పమని ఉంటే బాగుండేది అనుకున్నారు.పని కాకపోతే ఫోను చెయ్యమన్నానని చేయించి ఉండరు. సెల్ లేదన్నారు కదా అని నేను అలా చెప్పలేదమ్మా"అన్నాడు ధృవ.
ఈ కాలంలో సెల్ లేనివాడిని ఇతన్నే చూసాం కదండీ"అంది భర్తవైపు చూస్తూ.
"అవును.ఈ కలికాలంలో ఉండవలసినవాడు కాదాయన" అంతా నవ్వుకున్నారామాటకి.

★ ★ ★

మూడు నెలలు గడిచాయి.ఇంకా ధృతి వాళ్ళ దగ్గరనుంచి ఏ కబురు లేదని 'స్నేహప్రియ' ని అడిగారు దేవకి,రవితేజ.
"వాళ్ళు చెప్పేదాకా ఆగుదాం" అంది ప్రియ.
"మా వాడి ఆరాటం చూడలేకపోతున్నాం ,వాళ్ళా శుభవార్త చెప్పాక ఎన్నాళ్ళు ఆగమన్నా ఆగుదామని ,నీ స్నేహితురాలే కదా,ఒకసారి చెప్ప వచ్చు గా ఇలా అని"
"ధృవ బయోడేటా అడిగారు వాళ్ళు.ఇచ్చాను.ధృతి అంటే వాళ్ళకు ప్రాణం.నా స్నేహితురాలు మధురిమ కయితే అల్లుడిని ఇంటికే తెచ్చేసుకోవాలన్న కోరిక.అసలు ఈపాటికి ఆ విషయం మిమ్మల్ని అడిగే ఉంటారనుకున్నా!"
"అవునా!ఊర్లోనేగా ,కొన్నాళ్ళు ఇక్కడ ,కొన్నాళ్ళు అక్కడ ఉంటారు. సంబంధం కలిసాక అరమరికలు ఏముంటాయ్ చెప్పు"
"ఇటూ అటూ కావాల్సిన వాళ్ళే. ఎవరినీ నొప్పించలేదు.అందుకే మౌనాన్ని ఆశ్రయించింది.
"సరేలే !నువ్వు మాత్రం ఏం చేస్తావ్? మా వాడికి ఎన్నాళ్ళు ఈ ఎదురు చూపులు రాసిపెట్టి ఉందో,అన్నాళ్ళు తప్పవుగా"అంది కాస్త నిరాశగా దేవకి.
ఇంతలో స్నేహప్రియ సెల్ రింగయింది.
"మధురిమా" అంది ఆశ్చర్యంగా.
"హలో !" అంది
"స్నేహా!వాళ్ళకి మా వైపునుంచి అభ్యంతరం లేదని చెప్పు.మంచి ముహూర్తం చూసి నిశ్చయ తాంబూలాలు పెట్టుకుందామని చెప్పామని మా మాటగా చెప్పు.మా



పిల్లలు నిన్ననే పచ్చ జెండా ఊపారు. బాగా రాత్రయ్యిందని అప్పుడు నీకు ఫోను చెయ్యలేదు.సరే !చెబుతావుగా"
"అనుకోకుండా వాళ్ళు మా ఇంటికి వచ్చారు.వాళ్ళటు వెళ్ళారు. నువ్వు ఫోన్ చేశావు.ఇప్పుడే చెబుతాను ఈ శుభవార్త.అభినందనలే మధూ " అని ఫోను పెట్టేసింది.

రవితేజ వెంటనే కొడుకుకు ఫోను చేసి ఆ విషయం చెప్పాడు. బయటకు వెళ్ళి స్వీట్ బాక్స్ తెచ్చి ఇచ్చాడు స్నేహప్రియకు తీపి కబురు చెప్పినందుకు.ఇక వారి ఆనందానికి అవధులు లేవు.

★ ★ ★

"అరె ! బాంధవ్ ఫోను చేసాడే ,చూసుకోలేదు"అంటూ ధృతి చేసింది మళ్ళీ.
"ఆ !ధృతీ !ఎలా ఉన్నావ్ ? "
"మేం బాగున్నాం , ముందు నువ్వెలాగున్నావో చెప్పు "
"నేను అనన్య ఒప్పుకుంటే మళ్ళీ మాట్లాడుదామనుకుంటున్నాను "
"ఎందుకు బాంధవ్ ? ఇంకా తన గురించి తాపత్రయపడతావ్ ?" మందలింపుగా అంది ధృతి.
" పోనీలే ధృతీ ,తప్పులు ఎవరు చెయ్యకుండా ఉంటారు చెప్పు? ముందు నాకూ వాడి మీద చాలా కోపం వచ్చింది.మా ఇద్దరి ప్రేమ విషయం వాడికి తప్ప నేను ఎవరికి చెప్పలేదు. అలాంటివాడు ఇలా చేసాడేమిటా అని. అనన్య కి మరొక్క అవకాశం ఇద్దామనుకుంటున్నాను.ఎంతైనా ఆమె నా చిన్ననాటి స్నేహితురాలు కదా"అతని ప్రతీ మాటలో అనన్య అంటే ఎంత ప్రేమో కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.
"ఏమిటి మాట్లాడవు?" మళ్ళీ రెట్టించాడు.
"ఏమో ! బాంధవ్.తను మేజర్. చిన్నపిల్ల కాదు. ఒకవేళ అలాంటిది వస్తే గిస్తే తన వైపునుంచి రావాలి"
"ఎవరైతే ఏముంది? నా కా పట్టింపులు లేవు, నువు అనన్య తో మాట్లాడు."
"నువ్వే మాట్లాడవచ్చుగా" అంది ధృతి.
"లేదు , నా మాటగా నువు చెప్పు. ఇష్టమైతే అప్పుడు తనే నాకు చేస్తుంది గా " అతని మాటల్లో ఆశ తొంగి చూస్తోంది.
" సరేలే, మాట్లాడుతాను"
"వాళ్ళిద్దరికీ చెడిపోయింది, వాళ్ళింట్లో వాళ్ళని ఎదురించి చేసుకోడట వాడు.అదే విషయం అనన్య కి చెప్పాడంట, పాపం తను ఆ బాధలో ఉంది"
" ఇంకొక్కళ్ళు అయితే మంచి శాస్తి జరిగింది అని ఆనందపడేవారు, బాంధవ్ ది ఎంత మంచి మనసు. తనకు తీరని అన్యాయం చేసినా ఇంకా తన గురించే ఆలోచిస్తున్నాడు. నిజమైన ప్రేమ అంటే ఇదే గదా అనుకుంది మనసులో.
" ఎపుడు మాట్లాడతావు ? "
మళ్ళీ రెట్టించాడు.
"రేపు ఆదివారం గదా ,తను కూడా ఖాళీగా ఉంటుంది.అపుడు మాట్లాడతాను.ఈ లోపు నీ మనసు మారితే చెప్పు.అడగటం మానేస్తాను"
"వద్దు వద్దు ,అలాంటిదేమీ లేదు.తప్పకుండా అడుగు. ఒప్పుకుంటే ఇపుడైనా తనని పెళ్ళి చేసుకుంటాను.ఏదో ప్రలోభ పడింది అని సర్దుకుంటాను."
"నువ్వంతలా చెబుతుంటే నేనెందుకు కాదంటాను. తప్పకుండా అడిగి నీకు ఏ విషయం చెబుతాను" అంది ధృతి.
"థాంక్యు ధృతీ"అన్నాడు సంతోషంగా బాంధవ్ ఫోన్ పెట్టేస్తూ.

ఆలోచనలో పడింది ధృతి.

ఇంకా ఉంది






కథ

# ప్రేమతత్వమే మానవత్వం

ఇంద్రగంటి నరసింహమూర్తి

మెడికల్ కాలేజిలో అడుగు పెట్టిన పల్లవిని చూస్తుంటే బాపు బొమ్మ ప్రాణం పోసుకుని నడచి వస్తున్నట్లు అనిపించింది సీనియర్లకు. ఎంత సొగసో అంత వినయం ఉట్టిపడుతున్న ముగ్ధ మనోహరిని ప్రత్యేకంగా గమనిస్తూ కొత్తగా కాలేజీలో చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు సీనియర్లు.

రోజులు గడుస్తూంటే పల్లవి మంచి మనసు, పరోపకారత్వం పలువురిని ఆకర్షించాయి. స్వయం కృషితో ప్రొఫెసర్ల మెప్పు పొందుతున్న పల్లవి హృదయంలో స్థానం సంపాదించాలని సీనియర్లు ఉవ్విళ్ళూరారు. అయినా ఎవరూ ఆమె నిష్కల్మష హృదయాన్ని తాకలేకపోయారు. మానవత్వం మూర్తీభవించిన వైద్య విద్యార్థినిగా పేరు తెచ్చుకున్న పల్లవి ఎమ్.బి.బి.ఎస్. సునాయాసంగా పూర్తి చేసింది.

"కుటుంబాల సముదాయమే సమాజం – కుటుం సభ్యుల సత్ప్రవర్తనే సమాజానికి శ్రీరామరక్ష. నిజాయితీ పరులయిన తమ బిడ్డలను తీర్చిదిద్దడమే గృహిణి బాధ్యత. మన పిల్లలిద్దరికీ విద్యాబుద్ధులు నేర్పి బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దుదాం" మూడు నెలల పల్లవిని ముద్దు చేస్తూ చెప్పింది తల్లి కృష్ణవేణి. రెండేళ్ళ అవినాష్ తల్లి ప్రక తె 65 బొమ్మలతో ఆడుకుంటున్నాడు.

" నాకు పగలూ రాత్రి తీరిక లేని ఆఫీసు పని, పిల్లల పెంపకం బాధ్యత నీదే" జవాబిచ్చాడు చంద్రశేఖర్, కృష్ణవేణి భర్త.

★★★

భర్తకు మాట ఇచ్చినట్లు....

కృష్ణవేణి పిల్లల పెంపకంపై శ్రద్ధ పెట్టింది. వారి మనోభాలను గమనిస్తూ క్రమశిక్షణ నేర్పింది. " గురువులను గౌరవించాలి. ప్రకృతిని ప్రేమించాలి. మనతో పాటు ఇతర జీవులనూ ప్రేమించాలి. నోరు లేని జీవులను కాపాడాలి" అంటూ తల్లి చేసే బోధనలను పల్లవి, అవినాష్ శ్రద్ధగా వినేవారు.

"ప్రేమతత్వమే మనిషి దృక్పథం కావాలి. ఎవరినీ ద్వేషించకుండా అందరినీ ప్రేమించాలి. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే ఆనందం." అంటూ తల్లి చెప్పే హితోక్తులు పిల్లల మనసులో మానవత్వాన్ని నింపాయి. ప్రతి సంవత్సరం వేసవి శలవులలో పుట్టింటికి, అత్తవారింటికి పిల్లలను తీసుకెళ్ళి తాత, మామ్మ, అమ్మమ్మలతో మనవలకు సాన్నిహిత్యం బలపరచింది కృష్ణవేణి. తల్లిదండ్రుల మంచి గుణాలు పుణికి పుచ్చుకుని పల్లవి, అవినాష్లు ఎదుగుతున్నారు.

చంద్రశేఖర్ నివాసానికి నాలుగిళ్ళవతల...

వంశపారంపర్యంగా వచ్చిన నాలుగు వందల గజాల స్థలంలో నాలుగు గదుల పెంకుటింట్లో నివాసముంటున్న భానుమూర్తి చిరుద్యోగి. అతడి ఏకైక సంతానం






విశ్వరూప్. పెంకుటిల్లు ప్రక్కనున్న పెరడు పూల మొక్కలు, పండ్ల చెట్లతో నయనానందకరంగా ఆ వీధిలోని వారిని ఆకర్షిస్తోంది. పూల మొక్కలకు పాదులు చేస్తూ, నీళ్ళుపోస్తూ తోటను సంరక్షించడంలో ఆరితేరాడు విశ్వరూప్. ప్రకృతిని ప్రేమించే విశ్వరూప్ చదువులోనూ ప్రతిభ కనబరచసాగాడు. ప్రతి క్లాసు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడవుతూ ఎదుగుతున్నాడు. ఆ చుట్టు ప్రక్కల ఇళ్ళ వారికి తమ తోటలో పూలు కోసుకునే స్వేచ్ఛ నిచ్చాడు భానుమూర్తి.

పల్లవి తరచు ఆ ఇంటికి వెడుతూ తల్లి చేసే పూజకు అవసరమైన పూవులు కోసుకోసాగింది. ఆ క్రమంలో విశ్వరూప్, పల్లవిలు స్నేహితులయ్యారు

★★★

డాక్టరు జానకి కృష్ణవేణి కజిన్ సిస్టర్. ఆమె కొత్తగా నర్సింగ్ హోం ప్రారంభిస్తూ ప్రారంభోత్సవానికి కృష్ణవేణిని ఆహ్వానించింది. పల్లవితో కలిసి కృష్ణవేణి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైంది. నర్సింగ్హోం ప్రారంభించిన మంత్రిగారు డాక్టర్లు దైవసమానులని, ప్రాణాలు నిలబెట్టగల ధన్వంతరులని ప్రశంసిస్తూ వైద్య వృత్తి ప్రాముఖ్యతను వివరించారు. నర్సింగ్ హోంలోని పలు విభాగాలు ఆహూతులు పరిశీలించారు. మెడలో స్టెతస్కోప్తో హుందాగా ఆసుపత్రిలో కలియతిరుగుతున్న డాక్టర్ జానకి పల్లవికి దేవతలా కనబడింది. పదవతరగతి చదువుతున్న పల్లవి మనసులో ఆ సమయంలో తను కూడా డాక్టర్ కావాలన్న కోరిక బలపడింది. ఇంటికొచ్చాక లంచ్ చేస్తూ తల్లిదండ్రులకు తన నిర్ణయం తెలియజేసింది పల్లవి.

"గుడ్... నీ లక్ష్య సాధనకు నీ వంతు కృషిచేయి, మా సహాయం ఎప్పుడూ ఉంటుంది" అంటూ కూతుర్ని ప్రోత్సహించింది కృష్ణవేణి.

ఆ రోజు సాయంత్రం భానుమూర్తి ఇంటికి పూలు కోసుకోవడానికి వెళ్ళిన పల్లవిని విష్ చేశాడు విశ్వరూప్. " నేను డాక్టర్ కావాలనుకుంటున్నాను" మెడికల్ కాలేజిలో సీటు సంపాదించుకోగలిగితే నన్ను ఎమ్.బి.బి.ఎస్. చదివిస్తానన్నారు మా నాన్నగారు ఉత్సాహంగా చెప్పింది పల్లవి పూలుకోస్తూ.

"నీకు తప్పకుండా సీటు వస్తుంది. బెస్ట్ ఆఫ్లక్. నేను ఐ.ఎ.ఎస్. కావాలనుకుంటున్నాను" చెప్పాడు విశ్వరూప్. "గుడ్... నీ లక్ష్యం సిద్ధిస్తుంది. నువ్వు కలెక్టర్ అవుతావు" అంటూ వెళ్ళిపోతున్న స్నేహితురాలి వైపే చూస్తున్న విశ్వరూప్

మనసులో పల్లవిపై ప్రేమ అంకురించింది.

★★★

పల్లవి ఎమ్సెట్లో మంచి ర్యాంకు సాధించి మెడికల్ కాలేజిలో చేరింది. అదే సమయంలో ఇంజనీరింగ్ కాలేజిలో సీటు తెచ్చుకున్నాడు. విశ్వరూప్ ఇద్దరిదార్లూ వేరయ్యాయి.. పల్లవి ఎమ్సెట్లో మంచి ర్యాంకు సాధించి మెడికల్ కాలేజిలో చేరింది. అదే సమయంలో ఇంజనీరింగ్ కాలేజిలో సీటు తెచ్చుకున్నాడు. విశ్వరూప్ ఇద్దరిదార్లూ వేరయ్యాయి.

రోజులు నెలలుగా, నెలలు సంవత్సరాలుగా కాలం తన పని తాను చేసుకుపోతోంది. పల్లవి ఎమ్.ఎస్. చేసి స్వస్థలంలోనే గవర్నమెంటు జనరల్ హాస్పిటల్లో వైద్యసేవలందించసాగింది.

విశ్వరూప్ బిటెక్ తరువాత సివిల్స్ పరీక్షలు రాసి ఐ.ఎ.ఎస్. సెలెక్టయి అసిస్టెంట్ కలెక్టర్గా స్వంత జిల్లాకు పోస్ట్ అయ్యాడు.

★★★

రోగులను ప్రేమగా పలకరించడం, వారి బాధలు తెలుసుకుని మందులతో పాటు మంచి మాటలతో వారి మనసులలో ధైర్యాన్ని నింపడం, ఆహారం విషయంలో తగిన సూచనలు చేయడం వంటి సేవలతో హస్తవాసిగల డాక్టరమ్మగా పేరు సంపాదించుకుంది డాక్టర్ పల్లవి.

ఇంటి వద్ద పేదలకు వైద్య సేవలందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటోంది.

విశ్వరూప్ ఛార్జ్ తీసుకోగానే తన ఆఫీసు వెనుక భాగంలోని విశాలమైన ఖాళీ స్థలంలో





మొక్కలు నాటించి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో మొక్కలు పాతాలని ఉత్తర్వులిచ్చాడు. తన పరిధిలోని కార్యాలయాల్లో అవినీతి నిర్మూలనకు చర్యలు చేపట్టాడు. ప్రజల కష్టాలు తెలుసుకుని సాధ్యమైనవి తక్షణం పరిష్కరించేలా క్రింద ఉద్యోగులకు మార్గదర్శకం చేశాడు. కొద్ది నెలలలోనే సమర్ధుడైన ఆఫీసరుగా పేరు తెచ్చుకున్నాడు.

జనరల్ ఆసుపత్రికి సంబంధించిన కొన్ని సమస్యలు విన్నవించడానికి అసిస్టెంట్ కలెక్టర్ ఆఫీసు కొచ్చింది పల్లవి.

హుందాగా తన సీటులో ఆసీనుడైన విశ్వరూప్ను చూడగానే పల్లవి మనసులో చిన్నగా అలజడి మొదలైంది. అందాల భామ డాక్టర్ పల్లవిని చూస్తూ రెప్ప వాల్చడం మరచిపోయాడు విశ్వరూప్.

క్షణకాలం ఇద్దరి చూపులు కలుసుకున్నాయి. మనసులు మైమరచాయి. అంతలోనే తేరుకుని స్నేహితురాలిని సాదరంగా ఆహ్వానించాడు విశ్వరూప్. ఇద్దరూ కాసేపు పాత విషయాలు గుర్తు చేసుకున్నారు. కుశల ప్రశ్నలయ్యాక జనరల్ ఆసుపత్రికి సంబంధించిన సమస్యలు వివరించింది పల్లవి. ఆమె చెప్పిన విషయాలు శ్రద్ధగా విని డాక్టర్ అందించిన ఫైలు అందుకున్నాడు విశ్వరూప్. త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చాడు.

అసిస్టెంట్ కలెక్టర్కు ధన్యవాదాలు చెప్పి బయలుదేరింది పల్లవి. పల్లవి వెనుదిరిగి నడుస్తున్నప్పుడు ఆమె వాలుజడ వయ్యారాలు విశ్వరూప్ మదిలో ఆనంద వీచికలు నింపాయి. వాలుజడ విసిరిన మన్మధబాణం విశ్వరూప్ మనసులో గుచ్చుకుంది. వలపుతలపుల మధుర గీతంమదిని తాకి పరశించాడు విశ్వరూప్.

ఆ రోజు... మిత్రురాలి వివాహానికి హాజరై కారులో తిరిగి వస్తున్న పల్లవికి హైవేపై తన కారు ముందర ఆవులను కబేళాకు తరలిస్తున్న లారీ కనిపించింది. ఆ లారీలో పాతిక ఆవుల్ని తరలిస్తున్నారు. ఆ ఆవుల దయనీయస్థితి గమనించిన పల్లవి కంటనీరు ఉబికింది. వెంటనే సెల్ తీసి విశ్వరూప్కు కాల్ చేసి విషయం వివరించింది.

విశ్వరూప్ హైవేపై దగ్గర్లోని చెక్పోస్ట్ స్టాఫ్ను ఎలర్ట్ చేశాడు. చెక్పోస్ట్ దగ్గరకు లారీ రాగానే లారీని ఆపిన చెక్పోస్ట్ ఉద్యోగులు లారీలోని పాతిక ఆవుల్ని దింపి దగ్గరలోని ఆశ్రమానికి తరలించారు. లారీ సీజ్ చేసి డ్రైవర్ను అరెస్ట్ చేశారు. విశ్వరూప్కు ధన్యవాదాలు తెలిపింది పల్లవి.

"మీకే నేను థంక్స్ చెప్పాలి, సమయానికి సమాచారమందించారు. ఇకపై జంతువులను తరలించే లారీల విషయంలో కఠినంగా వ్యవహరించమని సంబంధిత సిబ్బందిని ఆదేశించాను. మీ మంచి మనసును అభినందిస్తున్నాను." అన్నాడు విశ్వరూప్.

2020 సంవత్సరం మార్చినెల... ప్రపంచమంతా భయంతో వణికిపోయింది. చైనాలో పుట్టిన కరోనా విషూచి ప్రపంచ దేశాల్ని అతలాకుతలం చేయసాగింది. కంటికి కనబడని సూక్ష్మజీవి అగ్రరాజ్యాల ఆర్థిక సంక్షోభానికి తెరతీసింది. లక్షలాది ప్రజలు మహమ్మారి బారినపడ్డారు. ప్రపంచ దేశాలతో బాటు మన దేశంలో కూడా కరోనా విజృంభించసాగింది. కొందరి అలసత్వం ఎందరికో శాపంగా మారింది. అంటువ్యాధికి భయపడి దేశప్రజలందరూ ఇళ్ళకే పరిమితమయినప్పుడు మానవతా దృష్టితో డాక్టర్లు ప్రాణాలకు తెగించి కరోనా బాధితులకు వైద్య సహాయమందించసాగారు. సేవాతత్పరతతో పనిచేసే పల్లవి కరోనా బాధితుల సేవకు నడుం కట్టింది. కరోనా బాధితులకు తగిన మానసిక స్థైర్యాన్ని కల్పించడంతో బాటు వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ చేస్తూ పల్లవి కరోనా బాధితుల అభిమానం సంపాదించింది. నాలుగు వారాలు రోగుల నిరంతర సేవలో ఆసుపత్రిలో గడిపిన పల్లవికి

SUMATHI TV Channel సుమతి



కరోనా సోకింది. ఆసుపత్రిలో కరోనా బాధితులకు సేవ చేసిన డాక్టరమ్మ కరోనా బారినపడి ఆసుపత్రిలో అడ్మిట్ అయింది. పల్లవికి చికిత్స మొదలైంది.

విషయం తెలిసిన విశ్వరూప్ ఆసుపత్రిని సందర్శించాడు. పల్లవికి అందుతున్న వైద్య సహాయం గురించి ఆరా తీశాడు. సెల్లో పల్లవికి ధైర్యం చెప్పి వెళ్లాడు. సెల్లో విశ్వరూప్ మాటలు వింటున్న పల్లవి మనసు ఆనందతో పరవశించింది. మనసులో ప్రేమ చిగురించింది. విశ్వరూప్ తో మాట్లాడాలని మనసు ఉవ్విళ్ళూరింది. సెల్ తీసి విశ్వరూప్కు కాల్ చేసింది.

విశ్వరూప్ హలో అనగానే ఏం మాట్లాడాలో తెలియక కాల్ కట్ చేసింది. తిరిగి విశ్వరూప్ కాల్ చేశాడు. పల్లవి ఒక్క క్షణం ఆగి కాల్ కట్ చేసింది. రెండు నిముషాల తరువాత మళ్ళీ విశ్వరూప్కు కాల్ చేసింది. విశ్వరూప్ హలో అనగానే పల్లవి తడబడింది. కాల్ కట్ చేసింది. నవ్వుకున్నాడు విశ్వరూప్. పల్లవి మౌన సందేశం విశ్వరూప్ ఎదను తాకింది.

ఆరు రోజుల్లో పల్లవి కోలుకుంది. ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన పల్లవిని తల్లిదండ్రులు సాదరంగా ఆహ్వానించారు. ఆరడుగుల దూరం నుండే వారితో ముచ్చటించి తన గదిలో వారం రోజులు హోంక్వారంటైన్లో ఉండాలని నిర్ణయించుకుంది.

ఈ వారం రోజుల్లో ప్రతి రోజు కాల్ చేసి ఆమె యోగక్షేమాలు కనుక్కోసాగాడు విశ్వరూప్. పూర్తిగా కోలుకున్న పల్లవి ఆసుపత్రికి వెళ్ళడానికి తయారైంది.

ఇంతలో...

పల్లవి ఇంటి ముందు కారు ఆగింది. కారులోంచి దిగిన విశ్వరూప్ తిన్నగా ఇంట్లోకి ప్రవేశించాడు. సోఫాలో కూర్చున్న చంద్రశేఖర్, కృష్ణవేణిలకు నమస్కరించాడు. అందంగా, ఆకర్షణీయంగా కనిపించే ఆజానుబాహుడైన విశ్వరూప్ను చూస్తూ ఆశ్చర్యపోయాడు చంద్రశేఖర్.

" అసిస్టెంట్ కలెక్టర్గా నువ్వు చేస్తున్న మంచి పనులు పేపర్లో చదువుతున్నాను. త్వరలో కలెక్టర్ కాబోతున్నావని విన్నాను. అభినందనలు" అన్నాడు చంద్రశేఖర్.

"నువ్వు మా ఇంటికి వచ్చావంటే ఏదో విశేషం ఉండి ఉంటుంది" అడిగింది కృష్ణవేణి.

పల్లవి ముఖంలో ఆనందం తాండవిస్తోందని గమనించింది.

" నీ అభిప్రాయం చెప్పు పల్లవి" అడిగాడు చంద్రశేఖర్.

మాట్లాడకుండా వంటగదిలోకి వెళ్లి అంతకు ముందు తల్లి చేసిన పాలకోవా ప్లేట్లో పెట్టి తెచ్చి సోఫాముందున్న టీపాయ్ మీద పెట్టి "తీసుకోండి" అంది పల్లవి.

సంతోషంగా కోవా నోట్లో పెట్టుకున్నాడు విశ్వరూప్. వాళ్ళిద్దరినీ చూస్తూ చిరునవ్వు నవ్వాడు చంద్రశేఖర్. "మంచి రోజు చూసుకుని మీ ఇంటికొచ్చి నీ తల్లిదండ్రులతో మాట్లాడి మూహూర్తాలు పెట్టిస్తాను" అన్నాడు చంద్రశేఖర్. విశ్వరూప్, పల్లవులు, చంద్రశేఖర్ దంపతులకు పాదాభివందనం చేవారు.

ప్రకృతి ప్రేమికులను ఆశీర్వదిస్తున్నట్లు బయట టపటపా చినుకులు రాలడం గమనించింది కృష్ణవేణి.

సమాప్తం



# తీరు మారిన ఉగాది

విజయ కుమార్ గడియా .

పల్లెల్లో కోలాహలంగా జరుపుకొనే
ఉగాది..పట్టణాలలో తీరు మార్చుకుంది.
మామిడి తోరణాల స్థానంలో
ప్లాస్టిక్ మామిడాకుల నిగనిగలు
వచ్చి చేరాయి..పట్టు బట్టలు
రెడీమేడ్ గా ' అమేజాన్ ' నుంచి
వచ్చి..తలుపు తట్టింది.

ఇంటి ముగిట ముగ్గులకు బదులు
ముగ్గుల ' స్టిక్కర్ ' లు వచ్చాయి.
'బ్లింకిట్ ' లో స్వీట్లు..నైవేద్యాలు
ఇంటికి చేరాయి..

'కేక ' హోమ్ సప్లై ద్వారా
చేదూ..పులుపు..తీపి..కారమూ
వగరు..ఉప్పు కలగలిసిన
'ఉగాది పచ్చడి ' ఆరు రుచుల
ప్యాకెట్ ..అందంగా అలంకరించు కొని
ఇంట అడుగిడింది..

టీవీ పంచాంగ శ్రవణం మొదలైంది.
టేపు రికార్డు మంత్రోచ్చారణల మధ్య
ఉగాది పండుగ నిర్విఘ్నంగా..
జరిగింది.. ఇదీ..నవ నాగరిక
పట్టణాలు నగరాల్లో జరిగే ఉగాది తంతు.

క్రోధి నామ ఉగాది రోజైనా
సంప్రదాయ నూతన సంవత్సర
వేడుకలు జరుపుకొందాం..!







**కథ**

# ఆవిరైన పంతం

**కామరాజు గడ్డ సీత గాయత్రి**

ట్రింగ్ ట్రింగ్ మని కాలింగ్ బెల్ రెండుసార్లు మోగడంతో సోఫాలో పడుకున్న వినయ్ చిరాగ్గా లేచి వెళ్లి కోపంగా డోర్ తీసి,ఎదురుగా ఉన్న ముగ్గురిని చూసి షాక్ అయ్యాడు.

ఎదురుగా తన భార్య,అత్త,మామగారు వాళ్ళని అలా చూస్తూనే ఉండిపోయాడు భార్య చేతిలో బ్యాగ్ చెప్తోంది తను ఎందుకు వచ్చింది అనేది తను తలకాయ వొంచుకొని నుంచుంది.

మామగారు 'అమ్మాయిని కాపురానికి తీసుకువచ్చాను' అల్లుడుగారు అని వినయంగా చెప్పారు.

వినయ్ ఏమి మాట్లాడలేదు.కానీ తన కూతుర్నే తీక్షణంగా చూస్తున్న అల్లుడ్ని పరిశీలనగా చూసాడు మామగారు మాసిన గడ్డం పెరిగిన జుట్టుతో కళ్ళు ఎర్రగా ముఖం నల్లగా పీక్కుపోయి కళ తప్పి పాడైపోయి ఉన్నాడు ఎలా ఉండేవాడు ఎలా అయిపోయాడో చూస్తూనే మనసులో అనుకున్నాడు.

వినయ్ ఇది ఇష్టం లేకపోయినా పెద్దవారు మమామగారు, అత్తగారు అంటే ఉన్న రెస్పెక్ట్ వల్ల అంతేకాకుండా అంత దూరం నుంచి జర్నీ చేసి అలసిపోయి,వాడిపోయిన మొకాలతో ఉన్న అత్తగారిని మామగారిని చూసేసరికి అతనికి జాలేసింది వినయ్ వెనక్కి తిరిగి మౌనంగా లోపలికి వెళ్ళాడు వెనకాలే లోపలికి వెళ్లారు ముగ్గురు

వినయ్ చల్లటి నీళ్లతో మొహం కడుక్కొని ఫ్రిడ్జ్ లోంచి వాటర్ తీసుకొచ్చి ఇచ్చాడు. పక్కనే పెట్టిన మామగారి బ్యాగ్ తీసుకొని తన గదిలో పెట్టబోతుంటే" వద్దు బాబు మేము పక్క గదిలో ఉంటాం లేండి మీ గదిలో ఎందుకు "మొహమాటంగా అన్నారు మామగారు.

"లేదు మామయ్య గారు పర్వాలేదు నా గదిలో ఎ.సి ఉంది ఆ గదిలో లేదు"

". బాబు మీరు అమ్మాయి పడుకునే గది మాకెందుకు "అని అన్న అత్త గారితో

"ఊరుకోండి మీరు ఎలా అలిసిపోయారో చూడండి ఏం పర్వాలేదులే నాకు అలవాటె పక్క గది మీరు వెళ్లి ఆ గదిలో రెస్ట్ తీసుకోండి నేను బయటకి వెళ్లి భోజనాలు తీసుకొస్తాను" అని చెప్పి వెళ్ళబోతున్న వినయ్తో

"ఎందుకు బాబు నేను వంట చేస్తాను గా "అని లేవభోయారు అత్తగారు

"వద్దండి మీరు జర్నీ చేసి వచ్చారు ఈ ఒక్క పుట్టక నా మాట వినండి అని చెప్పి" వాళ్ళ బ్యాగ్ లోపల సర్ది బెడ్ దులిపి రూమంతా ఒకసారి చెక్ చేసి బయటకు వచ్చాడు అతను.

సోఫాలో తలవంచుకొని ఉంది అతని భార్య రమ్య ఆమె అతని కళ్ళల్లోకి సూటిగా చూడలేక పోతుంది అతను ఆమెను చూస్తూనే ఏం మాట్లాడకుండా బయటికి వెళ్లిపోయాడు.

ముగ్గురు ఫ్రెష్ అయి వచ్చారు వినయ్ భోజనాలు తీసుకొని వచ్చి డైనింగ్ టేబుల్ మీద పెట్టి



సర్దుతుండగా తన అత్తగారు నేను చూసుకుంటాలే బాబు మీరు వెళ్లి ఫ్రెష్అయిరండి తిందురు గాని అనటంతో రెడీ అవ్వడానికి వెళ్ళాడు

తన కూతురు కూడా సాయం చేస్తుంటే ఏంటి అల్లుడు గారితో ఏం మాట్లాడుకుండ ఉన్నావ్ ఏదో ఒకటి మాట్లాడు అలా మౌనంగా ఉంటే ఎలా అంటే ముందు మీరు మాట్లాడండి నాకు కొంచెం భయంగా ఉంది ఏం మాట్లాడాలన సన్నగా గోణిగింది తల్లి దగ్గర

సర్లే ఊరుకో వస్తున్నారంటూ అందరికీ భోజనాలు సర్ధారు తల్లి కూతుర్లు.

భోంచేస్తున్నంత సేపు వినయ్ మౌనంగానే ఉన్నాడు ఏదో మామ గారితో మాట్లాడాలి కాబట్టి ఒకటి అర ఆయన పలకరిస్తే మాట్లాడటం అడిగిందానికి సమాధానం చెప్పడం ఊర్లో ఎలా ఉన్నారని అడగడం తప్ప జరిగిన విషయం గురించి కానీ వచ్చిన విషయం గురించి గానీ ఏం మాట్లాడలేదు అతను. అతని సంస్కారమే చెప్తోంది అతను ఎంత గొప్పవాడని మనసులోనే అనుకున్నారు అతని మామగారు సుదర్శన రావు.

భోజనాలయ్యాక మొత్తం సెట్ చేయటానికి వెళ్లబోతున్న అత్తగారితో వినయ్ "అత్తయ్య గారు మీరు వెళ్లి విశ్రాంతి తీసుకోండి బాగా అలసిపోయారు నా మాట వినండి ఇక్కడ అంతా నేను సర్దుకుంటాను అంటే లేదు బాబు పర్లేదులే అన్న మీరు వెళ్ళండి అత్తయ్య గారు వెళ్లి రెస్ట్ తీసుకోండి అంటు మావయ్య గారిని కూడా పంపించాడు

నిజమే ఆవిడకి ఒంట్లో బాగోదు ఎక్కువసేపు పనిచేస్తే ఆయాసం వస్తుంది అందుకే అల్లుడు తనని అపురూపంగ చూసుకుంటున్నారు అన్న విషయం ఆమె కూడా తెలుసు అందుకనే ఆమె మనసు సంతోషంతో పులకింస్తుంది.

తన తల్లిదండ్రుల పట్ల భర్త చూపిస్తున్న ప్రేమ,బాధ్యత,గౌరవం చూసి రమ్య మనస్సు కూడా ఎంతో సంతోషంగా ఉంది కానీ ఏం లాభం తను చేసిన తప్పు వల్ల ఈరోజు భర్త పక్కనే ఉండి కూడా చాలా దూరంగా ఉన్నట్టు బాధపడవలసి వస్తోంది.

వినయ్ మౌనంగా అన్ని సర్దేసి పక్క గదిలోకి పడుకోవడానికి వెళ్ళిపోయాడు కానీ రమ్య మాత్రం ధైర్యంగా అతని వెనకాలే ఆ గదిలోకి వెళ్ళ లేకపోయింది

అతను వెళ్ళిపోయిన తర్వాత తను వాళ్ళ అమ్మ నాన్న ఉన్న గదిలోకి వెళ్ళింది. కూతుర్ని చూస్తూనే తల్లిదండ్రులు ఏంటమ్మా ఇలా వచ్చావు వెళ్ళు ఇప్పుడే మీ ఇద్దరు కాస్త మాట్లాడుకునేది వెళ్లి అల్లుడు గారికి నచ్చ చెప్పుకొని కాపురం సరిదిద్దుకో మంచివాడు అబ్బాయి మంచోడు కాబట్టే లోపలికి రానిచ్చీ ఏం మాట్లాడకుండా ఇదంతా చేస్తున్నాడు,వేరే వాళ్ళు అయితే కనీసం గొడవైనా పెట్టుకుని ఉండేవాళ్ళు నా మాట విను వెళ్ళు అని తండ్రి

అర్థం చేసుకోవే భర్త మాటన్న తప్పులేదు ముందు నువ్వు నీ కాపురాన్ని సరిదిద్దుకో అంత మంచి అబ్బాయి బభర్తగా దొరకడం అదృష్టమే వెళ్ళు వెళ్లి మాట్లాడు అని తల్లి చెప్పడంతో భయపడుతూనే అతని గదిలోకి వెళ్ళింది.

ఆగది వేడిగానే ఉంది అయినా అతని ఏం మాట్లాడకుండా ఫ్యాన్ వేసుకొని పక్కకు తిరిగి పడుకోని ఉన్నాడు.

ధైర్యంగా అతని పలకరించడానికి సాహసించలేక ఆ గదిలో పక్కగా ఉన్న చైర్ లో కూర్చుంది అతను చూస్తాడేమో పలకరిస్తాడేమో అని ఎంత ఎదురు చూసినా తన రాక తెలిసి కూడా భర్త కళ్ళు తెరిచి చూడకపోవటం తనతో మాట్లాడకపోవటం ఆమెనే ఎంతో బాధకి గురి చేశాయి కుర్చీలో కూర్చుని అతన్ని చూస్తూ ఉంది అతను మంచి నిద్రలో ఉండగా ఆమె తన గతంలోకి జారుకుంది.

★★★

నిజానికి తనకి మంచి ఉద్యోగం చేసి జీవితంలో బాగా సెటిల్ అవ్వాలని కోరిక కానీ తన చదువు అయిపోవటానికి ఇంకొక 6 నెలలు ఉందనగ అమ్మానాన్న మంచి సంబంధం అని ఇతనికి ఇచ్చి పెళ్లి చేయాలనుకున్నారు తను వద్దని ఎంత చెప్పినా ఆస్తిపరుడు



దొరుకుతాడు కానీ సంస్కారవంతుడు దొరకడం కష్టమే అని నచ్చ చెప్పి పెళ్లి చూపులకి ఏర్పాట్లు చేశారు.తను అఇష్టంగా కూర్చున్న వినయ్ మాత్రం నవ్వుతూనే తనను పలకరించాడు తను ఎంత పెడసరంగా సమాధానం చెప్పినా అహంభవంగా ఉన్న తనుతన అర్థం చేసుకుని పెళ్లి అయ్యాక కూడా తనకి ఇష్టమైనట్టే ఉండొచ్చు అలానే తన ఇష్టా ఇష్టాలకు విలువ ఇస్తానని పెళ్లి చూపుల్లోనే మాటిచ్చాడు తన అభిప్రాయంతో పెద్దగా పని లేకుండానే పెళ్లి జరిగిపోయింది.

కానీ తనకి ఇష్టం లేకుండా పెళ్లి చేశారన్న కోపంతో ఎలా అయినా కాపురానికి వెళ్ళకూడదు అనుకుని తను చదువు అయితే తప్ప కాపురానికి రానని మంకు పట్టు పట్టి కూర్చుంది.

ఎవరు ఎంత చెప్పినా వినలేదు చివరికి వినయ్ తగ్గి వచ్చి తన ఇష్టం అని చెప్పాడు కనీసం శోభనం గదిలో కూడా అతని దగ్గరికి రానివ్వలేదు రాను అని తెగేసి చెప్పింది ఆ తర్వాత వినయ్ తన జాబ్ కోసం సిటీకి వెళ్లిపోయాడు కానీ రమ్య మాత్రం పుట్టింట్లోనే ఉండి కాలేజీకి వెళ్లొస్తూ ఉండేది,వినయ్ ఫోన్ చేసినా తన ఖర్చులకి డబ్బులు వేసిన మాట్లాడాలని కలవాలని ప్రయత్నించిన పెద్దగా ఇంట్రెస్ట్ చూపించేది కాదు ఏదో ఫార్మాలిటీ కోసం అన్నట్టు కాసేపు మాట్లాడి ఫోన్ పెట్టేసేది. భార్య ప్రవర్తన ఎంత బాధపెట్టినా తనని అర్థం చేసుకోవాలని వినయ్ మౌనంగా భరిస్తూ ఉండేవాడు తన దగ్గరకు వస్తే అన్ని సెట్ అయిపోతాయని నమ్మకంగా ఉండేవాడు ఆలా 6 నెలలు పూర్తయిపోయయి రమ్య ఇంకా కాపురానికి వస్తుందనుకోగా రిజల్ట్స్ వచ్చాక వస్తాను అది ఇది అని ఇంకో రెండు నెలలు అలానే కానిచేసింది ఇంకా తన వెళ్ళకు తప్పదు అన్న పరిస్థితి రావటంతో సైలెంట్ గా కాపురానికి వచ్చింది.

కాపురానికి వచ్చింది అన్న మాటే గాని ఏం కలిసేది కాదు,వినయ్ తో మాట్లాడేది కాదు, తన ఫ్రెండ్స్ అందరూ మంచి ఉద్యోగాల్లో సెటిల్ అవ్వటం తను మాత్రం ఇలా ఇంట్లో ఒంటరిగా మిగిలిపోవటం తన కష్టాలు నచ్చలేదు తన అమ్మానాన్న మాత్రం వినయ్ అంటే చాలా ఇష్టపడుతున్నారు వినయ్ కూడా వాళ్ళకి చాలా రెస్పెక్ట్ ఇస్తాడు తనకి వినయ్ అంత మంచిగా ఉండటం ఎందుకో నచ్చలేదు.చివరికి పెద్దవాళ్లు మాట్లాడుకొని వీళ్ళిద్దరికీ శోభనం ముహూర్తం పెట్టించారు ఇంకొక రోజులో శోభనం ఉంది అనగా గుళ్లో పూజ చేయించడానికి వినయ్ వాళ్ళ అమ్మానాన్న రమ్య వాళ్ళ అమ్మానాన్న ఈ జంటను తీసుకొని గుడికి వెళ్లి తిరిగి వచ్చినప్పుడు జరిగిందా సంఘటన జీవితంలో ఊహించని విషయం అది.

గేటు తీసుకొని లోపలికి వచ్చిన వారికి ఒక బుట్టలో ఒక అందమైన బుజ్జి పాప కనిపించింది ఆ పాప తో పాటే ఒక కార్డు కూడా ఉంది. ఈ బిడ్డ నీదే నన్ను మోసం చేసి నువ్వు వదిలేసిన నీ బిడ్డని నేను రోడ్డు మీద వదలేక పోయాను అందుకే ఈ బిడ్డని నీకోసమే నీ దగ్గరే వదిలేసి వెళుతున్నాను అని చివర్లో వినయ్ పేరు ఉంది. అది చూసి అంతా షాక్ అయ్యారు .

ఆ పసికందు ఎక్కివెక్కి ఏడుస్తుంటే వినయ్ ఆ పాప ఎత్తుకుని జరిగిందెంట అన్ని వాకభుచేయడం మొదలుపెట్టాడు.ఏంటిది అని వినయ్ తల్లిదండ్రులు అడిగితే ఏమో అమ్మా నాకు తెలియదు నేనే తప్పు చేయలేదు ఈ పాప ఎవరో కూడా నాకు తెలియదు అనగా రమ్య వాళ్ళ నాన్నగారు కూడా ఏంటి అల్లుడుగారు ఏంటిదంతా అంటే నన్ను నమ్మండి నేనే తప్పు చేయలేదు నేను కచ్చితంగా నిరూపిస్తాను ఎవరు కుట్ర చేశారు అని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడానికి వెళ్ళాడు

ఎలాగైనా ఆ పాపని వాళ్ళ ఇంట్లో పెట్టింది ఎవరో తెలుసుకోవడానికి ప్రయత్నాలు అయితే మొదలుపెట్టాడు అదంతా చూసిన రమ్య కోపం నషాలాన్ని కంటింది పెద్దవాళ్ళు చెప్తున్నా తన తల్లి తండ్రి ఆగమని చెప్పిన వినకుండా వినయ్తో పెద్ద గొడవకి దిగింది నువ్వు ఇలాంటి మోసగాడివని అనుకోలేదు ఏ ఆడపిల్లని ఎప్పుడో చరిచి ఉంటావు ఆ బిడ్డ ఇది అంటూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడింది అతను ఎంత బతిమిలాడినా మంచిగా చెప్పినా వినిపించుకోలేదు చివరికి ఇప్పుడే నేను నిరూపిస్తా



బిడ్డ నా బిడ్డ కాదని నేను డిఎన్ఏ టెస్ట్ చేయించుకుంటా అని వినయ్ తనంతట తానే ముందుకు వచ్చి ఆ బిడ్డని తీసుకొని హాస్పిటల్ కెళ్ళి విషయం అంతా చెప్పి డిఎన్ఎ టెస్ట్ చేయించమన్నాడు అది చూసిన రమ్యకి ఒక నిమిషం వినయ్ నిజమే చెప్తున్నాడు అనిపించిన వినయ్ మోసగాడు అని ప్రూవ్ అయితే తన అమ్మానాన్న అతని వదిలేయటానికి పర్మిషన్ ఇస్తారని ఆశపడి ఇంకా పెద్ద గొడవ చేసింది కానీ వినయ్ ధైర్యం చూస్తేనే అర్థమవుతుంది ఆ బిడ్డ నిజంగానే అతని బిడ్డ అయి ఉండదని విషయం తెలిస్తే బాగుండు అనుకుంటుండగా డిన్నఎ రిపోర్ట్స్ లో డిఎన్ఏ 90% మ్యాచ్ అయిందని రావటంతో అందరు షాక్ అయ్యారు అది చూసిన రమ్య ఇంకా రాద్ధాంతం చేసింది నిజంగానే నీ బిడ్డ నన్ను మోసం చేసి నా జీవితం నాశనం చేసావ్ నువ్వు అమ్మాయిలని వాడుకుని వదిలేసే రకం అని మాట్లాడింది. వినయ్ ఎంత చెప్పినా వినిపించుకోకుండా అతని తల్లిదండ్రులు ఎంతో చెప్పినా వినిపించుకోకుండా బట్టల సర్దుకొని ఇలాంటి మోసగాడితో కాపురం చేయనని పుట్టింటికి వెళ్ళిపోయింది

జరిగిన విషయం అంత తన సంబంధించింది కాదని ఎదో పొరపాటు జరిగిందని నేను కచ్చితంగా నిరూపిస్తానని తన అత్తగారినీ మామ గారిని బతిమిలాడుకొని వినయ్ వాళ్ళని కూడా వెనకకి పంపించేశాడు చివరికి ఏం చేయాలో అర్థం కాక అంత బాధలో కూడా పిల్లను అపురూపంగా చూసుకుంటున్నాడు అలానే కొన్ని రోజులకి ఫోన్ వచ్చింది ఆ పాప ఎవరు బిడ్డ తెలిసిందని తీరా చూస్తే అది వినయ్ వాళ్ళ సొంత తమ్ముడు బిడ్డ.వినయ్ కి తమ్ముడు ఉన్నాడు వినయ్ తమ్ముడు అమర్. వినయ్ ఇంకా అమర్ కవలలు కాబట్టి వినయ్ అమర్ది దాదాపు ఒకే రకమైన డిఎన్ఏ ఉంటుందని అందుకనే ఆ బిడ్డ 90 శాతం డిఎన్ఏ మ్యాచ్ అయిందని తెలిసింది అలాగే అమర్ది డి ఎన్ ఏ టెస్ట్ చేయించగా అమర్ తో 100% మ్యాచ్ అయింది అప్పుడు నిజం తెలిసింది.

అమర్ ఒక రోగ్ తను ఎప్పుడూ అమ్మ నాన్న మాట వినేవాడు కాదు తన ఇష్టానుసారమే జీవించేవాడని చివరికి ఇంట్లోంచి వెళ్లిపోయి దూరంగా తన బతుకు బతుకుతున్నాడని,స్వప్న అనే అమ్మాయిని మోసం చేసి తనకి పుట్టిన బిడ్డని కావాలనే తన అన్న పేరుతో మార్చి తను తప్పించుకోవాలని చూశాడు చివరికి స్వప్న అమ్మానాన్న పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడంతో దొరికిపోయాడు.వినయ్ స్వప్నకి అమర్కి పెళ్లి చేస్తానని మాట ఇచ్చి అప్పటి నుంచి స్వప్నకి పాపకి కావాల్సిన పోషణ బాధ్యత మొత్తం తనే చూసుకుంటున్నాడు అమ్మాయి వాళ్ళ అమ్మానాన్న మాత్రం కేసు పెట్టడం వల్ల అమర్ ని అరెస్ట్ చేశారు. ఆ అమ్మాయి రెస్పాన్సిబిలిటీ కూడా పెళ్లి అయ్యేవరకు వినయ్ కుటుంబమే భరిస్తుందని హామీ ఇవ్వడంతో పద్ద పెద్ద శిక్ష రెండేళ్లకి కుదించారు.రమ్య వచ్చిందని తెలిసి స్వప్న చూసి పోదామని బిడ్డని తీసుకుని వచ్చింది.స్వప్న చెప్పడం వల్లే రమ్యకి విషయాలన్నీ తెలిసిసాయి బావగారు చాలా మంచివారు అక్క నువ్వు చాలా అదృష్టవంతురాలివి అనవసరంగా కాపురాన్ని పాడు చేసుకోకు అమర్ కూడా ఇప్పుడు నన్ను పెళ్లి చేసుకుంటా అన్నాడు రేపు పెరోల్ వచ్చిన తర్వాత నిశ్చితార్థం చేసి తను రిలీజ్ అయ్యాక మా పెళ్లి చేస్తానని బావగారు మాటిచ్చారు అప్పటినుంచి నా పోషణ బిడ్డ పోషణ మొత్తం ఆయనే చూసుకుంటున్నారు.ఎంతో అదృష్టవంతురాలు కాబట్టే ఇంతగా అర్థం చేసుకునే భర్త దొరికాడు అక్క. బావగారికి నువ్వంటే చాలా ఇష్టం రేపు మా పెళ్లి తరువాత మన ఇద్దరికీ వాళ్ల తేడా తెలియాలని నీ పేరుని బావగారు తన చేతి మీద పచ్చబొట్టు పొడి పిచ్చుకున్నారు అంది.

ఈ విషయాలన్నీ తెలిసాక రమ్య కంటి నుండి నీరు ధారపాతంగా కారింది వెంటనే తన భర్త కాళ్ళ మీద పడి క్షమాపణ చెప్పాలనుకుంది కానీ వినయ్ తనతో ఏం మాట్లాడకుండా మౌనం గా ఉంటుం డటంతో ఏమి మాట్లాడలేకపోయింది స్వప్నని తన ఇంటి దగ్గర దించి పాపకి బొమ్మలు





బట్టలు కొనిచ్చి స్వప్నకి కూడా డబ్బులు ఇచ్చి రమ్య ఇంకా వినయ్ వెనక్కి తిరిగి వచ్చారు.ఇంటికి వచ్చాక కూడా వినయ్  పట్టించుకోలేదు రమ్యని మాట్లాడుతున్న పట్టించుకోకుండా దూరంగా ఉంటం మొదలుపెట్టాడు. రమ్య ఏం చేయాలో అర్థం కాక చాలా బాధపడింది ఆ రోజు శనివారం ఆఫీస్ కి వెళ్తున్న వినయ్ తో నేను ఈరోజు పూజ చేసుకోవాలనుకుంటున్నాను కొంచెం మీరు అనుమతి ఇవ్వాలి అని తలకాయ ఉంచుకొని అడిగింది కొంత డబ్బు తీసి టేబుల్ మీద పెట్టి ఏమైనా కావాలంటే కొనుక్కో ఇంకా ఏమైనా కావాలంటే చెప్పు తీసుకొస్తాను అని పనిమనిషిని సహాయంగా ఉంచుకో అని చెప్పి వెళ్ళిపోయాడు అతను.

ఆ రోజు సాయంత్రం  పేరంటం జరుగుతుండగా వచ్చాడు వినయ్ మంచి చీర కట్టుకొని తలలో పూలు నిండుగా అలంకరించుకొని పూజ చేసుకున్న తన భార్యను చూసి తనకే ముచ్చటగా అనిపించింది,అయినా ఏం మాట్లాడకుండా బెడ్ రూమ్ లోకి వెళ్లి ఫ్రెష్ అయి వచ్చాడు.వచ్చిన తన చేతికి అక్షింతలు ఇచ్చి దీవించమని అడిగింది రమ్య అందరి ముందు ఏం మాట్లాడకుండా అక్షంతలు వేసి వెళ్ళిపోయాడు అతను.

రాత్రికి ఇంటికి వచ్చిన తర్వాత భోజనం చేసి ఎప్పటిలానే పడుకుంటానికి తన గదిలోకి వెళ్ళాడు కానీ రమ్య కూడా వచ్చి తన పక్కన పడుకోవటంతో ఉలిక్కిపడలేచి ఏంటన్నట్టు చూసినా అతనికి చేసిన పూజ ఫలించాలంటే భర్త పక్కనే ఉండాలంట అని అమాయకంగా చెప్పింది తను ఏం మాట్లాడకుండా మౌనంగా తిరిగి పడుకున్నాడు అతను.  రమ్య కూడా బాధగా పక్కకు తిరిగి పడుకుంది తన మెలకువగా ఉండటంతో ఏమి మాట్లాడలేదు అతను రమ్యనే దేవుడు నా పూజ కరుణిస్తాడా లేదా అని ఆలోచిస్తున్నాను నా కోరిక తీరుతుందా అని అడిగింది ఏంటది అన్నాడు అతను మీరు నన్ను క్షమించాలని ఉపవాసం ఉండి పూజ చేసుకున్నాను అని అంది ఆ మాటతో అతనికి బాధేసిన మౌనంగానే ఉన్నాడు. నేను చేసింది తప్పే నన్ను క్షమించండి మిమ్మల్ని ఎంతో బాధపెట్టాను మీ గురించి తెలియక అలా అనడం నా తప్పే మీ తమ్ముని కూడా క్షమించారు నన్ను క్షమించరా ఎందుకంటే నేను బయట దానినా అని బాధపడింది.

ఆ మాటతో ఒక్కసారిగా లేచి కూర్చున్నాడు అతను,నువ్వు బయట దానివి అని కాదు వాడు నా సొంత తమ్ముడని కాదు ఆరు నెలల పాటు నేను నిన్ను ముట్టుకోలేదు నువ్వు కాపురానికి వచ్చిన రెండు నెలలు అవుతున్న కూడా నిన్ను ముట్టుకోలేదు నేను నీ మాటకి నీ ఇష్టానికి ఇచ్చిన విలువ అది అలాంటిది ఒక అమ్మాయిని చెరిచనని మోసగాడు అని అంత నీచంగా ఎలా అనుకున్నావు నేను నిజంగా అలాంటి వాడిని అయి ఉంటే భర్తగా నీ మీద ఎప్పుడూ అధికారం చలాయించే వాడిని కానీ ఇన్ని నెలలు నేను ముట్టుకోకుండా ఉండేవాడిని కాదు కదా కనీసం ఇది కూడా ఆలోచించలేదు నువ్వు. నిజాన్నిరూపణ అయ్యేవరకు అయినా ఆగాల్సింది నింద ఏసి అలా వదిలేసి వెళ్ళిపోయావు ఒంటరి వాడినైపోయినట్టు అనిపించింది కనీసం నేను తప్పు చేయలేదు అని నమ్మే వాళ్ళు ఒక్కడైనా నా పక్కన ఉంటే బాగుండు అనిపించింది అదృష్టానికి నెట్లో దీని గురించి సర్చ్ చేస్తే కవలలుకు ఒకటే డిఎన్ఎ నే ఉంటుందని తెలియడం వల్ల అనుమానం వచ్చింది కానీ ఒకవేళ నిరూపించకపోయి ఉంటే చెయ్యని తప్పుకి నేనే నిందని మోస్తూ ఉండేవాడిని జీవితాంతం అది ఎంత నరకం అన్నాడు.

చెప్తున్నాను కదా నన్ను క్షమించండి మీరు క్షమించే వారికి నాకు మనశ్శాంతి ఉండదు ఇప్పుడు నేను మిమ్మల్ని చాలా ప్రేమిస్తున్నాను ఏడుస్తూ చెప్పింది తను. ప్రేమగా తన కళ్ళు తెరిచి నీకు నేనంటే ఇష్టం లేదు కాబట్టే దూరంగా ఉంటున్నాను లేదంటే నేనెందుకు నిన్ను దూరం చేసుకుంటాను నువ్వంటే నాకు చాలా ఇష్టం అని అన్నాడు.దాంతో రమ్య మోహం సంతోషంతో వెలిగిపోయింది.అయితే నన్ను క్షమించినట్టేనా అని అడిగింది కళ్ళు తుడుచుకుంటూ నీ మీద నాకేం కోపం లేదు అని సంతోషంగా చెప్పాడు అతను హమ్మాయా





మొత్తానికి నన్ను క్షమించారు చాలు అని అంటుండగా నేను నిన్ను క్షమించాను అని చెప్పలేదు నువ్వంటే ఇష్టమని చెప్పాను అన్నాడు. అదేంటి అంటే ఇంతకాలం దూరం పెట్టి ఇప్పుడు క్షమించమంటే క్షమిస్తానా అని కొంటెగా అన్నాడు దాంతో రమ్య నవ్వుతో ప్రేమగా అతన్ని హత్తుకుంది.

ఇద్దరూ అలానే కాసేపు తన్మయత్వంలో ఉండిపోయారు తర్వాత అతను రమ్యని తీసుకొని మంచం మీద పడుకోబెట్టి ప్రేమగా ముద్దు పెట్టాడు ఈసారి రమ్య ఏమిచెప్పలేదు ఇంకా దగ్గరగా వెళ్లి ఇంకోసారి ముద్దు పెట్టబోతుండగా చెయి అడ్డు పెట్టి ఈరోజు పూజ చేసుకున్నాను కాబట్టి కుదరదు అని అంది

సిగ్గుపడుతూ దాంతో నీరసం ఆవరించిన వినయ్ పక్కకి తొలగి ఈరోజు ఉపవాసం ఉండి పూజ చేసుకున్నావు నీరసంగా ఉన్నావు కాబట్టి వదిలేస్తున్న అని తనని పొదివి పట్టుకుని దగ్గరికి తీసుకొని రేపు రాత్రికి మాత్రం వదలను అని చెప్పి ఇంకా దగ్గరికి వచ్చి ఏం చేయకూడదు అని గుర్తు వచ్చి వదిలేసి పక్కకు తిరిగి అఇష్టంగానే పడుకున్నాడు.మర్నాడు రాత్రి అందంగా అలంకరించుకొని బెడ్ రూమ్లో భార్య కోసం ఎదురు చూస్తున్న వినయ్కి దేవకన్యలా తయారయ్యి వచ్చిన తన భార్యని చూస్తూనే ఆగలేకపోయాడు.

ఒక్కసారిగా ఆమె మీదకి దూకడంతో ఆమె భయంతో అతని గట్టిగా వాటేసుకుంది అతను ఆమెని ఇంకా పొందికగా పొదివి పట్టుకున్నాడు ఆడ స్పర్శ తగలగానే అతని శరీరం వేడెక్కింది తొలిసారి పురుష స్పర్శ సోకిన ఆమె పరిస్థితి కూడా అంతే.తన పెదాలతో ఆమె పెదాలను తన చేతులతో ఆమె శరీరాన్ని ఆర్తిగా స్పృశిస్తున్నా అతని చేష్టలకి అడ్డు చెప్పలేని ఆమె అతన్ని మరింత హత్తుకుంది.అతని చేతులు సన్నటి ఆమె నడుముని పట్టుకున్నాయి,ఆమె కురుల నుండి వస్తున్న గమ్మత్తైన వాసన అతన్ని ఏదో చేస్తోంది. ఇద్దరిలో ఏదో తెలియని ఆత్రుత ఏదో చేసేయాలని ఆరాటం ఇద్దరి శరీరాలు వేడెక్కి పోవడంతో ఒకరిని ఒకరినొకరు ఆత్రంగా పెనవేసుకున్నారు.అతను ఆత్రంగా ముద్దులు పెడుతూ ఆపి ఏమైనా ఇబ్బందిగా ఉందా చిన్నగా చెవి దగ్గర అడిగాడు

ఇంతకాలం ఈ ప్రేమని మిస్ అయినందుకు బాధగా ఉంది అని అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అంది. నిజమా !అని అతను అంటె ఈ మాటలేనా చేసేదేమన్నా ఉందా అని కొంటెగా అంది తను ఇప్పుడేగా దేవి అనుమతి అయింది ఇప్పుడు చూడు నా ప్రతాపం అంటూ రెచ్చిపోయాడు అతను అలా ఇద్దరు ఎంతసేపు ఆనంద సాగరంలో మునిగిపోయారు తెలియదు.అలసిన ఆమె అతని ఎదపై వాలి సేద తీరింది. ఆ ఇంటి మీద కాస్తున్న వెన్నెల వారి జీవితాలలో కూడా అమృత ధారగా వాలిపోయింది.

సమాప్తం

# నవ్వండి ప్లీజ్ !





**నవ్వటం ఒక యోగం ,**

**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**ఆ తరువాత మీ ఇష్టం**















కథ

# అద్భుతం ఒక్క సారే

పి. వి. ఆర్. శివకుమార్

వేపుడుపాలెం పెళ్ళికి వెళ్ళటానికి భర్త ఒప్పుకొనేసరికి అమ్ములుకి సంతోషంతో మాట రాలేదు.

పెళ్ళిళ్ళన్నా, ప్రయాణాలన్నా చినబాబుకి చుక్కెదురు. 'శలవు లేదు' అన్న ఒక్క మాటతో ఆ ప్రపోజల్ని కొట్టిపడేస్తాడు.

ఫ్యాక్టరీలో పని వత్తిడి ఉండేమాట నిజమే గానీ, 'అలాగని ఫ్యాక్టరీ ఉద్యోగులు ఎవ్వరూ పెళ్ళిళ్ళకీ, పేరంటాలకీ వెళ్ళకుండా ఉంటున్నారా?' అంటూ సాధిస్తుంది అమ్ములు. ఉపయోగం లేని, జవాబు రాని సాధింపు.

ఈసారి మాత్రం తాను వేసిన పాచిక పారినందుకు ఆమె సంతోషించింది.

"నిజంగానే ఒప్పుకుంటున్నారా?" అంత సంతోషంలోనూ, అనుమానంగా అడిగింది.

"వెళ్దువు గానివిలే." అన్నాడు చినబాబు బింకంగా.

"మరి మీరు?" అడిగింది.

"పెళ్ళినాటికి వస్తాను."

"పెళ్ళినాటికి వచ్చినా ఫరవాలేదు, ఆ తరవాత మాత్రం రెండు రోజులైనా ఉంటేనే..."

సాగదీస్తూ, అతడి మొహంలోకి కవ్వింపుగా చూస్తూ అంది అమ్ములు. ఆ కవ్వింపు చూపుకి చినబాబు మనసు జిల్లుమంది.

"అసలు నువ్వు ముందుగా ఎందుకు వెళ్ళాలి? అదీ పది రోజులు ముందుగా నన్నొదిలి పెట్టి? ఇద్దరం కలిసే

వెళ్దాం గా." ఆమెకు దగ్గరగా జరిగే ప్రయత్నం చేశాడు.

"మీరేం తక్కువ వారా? పది రోజుల బాకీ ఒక్క రోజులో తీర్చేసుకుంటారుగా! ఇప్పటికి ఆగండి."

"బాకీ వసూలు! అక్కడ... ఆ నిప్పుల కొలిమిలో... ఆ పెళ్ళింట.. నిండు జనం మధ్య..."

"కామాతురాణాం న భయం న లజ్జ... కాదు... జనభయం అన్నారుట."

కొంటెగా నవ్వి, అతడికి దూరంగా జరుగుతూ తుర్రుమంది అమ్ములు.

'ఆ ఊరు... ఆ తోట... ఆకుపచ్చని బయలు... ఆ చేను... ఆ మంచె... అన్నీ ఉంటాయిలే...'

ఆమె తీస్తున్న కూనిరాగం చెవిన పడుతుంటే, మత్తెక్కిన ఆలోచనలతో కలల తీరానికి నడిచాడు చినబాబు.

'ఎందుకంత కలవరించటం? ఇప్పుడు మాత్రం, ఇక్కడ మాత్రం ఇద్దరేగా ఉన్నది? ఏ రాత్రి నీ రాత్రి కాదు? ఏ పూట షడ్రుచులు వార్చటం లేదు, పడకింట నీ నెచ్చెలి?'

ఆత్మ విస్తు పోతూ చిరాకుపడింది.

'ఏం మాట్లాడుతున్నావ్? వంటరి సంసారాల్లో ప్రతి రాత్రి మన్మధ పోరాటాలు చేసుకునే వాళ్ళు కూడా



విహారాల పేరుతో విలాస ప్రదేశాలకు ఎందుకు వెళతారు? అనుభవం అదే – కానీ అనుభూతిలో తేడా లేదా? ఆ ఊరి స్టార్ హోటల్ గది అయినా, ఈ ఇంటి పడకిల్లు అయినా ఒకటే అనుకుంటే, అలా ఎందుకు వెళ్తున్నారు? ఈ చిన్న విషయం నీకు అర్థం కాదా?"

తానూ ఆత్మ మీద చిరాకు పడ్డాడు చినబాబు. చిన్నబుచ్చుకుని మిన్నకుండి పోయింది అంతరాత్మ.

అక్కడినుంచీ మొదలయింది అమ్ములు హడావిడి. పెళ్లి ఆమె పెద్దమ్మ చిన్నకూతురిది. తల్లి తరపు కుటుంబాల్లో అదే ఆఖరి పెళ్లి కావటాన, ఆమె తరపు బంధుమిత్రులందరూ వస్తారు. అన్నేళ్ల తరవాత కజిన్స్ అందరినీ ఒకేసారి కలిసే అవకాశం వస్తుంది' అన్న ఆశ ఆమెది.

పిడుగురాళ్ళకి పాతిక కిలోమీటర్ల దూరంలో ఉన్న వేపుడుపాలెం అమ్ములు పుట్టిల్లు.

'మండే వేసవి ఎండల్లో వేపుడుపాలెం వెళ్ళటం అంటే, చెప్పుల్లేని కాళ్లతో నిప్పులమీద నడవటమే' అన్నది చినబాబు నిశ్చితాభిప్రాయం. ఎండలకి భయపడే, చినబాబు అత్తరింటికి వెళ్లడమనే మాటే తలపెట్టడు. పెళ్ళయిన తరవాత ఈ మూడేళ్ళలోనూ కేవలం రెండుసార్లే వెళ్ళాడు– అదీ ఒక సంక్రాంతికీ, ఒక దసరాకీ... శీతాకాలం చూసుకుని మరీ వెళ్ళాడు.

ఇప్పుడీ కజిన్ మరదలి పెళ్లి! వాళ్ళూ చినబాబుని స్వంత అల్లుడిని పిలిచినట్టే పిలిచారు. అప్పటికీ అతడు మెత్తబడలేదు.

"మీరు రాకపోయినా, నాకు తప్పదు. పెద్దమ్మకు నేనంటే ప్రాణం. పెద్దమ్మ కూతురు నాకు ప్రాణం.

పదిరోజుల ముందన్నా బయల్దేరి వెళ్ళక తప్పదు నాకు. అన్నాళ్ళూ పస్తులు ఉండక తప్పదు మీకు..." సాగదీస్తూ అంది అమ్ములు.

"నాకెందుకు పస్తులు, సుబ్బయ్య హోటలు ఉందిగా." బింకంగా అనేశాడు చినబాబు .

అమ్ములు అంతటితో ఆగలేదు.

"ఆ సుబ్బయ్య హోటలు అన్ని ఆకళ్ళూ తీరుస్తుందా? మరే రకం పస్తులూ ఉండవా? పోనివ్వండి, ఏమిటో, మూడేళ్ళ తరవాత మళ్ళీ మన పొలంలో, మంచె మీద... చల్లని పండు వెన్నెల్లో ...ఏవేవో ఊహించుకున్నాను. ప్రాప్తం ఉండాలికదా !"

మొగుడికేసి, ఓరగా చూస్తూ, తన 'అమ్ములు' పొది లోంచి, వాడని ఓ వాడి బాణాన్ని తీసి, సూటిగా విసిరింది.

అతడి బలమైన బలహీనత మీద తగిలిన ఆ దెబ్బతో, ఉలిక్కిపడ్డాడు చినబాబు.

"ఏమిటంటున్నావ్? అదెలా సాధ్యం?"

దారిలోకి వస్తున్న మొగుణ్ణి చూసి, దారి కాచిన వేటగాడిలా ఒడుపుగా వల విసిరింది అమ్ములు.

"ఇప్పుడు మనం వెళ్ళేది వేసవి కాలంలో. మిగతాదంతా నేను చూసుకుందామనుకున్నాను. అయినా,

నా మొహం, మీరు అంటూ వస్తే కదా! మీకు ఎప్పటిలాగే సెలవుల ప్రాబ్లమూ..." బెట్టు చూపుతూ అంది.

"ఉఁ. సరే, అలాగే కానీయ్."
అన్నాడు వలలో చిక్కిన చినబాబు, వేపుడుపాలెం ప్రయాణానికి పచ్చ జండా చూపిస్తూ.

ఇంతకీ చినబాబు బలహీనత ఏమిటంటే, అత్తారింట్లో(?) జరిగిన 'మొదటి రాత్రి' కార్యక్రమం!

చినబాబు పుట్టింది, పెరిగిందీ, ఉద్యోగం చేస్తున్నదీ కూడా మహా నగరాలలోనే కావటం వల్ల చిన్నప్పటి నుంచీ అతడికి పల్లెటూళ్ళంటే మోజు. సినిమాల్లో చూసి, కథల్లో చదివి, 'పల్లెటూళ్ళలో ప్రకృతి ఒళ్ళు విరుచుకుంటున్న కన్నెపిల్లలా మత్తు గొలుపుతూ ఆకర్షిస్తుంది' అన్న అభిప్రాయం అతడిలో పాతుకుపోయింది. చెట్లూ, చెమలూ, గట్లూ, పుట్టలంటే గ్లామర్ ఏర్పడిపోయింది. అవన్నీ ఏనాడూ అతడు చూసింది లేదు గనుక, పల్లెటూరి సంబంధం అనగానే ఎగిరి



గంతేశాడు.

వేపుదుపాలెం పక్కా పల్లెటూరు. చినబాబు మామగారిది పెద్ద భూస్వాముల కుటుంబం.

'పెళ్లి పల్లెటూళ్ళో చేసున్నారు' అనగానే, ఉత్సాహంగా తరలి వెళ్ళిన చినబాబు ఒక్క రోజుకే పిచ్చెత్తిపోయాడు. కారణం ఆ నిండు వేసవి వాతావరణంలో ఇగిరిపోయిన పల్లెటూరి అందాలు ఆవిరైపోయి దర్శనమిచ్చాయి.

ముంత మావిళ్ళూ, తాటి ముంజలూ, కొబ్బరి బొండాలూ ఎంత నచ్చినా, వాళ్ళని పగలదీసే ఎండలు అతడి కలల్ని ఎండేసి, ఒళ్ళంతా పేల్చేశాయి. రెండు రోజుల్లో ఒళ్ళంతా ఎర్రబడి అట్టు తేలింది. ఆడ పెళ్లి వారు సాన మీద అరగదీసిన మంచి గంధం వెండి గిన్నె నిండా పంపారు. ఆ గంధం ఒంటినిండా పట్టించి, రోజంతా ఏసీ రూము లోనే కూర్చున్నా, జిడ్డెక్కిపోతున్న ఒళ్ళు పిచ్చెక్కిపోయేలా చేసింది.

'ఎప్పుడు పెళ్లి తంతు ముగుస్తుందా, ఎప్పుడు పెళ్ళికూతుర్ని తీసుకుని ఆ ఎండల్లోంచి బయటపడదామా' అని రోజులు లెక్కబెట్టుకున్న చినబాబు, ఏమాత్రం ఊహించని విధంగా జరిగిన 'అసలు రాత్రి' ఏర్పాట్లకి  అదిరిపోయాడు.

రసికుడైన అతడి మామగారు ఆ రాత్రి ఇంటిలో అమ్మలక్కల మధ్య తంతు పూర్తికాగానే, కొత్త జంటని అసలు కార్యక్రమం కోసం తన పొలంలోకి పంపే ఏర్పాటు చేశాడు. పొరబాటున గూడా అటువైపుకి ఎవ్వరూ రాకుండా పొలం నాలుగు వైపులా, పాలేర్లతో కట్టుదిట్టమైన కాపలాకూడా పెట్టాడు.

ఉక్కపోతున్న ఇంటి వాతావరణానికి, కృత్రిమ వాతావరణం ఇస్తున్న ఏసీ గదికీ దూరంగా, దూరంగా ఉన్న పంట కాలవ మీది నుంచి వస్తున్న గాలుల చల్లదనంలో, దూరంగా ఆకాశంలో ఉన్నా, తమమీద కురిపిస్తున్న చలువలతో దగ్గరితనాన్ని అందిస్తున్న చందమామ సమక్షంలో, ఎకరాల విశాలమైన చేనుకి నడిమధ్య ఉన్న మంచె మీద, ఆహ్లాదకరమైన వాతావరణంలో, సంపూర్ణ ఏకాంతంలో కొత్తగా తనదైన కాంత పరిష్వంగంలో అద్భుతమైన మొదటి అనుభవం అందుకున్నాడు చినబాబు.

చినబాబుకి ఎక్కువ సెలవులు లేని కారణాన, ముందే అనుకున్న ప్రకారం మూడు రాత్రుల ముచ్చట ఒక్క రాత్రి తోనే ముగించుకుని, తిరుగు ప్రయాణం కావలసి వచ్చింది. అటువంటి వాతావరణం మూడు రోజులపాటు అనుభవించలేకపోయినందుకు అతడు చాలా ఆశాభంగం చెందాడు. ఆ ఒక్క రాత్రి అద్భుతమైన అనుభవం అతడి మనసులో ముద్రించుకు పోయింది. ఆ తరవాత రెండు సార్లు అత్తవారింటికి వెళ్ళినా, మళ్ళీ అలాంటి ఏర్పాటు జరగలేదు. అతడి మామగారికి మళ్ళీ అటువంటి ఐడియా వచ్చేదేమోగానీ, దసరాల్లో వానలు, సంక్రాంతికి చలి, పొగ మంచు మూలంగా వాతావరణమూ అనుకూలించలేదు. చినబాబు కోరిక కలల్లోనే ఉండిపోయింది.

అమ్ములు బయల్దేరి వెళ్ళి వారం రోజులైంది. చినబాబు రోజులు లెక్క పెట్టుకుంటూ గడిపేశాడు. వెళ్ళేముందు అమ్ములు చూపిన ఆశకి, చినబాబు ఆశలకి రెక్కలొచ్చాయి. మళ్ళీ శోభనం జరుగుతుందన్నంత ఉత్సాహంగా ఉన్నాడు. అందుకు వారం రోజుల విరహం తోడైంది. పెళ్ళికి ముందు రోజే వేపుదుపాలెం చేరుకున్నాడు. అల్లుడి మర్యాదలు బాగా జరిగాయి, ఇటు అత్తవారినుంచీ, అటు పెద్దత్తవారి నుంచీ.

పెళ్లి పందిట్లో, అమ్ములు పెళ్ళికూతురికన్న మెరిసిపోతూ తిరుగుతూ, విరహంతో వేగుతున్న చినబాబుని ఊరించి చంపింది. దొరికీ దొరక్కుండా తిరుగుతున్న అమ్ములిని, స్టోర్ రూమ్ లో కాపు వేసి బంధించాడు చివరికి.

"వదలండి. పట్టుచీరె నలిగిపోతుంది." పట్టు విడిపించుకోకుండానే ముద్దుగా గునిసింది  అమ్ములు.

" పట్టు కాదు విడిపించుకోవలసింది — పట్టుచీరెనే! ఏం ఫరవాలేదు. పెళ్ళింట పట్టు చీరెలకి కొదవా?





బయటపడే ముందు మరో చీరె నేనే కడతాను."

"ఆలస్యమైతే, నేను బయటపడేలోగా విషయమే బయటపడుతుంది. ఇది బట్టల గది కాదు, బెల్లం బుట్టల గది. బుట్ట తీసుకోవటానికి పావుగంట పట్టిందని చెప్పుకోనా?"

దబా 'యింపుగా' అడిగింది.

"బుట్ట తీసుకోవటానికి కాదు, బెట్టు తీసుకోవటానికి సమయం పట్టిందని చెప్పు. 'బెల్లం కోసం వెళితే, చెరుకు గడ దొరికింది. గానుగ ఆడించి, బెల్లం కాగటానికి కాచుకున్నాను. అందుకే ఆలస్య మైంద'ని చెప్పు."

"మాటలకేం కొదవ లేదు..." సాగదీసింది అమ్ములు.

"అయ్యో, అదా నీ బాధ. సరే, చేతలకీ కొదవలేకుండా చూపనా?"

తన కరాలతో కనికరం లేకుండా ఆమె బుగ్గలని ఒత్తేస్తూ, ఆమె ముఖ కమలం పైకి భ్రమరమై వాలిపోయాడు చినబాబు. తేనెటీగలా కసుక్కన అతడి చెవి తమ్మి కొరికి, తప్పిన పట్టుకి దూరం జరిగి, కిలకిలా నవ్వింది అమ్ములు.

'రాక్షసీ' అంటూ చిన్నగా అరిచి, అడిగాడు, "ఇంతకీ మన మంచె సంగతి చూస్తున్నావా?"

"భలే వారే! మంచె దొరకటానికి ఇప్పుడు జరుగుతున్నదేమన్నా మన పెళ్ళా?" కవ్వింపుగా నవ్వింది అమ్ములు.

"అదేం మాట? నువ్వు ఆ మాట ఇచ్చావనే కదా నేను వచ్చింది?" ప్రణయ కోపం తన్నుకు రాగా, అన్నాడు చినబాబు.

"మాట మూట గట్టి, మామిడి చెట్టుమీద పెట్టేసాను." అల్లరిగా అంది.

"ఛప్... నా ఉత్సాహం మీద నీళ్లు చల్లేస్తున్నావ్." ఉక్రోషంగా అరిచాడు.

"గొంతు తగ్గించండి మహానుభావా, ఇది పెళ్లి వారి స్టోర్ రూమ్. మన బెడ్ రూమ్ కాదు. ఎవరైనా వినగలరు."

తమ్మె కొరికిన చెవిలోనే నెమ్మదిగా ఊదింది, " రేపు ఉదయం పెళ్లి కదా. రేపు రాత్రికే వాళ్ళకి శోభనం. వెన్యూ అదే. నేనే సజెస్ట్ చేసాను... అలా కొట్టేటట్టు చూడకండి– అందులోనే మన స్వార్థం ఉంది. ఎల్లుండి మధ్యాహ్నానికల్లా వాళ్ళు వెళ్లిపోతారు. వాళ్ళు అలా వెళ్ళగానే, ఎల్లుండి రాత్రి అక్కడే మన సెట్టింగ్ అని అమ్మతో చెప్పే బాధ్యత నాదీ. కాదనే ప్రసక్తే లేదు – ఎలాగూ ఇక్కడ ఇంకెవ్వరూ మిగలరుగనుక."

సంతోషంగా ఆమెని కౌగలించేసుకున్నాడు చినబాబు. అతడి బుగ్గ కొరికి పారిపోయింది అమ్ములు.

అయితే, అనుకున్నది అనుకున్నట్టుగా జరగలేదు.

కొత్త జంట బయలుదేరుతుండగా, 'అక్క నాతో రావాలి' అని గట్టిగా పట్టుబట్టింది పెళ్ళికూతురు. 'చచ్చాను.' అనుకుంది అమ్ములు.

"నేను రాలేను. ఆయన ఎల్లుండి బయలుదేరాలంటున్నారు." అంది.

"అల్లుడికి మేం సర్ది చెబుతాం లేమ్మా. చెల్లి అంతగా అడుగుతోంది కదా, వెళ్ళిరా. ఆ కొత్త ప్రదేశంలో, తోడుగా నువ్వుంటే ఆమెకి ధైర్యంగా ఉంటుంది. రేపొక్కరోజు, అంతే. ఎల్లుండి ఉదయానికి వచ్చేయవచ్చు."

అని బలవంత పెట్టింది ఆమె పెద్దమ్మ.

నిరాశగా చూస్తున్న భర్త చూపులు తట్టుకోలేకపోయింది అమ్ములు. ఆమె కళ్ళలోనూ నీళ్లు తిరిగాయి. ఎవరూ చూడకుండా తుడుచుకుంది.

అమ్ములు వెళ్లిన రాత్రి, "నాకు ఇంట్లో ఉక్కగా ఉంది. నే పోయి పొలంలో మంచె మీద పడుకుంటాను."

కచ్చగా అన్నాడు చినబాబు.

"వంటరిగా అంతదూరం ఎందుకు అల్లుడూ, చల్లగాలి కావాలంటే, నీ మంచం ఆరుబయట, వేప చెట్ల కింద వేయిస్తాను." అన్నాడు

SUMATHI TV Channel సుమతి



మామగారు. 'వంటరిగా' అన్న
ఆయన మాటల్లో శ్లేష అర్ధమై,
మరేమీ అనలేక, మాట్లాడకుండా
అక్కడే పడుకున్నాడు. నిస్పృహ మీద
నిద్ర అదే పట్టేసింది.

మూడోనాడు భోజనాల వేళకి
వచ్చేశారు పెళ్లికొడుకు ఇంటికి
వెళ్లిన బృందం.

"ఇవాళ ఇక మనదే రాజ్యం, కదూ."
అన్నాడు నెమ్మదిగా, అమ్ములుతో
చినబాబు. ఆమె బొటనవేలు పైకెత్తి
చూపింది.

అయితే, చందమామ
బొటనవేలు కిందికి చూపాడు.
సాయంత్రం అవుతుండగానే
మదపుటేనుగుల్లా ఆకాశం నిండా
పరుచుకుపోయాయి కరిమబ్బులు.
చూస్తుండగానే, అవి తొండాలతో
నీళ్ళ ధారలు చిమ్ముతున్నట్టుగా
కుంభ వృష్టి మొదలైంది. అకాల
వర్షానికి అంతా విస్తుపోయారు.

"పోనీలే, పెళ్లి సంబరం అంతా
ముగిశాక వచ్చింది" అని
ఊపిరిపీల్చుకున్నారు.

ఊపిరి ఆగిపోయిందల్లా
చినబాబుకే! అతడితోపాటు
అమ్ములుకే!

ఆ రాత్రి గదిలోకి వచ్చిన అమ్ములు
మొహం నిండా నీలినీడలు,
కళ్ళనిండా నీళ్లు!

"పొరబాటు చేసాను. నేను
మొన్న వాళ్ళతో వెళ్ళకుండా
ఉండవలసింది." డగ్గుత్తికతో అంది.

చినబాబుదీ అదే పరిస్థితి. అయితే,
అతడే ముందుగా తేరుకున్నాడు.
భార్యని ప్రేమగా దగ్గరకు
తీసుకున్నాడు,

"పోనీయ్ అమ్మూ, డోంట్ వర్రీ.
అద్భుతాలు అస్తమానం జరగవ్.
ఒక్కటంటే ఒక్కసారే జరిగినప్పుడే
అది అద్భుతం అవుతుంది.
అస్తమానం జరిగితే, వాటిని అసలు
అద్భుతాలే అనం. మరోసారి
జరిగితే, బహుశః మొదటి
అనుభవం తాలూకు అనుభూతి
విలువ కూడా తగ్గిపోతుందేమో!
వానకి చల్లబడ్డ వాతావరణంలో
ఈ గది కూడా మనకి స్వర్గమే.
సర్దుకుపోదాం." అనునయించాడు
భార్యని. అతడి ఒడిలో
ఒదిగిపోయింది అమ్ములు.

సమాప్తం





# కుమారస్వామి వృత్తాంతం



ఆచార్య ఇరపని మాధవి

పూర్వం ఒకసారి ఇంద్రుడు రాక్షసులతో యుద్ధం చేసి ఓడిపోయి దేవతలతో కలిసి మానసమనే పర్వతానికి పారిపోయి తలదాచుకున్నాడు. రాక్షసులను జయించగలిగిన సేనాపతి ఎప్పుడు లభిస్తాడో అని విచారిస్తూ ఏకాంతంలో ఉండిపోయాడు.

కేశి అనే రాక్షసుడు దేవసేన అనే కన్యను బలవంతాన చెరబట్టి తీసుకొని పోతుండగా ఆమె సహాయార్థం ఎలుగెత్తి మొరపెట్టుకుంది. ఇంద్రుడు వజ్రాయుధంతో రంగంలోకి దిగి కేశిని పారద్రోలి దేవసేనను రక్షించాడు. ఆమె అరిష్టనేమి అనే ప్రజాపతి కూతురు. ఆమె తన అక్క దైత్యసేనతో కలిసి తండ్రి అనుమతి పొంది మానస పర్వత ప్రాంతంలో విహరిస్తూ ఉండగా కేశి వారిని అనేక పర్యాయాలు సమీపించి ఎంతో వింత మదన వికార చేష్టలు ప్రదర్శించి వారిని ఆకర్షించ ప్రయత్నించాడు.



అతడిచేష్టలు దైత్యసేనకు సమ్మతమయ్యాయి కాని దేవసేనకు ప్రీతి కలిగించలేదు. కేశి దైత్యసేనను ఆకట్టుకొని ఆమెను వశం చేసుకొని తీసుకొనిపోయాడు. ఆ తర్వాత దేవసేనను కూడా బలవంతంగా వశంచేసుకొనటానికి ప్రయత్నించాడు. ఇంద్రుడు రంగంలోకి దూకి ఆమెను రక్షించాడు. దేవసేన చరిత్రను తెలుసుకున్న ఇంద్రుడు ఆమెను ఒక వరాన్ని కోరుకోమని అడిగాడు. దేవసేన తండ్రి అరిష్టనేమి తన కూతురికి ప్రసిద్ధ పౌరుషవంతుడైన పురుషుడు భర్తకాగలడని చెప్పి ఉన్నాడు. దేవసేన ఆ సంగతి ఇంద్రుడికి తెలిపి, తనకు అటువంటి భర్తను చేకూర్చి పెట్టమని వేడుకొన్నది. తన భర్త దేవదానవులకు అజేయుడై ఉండాలని, భయంకర శత్రువులను తునుమాడగలిగి ఉండాలని, మూడు లోకాలను రక్షించగలగాలని, ఇంద్రుడికి స్నేహితుడై ఉండాలని, ఉత్తమ గుణశోభితుడై ఉండాలని దేవసేన కోరుకుంది. అటువంటి భర్తను తనకు కూర్చుమని వేడుకున్నది.

ఆమె భర్త ఎవ్వరై ఉంటాడా? అని ఇంద్రుడు కొంతసేపు ఆలోచించాడు. అప్పటికి అన్ని కాలగ్రహ స్థితులను గమనించాడు. అది రౌద్ర ముహూర్తం. సూర్యచంద్రులు కలిసి ఉండే అమావాస్య తిథి ఆరంభం. ఉదయ సంధ్యారాగంలో ఎర్రబారిన సముద్ర జలం ఆ సమీపాన జరగబోయే దేవదానవ యుద్ధ సూచకం. సూర్యోదయ సమయంలో భృగువు,అంగీరసుడు మొదలైన మునులు అందించే



హవ్యాలను గ్రహించి అగ్నిదేవుడు సూర్య మండలంలో ప్రవేశిస్తున్న ముహూర్తమది . సూర్య సోమాగ్ని సమాగమం గల రౌద్ర ముహూర్తం అది. కాబట్టి దేవసేన భర్త కూడా సూర్య సోమాగ్ని తేజంతో పుట్టేవాడై ఉండాలని ఇంద్రుడు భావించాడు. ఆమెను బ్రహ్మ వద్దకు తీసుకొనిపోయాడు. ఆమెకు కానున్న భర్త ఎవరో తెలుపమని కోరాడు. ఆమె భర్త పరాక్రమవంతుడు, త్రిలోక రక్షకుడు, యశస్వి అవుతాడని, అతడు దేవసేనాపతి భావాన్ని పొంది దేవతలను రక్షిస్తాడని, ఆ సంఘటన త్వరలో జరుగుతుందని బ్రహ్మదేవుడు చెప్పాడు. ఇంద్రుడు సంతోషించాడు. కొంతసేపటికి సప్తర్షులు అమావాస్యా హోమం చేయబూనారు. మొదట అగ్నిని ఆహ్వానించారు. అతని ద్వారా హవ్యాలను అఖిల దేవతలకు అందించారు. ఆ యజ్ఞ సమయంలో సుందరులైన సప్తర్షుల భార్యలు శుచులై తనూవిలాసాలు విలసిల్లగా తమ తమ భర్తలకు యజ్ఞ కార్యంలో సహకరించారు. ఆయా సందర్భాలలో వారి అందచందాలను చూచిన అగ్నిదేవుడు వారిపై మరులుగొన్నాడు. గార్హపత్యాగ్నిలో ప్రవేశించి తన జ్వాలలతో మునిపత్నులను స్పర్శించాలనీ, కౌగిట చేర్చాలని ఉల్లాసపడ్డాడు. అంతలో ఆ యజ్ఞం ముగిసింది. కాని, అగ్నిదేవుడి విరహం పెరిగింది. సప్తర్షుల భార్యలు పొందు దుర్లభంగా భావించి అగ్నిదేవుడు ఒక అరణ్యానికి పోయి ఏకాంత స్థలంలో శరీర త్యాగం చేయాలని తలపెట్టాడు. ఆ సంగతి





అగ్నిదేవుడి భార్య అయిన స్వాహా దేవి గమనించింది. భర్తకు ప్రియం చేయాలని భావించి సప్తర్షులలో ఒకడైన అంగీరసుడి భార్య శివ అనే ఆమె రూపం ధరించి అగ్నిదేవుడిని సమీపించింది. సప్తర్షుల భార్యలందరూ మనోహర విలాసంతో కూడిన అగ్నిదేవుడి సౌందర్యానికి ఆకర్షితలై అతడి పొందు కోరి విరహంతో అక్కడికి వచ్చారనీ, ముందుగా పొందుకోరి శివ వచ్చినట్లుగా చెప్పింది . అగ్నిదేవుడు ఆమెను కాదంటే విరహంతో ప్రాణాలు వదులుతానని పలికి, అతడి వలపును కోరింది. అగ్ని



అనుకూలించాడు. శివ రూపంలో ఉన్న స్వాహా దేవి అగ్నిదేవుడు కోరిన కోరికలు తీర్చి అతడిని సంతోషపెట్టింది. అనంతరం అతడి తేజోధాతువును ధరించి ఆడ గరుడపక్షి రూపంలో ఆకసానికి ఎగసి, అత్యంత వేగంగా శ్వేత పర్వతానికి పోయి,

అక్కడ ఒకచోట రెల్లు గడ్డితో కప్పబడిన ఒక బంగారు కుండలో అగ్ని దేవుడి శుక్లాన్ని భద్రపరిచింది. ఆ విధంగా ఒక్క అరుంధతి రూపం తప్ప మిగిలిన ఆరుగురు మహర్షి భార్యల రూపాలను వరుసగా ధరించి, అగ్ని దేవుడితో క్రీడించి, అతడి శుక్రాన్ని క్రమంగా ఆ బంగారు పాత్రలో భద్రపరిచింది. అందులో నుండి సూర్య తేజంతో, పన్నెండు చేతులతో, ఆరు ముఖాలతో, దశ దిశలు వెలిగే ప్రకాశంతో, తేజోవంతుడైన కుమారస్వామి ఉద్భవించాడు.

కుమారోత్పత్తి క్రమం ఈ విధంగా సాగింది. శుక్లపక్ష పాడ్యమినాడు అగ్ని వీర్యం నిక్షేపింపబడింది. విదియనాడు గర్భం వ్యక్తమైంది. తదియనాడు కుమారుడి శరీరం ఆవిర్భవించింది. చతుర్థినాడు అది సకలావయ సంపూర్ణమైంది. పంచమినాడు కుమారస్వామి నిండు రూపంతో లేచి, ఆ కొండలో దాచబడి ఉన్న త్రిపుర సంహారంలో శివుడుపయోగించిన శివధనుస్సును పైకెత్తి అల్లెత్రాటిని మ్రోగించాడు. ఆ భయంకర ధ్వనికి ఐరావత సుప్రతీకాలనే ఏనుగులు కోపించి కుమారస్వామిపై దాడిచేయగా ఆ రెంటిని పట్టి రెండు చేతులతో నిలిపాడు. మరొక చేతిలో



సహజసిద్ధమైన శక్తిని, ఇంకొక చేతిలో విలాసంగా ధరించే కోడిని, రెండు చేతులతో పూరిస్తున్న శంఖాన్ని ధరించాడు. ఆరు ముఖాల్లో ఆరు చేతుల బొటనవ్రేళ్ళను ఉంచుకొని బాల్య క్రీడగా చీకుతూ, వాడి అయిన బాణంతో క్రౌంచపర్వతాన్ని భేదించాడు. శక్తిపాతంతో శ్వేత గిరి శిఖరాన్ని కూల్చాడు. ఆరు ముఖాలతో పెద్ద పెట్టున ఘోషించాడు. ఆ శబ్దానికి కులపర్వతాలు కంపించాయి. దిక్కులు బద్దలయ్యాయి. నేల గిరగిర తిరిగింది. సముద్రాలు సంక్షోభించాయి. సూర్యరథాశ్వాలు నలుదిక్కులకూ లాగాయి. ఆ మహోత్పాతాలకు భయపడి మునులు శాంతి క్రియలు చేశారు.

ఆ సమయాన చైత్రరథ నివాసులైన జనులు కుమారస్వామి అగ్నిదేవుడికి అంగీరఃప్రముఖ మునీంద్రుల సతుల వలన పుట్టిన బాలుడనీ, అతడి వలన అనర్థం కలిగిందనీ ఆక్రోశించారు. ఆ అపవాదులు విని సప్తర్షులలో వశిష్ఠుడు తప్ప మిగిలినవారు తమ భార్యలను వదిలిపెట్టారు. కొంతమంది జనులు ముని భార్యలు నిర్దోషులనీ, వారి వేషాలతో పతిని కూడింది అగ్ని భార్య స్వాహాదేవియే అని అన్నారు. ఈ వాదోపవాదాలను విన్న స్వాహాదేవి స్వయంగా సప్తర్షుల వద్దకు వెళ్లి తన వలన జరిగిన విశేషమంతా చెప్పి, ఋషిపత్నులు నిర్దోషులని విన్నవించింది. ఆమె ఎంత చెప్పినా ఋషులు ఆమె మాటలు పట్టించుకోలేదు. తమ భార్యలను ఏలుకోలేదు.

కుమారస్వామికి విశ్వామిత్రుడు జాతకర్మాది విధులు నిర్వహించాడు. దేవతలందరూ ఇంద్రుడి వద్దకు వెళ్లి కుమారస్వామి పరాక్రమాన్ని వినిపించి, అతడి వలన ఇంద్రపదవికి చేటు రాకుండా అతడిని వధించుమని హితవు చెప్పారు. ఇంద్రుడు కుమారస్వామిని చంపటానికి సప్తమాతృకలను నియోగించాడు. వారు కుమారస్వామి యొక్క మహాతేజస్సును చూచి భయపడి, వారు లోకమాతలు కాబట్టి అతడు కూడా వారిని మాతృభావంతో గౌరవించవలసిందిగా కోరారు.

(ఇంకా ఉంది )





సుధామ సృజన

# సప్తపదులు

(వినూత్న లఘుకవితా ప్రక్రియ)

నిర్వహణ

విహారి - శాంతమూర్తి

ఆద్యం
చోద్యం
సేద్యం చేసేవాడికి మిగిల్చింది రవంత ఖాద్యం!

గోగినేని రత్నాకరరావు
తెనాలి

కోపం
తాపం
మనిషి వ్యామోహానికి, క్రోధానికి మరో
రూపం
డాక్టర్ వరలక్ష్మి హరవే,
బెంగుళూరు

ఆట
పాట
సెలవుల్లో పిల్లల సెలవులు నిలువవు ఒకచోట

ఆలేటి పరంజ్యోతి
ఖమ్మం

శుద్ధి
బుద్ధి
స్వచ్ఛమైన ఆలోచనలతో, ఆచరణతో సాధించగలరు
అభివృద్ధి
కాళీపట్నపు శారద
హైదరాబాదు

ఉన్నది
చిన్నది
మనసు – సమస్యను పెద్దది చేసి చూపిస్తున్నది

వి శ్రీనివాస మూర్తి
హైదరాబాదు

శోధన
బోధన
కోటికొక్కడివని కొనియాడబడాలంటే తప్పదు కఠోర
సాధన.
భానుశ్రీ తిరుమల
విశాఖపట్నం.

కొక్కిరింత
వెక్కిరింత
చిన్ననాటి స్మృతులు యాదికొస్తే మనసంతా
పులకింత.
నాగరాజు.చుందూరి,లండన్

లగ్నం
నిమగ్నం
సప్తపదిలో తోడు అర్థమైతేనే –వైవాహికం అవిఘ్నం.
డోల రాజేశ్వర రావు,
పలాస.



# జీవితసత్యాల ఆవిష్కరణం -సామాజిక బ్రతుకు ఘటనల వ్యాఖ్యానం: సప్తపదులు



వాదం
జూదం
ఇందులో ఏది శృతిమించినా కలుగజేయు ఖేదం

కామేశ్వరి వాడ్రేవు
రాజమండ్రి

గాయం
కాయం
స్వాంతన ఇవ్వడానికి అందించు చేతనైన సాయం.

సాధన.తేరాల
ఖమ్మం.

సఫలం
విఫలం
మంచీచెడుల తారతమ్యం ఎరుగకుంటే
అనుభవిస్తారు ప్రతిఫలం.
సింహాద్రి వాణి
విజయవాడ

బూటకం
కాటకం
కనులు విప్పుకోని నేతల పాలనలో బృహన్నాటకం
రావెల పురుషోత్తమరావు
అమెరికా

వంట
ఇంట
వండినదైతేనే ఆరోగ్యమంట – బయటివాటితో
తప్పదు తంట!
రావూరి నరేశ్
సఖినేటిపల్లి.

సృజన
అనుసృజన
ఆశించి చేయకోయీ అనర్హులకు సదా భజన!

యన్.కే. నాగేశ్వరరావు,
పెనుగొండ.

పేరు
ఊరు
ఉనికిని తెలిపే గొప్ప సంకేతాల జోరు
యలమర్తి అనూరాధ
హైదరాబాద్

హామీ
బినామీ
దాచేసింది దోచేసింది బయటిపడితే గుండెల్లో సునామీ.
టీడీ కస్తూరి
హైదరాబాద్

   

ఆసక్తి కలవారు సప్తపదుల వాట్సప్ గ్రూప్ లో 9704867867 కు ఫోన్ చేసి చేరి నియమాలు తెలుసుకునిరాయండి.గ్రూప్ లో ఎన్నిక అయిన కొన్ని ప్రతినెలా సుమతిలో ప్రచురితమవుతాయి -సం.

ఫ్యామిలీ సీరియల్



సీరియల్

# విధి విన్యాసం



రాయప్రోలు సుజాతా ప్రసాద్

.పిల్లలు ట్యూషన్ నుంచి, నేను సెంటర్ నుంచి ఒకేసారి వస్తున్నాం. వీక్లీ ట్వైస్ ధన్య తో బాటు సంగీతం క్లాస్ కి వెళుతున్నాను. అంతా టైట్ షెడ్యుల్ నడుస్తోంది." చెప్పడం పూర్తి చేసింది మధ్యలో ఆగిపోయిన సంగీత సాధన మళ్ళీ ప్రారంభం అయిందన్నమాట. సంతోషం.ధన్య ఎలా చదువుతోంది? ఈ సంవత్సరం పబ్లిక్ కదా? నెక్స్ట్ ఇయర్ ప్లాన్ ఏమిటి?అడిగాను.

"బాగా చదువుతోంది మేడమ్! ఇంటర్ ఎక్కడ అనేది నిర్ణయం దాని మీదే వదిలాను. నా శక్తి దాటి అది అడగదు. అది నాకు తెలుసు." ధన్య మీద విశ్వాసం తన మాటల్లో స్పష్టంగా కనిపించింది.

"నీ పెంపకం లో పెరిగిన, నువ్వు కన్న బంగారు తల్లి! మరోలా ఉండదు కదా!" అన్నాను. " మన పిల్లలు మనకి అలాగే అనిపిస్తారు లెండి మేడమ్! అని నవ్వింది.



## జరిగిన కథ

రజనీ గురించి శుభవార్త విన్న విజయ తమ పరిచయం జ్ఞాపకం చేసుకుంటుంది. ...
ఇద్దరు పిల్లల తల్లి విజయకు, టెంత్ చదివే రజనీకి స్నేహం ఏర్పడుతుంది. ఆ వయసులో ప్రేమలో పడి, తన ఫ్యూచర్ ప్లాన్స్ గురించి చెప్పి విజయను కన్విన్స్ చేస్తుంది రజని. కొన్ని సంవత్సరాల గేప్ తరువాత ఒకే మండలంలో వాళ్ళు టీచర్స్ గా కలుస్తారు. రజనీకి విజయ పిల్లలు శివ, అంజు అంటే చాలా ఇష్టం. రజనీకి శ్రీ ధన్య, శ్రీ నిధి ఇద్దరు పిల్లలు. ఆమె భర్త మధు కి యాక్సిడెంట్ అయి ట్రీట్మెంట్ తీసుకుంటాడు. శివ, విజయల మధ్య బంధాన్ని చూసి తనకూ ఒక బాబు ఉంటే బావుండును అంటుంది విజయతో రజని. విజయ ఇంట్లో ఇంజనీరింగ్ చదువుతున్న మరిది కూతురు రేణుని, రజనీ తన జీవితం గురించి ఉత్తరం వ్రాసి ఒక దౌర్భాగ్యుడి బారినుండి రక్షిస్తుంది. . .ఆ ఉత్తరంలో రజనీ భర్త మధు వలన ఎంత యాతన పడిందో తెలుస్తుంది. రజని, తను ఆఖరి పోరాటం చేస్తానని, కొన్నాళ్ళు ఫోన్ కి దొరకనని వ్రాస్తుంది. విజయ చాలా బాధపడుతుంది. ఆ ఉత్తరం రేణులో మార్పు తెస్తుంది. విజయకు మనుమరాలు పుడుతుంది. ఆ సమయంలో మళ్ళీ రజని కాంటాక్ట్ లోకి వస్తుంది. తన పెళ్ళి, మధులో మార్పులు, తన పడ్డ యాతన అన్నీ విజయకు చెప్తుంది. అతని బాధ పడలేక డివోర్స్ ఇస్తుంది రజని. తరువాత ఒంటరి జీవితంలో విసుగు అలసట వస్తున్నాయని విజయతో చెప్తుంది రజని. రజనీని పెళ్ళిచేసుకునేందుకు ఒక అతను సిద్ధ పడతాడు. కానీ పిల్లల సంగతి పెళ్ళయాక నతల్లిదండ్రులకి చెప్తాననడంతో ఆ సంబంధం తప్పిపోతుంది.

**ఇక చదవండి.**

ఈ లోగా తన స్టాప్ వచ్చేసింది. తను"బై" చెప్పి దిగిపోయింది. తన జీవితంలో ఇన్ని ట్విస్ట్ లెందుకు? అర్థం కావడం లేదు. ప్రయత్నించి పైకి లేస్తోంది. మళ్ళీ ఇంకో దెబ్బ తగులుతోంది. ఎందుకు ఆ వ్యక్తి రజని జీవితంలోకి వచ్చాడో, ఆ రాకకి తన భవిష్యత్తులో ప్రాముఖ్యం ఏమిటో తెలియదు. అతని ఆలోచనల నుంచి బయట పడడానికి రజనికి ఎంత శక్తి కావాలి!. ఇన్ని యావగేషన్స్ పెట్టుకోడానికి, అదే కారణమయి ఉంటుంది.

మరో ఆరు నెలలు గడిచిపోయాయి. కొత్తపేట లో ఫ్లాట్ కి వచ్చెయ్యమని అన్నయ్య మరీ మరీ చెప్పడంతో అక్కడికి మళ్ళీ వెళ్ళిపోయాం. రేణుక చదువు అయిపోయింది. తను కూడ క్యాంపస్ సెలక్షన్స్ లోటి.సి.యస్. లోనే జాబ్ సంపాదించింది. తనకి ఇబ్బందనేఇన్నాళ్ళు వాడు ఎంత చెప్పినా వెళ్ళలేదు. ఇప్పుడిక ఆ అభ్యంతరం లేదు కాబట్టి వెళ్ళిపోగలిగాం. శివకి పెళ్ళి కుదరింది. అత్తయ్య గారిని అమ్మని తెచ్చుకున్నాం. ఇల్లు నిండుగా ఉంది. పెళ్ళి పనులలో చాలా బిజీ అయిపోయాం. ఆడపెళ్ళి వారు వైజాగ్! అందుకు వైజాగ్ లో పెళ్ళి జరిగింది. రజని పెళ్ళికి రాలేదు. శివ అంటే తనకి చాలా ఇష్టం. అయినా వాళ్ళింటికి ఆ టైమ్ లోనే వాళ్ళ అన్నయ్య ఫేమ్లీ తో రావడంతో తను రాలేకపోయానని చెప్పింది. పెళ్ళయి, విజయనగరం వచ్చాక కొత్త దంపతులను కలిసి వెళ్ళింది.. శివ పెళ్ళయి హడావుడి అంతా తగ్గేసరికి ముందు అమ్మ, తరువాత అత్తయ్యగారు. సిక్ అయి హాస్పిటలైజ్డ్ అయ్యారు. ఇద్దరికీ హార్ట్ ప్రోబ్లమే! అదొక గడ్డుకాలం మా పాలిట. ఇద్దరూ మామూలయేవరకూ మా ఇద్దరి పరిస్థితి చాలా అధ్వాన్నంగా అయిపోయింది. ఇల్లు, స్కూల్, హాస్పిటల్! అప్పటికీ అత్తయ్యగారు హాస్పిటల్ లో ఉన్నప్పుడు మామరిది, అమ్మ హాస్పిటల్ లో ఉన్నపుడు అన్నయ్య కూడా వచ్చి సహాయంగా ఉన్నారు. అయినా శారీరికంగా, మానసికంగా కూడా నలిగిపోయాం. వాళ్ళు కాస్త తేరుకుని ఎవరి స్థానాలకి వాళ్ళు వెళ్ళాక మా మనసులు తేలికయాయి. మధ్యలో రెండుమూడు సార్లు రజని ఫోన్



చేసినా రెస్పాండ్ అవలేకపోయాను. మెసేజ్ లో. కారణం చెప్తూ ఈ టెన్షన్ తగ్గాక నేనే కాల్ చేస్తానని పెట్టాను. నిధికి బావులేక హాస్పిటలైజ్ అయిందని, ముందురోజే ఇంటికి వచ్చిందని, అందుకే తను రాలేకపోతున్నానని రిప్లై చేసింది. ఇద్దరికీ ఒకే రకం అవస్థ వచ్చిందేమిటో అనుకున్నాను.

నిధిని చూసి రావాలనుకుంటుండగానే శివ చెన్నై నుంచి తిరుపతి వస్తున్నామని, దర్శనానికి ఏర్పాట్లు చేసానని మా ఇద్దరినీ తిరుపతి రమ్మని ఫోన్ చేసాడు. మొన్నటి వరకు పెళ్ళి హడావుడి, తరువాత అమ్మ వాళ్ళకి బావులేక పోవడం అంతా చాలా స్ట్రెయిన్ అయిపోయి ఉన్నాం. ఇప్పుడు వెళ్ళగలమా? అనిపించింది. పైగా దసరాలు. బ్రహ్మోత్సవాలు. రష్ లో వెళ్ళగలమా అనిపించింది.. కానీ రఘు చాలా ఉత్సాహం చూపించారు.

"రొటీన్ లోంచి ఒక మార్పు వస్తుంది విజ్జీ! పెళ్ళి బాగా అయిపోయింది. పెద్ద వాళ్ళిద్దరూ క్షేమంగా హాస్పిటల్ నుంచి బయట పడ్డారు. మంచిగా చిన్న యాత్రా ట్రిప్ వేద్దాం. తిరిగి వస్తున్నపుడు అమ్మ దగ్గర రెండు రోజులు ఉండి వద్దాం." అన్నారు. ఒకరోజు ముందే వైజాగ్ లో రఘు వాళ్ళ అత్తయ్య వాళ్ళింటికి వెళ్ళాం. పొద్దు పోతుందనగా బీచ్ కి బయలుదేరాం. మేం వెళ్ళి కూచున్న కాసేపటికే పూర్తిగా చీకటి పడిపోయింది. మేం ఉన్న చోటుకి కాస్త దూరంగా కూచున్న ముగ్గురి మాటలు మా చెవిని పడ్డాయి. ఆ గొంతు విని మేం ఆశ్చర్యపోయాం. కారణం అది రజని గొంతు. మేం మౌనంగా ఆ సంభాషణ వినసాగాం.

చెప్పు ధన్యా! అమ్మ నేను పెళ్ళి చేసుకోడానికి పెద్దవాళ్ళ అనుమతి వచ్చింది. కానీ నా దృష్టిలో అందరికంటే ముఖ్యురాలవి నువ్వు. నీ కిష్టమయితేనే మా పెళ్ళి జరుగుతుంది. నీకు ఇష్టం లేకుండా మన భావి ప్రయాణం జరగడం అసాధ్యం. అందుకని చెప్పమ్మా! నీ అభిప్రాయం చెప్పు" అన్నాడతను. ధన్య మాట్లాడలేదు. "చెప్పు ధన్యా! ఏ మాట చెప్పడానికి అయినా నీకు పూర్తి స్వేచ్ఛ ఉందమ్మా!" రజని లాలనగా చెప్పింది.

"క్రితం సారి మీ మదర్ అమ్మ తో ఫోన్ లో మాట్లాడుతుంటే విన్నాను. ఆవిడకు మేమన్నా, అమ్మన్నా చాలా అయిష్టమని అర్థమయింది. అది సహజం కూడా. నేను, అమ్మ అలాగనుకునే సమాధాన పడ్డాం. నాకు ఊహ తెలిసినప్పటి నుంచి అమ్మ బాధలు పడడమే చూసాను. వాటిల్లోంచి చాలా కష్టపడి పైకి వచ్చి తనకు తనుగా కట్టిన కోటలో మమ్మల్ని ఎంతో అపురూపంగా పెంచుకుంటోంది. ఈ జీవితానికి మేము అలవాటు పడిపోయాం. ముందు ఒకసారి మీ రాక మా బతుకుల్ని కదిపి కుదిపేసింది. ఇప్పుడైనా కాలేజీ నుండి పర్మిషన్ తీసుకుని మీతో ఎందుకొచ్చానంటే నిధి హాస్పిటల్ లో ఉన్నపుడు ఆ సంగతి తెలిసి మీరు చూడడానికి వచ్చారని అమ్మ చెప్పింది.

మీరు ఎక్కడ ఉన్నా మా గురించి తెలుసుకుంటూ ఆందోళన చెందుతున్నారని, మానసికంగా బంధాన్ని అలానే ఉంచుకున్నారని అర్థమయింది. ఆ కన్సెర్న్ తోనే మీతో మాట్లాడుతున్నాను. చెప్పండి. ఏ విధమైన ఎస్యూరెన్స్ ఇస్తారు మీరు?"

నా చుట్టు ఉన్న గాలి కూడా ముగ్గురాలయి ఈ మాటలు వింటోందేమో అనిపించింది. ఈ చిన్న పిల్ల, అనుభవాలతో రాటుతేలి ఎంత బాగా మాట్లాడింది!!

ఇప్పుడు కూడా మా అమ్మ వాళ్ళు మనల్ని హారతిచ్చి లోపలికి తీసికెళ్తారన్న ఆశ నాకు లేదు. మా అక్కయ్యలు నన్ను, మీతో నా అటాచ్మెంట్ ని అర్థం చేసుకున్నారు. వాళ్ళే అమ్మ, నాన్నగార్లను ఒప్పించారు. మీ ముగ్గురినీ ఒక్కసారి తెలుసుకుంటే మనమంతా ఒక్కటవుతాం. ఆ ధైర్యం నాకుంది. ఇప్పుడు పెళ్ళికి కూడా అక్కయ్యలే వస్తారు. అమ్మ నాన్నలు రారు. ఇవన్నీ ముందే చెపుతున్నాను. నా వరకు రజనీని అపురూపంగా





చూసుకోవాలన్న ఏకైక కోరికతోనే నేను పెళ్ళి చేసుకుంటున్నాను. స్మిత ద్వారా తన విషయాలు వినీ, వినీ తన వ్యక్తిత్వానికి ఆకర్షింప బడి, తనంటే ఇష్ట పడ్డాను. నాకే కాదు. మా అమ్మకి, నాన్నగారికి ఇంత కంటే మంచి కోడల్ని తేవడం నాకు సాధ్యం కాదు. మా కుటుంబానికి తను చాలా పెరఫెక్ట్అని విశ్వసించాను. ఇక ఏం చెప్పి ఎలా చెప్పి నిన్ను నమ్మించగలను? మెల్లమెల్లగా అతని స్వరం మంద్ర స్థాయిలోకి దిగి ఆఖరి వాక్యాలు తనకి తానే చెప్పుకున్నట్లు అన్నాడు.

ఎదుట గంభీరమైన సాగరం, అంతకంటే గంభీరమైన సిట్యువేషన్! సొల్యూషన్ కోసం మా అందరితో బాటు సముద్రం కూడా ఎదురు చూస్తోందనపిస్తోంది.

"సరే ! అమ్మ కళ్ళకి కలత లేని కమ్మని నిద్ర ఇస్తానంటే, కంటికి నీరు రాకుండా మీరు రెప్పగా కాపలా ఉంటానంటే మిమ్మల్ని డాడ్ గా అంగీకరించడానికి నాకు ఏ అభ్యంతరం లేదు. అంతే కాదు. మా ఈ ప్రయాణాన్ని మన ప్రయాణంగా మార్చిన మీ మనసు నొచ్చేలా గానీ, మీకు తలవంపులు తెచ్చేలా గానీ ప్రవర్తించమని, మీ చిన్నారులుగా నిధి,నేను,మా ఇద్దరి తరపున నేను వాగ్దానం చేస్తున్నాను." ధన్య ఓ నిమిషం ఆగి చాలా స్థిరంగా చెప్పింది. అతని ముఖ కవళికలు చీకటిలో తెలియలేదు.. "ధన్యా! థాంక్స్ అనే మాట చాలా చిన్నది. అమ్మ కోసం నేను కొన్న చీర నేనింకా ఇవ్వలేదు. మనం కలిసే ఇద్దాం. ఇదే నిశ్చితార్థం.ఈ సముద్రం, ఈ నక్షత్రాలు, భూమి గాలి, ఆకాశం అన్నింటి సాక్షిగా మీ ముగ్గురూ నా వాళ్ళు. ఈ క్షణం నుండీ మనం నలుగురం కలిసే మిగతా ప్రయాణం చేద్దాం." అతని గొంతులో సిన్సియారిటీని శంకించేందుకు శంకకే శంక కలిగేటట్టు ఉంది. రజనీ మనసు సముద్రంలాగే పొంగుతుందనడంలో సందేహమేముంది?

ఇక మిగతా సంభాషణ వినాలని గానీ, రజనీని ఆ టైమ్ లో కలియాలని గానీ కోరిక కలగలేదు. చాలు. చెదిరిపోయిన గూటిని వేరే పిచుక వచ్చి మళ్ళీ కడుతున్న భావన! ఆ గూడు ఎంత అందంగా ఉంటుందో పూర్తయ్యాక చూద్దాం అనిపించింది. ఇద్దరం మాట లేకుండా లేచి నడవడం ప్రారంభించాం. రఘు నాచేతిని తన చేతితో నెమ్మదిగా నొక్కారు. సంతోషమేనా? అన్న ప్రశ్న ఆస్పర్శ లోంచి నాకు తెలిసింది. తొందరలో శుభవార్త వింటాం. సాంత్వన పొందిన మనసుతో వెనక్కి వచ్చాం.

మర్నాడు తిరుమల కి బయలుదేరాం.. తిరుపతి లో కొడుకు, కోడలి తో చక్కగా ఆ పరమాత్ముని దర్శనం చేసుకున్నాం. మరో నాలుగు రోజులు ఆ చుట్టు పక్కల అంతా చూసాం.అక్కడినుంచి శివ, అనూరాధ, చెన్నై వెళ్ళిపోయారు. మేము తిరిగి వెనక్కి వచ్చేసాం. రిటర్న్ జర్నీలో విజయవాడ లో దిగాం. అక్కడ రెండు రోజులుండి అన్నవరం వచ్చాం. అన్నవరం మా ఇద్దరికీ ఫేవరేట్ యాత్రాస్థలం. యలమంచిలి అత్తవారిల్లు అవడంతో చాలా సార్లు అక్కడికి వెళ్ళేవాళ్ళం. వ్రతం చేసుకుని దర్శనానికి వెళ్ళాం. అన్నవరం లో పెళ్ళిళ్ళ సీజన్ లో వస్తే పసుపు బట్టలతో వచ్చే నూతన దంపతులను చూడడం ఒక పెద్ద సరదా.అలా చూస్తూ ఉండగా సడెన్ గా నా కళ్ళు వాకిళ్ళయి తెరుచుకున్నాయి. ఆశ్చర్యం, ఆనందం నన్ను ఉక్కిరిబిక్కిరి చేసి పండుగ చేసాయి. కాస్త దూరంలో రజని దంపతులు మధుపర్కాలతో ఎదురు పడ్డారు. రజని ఒక్కసారిగా అంగలు వేస్తూ నా దగ్గరికి వచ్చి నన్ను పట్టేసుకుంది.. "మేడమ్! ఏదయితే కొరతగా

నేను ఫీల్ అవుతున్నానో ఆ వెలితిని భగవంతుడు తీర్చేసాడు. ఎంత సంతోషంగా ఉందో చెప్పలేను." గొంతు గధదమవగా రజని అంది. ఈలోగా అతను, ధన్య, నిధి వచ్చారు.. "మా మేడమ్ గారు, సర్ ! "అని ఇద్దరినీ అతనికి ఆనందంగా పరిచయం చేసింది. నలుగురూ మాకు కాళ్ళకి దండం పెట్టారు. ఆ రోజు నా చేతిలోకి ప్రపంచంలోని ఆశీస్సులన్నీ వచ్చిరజని శిరస్సు మీద వర్షించాయి.. రఘు అతనికి "షేక్ హేండ్ ఇచ్చి వెరీ గ్లాడ్ టు మీట్ యు." అన్నారు. "మీకు ఈ సంగతి చెప్పాలని తను చాలా తహతహలాడుతోందండి. మీ ఫోన్



కలియక చాలా బాధపడుతోంది. అందులోని సిన్సియారిటీకి మెచ్చి భగవంతుడు మిమ్మల్ని కనిపించేలా చేసాడు అనుకుంటాను." అతనూ మనసారా నవ్వుతూ అన్నాడు. ధన్యని, నిధిని దగ్గర తీసుకున్నాను. ధన్యని చూస్తే చాలా అపురూపం అనిపించింది. పిచ్చి తల్లులు ఇక నుండీ అన్నీ మంచి రోజులే మీ కేలండర్ లో అనుకున్నాను.

"తన ఫోన్ ప్రాబ్లమ్ చేస్తోంది. డిస్ప్లే పోయింది. వెళ్ళగానే చూసి తీసుకోవాలి. యాత్రకు వెళ్ళడంతో ఫోన్ అసలు చూడలేదు. సారీ! "రఘు చెప్పారు.. "ఫర్వాలేదండీ! ఫోన్ లో చెప్తే ఇంత ఆనందాన్ని మిస్ అయేవాళ్ళం. భగవంతుని చేతలు ముందు కష్ట పెట్టినా తరువాత మంచికే దారి తీస్తాయి అంటే ఇదేనేమో!" నవ్వాడతను.

"మేము అత్తయ్యగారి దగ్గర రెండురోజులాగి వచ్చేస్తాం. రాగానే ఇంటికి రావాలి". నేను ఇద్దరితోను చెప్పాను.

"తప్పకుండా! మీరు ఫోన్ చేయగానే వస్తాం." వాగ్దానం చేసింది రజని.

వాళ్ళు తరువాత వ్రతానికి వెళ్ళారు. మేము గుండెల నిండా సంతోషాన్ని మోసుకుని వచ్చేసాం.

★★★

మేము విజయనగరం వచ్చిన రెండు రోజుల తరువాత రజని భర్త తో కలిపి ఇంటికి వచ్చింది. ధన్య కాలేజికి వెళ్ళిపోయింది. నిధి ట్యూషన్ కి వెళ్ళిందిట. వాళ్ళు వచ్చేసరికి రఘు లేరు. నేను ఇంటి గార్డెన్ లో పూలు కోస్తున్నాను. అతిథి మర్యాదలు అయ్యాక మాటల్లో పడ్డాం. అతను సడెన్ గా రజనీ వైపు తిరిగి "మేడమ్ పూలు సగం కోస్తూ వచ్చేసారు. వెళ్ళి పూర్తిగా కోసి తేవచ్చు కదా!" అన్నాడు.

అబ్బే! ఫరవాలేదు. ఉదయం కోసుకుంటాను. అన్నాను నేను తడబాటుగా.

"పర్లేదు మేడమ్! నేను తెస్తాను. మన పరిచయం కూడా ఈ పూలు కోయడం తోనే ఆరంభమయింది కదా! నవ్వుతూ బుట్ట తీసుకుని తను వెళ్ళిపోయింది.

"మేడమ్! తనని ప్రేమించే మీ కళ్ళలో ఎంత ఆత్మీయత ఉందో అంత భయాన్ని చూస్తున్నాను. మీ గురించి తను చాలా చెప్పింది. మీకు నిశ్చింతగా ఉండడానికి నేనో విషయం చెప్తాను. ఇప్పటి వరకు తనకి కూడా తెలియదు. అంటూ అతను తన జేబు లోంచి ఓ పాత ఫొటో తీసి చూపించాడు. అందులో రజని నాకు నెల్లిమర్ల లో పరిచయమైనప్పటిలా ఉంది. నలుగురయిదుగురు అమ్మాయిలు, మిగతా వాళ్ళంతా అబ్బాయిలే! నా ఆశ్చర్యానికి అంతు లేదు. వీళ్ళంతా ఎవరు? ఈ ఫొటో ఇతని దగ్గర ఎలా ఉంది? క్షణం లోనే నాలో ఇన్ని ప్రశ్నలు వచ్చాయి.

"ఇది మధు, ఇది నేను, మిగతా వాళ్ళు మా వీధిలోని పిల్లలు. రజనీని పోల్చుకున్నారనుకుంటాను. నేను కూడా నెల్లిమర్ల అబ్బాయినే! మీ నాన్నగారు నాకు కూడా గురువుగారే! మేమంతా ఆ సంవత్సరం పండుగకి సినిమాకి వస్తూ దారిలో స్టూడియో దగ్గర ఆగి ఈ ఫొటో తీసుకున్నాం. నేను అప్పుడు ఇంటర్ సెకండియర్ చదివే వాణ్ణి. నేను కూడా రజనిని చాలా ఇష్ట పడ్డాను. కానీ అది చెప్పే వయసు కాదు. ఆ పరిస్థితి లేదు. ఈలోగానే వాళ్ళిద్దరూ ఇష్టపడడం, చెప్పడం, పెళ్ళి అన్నీ అయిపోయాయి. నా మాట నా మనసు లోనే ఉండిపోయింది. నేను ఇంజనీరింగ్ చదివి పై చదువులకు యు.ఎస్. వెళ్ళినపుడు రజని వాళ్ళ ఫ్రెండ్ స్మిత పరిచయమయింది. తన వల్లే రజని విషయాలు అన్నీ తెలిసేవి. నేను ఇండియా వచ్చేసాక కూడా తన ద్వారా విషయాలు తెలుసుకునే వాణ్ణి. మా వాళ్ళు నాకు గట్టిగా పెళ్ళి చేయాలనుకునేసరికి రజని జీవితంలో డౌన్ ఫాల్ స్టార్ట్ అయిపోయింది. నేను సంబంధాలు చూడలేదనలేను. కానీ నాకు ఇష్టం లేకపోవడం వల్లో ఏమో ఏదో కారణానికి తప్పిపోయాయి. ఎప్పటికప్పుడు మీరెలా దగ్గరుండి తన అప్ & డౌన్స్ చూసారో, దూరంగా ఉండి కూడా నేను అవన్నీ తెలుసుకుని



బాధ పడుతుండే వాణ్ణి. తనకి డివోర్స్ రాగానే రావాలనిపించింది. కానీ తను ఎలా రియాక్ట్ అవుతుందో తెలియక ఊరుకున్నాను. వాళ్ళ బ్రదర్ మేట్రిమోనియల్ లో పెట్టగానే వెంటనే వచ్చాను. అక్కడి నుంచి విషయమంతా మీకు తెలిసినదే! ఇకనైనా మీరు నిశ్చింతగా ఉండండి." అతను నవ్వేసాడు.

నాకు కలో వాస్తవమో తెలియని పరిస్థితి లో పడిపోయాను. నమ్మలేని నిజాలు అంటారే! అవి ఇవేనేమో! కథలలో, సినిమాలలో తప్ప దొరకని ఓ ప్రేమ భాష్యం నాకునిజ జీవితంలో ఇలా దొరుకుతుందని అనుకోలేదు.

"మిమ్మల్ని ఎలా అభినందించాలో తెలియడం లేదు. నామనసు లో భావం చెప్పడానికి, ఈ సంతోషం వ్యక్త పరచడానికి నా దగ్గర భాష లేదు. తను పడిన బాధలకి వెనుక భగవంతుడు తనకి అంతకంత ఆనందాన్ని

ఇచ్చి కాంపన్సేట్ చేస్తాడని తెలియదు. ఇక తన గురించి నాకు ఏదిగులు లేదు." నేను మాట పూర్తి చేయనే లేదు. రఘు, రజని ఇద్దరూ వచ్చారు. రఘు, అతను మాటల్లో పడ్డారు. మేము లోపలికి వెళ్ళాం. "సారీ మేడమ్! శివ

పెళ్ళి హడావుడి నుండి మనమధ్య కమ్యూనికేషన్ గేప్ వచ్చేసింది. అసలేం జరిగిందంటే ......తనేదో చెప్పబోయింది. "నాకు

అంతా తెలుసు రజనీ! నేను తన చేతిని నా చేతుల్లోకి తీసుకున్నాను. ఆరోజు బీచ్ లో మీ ముగ్గురి మాటలు నేను సర్ విన్నాం. మాకు విషయం అంతా అర్థమయింది. వెళ్ళిన ప్రతీ చోట నీ గురించి ప్రార్థిస్తూ వచ్చాను.

నీ గురించి ఇంత నిశ్చింతగా ఎప్పుడూ లేను." అన్నాను. "అమ్మయ్య! మీతో షేర్ చేసుకోలేదన్న బాధ పోయింది. అయినా అంతా తమాషాగా నాప్రమేయం లేకుండా, నేను చెప్పకుండా, ప్రతీ విషయం మీకు వేరే విధంగా తెలిసింది. థ్రిల్లింగ్ గా లేదూ? అంది.

"మరేం! దీని స్క్రీన్ ప్లే దర్శకత్వం నీది నాది అయితే కదా! పైవాడిది".అన్నాను. నవ్వింది తను. ఇంతలో మరో మాట జ్ఞాపకం వచ్చింది. తన గోరింటాకు చేతిని పట్టుకుని "ఇప్పుడైనా మా రజని చేతి రేఖలు చాలా మంచివి అని ఒప్పుకుంటావా?"అని దమాయింపుగా అడిగాను. రజని సంతోషం మొహంలో మెరుస్తుండగా నవ్వింది. తరువాత కొత్త దంపతులను సత్కరించాం. వెళ్ళిపోతుండగా అతనిని సడెన్ గా. అడిగాను. "ఇప్పటివరకూ నాకు తెలీనే లేదు మీ పేరేమిటి?" అని. వాళ్ళిద్దరూ మొహమొహాలు ఆశ్చర్యంగా చూసుకున్నారు.

(ఇంకా ఉంది )

వాస్తవ కథ



# రెండో రకం మనుషులు

ఈదర శ్రీనివాస రెడ్డి

ఆదిత్యుడి లేలేత కిరణాలు ఈ జగతిని తాకక ముందే మార్నింగ్ వాకింగ్ పూర్తి వెయ్యటం నా దిన చర్యలో భాగంగా మారి పోయింది. ఒక పూట భోజనం చెయ్యక పోయినా వుండ గలను కాని, వాకింగ్ చెయ్య కుండా మాత్రం వుండ లేను.

ఆరోజు కూడా వాకింగ్ పూర్తి చేసుకుని వస్తూ వస్తూ దారిలో, మా వీధి చివర ఉన్న మస్తాన్ టీ కొట్టు దగ్గర ఆగాను . నాకు రోజూ వాకింగ్ చెయ్యటం ఎలా అలవాటో, మస్తాన్ టీస్టాల్లో మాసాల టి తాగటం కూడా అంతే అలవాటు.

మస్తాన్ టీ లో ఏమి మహిమ వుందో కాని, రెండు చుక్కలు టీ గొంతు లో పడగానే ఎక్కడ లేని ఉత్సాహం శరీరం మొత్తం పాకుతుంది.

కొట్టు ముందు నా బండి ఆగటం చూసిన మాస్తాన్, కొట్లో నుండి లేచి వచ్చి టీ కప్పును నాకు అందించాడు.

ఎలావుంది మస్తాన్ వ్యాపారం. "పలకరింపుగా అడిగాను



" పర్లేదు సర్ జరిగిపోతుంది .."

"అవును మస్తాన్ అందరూ కప్పు టీ పది రూపాయలకు అమ్మ తుంటే నువ్వేంటి ఐదు రూపాయలకే అమ్ముతున్నావు. గిట్టుబాటు అవుతుందా?"

"నా దగ్గర ఎక్కువ మంది రిక్షా వాళ్ళు ,ఆటో డ్రైవర్లు, రోజు కూలీలు తగుతుంటారు . రేటు పెంచితే వాళ్ళ గొంతు తడవదు సర్ , మీ బోటి డబ్బున్నమారాజులు ఒకరో ఇద్దరో వస్తారు రోజుకి " 'అంటు బేరం రావటంతో కొట్లో కి వెళ్ళాడు మస్తాన్

పేదవాడైనా తన తోటి వాళ్ళ గురించి తన పరిధి లో ఆలోచిస్తున్న మస్తాన్, మంచితనంలో ,మానవత్వం లో నిజంగా ధన వంతుడే అనుకుంటూ ,బండి స్టాండ్ వేసి మెల్లగా బండి మీద నుంచి దిగుతూ , మాస్తాన్ కొట్టు వంక చూసాను తెరిపార

చుట్టూ నాలుగు తడికలు పెట్టి పైన తాటాకులు కప్పి ఉంది , ఓ చెక్క బల్ల ముందు వేసుకుని దాని మీద స్టౌ పెట్టుకుని టీ కాస్తున్నాడు మస్తాన్.

మస్తాన్ వైపు నడస్తూ, "రాత్రి పూట ఏ ఇబ్బంది లేదా అమమానంతో అడిగాను.

'ఇక్కడ ఏమి సామాను ఉంది సర్ , కిరోసిన్ స్టవ్వు ,ఓ ఫ్లాస్కు , నాలుగు సత్తుగిన్నెలు తప్ప .అయినా రోజు నాతో వాటిని తీసుకెలతా,మళ్ళీ ఉదయాన్నే తీసుకొస్తాను. ఇబ్బందేమిలేదు సర్ "జవాబిచ్చాడు

జేబులోనుంచి 5రూపాయల నాణం తీసి మస్తాన్ చేతిలో పెట్టి వెనుతిరిగాను

"సార్ ,.." అంటూ నావేనుకే వచ్చాడు

బండి స్టార్ట్ చేస్తూ, "ఏమిటి .."అన్నాను

"సర్ నాకి బేటా ఎంసెట్ వ్రాశాడు, ఏ ఇంజనీరింగ్ కాలేజి లో చేరిస్తే బాగుంటుందో కాస్త చెపుతార "

ఓ క్షణం ఆలోచించి ," సాయంత్రం మీ వాడిని తీసుకుని ఇంటికి రా మాట్లాడుదాం. "అన్నాను

'అచ్చా సాబ్ అలాగే వస్తాను. " అంటూ వెనుతిరిగాడు.

గత 30 సంవత్సరాల నుంచి ఇంజ నీరింగ్ కళాసాలలో ప్రొఫెసర్ గా పని చెయ్యటం వల్ల మా కాలనీ లో ఎవ్వరు ఇంజనీరింగ్ చేరాలన్న నాదగ్గర సలహా కోసం వస్తుంటారు. ఎదో ఉడత భక్తి, నాకు తోచిన సలహా ఇచ్చి వాళ్ళ పిల్లల్ని సాధ్యమైనంత వరకు మంచి కాలేజి లో చేరెందుకు సాయపడటం అలవాటుగా మారిపోయింది.

★★★★

రాత్రి ) తొమ్మిది గంటలప్పుడు కాలింగ్ బెల్ మ్రోగటంతో, ఈ వేళప్పుడు ఎవరై వుంటారబ్బా అనుకుంటూ వీధి తలుపు తీశాను.

ఎదురూ మస్తాన్. పక్కనే ఒ నూనుగు మీసాల కుర్రాడు . బహశ మస్తాన్ కొడుకు అయ్యుంటాడు

"నన్ను చూస్తూనే, సాబ్ . కొట్టు కట్టేసేటప్పటికి ఈవేళ అయ్యింది " అంటూ నసిగాడు.

మస్తాన్ పరిస్థితి అర్థమయిన వాడిలా, ఫర్లేదు మస్తాన్ లోపలికి రండి "ంటూ ఇంట్లోకి దారితీశాను

నావెనకాలమస్తాన్ ,, మస్తాన్ కొడుకు ఇద్దరూ లోపలికి వచ్చారూ .

కుర్చోమన్నట్టు సైగ చేస్తూ, "మంచినీళ్ళు తాగుతార "' అంటూ ఫ్రిడ్జ్ దగ్గరకు అడుగులేసాను

'వద్దు సార్ 'మొహమాట పడుతూ అన్నాడు మస్తాన్

'పర్వాలేదు అంటూ ఫ్రిజ్ లో నుంచి ఒక బాటిల్ తీసి మస్తాన్ చేతికిచ్చాను

మాస్తావ్ బాటిల్ని తన కాడుకి కి అందిస్తూ, "వీడే సార్ మీకు పొద్దున చెప్పాను కదా ?" అంటూ కొడుకుని పరిచయం చేసాడు

మస్తాన్ కొడుకు నా వంక చూడకుండా, మంచి నీళ్ళ బా టిల్ పైకెత్తి గటగుటా తాగటం మొదలెట్టాడు

వాడి పరిస్థితి అర్ధమయిన వాడిలా



కంగారేమి లేదు

'ఎంసెట్ లో ర్యాంకు
రాలేదనుకుంటూ "అన్నాను

ఇన్నేళ్ళ అనుభవంలో ముఖం మాసి స్టూడెంట్స్ జాతకం చెప్పగల విద్య నాకు వచ్చింది

"అవును సార్. ఎలా చెప్పారూ "ఆశ్చర పోతూ అన్నాడు మస్తాన్

ఒ చిన్న నవ్వు నవ్వి "మీవాడ్ని చూస్తేనే తెలుస్తుంది ' అన్నాను.

నామాటలకు భయపడ్డాడో ఏమోకాని మంచి నీళ్ళు తాగటం ఆపి నా వంకే చూస్తున్నాడు.

'ఎంసెట్ల్ పాసవ్వలేదు సాబ్, అదేదో మేనేజ్మెంట్ కోటా వుంటుందట కదా సాబ్ " అమాయకంగా అడిగాడు మస్తాన్

'ఉంటుంది కానీ, డొనేషన్ ,ఫీజు అన్ని కలిపి లక్ష దాక కట్టాలి." మాస్తాన్ వల్ల అవుతుందా అ అనుకుంటూ మస్తాన్ వంక చూసాను

"ఫీజు గవర్లమెంటే కడుతుందట కదా సాబ్... అమాయకంగా అడిగాడు మస్తాన్

'ఎంపెట్ లో రాంకు వచ్చిన వా ళ్ళ కి ప్రభుత్వమే ఫీజు కడుతుంది, మేనేజ్మెంట్ కోటా వాళ్లకి అది వర్తించదు "

కొడుకు మంచి ఛాన్సు పోగొట్టుకున్నాడని దిగులు ముఖం వేసుకుని కొడుకు వంక చూసాడు మస్తాన్

తన దగ్గర సమాధానం లేనట్లు తలదించుకున్నాడు వాడు

అయితే ఇప్పుడు ఎంత కట్టాలి సాబ్" భయపడుతూ అడిగాడు

'ఇంతకీ ' ఏ బ్రాంచ్ లో సీటు కావాలి' అన్నాను మస్తాన్ కొడుకు వంక మాస్తు

"కంప్యూటర్ సైన్స .."అప్పటి దాకా మౌనంగా వున్న వాడి నోట్లో నుండి దూసుకొచ్చాయి మాటలు

'ఇదో వేలం వెర్రిలా తయారయ్యింది . ఎంసెట్ లో పాస్ కారు కాణి , ప్రతి ఒక్క కరికి కంప్యూటర్ సైన్సె కావాలి" అని మనసులోనే అనుకుంటు

"లక్ష దాకా అవుతుంది "అన్నాను పైకి కాస్త చిరాకుగా

"నాలుగేళ్ళ కా సాబ్.. "నావంక చూస్తూ అన్నాడు మస్తాన్

మస్తాన్ అమాయకత్వానికి నవ్వుకుంటూ 'ఏడాదికి ' అన్నాను ముక్త సరిగా

ఆ మాతతో మస్తానికి ఏం మాట్లాడాలో తెలియక మౌనంగా వుండి పోయాడు.

మాస్తావ్ ఆర్థిక పరిస్థితి అర్థం చెసుకోలేని వాడిని కాదు .

'మళ్లీ ఎంసెట్ రాయమను మస్తాన్ మీవాడిని, పెద్ద వయసు ఏమి అయ్యిందని , ఈ సారి ర్యాంకు వస్తే ఫ్రీ సీటు వస్తుంది"సలహా ఇచ్చాను

'ఏమంటావ్ బెటా "అంటు కొడకు వంక చూసాడు.

వాడు తలపైకెత్తకుండా అడ్డంగా తల ఊపాడు నావల్ల కాదంటూ

అసలు ఎంసెట్ కోసం చదవని వాడివి, రేపు ఇంజ నీరింగు లో చేరిస్తే మాత్రం చదువుతావా ఏమిటి "కాస్తంత కోపంతో అన్నాను

"చదువుతాడు సాబ్ ,అప్పుదంటే వాడికి. .పరీక్షలప్పుడు సుస్తీ చేసింది. 'అంటూ కొడుకుని వెనకే సుకోచ్చాడు ఒ సగటు మధ్య తరగతి తండ్రి ) లా

"ఇవే సమాధానాలు వినివిణి విసిగిపోయి వునాను కాబట్టి, ఇంక వాళ్ళతో వాదనకు పుల్ స్టాప్ పెట్టేసాను .

ఎందు కంటే కోడి ముందా? గుడ్డు ముందా? అన్నట్టు ఈ కాలం పిల్లలు, చదవ మంటే ముందు డబ్బుకట్టి సీటు కోనమంటారు తప్ప , చదివి సీటు తెచ్చుటుందామని ఏ కోశాన ఉండదు





నేను మౌనంగా ఉండటం చూసి ,ఇద్దరు పైకి లేచారు 'పెళ్ళి వస్తాం' అన్నట్టు

మస్తాన్ మనసు అర్థం చేసుకోలేణి వాడిని కాదు నేను . కొడుకుని మంచి చదువు చదివించి, ఉన్నత ఉద్యోగంలో చూడాలని ఏ తండ్రికి మాత్రం వుండదు కాని అందుకు ఆర్థిక పరిస్థితి కూడా సహక రించాలిగా .

మధ్య తరగతి. "తండ్రుల పరిస్తితి ఇంతే, సమస్యల చట్రంలో ఇరుక్కని ఓరిగి పోవటం తప్ప వేరే మార్గం లేదు

వాళ్ల పిల్లలు కూడా కాస్తంత పరిణితి తో వాళ్ళ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఆలోచిస్తే చాలా సమస్యలకు తేలికగా ఎరిష్కారాలు దొరుకుతాయి.

వీధి తలుపు దాకా వెళ్ళిన మస్తాన్, ఎమనుకున్నాడో ఏమో, మళ్లీ వెనక్కి వచ్చి

"సాబ్. మీరు చెపితే ఫీజు తగ్గించరా?" అమాయకంగా అడిగాడు

మాస్తావ్ అడిగిన ప్రశ్నకి నవ్వు వచ్చింది

'మాస్తాన్' తగ్గిస్తారు. కాకపోతే ఔ ఐదో ,పదో అంతేకాని లక్షలు తగ్గించారుగా ? అసలు ఇంతక నువ్వు ఎంత కట్టగలవు –"అన్నాను

అనుమానంగా

"నాలుగేల్లకు కలిపి ఒ లక్ష అయితే కడతా సాబ్ అది కూడా నా అడబిడ్డ పెళ్లి కోసం దాచాను సాబ్ "

' 'ఆ మాటకు నాక్కూడా మనసులో ఎక్కడో కలక్కు మందీ.

"సరే ఒక పని చేద్దాం మస్తాన్, మీ వాడిని మెకానికల్ లో చేరుద్దాము. అదైతే నీకు అందుబాటులో వుంటుంది

ఏం సమాధానం చెప్పాలో అర్థంకాక , తన కొడుకు పంక చుసాడు

'ఏం ఫరవాలేరు. మస్తాన్, నేను వున్నా గదా మీవాడికి మంచి ఉద్యోగం వచ్చేట్టు చేసే పూచి నాది '

నామాటలతో సమాధాన పడిన తండ్రి కాడుకులు ఇద్దరు తలలుపారు సరే అనేట్లు

★★★★

పక్క రోజు మస్తాన్ ని, మా కాలేజీ చైర్మన్ దగ్గరకి తీసుకెళ్ళి విషయం మొత్తం చెప్పాను

చైర్మన్ గారు ఏ ఆలోచనలలో వున్నారో కాని "దానిదేముందండి మనం చాలామంది పేదవాళ్ళకి సహాయం చేస్తున్నాము .ఎటు మెకానికల్ బ్రాంచ్ లో సీట్లు మిగిలిపోతున్నాయి,ఒ పేద కుర్రాడు

చదువుకుంటాను అంటే ఫ్రీ గానే సీటు ఇస్తాను చేరమనండి "అన్నారు.

ఆయన ఔదార్యానికి మనసులోనే కృతఘ్నతలు తెలుపుకుంటూ ఇద్దరం అక్కడ మంచి బయట పడ్డాము.

బయటకొస్తూనే మస్తాన్ మీ అల్లా నీపక్కన నిలబడ్డాడు, అందుకనే మా చైర్మన్ మనసు మార్చి ఫ్రీగా సీటు వచ్చేట్టు చేసాడు" అన్నాను

'లేదు సాబ్ , మీరే నా అల్లా.. మీరు లేక పోతే మా వాడికి సీటు వచ్చేది కాదు" అంటా కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు.

'ఛ.ఛ.. ఏమిటిది మస్తాన్ ఉరుకో మనం మనుషులం ఒకరికొకరు సహాయం చేసుకోక పోతే

ఎలా? " అని మిగతా ఫార్మా లిటీస్ పూర్తి చెయ్యటనికి మాస్తాన్ ని, అతని కొడుకుని ఆఫీసుకి తీసుకెళ్ళ ను

పుస్తకాలు, బస్ ఫీజులు, ఇతర ఫీజులన్నీ కలిపి మరో పది వేలు కట్టాలన్నారు ఆఫీసులో

ఛైర్మన్ గారు అంత నహయం చేసినప్పుడు మళ్ళీ వీటి కోసం అయన్ని అడగటం భావ్యం కాదనిపించింది. ఆ పది వేలు నా జీతంలో కట్ చేసుకోమని చెప్పి, మస్తాన్ని నావంతు సహాయం చేశాను.

★★★★

కాడుకుని ఇంజనీరింగ్ లో చేర్పిన ఏడాది లోపె మస్తాన్ కుతురికి కూడా తనదగ్గరున్న డబ్బుతో పెళ్లి చేసాడు

కుతురి పెళ్ళిలో అందరికీ నన్ను పరిచయం చేస్తూ, ‘ఈ సాబ్ లేకపోతే ఈ రోజు నేను నా బేటికి పెళ్లి చేయ కలిగే వాడినే కాదు “అని అందరి ముందు నా కాళ్ళకు వంగి నమసకారం చెయ్యబోయాడు.

ఆ పరిణామాన్ని ఉహించని నాకు,కాస్త సిగ్గనిపించింది. నేను చేసిన సాహయం పెద్దదేమీ కాదు .

‘ఏమిటది మస్తాన్, లేలే ‘ అంటు కంగారు పడుతూ మస్తాన్ భుజాలు పట్టుకుని పైకి లేపాను

మస్తాన్ చూపిన కృతఘ్నతకి నాకళ్ళలో నుండి అప్రయత్నం గా కన్నీళ్లు రాలాయి

‘ఏంటి, సాబ్ నేనేమన్నా తప్పు చేశానా?. * భయపడుతూ నావంక చుస్తూ అడిగాడు.

‘లేదు మస్తాన్’ నువ్వేమి తప్పు చేయలేదు, చేసిన మేలు క్షణాల్లో మరచిపోయే మనుషులతో నిండిన ఈ కలికాలంలో, నేను చేసిన చిన్న సహాయానికి నువ్వు చూపిస్తున్న కృతజ్ఞతకు నా గుండే తట్టు కోలేక పోతోంది “అటా మస్తాన్ని

దగ్గరకు లాక్కుని ఆలింగనం చేసుకున్నాను

మా ఇద్దరి విషయం పూర్తిగా తెలియని అక్కడి వాళ్ళు మమ్మల్ని మౌనంగా, ఆశ్చర్యంతో గమనించ సాగారు

★★★

ఇట్టే నాలుగేళ్ళు గడచి పోయాయి.




ప్రతి రోజూ మస్తాన్ టి కొట్టు దగ్గర ఆగటం, టి తాగుతూ మస్తాన్ మంచి చెడ్డలు విచారించటం నా జీవన గమనంలో ఓ భాగమై పోయింది

మస్తాన్ కొడుకు ఇంజనీరింగ్ పాసయిన తరువాత, ఎవరో ముస్లిం పెద్దల సహకారంతో దుబాయ్ లో ఓ పెద్ద ఆయిల్

రిఫైనరీ లో ఉద్యోగం రావడం తో దుబాయ్ వెళ్లి పోయాడు

ఇప్పుడు మస్తానికి పెద్ద ఆర్థిక ఇబ్బందులు కూడా ఏమి లేవు. టీ కొట్టు కూడా పెద్దగా నడపాల్సిన అవసరం కుడా లేదు. అవే మాట నేను ప్రస్తావిస్తూ

“ఏం మస్తాన్ ఇంకా ఎన్నాళ్ళు కష్టపడతావు. మీ వాడీ దగ్గరకు వెళ్లి హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చుగా”

“ఒకళ్ళ మీద ఆధారపడటం ఎందుకు సాబ్ . ఓపిక ఉన్నంత్ వరకూ కొట్టు నడుపుతాను. ఓపిక అయిపోతే ఎటూ తప్పదు కదా సాబ్ ., అప్పుడే బేటా దగ్గరికి వెళతాను’ అంటు జవాబిచ్చాడు

మస్తాన్ అత్మాభిమానానికి





మనసులో సలామ్ చెయ్యకుండా వుండ లేక పోయాను.

ఓ నాలుగు నెలల తరువాత వాకింగ్ పూర్తి చేసుకునే వస్తూవుంటే అక్కడ మస్తాన్ టీకొట్టు పూర్తిగా తొలగించబడి వుంది.

"ఏమై వుంటుంది. "అని నాలో నేనే జవాబు కోసం వెతుక్కుంటూ ఇంటి దారి పట్టాను.

మనిసిపాలిటీ వాళ్ళు ఏమన్నా రోడ్డుకు అడ్డంగా వుందని మస్తాన్ కొట్టు కాస్తా పీకి పారేసారా ? అయినా ఇన్నాళ్లు పీకనిది ఇప్పుడెందుకు పీకుతారు

"ఒక వేళ మస్తాన్ తన కొడుకు దగ్గరకు వెళ్ళడా? వెళ్ళే వాడైతే నాతో చెప్పకుండా వెళ్ళ దే? 'మరి ఏమై వుంటుంది "

ఆ ఆలోచన రావటంతోనే నాకు తెలియకుండానే నా గుండెల్లో ఎవరో చెయ్యి పెట్టి కెలికినంత బాధవేసింది.

ఫోన్ చేద్దామంటే, ఇన్నాళ్ళ పరిచయంలో ఏరోజూ మస్తాన్ నెంబరు తీసుకోలేదు.

మస్తాన్ కొడుకు నంబరు మాత్రం నాదగ్గర వుందని గుర్తుకు వచ్చి దుబాయ్ కి కాల్ చేశా .అటునుంచి ఏ సమాధానం లేదు. బహుళ నెంబరు మారి వుంటుంది, దేశం మారింది కదా .

"సాయంత్రమన్నాఆఫీస్ నుంచి వస్తూ వస్తూ మస్తాన్ ఇంటి వెళ్ళి రావాలి' ""అని అనుకుంటు ఆఫీసు టైము అవటంతో కాలేజికి బయలు దేరాను.

ఆఫీస్ పనిలో పడి మస్తాన్ విషయమే మరచి పోయాను. ఇంటికెళ్లే సరికి మా ఆవిడ ఎదురోస్తూ "మస్తాన్ వచ్చి వెళ్ళాడు "అంది ముక్త సరిగా .అప్పుడుగాని మళ్ళీ మస్తాన్ గుర్తుకురాలేదు.

"ఏమిటట" అన్నాను ఆత్రంగా

'కొత్త టీ కొట్టు పెడుతున్నాడట , మీరే వచ్చి రిబ్బన్ కటింగ్ చెయ్యాలట " అంటూ నా జవాబు కోసం ఎదురు చూడకుండా వంటగదిలోకి వెళ్ళింది.

'కొత్త టీకోట్టా? ఎందుకు . ఈ వయసులో కొడుకు దగ్గరికి వెళ్ళక మస్తాన్ ఎందుకిలా చేస్తున్నాడు "అనుకుంటు ఆ రాత్రంతా మస్తానే అలోచనలతోనే గడచిపోయింది

రాత్రి నిద్ర పట్టక పోవటంతో ఉదయం నాలుగు గంటలకే మంచం దిగి వాకింగ్కి బయలు దేరాను.

దారిలో మస్తాన్ కొత్త టీకాట్టు తారసపడింది. అంతాకు ముందున్న చోటే , ఓ ఇనుప రేకులతో చేసిన కొట్టు అది. అందంగా రంగులు వేసి వుంది.

ఓపక్కన హైపొతికేటడ్ బై ఆంధ్ర బ్యాంకు అని చిన్న అక్షరాలలో రాసివుంది.

'బ్యాంకులో లోన్ తీసుకుని మరీ కొట్టు పెట్టాల్సిన అవసరమేమిటి మస్తాన్ కి , కొంప దీసి కొడుకు కాని మస్తాన్ ని తన దగ్గరకు రావద్దన్నాడా? " అని అనుకుంటూ కొట్టు దగ్గర ఎవ్వరూ లేక పోవటంతో అక్కడి నుంచి కదిలాను.

వాకింగ్ పూర్తి చేసుకుని తిరిగి వచ్చే సరికి, మస్తాన్ కొట్టు దగ్గర చాలా కోలాహలంగా వుంది.

నన్ను చూస్తూనే "సార్ రండి సాబ్ మీ చేతులతో కొట్టు తెరవండి' అంటు నా చేతిలో ఓ కత్తెర పెట్టాడు

ఆ మాటలకు అక్కడ వు న్న వాళ్ళిందరూ చప్పట్లు కొట్టటంతో, అప్రయత్నంగా కొట్టుకి కట్టి వున్న రిబ్బన్ కటింగ్ చేసాను

★ కొత్త కొట్టు సాబ్ చేతులు మీదుగా ప్రారంభించిన సందర్భంగా మీ అందరికీ ఈ రోజు ఛాయ్ ఉచితం " అంటూ మస్తాన్ అక్కడున్న వాళ్ళందరికీ కప్పుల్లో టిపోసి అందించ సాగాడు.

నేను ఓ కప్పు అందుకుని పక్కనే వున్న చేక్క బల్ల పైన కూర్చుని టీని ఆస్వాదించ సాగాను.

అక్కడున్న అందరూ మస్తాన్కి అభినందనలు తెలిపి ఒకరొకరుగా నిష్క)మించసాగారు.



వాళ్ళలో ఎవ్వరూ మస్తానికి బంధువులు కాదు. ఇంకా చెప్పాలంటే మస్తాన్ మతమూ కాదు .అందరూ వెళ్ళారని నిర్ధారించుకుని,

“ఇప్పుడు చెప్పు మస్తాన్ . ఈ వయసులో “బ్యాంకు లోను పెట్టి మరీ కొత్త కాట్టు పెట్టాల్సిన

అవసరం ఏమిటి , మీవాడే మన్నాఅన్నాడా నిన్ను.. “అంటూ అడిగాను

ఓ క్షణం మస్తాన్ మౌనంగా ఉండిపోయాడు జవాబు చెప్పకుండా

మస్తాన్ ని ఇంతగా బాధపెట్టిన సంగతి ఏమైవుంటంది అని ఆలోచనలో పడ్డాను.

ఓరెండు నిమిషాలు మా ఇద్దరి మధ్య నిశబ్దం రాజ్యమేలింది.

“మస్తాన్.. “అంత ఇబ్బంది అయితే చెప్పొద్దులే అంటు పైకి లేచాను ఇంటి దారి పట్టటానికి

‘అబ్బే , అలాంటి దేమీ లేదు సాబ్ . నాకు మీరు దేవుడి లాంటి వాళ్ళు, దేవుడికి చెప్పకుండా దాచుకోగలనా అంటూ కళ్ళ నీళ్ళ పర్యంతమయ్యాడు

ఎందుకింత గా మస్తాన్ బాధ పడుతున్నాడు అని నాలో నేను సతమతమౌ తుండగా ,మస్తనే

“సాబ్, కొడుకు పెద్ద ఉద్యోగం లో వున్నాడు, కదా అని వాడి పెళ్లి అంగరంగ వైభవంగా చేద్దామని చాలా సంబందాలు చూసాను సాబ్ ,కాని వాడు అక్కడే దుబాయ్ లో ఒక అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు “

‘ఓస్ అంతేనా , ఈ కాలం పిల్లలు మన మాట వింటారా చెప్పు. వాళ్లకు నచ్చి నట్లు మనం ముందు కేలతమే “అంటూ ఇంకా ఏదో చెప్ప బోయాను

నా మాటలకు అడ్డు తగులుతూ , “వాడు చేసుకుంది. ముస్లింద అమ్మయినే సాబ్ , అందుకు నాకేమి బాధలేదు

“మరి ...”

“వాడు జీవితం లో మన దేశం రానంటూ న్నాడు సాబ్ ,దుబాయ్ లోనే సెటిల్ అయిపోతాడట

‘మంచిదేగా మీరే అక్కడికి వెళితే సరి “

మీరు కూడా అలా అంటా రేమిటి సాబ్ , అక్కడ మాకు ఎవరున్నారు సాబ్ “. .

“అదే నీ కొడుక్కి చెప్పక పోయావా “

చెప్పను సాబ్ ,అక్కడంతా మన వాళ్ళే , ఇక్కడలా మనం రెండో రకం మనుషుల్లా బతకాల్సిన అవసరం లేదు. అక్కడ దర్జాగా బతకొచ్చు అంటున్నాడు. మన వాలంటే ఎవరు సాబ్ మన మతం వాళ్ళా లేక మీలాగే మానవత్వం తో పక్క మనుషులకు సాయం చేసే వాళ్ళ ?” మస్తన్ భాధగా చెప్పుకొచ్చాడు

‘నిజమే మనవాల్లంటే ఎవరు మనమతం వాళ్ళా? మన కులం వాళ్ళ?లేక మానవత్వం ఉన్న వాళ్ళ ?మస్తాన్ వేసిన అ ప్రశ్న చిన్నదైనా సమాధానం మాత్రం పెద్దదే,అని నాలోనేను అలోచిస్తూ వుండ గానే

‘సాబ్, మావాడికి ఉచితంగా ఇంజనీరుంగ్ సీటు ఇచ్చిన కాలేజీ చైర్మన్ గారు , ప్రతి ఏడాది వాడికి పుస్తకాలు బట్టలు కోని పెట్టిన మీరు, నా కుతురు పెళ్లి దగ్గరుండి జరిపించిన నా స్నేహితులు, అంత దాకా ఎందుకు నా టీ కొట్టుకు రోజు వచ్చి టీ తాగే ఆటో డ్రైవర్లు, రోజుకూలీలు వీళ్లవరు మా మతం కాదు , నన్నెప్పుడు రెండోరకం మనుషులు కింద చూడలేరు, మరి వాడి కెందుకు అలా అనిపిస్తుంది సాబ్ ‘ మరోప్రశ్న సంధించాడు మస్తాన్

“నిజమే, మస్తాన్ కొడుకుని కాలేజీ లో వున్నప్పటి నుండి గమనిస్తూ వుండే వాడిని. తుచ తప్పకుండా ప్రతి శుక ) వారం ప్రిన్సిపాల్ దగర పర్మిషన్ తీసుకుని మరీ దగ్గరలోవున్న మసీదు వెళ్ళి నమాజ్ చేసి వచ్చే వాడు . నాతో పెద్దగా మాట్లాడే వాడు కాదు , నేనంటే భయమో లేక గౌరవమో అని సరి పెట్టు కున్నా. కాని వాడు మిగిలిన పిల్లలతో కూడా అలాగే అంటి ముట్టనట్లు ప్రవర్తించేవాడు. వాడి మనస్థత్వమ్ అంతే లే అని ఆనాడు



సరిపెట్టు కున్నా కాని, వాడి మీద చిన్నగా మతం మత్తు మందు జల్లుతందని గృహించలేక పోయాను..

దానికి తగ్గట్టు దేశం లో జరుగుతున్న పరిణామాలు , సంఘటనలు వాడు మరింతగా మతం వైపు ఉసిగొల్పుతున్నయి ఎమో అనిపిస్తోంది.ఎవరి దేవుడు వాళ్ళకు గొప్ప, కాని వేరే మతం వాళ్ళు ఇబ్బంది పడేటట్లు, అబధ్రతకు లోనయ్యేటట్లు ప్రవర్తించ కూడదు . ఇప్పుడు దేశంలో జరుగుతోంది అదే.

మన దేశ నిజమైన సంస్కృతి తెలియని యువత మత్తు మందుకు బానిసలైనట్లు, మతం మందుకు త్వరగా లొంగి పోతారు . ఇప్పుడు ముస్తాన్ కొడుకు విషయంలో అదే జరిగింది. మస్తాన్ అడిగిన ప్రస్నాకు సమాధనం దొరికింది అని అనుకుంటు వుండగా

‘’ఏమిటి సాబ్ మాట్లాడరు, నేనేమన తప్పుగా మాట్లాడానా?..

“లేదు మస్తాన్, నీ అంత పరిణితితో మీవాడు ఆలోలించలేదు. నువ్వు జీవితాన్ని చదివావు. అందుకే నీకు అందరూ మన వాల్లె అనిపిస్తున్నారు. కాని మీ వాడు మాత్రం ఫేస్బుక్ ,వాట్సప్ . ట్విట్టర్లు వంటి వాటిల్లో మునిగి తేలటం వల్ల, వాటిలో పొంగి పొర్లుతున్న మత విద్వేషపు మురికి అంతా వాడి మనసులో పేరుకు పోయింది..

‘అవును సాబ్ వాడికి మతం దెయ్యం పట్టింది. అయినా సాబ్ ఇలా కుర్రాళ్ళు అందరు ఫేస్ బుక్కులు, వాట్సప్ ల వల్ల చెడి పోతుంటే ప్రభుత్వ ఏమి చేస్తోంది

ప్రభుత్వాలు ఏంచేస్తాయి, వాటికి కావలిసింది ఓట్లు. మరో మశీదు కింద రాముడో, కృష్ణుడో వున్నాడని నిరూపించి అక్కడ గుడికడతారు. అంతే తప్ప ప్రతి మనిషి గుండెల్లోనే దేవుడున్నాడని మాత్రం గ్రహించరు .పెడతోవ పడుతున్న యువతను సరైన దారి లో పెట్టి ఉపాధి కల్పిద్దామని ఏ కోశానా లేదు … “

‘నిజమే సాబ్ , ఇక్కడే ఉద్యోగం వస్తే వాడసలు దుబాయ్ వెళ్లే వాడే కాదు . పోతే పోయాడు లే సాబ్ , నేను మాత్రం ఇక్కడ మట్టి లోనే కలిసి పోతాను. పోయేముందర నాకు సాయం చేసిన ఈ సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలి సాబ్. అందరూ కొడుకు దుబాయ్ వెళ్లాడు కదా, మస్తాన్ కూడా రేపోమాపో దుబాయ్ వెళ్ళి పోతాడు అనుకుంటున్నారు. అది నిజం కాదు, నేను ఈ దేశం మొదటి రకం మనిషిని అని చెప్పటానికె బ్యాంకులో లోన్ తీసుకుని మరీ కొత్త కొట్టు పెట్టాను సబ్ ‘ అంటూ ఆవేశంగా అన్నాడు

మస్తాన్ భుజం మీద చెయ్యి వేసి, “ఎవరన్నారు మస్తాన్ మీరు రెండోరకం మనుషులని, ఆ అన్న వాళ్ళే మూడో రకం మనుషులు. నువ్వే ఈ దేశానికి ఆసలైన వారసుడివి” అన్నాను.

మస్తాన్ నా చెయ్యి తీసుకుని ముద్దాడాడు. అప్రయత్నంగా ఇద్దరి కళ్ళలో నుండి ఒకేసారి కన్నీటి బొట్లు రాలాయి. మా ఇద్దరి కన్నీళ్లు ఒకే రంగు లో వున్నాయి, ఆ రంగు పేరు మానవత్వం.

సమాప్తం





# ధర్మ సందేహాలు

## సహస్ర వ్యాస కవి



## తులసి గొప్పదనం

మృత్యు సమయంలో ఎవరి ముఖమందు (నోటిలో) తులసీ దళాలతో కలిసిన జలం ఒక చుక్కైనా ఉంటుందో వారు నిశ్చయముగా రత్న విమానం అధిరోహించి విష్ణులోకం చేరెను. ఏ దేహదారి మరణాసన్న కాలమున తులసీ జలం సేవించిన వారి సమస్త పాప కర్మల నుండి విముక్తి పొంది విష్ణులోకం చేరెను. తులసికి గొప్పదనం

1.తులసి ఉన్న ప్రదేశంలో సమస్త దేవతలు, పుణ్యతీర్థాలు కొలువై ఉంటాయి.

2.తులసీ పత్రము యొక్క స్పర్శ కలిగిన జలములో స్నానం చేసిన వారు సర్వ తీర్థములందు స్నానం చేసినవారు సమస్త యజ్ఞములకు దీక్ష వహించిన వారగుదురు.

3.శ్రీహరికి ఎన్నో వేల వేల అమృత బాండాలు సమర్పించిన కలగని తృప్తి ఒక తులసీ దళం సమర్పించిన శ్రీహరి కి ఎంతో తృప్తి కలుగుతుంది.

4.పదివేల గోవులను దానం చేసిన మానవులకు ఎంత ఫలము కలుగుతుందో అంత ఫలితం ఒక తులసీ దళం దానం చేస్తే కలుగుతుంది.

5.ఏ దేహదారి మరణాసన్న కాలమున తులసీ జలం సేవించిన వారి సమస్త పాప కర్మల నుండి విముక్తి పొంది విష్ణులోకం చేరెను.

6.ఏ మనుష్యుడు నిత్యం భక్తి పూర్వకంగా తులసీ తీర్థం స్వీకరించునో వానికి గంగాస్నాన ఫలమ లభించును. అతను తప్పకుండా జీవన్ముక్తుడు కాగలడు.

7.ఎవరు ప్రతి నిత్యం శ్రీహరికి తులసీదళం సమర్పించి భక్తితో పూజించునో వానికి లక్ష అశ్వమేధములు చేసిన పుణ్యము నిశ్చయముగా లభించును.

8.ఎవరు తులసీదళములను హస్తమందుంచుకుని తులసీ పత్రాలను తన శరీరంపై వేసుకుని పుణ్యతీర్థములలో ప్రాణత్యాగం చేస్తారో వారు నిస్సందేహంగా విష్ణు లోకం వెళ్ళగలరు.

9.తులసీ కాష్ఠముచే నిర్మింపబడిన మాలను కంఠం నందు ధరించిన వారు అడుగడుగునా అశ్వమేధ యాగం చేసిన ఫలితం పొందుతారు.

10.ఎవరు తులసీ దళములను హస్తమందుంచుకుని ప్రతిజ్ఞ చేసి దానిని నెరవేర్చడో వారు సూర్యచంద్రులు ఉన్నంతవరకు కాలసూత్రమను నరకమున పడి నానా యాతనలు అనుభవించును.

11.ఎవరు తులసీ దళాలను చేతియందు ఉంచుకుని అసత్య ప్రతిజ్ఞ చేస్తారో వారు పద్నాలుగు ఇంద్రుల ఆయుః పర్యంతం కుంభీపాక నరకం అనుభవిస్తారు.

# బొమ్మలు చేద్దాం రండి






**దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి**



## తేడాలు కనిపెట్టండి



**బొమ్మకు రంగులు వెయ్యండి**





# ఈ నెల మీ అదృష్టం....

కొలుకుల చంద్ర శేఖర్






ఇంట్లో అనుకూల వాతావరణం ఉంటుంది. స్నేహితులు, బంధువు లతో పనులు నెరవేరుతాయి. మంచి-చెడు మిశ్రమంగా ఉంటుంది. వ్యాపార విస్త రణ వాయిదా వేసుకోవడం మంచిది.




ప్రారంభించిన పనులను ప్రణాళికా బద్ధంగా పూర్తిచేస్తారు. ఖర్చులు పెరుగుతాయి. నలుగురికి సాయం చేస్తారు. వివాదాలకు దూరంగా ఉంటారు విందులు, వినోదాలకు హాజరవుతారు.




ఈ నెలలో గ్రహస్థితి కొంత అనుకూలంగా ఉంది. ఆధ్యాత్మిక కార్యక్ర మాలలో పాల్గొంటారు. భక్తి పెరుగుతుంది. బంధు మిత్రులతో పనులు నెరవేరు తాయి. ఆత్మీయుల సలహాలను పాటిస్తారు. ప్రారంభించిన పనులను శ్రద్ధతో పూర్తి చేస్తారు.




: అనాలోచిత నిర్ణయాల వల్ల పనుల్లో జాప్యం ఏర్పడుతుంది. ఆరోగ్యంపై మనసు నిలుపుతారు. రుణ భారం పెరుగుతుంది. కొత్త పరిచయాలతో పనులు నెరవే రుతాయి. కళాకారులకు అనుకూల సమయం.




అనుకున్న పనులు నెరవేరుతాయి. ఉద్యోగులకు పనిభారం పెరుగు తుంది. కుటుంబంలో సంతోషాలు వెల్లివిరుస్తాయి. వివాదాలకు దూరంగా ఉంటారు. విద్యార్థులు రాణిస్తారు.




అనుకున్న సమయంలో పనులు నెరవేరుతాయి. ఆత్మీయుల సహ కారం లభిస్తుంది. నలుగురికీ సాయం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. రావల సిన డబ్బు అందుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు.




# ఈ నెల మీ అదృష్టం...








అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు. ఇంట్లో పెద్దల సహకారం లభిస్తుంది. సమాజంలో గుర్తింపు పొందుతారు. అప్పగించిన బాధ్యతలను సమ రంగా నిర్వర్తిస్తారు. స్నేహితులతో వాదనకు దిగకండి.




ఈ నెలలో గ్రహస్థితి అనుకూలంగా ఉంది. అన్ని విషయాల్లో ఆలో చించి సరైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరవుతారు. కుటుంబ పెద్దల సహకారంతో పనులు పూర్తవుతాయి.




పనులు పూర్తి చేయడంలో సంయమనం, నైపుణ్యం అవసరం. కొన్ని ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. వివాహాది శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది.




వివాదాలలోకి వెళ్లకుండా పనులపై మనసు నిలపడం మంచిది. మానసిక సంఘర్షణకు గురవుతారు. ఉద్యోగం సంతృప్తికరంగా కొనసాగుతుంది. ప్రారంభించిన పనులు అవాంతరాలతో పూర్తవుతాయి.




ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది. రోజువారీ వ్యాపారం లాభదాయకంగా కొనసాగుతుంది. అనవసరమైన వివా దాలకు దూరంగా ఉండటం మంచిది.




: అనవసరమైన చర్చలకు దూరంగా ఉండటం మంచిది. స్నేహి తులు, బంధువులతో పనులు నెరవేరుతాయి. ఉద్యోగులు సమర్థంగా విధులు నిర్వర్తిస్తారు. సహోద్యోగులతో సంబంధాలు పెంపొందుతాయి. కళాకారులకు మంచి అవకాశాలు వస్తాయి.



## ఆ పాత మధురాలు..



దీకొండ చంద్రకళ

# ఏ తీగ పువ్వునో.....

. ఎల్లలెరుగని ప్రేమచరిత్ర......

మన సు కవి ఆత్రేయ గారి జయంతి సందర్భంగా
ఆయన మరోచరిత్ర చిత్రానికి వ్రాసిన పాటను గురించి
ముచ్చటించుకుందాం.స్వచ్ఛమైన ప్రేమకథ,కథనం,పాటలు,బాణీలు,నేపథ్యసంగీతం,
దర్శకత్వం,సహజమైన సన్నివేశాల చిత్రీకరణ,నటీనటుల
అభినయం... ఇలా అన్నింటిలోనూ మరోచరిత్ర సృష్టించింది
1978 లో విడుదలైన ఈ చిత్రం!
ఎం.ఎస్.విశ్వనాథన్ గారి సంగీత దర్శకత్వంలో ఆత్రేయ గారు
రచించిన పాటలు ఇప్పటికీ,ఎప్పటికీ ఆపాతమధురాలే!
ఏ తీగ పువ్వునో ,ఏ కొమ్మ తేటినో,కలిపింది ఏ వింత
అనుబంధమౌనో(2)
తెలిసీ తెలియని అభిమానమౌనో(2)






అనే పల్లవితో భాషలు వేరైన
ప్రేమికుల హృదయాలను
ఆవిష్కరించారు ఆత్రేయ గారు.

మనసు మూగది
మాటలు రానిది
మమత ఒకటే అది నేర్చినది(2)
భాష లేనిది
బంధమున్నది
మన ఇద్దరినీ జతకూర్చినది
మన ఇద్దరినీ జత కూర్చినది!

అంటూ ప్రేమబంధానికి,మాటలు రాని మూగమనసుకు కన్నుల భాష,మమత మాధుర్యం తెలిస్తే చాలు కదూ...అనే సత్యాన్ని తెలిపారు.

రెండవ చరణంలో...

వయసే వయసును పలకరించినది
వలదన్నా అది నిలవకున్నది(2)
ఎల్లలు ఏవీ వొల్లనన్నది
నీదీ నాదొక లోకమన్నది
నీదీ నాదొక లోకమన్నది!

వయసు వలదన్నా వినదు. ఉత్తుంగ తరంగ యువశక్తికి భాష,కుల,మత,జాతి వంటి ఎల్లలు కానరావు.ఎవరు ఎదురుచెప్పినా ఎదిరిస్తుంటారు.ప్రేమలోకంలో విహరించే ప్రేమికులకు ప్రపంచం పట్టదు అంటూ ప్రేమలోతులను వివరించారు.

ఆ రోజుల్లో ప్రేమ వివాహాలు...

అదీ భాషా భేదం గల ప్రేమికుల కథ...ఒక సంచలనమే!దర్శకుడు బాలచందర్ గారు చిత్రాన్ని ముగించిన తీరు చూసి,ప్రేమికులు నిజంగా ఆత్మహత్య చేసుకున్నారట. ఆయన బాధపడి,అలా చేయవద్దంటూ డాన్స్ మాస్టర్ అనే మరో సినిమా తీసి, సందేశమిచ్చారు. మంచికైనా,చెడుకైనా ప్రభావవంతమైన మాధ్యమం సినిమా అని నిరూపించిన ఘటనలవి!

తొలిచూపే నను
నిలవేసినది
మరుమాపై అది
కలవరించినది(2)
మొదటి కలయికే
ముడివేసినది
తుదిదాకా ఇది నిలకడైనది
తుదిదాకా ఇది
నిలకడైనది!

తొలిచూపులోనే మొదలైన తమ ప్రేమ,తప్పక తుదిదాకా నిలుస్తుందని, నిలవాలనే నమ్మకాన్ని చక్కని అంత్యప్రాసల్లో నిలిపారు ఆత్రేయగారు!

పాట మధ్యలో వచ్చే అప్పుడియా నల్లా ఇరికియా ★నల్లపొన్ను వంటి తమిళ పదాలు అప్పట్లో అందరి నోళ్ళల్లో ఆడుతుండేవి.సినిమాకు కూడా భాషాబేధాలు,ఎల్లలు లేవు కదా!సినిమా బాగుంటే ఏ భాషలోనైనా ప్రేక్షకులు ఆదరిస్తారు. అందుకే దీనిని హిందీలో ఏక్ దుజె కేలియే గా రీమేక్ చేసారు. బాలసుబ్రహ్మణ్యం గారు బాలీవుడ్ కి పరిచయమయ్యారు.ఆ పాటలన్నీ కూడా అంతే ప్రాచుర్యం పొందాయి.

భాష వేరైనా,భావ మొకటైన ఇదే పాట సాహిత్యాన్ని హిందీ భాషలో గమనించండి.1981 లో విడుదలైన ఈ పాటలకు లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతాన్ని,ఆనంద్ భక్షీ సాహిత్యాన్ని అందించారు.

तेरे-मेरे बीच में
तेरे-मेरे बीच में कैसा है ये बंधन अंजाना?
कैसा है ये बंधन अंजाना?
कैसा है ये बंधन अंजाना?

मैंने नहीं जाना, तूने नहीं जाना
मैंने नहीं जाना, तूने नहीं जाना
तेरे-मेरे बीच में कैसा है ये बंधन अंजाना?

एक डोर खींचे, दूजा दौड़ा चला आए
एक डोर खींचे, दूजा दौड़ा चला आए
कच्चे धागे में बंधा चला आए

# సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక
రూ.200 విలువచేసే పుస్తకాలను
ఉచితంగా పంపబడును







చందా కట్టదలచిన వారు కింది
నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే
చెయ్యండి
7 8 9 3 1 1 1 9 8 5
చందా కట్టిన వారికి ప్రతి నెల
flip బుక్ పాస్ వర్డ్ తో
పంపబడును

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

# సుమతి 'సాహితీ సామ్రాట్ ' పోటీలు
# మే - 2024 ఫలితాలు

## ఈ నెల ఉత్తమ కథలు :

### మొదటి బహుమతి రూ1000 /-

1.అమ్మాయి మనసు -ఎం .కృష్ణ కుమారి

2.డార్లింగ్ డాల్ -వేలూరి ప్రమీల

(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును

### రెండవ బహుమతి రూ500/-

1.త్వమేహం -యు .మధుపాత్ర శైలజ

2. అన్వేషి -కె .రాధా హిమ బిందు

(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

### కన్సొలేషన్ బహుమతి పొందిన కథలు :

1.అత్తగారు దిగివస్తే - శ్రీపతి లలిత

2. తీరం చెప్పిన నిజం ఎస్ .శ్రీనివాస రావు

3. లంచం చేసిన లాభం ఎ.సుబ్రహ్మణ్యం

4. ఉచిత బస్సు -టి .లక్ష్మి

(బహుమతి లేకపోయినా పోటీకి పరిగణించబడును )

### సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథలు :

1. ఫ్రమ్ భరత్ విత్ లవ్ .కె .వెంకటేష్

2.వలస పక్షి .కె .ఉదయ బాబు

3. నైతిక విలువలు .. -పి.ఎల్ .ఎన్ .మంగరత్నం

## ఈ నెల ఉత్తమ కవితలు:

### మొదటి బహుమతి రూ500 /-

1. ఉపిరి నింపుకుందాం -కె .భానుప్రియా

2. మారాల్సిన అమ్మ -ఎన్ .సుజనాదేవి

(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

### రెండవ బహుమతి రూ250/-

1.ట్యాపింగ్ -శింగిరాజు శ్రీనివాసరావు

2. వలస బాట -జి .సూర్యనారాయణ

(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును)

### కన్సొలేషన్ బహుమతి

1. మనసులు మారాలి..ఆళ్ళ నాగేశ్వరరావు

2. తీరు మారిన ఉగాది -జి .సూర్యనారాయణ

(బహుమతి లేకపోయినా పోటీకి పరిగణించబడును)

### సాధారణ ప్రచురణకు ఎన్నికైనవి :

1. మాతృమూర్తి శోకం.....
-కె .వి .సూర్యనారాయణ

2.ప్రజాస్వామ్యం ..కె విజయకుమార్

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

సుమతి" సాహితి సామ్రాట్ " పోటీలు

## సుమతి సాహితి సామ్రాట్ పోటీలు

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు
ప్రతి నెల కథలు కవితల పోటి నిర్వహించబడుతుంది .
ఉత్తమ కథకు మొదటి బహుమతి రూ1000/-,
రెండవ బహుమతి రూ500 /-
ఉత్తమ కవితకు మొదటి బహుమతి రూ250/- ,
రెండవ బహుమతి రూ116 /-

ఇవ్వబడుతుంది
ఎక్కువ బహుమతులు పొందిన కథా/కవితా రచయితలకు

"సుమతి సాహితి సామ్రాట్ "

బిరుదుతో సత్కరించబడతారు
ప్రతి నెల 25 వ తారీఖు లోపల వచ్చిన వాటిని అ నెలలో పోటికి తీసుకోవటం జరుగుతుంది
మీ రచనలను పంపవలసిన చిరునామా
sumathi.potilu@gmail.com



